# సామాజిక మానవ శాస్త్రము

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
CM0301

డా|| బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాద్
1994

## రచయితల బృందం

సంపాదకుడు
డా॥ డి. మునిరత్నం రెడ్డి

సహ సంపాదకురాలు
డా॥ (శ్రీమతి) విద్యావతి

రచయితలు
డా॥ యం. సూర్యనారాయణ
డా॥ కె. ఇ. రాజ్ ప్రముఖ్
శ్రీ ఎ. పాపరావు
డా॥ జి. ప్రకాశ్ రెడ్డి
శ్రీమతి కె. జె. విజయతిలకం

ముఖచిత్రం
చంద్ర

Dr. B R.A.O.U. LIBRARY
Acc. No. CM-0301
Date 31.3.97
Call No 301
CM-0301
31-3-97

డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం,
హైదరాబాదు.

B R A O U

ప్రథమ ప్రచురణ 1984
పరిష్కృత ప్రచురణ 1990
రీప్రింట్ : 1993

కాపీరైటు : 1990 డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

అన్ని హక్కులు విశ్వవిద్యాలయానివి. ఈ పుస్తకంలో ఏ భాగం అయినా ఉపయోగించుకొంటే విశ్వవిద్యాలయం అనుమతి పొందాలి. పాఠ్యప్రణాళిక మొత్తం వివరాలు ఈ పుస్తకం చివరలో ఉన్నాయి. ఇతర వివరాలకు : డైరెక్టరు, అకడమిక్, అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం బంజారాహిల్స్, హైదరాబాదు-500 033

ముద్రణ : మూద్రణ మహాలక్ష్మి గ్రాఫిక్స్, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్.

# పుస్తక పరిచయం

సార్వత్రిక విశ్వవిద్యాలయంచే నొసంగబడు బి.ఏ. ద్వితీయ సంవత్సరం పాఠ్య ప్రణాళికలో పొందుపరిచిన సామాజిక మానవ శాస్త్రంలోని విషయాలను గూర్చి ఈ పుస్తకం చర్చిస్తుంది. ఇందులోని చర్చనీయాంశాలు సాధారణంగా బి.ఏ. త్రైవార్షిక డిగ్రీ కోర్సులోని ద్వితీయ సంవత్సర అధ్యయన విషయాలను గూర్చి క్షుణంగా పరిశీలించబడ్డాయి. అధ్యయన సౌలభ్యంకోసం పాఠ్య ప్రణాళికనంతా ఖండాలుగా తిరిగి వీటిని వివిధ భాగాలుగా విభజించాం. సాధారణంగా ప్రతి ఖండం ఒక ప్రత్యేక విషయ అధ్యయనాన్ని కలిగియుంటుంది. విద్యార్థి ఎలాంటి కష్టం లేకుండా భాగాలు చదివి అర్థం చేసుకొనే నిమిత్తం భాగాలు నియమానుసారంగా ప్రత్యేక నిపుణులచే తయారు చేయబడ్డాయి. ప్రతి భాగం కూడా దాని విషయక్రమం, లక్ష్యాలు, ఉద్దేశాలతో ప్రారంభించబడి, విద్యార్థి అవగాహనను పరీక్షించే అభ్యాసాలతో ముగుస్తుంది. విద్యార్థికి సాధారణంగా తెలియనటువంటి సాంకేతిక పదాలు ప్రతి భాగం చివరన "పదకోశం" అనే శీర్షిక క్రింద పొందుపరచ బడ్డాయి.

మానవజాతి ఆవిర్భావాన్నుంచి కలుగుతున్న మార్పులను గురించి లోతుగా అధ్యయనం చేయడం సామాజిక మానవశాస్త్ర లక్ష్యం. ప్రపంచ నలుమూలల్లో మానవుని ఆకారంలో, అలవాట్లలో, వీరి మనుగడ మీద, సంస్కృతి ప్రభావాన్ని విపులంగా సామాజిక మానవ శాస్త్రం విడమరచి చెపుతుంది.

మొదటి ఖండంలో సామాజిక మానవ శాస్త్ర ప్రధాన లక్ష్యాలు చర్చించబడ్డాయి. ఇందులో సామాజిక మానవ శాస్త్రమూలం, వికాసం, అధ్యయన విధానాలను చర్చించాం. రెండవ ఖండంలో ఇతర సాంఘిక శాస్త్రాలతో దీనికి గల సంబంధం చేర్చబడింది. సంస్కృతి, సమాజాల నిర్వచనాలు, లక్షణాలు, సాంస్కృతిక ప్రక్రియ, సంస్కృతీకరణ మొదలైన అంశాలను గురించిన చర్చతో మూడవ ఖండం ముగించబడుతుంది.

గిరిజనుల లక్షణాలు, పట్టణ సమాజం, జాతి, సంస్కృతి గురించి నాల్గో ఖండం చర్చిస్తుంది. ఐదో ఖండంలో కుటుంబం, వివాహం, బంధుత్వం వ్యవస్థల గురించి సమాజంలో వాటి స్థానం గురించి తెలుసుకుంటాం. మానవశాస్త్ర అధ్యయనంలో ముఖ్య అంశమైన గిరిజన ఆర్థిక వ్యవస్థ, దీని రూపాలు, వారి జీవన సరళి గురించి పరిశీలిస్తాం. ఏడు, ఎనిమిది ఖండాలు గిరిజనుల రాజనీతి, మత వ్యవస్థల గురించి చర్చిస్తాయి. భారత దేశంలో గిరిజన సంక్షేమం, గిరిజన తెగల పంపిణీ భాషా ప్రాతిపదికపై వాటి వర్గీకరణ గురించి పరిశీలించి ఆఖరి ఖండంలో భారత దేశంలో గిరిజన సమస్యలు, సంక్షేమం గురించి జరుగుతున్న ప్రయత్నాలు రాజ్యాంగం ద్వారా వారికి కల్పించబడిన రక్షణలు, ఆంధ్రప్రదేశ్‌లో గిరిజనుల గురించి వారి సంక్షేమం గురించి ప్రత్యేకంగా అధ్యయనంతో ముగుస్తుంది.

ఈ సంపుటంలో పొందుపరచబడిన సామాజిక మానవ శాస్త్రం భావనలు, సూత్రాలు విద్యార్థులకు ఆసక్తి కలిగిస్తాయని విశ్వవిద్యాలయం ఆశిస్తోంది.

BRAOU

# విషయసూచిక


| భాగం సంఖ్య | భాగం పేరు | పేజీ సంఖ్య |
|---|---|---|
| 1 : | మానవ శాస్త్రం నిర్వచనం, అర్థం | 2 |
| 2 : | మానవ శాస్త్రం పరిధి | 14 |
| 3 : | మానవ శాస్త్రం విభాగాలు, వాటి సంబంధం | 26 |
| 4 : | సామాజిక మానవ శాస్త్రం పుట్టుక, వికాసం, విధానాలు | 41 |
| 5 : | సామాజిక మానవ శాస్త్రం : స్వభావము, పరిధి, ఇతర సామాజిక శాస్త్రాలతో దీనికి గల సంబంధం | 65 |
| 6 : | సంస్కృతి నిర్వచనం, లక్షణాల దృక్పథం | 90 |
| 7 : | సాంస్కృతిక ప్రక్రియలు | 108 |
| 8 : | గిరిజన, పల్లీయ, నగర సమాజాల లక్షణాలు | 119 |
| 9 : | గిరిజన తెగకు, కులానికి మధ్య భేదాలు | 131 |
| 10 : | జాతి, సంస్కృతి | 143 |
| 11 : | వివాహం : నిర్వచనం, లక్షణాలు, విధులు | 155 |
| 12 : | వివాహ భాగస్వులను సంపాదించే మార్గాలు, వివాహ రూపాలు | 167 |
| 13 : | కుటుంబం : నిర్వచనం, లక్షణాలు, విధులు | 180 |
| 14 : | కుటుంబాల రకాలు | 193 |
| 15 : | బంధుత్వం నిర్వచనం, బంధుత్వ పరిభాష | 205 |
| 16 : | బంధు సమూహాలు – వంశం, గోత్రం, గోత్రకూటమి, ద్విశాఖ | 217 |
| 17 : | గిరిజన తెగల ఆర్థిక వ్యవస్థ సాధారణ లక్షణాలు | 233 |
| 18 : | గిరిజన తెగల ఆర్థిక వ్యవస్థ – రకాలు | 243 |
| 19 : | పరస్పరత, పునర్ పంపిణీ, వినిమయం | 259 |
| 20 : | గిరిజన రాజ్య వ్యవస్థ లక్షణాలు, నాయకత్వ స్వభావం | 270 |
| 21 : | గిరిజన రాజకీయ వ్యవస్థ రకాలు | 277 |
| 22 : | గిరిజన చట్టం – న్యాయం | 289 |
| 23 : | మతం : నిర్వచనం, రూపాలు, విధులు | 297 |
| 24 : | ఇంద్రజాలం నిర్వచనం, రూపాలు, విధులు | 307 |
| 25 : | మతం, ఇంద్రజాలం, విజ్ఞాన శాస్త్రాలకు గల సంబంధం | 316 |
| 26 : | భారత దేశంలో గిరిజన తెగల వ్యాప్తి | 326 |
| 27 : | భారత దేశ గిరిజనుల జాతి, భాషా వర్గీకరణ | 333 |
| 28 : | గిరిజన తెగలు – సామాజిక, ఆర్థిక పరమైన వర్గీకరణ | 343 |
| 29 : | సంస్కృతీ సంపర్కం – గిరిజన సమస్యలు | 354 |
| 30 : | భారతదేశ స్వాతంత్ర్యానికి పూర్వం గిరిజనుల పట్ల అనుసరించిన విధానం | 364 |
| 31 : | గిరిజనులకు రాజ్యాంగ పర రక్షణలు | 372 |
| 32 : | ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన తెగలు, విస్తృత స్వరూపం | 382 |
| 33 : | ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన సంక్షేమం | 393 |


BRAOU

# ఖండం – I

## మానవ అధ్యయనానికి మానవశాస్త్రం

భాగం 1 : మానవశాస్త్ర నిర్వచనం, అర్థం.

భాగం 2 : మానవశాస్త్రం పరిధి.

భాగం 3 : మానవశాస్త్రం విభాగాలు, వాటి సంబంధం.

B R A O U

# భాగం 1 : మానవశాస్త్ర నిర్వచనం, అర్థం

విషయక్రమం

1.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
1.1 పరిచయం
1.2 మానవ శాస్త్ర పరిభాషకు శబ్దలక్షణ ప్రకారం నిర్వచనం, అర్థం
1.3 తొలి మానవ శాస్త్ర నిర్వచనం, అర్థవివరణ
1.3.1 ప్రాచీన కాలంలో మానవ శాస్త్రం పరిభాష పుట్టుక సమయంలో నిర్వచనం, అర్థవివరణ
1.3.2 సాంస్కృతిక పునరుజ్జీవన కాలంలో నిర్వచనం, అర్థవివరణ
1.3.3 సాంస్కృతిక వికాసం కాలంనాటి నిర్వచనం, అర్థవివరణ
1.4 పందొమ్మిదవ శతాబ్దపు మానవ శాస్త్ర నిర్వచనం, అర్థవివరణ
1.4.1 పందొమ్మిదవ శతాబ్ది ప్రారంభంలో నిర్వచనం, అర్థం
1.4.2 పందొమ్మిదవ శతాబ్ది చివరలో మానవ శాస్త్రాన్ని వ్యవస్థీకృత విద్యా శిక్షణాంకంగా ప్రవేశ పెట్టే కాలంలో దీని నిర్వచనం, తాత్పర్యం
1.5 ఆధునిక మానవ శాస్త్ర నిర్వచనం, అర్థవివరణ
1.5.1 ఇరవయ్యో శతాబ్దం ప్రారంభంలో నిర్వచనం, అర్థవివరణ
1.5.2 ఇటీవలి సంవత్సరాల్లో నిర్వచనం, అర్థం
1.6 సారాంశం
1.7 పదకోశం
1.8 చదవదగిన గ్రంథాలు
1.9 నమూనా పరీక్షా ప్రశ్నలు

BRAOU

## 1.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

మానవ శాస్త్రము పరిభాష పుట్టు పుర్వోత్తరాలనుండి నేటి వరకు దీని నిర్వచనం, అర్థవివరణ ఈ భాగం ముఖ్యలక్షణం.

ఈ భాగం చదివిన తరువాత మీరు

1. మానవ శాస్త్రం పరిభాషకు శబ్దలక్షణ ప్రకారం దాని అర్థాన్ని, నిర్వచనాన్ని వివరించగలరు.
2. ప్రాచీనకాలంలో మానవ శాస్త్ర పరిభాష పుట్టుక సమయంలో, సాంస్కృతిక పునరుజ్జీవన కాలంలో, సాంస్కృతిక వికాసం కాలంనాటి మానవ శాస్త్ర అర్థం, నిర్వచనం వివరించగలరు.
3. పందొమ్మిదవ శతాబ్దపు మానవ శాస్త్ర నిర్వచనం, అర్థం వివరించగలరు.
4. ఆధునిక మానవ శాస్త్ర నిర్వచనము, అర్థం వివరించగలరు.

## 1.1 పరిచయం

ఈ భాగంలో మనం మానవ శాస్త్రం పరిభాష పుట్టుపూర్వోత్తరాల నుండి నేటి వరకు దీని నిర్వచనాన్ని అర్థ వివరణను, మానవ శాస్త్రం యొక్క ఆధునిక నిర్వచనాన్ని దాని అర్థాన్ని, సర్వే సర్వత్రా యెల్లకాలాల్లోనూ సకల మానవ జాతి అవగాహనకు ఏ విధముగా విస్తృత ప్రాతిపదికలను కల్పిస్తున్నదీ తెలుసుకొంటాము.

## 1.2 మానవ శాస్త్ర పరిభాషకు శబ్దలక్షణ నిర్వచనం, అర్థం

శబ్దలక్షణ పరంగా మానవశాస్త్రం అంటే 'మానవ జాతికి సంబంధించిన శాస్త్రం' అని అర్థం, ఆంత్రోపోస్ (మానవులు లేక మానవజాతి), లోగోస్ లేక లోగియా (అధ్యయనం లేక శాస్త్రం) అనే రెండు గ్రీకు పదాలనుంచి ఆంగ్లంలో ఆంత్రో పాలజీ అనే పరిభాషిక పదం పుట్టింది. ఇది విభిన్న భౌతిక అవయవ నిర్మాణ వ్యవస్థకంటే మానవ అవయవ నిర్మాణాంశాలకు సంబంధించినదిగా వ్యవహరింపబడుతోంది. మొక్కలు, జంతువుల్లో అనేక జాతులు, అవయవ నిర్మాణం కానవస్తాయి. ఇందుకు భిన్నంగా, మానవులందరిదీ ఒక్కటే జాతి. ఈ జాతికి శాస్త్రీయ పరిభాషలో మానవులు (Homo Sapiens) అని పేరు. వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం అనేక విధాలైన మొక్కలకు, జంతువులకు సంబంధించిన జాతులను వివరించేవి కాగా, మానవశాస్త్రం సకల మానవాళికీ చెందిన ఒకే జాతిని గురించి తెలియజేస్తుంది. అందుకే మానవులు (Homo Sapiens) అని పిలువబడే ఏకైక జాతిని క్రమబద్ధంగా పరిశీలించేదిగా శబ్దలక్షణపరంగా మానవ శాస్త్రాన్ని నిర్వచించుకోవచ్చు.

## 1.3 తొలి మానవశాస్త్ర నిర్వచనం, అర్థ వివరణ

### 1.3.1 ప్రాచీన కాలంలో నిర్వచనం, అర్థ వివరణ

ఈనాడు మనం శబ్ద లక్షణపరంగా నిర్వచించుకొంటున్న విధంగా మానవ శాస్త్రం అన్ని కాలాల్లోనూ విస్తృత స్థాయిలో, సమగ్రంగా పరిగణింపబడేదికాదు. గత రెండువేల సంవత్సరాలకాలంలో వివిధ సమయాల్లోనూ మానవశాస్త్ర నిర్వచనం, అర్థ వివరణ తీరు రెండు వేల సంవత్సరాల క్రితం మానవశాస్త్రం అనే పదం పుట్టుకనాటి నిర్వచనానికి అర్థ వివరణ పూర్తిగా భిన్నమైనది.

సుమారు రెండువేల సంవత్సరాల క్రితం మానవ శాస్త్రావిర్భావ కాలంలో దీని నిర్వచనం, అర్థం ఏమిటి? ప్లేటోకి శిష్యుడిగా, అలెగ్జాండర్ చక్రవర్తికి గురువుగా పేరొందిన అరిస్టాటిల్ (క్రీ.పూ. 384-322) అనే ప్రసిద్ధ తత్త్వవేత్తను మానవశాస్త్రానికి పితామహుడిగా భావిస్తున్నారు. మానవశాస్త్రం అనే పారిభాషక పదంను సృష్టించి, నిర్వచించి, సారాంశం చెప్పిన తొలి మానవ శాస్త్రవేత్త ఆయన. మానవ శాస్త్రం మనిషి చుట్టూ పరిభ్రమించే వృధాప్రేలాపన అనీ, మానవ శాస్త్రవేత్త తన గురించి తాను చెప్పుకొనే వదరుబోతు అనీ నిర్వచించాడాయన. ఇలా నిర్వచించడంలో ఆయన భావం మనిషి, మొక్కలు, జంతువులు, గ్రహాలు తదితరాల గురించి మాట్లాడినప్పుడు వృక్ష శాస్త్రవేత్తగా, జంతు శాస్త్రవేత్తగా, ఖగోళ శాస్త్రవేత్తగా లేదా మరో శాస్త్రవేత్తగా వ్యవహరిస్తూ తనగురించి తాను చెప్పుకొనేప్పుడు మానవ శాస్త్రవేత్తగా మారి, ఫలితంగా మానవ శాస్త్ర విజ్ఞానం చెపుతాడని, అరిస్టాటిల్ కాలంలో గాని, ఆ తరువాత ఒకటిన్నర శహస్రాబ్దాల కాలంలో గాని, పదునాల్గవ శతాబ్దం ప్రారంభంవరకు మానవ శాస్త్రం జ్ఞానశోధనలో ఒక పరిచ్ఛేదంగా రూపొందలేదు.

### 1.3.2 పునరుజ్జీవన కాలంలో నిర్వచనం, అర్థ వివరణ

మానవశాస్త్రం శిక్షణాంశంగా గుర్తింపుపొందినది పునరుజ్జీవన కాలంలోనే. పదునాలుగు, పదిహేడవ, శతాబ్దాల మధ్య పునరుజ్జీవన కాలంలో జర్మన్ విశ్వవిద్యాలయాల తత్త్వబోధనాంశాలలో మానవ శాస్త్రాన్ని మేధావులు ముందుకు తీసుకొని వచ్చి, వాడుకలోనికి తెచ్చారు. మానవశాస్త్రం మానవుణ్ణి భౌతికంగా, నైతికంగా అధ్యయనం చేయటానికి ఉపకరించేదిగా నిర్వచించారు. మనిషికి సంబంధించిన రెండు అంశాలైన భౌతిక అంశం, నైతిక అంశంపై యీ నిర్వచనం కేంద్రీకృతమైంది. 'భౌతిక' అనే పదం భౌతిక విజ్ఞాన విశేషణంగా వాడబడలేదు. "భౌతిక రూపము" లేదా "శరీరము" అనే అర్థంలో దీనిని వాడడం జరిగింది. మరోలా చెప్పాలి అంటే, భౌతిక అంశం మనిషి బహిర్గత స్వరూపము, అంతరంగిక నిర్మాణక్రమం వంటి శరీరక స్థితిగతులకు సంబంధించినది. బహిర్గత రూపము శారీరక స్వరూప స్వభావాల విషయంగా అర్థంచేసుకొని,



BRAOU

అంతరంగిక నిర్మాణక్రమాన్ని అంగాంగ భేధ విశ్లేషణం, పదార్థ విజ్ఞాన వివేచనం, మనోగుణగణాలుగా పరిగణించబడింది. నైతిక అంశంలో మనిషియొక్క సామాజిక జీవనం, సాంకేతిక చాతుర్యం, రాజకీయాలు, అధికారం, నీతిశాస్త్రం, విలువలు వంటి స్పర్శామాత్రంగా గ్రాహ్యంకాని విశేషాలు చేర్చబడ్డాయి. మానవ శాస్త్రం ప్రభావ పరిధి సువిశాలం చేసేందుకుగాను దీని నిర్వచనంలో జైవిక, నైతిక అంశాలు రెండూ పక్కాణించబడ్డాయి. ఇప్పుడు మానవశాస్త్రంలో నిరూపితమైన ఆసక్తి పునరుజ్జీవన కాలంలో అభివ్యక్తమైన ఆసక్తి కంటే కొంచెం విభిన్నమైంది.

### 1.3.3 సాంస్కృతిక వికసన కాలంలో నిర్వచనం, అర్థ వివరణ

17వ శతాబ్ది చివరి దశానికి, పదునెనిమిదవ శతాబ్ది చివరి దశాబ్దానికి మధ్య సుమారు వంద సంవత్సరాలపాటు కొనసాగిన వికసన కాలంలో మానవశాస్త్రం శైశవావస్థలో ఉంది. అభివృద్ధి పరచి, ప్రచారం చేయవలసినటువంటి జ్ఞాన సంబంధిత శాఖగా మేధావులు దీనిని గుర్తించారు. ముఖ్యంగా, ప్రముఖ జర్మన్ తత్వవేత్త ఇమ్మాన్యుయల్ కౌంట్ (1724 - 1804) "మానవ శాస్త్రం" పేరిట పుస్తకం ఒకటి 1789 లో రచించాడు. కౌంట్ మానవ శాస్త్రాన్ని జంతు మూలములు, సాంఘిక, సాంస్కృతిక అభివృద్ధి, మానవుడి ప్రగతులను వర్ణించి, వివరించే అధ్యయన శాస్త్రంగా నిర్వచించాడు. ఈ నిర్వచనం యొక్క తాత్పర్యం వివరిస్తూ కౌంట్, మానవుడు ఒక అవయవ సముదాయరూపమనీ, జంతుమూలాలతో అతడికి సంబంధంవున్నదనీ, అతడు జైవిక పరిణామ ఉత్పత్తి అనీ అన్నాడు. ఉత్పన్నమైన తరువాత, మానవుడి అభివృద్ధి, ప్రగతిద్వారా తన ప్రకృతిని మెరుగు పరుచుకొనేందుకు ప్రయత్నించాడు. దీనినే మరో మాటల్లో చెప్పాలంటే, మానవుడు జైవిక పరిణామంతో ఉత్పత్తి అయినట్లుగానే, మానవుడి ఆచారాలు, సంస్థలు, సమాజం సాంఘిక అభివృద్ధి, ప్రగతి నుండి ఉత్పన్నమయ్యాయని కౌంట్ తన వాదంతో తేటతెల్లం చేశాడు. ఆయన ప్రకటననుసరించి, మానవశాస్త్రం మానవుడి జైవిక ప్రాచీనతత్వం, మానవ సమాజాభివృద్ధి, ప్రగతి సమగ్ర చిత్రాన్ని అందించడానికి ఉద్దేశించినది. మానవ శాస్త్రానికి చెందిన యీ లక్ష్యం ఆ కాలాల్లోని అనేక పండితుల రచనల్లో మద్దతును పుంజుకుంది. ముఖ్యంగా ఫ్రాన్సు దేశీయులు బఫ్ఫాన్ (Buffon) (1707-1788), టర్గాట్ (Torgot) (1717-1780), లామార్క్ (Lamarck) (1744-1829), ఇటలీ దేశీయుడు మాన్‌బాడో (Monboddo) (1714-1799), స్కాట్‌లాండ్ దేశస్థుడు రాబర్ట్ సన్ (Robertson) (1721-1793), ఆంగ్లేయుడు ప్రిచార్డ్ (pritchard) (1786-1848), జర్మన్ దేశస్తుడు బ్లూమన్ బాక్ (Blumenback) (1752-1840) వంటి జీవశాస్త్రజ్ఞులు, వైద్యులు, భాషా శాస్త్రజ్ఞులు, ఆర్థిక తత్వవేత్తలు, చారిత్రక జాతులు, ఆచారాలు, భాషలకు సంబంధించి మనిషి ప్రగతిసైతం వర్ణించారు. దాదాపు అన్ని మేధావి వర్గాలలోను జైవిక పరిణామ భావం, మానవుడి అభివృద్ధి, వికసనం గురించి గట్టిపునాదులు పడ్డాయి. ఆ విధంగా, పదునెనిమిదవ శతాబ్ది చివరినాటికి, మానవ శాస్త్రం సమగ్ర సంపూర్ణ రంగంగా రూపొందడానికి వేదిక సంసిద్ధమైంది.

---

## మీ అవగాహనను పరీక్షించుకోండి

---

ఆంత్రోపాలజీ అంటే ఏమిటి ?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................



BRAOU

సాంస్కృతిక, సాంఘిక అభివృద్ధి పరంగా మనిషి ప్రగతిని గురించి చర్చించిన మేధావులెవరు.?

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

## 1.4 పందొమ్మిదవ శతాబ్ది మానవశాస్త్ర నిర్వచనం, అర్థవివరణ

### 1.4.1 పందొమ్మిదవ శతాబ్దం ప్రారంభంలో నిర్వచనం, అర్థవివరణ

పదొమ్మిదవ శతాబ్దం ప్రారంభంలో మానవశాస్త్ర ఒక ప్రత్యేక శిక్షణాంశంగా రూపుదిద్దుకోనారంభించిందని 1822లో బ్రిటానికా విజ్ఞాన సర్వస్వంలో ఉటంకించబడింది. దీని భావాలు ప్రాకృతిక, సాంఘిక శాస్త్రాల్లో చోటుచేసుకొని, అనేక మంది జీవశాస్త్రజ్ఞులు, వైద్యులు, తత్వవేత్తలు, చారిత్రకులు, ప్రకృతి శాస్త్రజ్ఞులు, మానవుడి జైవిక (Biological),సాంఘిక, సాంస్కృతిక స్వభావం అధ్యయనానికి పూనుకొనడానికి స్ఫూర్తినిచ్చాయి. 1822లో బ్రిటానికా విజ్ఞాన సర్వస్వంలో మానవశాస్త్రం అంటే మానవ స్వభావంపై ప్రబోధానికి అంకితమైన శిక్షణాంశం అని నిర్వచింపబడింది. ఈ నిర్వచనం నుండి తేటతెల్లమయ్యే అర్థం యేమంటే, మానవ ప్రకృతిలో జైవిక ప్రకృతి (మానవజైవ ప్రకృతి), సాంస్కృతిక ప్రకృతి (సాంకేతిక జ్ఞతలు, కళ, నీతి, న్యాయం, మతం పరంగా మనిషి సాంస్కృతిక ప్రకృతి), సాంఘిక ప్రకృతి (మానవుల కుటుంబ జీవనం, రాజకీయ జీవితం) కూడా చేరి వున్నవి అనీ గతంలోనూ, ప్రస్తుతమూ మానవ నైజానికి చెందిన ఈ మూడు విస్పష్టమైన ఒకదానితో మరొకటి సంబంధం కలిగిన అంశాల మేళవింపును చిత్రీకరించడమే మానవ శాస్త్రం అనీ, మానవులు అవయవ సముదాయ స్వరూపాలనీ, అందుచేత ప్రకృతిలో ఒకభాగమేకాని, ప్రకృతి నుండి విడివడి వేరనీ నిర్వచన తాత్పర్య సైతం తేటతెల్లం చేస్తుంది. జీవ ప్రపంచంలో ఒక భాగంగా మానవులు పరిణతి చెందారు. వారు సైతం మిగతా అవయవాకృతంవలెనే ఉంటారు. కాని, తదితర అవయవాకృతులకంటె భిన్నంగా పరిణామక్రమంలో అత్యున్నతస్థాయి ఉత్పత్తులుకావడంచేత వారికీ, తదితర అవయవాకృతులకూ భేదంవుంది. అందుచేత, ఇతర జంతువులకంటె మానవులు చాలా విషయాల్లో విభిన్న జైవిక ప్రకృతి కలిగి వున్నారు. ఉత్తమంగా ఎదిగిన మెదడు, చురుకైన చేతులు, నిటారైన అంగవిన్యాసం మానవుల జైవిక లక్షణాలు. అందువల్లనే మానవుల జైవిక విధానం వాస్తవమైన మానవత్వంతో అంగసౌష్టవం కలిగిస్తుంది. వాస్తవ మానవ జైవిక ప్రకృతిని ఆపాదించుకోవడంతో మానవులకు సాంస్కృతిక ప్రకృతి, సాంఘిక ప్రకృతి అలవడ్డాయి. ఎదిగిన మెదడు, చురుకైన అవయవాలు, చేతులువంటి జైవిక సంపత్తి మానవులకి సంస్కృతి సృష్టించుకొనడానికి దోహదం చేసింది. వారి జైవిక వారసత్వం వారు సహకార భావంతో సాంఘిక బృందాలుగా జీవించేందుకు తోడ్పడి, వారి జీవనం సాధ్యంచేసింది. అందుచేత, మానవ ప్రకృతి అంటే జైవిక మానవత, సాంస్కృతిక మానవత, సాంఘిక మానవత. ఇది అర్థం చేసుకొనడానికి మానవ శాస్త్రం రెండు మార్గాలుగా వెళుతుంది. మానవ ప్రకృతియొక్క మూలలను పరిణామజీవ శాస్త్రంలోను, సాంస్కృతిక, సాంఘిక గతాన్ని తెలుసుకొంటుంది. ఈ విధంగా, పందొమ్మిదవ శతాబ్ద ప్రారంభంలో మానవ శాస్త్రం ఒక ప్రత్యేక విషయంగా అభివృద్ధి చెంది మానవ ప్రకృతి ఎలా పరిణామం చెందిందీ అనే అంశంపైనా, ప్రాచీనకాలాల్లో మానవ ప్రకృతి ఏమిటి, ఇటీవలి గతంలో మానవప్రకృతి ఏమిటి, ఈనాడు మానవ ప్రకృతి ఏమిటి అనే అంశం మీద కేంద్రీకరించి వివరించబడింది.



BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి

పందొమ్మిదవ శతాబ్దం ప్రారంభంలో మానవశాస్త్రం నిర్వచనం నుండి తేటతెల్లమయ్యే అర్థం ఏమిటి?

.............................................................................................................................................

.............................................................................................................................................

.............................................................................................................................................

.............................................................................................................................................

.............................................................................................................................................

### 1.4.2 పందొమ్మిదవ శతాబ్దం చివరలో మానవశాస్త్రాన్ని వ్యవస్థీకృత విద్యా శిక్షణాంశంగా ప్రవేశపెట్టే కాలంలో దీని నిర్వచనం, అర్థ వివరణ

పందొమ్మిదవ శతాబ్దం చివరి రోజుల్లో మానవశాస్త్రం తగు ప్రతిపత్తిని పొంది విద్యాశిక్షణ ప్రపంచంలో ప్రవేశార్హమైంది. ఇంగ్లాండు, అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ దేశాల్లో 1880–1890 మధ్యకాలంలో తొలిసారి విశ్వవిద్యాలయాలలో మానవశాస్త్రం ఒక శాఖగా ప్రారంభించబడింది. మానవశాస్త్రం నాలుగు శాఖల వ్యవస్థీకృత విద్యా శిక్షణగా మొదలైంది. అవి : శారీరక మానవశాస్త్రం, నరవర్గశాస్త్రం, భాషా శాస్త్రం, పురావస్తు శాస్త్రం. ఆంగ్లేయుడైన ఎడ్వర్డ్ బర్నెట్ టైలర్ (Edward Burnett Tylor) (1832–1917), అమెరికాలో లూయిస్ హెన్రి మోర్గాన్ (Lewis Henry Morgan) (1818–1881), ఫ్రాన్సులో పాల్ బ్రోకా (Paul Broca) (1824–1880) మానవ శాస్త్రంలో ప్రసిద్ధి చెందారు. టైలర్ (Tylor) తన "మానవశాస్త్రం" (1881) అనే పుస్తకంలో మానవ శాస్త్రం ప్రజల పురానిక్షేపాల, ఆదిమ ప్రజల శారీరక ఆకృతులు, జాతులు, భాషా, ఆచారాలు, అభ్యాసాల అధ్యయనం అని నిర్వచించాడు. పాల్ బ్రోకా (Paul Broca) శారీరక మానవశాస్త్రం అంటే జీవప్రపంచ సంబంధంగా అన్ని స్థాయిల్లోను మానవుడి అభివృద్ధిని గురించి అధ్యయనం చేయడం అని నిర్వచించాడు. టైలర్ మానవశాస్త్ర ధ్యేయాన్ని మానవుడు తన తొలి దశలనుంచి ఆదిమవాసిగా రూపొందేవరకు జైవిక, సాంస్కృతిక అంశాలను అధ్యయనం చేయడానికి పరిమితం చేస్తే, పాల్ బ్రోకా మరింత విస్తృతంగా శారీరక మానవశాస్త్రం ధ్యేయం మానవుడి సృష్టిమూలాలనుండి ప్రస్తుతం నాగరిక మానవుడిగా రూపొందేందుకు జైవిక అంశాలను అధ్యయనం చేయడం అన్నాడు. టైలర్, బ్రోకా వలెనే, ఆ కాలానికి చెందిన తతిమ్మా మానవ శాస్త్రవేత్తలు, మానవశాస్త్ర నిర్వచనం, అర్థం, ధ్యేయం విషయాల్లో విభిన్న అభిప్రాయాలు ప్రకటించారు. వారి నిర్వచనాల్లో భేధం వ్యక్తమైనప్పటికీ, వారంతా ఒక స్పష్టమైన పరిణామ దృక్పదంతోనే మానవుడి అధ్యయనం చేశారు. మానవశాస్త్రంలో జీవపరిణామ సిద్ధాంతం, సాంఘిక పరిణామ సిద్ధాంతం పటిష్టంగా పాదుకొనడం వల్లనే ఇది సాధ్యమైంది. ఇదంతా డార్విన్ (Darwin) (1809–1882), వాలెస్ (Wallace) (1823–1913)ల ప్రభావమే. వారు జీవపరిణామ సిద్ధాంతాన్ని అందించి వారి సిద్ధాంత రీత్యా, దీనితో జీవితం అంతకే సంబంధం ఉన్నదని అన్నారు. వారి సిద్ధాంతాన్ని అనుసరించి, అనేక వందల, వేల సంవత్సరాల పూర్వం జీవితం ప్రారంభమైంది. తొలి జీవాకృతులు అతి సూక్ష్మమైనవి. కాలక్రమేణా యీ సూక్ష్మ జీవరాసులే సంక్లిష్ట జీవరాసులుగా పరిణామం చెందాయి. ఆ కాలం నుండి పరిణామం ఫలితంగా మరింత సంక్లిష్ట జీవరాసులు ఉత్పన్నమయ్యాయి. చివరికి ఈ పరిణామ ఉత్పత్తిగా మనిషి రూపొందాడు. ఈ మానవ శారీరక పరిణామ వాదమే, మానవ శాస్త్రంతో సహా జ్ఞానం అనేక శాఖలుగా విస్తరిల్లింది. మానవుడితో సహా మొక్కలు, జంతువులు పరిణామం పొందగలిగినాడు, మానవ సమాజాలు సైతం పరిణామం చెందగలవనీ మానవ శాస్త్రవేత్తలు దీనికి సాంఘిక పరిణామ సిద్ధాంతం అని పేరు పెట్టారు. ఇంతలో చరిత్ర పూర్వం పని ముట్లు, శిలాజాల నిక్షేపాల మర్మాలు శారీరక, సాంస్కృతిక, సాంఘిక పరిణామంమీద మానవ శాస్త్రవేత్తల అభిప్రాయాలకు అండదండలై నిలిచాయి.

BRAOU

ఈ పూర్వరంగంతో మానవ శాస్త్రవేత్తలు తమ మానవ పరిణామ వాదాన్ని వివరించారు. వారి దృష్టిలో జీవితం దారంలాంటిది. ఈ జీవితం అనే దారం సూక్ష్మ జీవరాసుల ప్రత్యక్షంతో ప్రారంభమై, మానవుడి ఆవిర్భావంతో అంతమౌతుంది. తొలి మానవుడు పనిముట్టు తయారు చేసి, వినియోగించాడు. అతడు ఆహారం సేకరించుకొని, అడవి మనిషిలా జీవించాడు. చాలా కాలం గడచిన తరువాత, కొంతమంది అడవి మనుషులు సంక్లిష్ట సాంకేతిక జ్ఞత నిర్మించుకొని వేటాడటం, చేపలు పట్టడం విధానాలు కనుగొని, నివాసానికి అదరువులు, చిన్నగ్రామాలు నిర్మించుకొని, అనాగరికులు (barbarians) అయ్యారు. అప్పుడు ఆ అనాగరికుల్లో కొందరు వ్యవసాయం, వ్రాయడం కనిపెట్టి, నగరాలు, రాష్ట్రాలు స్థాపించుకొని నాగరికులుగా మారారు. సుదీర్ఘ కాలాల పాటు విస్తరించిన యీ పరిణామ సందోహం టైలర్ (Taylor), బ్రోకా (Broca), మోర్గాన్ (Morgan) తదితర అనేక మానవశాస్త్ర పండితులు చెప్పినట్లు మానవ పరిణామం అయింది.

మానవ పరిణామం అంటే ఈ తీరుగా అర్థం చెప్పిన టైలర్, బ్రోకా, మోర్గాన్, చాలా మంది ఇతర మానవ శాస్త్రవేత్తలు మానవశాస్త్రం అంటే వారి వారి నిర్వచనాలను ఈ దృష్టితోనే వివరించ యత్నించారు. వారి సిద్ధాంత నిర్వచనాలు మానవ శాస్త్రం నేడు జీవిస్తున్న మానవుణ్ణి, సుదీర్ఘ గతంలో నివసించిన మానవుణ్ణి అధ్యయనం చేస్తుందని చెబుతాయి. అధ్యయనం మూలంనుండి మొదలై, సమకాలీన మానవుడి జైవిక వ్యత్యాసాలతో పాటుగా, మానవుడి అభివృద్ధితో ముడిపడి సాగుతోంది. శిలాజాల రూపంలోని అస్థిపంజర నిక్షేపాలు స్పష్ట మూలాలను, అనాదిగా మానవుడి అభివృద్ధిని వివరిస్తాయి. అయాకాలాల్లో జాతుల శారీరక ఆకృతి భంగిమలు సమకాలీన మానవుడి జైవిక వ్యత్యాసాలను వివరిస్తాయి. తొలి మానవుడు దిగ విడిచిన పనిముట్లు సాంస్కృతిక పరిణామ దశను పట్టి చూపుతాయి. సమకాలీన ఆదిమవాసులు, వారి సంస్కృతులు నాగరిక మానవుడి శిలాజాలుగా నిక్షిప్తమైన అవశేషాలే, వారి శారీరక స్వరూపం, వారి ఆచారాలు, వారి సంస్థలు, నాగరికులుగా మారకముందు అడవి మృగంగా, ఆదిమ మానవుడిగా వారి జైవిక, సాంస్కృతిక, సాంఘిక పరిణామదశ ఎటువంటిదో వివరిస్తాయి. శారీరక మానవ శాస్త్రంలో శిలాజాల సామగ్రి ఆధారంగా పరిణామం అధ్యయనం, సమకాలీన ప్రజల ఆధారంగా జైవిక వ్యత్యాసాల అధ్యయనం వుంటాయి. గతించిన సంస్కృతులను, సంబంధిత వస్తు సామగ్రి అవశేషాల ఆధారంగా అధ్యయనం చేయడం పురావస్తు విభాగంలో అంశం. పరిణామం, భాషలో వ్యత్యాస అధ్యయనం భాషా శాస్త్ర అంశం. నరవర్గ శాస్త్రంలో ఆదిమ సంస్కృతుల్ని నాగరిక ప్రజల గతకాలపు దశల ప్రతిరూపాలుగా అధ్యయనం చేయడం జరుగుతుంది. మొత్తంమీద ఈ ఉపవిభాగాలన్నీ మానవశాస్త్రంగా పరిగణింప బడుతాయి. మానవశాస్త్రం మానవుడి ఆవిర్భావం నుంచి చాలా మేరకు అతడి అభివృద్ధిలో ఆదిమస్థాయి వరకు, కొంత మేరకు నాగరిక స్థాయివరకు జైవిక, సాంస్కృతిక, సాంఘిక అంశాలకు సంబంధించినదని తెలియవస్తుంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

మానవ శాస్త్రం శాఖలేమిటి?

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

మానవ పరిణామం అంటే ఏమిటి ?

..........................................................................................................................

..........................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

## 1.5 ఆధునిక మానవ శాస్త్ర నిర్వచనం, అర్థవివరణ

### 1.5.1 ఇరవయ్యో శతాబ్ద ప్రారంభంలో నిర్వచనం, అర్థవివరణ

ఇరవయ్యవ శతాబ్దం తొలి భాగంలో మానవశాస్త్రం క్రమ క్రమంగా వృద్ధిపొందుతూ పరిణతి నొందసాగింది. అమెరికాకు చెందిన ఫ్రాంజ్ బోస్ (Franz Boas) (1858-1942), ఇంగ్లాండుకు చెందిన మలినోవిస్కీ (Malinowski) (1884-1942), రాడ్క్లిఫ్ బ్రౌన్ (Radcliff Brown) (1881-1954) వంటి ఉద్దండులు మానవశాస్త్రం ఒక ప్రవృద్ధమాన సంక్షిప్త విషయంగా, అధ్యయన విద్యా శిక్షణాంశంగా రూపొందేందుకు దోహదం చేసారు. మానవశాస్త్రం అంటే అన్ని స్థాయిలలోనూ మానవుడి అభివృద్ధి అన్నారు వారు. గత శతాబ్దంలో టైలర్, బ్రోకా, ఇతర ప్రసిద్ధ మానవశాస్త్ర వేత్తలు యిచ్చిన నిర్వచనాలకు వీరి నిర్వచనంతో స్వస్తి పలికినట్లయింది. మానవశాస్త్రం అన్ని స్థాయిల్లో మానవుడి అభివృద్ధి అధ్యయనం చేయాలని కొందరు భావిస్తే, మనిషి ఆవిర్భావం నుంచి ఆదిమ స్థాయివరకు మనిషి అభివృద్ధిని అధ్యయనం చేయాలని కొందరన్నారు. బోస్ (Boas), మలినోవిస్కీ, (Malinowski), రాడ్క్లిఫ్‌బ్రౌన్ (Radcliff Brown), జైవిక, సాంస్కృతిక, సాంఘిక పరంగా సర్వకాలాల్లో ప్రపంచం సర్వే సర్వత్రా మానవశాస్త్రం పరిధిని ఉగ్గడించారు. అంటే మానవ శాస్త్రం ప్రపంచం నలుమూలలా సర్వరకాల సర్వావస్థల్లోను మనిషిని అధ్యయనం చేస్తుందన్న మాట. తొలి మానవుడిని, నేటి మానవుడినీ ఇది అధ్యయనం చేస్తుంది. సమకాలీన మానవుడిని ఆదిమ మానవుడిగా, పల్లీయుడిగా, పట్టణవాసిగా తీసుకొని అధ్యయనం చేస్తుంది. అదే సమయంలో మానవుడికి సంబంధించిన అన్ని అంశాలనూ, జైవిక అంశం, సాంస్కృతిక అంశం, సాంఘిక అంశాలను ఇది అధ్యయనం చేస్తుంది. ప్రపంచంలో సార్వకాలికంగా సర్వేసర్వత్రా యీ అంశాలనన్నింటిని పరిగణనలోనికి తెచ్చి, మానవ శాస్త్రం మానవ సంఘాలలో సాదృశ్యాలు, తారతమ్యాలు వర్ణించి, బేరీజు వేసి వివరించడంతో బాటుగా విశ్వజనీనాలను (అన్ని సంఘాలలో సాధారణంగా వుండేవి) సార్వజనీనాల విశేషాంశాలు (ప్రతి ఒక్క సంఘంలో ప్రత్యేకంగా వుండేవి) కనుగొని, మొత్తం మీద మనిషిని, మానవ జాతిని పాలించే జైవిక, సాంస్కృతిక, సాంఘిక న్యాయసూత్రాలను అన్వేషిస్తుంది. కాలానికి ప్రాంతానికి అనువర్తించే మనిషికి సంబంధించిన అన్ని అంశాల సమైక్యతా భావాన్ని సంపూర్ణత్వంగా వివరించారు. అందుచేత మానవశాస్త్రం సంపూర్ణ శిక్షణాభ్యాసంగా ప్రకటించబడింది.

సంపూర్ణత్వం మానవ శాస్త్ర ప్రధాన విశేషం కాగా, మానవుడి వివిధాంశాలను ప్రాతిపదికగా తీసుకొని, ప్రముఖ పండితులు మానవ శాస్త్రాన్ని ఉపవిభాగాలుగా విభజించారు. దీని ఫలితంగా మానవ శాస్త్రం రెండు ప్రధాన ఉపక్షేత్రాలుగా విభజించ బడింది. శారీరక మానవ శాస్త్రం, సాంస్కృతిక మానవశాస్త్రం లేదా సాంఘిక మానవశాస్త్రం. శారీరక మానవ శాస్త్రం - తులనాత్మక జంతు వృక్ష రూపపరిశీలనా శాస్త్రం, మానవ జన్యు శాస్త్రం అని రెండు శాఖలుగా విభజించబడింది. అలాగే సాంస్కృతిక లేదా సాంఘిక మానవ శాస్త్రం పురావస్తు శాస్త్రం, నరవర్గ శాస్త్రం, భాషా శాస్త్రం, నరవర్గవర్ణనా శాస్త్రం, అనుప్రయుక్త మానవ శాస్త్రం అనే శాఖలుగా విభజించబడింది. శారీరక మానవ శాస్త్రం మానవ పరిణామం గురించి ప్రజల శారీరక వ్యత్యాసాల గురించి వివరిస్తుంది. శారీరక మానవ శాస్త్రంలోనే తులనాత్మక జంతు, వృక్ష రూప పరిశీలన శాస్త్రం ప్రజలలో కాలక్రమేణా జైవిక వ్యత్యాసాలు ఉత్పన్నమయ్యే యంత్రాంగాన్ని గురించి వివరిస్తుంది. సాంస్కృతిక లేదా సాంఘిక మానవ శాస్త్రం ఇటీవలి గతంలోనూ, సమకాలీనంగాను సమాజాలు, గతించిన సంస్కృతులవల్ల తెలియవచ్చిన సాంస్కృతిక పరిణామం వివరిస్తుంది. ఈ విషయంలో పురావస్తు శాస్త్రం కాలగర్భంలో అంతరించిన సంస్కృతులను, సాంస్కృతిక పరిణామం తీరుతెన్నులను అధ్యయనం చేస్తుంది. భాషా శాస్త్రం

మానవ భాషల్లో చారిత్రక మార్పులు, ప్రస్తుత వ్యత్యాసాలు అధ్యయనం చేస్తుంది. నరవర్గవర్ణనా శాస్త్రం ప్రత్యేకించి ఒక సమకాలీన సంస్కృతి లేదా ఇటీవలి గతంలో ఏదైనా ఒక నిర్దిష్ట సంస్కృతి గురించి సోదాహరణంగా వివరిస్తుంది. నరవర్గ శాస్త్రం చరిత్ర, వివిధ సంస్కృతుల అభివృద్ధి విధానం తెలియజేస్తుంది. నరవర్గ వర్ణనాశాస్త్రం వర్ణనాత్మకమైనదైతే, నరవర్గ శాస్త్రం తులనాత్మకమైంది. నరవర్గ వర్ణనా శాస్త్రం గ్రంథాలపై ఆధారపడక, క్షేత్ర కృషితో ముడిపడి వుంటుంది. నరవర్గ శాస్త్రవేత్త అనేక నరవర్గ వర్ణనలను వినియోగించుకొని, సంస్కృతులను బేరీజువేసుకొని, విశ్వజనీనాలు, సార్వజనీనాలు, ప్రత్యేక విశేషాంశాలను తెలుకోగలుగుతారు. నరవర్గ శాస్త్రవేత్త తనకు గ్రంథాలయాల్లో లభించిన నరవర్గ వర్ణనానివేదికను వినియోగించుకోగలుగుతాడు. నరవర్గ శాస్త్రం, నరవర్గ వర్ణనా శాస్త్రం రెండూ కూడా, గణనీయంగా అభివృద్ధినొంది సామాజిక శాస్త్రాలకు మానవశాస్త్రం పెద్ద ఎత్తున దోహదం చేసేందుకు ఉపకరించాయి. అనేక సమాజాల్లో సంప్రాప్తించే కొన్ని అనుభవపూర్వర సమస్యలకు పరిష్కారాలను అన్వేషించేందుకు పాలనా యంత్రాంగానికి ఇవి విజయవంతంగా ఉపకరిస్తున్నాయి. దీని ఫలితంగా అనుప్రయుక్త మానవశాస్త్రం మానవ శాస్త్ర విభాగాల్లో ఒక ప్రత్యేక శాఖగా ఒక విశిష్టతను సంతరించుకొంది. ఈ విధంగా ఇరవయ్యవ శతాబ్దం ఆరంభంలో మానవశాస్త్రం ఆపాదించుకొన్న నిర్వచనం, అర్థం అనుసరించి మానవశాస్త్రం మానవుడిని ఒక సంపూర్ణ జీవిగా విశ్లేషించి చూపే శాస్త్రంగా, తులనాత్మక, సంపూర్ణాత్మక మానవతాదాయక అధ్యయన రంగంగా వివరించబడింది.

### 1.5.2 ఇటీవలి సంవత్సరాల్లో నిర్వచనం, అర్థవివరణ

1950 నుండి మానవ శాస్త్రంలో ఉద్దండులైన శాస్త్రజ్ఞులు సాధర్మ్య జాతి (Homo Sapiens) గురించి మరింత అధికంగా తెలుసుకోవాలనే దీక్షతో కృషిచేయ సాగారు. గతమూడు దశాబ్దాలుగా ప్రపంచంలో మారుమూల ప్రాంతాలను చేరుకొని అక్కడి ప్రజల జీవన విధానం తెలుకొనడం మానవశాస్త్రవేత్తలకు సాధ్యపడింది. దీని ఫలితంగా మానవ శాస్త్రవేత్తలు దాదాపు సకల మానవ సమాజాల గురించి క్రమబద్ధంగా అపారమైన సమాచారం సేకరించగలిగాడు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కారణంగా మానవ సమాజం శరవేగంతో స్వయం పరిణామం పొందుతున్న విషయాన్ని గ్రహించ గలిగారు. ఈశతాబ్దం చివరినాటికి, ఆదిమ సమాజాలు కాలగర్భంలో అంతరించి పోతాయి, పల్లీయ సమాజాలు అదృశ్యమౌతాయి, చాలా అభ్యుదయ మానవ సమాజాలు అధునాతన పట్టణ సమాజాలుగా మారుతాయి. అందుచేత భవిష్యత్ సమాజం విస్తృత ప్రాంతాలలో చెల్లాచెదురై అవిభాజ్య స్థిరీకృత నివాసాల్లోకి వ్యాకోచిస్తుంది. మానవ సమాజం మొత్తం మీద దాదాపు వేయ్యికోట్లకు చేరుకుంది. మానవులు చిరకాలం జీవిస్తారు. పునరుత్పత్తికి లైంగిక కలాపాల అవసరం ఉండదు. పునరుత్పత్తి స్వయం ఎంపిక ప్రాతిపదికగా నియంత్రింపబడి, జన్యుపరంగా నిర్వహింపబడుతుంది. యువతరం సామాజీకరణ సులభతరమౌతుంది. ధనంతో ప్రమేయం లేకుండానే ఆర్థికవ్యవస్థ సాగుతుంది. కొద్ది మంది పనిచేస్తుండగా జనాబాలో హెచ్చు మంది విశ్రాంతిని అనుభవిస్తారు. మానవులు అంతరిక్షంలో కాలనీలను నెలకొల్పుతారు. వచ్చే వంద లేక ఐదు వందల సంవత్సరాల్లో ఈ పరిణామాలన్ని సంభవిస్తాయి. భవిష్యత్తులో, గతంలోవలెనే మానవుడు తనజీవితాన్ని సార్థకం చేసుకొనేందుకుగాను సమాజం అవసరమౌతుంది. సంభావనీయత (Possibilities), ఐచ్ఛికత, గత్యంతర పరంగా మానవ శాస్త్రవేత్తలు భవిష్యత్తును అధ్యయనంచేసే విధానం అవలంభించడం ప్రారంభించారు. మానవజాతి భవిష్యత్తును నిర్మించుకొనేందుకు దోహదం చేసేదిగా మానవ శాస్త్రపరిజ్ఞానం గతానికి సంబంధించినదీ, ప్రస్తుత మానవతకు సంబంధించినదీ కూడా ప్రధానాంశంగా కొనసాగుతుంది. మానవతను ఈ విధంగా అవగాహన చేసుకొని మానవ శాస్త్రజ్ఞులు మానవుడు గతంలో ప్రస్తుతంలో జీవిస్తూ, భవిష్యత్తుకు ఎదురు చూస్తున్నాడని తేల్చారు. ఈ నూతన వ్యవస్థీకరణ దృష్ట్యా మానవ శాస్త్రాన్ని, సర్వే సర్వత్రా, సర్వ కాలికంగా మానవుడికి సంబంధించిన అంశాలన్నిటి అధ్యయన విద్య అని పునర్నిర్వచించడం జరిగింది. ఈ అంశాలన్నింటిలో జైవిక, సాంస్కృతిక, సాంఘిక అంశాలు; అన్ని ప్రాంతాలు అంటే ప్రపంచంలోని ప్రతి ఒక్క ప్రాంతం, అంతరిక్షం సైతం; గతం, వర్త మానం, భవిష్యత్తులకు సంబంధించిన అన్ని కాలాలు ఇందులో చేరివున్నాయి.

BRAOU

ఈ పద్ధతిలో మానవ శాస్త్రవేత్తలు వారి విషయాన్ని పునర్నిర్వచించుకొన్నప్పుడు, అన్ని సంపన్న దేశాల్లోని స్త్రీ స్వాతంత్ర్యం ఉద్యమ సారథులూ మానవ శాస్త్రవేత్తలు పురుషులతోబాటు స్త్రీలను కూడా అధ్యయనం చేయాల్సి వున్నదని సబబుగానే సూచించారు. కాలానుగుణంగా మానవ శాస్త్రవేత్తలు మానవ శాస్త్రాన్ని అన్ని ప్రాంతాల్లోనూ, అన్ని కాలాల్లోనూ అన్ని స్థాయిల్లోనూ, మానవజాతి అధ్యయనంగా నిర్వచించారు. ఈ నిర్వచనంలో 'పురుషుడు' స్థానంలో మానవజాతి, మానవ జీవ కోటి, మానవుడు, మానవతా, మానవత్వం అని లైంగికవిచక్షణకు అతీతంగా ఉండేట్టు మార్చారు. ఇప్పుడు మానవ శాస్త్రం శబ్ద లక్షణపరంగా అన్ని ప్రాంతాల్లోను, అన్ని కాలాలల్లోను, అన్ని స్థాయిల సంక్లిష్టతను సంతరించుకొన్న మానవ జాతి అధ్యయనమని, మానవశాస్త్రాన్ని వివిధ ఉపభాగాలుగా విభజించడం సైతం పునఃపరిశీలించబడింది. ఇప్పుడు శారీరక మానవశాస్త్రం, జై వక మానవ శాస్త్రం ఒకదానినొకటి వాడడం జరుగుతుంది. పురావస్తు శాస్త్రం పురావస్తు మానవశాస్త్రంగా పునర్వ్యవస్థీకరించి, భాషాశాస్త్రాన్ని భాషాసంబంధ మానవ శాస్త్రంగా మార్పు చేసారు. సాంఘిక మానవ శాస్త్రం, సాంస్కృతిక మానవ శాస్త్రం, ఒకే శాఖగా కలగలిపివేసి, సాంఘిక - సాంస్కృతిక మానవ శాస్త్రం రూపొందించారు. ఎందుచేతనంటే సమాజం సంస్కృతి పరస్పరానుబంధితభావాలే. అనుప్రయుక్త మానవ శాస్త్రం మానవశాస్త్రంలో ఒక ప్రత్యేక ప్రధాన శాఖగా పరిగణనలోనికి వచ్చింది. గతంలో వలెగాక, మానవ శాస్త్రవేత్తలు శారీరక మానవ శాస్త్రం లేదా జైవిక మానవ శాస్త్రం, పురావస్తు మానవ శాస్త్రం, భాషాసంబంధ మానవ శాస్త్రం, సాంఘిక-సాంస్కృతిక మానవ శాస్త్రం, అనుప్రయుక్త మానవ శాస్త్రం, మానవ శాస్త్రంలో ప్రధాన విభాగాలుగా గుర్తించారు. ప్రస్తుతం నరవర్గ వర్ణనా శాస్త్రం, నరవర్గ శాస్త్రం, సాంఘిక-సాంస్కృతిక మానవశాస్త్రంలో ఉపశాఖలుగా గుర్తింపుపొందాయి. ఇంతేగాక, కుటుంబ, బంధుత్వ మానవశాస్త్రం, ఆర్థిక మానవ శాస్త్రం, రాజకీయ మానవ శాస్త్రం, విద్యావిషయక మానవ శాస్త్రం, వైద్యసంబంధ మానవ శాస్త్రం, పరిసర వాతావరణసంబందిత మానవ శాస్త్రం, న్యాయసంబంధ మానవ శాస్త్రం, నరవర్గ సంగీత సంబంధ మానవ శాస్త్రం, పట్టణ మానవశాస్త్రం, జానపద మానవ శాస్త్రం, జానపద కళా మానవశాస్త్రం, ఇలా అత్యధిక సంఖ్యల్లో ప్రత్యేక విభాగాలు ఏర్పడి సాంఘిక-సాంస్కృతిక మానవ శాస్త్రంలో నరవర్గశాస్త్ర సంబంధిత ప్రత్యేక ఉప-క్షేత్రాలుగా నెలకొల్పబడ్డాయి. వీటికితోడు, మానవ శాస్త్రంలో మానవ జాతి జైవిక, సాంఘిక, సాంస్కృతిక భవిష్యత్తుకు సంబందించి వివరించే భవిష్యత్సంబంధ మానవశాస్త్రం ఒక వర్ధమానశాఖగా రూపుదిద్దు కోవాల్సివుంది. ప్రస్తుతం మానవ శాస్త్రం ఒక సమగ్ర, తులనాత్మక, పరిపూర్ణత మానవతా క్షేత్ర అధ్యయనంగా శాస్త్ర ప్రపంచంలోని జైవిక శాస్త్రాలు, సామాజిక శాస్త్రాలు, మానవ ధర్మశాస్త్రం, తదితర అధ్యయన శాఖల్లో ఒకటిగా పరిగణింపబడుతోంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

మానవ శాస్త్రం ఆధునిక నిర్వచనాన్ని రాయండి.

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

## 1.6 సారాంశం

ఈ భాగంలో మానవ శాస్త్రం అర్థం, నిర్వచనం, పుట్టుపూర్వోత్తరాల నుండి నేటి వరకు తెలుసుకున్నాం. మానవులు (Homo Sapiens) అని పిలవబడే ఏకైక జాతిని క్రమబద్ధంగా పరిశీలించేదిగా శబ్ద లక్షణ పరంగా



B R A O U

మానవ శాస్త్రాన్ని నిర్వచించవచ్చు. మానవ శాస్త్ర పరిజ్ఞానం శరవేగంతో అభివృద్ధి సాధించినందున, మానవశాస్త్రాన్ని వివిధ ఉపవిభాగాలుగా విభజించడం సైతం పునఃపరిశీలించబడింది. గతంలో వలె గాక మానవశాస్త్రవేత్తలు శారీక మానవ శాస్త్రం, లేదా జైవిక మానవ శాస్త్రం, పురావస్తు మానవ శాస్త్రం, భాషా సంబంధ మానవ శాస్త్రం, సాంఘిక-సాంస్కృతిక మానవ శాస్త్రం, అను ప్రయుక్త మానవ శాస్త్రం మానవ శాస్త్రంలో ప్రధాన విభాగాలుగా గుర్తించారు.

ప్రస్తుతం మానవ శాస్త్రం ఒక సమగ్ర, తులానాత్మక, పరిపూర్ణత మానవతా క్షేత్ర అధ్యయనంగా శాస్త్ర ప్రపంచంలోని జైవిక శాస్త్రాలు, సామాజిక శాస్త్రాలు, మానవ ధర్మ శాస్త్రం, తదితర అధ్యయన శాఖల్లో ఒకటిగా పరిగణింపబడుతోంది.

## 1.7 పదకోశం

| | |
|---|---|
| 1. వికసనకాలం | సుమారు క్రీ. శ. 1690 నుండి క్రీ.శ. 1789లో ఫ్రెంచి విప్లవం చెలరేగేవరకు మధ్యకాలంలో ఐరోపా చరిత్రకాలం. |
| 2. పునరుజ్జీవనకాలం | క్రీ.శ. 14వ శతాబ్దంతో ప్రారంభమై క్రీ.శ. 17వ శతాబ్దం వరకు విస్తరించిన ఐరోపా చరిత్రకాలం. |
| 3. అనాగరికత | 19వ శతాబ్దికి పరిణామ మానవ శాస్త్రవేత్తల అభిభాషణలో, ఇది తోట పని, వ్యవసాయం, గృహానికి పరిమితంగా పశుపోషణ, లిపి తెలియని సాంస్కృతిక వికసన స్థాయి. |
| 4. నాగరికత | 19వ శతాబ్ది పరిణామ మానవ శాస్త్రవేత్తల కథనం ప్రకారం పెద్ద పట్టణ కేంద్రాలు, గోరీలకు సంబంధించిన పౌరపనులు, వ్రాయడం, శాస్త్ర విజ్ఞానం, సాంఘిక, ఆర్థిక తరగతులు, రాష్ట్రాల వ్యవస్థీకరణ విశేషాంశాలు గల సాంస్కృతిక వికసన స్థాయి. |
| 5. ప్రాచీనకాలం | క్రీ.పూ. 5వ శతాబ్దికి, క్రీ.పూ. 4వ శతాబ్ది చివరి దశకు మధ్య కాలంలో గ్రీకు నాగరికతా సమయం. |
| 6. సంస్కృతి | మానవసమూహ మొత్తం జీవనసరళి. మానవ సమూహం మానసిక, సంబంధబాంధవ్యం, భౌతిక సాంకేతిక విధానం, ఉత్పత్తులను ఇది ఆచరిస్తుంది. పనిముట్లు, చిహ్నాలు, నమ్మకాలు, ప్రవర్తనా సంబంధాల నిబంధనలు, వైకరులు, విలువలు, మొ॥ అన్నీ ఇందులో వున్నాయి. అందుచేత సంస్కృతి ప్రజల ప్రవర్తన, ప్రవర్తన పర్యవేక్షించే నిబంధనలు, పనిముట్లు, కళారూపాలు సంబంధించినది. |
| 7. తొలి మానవశాస్త్రం | క్రీ.పూ. 4 వ శతాబ్దంలో కనిపెట్టినప్పటి నుండి, క్రీ.శ. 18వ శతాబ్దంవరకు మానవశాస్త్రం. |
| 8. పరిణామం | డార్విన్ కథనప్రకారం పరిణామం అంటే సవరణల ద్వారా వారసత్వసంతతి మానవశాస్త్రంలో జైవిక రూపంగా మార్పు, సంస్కృతి, రూపంలో మార్పు, సమాజం, లేదా, పరిసరాలకు మానవదత్తత పరిణామంగా పిలవబడుతోంది. |
| 9. చారిత్రకకాలం | తగినన్ని చారిత్రిక సంబంధమైన గ్రంథాలు ఉత్పత్తి చేయగలిగిన స్థితికి మానవులు చేరుకోగలిగిన తరువాతి కాలం. |

BRAOU

| | | |
|---|---|---|
| 10. | సంపూర్ణత్వం | జైవిక, సాంఘిక, సాంస్కృతిక, విషయాలలో అన్ని సమయాలకు, అన్ని ప్రాంతాలకు వర్తించే సంపూర్ణ మానవస్థితికి సంబంధించిన అంశం. |
| 11. | ఆధునిక మానవశాస్త్రం | ప్రస్తుత శతాబ్ది ప్రారంభంలో వేళ్ళూనిన, గతమూడు దశాబ్దాలకు చెందిన మానవశాస్త్రం. |
| 12. | పందొమ్మిదవ శతాబ్ది మానవశాస్త్రం | పందొమ్మిదవ శతాబ్దంలో వ్యవస్థీకృత విద్యావిషయక శిక్షణగ రూపొందించిన మానవశాస్త్రం. |
| 13. | చరిత్ర పూర్వకాలం | మానవుడు తొలిత ఆవిర్భవించిన కాలంనుండి లిఖిత చరిత్ర వరకుగల మధ్యకాలం. |
| 14. | ఆటవికత | 19వ శతాబ్ది పరిణామతత్వం ప్రకారం తోటపని, వ్యవసాయం, లిపిలేని సాంస్కృతిక వికసనదశ. |
| 15. | సమాజం | జీవించేందుకు, శ్రేయస్సుకు ఒకరిపై మరొకరు ఆధార పడుతూ సమిష్టి సంస్కృతి అంలంబించే ఏ ప్రజాసమూహం. సమాజం సంస్కృతి ఒకటికాదు. ఒక మానవసమాజం ప్రజలతో రూపొందుతుంది. ఒక సంస్కృతి ప్రజల ప్రవర్తన ప్రవర్తనను పాలించే నిబంధనలు, కళారూపాలు లేక పనిముట్లతో సమ్మిశ్రితం. ఒక వ్యక్తి ఒక సమాజానికి చెందినవాడని మనం అనవచ్చుకాని ఒకవ్యక్తి ఒక సంస్కృతికి చెందినవాడనటం తప్పు; సమాజం సంస్కృతిని నెలకొల్పుతుంది. సమాజం సంస్కృతి లేకుండాను, సంస్కృతి సమాజం లేకుండాను వుండలేవు. ఒకదాని అవగాహన, మరో అంశ అవగాహనకు దారి తీస్తుంది. |

## 1.8 చదవ దగిన గ్రంథాలు


| | | |
|---|---|---|
| 1. | Brew, J.O (ed) | One hundred years of Anthropology. |
| 2. | Clyton, J.A (ed) | Applied Anthropology: Readings, the uses of the science of Man. |
| 3. | Dube, S.C. | Authropology; The study of Man. |
| 4. | Hays, H.R. | From Ape to Angel |
| 5. | Herskovits, M.J. | Man and His works: The science of cultural Authropology. |
| 6. | Hoebel & Weaver T | Authropology and the Human Experience. |
| 7. | Kessler, E.S. | Authropology; The Humanizing. |
| 8. | Kluckholin, C | Mirror for Man. |
| 9. | Kroeber, A.L. | Antropology. |
| 10. | Leaf, M.J (etal) | The frontiers of Anthropology; An introduction to Anthropologic Thinking. |
| 11. | Majumdar and Madan | An introduction to Social Anthropology. |
| 12. | Srinivas M.N (ed) | Methods in Social Anthropology. |
| 13. | Tylor, E.B. | Anthropology. |




BRAOU

14. Benedict, R — Patterns of culture.
15. Honigmann, J.J. — The world of Man.
16. Linton, R — The study of Man.
17. Lowie, R.H. — The History of Ethnological Theory.
18. Wissler, C — Introduction to Social Anthropology.
19. మానవ శాస్త్రం — తెలుగు అకాడమి, హైదరాబాదు.

## 1.9 నమూనా పరీక్ష ప్రశ్నలు.

**I. క్రింది వాటికి 30 పంక్తులలో సమాధానం రాయండి.**

1. మానవ శాస్త్ర శబ్దలక్షణ పూర్వక నిర్వచనాన్ని చర్చించండి.
2. తొలి మానవ శాస్త్రాన్ని నిర్వచించి దాని అర్థాన్ని వివరించండి.
3. పందొమ్మిదవ శతాబ్దపు మానవ శాస్త్రాన్ని నిర్వచించి దాని అర్థాన్ని వివరించండి.
4. తొలి మానవ శాస్త్రానికి, పందొమ్మిదవ శతాబ్దం మానవ శాస్త్రానికి నిర్వచనం, అర్థ వివరణల విషయంలో సారూప్యతలను వ్యత్యాసాలను పేర్కొనండి.

**II. క్రింది వాటికి 15 పంక్తులలో సమాధానం రాయండి.**

1. క్రీ.శ. 20వ శతాబ్ది ప్రారంభ దశలోని మానవ శాస్త్రంను నిర్వచించి, అర్థాన్ని సంక్షిప్తంగా రాయండి.
2. ఈనాటి మానవ శాస్త్రాన్ని నిర్వచించి దాని అర్థాన్ని విశదీకరించండి.
3. వివిధ కాలాలలోని మానవ శాస్త్రపు నిర్వచనాలను పునఃసమీకరించండి.

B R A O U

# భాగం - 2 : మానవ శాస్త్రం పరిధి

విషయక్రమం


2.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

2.1 పరిచయం

2.2 తొలి మానవ శాస్త్ర పరిధి

2.2.1 ఆరంభదశలో మానవశాస్త్రం పరిధి

2.2.2 శైశవదశలో మానవశాస్త్రం పరిధి

2.3 పంతొమ్మిదవ శతాబ్దంలో మానవశాస్త్రం పరిధి

2.3.1 బాల్యదశలో మానవ శాస్త్రం పరిధి

2.3.2 విద్యాధ్యయనంగా పరిణతి చెందకముందు మానవ శాస్త్రం పరిధి

2.4 ఆధునిక మానవ శాస్త్ర పరిధి

2.4.1 పరిణీత అధ్యయనంగా మానవ శాస్త్రం పరిధి

2.4.2 ఈనాడు మానవ శాస్త్రం పరిధి

2.5 సారాంశం

2.6 పదకోశం

2.7 చదవ దగిన పుస్తకాలు

2.8 నమూనా ప్రశ్నలు


## 2.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

మానవ శాస్త్ర పరిధిని పరిచయం చేయడమే ఈ భాగం ముఖ్య లక్ష్యం.

ఈ భాగం చదివిన తరువాత మీరు

1. మానవ శాస్త్ర అధ్యయనం రూపొందినప్పటి నుండీ ఏ విధంగా విస్తృతమైందీ వివరించగలరు.
2. ఆధునిక మానవ శాస్త్ర పరిధి సర్వ సాధారణమెలా అయిందీ వివరించగలరు.
3. ఆధునిక మానవ శాస్త్ర పరిధిని, బహుముఖ దృక్పథాన్ని వివరించగలరు.
4. ఇతర శాస్త్రాల అధ్యయనాల కంటే మానవ శాస్త్రం పరిధి విస్తృతమైనదిగా ఎలా అయిందో కూడా ఈ పాఠం తెలియ చెబుతుంది.

## 2.1 పరిచయం

ఇంతకు ముందు భాగంలో మనం మానవశాస్త్రం పరిభాష పుట్టుపూర్వోత్తరాల నుండి నేటి వరకు దాని నిర్వచనం, అర్థ వివరణ గురించి ఆధునిక నిర్వచనం, దాని అర్థం, సర్వే సర్వత్రా యెల్లకాలాల్లోనూ సకల నరజాతి అవగాహనకు ఏ విధంగా విస్తృత ప్రాతిపదికను కల్పిస్తున్నదీ తెలుసుకున్నాము. ఈ భాగంలో మనం మానవ శాస్త్ర అధ్యయనం రూపొందినప్పటి నుండి ఏ విధంగా విస్తృతమైనది తెలుసుకుందాము.



BRAOU

Dr. BRAOU LIBRARY Acc. No: CM-0301
Class No:

## 2.2 తొలిమానవ శాస్త్ర పరిధి

### 2.2.1 ప్రారంభ దశలో మానవ శాస్త్రం పరిధి

అధ్యయనంగా రూపొందుతూ మానవ శాస్త్రం పరిధి విస్తృతమైంది. ప్రాచీన కాలంలో దీనిని కనిపెట్టిన సమయంలో మానవులకు సంబంధించినదిగా దీని పరిధి నిర్వచింపబడింది. అయితే, మానవ శాస్త్ర పరిధిలో ఇమిడే విషయాలేమిటో, మానవ శాస్త్రంలో నిక్కచ్చిగా పాఠ్యాంశాలేమిటో నిర్దేశించలేదు.

### 2.2.2 శైశవావస్థలో మానవశాస్త్ర పరిధి

ఆ తరువాత పునరుజీవన కాలంలో విద్యాధ్యయనాల్లో ఒకటిగా మానవశాస్త్రం స్థానం పొందగలిగింది. అయితే దీని సైద్ధాంతిక పరిధి విస్తృతంగా వుందేకాని, అసలు పరిధి సంకుచితం. ప్రపంచ వ్యాప్తంగా మానవుల శారీరక, నైతిక ప్రమాణాల అధ్యయనంపై మానవ శాస్త్రం సైద్ధాంతిక పరిధి ప్రాధాన్యత వక్కాణించింది. అయితే, అమల్లో మటుకు వింత ప్రజల, వింత సంప్రదాయాలపై చర్చకు మాత్రమే దీని పరిధి పరిమితమైపోయింది.

ఆ తరువాత వచ్చిన వికసన కాలంలో ఒక సంపూర్ణ అధ్యయన రంగంగా మానవ శాస్త్రం అభివృద్ధి చెందేందుకు అవకాశం కల్పించబడింది. స్థలకాలాల్లో మానవత్వం ప్రగతితో బాటుగా, జంతుమూలం, సాంఘిక, సాంస్కృతిక అభివృద్ధి అధ్యయనంగా దీని పరిధి గుర్తించబడింది.

## 2.3 పంతొమ్మిదవ శతాబ్దపు సామాజిక మానవశాస్త్ర పరిధి

### 2.3.1 బాల్యావస్థలో మానవశాస్త్ర పరిధి

పంతొమ్మిదవ శతాబ్ది ప్రవేశంతో మానవశాస్త్రం బాల్య దశలో అడుగుపెట్టింది. ఒక స్వతంత్ర ప్రతిపత్తి గల పరిజ్ఞాన విభాగంగా మేధావులు దీనిని ప్రచారంలోకి తెచ్చిరు. మానవ ప్రకృతి సమ్యక్ చిత్రణ చుట్టూతా మానవశాస్త్రం పరిధి కేంద్రీకరింప బడ్డదని వారు అభివర్ణించారు. మానవ ప్రకృతి చేపట్టడంలో మొత్తం మానవాళి జైవిక (Biological), సాంఘిక, సాంస్కృతిక ప్రకృతికి సంబంధించి, దీని పరిధి వుండేది. జీవ ప్రపంచంలో భాగంగా మానవులు పరిణామంచెంది, తతిమ్మా జీవరాసుల్లో కనపడని విశిష్ట గుణాల్లో చాలా వాటిలో కొన్ని జైవిక లక్షణాలు సంతరించుకొన్నట్లు దీని పరిధి స్పష్టం చేసింది. ఈ శారీరక లక్షణాలతో మానవులకు ప్రత్యేకమైన సాటిలేని జైవిక ప్రకృతి ఆపాదించబడింది. తమకు మాత్రమే ప్రత్యేకంగా వున్న యీ విచిత్ర జైవిక ప్రకృతితో మానవులు సంస్కృతిని, సమాజాన్ని సృష్టించుకో నారంభించారు. అందుచేతనే, మానవుల జైవిక, సాంస్కృతిక సాంఘిక ప్రకృతి వైవిధ్యంలోనే ఒకదానితో నొకటి పెనవేసుకొనివుంది. ఈ విధంగా మానవశాస్త్రం పరిధిలో జైవిక, సాంస్కృతిక, సాంఘిక పరమైన మానవ ప్రకృతి సమ్యక్ చిత్రం యొక్క క్రమబద్ధ చిత్రణ కూడా చేరింది. వాస్తవానికి దీని పరిధి ఎంత విస్తృత ప్రాతిపదికగా వున్నదంటే, అఖిల ప్రపంచంలో సార్వకాలీనంగా సర్వమానవావస్థలూ యిందులో చేరి వున్నాయి.

### 2.3.2 ఒక అధ్యయన శాస్త్రంగా పరిణతి చెందక ముందు మానవశాస్త్ర పరిధి

పంతొమ్మిదవ శతాబ్దం ఉత్తరార్ధంలో, మానవశాస్త్రం పరిపక్వ దశకు కొంచెం ముందుగా ఉన్నతస్థాయి చేరుకోగలిగి, ఒక స్వతంత్ర, వ్యవస్థీకృత విద్యాధ్యయనంగా రూపుదిద్దుకొంటుంది. అపరిపక్వ విద్యాధ్యయన శాస్త్రాల్లో అప్పట్లో ఇది కూడా ఒకటి. ఇంచు మించు పరిణతిదశ చేరుకొన్నందున, దీని పరిణతి కోసం దీని పరిధిపై కొంత స్వతంత్ర యోచన, స్వంత భావాలు బహిర్గతం చేసుకొగలిగింది. దీని పరిధిపై వెల్లువికి వచ్చే ఒక పరంపర కొంతవరకు పంతొమ్మిదవ శతాబ్దం ఆరంభంలో మానవ శాస్త్ర పరిధి భావాలకు

విభిన్నంగా వుంటాయి. పంతొమ్మిదవ శతాబ్ది ఉత్తరార్థంలో మానవశాస్త్ర రంగంలో నిష్ణాతులు ఈ అధ్యయన శాస్త్రం యొక్క పరిధి గురించి విభిన్నాభిప్రాయాలు వెలిబుచ్చారు. కొందరు దీని పరిధిని చరిత్ర గమనంలో మానవుల మూలం, పరిణామ దశలనుండి ప్రస్తుత ఆదిమ స్థాయి వరకు పరిమితం చేశారు. మరి కొందరు దీని పరిధిని మానవుల ఆవిర్భావం నుంచి చరిత్ర పూర్వచారిత్రక దశలద్వారా ఆదిమ వాసులు, పల్లీయులు నాగరకులతో సహా ప్రస్తుత ప్రజల వరకు విస్తరించారు. తొలినిర్వచనం ప్రకారం మానవశాస్త్ర పరిధి మానవుల ఆవిర్భావం నుంచి ఆదిమవినులస్థితి గతుల వరకు పరిమితం చేసినందున, ఈ పరిధి విశ్వజనీనతకు సమీపంలె వున్నట్లు భావించబడింది. తరువాతివారు, యీ పరిధిని మానవుల ఆవిర్భావం నుండి ఈనాటి నాగరిక మానవులు వరకు విస్తరించారు. క్లుప్తంగా , ఇది మొత్తం మానవ జాతినంతటినీ పరిగ్రహించింది. ఇది కాలానికి గాని, స్థలానికి గాని, కనీసం మానవజాతి వికసనావస్థకుగాని పరిమితం కాలేదు. అందుచేతనే పరిధి విశ్వజనీయమైందిగా వివరించబడింది. ఇందువల్ల, కొందరు మానవ శాస్త్రవేత్తలననుసరించి ఈ అధ్యయనం పరిధి రీత్యా విశ్వజనీయతకు సమానమైనందైతే, మరికొంత మంది మానవశాస్త్రవేత్తల ననుసరించి దీని పరిధి విశ్వజనీనమైంది.

## 2.4 ఆధునిక మానవశాస్త్ర పరిధి

### 2.4.1 పరిణిత అధ్యయన శాస్త్రంగా మానవశాస్త్ర పరిధి

ఇరవయ్యవ శతాబ్ద ప్రథమార్థంలో, మానవశాస్త్రం శాఖోపశాఖలతోను, విస్తృత విశ్వజనీన పరిధితోనూ సంక్లిష్ట అధ్యయన శాస్త్రంగా పరిణతి చెందింది. గతంలోను, వర్తమానంలోనూ మానవులు జైవిక ప్రాణులుగా (Biological Species), సంస్కృతిని సృజించుకొని, సంస్కృతిలో పయనించే జీవరాసిగా, ప్రపంచంలో విస్తరించిడం జరిగింది. గతంలోను, వర్తమానంలోను జీవశాస్త్రం, సంఘం, సంస్కృతిలను ఆవృతం చేస్తు సకల మానవాళికి చెందిన అన్ని అంశాలపైనా ఈ పరిధి కేంద్రీకృతమైంది. స్థలకాలాదులకు ఈ పరిధి పరిమితం కాలేదు. ఒక్క మానవజాతికే మాత్రమే ఇది పరిమితం. మానవ జాతికి సంబంధించిన ప్రతీదీ దీని పరిధిలోకి వచ్చిచేరుతుంది. సంపూర్ణ మానవ ప్రవృత్తిని ఇది పరిగ్రహిస్తుంది. ఏకకాలంలో మానవ ప్రవృత్తి జైవిక, సాంస్కృతిక, సాంఘిక పరంగా సమ్యక్ సంపూర్ణమై వుంటూ, జైవిక , సాంస్కృతిక, సాంఘిక విభాగాలు కలిగి వున్నప్పటికీ, ఏఒక్క భాగం మరొక దానితో విడదీయరాని ఒక అంశీభూతమని మించి విడదీయలేము. మరోలా చెప్పాలి అంటే యీ అంశీ భూతాల పరిజ్ఞానం లేకుండా సంపూర్ణత్వం అవగాహన కాదు. అందుచేతనే, సంపూర్ణత్వం అంటే మానవుల విభిన్నాంశాల ఏకత్వం. ఇదే "సంపూర్ణ (Holistic) దృక్పథం. మానవశాస్త్రం మొత్తం మానవతను తులనాత్మకంగా అధ్యయనం చేసి, మానవులలోని ప్రాపంచికాలను, సర్వసాధారణతలను, ప్రత్యేకతలను మినహాయించడం ద్వారా ఈ సంపూర్ణ దృక్పథం లేదా అభిప్రాయం సంతరించుకోగల్గింది. క్లుప్తంగా, మానవశాస్త్రం పరిధి సర్వే సర్వత్రా సర్వకాల సర్వావస్థల్లోనూ మానవ ప్రవృత్తిపై దృష్టి సారించ గలిగింది. ఇది సర్వమానవులను ఇముడ్చుకుంది. ఇది భూభాగంలోని ఏ ఒక్క స్థలానికి, ఏ సమయానికి చెందిన మానవుల్ని విడనాడలేదు. ఫలితంగా, మానవశాస్త్రం పరిధి విశ్వజనీనమని నిర్వచించారు. అయితే, పంతొమ్మిదవ శతాబ్ది చివరిలో విశ్వజనీనమని, లేదా, విశ్వజనీనతకు సమానమని గాని నిర్వచించబడిన మానవశాస్త్ర పరిధికి ఇది భిన్నమైంది.

### 2.4.2. మానవ శాస్త్ర పరిధి

పరిణతి పొందిన తరువాత, ప్రత్యేకించి గత ముప్పయి సంవత్సరాల్లోను, మానవ శాస్త్రం శరవేగంతో పెరిగి, దాని స్వరూప, వ్యక్తిత్వాలను రూపొందించుకొంది. ఈ అభివృద్ధితో పాటుగా, మానవుల భావిక కూడా మానవశాస్త్రం పరిధిని విస్తరించి, దీని విశ్వజనీపరిధిని వాస్తవంగా అర్థవంతం చేసుకొంది. వాస్తవానికి మొదట్లో మానవుల గతానికి, వర్తమానానికి మాత్రమే ప్రమేయం పెట్టుకొనే మానవశాస్త్రవేత్తలు ఇప్పుడు

BRAOU

మానవ జీవకోటి భౌతికతో సైతం ప్రమేయం కలిగివుంటున్నారు. నిజానికి ఇలా ప్రమేయం కలిగి వుండడం వల్ల దాని పరిధి సార్వకాలిక మౌతుందని వారంటున్నారు. ఈనాడున్న సాంకేతిక విధానాలు మెరుగై, శిలాజాల సామగ్రి అధ్యయనానికి నూతన సాంకేతిక విధానాలు అవలంబించడం వల్ల, మానవ జీవశాస్త్రానికి సంబంధించిన కొన్ని అంశాలను పరీక్షించడానికి ప్రత్యేక పరిశోధనాగార సాంకేతికజ్ఞతలు సంతరించుకొవడం వల్ల, జన్యుశాస్త్ర ప్రాధాన్యత హెచ్చి, పాత సాంకేతిక విధానాలు మెరుగై, సాంస్కృతిక/ సాంఘిక ప్రవృత్తులకు సంబంధించిన పరిశీలన, గ్రంథస్థం చేయడం (Recording), వర్ణన, విశ్లేషణ, వివరణ విషయకంగా నూతన విధానాలు, ఏకాంతవాసిగా గాని, బృందంలోగాని మానవ ప్రవృత్తి సంబంధిత అంశాలనన్నింటినీ అధ్యయనం చేసేందుకు ఉపయుక్త పరికరాలయ్యాయి. అదే సమయంలో, మానవ శాస్త్రానికి చెందిన అన్ని ప్రధాన శాఖల్లో ప్రత్యేకత (Specialisation) అధిక మౌతూ వచ్చింది. ఈ ప్రత్యేకతతోబాటుగా, అన్ని శాఖలు, ఉపశాఖలు సైతం మానవులందర్నీ ఒక్కటిగా చూసే అభిలాష వ్యక్తంచేసి వారికి జైవిక, సాంఘిక, సాంస్కృతిక పరిణామ ఉత్పత్తులుగా పరిగణించాయి.

ఈనాటి మానవశాస్త్రం అన్ని దశల అభివృద్ధిలోను సర్వకాల సర్వావస్థల్లో, మానవజాతి అధ్యయనంగా నిర్వచించుకుంటుంది. దీని పరిధి విస్తృతమైనదిగా, గొప్పదిగా, విశ్వజనీనమైనదిగా అభివర్ణించబడింది. గతం, వర్తమానం, భవిష్యత్తులలో జైవిక, సాంఘిక, సాంస్కృతిక పరంగా మొత్తం మానవజాతి పట్ల దీనికి సంబంధం వుంది. మానవశాస్త్ర విశ్వజనీన పరిధి ఈ దిగువ అంశాలను ఉగ్గడిస్తుంది :-

i) మానవులు జైవిక రూపాలు అని, వారి జంతుమూలం, జంతుప్రవృత్తి దృష్టిలో వుంచుకొని వారిని అర్థం చేసుకోవాలనీ;

ii) తమ జంతుకోటి వారసత్వాన్ని అధిగమించడానికి గాను, తమ జీవనం సుసాధ్యం చేసుకోవడానికి గాను మానవులు పరిసరాలలో జీవన మార్గం సృష్టించుకొన్నారనీ;

iii) చుట్టూ పరిసరాల్ని తమకు అనుగుణంగా మలుచుకొని జీవనమార్గాన్ని సృష్టించుకొనడంలో మానవజాతి ఒక పటిష్టమైన భావవినిమయ మాధ్యమంగా (Means of Communication) భాష వాడకం మొదలు చేసిందనీ;

iv) వివిధ రకాలైన పరిసరాలకు అలవడేందుకు గాను మానవులు అనేక పద్ధతుల అద్భుతమైన జీవన మార్గాలను సృష్టించుకొన్నారనీ;

v) అన్ని ప్రాంతాల్లోను అన్ని కాలాల్లోను దీని అవిచ్ఛిన్న ఏకత్వంలో వేళ్లూనిన సమస్యలకు మానవత వివిధ జీవన మార్గాలలో విభిన్న పరిష్కారాలను చూపుతుందనీ.

BRAOU

పైన పేర్కొన్న అయిదు ప్రకటనలకు అర్థం ఏమిటి ? తొలి ప్రకటన మానవులు జైవిక రూపాలనీ వారిని జంతుమూలం, జంతు ప్రకృతి సంబంధితంగా మాత్రమే అవగాహన చేసుకోవాల్సి వున్నదని చెబుతుంది. మానవులు జీవప్రపంచంలో ఒక భాగం. సుమారు మూడు బిలియన్ల సంవత్సరాలకు పూర్వం ఈ భూమి మీద ప్రాణి జన్మించింది. తొలి జంతువులు సూక్ష్మ జీవరాసులు. ఈ సూక్ష్మ జీవరాసులే లేకుంటే, 225 మిలియన్ల సంవత్సరాలకు పూర్వం తొలి క్షీరజాలు (Mammals) తో సహా మరేయితర జీవరాసులు వుండేవి కావు. 90 మిలియన్ల సంవత్సరాలకు పూర్వం తొలిక్షీరద జీవాలు (Primates) వుండేవి కావు. 13 మిలియన్ల సంవత్సరాల క్రితం వచ్చిన తొలి మానవ కూటస్థుడు (ancestor of humans) గాని, 5 మిలియన్ల సంవత్సరాల క్రితం జనించిన తొలి మానవపోలికలు గల జీవి కానివుండేవారు కారు. మానవుని పోలిన జీవి ఉత్పన్నం కాకుంటే, తొలి మానవులు కాని, వారి నుండి మానవులనబడే ఏకైక జాతికి చెందిన ఆధునిక మానవులు కాని వంశాను క్రమంగా వచ్చేవారు కారు. ఈ జీవనపరంపరలో మానవుడే తుది బంధనం, జైవిక పరిణామంలో అత్యున్నత ఉత్పత్తి కూడా. సంగ్రహంగా, మానవుడు లక్షలాది జంతు జీవకోటిలో ఒక ప్రాణి, మానవుడిది జంతు ప్రకృతి; జంతు మూలాలున్నవి. అందు చేతనే, తతిమ్మ జీవరాసులు జీవశాస్త్రానికి

భిన్నంగా మానవ జీవశాస్త్రం అవగాహనకాదు. మానవశాస్త్రం పరిధి మానవుడి ఈ అంశాన్ని అధ్యయనం చేస్తుంది.

మానవుడు ఆవిర్భవించినప్పుడు, మానవజీవం జంతువుమాదిరిగానే వున్నదా లేక జంతు వారసత్వాన్ని మించి ఎదిగిందా? పరిణామానంతరం, మానవుడు జంతువలవలె వుండి పోకుండా, ఒక విభిన్న జంతువుగా అభివృద్ధి చెందాడు. మానవులు జంతువులే అయినప్పటికీ, వారు మరో విధమైన జీవనానికి ప్రతినిధిగా వున్నారు. మానవుడు కేవలం కొత్తజాతి మాత్రమే కాదు. మరి ఇటీవలి, వినూత్న పరిణామమైన, సాంఘిక-సాంస్కృతిక పరిణామానికి చెందిన కూరుడు. ఇదంతా ఎలాజరిగింది? నేటి మానవుడికి ముందు 13 మిలియన్ల సంవత్సరాల క్రితం, తొలి మానవ కూటస్థుని నుంచి, 5 మిలియన్ల సంవత్సరాల క్రితం తొలి మానవ పోలికలున్న జీవులు సంక్రమించాయి. మానవుని పోలికలున్న జీవులు వంటినిండా వెంట్రుకలతో, మనిషికి కొంచెం తక్కువ ప్రమాణంలో, తోకలేని కోతికంటే కొంచెం ఎక్కువ ప్రమాణాలతో వుండేవి. వాటికి, గతంలో తమ కూటస్థులకంటే పెద్దవైన మెదడులు ఉండేవి. వారి కూటస్థులకు భిన్నంగా, అవి ద్విపాద పశువులు, అంటే అవి రెండుకాళ్ళ మీద నిలిచి, నిటారుగా నడిచేవి. ఇది నడకనుంచి చేతుల్ని వేరుచేయగలిగినందున, ఇదొక గణనీయమైన పరిణామంగా పేర్కొనాలి. అందుచేత మానవుని పోలిక ఈ జీవులు చేతుల్ని కర్రలు, రాళ్ళు తీసుకువెళ్ళడానికి ఉపయోగించేవి. అవి ప్రధానంగా వృక్షాహారం మీద ఆధారపడి బతికేవి. 2 మిలియన్ల సంవత్సరాలక్రితం, మానవుని పోలికలున్న జీవాలనుంచి, పెద్దపెద్ద మెదడులున్న తొలి మానవులు వచ్చారు. ఈ తొలి మానవుడే మన మొట్టమొదటి నిజమైన కూటస్థుడు. ఈ తొలిమానవుల్ని "మానవుడి" గా చేసింది చక్కగా ఎదిగినవారి మెదడు కాదు, బతకడానికి వారి తంత్రం. బ్రతుకుతెరువుకోసం, మొక్కలు, పండ్లు, కాయలు, మృగాలు, నీటివనరులువంటి వివిధ మైన వాటి గురించి సన్నిహిత పరిజ్ఞానం కావల్సివచ్చింది. వారు శాఖాహారులేకాక, మాంసాహారానికి అలవాటు పడ్డారు కూడా. వారి అనేక కార్యకలాపాల్లో వారికి కొంత ప్రణాళిక సహకారం వుండేవి. వారు తొలి రాతి పనిముట్లను తయారు చేసుకొని, వినియోగించుకొని, అనేక రకాలైన ఆహారపదార్థాలను సేకరించుకొన్నారు. వారు ఆహారాన్ని పంచుకొన్నారు. పరస్పర సహాయం, సమిష్టి కార్యకాలాపాలకు బహుశావారు భావప్రకటనకు భాషను వచ్చీరాని అపరిపక్వరీతిలో వాడివుండవచ్చు. తొలి మానవులు పరిసరాల్ని దత్తం, లేక సర్దుబాటు చేసుకోవడానికి తంత్రంలో ఈ సంక్లిష్ట విధానాలన్నీ కూడి వున్నాయి. ఆ దత్తత పనిముట్లు తయారీకి, శ్రామిక విభజనకు, ఆహార సేకరణకు, ఆహారం పంచుకోవడానికి, ప్రకృతితో సన్నిహిత పరిజ్ఞానానికి, బహుశా భాషకుకూడా పునాదులు వేసింది. పనిముట్లు, భావాలు, ఆహారసేకరణ, భుజించడం, పంచుకోవడం అలవాట్లు, బహుశా భాష, ఇలా ఎన్నో మానవశాస్త్రజ్ఞులు సంస్కృతి అని పిలిచేది ఏర్పడేందుకు దోహదంచేశాయి. తొలి మానవులు జీవించిన బృందమే వారి సంఘం. వారి సంస్కృతి, సంఘం కలిసి వారి జీవనమార్గమయ్యాయి. అదే వేరే మాటల్లో చెప్పాలంటే, తొలి మానవులు తమను తాము పరిసరాలకు దత్తం అయ్యేందుకు గాను ఒక జీవనమార్గం సృజించు కొన్నారు. నిటారైన విగ్రహం, ఇష్టం వచ్చిన రీతిన కదిలే చేతులు, చక్కగా ఎదిగిన మెదడు, చురుగ్గా దృష్టి సారించే కళ్లు కలిగినవారి జైవిక స్వరూపాలు, బహుశా భాష, వారి సంఘ విధానం వంటి సాంస్కృతిక స్వరూపాలు తతిమ్మ జంతుజాలంకంటే వారికి భిన్నమైనవిగా చేసాయి. ఈ విధంగా తొలిమానవులు వైవిధ్యంగల జంతువులుగా వుండి, జంతు వారసత్వానికి మించి నిలవగలరు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

ఈ నాటి మానవ శాస్త్ర పరిధి ఏ అంశాలను ఉగ్గడిస్తుంది.

.....................................................................................................

.....................................................................................................



BRAOU

.................................................................................................................................................

.................................................................................................................................................

ఆ తరువాత ఏంజరిగింది ? తొట్టతొలి మానవుల నుండి తొలిమానవులు వచ్చారు. తొలి మానవులు వర్ధిల్లారు. వారు సంస్కృతి, సంఘం విస్తరింప జేసుకొని , తమ పూర్వీకుల కంటే మెరుగ్గా వారు పరిసరాలకు దత్తం కాగలిగారు.వారి పనిముట్లు, వేట విధానాలు , మెరుగ్గా వారి పరిసరాలకు దత్తం కాగలిగారు. వారి పనిముట్లు, వేట విధానాలు, సామూహిక జీవనం మరింత విస్తృతమయ్యాయి. వారు అగ్నిని వినియోగించారు. నివాసవసతులు నిర్మించుకొన్నారు. ద్రిమ్మరత్వం తగ్గింది. వారి పని ముట్లు, ధ్యేయాలు విషయకంగా ప్రత్యేకతలు సంతరించుకో గలిగారు. నిర్దిష్ట ధ్యేయాలకు వారి పనిముట్లను వినియోగించి, సంవత్సరంలో నిర్దిష్ట ఋతువుల్లో నిర్దిష్ట పరిసరాల్లో వేటాడి ఆహార సేకరణ చేయసాగారు. ఇది వారి విస్తరణకు దారితీసి క్రమంగా వారు ఐరోపా ఆసియా వంటి కొత్త ప్రాంతాలకు, చివరికి ఉత్తర, దక్షిణ అమెరికా, ఆస్ట్రేలియాలకు ఎగబ్రాకి అక్కడ జీవించ సాగారు. ఈ కొత్త ప్రాంతాలలో వారి పరిసరాలకు దత్తం అయ్యేందుకుగాను కళ, మతం, సముచిత సంస్కృతులు, సాంఘిక జీవనం సంతరించుకొన్నారు. ఇంచు మించు 40,000 సంవత్సరాల క్రితం తొలి మానవుల నుంచి ఆధునిక మానవులు లేదా మానవులు పుట్టుకొచ్చారు. 10,000 సంవత్సరాలకు పూర్వం గతంలో ఎన్నడూ లేని దొకటి జరిగింది. ఆ సమయంలో ఆధునిక మానవులు తమ జీవన సరళిని విప్లవాత్మకంచేసుకొన్నారు. నమ్మకంగా అవసరమైన సరఫరాకుగాను వారిలో చాలా మంది వేటాడి, సేకరించుకోవడానికి బదులుగా వ్యవసాయం చేపట్టారు. అప్పుడు 5000 సంవత్సరాలకు పూర్వం కొన్ని వ్యవసాయ సంఘాలు నగరాలను, రాష్ట్రాలను స్థాపించి పట్టణ విప్లవాన్ని ప్రారంభించాయి. ఫలితంగా, విభిన్న పరిసరాలకు దత్తం చేసుకోగలిగేందుకు వీలుగా జీవనమార్గాల్లో అనేక రకాల సంస్కృతులు, సంఘాలు పుట్టుకొచ్చాయి. అయినప్పటికి వారి వైవిద్యంలో వారిలో కొందరు ఆదిమవాసులుగానే ఉండిపోగా, కొందరు రైతులుగా వుండిపోయారు. ఈ రోజు వరకు కూడా ఈ విధమైన భిన్నత్వం కొనసాగుతూ వచ్చింది. మానవజాతి భిన్న భిన్న పరిసరాలకు దత్తం అయ్యేందుకు వీలుగా జీవన మార్గాలు భిన్న భిన్నమైనవి సృజించుకోవడం చేత ఈ విధంగా జరిగింది.

అప్పుడు అన్ని ప్రాంతాల్లో, అన్ని కాలాల్లో వేర్పాటిన సమస్యలకు మానవత తన విభిన్న మార్గాలతో పరిష్కారాల్లో భిన్నత్వాన్ని ఎలా ప్రదర్శించగలిగింది? మానవులంతా మౌలికంగా ఒకే విధమైన శారీరక స్వరూపాన్ని కలిగి, ఉన్నతంగా ఎదిగిన మెదడులు కలిగివున్నారు. భాష, సంస్కృతి, సంఘం రూపొందించుకొనే సత్తువ మానవుని మెదడు స్వరూపంలో వుంది. మెదడు పరిణామ మూలకమైన ఉత్పత్తి కావటం వల్ల, మన జీవన మార్గాన్ని రూపొందించే మన భాష, సంస్కృతి, సంఘం మన నిర్దిష్ట జీవశాస్త్రం ఉత్పత్తులే. భాష, సంస్కృతి, సంఘజీవనకు సంబంధించిన శక్తి యుక్తులను మానవులంతా పంచుకొన్నారు.ఈవిషయాన్ని చిత్రీకరించడానికి సమకాలీన అడవి మనిషిని, ఒక అమెరికన్‌ని తీసుకోండి, అడవి మనిషి, ఒక అమెరికన్‌తో కలిస్తే అతడు అమెరికా భాష, సంస్కృతి, జీవన విధానాలను నేర్చుకోగలుగుతాడు. భాష, సంస్కృతి, జీవన మార్గాలకుగాను వారు ఇద్దరూ సమాన జైవిక శక్తులు కలిగి వుంటేనే గాని, ఇది సాధ్యం కాదు. అందుచేత మానవులకు భాష, సంస్కృతి, సంఘం పరంగా సరిసమాన జన్యుశక్తులు వున్నాయి. ఇది మానవ జాతి ప్రత్యేకత, అదే మానవ ప్రకృతి. మానవజాతిలోని అవిచ్ఛిన్న ఏకత్వాన్ని అది తెలియజేస్తుంది.

జైవిక సమానత్వాన్ని గుర్తించడమంటే, జైవిక, భాషా, సాంస్కృతిక, సాంఘిక భేదాలను ఖండించడం కాదు. మన మెదడు తోడ్పాటుతో మనం భాష, సంస్కృతి , సాంఘిక జీవనం సృజించుకోగలిగి, వీటివల్ల మన ఆకలి, కామవాంఛలు వంటి సమస్యలకు కొన్ని పరిష్కారాలుగా ఆహారం చేజిక్కించుకోవడం, సంగి (Mate)ని సహచరిని చేపట్టడం వంటివి చేకూర్చగలిగాం. ప్రతిచోటా మౌలిక సమస్యలు ఒక్కటే కాని, ఆ సమస్యలను పరిష్కరించే విధానాలు మాత్రం విభిన్నమైనవి. సమస్యల పరిష్కారంలో భిన్నత్వం వివిధ పరిసరాలకు దత్తం కావడంలో భేదాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది మానవ ప్రకృతిలో మృదుత్వాన్ని సూచిస్తుంది.



BRAOU

మానవ ప్రకృతిలో వున్న ఈ మృదుత్వం మూలంగానే మానవుల భవిష్యత్తును జోస్యం చెప్పేందుకు మన ప్రయత్నాలు విఫలం అవుతున్నవి. ఇందువల్లనే, మానవులు భవిష్యత్తులోనికి తొంగిచూడడానికి జోస్యంపై కంటే సాధ్యాసాధ్యాలు, ఐచ్ఛికతలు, ప్రత్యామ్నాయాల పరంగా యోచిస్తున్నారు. ఈ విధంగా మానవులందరికీ భాష, సంస్కృతి, సంఘం కోసమై సమాజ జైవిక శక్తి యుక్తులు వుండడమే గాకుండా, అనేక రకాల భాష, సంస్కృతి, సంఘం సంతరించుకొనేందుకు సమాన జన్యుశక్తులు మలచుకొనే వీలు కూడా వుంది. ఒక్క మానవ జాతికేగల ఈ లక్షణాలు విశ్వజనీనమైనవి.

ఏక కాలంలో మానవజాతి జైవిక, సాంస్కృతిక, సాంఘిక అంశాల పరంగా మానవశాస్త్రం పరిధికి సంబంధం వున్నదనే విషయం పైకి చర్చ మళ్ళుతుంది. భూత, భవిష్యత్, వర్తమానాలలో భూగోళం సర్వేసర్వత్రా, అంతరిక్ష పథంలోనికి కూడా, ఈ పరిధి విస్తరిస్తుంది. ఈ మానవ అంశాల వ్యూహాన్ని భేదించడం ఎలా. ? పాఠ్యాంశం అనేక ఉపవిభాగాలుగా విభజితమైంది – అవి, శారీరక లేక జైవిక మానవశాస్త్రం, పురావస్తు మానవ శాస్త్రం, భాషా మానవ శాస్త్రం, సాంఘిక-సాంస్కృతిక మానవశాస్త్రం, అను ప్రయుక్త (Applied) మానవశాస్త్రం. అన్ని ప్రాంతాలలో, అన్ని కాలాలలో మానవజీవనశాస్త్రం గురించి శారీరక మానవశాస్త్రం, లేక జైవిక మానవశాస్త్రం వివరిస్తుంది. ఇందులో మూడు ఉపరంగాలున్నాయి. పురాజీవశాస్త్రం, లేక మానవ పరిణామానికి శిలాజాల ఆధారాల అధ్యయనం , నూతన జీవశాస్త్రం లేక, జనాభా జన్యువులు, శారీరక స్వరూపాలు, జైవిక సాంఘిక దత్తతలతో సహా మానవుల తులనాత్మక అధ్యయనం, నరవర్గ శాస్త్రం,లేక, మానవభాష, సంస్కృతి, సంఘం యొక్క జైవిక ప్రాతిపదికలను తెలుసుకొనేందుకు కోతులు , తొలిమానవుని పోలికలున్న వానరాలు, మానవుల తులనాత్మక అధ్యయనం.

పురావస్తు మానవశాస్త్రం తొలి నవీన మానవ కూటస్థులు విడిచి వెళ్ళిన శారీరక అవశేషాలు ప్రాతిపదికగా కాలగర్భంలో జీర్ణించిన సంస్కృతుల్ని పునర్నిర్మిస్తుంది. పురావస్తు శాస్త్రంలో చరిత్ర పూర్వ పురావస్తు మానవశాస్త్రం, లేక తొట్టతొలి మానవుల ఆవిర్భావం నుంచీ లిపి రూపుదిద్దుకునే వరకు వుండిన సంస్కృతుల అధ్యయనం, శాస్త్రీయ మానవశాస్త్రం, లేక ప్రాచీన సాతస్వత సంస్కృతులు, చరిత్ర పూర్వగత ప్రపంచ అధ్యయనం, నవీన ప్రపంచ మానవశాస్త్రం, లేక అక్షరాస్యతకు ముందు వారి, నిరక్షరాస్యులైన ప్రజల గతకాలపు జీవన మార్గాల అధ్యయనం వున్నవి.

భాషా మానవశాస్త్రం జైవిక, సాంఘిక-సంస్కృతికపరంగా భాషాధ్యయనం. ఇందులో : చారిత్రక భాషాశాస్త్రం, లేక భాషల మూలం, పరిణామ అధ్యయనం, నిర్మిత భాషాశాస్త్రం (Structural Linguistics), లేక, భాషల మౌలిక విశేషాలు, అవి పరిజ్ఞానంతో వాక్పరంగా వాడడానికి నిబంధనల అధ్యయనం, సాంఘిక-భాషాశాస్త్రం, లేక భాష, సంస్కృతి, సంఘాలకు గల అంతర్ సంబంధ అధ్యయనం వున్నవి.

సాంఘిక-సాంస్కృతిక మానవశాస్త్రం విశ్వవ్యాప్తంగా వున్న సమాకాలీన మానవ సమాజాల సాంఘిక వ్యవస్థ రూపాలను, సాంస్కృతిక విధానాలను అధ్యయనం చేస్తుంది. ఇందులో నరవర్గ వర్ణనా శాస్త్రం, లేక ఒక సమాజం సాంఘిక వ్యవస్థ, సాంస్కృతిక విధానాల వర్ణన , నరవర్గ శాస్త్రం, లేక అన్ని సమాజాల ప్రకృతి విషయంలో సార్వజనీనతలను ఉద్దేశించి ఆయా వర్ణనల తులనాత్మక అధ్యయనం. మానవ సమాజంలోని సాంఘిక-సాంస్కృతిక అంశం ప్రాతిపదికగా నరవర్గ శాస్త్రం అనేక ఉపరంగాలుగా విభజితమైంది. అందువల్ల ఇందులో : కుటుంబ, బంధుత్వ మానవశాస్త్రం, మతసంబంధ మానవశాస్త్రం, నరవర్గ సాంకేతిక శాస్త్రం, నరవర్గ సంగీతశాస్త్రం, నరవర్గ వృక్షశాస్త్రం,నరవర్గ జంతుశాస్త్రం, పట్టణ మానవశాస్త్రం, జానపదకళ, జానపద శాస్త్రం, జానపద నృత్యంవంటివి, మానవజాతి ప్రత్యేకాంశాలతో సంబంధించినవన్నీ ఉన్నాయి.

అనుప్రయుక్త మానవశాస్త్రం మానవ జీవశాస్త్రం , భాష, సంస్కృతి, సంఘం సమకాలీన మానవ సమస్యల పరిష్కారానికి అధ్యయనపరంగా మానవశాస్త్రం సాధించిన విజ్ఞతను వినియోగంలోనికి తెస్తుంది. ఇందులో అనుప్రయుక్త శారీరక, పురావస్తు, భాషా, సాంఘిక-సాంస్కృతిక మానవశాస్త్రం విభాగాలున్నవి. అనుప్రయుక్త

BRAOU

శారీరక మానవ శాస్త్రంలో ఆరోగ్యం, పోషకాహారం,జన్యుసంబంధ వ్యాధులు, సుఖప్రదమైన గృహ పరికరాల నుంచి రక్షిత యంత్ర సామగ్రివరకు ఉపయుక్త అంశాల యోజన సైతం చేరి యున్నాయి.అనువ్రయుక్త పురావస్తు శాస్త్రం విముక్త పురావస్తు శాస్త్రం (Salvagearcheology) రూపంలో ఉంటుంది. ప్రకృతి సంబంధ, మనవ కార్యకలాపాల ఫలితంగా వినాశనం వాతబడ్డ పురావస్తు సేకరణ మాత్రమేగాకుండా, ఆ పురావస్తు విశేషాలు భద్రపరచడంతో కూడా దీనికి సంబంధంవున్నది.అనువ్రయుక్త భాషా మానవశాస్త్రం విద్యా సంబంధ ప్రగతికి దోహద ం చేసి, ఒక భాషలో చదువడం, వ్రాయడం వచ్చినవారికి వారి భాషలో పాఠ్య గ్రంథాలను రూపొందిస్తుంది. అనువ్రయుక్త సాంఘిక-సాంస్కృతిక మానవశాస్త్రం సాంకేతిక పరిణామంలో మానవ సమస్యలను అధ్యయనం చేసి, క్లిష్టపరిస్థితుల నధిగమించడానికి మార్గాలను సూచించడానికి ప్రయత్నిస్తుంది.

మానవశాస్త్రం లోని వివిధ ఉపరంగాలు విపులీకరించినట్లుగా మానవశాస్త్రం పరిధి మొత్తం మీద మానవ జాతికి సంబంధించిన అంశాలన్నింటిని అన్వయిస్తుంది. ఇందులో అండమాన్ దీవుల్లోని మారుమూల తెగలకు చెందిన సభ్యులూ వుంటారు; న్యూయార్క్ మహానగరములోని అత్యాధునాతన సభ్యులూ వుంటారు; ఇందులో చరిత్ర పూర్వమానవుల ప్రవృత్తి, భారతీయుల రక్త రసాయనం, రష్యన్ల వ్యక్తిత్వం, చైనీయుల ఆహారపు అలవాట్లు, పోలినేషియన్ల కుటుంబ, బంధుత్వాలు, ఎస్కిమోల సీల్‌వేట, బ్రెజిల్‌తెగల భాష, ప్రాచీన భారత దేశంలోగాని, నవీన ఇంగ్లాండు దేశంలోగాని స్త్రీలస్థానం, ఆస్ట్రియా తెగవారు ఆరోగ్య సమస్యలు పరిష్కరించేందుకు దోహదం చేయడం కూడా వుండవచ్చును. క్లుప్తంగా, మానవశాస్త్రం పరిధి అనంతమైనది; మానవత్వం అంత అద్భుతమైనది.

అయితే, మానవశాస్త్రం పరిధి అనమానమైందిగా చేసేవి ఏమిటి? మానవశాస్త్రం పరిధిని ఐదు దృక్పధాలు లేక అభిప్రాయాలు అనమానమైందిగా చేస్తున్నాయి. అవి : తులనాత్మక దృక్పథం, వ్యవహార క్రమ విధానాల దృక్పధం, సమాచార పరిశీలకుల దృక్పథం (Emic and etic perspective) మరియు విషయపరిశీలన దృక్పథం.

*i)* తులనాత్మక దృక్పథం అంటే, మానవ జీవశాస్త్రం, సంస్కృతి. సంఘం స్థలకాలాదుల్లో క్రమబద్ధ తులనాత్మక పరిశీలన, చరిత్రకాలీన దృక్పథం (Synchronic perspective) ఒక కాలంలో ఒక సమయంలో అనేక సమాజాల జైవిక, సాంస్కృతిక, సాంఘిక జీవనం తులనాత్మక పరిశీలన, గతి దీర్ఘ (Diachronic) దృక్పథం నిర్దిష్ట భౌగోళిక ప్రాంతంలో జైవికంగా, సాంస్కృతికంగా, సాంఘికంగా కాలగతిలో వచ్చే మార్పును పరిశీలిస్తుంది.

*ii)* సంపూర్ణ దృక్పథం మానవ ప్రవృత్తి మొత్తం శ్రేణి పరిగణనలోనికి తీసుకొని, మానవ ప్రవృత్తిలో వివిధాంశాల మధ్యగల అంతర్ సంబంధాలను పరిశీలిస్తుంది. ఉదాహరణకి, ఒక పురాతత్వ శాస్త్రవేత్త ఒక తొలి మానవ పుర్రెను ఆఫ్రికా భూగర్భం నుండి త్రవ్వి తీశాడనుకొందాం. శారీరక మానవశాస్త్రవేత్త దీనిని విశ్లేషిస్తాడు. ప్రతి ఒక్క ప్రత్యేక నిపుణుడు మరొకని విరళతకు విలువనిస్తాడు. అలాగే ఒక నరవర్గ శాస్త్రవేత్తకు ప్రస్తుత కాలంలో జీవితంపట్ల, దక్షిణాఫ్రికా అడవి మనుషుల వంటివారి వేట, ఆహారసేకరణ విషయంలో పరిజ్ఞానం ఒక తొలివేట ప్రాంతంలో పురావస్తు శాస్త్రవేత్త విశ్లేషణ వివరణకు దోహదం చేస్తుంది. ఒక పురావస్తు శాస్త్రవేత్త శారీరక మానవశాస్త్రవేత్త సహాయంతో మానవజాతి యొక్క జీవశాస్త్రాన్ని, నరవర్గ శాస్త్రవేత్త సహాయంతో సమకాలీన సమాజం యొక్క సంస్కృతినీ పరిగ్రహిస్తేనేకాని, కాలగర్భంలో జీర్ణించిన మానవుని జీవితం పునర్నిర్మించే స్థితికి చేరుకోలేడు. ఈ కారణాల వల్లనే మానవశాస్త్రం ఏకీకృత, సంపూర్ణ అధ్యయనంగా ప్రకటించబడింది.

ఈ సంపూర్ణ దృక్పథం మానవశాస్త్ర పరిధిని తతిమ్మా అధ్యయనాల కంటె భిన్నమైందిగా చేస్తుంది. అయితే మానవశాస్త్రం ఒక్కటే మానవజాతి అధ్యయనానికి సంబంధించిన అధ్యయన శాస్త్రం గాదు. ఇంకా శరీర నిర్మాణ శాస్త్రం, జన్యుశాస్త్రం, పదార్థతత్వ వివేచక శాస్త్రం, చరిత్ర, ఆర్థిక శాస్త్రం, రాజనీతి శాస్త్రం, మానసిక శాస్త్రం, సమాజశాస్త్రం, కళ, సాహిత్యం, దైవశాస్త్రం, తత్వశాస్త్రం వంటి మానవజాతి అధ్యయనానికి ఉపకరించే శాస్త్రాలెన్నో వున్నాయి. అయితే, 

BRAOU

తతిమ్మా మానవసంబంధ శాస్త్రవిజ్ఞానాలన్నీ శాస్త్ర-భాగాలు (Part-sciences) కాగా, మానవ శాస్త్రం మనవత్వాన్ని "సంపూర్ణ-శాస్త్రం" (Whole science) గా భావించబడింది. మానవత్వాన్ని సంపూర్ణంగా అవగాహన చేసుకొనేందుకు కృషి చేసే మానవజాతి సంబంధిత శాస్త్రం మానవశాస్త్రం మాత్రమే. మానవతలో జైవికతకు, సాంఘిక-సాంస్కృతికి సంబంధించి ఆ రెండు ఎలా అంతరసంబంధం కలిగి వున్నాయో పరిశీలించే శాస్త్రం ఇదొక్కటే. స్థలకాలాదుల్లో మానవజాతి జైవిక, సాంఘిక, సాంస్కృతిక అంశాలన్నిటికీ ఇది సమన్వయీకరణగా చెప్పవచ్చును.

*iii)* వ్యవహార క్రమ విధానాల దృక్పథం ననుసరించి,మానవజాతి అనేక విధానాల పరంగా, జైవిక విధానం, సాంఘిక విధానం, ఆర్థిక విధానం, భాషా విధానం వంటివి, దానికి ఉపయుక్తమైన విధానాల్లో వివరించబడింది. ప్రతిఒక్క విధానంలో అంతరంగిక గతికశాస్త్రం' (Internal Dynamics) ఆయా విధానాల్లోని అన్యోన్య చర్య (interaction)వ్యవహారక్రమ విధానాల యాంత్రిక సమ్మేళనంగా వివరిస్తుంది. మానవుల వాస్తవమానవ ప్రకృతికి దోహదం చేసే విభిన్న విధానాలను ఇది తెలుపుతుంది.

*iv)* సమాచార పరిశీలన దృక్పథం (*Emic and Etic perspective*) ప్రజాభిప్రాయానికీ, మానవశాస్త్రవేత్తల అభిప్రాయానికి గల వ్యత్యాసాన్ని సూచిస్తుంది. విభిన్న దృక్పథాల వల్ల మానవ సమాజాల జీవనంపై సమతుల చిత్రణకు దోహదం కలుగుతుంది.

*v)* విషయపరిశీలన దృక్పథం (*Case Study perspective*) మానవ సమాజాల నిర్దిష్ట అంశాలకు సంబంధించి ప్రత్యక్షసమాచార ప్రాతిపదికగా లోతట్టు పరిశీలనల సమర్పణ. మానవశాస్త్రవేత్తలు గణాంక విశ్లేషణ ప్రాధాన్యతను ప్రశంసిస్తారు. ప్రమాణీకృత వివరాల విశేష గ్రంథాలు అవలోకించడంపై దృష్టికంటె, వారికి విషయ పరిశీలనల్లో తేలిక వర్ణనా సంపత్తి, ప్రవృత్తి వారికి ప్రధానం.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

మానవశాస్త్రం పరిధి కున్న ఐదు దృక్పథాలేవి?

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

BRAOU

## 2.5 సారాంశం

సంగ్రహంగా, మానవశాస్త్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న శాస్త్రవిజ్ఞానమే అయినా దీని ప్రభావం విశ్వజనీనం. దీనిపరిధి మానవజాతి చరిత్ర పూర్వదశల్లో మూలం, పరిణామం నుండి వర్తమాన, భవిష్యత్ స్థితిగతుల వరకు సర్వకాల సర్వావస్థల్లో గల జైవిక, సాంస్కృతిక, సాంఘిక అంశాలనన్నింటినీ పరిగ్రహిస్తుంది. మానవ కృషిలో ప్రతిఒక్క అంశం మానవశాస్త్రంలో ఒక్కొక్క ఉపరంగంగా అభివృద్ధి చెందింది. మానవ శాస్త్రం శాఖల్లో ప్రతి ఒక్కటే ఒక్కొక్క అంశం అధ్యయనానికి దోహందం చేస్తున్నా, అవన్నీ ఒక దానితో మరొకటి ఎంత అంతరంగిక సంబంధం కలిగి వున్నాయీ ఈ అంటే వాటిలో ఏఒక్కటే తతిమ్మావి పరిశీలించకుండా అర్థం చేసుకొనలేము. తులనాత్మక దృక్పథం, సంపూర్ణ దృక్పధాలు ప్రతిఒక్క శాఖ విస్తరణకు దోహదం చేయడంతో బాటు, అన్ని శాఖలుకలిపి విస్తృతం కావడానికి సైతం తోడ్పడ్డాయి. మరోలా

చెప్పాలంటే విస్తృత పాఠ్యాంశాలు, ఉప విభాగాల అంతరంగిక పరస్పర సంబంధం, బహుముఖ దృక్పథం మానవశాస్త్రానికి సువిశాల ప్రాతిపదికను సంతరించి పెట్టాయి. పరిధి అన్ని కోవలకు చెందిన మానవతకు, మానవత్వపు అన్ని అంశాలకు, సర్వేసర్వత్ర, సర్వకాల, సర్వావస్థలకు, తులానాత్మక, సంపూర్ణసమాచారం మానవజాతి సంబంధిత "సంపూర్ణశాస్త్ర" మైతే తతిమ్మా అధ్యాయాలన్నీ "శాస్త్రభాగా" లు మాత్రమే. మానవశాస్త్రం ఇతర శాస్త్రీయ అధ్యయనాల కంటే కూడా విశాలమైంది.

డా. కె. ఇ. రాజ్‌ప్రముఖ్

## 2.6 పదకోశం

1. దత్తత (Adoptation) : ఒకజీవి తన పరిసరాలతో సర్దుబాటు చేసికొనడం.
2. బట్టు (Band) : వేట, ఆహార పరిగ్రహణ సంఘాల మౌలిక సామాజిక రాజకీయ బృందం. 20 నుండి 100 వరకు సభ్యులుండే సంచారబృందం. వైవాహిక, లేదా యితర బంధుత్వంతో పరస్పర సంబంధంగలవారు.
3. ద్విపాదత్వం (Bipedalism) : నడుచుట, పరుగెత్తుట, లేదా ఏదో ఒక రకంగా కాళ్ళ ద్వారా కదిలే రీతి.
4. తొట్ట తొలి మానవులు (Earliest Humans) : మానవాకృతిగల జీవులనుండి వారసులుగా వచ్చిన మానవులు.
5. తొలి మానవులు (Early Humans) : తొట్ట తొలి మానవులకు వారసులుగా వచ్చిన మానవులు.
6. సమాచార దృక్పథం (Emic) : సమాచారం తెలిపేవారి అభిప్రాయం.
7. పరిసరాలు (Environment) : ఒక మానవబృందం దత్తమైన చుట్టూ ప్రాంతాలు. వీటిలో శారీరక, జైవిక (మొక్కలు, జంతువులు), సాంఘిక అంశీ భూతాలు చేరివున్నాయి.
8. పరిశీలక దృక్పథం (Etic) : పరిశీలకుల అభిప్రాయం.
9. శిలాజాలు (Fossile) : భూగర్భ త్రవ్వకాలనుండి బయల్పడిన ప్రాచీన మానవ, జంతు, మొక్కల అవశేషాలు.
10. అక్షరాస్యత లేనివారు (Non-literates) : ఈనాడు జీవిస్తూవుండిన, ఎల్లప్పుడు చారిత్రక కాలాల్లో జీవించిన ప్రజలు. అందుచేత, అక్షరాస్యత లేనివారు చారిత్రిక ప్రజలకు సమకాలికులు. వారి సాంకేతికకతల్లోను, సాధన సంపత్తి కలిగి వుండడంలోను, అభివృద్ధి చెందిన నాగరికతలతో సరిపోల్చినప్పుడు సరళ స్వభావులైన ఆదిమ ప్రజలు.
11. పూర్వ మానవులు లేదా మానవుని పోలిన జీవులు (Pre-Humans or Humanlike Creatures) : తొట్ట తొలి మానవులకు కూటస్థులైన జీవులు.
12. అక్షరాస్యులకు పూర్వులు (Preliterates) : తొలి అక్షరాస్య ప్రజలకు ముందువారైన ప్రజలు అక్షరాస్యులకు పూర్వులు. చరిత్ర ప్రారంభానికి పూర్వం వీరు జీవించారు.



BRAOU

ఐదువేల సంవత్సరాలకు పూర్వం, నాగరికత ప్రారంభంనుండి, ప్రజలకు ఏదో ఒక రూపంలో వ్రాత పద్ధతివుంది. కనుక, నాగరిక ప్రజలు అక్షరాస్య ప్రజలే. వారిలోనే కొంతమంది అక్షరాస్యత అవకాశం పొందక నిరక్షరాస్యులై వున్నారు. కాని, తొలివ్రాత పద్ధతి కనిపెట్టక ముందు అక్షరాస్యత పూర్వ ప్రజలువున్నారు. చరిత్రకు ముందు వీరు జీవించినందున, వారినిసైతం చరిత్ర పూర్వ ప్రజలని అంటారు. కాని వ్రాతపద్ధతి తెలియక, అక్షరాస్యుల మధ్య జీవించేవారిని అక్షరాస్యత లేని ప్రజలని అంటారు. ఈవిధంగా అక్షరాస్యులకు పూర్వులు నిరక్షరాస్యులు, అక్షరాస్యులు కానివారు కూడా వున్నారు.

13. క్షీరద జీవులు (primates) — క్షీరదాలు (prosimious), కోతులు, మానవాకృతి గల తోకలేని వానరాలు, మానవులతో కూడిన జంతుశాస్త్రక్రమం.

## 2.7 చదవ దగిన గ్రంథాలు


1. Brew, J.O (ed) — One Hundred Years of Anthropology
2. Clyton, J.A (ed) — Applied Anthropology : Reading inthe Uses of the Science of Man
3. Dube, S.C. — Anthropology : The study of Man.
4. Hays, H.R. — From Ape to Angel
5. Herskovits, M.J. — Man and His Works: The science of Cultural Anthropology.
6. Hoebl & Weaver T. — Anthropology and the Human Experience.
7. Kessler, E.S. — Anthropology: The Humanizing.
8. Kluckhohn, C. — Mirror for Man.
9. Kroeber, A.L. — Anthropology.
10. Leaf, M.J. (etal) — The Frontiers of Anthropology: An Introduction to Anthropological Thinking.
11. Majumdar and Madan — An Introduction to social Authropology.
12. Srinivas, M.N. (ed) — Methods in Social Anthropology.
13. Tylor, E.B. — Anthropology.
14. Benedict, R — Patterns of Culture.
15. Honigmann, J.J. — The World of Man.
16. Linton, R. — The Study of Man.
17. Lowie, R. H. — The History of Ethnpological Theory.
18. Wissler, C — Introduction to Social Anthropology.
19. మానవ శాస్త్రం — తెలుగు అకాడమి, హైదరాబాదు.


B R A O U

## 2.8 నమూనా పరీక్ష ప్రశ్నలు

**I. కిందివాటికి 30 పంక్తులలో సమాధానాలు రాయండి.**

1. తొలి మరియు పందొమ్మిదవ శతాబ్దం మానవశాస్త్రం పరిధిని వివరించండి.
2. పందొమ్మిదవ శతాబ్దం పూర్వార్ధంలో ఇరవయ్యవ శతాబ్దం ఉత్తరార్థంలోని మానవశాస్త్ర పరిధి యొక్క సారూప్యతలను వ్యత్యాసాలను గుర్తించండి.
3. నేటి మానవశాస్త్ర వివిధ దృక్కోణాల సారాంశాన్ని వివరించండి.

**II. కింది వాటికి 15 పంక్తుల్లో జవాబు రాయండి.**

1. నేటి మానవశాస్త్ర పరిధిని సంక్షిప్తంగా చర్చించండి.
2. నేటి మానవశాస్త్రం వివిధ దృక్కోణాలను సంక్షిప్తంగా వ్యాఖ్యానించండి.
3. సమగ్ర/సంపూర్ణశాస్త్ర మంటే ఏమిటి?

B R A O U

# భాగం - 3 : మానవశాస్త్రం విభాగాలు, వాటి సంబంధం

విషయక్రమం

3.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
3.1 పరిచయం
3.2 మానవ శాస్త్రం విభాగాలు
3.2.1 తొలి ఆధునిక మానవశాస్త్రం విభాగాలు.
3.2.2. సమకాలీన మానవశాస్త్రం విభాగాలు
3.3 మానవశాస్త్ర విభాగాల పరిధి
3.4 మానవశాస్త్ర విభాగాలలో సంబంధం.
3.5 మానవ శాస్త్ర విభాగాల సమైక్యత
3.6 సారాంశం
3.7 పదకోశం
3.8 చదవదగిన గ్రంధాలు
3.9 నమూనా ప్రశ్నలు

## 3.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

మానవశాస్త్రం విభాగాలు, వాటి సంబంధం గురించి తెలియ పరచడం ఈ భాగం ముఖ్య ఉద్దేశ్యం.

ఈ భాగం చదివిన తరువాత మీరు :

1. తొలి ఆధునిక మానవ శాస్త్రం విభాగాలను వివరించగలరు.
2. సమకాలీన మానవశాస్త్రం విభాగాలను చర్చించగలరు.
3. మానవశాస్త్రం లోని ప్రతి రంగం పరిధిని వివరించగలరు.
4. మానవశాస్త్ర విభిన్న విభాగాల మధ్య సంబంధం గురించి చర్చించగలరు.
5. మానవశాస్త్ర విభిన్న విభాగాల సమైక్యత ద్వారా సంక్రమించే మానవశాస్త్ర ఏకత్వాన్ని చర్చించగలరు.

## 3.1 పరిచయం

పందొమ్మిదవ శతాబ్దం, తొలి, ఆధునిక మానవశాస్త్ర పరిధిని గురించి తెలుసుకున్నాము. ఈ భాగంలో మానవశాస్త్రం విభాగాలను గురించి, విభిన్న విభాగాల మధ్య సంబంధాన్ని గురించి తెలుసుకుందాం.

## 3.2 మానవశాస్త్ర విభాగాలు

### 3.2.1 తొలి ఆధునిక మానవశాస్త్రం విభాగాలు

మానవజాతి అద్భుతంగా ఎంచి అధ్యయనం చేసేందుకు పరిశోధనారంగంలో విద్యాశిక్షణగా గుర్తింపు పొందడంతో మానవశాస్త్రం ఆవిర్భవించింది. పదహారు, పద్దెనిమిది శతాబ్దాల మధ్యకాలంలో మానవశాస్త్ర రంగాలన్నింటికీ ప్రాతిపదికలు పడి, పంతొమ్మిదవ శతాబ్దం మొదట్లో అవి పటిష్టమయ్యాయి. ఫలితంగా,



B R A O U

పంతొమ్మిదవ శతాబ్దం చివరలో మానవశాస్త్రం విద్యాస్థాయి హోదాను సంతరించుకొంది. గ్రేట్ బ్రిటన్, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, ఫ్రాన్స్,జర్మనీ, ఖండాంతర దేశాల విశ్వవిద్యాలయాల్లో మానవశాస్త్ర అధ్యయనాలు ప్రవేశపెట్టబడినవి. పంతొమ్మిదవ శతాబ్దం చివరి సంవత్సరాల్లోను, ఇరవైయవశతాబ్దం తొలి దశాబ్దాలలోను దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆసియాలకు చెందిన అనేక దేశాల్లోని కొన్ని విశ్వవిద్యాలయాల్లోని మానవ శాస్త్రం శాఖలు ప్రవేశపెట్టబడినవి. రెండవ ప్రపంచ యుద్ధం జరిగిన సంవత్సరాల్లో మానవశాస్త్రం విపరీతంగా అభివృద్ధి అయింది. ఫలితంగా, పట్టభద్రత, పట్టభద్రానంతర పాఠ్యాంశాల్లో మానవశాస్త్రం ముఖ్యమైన పఠనాంశం అయింది. ఇప్పుడు విభిన్న దేశాలలోని చాలా విద్యా పరిశోధనా సంస్థల్లో మానవ శాస్త్రానికి ఎంతో ప్రాముఖ్యం వచ్చింది.

మానవశాస్త్రం శతాబ్దం క్రితమే వచ్చినా, అన్ని దేశాల్లోను దీని విభాగాలు, ఉప రంగాలు, ఉపాంగాల పరంగా దీనిస్వరూపం ఒక్కవిధంగా లేదు. 1970కి ముందు బ్రిటిష్ దీవులలోను, ఇతర కామన్ వెల్త్ దేశాల్లోను మానవశాస్త్రంలో ఏడు ఉపరంగాలు వుండేవి. అవి : శారీరక మానవశాస్త్రం, చరిత్రపూర్వ పురావస్తుశాస్త్రం, ఆదిమ సాంకేతిక శాస్త్రం, నరవర్గ వర్ణనాశాస్త్రం, నరవర్గశాస్త్రం, సామాజిక మానవశాస్త్రం, అనుప్రయుక్త మానవ శాస్త్రం.

1970 వరకు అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోను, కెనడాలోను మానవశాస్త్రంలో సాధారణంగా మానవజాతి అధ్యయనానికి గాను రెండు ప్రధాన రంగాల దృక్కోణం నుండి పరిశీలన జరిగేది. అవి : శారీరక మానవశాస్త్రం, సాంస్కృతిక మానవ శాస్త్రం. సాంస్కృతిక మానవశాస్త్రంలో పురావస్తుశాస్త్రం, నరవర్గ వర్ణనాశాస్త్రం, నరవర్గ శాస్త్రం,భాషాశాస్త్రం, అనుప్రయుక్త మానవశాస్త్రం.

ఖండాంతర దేశాల్లో మానవశాస్త్రం అంటే శారీరక మానవశాస్త్రం అనే అర్థం. శారీరక మానవశాస్త్రం అనేపదం ఈ దేశాల్లో వాడుకలో లేదు. నరవర్గ శాస్త్రం (ఒక్కొక్కప్పుడు విచ్ఛలవిడిగా నరవర్గ వర్ణనా శాస్త్రం అనబడేది.), పురావస్తు శాస్త్రం, భాషాశాస్త్రం స్వతంత్ర ప్రతిపత్తిగల అధ్యయనాలుగా వుండేవి. అవి వివిధ విశ్వవిద్యాలయ శాఖల్లో ప్రవేశపెట్టారు. అదే విధంగా, సోవియట్ రష్యాలోను, కమ్యూనిస్ట్ చైనాలోను శారీరక మానవశాస్త్రం అనే పదం వాడుకలో లేదు. ఈ దేశాల్లో ఇందుకు సమమైన పదం మానవశాస్త్రమే. నరవర్గ శాస్త్రం లేక, నరవర్గ వర్ణనాశాస్త్రం, పురావస్తు శాస్త్రం విభిన్న అధ్యయనాలుగా బోధించేవారు. ఈ విధంగా మానవశాస్త్రం ఒక అధ్యయనంగా చాలా దేశాల్లో అభివృద్ధి చెందినను మానవశాస్త్రం, అంటే ఖండాంతర దేశాల్లోను, సోవియట్ యూనియన్ లోను, చైనాలోను శారీరక మానవశాస్త్రం అని అర్థం వుండేది. ఇంగ్లీషు మాట్లాడే దేశాల్లోనైతే శారీరక మానవశాస్త్రం సాంస్కృతిక మానవశాస్త్రం, నరవర్గ వర్ణనాశాస్త్రం, నరవర్గశాస్త్రం, పురావస్తుశాస్త్రం, భాషాశాస్త్రం సామాజిక మానవశాస్త్రం అనీ అనేవారు.

### 3.2.2 సమకాలీన మానవశాస్త్ర విభాగాలు

జాతీయశాస్త్ర అకాడెమీయొక్క 'శాస్త్ర, పౌరవిధానం కమిటీ', సామాజిక శాస్త్ర పరిశోధనా మండలివారి 'విధాన సమన్వయ కమిటీ' అనే సామాజిక శాస్త్రవేత్తలతో కూడిన రెండు కమిటీలు 1967లో "ప్రవృత్తి సంబంధ, సాంఘిక శాస్త్రాల పర్యవేక్షణ" మొదలు చేశాయి. ఒక్కొక్కరు నాక్కొక్క ప్రత్యేక అధ్యయనానికి సంబంధించి, అనేక నిష్ణాతులైన శాస్త్రవేత్తలతో ఈ బృందాలను ఏర్పాటుచేయడం జరిగింది. మానవ శాస్త్రంపై నియమించిన బృందం విభిన్న దేశాలలో మానవశాస్త్రం అధ్యయన పరిస్థితిని పర్యవేక్షించి, ప్రధాన ఉప-అధ్యయనాలను సూచిస్తూ మానవశాస్త్రం అధ్యయనం యొక్క స్వరూపంపై ఒక నివేదిక సమర్పించింది. అమెరికా సంయుక్త రాష్ట్రాలు, కెనడా, గ్రేట్ బ్రిటన్ తదితర కామన్ వెల్త్ దేశాలు ఈ బృందం చేసిన సూచనలను అనుసరించి, మానవ శాస్త్రాన్ని ఐదు ఉప-రంగాలతో కూడిన సమైక్య అధ్యయనంగా నిర్వచించాయి. అవి శారీరక మానవ శాస్త్రం, పురావస్తు శాస్త్రం, భాషా మానవశాస్త్రం, సాంఘిక-సాంస్కృతిక మానవశాస్త్రం. అయినప్పటికీ, ఖండాంతర దేశాలు, సోవియట్ యూనియన్,చైనాలు మాత్రం మానవ శాస్త్రం, పురావస్తు



BRAOU

శాస్త్రం, నరవర్గ శాస్త్రం, భాషా శాస్త్రాలు స్వతంత్ర అధ్యయనాలుగా వున్న వారి పాతవిధానాన్నే అనుసరించ సాగాయి. కాని ఫ్రాన్సు, నెదర్లాండ్సు, స్కాండినేవియన్ దేశాల్లో మాత్రం నరవర్గ శాస్త్రానికి బదులు సామాజిక మానవ శాస్త్రం అనే పేరునే అధికంగా వాడసాగారు.

1970ల నుండీ మానవశాస్త్ర వికాసం గణనీయంగా వున్నది. ప్రస్తుతం అమెరికా సంయుక్త రాష్ట్రాలు, కెనడా గ్రేట్ బ్రిటన్, ఆస్ట్రేలియాతో సహా కామన్‌వెల్త్ దేశాల్లోను మానవశాస్త్రంలో ఐదు ప్రధాన విభాగాలు వున్నాయి. అవి శారీరక మానవ శాస్త్రం, పురావస్తు మానవశాస్త్రం, భాషా మానవశాస్త్రం, సాంఘిక-సాంస్కృతిక మానవ శాస్త్రం, అనుప్రయుక్త మానవశాస్త్రం. తతిమ్మా దేశాలలో, మానవశాస్త్ర అధ్యయనంలో ప్రస్తుతంవున్న శాఖలు 1970లో వున్నప్పటి వాటికి విభిన్నంగాలేవు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

1. మానవ శాస్త్ర అధ్యయనాలు మొట్టమొదట విశ్వవిద్యాలయాల్లో ప్రవేశపెట్టిన దేశాలేవి.

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

మానవ శాస్త్రంలోని ఐదు ప్రధాన విభాగాలెవి?

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

BRAOU

## 3.3 శారీరక మానవశాస్త్రం

శారీరక మానవశాస్త్రం అధ్యయనంలో అతి పురాతనమైన శాఖ. దీనిని అన్ని శాఖలన్నింటికన్నా చాలాముందు శారీరక మానవశాస్త్రం అధ్యయనంలో అతి పురాతనమైన శాఖ. దీనికి జీవ, వైద్య శాస్త్రాల సైద్ధాంతిక వికాసాలకు సన్నిహితంగా సంబంధంవుంది.

శారీరక మానవశాస్త్రం అధ్యయనంలో అతి పురాతనమైన శాఖ. దీనిని అన్ని శాఖలన్నింటికన్నా చాలాముందు శారీరక మానవశాస్త్రం అధ్యయనంలో

శారీరక మానవశాస్త్రం అధ్యయనంలో అతి పురాతనమైన శాఖ. దీనిని అన్ని శాఖలన్నింటికన్నా చాలాముందు

సంబంధించిన దీని లక్ష్యాన్ని ఎప్పుడుకూడా చేరుకోలేకపోయింది. మానవజాతి మూలం మానవ పరిణామానికి సంబంధించి శిలాజాల పదార్థాల పరిశీలన, దేహనిర్మాణం, వెంట్రుకల రూపం, రంగులా చర్మం రంగు, రక్తపు పరీక్షలు, ఇంకా ఇలాంటివాటితో వివిధ వ్యక్తిత్వాల ప్రాతిపదికగా మానవ సంతతి జాతులుగా వర్గీకరణలమీదనే ఇది దృష్టి కేంద్రీకరించింది.

"పాత", లేక, "తొలి నూతన" శారీరక మానవశాస్త్రంవలె గాకుండా, రెండవ ప్రపంచ యుద్ధానంతరం వచ్చిన "నూతన" లేక, సమకాలీన శారీరక మానవశాస్త్రం మానవ పరిణామ పరిశీలనం, మానవులకు సంబంధించిన శిలాజాల పదార్థాలు, మానవ వ్యత్యాసం, జన్యుశాస్త్ర సంబంధ, జైవిక-సాంఘిక దత్తతపరంగా బేధాల విభజన, క్షీరద జీవుల ప్రవృత్తిలపై దృష్టి కేంద్రీకరించింది. ఇదెంతమాత్రం, మానవ తరహాల కొలమానంగానో, వర్గీకరణ శాస్త్రంగానో కొనసాగలేదు. సమకాలీన శారీరక మానవశాస్త్రం స్థలకాలాదుల సముచితరీతిలో మానవజాతి జైవిక అంశంతో కృషి చేస్తున్నది. దీనిని పురా జీవతత్వ పరిశీలన శాస్త్రం (Palaenotology - Greek: Palaeo = old, onta = living thing, logio = study) నవీన జీవతత్వ పరిశీలన శాస్త్రం (Neontology = Greek: neo = modern, onta = living things, logia = study), మానవశీల శాస్త్రం (Ethology - Greek: ethos = characteristic, logia = study) అని విభజించారు. పురాజీవతత్వ పరిశీలనాశాస్త్రంలో కాలగర్భంలో గతించిన క్షీరద జీవులు (Primates), వాటి పరిణామం పరిశీలించబడుతుంది. మానవుని పోలికలున్న తోకలేని వానరాల (Anthropoids)తో సహా అతి ప్రాచీన మానవ సంతతి పూర్వీకులు మానవతకు సమీప బంధువులుగా పరిశీలన జరిపి, మానవ పరిణామం, సంస్కృతియొక్క జైవిక పునాదులను ఇది తెలియజేస్తుంది. నవీన జీవపరిశీలనా శాస్త్రం సజీవ క్షీరద జీవుల్ని అధ్యయనం చేస్తుంది. సజీవ క్షీరదజీవుల్ని పరిశీలించడంతో బాటుగా ఇది క్షీరద జీవుల తులనాత్మక శరీర నిర్మాణ శాస్త్రం, పదార్థ తత్వవివేచక శాస్త్రం, జన్యుశాస్త్రం, ప్రజా జన్యుశాస్త్రంపరంగా మానవ వ్యత్యాసం, విభిన్నత్వం, సూక్ష్మ పదార్థ జన్యుశాస్త్రం, దేహ రూపాలు, విభిన్న పరిసరాలకు దత్తత, జాతి, పరిజ్ఞాన సంబంధం గురించి అధ్యయనం చేస్తుంది. మానవశీల శాస్త్రంలో స్వేచ్ఛాయుతమైన, నిర్దిష్టపరిధికి లోబడ్డ వానరాలు, మానవుని పోలికలున్న తోకలేని వానరాలు వంటి జంతు ప్రవర్తన శాస్త్రీయ పరిశీలన, ఆ పరిజ్ఞానాన్ని భాషలు, బృందజీవనం, సంస్కృతి శక్తియుక్తుల వికాసం గురించిన సిద్ధాంతాల మేళవింపు. ఈవిధంగా శారీరక మానవ శాస్త్రం యొక్క మూడు శాఖలు కలిసి మానవపరిణామం, మానవ వ్యత్యాసం, మానవ సంస్కృతి యొక్క జైవిక పునాదుల్ని అధ్యయనం చేస్తాయి.

**పురావస్తు మానవశాస్త్రం**

పురావస్తు మానవశాస్త్రం, భాషా మానవశాస్త్రం, సాంఘిక-సాంస్కృతిక మానవ శాస్త్రం తత్కాల సంబంధంగా, స్థల సంబంధంగాను సంఘిక-సాంస్కృతిక పరమైన భిన్నత్వంలో ఏకత్వం అధ్యయనం చేస్తాయి. ఈ భిన్నత్వంలో ఏకత్వానికి సంబంధించిన ఒక ప్రత్యేక అంశాన్ని ఒక్కొక్క ఉపరంగం పరిశీలిస్తుంది. పురావస్తు మానవశాస్త్రం మూలాలు భూగర్భ శాస్త్రం, కళాచరిత, జీవశాస్త్రం ముఖ్యంగా పురాజీవతత్వం పరిశీలనా శాస్త్రాలలో వున్నాయి. ఛార్లెస్ లైల్ వంటి భూగర్భ శాస్త్రవేత్తలు, జర్మన్ దేశీయుడైన హెన్రిచ్ ష్లీమన్ (Heinrich Schleimann) ఫ్రాన్సు దేశీయుడైన బౌచర్ డిపెర్త్స్ (Boucher dePerthes), నెదర్లాండ్స్‌కు చెందిన క్రిస్టియన్ థామ్సన్ (Christian Thamsen), వంటి కళాచరిత్రకారులు, డెన్మార్క్ దేశీయుడు నికోలస్ స్టెనో (Nicolous Steno), ఇంగ్లాండ్ దేశీయులు డేనియల్ విల్సన్ (Danial Wilson), జాన్ లబ్బాక్ (John Lubbock), పిట్ రివర్స్ (Pitt-Rivers) ఫ్లిండర్స్ పెట్రి (Flinders Pettric) అమెరికా దేశీయులైన థామస్ జఫర్‌సన్ (Thomas Jefferson), జాన్ స్టీఫెన్స్ (John Stephens), ఫ్రెడరిక్ కేదర్‌వుడ్ (Frederick Catherwood) వంటి జీవశాస్త్రకారులు, పురాజీవ పరిశీలనా శాస్త్రవేత్తలు, పురావస్తు మానవశాస్త్రానికి వ్యవస్థాపకులు.

శారీరక మానవశాస్త్ర వలెనే పురావస్తు మానవశాస్త్రానికి సైతం "పాత," 'కొత్త' రూపాలున్నాయి. 'పాత, లేక, తొలి నవీన పురావస్తు మానవశాస్త్రం 1960 లకు ముందు వుండి, మానవజాతి యొక్క గతించిన సంస్కృతులన్నిటినీ అధ్యయనం చేసేదిగా నిర్వచించుకొన్నది. అయితే ఇది కొద్దిపాటి గతించిన సంస్కృతులను



B R A O U

మాత్రమే పర్యవేక్షించగలిగింది. పైగా ఇది భాష్యంత వివరణాత్మకంకాదు. ఇది అధ్యయనం చేసిన పరిమిత సంఖ్యలో గతించిన సంస్కృతులకు మాత్రమే వర్ణించి, క్రమబద్ధ వ్యక్తీకరణ చేసింది. 1960 దశకు తొలి సంవత్సరాల్లో "నవీన" లేక, సమకాలిన పురావస్తు మానవశాస్త్రం ఆవిర్భవించింది. ఇది సాంస్కృతిక పరిణామ దృక్పథం , సాధారణ క్రమబద్ధ విధానం, తార్కిక-అనుమేయ హేతువిధానం (Logico-deductive Renson-ing) పై ఆధారపడడాన్ని నొక్కి చెప్పింది. పరిణామ దృక్పథం సాంకేతికజ్ఞతయొక్క గొప్ప భూమికను, ఉత్పాదక ప్రగతిలో పాదుపును, తత్ఫలితంగా సాంస్కృతిక పరిణామాన్ని వక్కాణించింది. క్రమబద్ధతల విధానం పరిసరాల అంతరంగిక సంబంధం, వాతావరణం, స్థానిక, ప్రాంతీయ, జనాభాల ప్రాధాన్యతను వివరించింది. తార్కిక-అనుమేయ హేతు విధానం గతించిన పురాతన సంస్కృతుల అవగాహనకు ప్రస్తుతపు ఆదిమ సంస్కృతులను వినియోగించుకొంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

సమకాలీన శారీరక మానవశాస్త్రం విభాగాలేమిటి ?

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

పురావస్తు మానవ శాస్త్రానికి వ్యవస్థాపకులైన శాస్త్రవేత్తల పేర్లను రాయండి.

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

### సమకాలీన పురావస్తుశాస్త్రం

సమకాలీన పురావస్తు మానవశాస్త్రం పూర్వమానవ సమాజాల భౌతిక అవశేషాలను వెలికితీసి, అధ్యయనం చేసి, గతంలోని సంస్కృతులను పునర్నిస్తుంది. ఇది ప్రాచీన మానవులు దిగవిడిచిన భౌతిక అవశేషాల ద్వారా గత సమాజాలు, సంస్కృతుల అధ్యయనం. కీలలు (Arrowheads), ఘటికావశేషాలు (pieces of Pottery), మట్టి పాత్రలు, పనిముట్లు, కళాఖండాలు, శిలీభూతమైన పేడ (coprolites) స్థిరావాస విధానాలు, భూగర్భ, భౌగోళిక రూపాలు గత కాల జీవితం ఎలా ఉండేదో ప్రతిబింబిస్తాయి. గతించిన సమాజాల, సంస్కృతులకు సమకాలీన ఆదిమ సమాజాలకు గల సారూప్యాన్ని తెలుసుకొనడానికి ఆనాటి ఆదిమ సమాజాల వర్ణనలు కూడా ఉపయోగపడతాయి. పురావస్తు మానవశాస్త్రాన్ని నాలుగు ప్రధాన శాఖలుగా విభజించవచ్చు. అవి : చరిత్ర పూర్వ పురావస్తు శాస్త్రం పాఠ్యగ్రంథ-సహాయక పురావస్తు శాస్త్రం (Text-free archeaology), గ్రంథరహిత పురావస్తుశాస్త్రం (Text-free archeaology), విముక్త పురావస్తు శాస్త్రం (Salvage archeaology).

చరిత్ర పూర్వ పురావస్తుశాస్త్రం అంటే చరిత్రపూర్వం సాంస్కృతిక చరిత్ర, సంయోజన పురావస్తు శాస్త్రం (Synthetic archeaology) - ఇది మానవుల తొలి ఆవిర్భావం నుంచి, వ్రాత వికాసములోకి వచ్చేవరకు మధ్యకాలంలో సంస్కృతి యొక్కమూలం, పరిణామం, వ్యాప్తి (Diffusion) పునర్నిర్మిస్తుంది. పాఠ్యగ్రంథ-సహాయక పురావస్తు శాస్త్ర, లేక, శాస్త్రీయ పురావస్తు శాస్త్రం వ్రాత కళకు దోహదం చేసి వికసింప జేసిన



BRAOU

పురాతన సంస్కృతుల పునర్నిర్మాణానికి తోడ్పడుతుంది. ఇది లిఖిత పద్దులు (Written Account) గ్రాంధిక వర్ణనల్నీ మూలాధారంగా చేసుకొని, పురాతన సంస్కృతులలో విస్మృత కేంద్రాలను మరిన్ని ఎక్కువగా వెలికితెచ్చేందుకు తోడ్పడుతుంది. పూర్వప్రపంచ పురావస్తుశాస్త్రం, నూతన ప్రపంచ పురావస్తుశాస్త్రాలతో కూడిన గ్రంథరహిత పురావస్తు శాస్త్రం అక్షరాస్యేతర ప్రజలకు సంభంధించినట్టిది. గ్రంథరహిత పురావస్తు శాస్త్రవేత్తలకు ఖనిజాల వెలికితీతకు, అన్వేషణలకు మార్గదర్శకంగా ఉపకరించేందుకు గాని, ఆశించిన లక్ష్యాలను త్రవ్వి తీసిన తరువాత నిర్దిష్ట ఫలితాలను బేరీజు వేసుకొనేందుకు ప్రాతిపదికగా కాని ఏ గ్రంథాలు, లిఖితసామగ్రి అందుబాటులో వుండదు. విముక్త పురావస్తుశాస్త్రం పురావస్తు మానవశాస్త్రవేత్తలు ప్రకృతి వైపరీత్యాల ఫలితంగానో, లేక, మానవకల్పిత ఉపద్రవాల ఫలితంగానో వినాశనం వాతబడే అవకాశమున్న స్థలాలనుండి సాధ్యమైనంత సమాచారం పొందేందుకు చేసే కృషి. పురావస్తు మానవశాస్త్రం యొక్క శాఖలన్నీ కలిసి గతించిన మానవుల సంస్కృతులను పునర్నిర్మిస్తాయి. అవి చరిత్రపూర్వ కాలం నుంచి, చారిత్రక కాలంలో మానవ నాగరికత ఆవిర్భావం వరకు మానవత్వపు జాడలనుండి మానవజాతి సంస్కృతిని వర్ణించి, వివరిస్తాయి. మానవజాతి తన పరిణామ అనంతరం సంస్కృతినెలా సంతరించు కొన్నదీ, ఆ సంస్కృతి యోలా వ్యాప్తిచెంది పరిణామం చెందిందో అవి చూపుతాయి. శారీరక మానవ శాస్త్రంతో వాటన్నింటికీ సన్నిహిత సంబంధం వుంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

పురావస్తుశాస్త్రం ప్రధాన శాఖలేమిటి?

......................................................................................................................

......................................................................................................................

......................................................................................................................

......................................................................................................................

### భాషామానవశాస్త్రం

భాషామానవశాస్త్రం స్థలకాలాదుల్లో సాంఘిక-సాంస్కృతిక దృగ్విషయంగా వాచకం,భాష అధ్యయనం, తత్వశాస్త్రంలో దీనికి నిర్దిష్ట మూలం వుంది. భాషా మానవ శాస్త్రం భాషాశాస్త్రం కాదు. కాని, సంస్కృతి , సమాజంపరంగా భాషాశాస్త్రం అనవచ్చును. భాషా శాస్త్రం భాష యొక్క చరిత్ర, నిర్మాణం, వ్యత్యాసం, అర్థసహితంగా, అవి ఏ సామాజిక, సాంస్కృతిక సందర్భాలలో సంభవించాయో తెలుపుతుంది. భాషా మానవశాస్త్రం భాషయొక్క పరిణామం, నిర్మాణం, వ్యత్యాసం, అర్థం, అవి ఏ సామాజిక, సాంస్కృతిక సందర్భాలలో సంభవించాయో వివరిస్తుంది. శారీరక, పురావస్తు మానవ శాస్త్రాలవలెనే, భాషా మానవశాస్త్రం సైతం గత నాలుగు దశాబ్దాల కాలంలోనే ప్రాధాన్యతా కేంద్రాలను మార్చుకొంది. దాదాపు 1950 దశకం మధ్యవరకూ "మానవ సంబంధ భాషాశాస్త్రం" (Anthropological Linguistics) అనే పేరుతో భాషా మానవ శాస్త్రం వ్యవహృతమయ్యేది. ఇది భాషా మూలం, వర్గీకరణ, భాషల జన్యుసంబంధం, భాషలలో శబ్దలక్షణ తారతమ్యాల ప్రాధాన్యత వివరిస్తుంది. 1950వ దశకం మధ్యకాలం నుండీ "మానవ సంబంధ భాషా శాస్త్రం" పేరుస్థానే భాషా మానవ శాస్త్రం అని వ్యవహరించడం జరుగుతోంది. సమకాలీన భాషా మానవ శాస్త్రం సంస్కృతిలో ఒక భాగంగా భాషయొక్క పరిణామం, పంపిణీ పరిశీలన చేస్తుది. భాష యొక్క ప్రవృత్తి, అర్థం సంస్కృతి యొక్క తదితర అంశాలపరంగా అవగాహన చేసుకొనడానికి దోహదంచేస్తుంది. వాచకం పద్ధతులను విభిన్న సంస్కృతులలోనూ కానవచ్చే నటన, ప్రవర్తన, భావప్రకటన పద్ధతులపరంగా తెలుసుకొనడానికి దోహదం చేస్తుంది.

సమకాలీన భాషా మానవశాస్త్రంలో ఐదు విభాగాలు వున్నవి. అవి : చారిత్రిక భాషా శాస్త్రం, నిర్మితి భాషా శాస్త్రం. సాంఘిక భాషా శాస్త్రం, నరవర్గ అర్థవిజ్ఞాన భాషా శాస్త్రం, మనస్తత్వ భాషా శాస్త్రం.



B R A O U

చారిత్రిక లేక సమకాలీన భాషా శాస్త్రం భాష ఆవిర్భావం గురించి, కాలగతిలో భాషలు నలువైపులా పారివ్యాప్తం, యాంత్రికం కావడంగురించి తెలియ జేస్తుంది. ఇది భాషా మూలానికి, భావపరంగా మానవశక్తికి గల పరస్పర సంబంధం చూపుతుంది. పూర్వ ప్రపంచ వ్యాప్తంగా మానవజాతి విస్తరించడంతో భాష ప్రాముఖ్యాన్ని ఇది సూచిస్తుంది. స్థానిక భాషలనుండి శాస్త్రీయభాషల వరకు, ప్రపంచ భాషలవరకు భాషా పరిణామ వికాసాన్ని ఇది తెలియజెబుతుంది, ప్రాచీన భాషారూపాలను పునర్నిర్మిస్తుంది, కాలగతిలో భాషాపరిణామం గురించి విశదంచేస్తుంది. నిర్మితి, లేక, వర్ణనాత్మక భాషా శాస్త్రం భాషలెలా రూపొందాయో పరిశీలిస్తుంది. ఈ విషయంలో ఇది ప్రజలెలా శబ్దాలను మాటలుగా మలచుకొన్నారు, మాటలుకలిపి వాచకమెలా అయిందో తెలుపుతుంది. అంటే కొన్ని ప్రత్యేక భాషల్లో శబ్దం, వ్యాకరణం, అర్థం పద్ధతుల విధి విశ్లేషిస్తుందన్న మాట. మరోవిధంగా చెప్పాలంటే, ఇది ధ్వనితిపరంగా, శబ్దలక్షణపరంగా వాక్య నిర్మాణ క్రమంపరంగా అధ్యయనం చేస్తుంది. సామాజిక భాషా శాస్త్రం, లేక, నరవర్గ భాషా శాస్త్రం వివిధ సాంఘిక, స్థితిగతుల సందర్భంగా, అసలు ప్రపంచ అధ్యయనం చేస్తుంది. ప్రజలు వారి అనుభవాలను వర్గీకరించడానికి మాటలెలా వినియోగిస్తారో, వారి సాంఘిక సంబంధాలను నిబద్ధపరచుకొంటారో, సాంఘికంగా, పరిస్థితులకనుగుణంగా ప్రసంగం ఎలా మార్పుచెందుతుందో ఇది వివరిస్తుంది. ఉదాహరణకి, మనకెదురైన ప్రతిఒక్కరినీ మనం ఒకేలా సంబోధించం. మన స్నేహితులనైతే పేరుపెట్టి పిలుస్తాం. కాని మనం ఒక వైద్యుని పేరుపెట్టి పిలవం. "నమస్తే, డాక్టరుగారు?" అని పిలుస్తాం. సంఘంలో ఆయావ్యక్తుల అంతస్థులకనుగుణంగా సంబోధించే రీతిలోనే భాషలోని ఈవిధమైన వ్యత్యాసాలను సామాజిక భాషా శాస్త్రం అధ్యయనం చేస్తుంది. నరవర్గ భాష్యార్థశాస్త్రం ఒకానొక సమాజంలో ప్రజలు పదార్థాన్ని ఎలా గ్రహిస్తారు, వర్గీకరిస్తారు, ప్రపంచంలో వారి చుట్టూరా సాంఘిక ఉత్పాతలేమిటి అనే విషయాల్ని అధ్యయనం చేస్తుంది. ప్రజల దృక్పథంలో సంస్కృతి అవగాహన చేసుకొనేందుకు ఇది ప్రయత్నిస్తుంది. ప్రజలకు ప్రపంచం గురించి వున్న క్రమబద్ధమైన పరిజ్ఞానాన్ని తెలియజేసి, ప్రజలు వారి సాంస్కృతిక అంశాలకిచ్చిన అర్థాలను వివరిస్తుంది. విభిన్న-సమాజాలకు చెందిన ప్రజలు కళ, ఆహార అభిరుచులు, బంధుత్వ సంబంధాలు, మొక్కలు, జంతువర్గీకరణ, అతీంద్రియశక్తులు వ్యాధులు వంటివి అనేక సాంస్కృతిక వర్గాలను వివిధ దృక్పథాలతోచూసి, అవగాహన చేసుకొంటారు. ఉదాహరణకు ఒకనొక ప్రత్యేక సమాజంలో బంధుత్వం విషయాన్ని తీసుకొందాం. బంధుత్వం విషయానికి వస్తే, అనేక సంబంధాలు వుంటాయి. తల్లిదండ్రులు, పిల్లలతోను, సోదరుడు తన సోదరితోనూ సంబంధం పెట్టుకోవడం అగమ్యగమనం (incest) కనుక, నిషేధింపబడింది. ఒక సమాజం అగమ్యగమనాన్ని ఎందుకు నిషేధిస్తుంది అన్నది సమాజమే స్వయంగా వివరిస్తుంది. ఒకానొక ప్రత్యేక సమాజంలో ప్రజలు ఇష్ట దేవతలకు ఆగ్రహం గలుగుతుందనే భయంతోనో, వారి బంధువుల పట్ల ఆకర్షణ లోపించడంవల్లనో అగమ్యగమనం నిషేధించినట్లు చెప్పవచ్చు. ఇది మన దృక్పథానికి విభిన్నమైంది. వారి కుటుంబంలో శాంతిస్థైర్యాలు పరిరక్షించుకోడానికి, బృందాల మధ్య పరస్పర సంబంధాలు, కర్తవ్యవిధులు పాటించడానికి ఆ ప్రజలు అగమ్యగమనాన్ని పరిత్యజింస్తారని మనం అనవచ్చు. మనస్తత్వ భాషా శాస్త్రం భాష సంతరించుకోవడానికి, వినియోగానికి అంతర్లీనంగావున్న పద్ధతుల్ని పరిశీలిస్తుంది. ఈ విధంగా భాషా మానవ శాస్త్రంలోని ఉపరంగాలతో మానవ భాషయొక్క సర్వాంశాలను అధ్యయనంచేస్తుంది.

**సామాజిక – సాంస్కృతిక మానవశాస్త్రం**

సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రం పరిధిని తరువాతి పాఠంలో సవివరంగా చర్చించడం జరుగుతుంది. సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రం భావం సామాజిక, సాంస్కృతిక మానవ శాస్త్రం మధ్య నిక్కచ్చిగా తారతమ్యాలను చూపబూనే కృషివృథాయే అని సూచిస్తుందని ఇక్కడ చెబితే చాలు. సుమారు 1970 దశకం వరకు అనేకమంది మానవశాస్త్రవేత్తలు సామాజిక మానవ శాస్త్రానికి , సాంస్కృతిక మానవశాస్త్రానికి మధ్య భిన్నత్వం తెలిపేవారు. వారి ననుసరించి, సామాజిక మానవ శాస్త్రం అంతరంగిక వ్యక్తిగత సంబంధాలు, సామాజిక బృందాలు పరిశీలిస్తుంది. సాంస్కృతిక మానవ శాస్త్రం అంతరంగిక వ్యక్తిగత సంబంధాలు, సామాజిక

BRAOU

బృందాలు పరిశీలిస్తుంది. సాంస్కృతిక మానవ శాస్త్రం ఆచారాలు, సంప్రదాయం, విలువలను పరిశీలిస్తుంది. అయితే సమకాలీన సామాజిక సాంస్కృతిక మానవశాస్త్రవేత్తలు ఆచారాలు, విలువలకు అంతరంగిక వ్యక్తిగత సంబంధాలతో ప్రమేయంవున్నదనీ, సంప్రదాయాలు వ్యవస్థీకృత సామాజిక బృందాలద్వారా కొనసాగుతాయనీ అభివర్ణిస్తున్నారు. వారిరెండు ఉపరంగాలను ఒకటిగానే పరిగణించడానికి సుముఖులై వున్నారు. వీటి ప్రత్యేకాంగాలు, ఉప ప్రత్యేకాంగాలు ఇప్పటికే మానవశాస్త్రం పరిధి చర్చ సందర్భంగా ప్రస్తావించడం జరిగింది.

**అనుప్రయుక్త మానవశాస్త్రం**

మానవశాస్త్రంలో ఒక ప్రత్యేకవిభాగం ,అనుప్రయుక్త మానవశాస్త్రం. ఇది ఒక సమస్యాపరిష్కార ఉపరంగం. సమకాలీన సాంఘిక, ఆర్థిక, సాంకేతిక సమస్యల పరిష్కార నిమిత్తం ప్రపంచంలోని అనేక విభిన్న సమాజాల పరిశీలనవల్ల సంతరించుకొన్న మానవశాస్త్ర పరిజ్ఞానాన్ని యిది వినియోగిస్తుంది. అందుచేత అనుప్రయుక్త మానవశాస్త్రం ఉపరంగాలు : అనుప్రయుక్త శారీరక మానవశాస్త్రం, అనుప్రయుక్త పురావస్తు మానవశాస్త్రం, అనుప్రయుక్త భాషా మానవశాస్త్రం, అనుప్రయుక్త సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం. అనుప్రయుక్త శారీరక మానవశాస్త్రం, జాతి, ఆరోగ్యం, పోషకాహారం, జన్యువ్యాధులు, వైద్యం, క్రీడలు, జైవికాంశాలు, సుఖదాయకమైన గృహోపయుక్త సామాగ్రి మంచి, సురక్షిత యంత్రాలు, సూపర్‌సోనిక్ విమానాలు, అంతరిక్ష వాహనాలవంటి అత్యాధునాతన సంపత్తి వరకు గల ఆచరణాత్మక అంశాల వ్యూహంవంటి విషయాలను పరిశీలిస్తుంది. విద్యాసంబంధిత, మనోల్లాస కార్యక్రమాల్లో అనుప్రయుక్త పురావస్తు శాస్త్రం ప్రధాన భూమిక వహించింది. పురావస్తు స్థలాల పునర్నిర్మాణాలు, శిథిలమయ్యే ఉపద్రవాల వాతపడు అవకాశం గత పురావస్తు స్థలాల విముక్తి విభిన్న సమాజాల శ్రేయస్సుకు ఎంతగానో దోహదంచేశాయి. అనేక పునర్నిర్మిత స్థలాలు జాతీయోద్యానవనాలుగా, స్మారక ప్రతీకలుగా, మనోల్లాస ప్రాంతాలుగా రూపుదిద్దుకొన్నాయి. పురావస్తు ప్రదర్శనశాలలు (Museums) చాలా ప్రజాదరణ పొందాయి. భౌతిక పరిసరాలకు మౌలికంగా, నష్టదాయకంగా పరిణమించిన చరిత్ర పూర్వ సమాజాల సాంస్కృతిక కార్యకలాపాల గురించి సరికొత్త వివరాలను కనుగొనడం వల్ల సమకాలీన మానవులకు క్రియాశీలక ప్రధానమైన గుణపాఠాలు తెలియవచ్చాయి. అనుప్రయుక్త భాషా మానవశాస్త్రం లిపిలేని భాషల సేకరణకు, అధ్యయనానికి విధానాలను రూపొందించినది. లిపిలేని భాషల సమాజం వాటి మాతృభాషల్లో చదివేందుకు, వ్రాసేందుకు వీలుగా విద్యా విషయక పరికరాలను రూపొందించి, పాఠ్య పుస్తకాలను తయారు చేసింది. వాక్సంబంధ వ్యాధి విజ్ఞానశాస్త్రంతో వ్యవహరించడానికి కార్యక్రమాలను రూపొందించింది. పారిశ్రామికీకరింపబడని సమాజాల పరివర్తనను సులభతరం చేయడానికి అనుప్రయుక్త సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం సాంకేతిక మార్గదర్శక సూత్రాలను కల్పిస్తుంది. వ్యవసాయిక, పారిశ్రామిక పథకాలకు, సామాజిక అభివృద్ధి పథకాలకు, గిరిజన సంక్షేమ పథకాలకు, పునరావాస కల్పనా పథకాలకు, కార్మిక యాజమాన్యాలకు అల్పసంఖ్యక వర్గాల అభివృద్ధికి, తదితరాలకు ప్రణాళికా వ్యూహాలు రూపొందించి, అభివృద్ధిచేయడంలో ఇది ప్రధాన భూమిక వహిస్తుంది. ఇటీవలికాలంలో పట్టణప్రణాళికా రచనలో సైతం అనుప్రయుక్త సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం తన భూమికను నిర్వహిస్తోంది. అనుప్రయుక్త మానవశాస్త్రానికి దాని నాలుగు విభాగాలైన శారీరక మానవశాస్త్రంతోను, పురావస్తు మానవశాస్త్రంతోను, భాషా మానవశాస్త్రంతోను, సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం తోను సమాంతర సారూప్యంవుండి, వీటిలో ప్రతిఒక్క-దానినుండి కొన్ని లక్షణాలను సంతరించు కొన్నప్పటికీ, ఇది స్వయంగా విస్పష్టమైన విభిన్న విభాగంగా నిలుస్తుంది.

---

## మీ అవగాహనను పరీక్షించుకోండి

---

అనుప్రయుక్త మానవశాస్త్రం ఉపరంగాలేమిటి?

.............................................................................................................................................

.............................................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

అనువ్రయుక్త మానవశాస్త్రం ఏ విషయాలను పరిశీలిస్తుందో రాయండి.

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

## 3.4 మానవశాస్త్ర విభాగాల మధ్య సంబంధం

మానవశాస్త్రాన్ని ఒక జీవితో పరిపోల్చవచ్చు. ఒక జీవికి అనేక భాగాలుంటాయి. ప్రతీ ఒక్కభాగం ప్రత్యేక ఖండిక. హృదయం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, ఇలా అన్నీ వేరువేరు అయినా ఒకదానిపై మరొకటి ఆధారపడి వుంటాయి. జీవిలోని విభిన్నభాగాలు పరస్పర సంబంధం కలిగి, పరస్పరం ఒకదానిపై ఒకటి ఆధారపడి వుంటాయన్నమాట. అలాగే, మానవశాస్త్రంలో విభాగాలు వేరువేరు అయినప్పటికీ పరస్పరం ఒకదానిపై నొకటి ఆధారపడి వుంటాయి, మానవశాస్త్రం దానియొక్క పరస్పర సంబంధం కలిగిన ఉపవిభాగాలతో సంపూర్ణంగా వుంటుంది.

ఆది నుండీ కూడా మానవశాస్త్రంలోని విభిన్న విభాగాలూ గణనీయమైన స్వతంత్ర ప్రతిపత్తితోనే వుంటూవచ్చాయి. వాటిలో ప్రతీ ఒక్కటీ మానవజాతికి చెందిన ఒక్కొక్క ప్రత్యేక అంశానికి సంబంధించినట్టివి. అయినప్పటికీ, వీటిలో ఏ ఒక్కటీ కూడా తనపరిధిలో మానవ జాతియొక్క ఒక్కో అంశాన్ని, మానవజాతికి చెందిన తదితర అంశాల పరిధికి సంబంధించిన సమాచారం వినియోగించుకొనకుండా వివరించలేదు. కనుక అవన్నీ ఎల్లప్పుడూ పరస్పర క్రియాశీలక బాంధవ్యాన్ని పాటిస్తూవచ్చాయి. ఇప్పటికీ కూడా, మానవశాస్త్రం యొక్క ఐదు విభాగాల మధ్యా ఈ విధమైన అంతర్గత సంబంధం వుంది.

ప్రతిఒక్క ఫలసిద్ధితోనూ పరస్పరం ఆధారపడకుండా, మానవశాస్త్రంలోని శారీరక మానవశాస్త్రంగాని, మరే ఇతర విభాగంకాని జైవిక, సాంస్కృతిక, సామాజిక అంశాలను వివరించలేవు. ఉదాహరణకు, శారీరక మానవ శాస్త్రం మానవ పరిణామంతో వ్యవహరించే విషయంలో మానవశాస్త్రంయొక్క తదితర విభాగాల ఫలసిద్ధిపై ఆధారపడివుంటుంది. మానవశాస్త్రం పరిధిలో సూచించినట్లుగా, ఒక పురావస్తు మానవశాస్త్రవేత్త ఒక శిలాజాల యుతమైన పుట్టను త్రవ్వి వెలికితీయగలడు గాని, దానిని ఒక శారీరక మానవశాస్త్రవేత్త మాత్రమే విశ్లేషించగలడు. అలాగే ఒక పురావస్తు మానవశాస్త్రవేత్త చరిత్ర పూర్వవేటగాండ్ర ఒకానొక బృందంయొక్క జీవితం పునర్నిర్మించే ప్రయత్నం చేయవచ్చు. అప్పుడు ఆయన ఈనాటి వేటగాండ్రు, వారి పరిగ్రహణ విధానాలకు చెందిన నరవర్గశాస్త్రం మీద ఆధారపడాల్సి వుంటుంది. సమకాలీన ఆహార-పరిగ్రాహకులు వేటగాళ్ళు జీవితం పరిశీలించ కుండా ఆయన చరిత్ర పూర్వ వేటగాళ్ళ జీవితం పునర్నిర్మించలేడు.

శారీరక మానవశాస్త్రానాకీ, పురావస్తు మానవశాస్త్రానికీ మధ్య సన్నిహిత సంబంధం వుంది. ఒక పురావస్తు మానవశాస్త్రవేత్తకు శారీరక మానవశాస్త్రం సముచిత పరిజ్ఞానం ఆవశ్యకత వున్నట్లుగానే, ఒక శారీరక మానవ శాస్త్రవేత్తకు పురావస్తు మానవశాస్త్రం విషయంకంగా సముచిత పరిజ్ఞానం వుండితీరాలి. ముఖ్యంగా ఒక పురాజీవతత్వ శాస్త్రవేత్త, (Palaeontologist), కు ప్రాచీనకాలంనాటి, గతించిన తోకలేని వానరాలనుండా మనావజాతి పరిణామం యొక్క తొట్టతొలి ప్రారంభదశలతో సంబంధం వుంది. ఈ ఉపరంగంలో జైవిక పరిణామంపట్ల అభిరుచితో పాటుగా సంస్కృతి జైవికశక్తి వికాససంపట్ల సైతం అభిరుచివుంది. అలాగే, చరిత్రపూర్వ జంతువులు,



BRAOU

మానవేతరాలు దిగవిడిచిన శిలాజాల అవశేషాలు (Fossil remains), అసంఖ్యాక పనిముట్లు, శిలాజాల ఆహారపదార్థా అవశేషాలు, చరిత్ర పూర్వ మానవులు దిగవిడిచిన ఇతర శిలాజాల అవశేషాలు, దీని ప్రధాన సాక్ష్యభూతాలు. ఈ శిలాజాల సాక్ష్యాధారాలను, పనిముట్లు మూలాధారాలను అవగాహన చేసుకోకుండా, పురాజీవ తత్వశాస్త్రవేత్త మానవమూలాలు, మానవ పరిణామం యొక్క జైవిక ప్రాతిపదికలను మానవ సంస్కృతియొక్క జైవిక పునాదిని తెలుసుకొనజాలడు.

శారీరక మానవశాస్త్రం, పురావస్తు మానవశాస్త్రం, భాషా మానవశాస్త్రం సన్నిహిత సంబంధం కలిగి వుంటాయి. భాషాయొక్క మూలాలను సాధ్యమైనంతవరకు అవగాహన చేసుకొనడానికి భాషా మానవశాస్త్రం అధికంగా, శారీరక మానవశాస్త్ర సంబంధమైన నవీన **జీవతత్వ** శాస్త్రం (Neontology), మానశీలశాస్త్రం (Ethology), పురావస్తు మానవశాస్త్ర సంబంధిత చారిత్ర పూర్వ పురావస్తు శాస్త్రం అందించిన ఫలసిద్ధిపై ఆధారపడుతుంది. నవీనజీవ తత్వశాస్త్రం అన్ని తోకలేనికోతుల (Apes), వానరాల శరీర నిర్మాణాన్ని అధ్యయనం చేస్తుంది. మానవశీలశాస్త్రం స్వేచ్ఛ జీవనపరమైన, నిబద్ధ వానరాలు, తోకలేని కోతుల ప్రవృత్తిని అధ్యయనంచేస్తుంది. పురాజీవతత్వశాస్త్రం చారిత్రక పూర్వ పురావస్తు జీవశాస్త్రం శిలాజాల తోకలేని కొతులు, వానరాలు, మానవులకు ముందువారు, సమీప మానవులు, మానవులను అధ్యయనం చేస్తాయి. పురాజీవతత్వశాస్త్రం, చరిత్ర పూర్వపురావస్తు శాస్త్రం, నవీన జీవతత్వశాస్త్రం, మానవశీలశాస్త్రం శిలాజాల తోకలేని కొతులనుండి మానవులకు ముందు వారివరకు, సమీప మానవుల, చివరికి మానవుల వరకు జైవిక, ప్రవృత్తి సంబంధ పరిణామం చిత్రణను పునర్నిర్మించేందుకు వాటి గవేషణా ఫలితాలను అనుసంధిస్తాయి. ఈ సందర్భంగా దేహాకృతి, అవయవాల ముందుభాగాలు, పుఱ్ఱె, దవడ, నాలుక పరిణామంచెంది ఎలా క్రమేణా నిటారైన విగ్రహం సంతరించాయో, గమనశక్తి నుండి చేతులెలా స్వతంత్రమయ్యాయో, క్రింది దవడకు, పైదవడకు మధ్య ఖాళీ ప్రదేశం ఎలా వెడల్పయినదో, అందులో ఏ విధంగా నాలుక స్వేచ్ఛగా యిమిడి ధ్వనులు, అరుపులు, కేకలు, చివరకు భాషను పలికేందుకు వీలుగా స్వేచ్ఛగా ఎలా అటూయిటూ కదలాడ గలిగిందో అవి సూచిస్తాయి. పురావస్తుశాస్త్రం చేసిన యీ పరిశోధనలను ఒక భాషా మానవశాస్త్రవేత్తచేపట్టి, మానవభాషకు సంభవమూలాలను తెలపడానికి ప్రయత్నిస్తాడు. ఇది గతాన్ని "సజీవ" పరమైన కొణంలోంచి చూస్తుంది. ఇది గతంలోని వానరాలు, తోకలేని కోతులు, మానవులకు ముందువారు, సమీప మానవుల జైవిక నిర్మితులను, అన్ని సజీవ వానరాలు, తోకలేనికోతులు, మానవ సమూహాల శారీరక నిర్మితులతోను, ప్రవర్తనా సామర్థ్యాల తోను సమన్వయించడానికి ప్రయత్నించి, జంతువుల భావ ప్రకటనా విధానమైన అరుపులనుండి, మానవుల భావప్రకటనా విధానమైన భాషయెలా క్రమక్రమంగా వికాసంపొందిందో విశదీకరిస్తుందన్నమాట. ఈ విధంగా పురాజీవతత్వశాస్త్రం, నవీనజీవతత్వ శాస్త్రం, మానవశీల శాస్త్రం, చరిత్రపూర్వ పురావస్తుతత్వశాస్త్రం మన తొట్టతొలి పూర్వీకుల భావప్రకటనా విధానం ఏ విధంగా వుండివుండవచ్చో, మన భాషా విధానంలోకి ఎలా వికాసంచెంది వుండవచ్చో తెలుపుకొనడానికి భాషా మానవశాస్త్రానికి దోహదం చేసాయి.

పురావస్తు మానవశాస్త్రం శాస్త్రీయ పురావస్తు శాస్త్రానికీ, భాషా మానవశాస్త్రంలోని చారిత్రక భాషాశాస్త్రానికి మధ్య సన్నిహిత సంబంధంవుంది. వారసత్వరూప, ముద్రఫలకాల (heiroglyphs) నిగుఢార్థాన్ని విశ్లేషించేందుకు ప్రాచీన పురావస్తుశాస్త్రం విభిన్న భాషలకు ఎన్నడో విస్మరించిన పురాతన భాషలకు మధ్యగల చారిత్రక సంబంధాలను విశదీకరించే చారిత్రక భాషా శాస్త్రంయొక్క సహాయాన్ని స్వీకరిస్తుంది. అలాగే, గ్రంథరహిత పురావస్తు శాస్త్రానికీ, నరవర్గ అర్థవిజ్ఞాన భాషాశాస్త్రానికి (Ethno semantics) మధ్య సన్నిహిత సంబంధంవుంది. నరవర్గ అర్థ విజ్ఞాన భాషాశాస్త్రం భాషల కుటుంబంలో వాతావరణం మొక్కలు, జంతువులు వంటి వాటిని వర్ణిస్తుంది. ఈ విధమైన వర్ణనలవల్ల భాష పుట్టుపూర్వోత్తరాల కీలకాన్ని, పురాతన భాష మాట్లాడే ప్రజల వలసల కీలకాలను తెలుసుకోవచ్చు. గ్రంథరహిత పురావస్తు శాస్త్రవేత్తలు సేకరించిన వివరాలకు ఇవి అనుబంధంగా ఉపకరిస్తాయి.

సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రానికి, మానవశాస్త్రం యొక్క ఇతర విభాగాలకు సన్నిహిత సంబంధంవుంది. శారీరక మానవశాస్త్రానికి సంబంధించిన కొన్ని శారీరక లక్షణాలను సామాజిక-సాంస్కృతిక



BRAOU

మానవశాస్త్రం మాత్రమే విపులీకరించగలదు. ఒక విషయపరిశీలన (Case study) తోడ్పాటుతో దీనిని వివరించవచ్చును. న్యూగినీ (పశ్చిమ ఇరాన్) పశ్చిమ ప్రాంతంలో డాని (Dani) ప్రజలు నివసిస్తుంటారు. కొద్ది మంది డాని వయోజన స్త్రీల రెండు చేతుల మీద ఒకటిలేక రెండింటి కంటే ఎక్కువ చేతివ్రేళ్ళు వుండవు. డానీలు మరణించిన వ్యక్తి బంధువుల్లో ఒక మహిళకు చేతివ్రేలినొకదానిని నరుకుతారు. డాని మహిళ చేతులకు ఒకటి రెండింటికంటే ఎక్కువ చేతివ్రేళ్ళు ఎందుకుండవో తెలుసుకోవాలీ అంటే డానీ విశ్వాసాలు, మహిళలకు సంబంధించిన విలువలు, బంధుత్వ సంబంధాలు, మరణించిన వ్యక్తులపట్ల వారి ప్రవర్తనా తీరుతెన్నులు తెలుసుకోవాల్సి వుంటుంది. సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం అందజేసిన వివరాలు మూలంగా మాత్రమే డాని మహిళల చేతివ్రేళ్ళ మటుమాయంకావడానికి కారణాన్ని తెలుసుకోగలుగుతాం. శారీరక మానవశాస్త్రం పరిశీలించిన కొన్ని దైహిక లక్షణాలు, (Bodily traits) సంస్థాగత అభ్యాసాలయొక్క ఘటనను, ప్రాధాన్యతను కొన్ని ఇతర విషయాలకు సంబంధించి సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం విశదీకరించగలదు. సమాంతర పితృీయ సంతతి వివాహాలు (Parallel Cousin marriages) మేనరికాలు (Cross-Cousin marriages) ఏకరక్త సంతతి వివాహాలు (Consanquineous marriages) మేనమామ–మేనకోడలు వివాహాలు చాలా సమాజాల్లో జరుగుతుంటాయి. ఈ సంఘటనలను, ప్రాముఖ్యాన్ని వివరించేందుకు శారీరక మానవశాస్త్రం సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రం మీద ఆధారపడుతుంది. అలాగే సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం మాత్రమే పచ్చబొట్టు, దంతాలు నింపడం, వేళ్ళ నరకడం, ముక్కు కొయడం, చేతులు ఖండించడం వంటి శారీరక మానవశాస్త్రానికి సంబంధించిన కొన్ని శారీరక లక్షణాలను విశదం చేయగలదు. సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం సామాజిక పరిణామాన్ని పరిశీలించేటప్పుడు అది శారీరక, పురావస్తు, భాషామానవశాస్త్రానికి సన్నిహితమౌతుంది. శారీరక మానవశాస్త్రం సజీవ ప్రాణులపరంగా విశ్లేషించి శిలాజాల పదార్థాలను విశదీకరిస్తే, పురావస్తు మానవశాస్త్రవేత్తలు శిలాజాల పదార్థాలను, పనిముట్లను, గతించిన సంస్కృతుల అవశేషాలను నరవర్గశాస్త్రం పరిశీలించే సమకాలీన సంస్కృతులపరంగా భాష్యం చెప్పి విశదీకరిస్తుంది. ఈ వ్యాఖ్యానాలను ప్రాతిపదికగా తీసుకొని శారీరక, పురావస్తు, భాషామానవశాస్త్రం మానవజీవితానికి, సాంస్కృతిక జైవిక పునాదులను వివరిస్తుంది. మానవశీలశాస్త్రం సమకాలీన వానరాలు, తోకలేనికోతులను, వాటి పరిసరాలను పరిగణించి పరిశీలిస్తుంది. ప్రస్తుతపు వానరాలు, తోకలేని కోతుల పరిసరాలు, సామర్థ్యాలు తొట్టతొలి మానవుల, వారికి పూర్వమానవుల కూటస్థుల పరిసరాలు, సామర్థ్యాలతో ఏ విధమైన సారూప్యం కలిగివుందీ వివరిస్తుంది. జనాభా, స్థిరవాస విధానాలు, బ్రతుకుతెరువు పద్ధతులు, (Subsistence strategies), సాంకేతిక జ్ఞత మొదలైన వాటి సమాచారం వినియోగించుకొని శారీరక పురావస్తు, భాషా మానవశాస్త్రం తొలి మానవ సమూహాలు విడిపోయి, ఆహారోత్పత్తికి, నగరాల నిర్మాణానికి, నాగరికులు కావడానికి కార్యాచరణలో ప్రత్యేకతను సంతరించుకొన్నప్పటి కాలంనాటి దశలను గుర్తుపడుతుంది. సంస్కృతి, మానవజీవశాస్త్రం నడుమ సంబంధం పరిశీలనకు సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం మానవశాస్త్రం యొక్క ఇతర శాఖలపై ఎట్లా ఆధారపడుతున్నదీ దీనివల్ల మనకు తేటతెల్లమౌతుంది.

అనుప్రయుక్త మానవశాస్త్రం, మానవశాస్త్రంలోని తదితర శాఖలన్నీ కూడా పరస్పరం ప్రతిఒక్క శాఖ ఫలసిద్ధికి విలువనిస్తాయి. ఒక ప్రత్యేక వ్యాధి అవగాహన కావాలంటే, మానవశాస్త్రం యొక్క అనేక రంగాలలో పరిజ్ఞానం అవసరం. ఉదాహరణకు, నూగినీలో నివసించే ఫోర్ (Fore) ప్రజలు కేంద్రీయనరాలకు సంబంధించిన "కురు" అనే ఒక వింత వ్యాధి వాతబడ్డారు. "కురు" జన్యువ్యాధి అనుకొన్నారు. ఇది చిన్నపిల్లలందరికీ సోకినా, పెద్దవాళ్ళలో మాత్రం స్త్రీలకే వచ్చింది. 1960 దశకం తొలి సంవత్సరాల్లో జాక్‌ఫిషర్, అన్నేఫిషర్ అనే ఇరువురు సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రవేత్తలు 'కురు' అంటుజాడ్యం మూలాన్ని బట్టబయలు చేసారు. 'ఫోర్' ప్రజలు నరమాంసభక్షకులని తేల్చారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో 'ఫోర్' ప్రజలు వారిలోనే కొందర్ని తినేవారు. ఈ శాస్త్రజ్ఞుల కథనం ప్రకారం మహిళలు, చిన్న పిల్లలు ఉడికీఉడకని వ్యాధి గ్రస్థమైన మెదడుని, ఇంకా వంటకం పూర్తి కాకుండానే తినేవారట. పురుషులు మటుకు పూర్తిగా ఉడికిన తర్వాతనే తినేవారు. జాక్‌ఫిషర్, అన్నేఫిషర్ లనేదేమంటే 'కురు' వ్యాధి వాతబడ్డ మెదడుని తినడంవల్ల స్త్రీలకు, పిల్లలకి యీ అంటువ్యాధి సోకిందని కావున, వైరస్ క్రిములు మెల్లగా వ్యాపించడం వల్ల 'కురు' వ్యాధి జాఢ్యం

ప్రబలుతుందని కార్లెటన్ గజ్డూసెక్ అనే ఆయనపై శాస్త్రవేత్తలయివుం కథనం వాస్తమని బుజువుచేసాడు. ఈ 'కురు' వ్యాధిమూలం కనుగొనడంతో మెల్లగా ప్రబలే వైరస్‌లకు సంబంధించి వైద్య పరిశోధన కొత్త పుంత తొక్కింది. మానవశాస్త్రం శాఖల ప్రాధాన్యత చిత్రీకరించేది ఇకేకొక వైనంవుంది. ఆఫ్రికా లోని పలుప్రాంతాల ప్రజలు ఫాల్సిపారమ్ మలేరియా (Falciparam Malaria) తో బాధపడేవారు. కొన్ని జన్యుకారణాలవల్ల యీ వ్యాధి వచ్చినా, ఇది వ్యాపించడానికి సాంస్కృతిక కారణాలున్నాయనీ, ముఖ్యంగా పెండలం సాగువల్ల, అడవులు నరికివేయడం వల్ల, గ్రామీణ నివాసంవల్ల ఈవ్యాధి వ్యాపిస్తోందని తేలింది. ఇనపవాడకంలో వుంటేగాని అడవులు నరకడం సాధ్యమయ్యేపనికాదు. అందువల్ల, నరవర్గ శాస్త్రవేత్తలు, పురావస్తు శాస్త్రవేత్తలు ఆఫ్రికాలో ప్రస్తుతంవున్న వాతావరణ పరిస్థితులకు చారిత్రక పూర్వరంగాన్ని విశదం చేయగలుగుతారు. పై రెండు వైనాలవల్ల, అనుప్రయుక్త మానవశాస్త్రం, మానవశాస్త్రం యొక్క విభిన్న శాఖలపై ఆధారపడివున్నదనీ, ఇది పరిశోధనారంగంలో కొత్తపుంతలకు దారితీస్తుందనీ, మానవజాతి గురించి కొత్తగా, అదనంగా పరిజ్ఞానం అందజేస్తుందనీ తెలియవస్తుంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

సామాజిక సాంస్కృతిక మానవశాస్త్రానికి, శారీరక మానవశాస్త్రానికి గల సంబంధాన్ని ఒక విషయ పరిశీలన ద్వారా వివరించండి.

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

## 3.5 మానవశాస్త్ర విభాగాల సమైక్యత

మానవశాస్త్రం ఐదుక్షేత్రాల వ్యవస్థీకృత అధ్యయనం : శారీరక మానవశాస్త్రం, పురావస్తు మానవశాస్త్రం, భాషా మానవశాస్త్రం, సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం, అనుప్రయుక్త మానవశాస్త్రం. మొత్తంమీద మానవశాస్త్ర రంగానికి ఒక్కొక్షేత్రం సముచితంగా దోహదం చేసింది. మానవజీవితం, సంస్కృతి యొక్క జైవిక పునాదులను శారీరక మానవశాస్త్రం అధ్యయనం చేస్తుంది. పురావస్తు మానవశాస్త్రం కాలగర్భంలో గతించిన సంస్కృతులను అధ్యయనం చేస్తుంది. భాషా మానవశాస్త్రం, సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం సజీవ సంస్కృతులను అధ్యయనం చేస్తాయి. అనుప్రయుక్త మానవశాస్త్రం మానవ సమస్యలను తెలిసికొని, పరిష్కరించేందుకు ప్రయత్నిస్తుంది. ఈ సందర్భంగా, శారీరక మానవశాస్త్రం సంస్కృతి రూపొందిన నాటి నుండి నాగరికత ప్రబలిన సమయం వరకు ఎలా పరిణమించిందో చూపుతుందనీ, భాషా మానవశాస్త్రం , సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం దేనిగురించి వున్నదీ అనే ఏకైక భావనకు యీ శాఖలన్నీ దోహదంచేస్తున్న తీరు చాలా ప్రధానమైనది. శాఖలన్నీ కలిసి స్థలకాలాదుల్లో మానవజాతి జైవిక, సాంస్కృతిక, సామాజిక సంపూర్ణ చిత్రం అందజేస్తాయి. మానవజాతిని అవగాహన చేసుకోడానికి యీ విధమైన సమైక్యపద్ధతి మానవశాస్త్రం విశిష్టతను చూపుతుంది.

పరిణామ సిద్ధాంతం నుండి జైవికఅంశాల సమైక్యతద్వారాను, మన జైవిక ప్రవృత్తిలో వేళ్ళునిన సాంస్కృతిక భావంలోను మానవశాస్త్రంలో విభిన్న విభాగాల సమైక్యత అధికంగా సాధ్యమైంది. శారీరక, పురావస్తు మానవ శాస్త్రవేత్తల కృషి లేకుంటే, మానవ పరిణామ సుదీర్ఘక్రమం గురించి మనకు చాలా తక్కువ పరిజ్ఞానం సంప్రాప్తమైయుండేది. అలాగే భాషా మానవశాస్త్రవేత్తలు, సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రవేత్తల కృషి



BRAOU

శూన్యమైతే, సాంస్కృతిక పరిణామంగురించి, మానవ సంస్కృతులలో వున్న గొప్ప వైవిధ్యం గురించి మనకు చాలా తక్కువ తెలిసివుండేది. మానవుల జైవిక, సాంస్కృతిక, సామాజిక విషయాల అవగాహన అంతంతమాత్రంగానే వుండేది. ఆల్ప్రెడ్ లూయీస్ క్రోబర్ ఒకసారి అన్నట్లు మానవశాస్త్రం అర్ధస్వతంత్ర కంపెనీలను కూడగట్టి వ్యవహరించే ఒకానొక 'సంస్థ' వంటి "సమన్వయీకరణ శాస్త్రవిజ్ఞానం" మానవ శాస్త్రం సమైక్యత మానవశాస్త్రం యొక్క ఉపవిభాగాల పరస్పర సంబంధలోను, పరస్పరాధార ప్రవృత్తిలోను వుంది.

## 3.6 సారాంశం

ఈ భాగం మానవశాస్త్ర అధ్యయనం యొక్క స్వరూపమును వర్ణించి, విభిన్న దేశాల్లో ఉపవిభాగాలు, రంగాలు, లేక విభాగాలను గురించి వర్ణించాము. ప్రస్తుతం అమెరికా సంయుక్త రాష్ట్రాలు, కెనడాలోను, గ్రేట్‌బ్రిటన్, ఆస్ట్రేలియాతో సహా కామన్‌వెల్త్ దేశాల్లోను మానవశాస్త్రంలో యీ ఐదు ప్రధాన విభాగాలు వున్నాయి. అవి శారీరక మానవశాస్త్రం, పురావస్తు మానవశాస్త్రం, భాషా మానవశాస్త్రం, సాంఘిక-సాంస్కృతిక మానవశాస్త్రం, అనుప్రయుక్త మానవశాస్త్రం. ఈ భాగంలో మానవశాస్త్రవిభిన్న విభాగాల మధ్య సంబంధం గురించి, విభిన్న విభాగాల సమైక్యతద్వారా సంక్రమించే మానవశాస్త్ర ఏకత్వం గురించి తెలియ జేయబడింది.

## 3.7 పదకోశం

| | |
|---|---|
| 1. శిలీభూతమైన పేడ (Coprolite) | : చరిత్ర పూర్వప్రజల, జంతువుల శిలాజాల యుతమైన ఆహార పదార్థల అవశేషాలు, వీటి విశ్లేషణవల్ల ఆహారపు అలవాట్ల గురించి ముఖ్య సమాచారం లభ్యమైంది. |
| 2. వారసత్వరూప ముద్రాఫలకం (Hieroglyph) | : చిత్రపటరూప రచన. |
| 3. పదాంశము (Morpheme) | : అర్థవంతమైన అతిచిన్నదైన భాషాఖండిక. |
| 4. పదాంశ నిర్మితి (Morphemic Structure) | : ఒక భాషలో అతిచిన్నదైన అర్థవంతమైన ఖండిక నిర్మితి. |
| 5. భాషా సారస్వతశాస్త్రం (Philology) | : భాష, సారస్వతం పరిశీలన. |
| 6. సార్థక ధ్వని ప్రమాణం (Phoneme) | : ఒక పదానికి, లేక, అక్షరానికి మరొకదానితో గల వ్యత్యాసాన్ని సూచించే అతిచిన్న శబ్దం |
| 7. సార్థక ధ్వని ప్రమాణ నిర్మితి (Phonemic Structure) | : ఒక భాషలో శబ్దాల నిర్మితి |
| 8. భాషా నిర్మితి (Syntactic Structure) | : వ్యాకరణ మౌలిక సూత్రాలు వర్ణించిన భాషా నిర్మితి |

B R A O U

## 3.7 చదవదగిన గ్రంథాలు


1. Brew, J.O (ed) — One hundred years of Anthropology.
2. Clifton, J.A (ed) — Applied Anthropology: Readings in the Use of the Science of Man.

| | |
|---|---|
| 3. Dube, S.C. | Anthropology: THe Study of Man. |
| 4. Hays, H.R. | From Ape to Angel. |
| 5. Herskovits, M.J. | Man and His works: The Science of Cultural Anthropology. |
| 6. Hoebel, & Weaver, T | Anthropology and the Human Experience. |
| 7. Kessler, E.S. | Anthropology: The Humanizing Process. |
| 8. Kluckhohn, C | Mirror for Man. |
| 9. Kroeber, A.L. | Anthropology. |
| 10. Leaf, M.J. (etal) | The Frontiers of Anthropology: An Introduction to Anthropological Thinking. |
| 11. Majumdar & Madan | An Introduction to Scoial Anthropology. |
| 12. Srinivas, M.N. (ed) | Methods in Social Anthropology. |
| 13. Tylor, E.B. | Anthropology. |
| 14. Ben dict, R | Patterns of Culture. |
| 15. Honigmann, J.J. | The world of Man. |
| 16. Linton, R. | The Study of Man. |
| 17. Lowie, R.H. | The History of Ethnological Theory. |
| 18. Wissler, C. | Introduction to Social Anthropology. |
| 19. మానవశాస్త్రం | తెలుగు అకాడమి, హైదరాబాదు. |


## 3.8 నమూనా పరీక్ష ప్రశ్నలు

I. క్రింది వాటికి 30 పంక్తులలో సమాధానం రాయండి.

1. తొలి ఆధునిక, సమకాలీన మానవశాస్త్రం యొక్క విభిన్నతలను/విభజనలను పరిశీలించి పేర్కొనండి.
2. మానవశాస్త్ర ఉపరంగాలు/ ఉపశాఖలు ఎలా అంతర్గమైనవో వివరించండి.
3. మానవజాతుల అవగాహనకు పంచశాఖ సమగ్రదృక్పథం సమకాలీన మానవశాస్త్ర ప్రత్యేకతను వ్యాఖ్యానించండి.

II. క్రింది వాటికి 15 పంక్తులలో సమాధానం రాయండి.

1. భౌతిక మానవశాస్త్ర పరిధి.
2. పురావస్తు మానవశాస్త్ర అర్థం.
3. భాషా మానవశాస్త్రం.

BRAOU

# ఖండం – II

## సామాజిక మానవశాస్త్రం

భాగం 4 : సామాజిక మానవశాస్త్రం పుట్టుక, వికాసం, విధానాలు

భాగం 5 : సామాజిక మానవశాస్త్రం, స్వభావము, పరిధి,
ఇతర సామాజిక శాస్త్రాలతో దీనికి గల సంబంధం

BRAOU

# భాగం 4 : సామాజిక మానవశాస్త్రం పుట్టుక, వికాసం, విధానాలు

విషయక్రమం

4.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
4.1 పరిచయం
4.2 సామాజిక – సాంస్కృతిక మానవ శాస్త్రం పుట్టుక
4.2.1 ప్రాచీన మరియు శాస్త్రీయ కాలంలో సామాజిక మానవ శాస్త్రం
4.2.2 మధ్య యుగం నాటి సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం
4.2.3 పునరుజ్జీవన కాలంనాటి సామాజిక – సాంస్కృతిక మానవశాస్త్రం
4.2.4 వికసన కాలంలో సామాజిక సాంస్కృతిక మానవ శాస్త్రం
4.3 సామాజిక సాంస్కృతిక మానవశాస్త్రం వికాసం
4.3.1 విక్టోరియా శకంలో సామాజిక – సాంస్కృతిక మానవ శాస్త్ర వికాసం
4.3.2 ఇరవయ్యవ శతాబ్దంలో సామాజిక – సాంస్కృతిక మానవ శాస్త్రం వికాసం
4.4 సామాజిక – సాంస్కృతిక మానవ శాస్త్ర విధానాలు
4.4.1 శాస్త్రీయ విధానం
4.4.2 చారిత్రానుశీలన విధానం
4.4.3 విషయ పరిశీలన విధానం
4.4.4 తులనాత్మక విధానం
4.4.5 గణాంక విధానం
4.5 సారాంశం
4.6 పదకోశం
4.7 చదవ దగిన గ్రంధాలు
4.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

BRAOU

## 4.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

సామాజిక మానవ శాస్త్రం పుట్టుక , వికాసం, విధానాలను పరిచయం చేయడం ఈ భాగం ముఖ్య ఉద్దేశ్యం. ఈ భాగం చదివిన తరువాత మీరు.

1. మానవ శాస్త్రం యొక్క ఒక శాఖ, సామాజిక సాంస్కృతిక మానవ శాస్త్రం ఎలా ఆవిర్భవించింది చూపగలరు.

2. ఇంగ్లాండులో సామాజిక మానవశాస్త్రం, అమెరికాలో సాంస్కృతిక మానవ శాస్త్రం వేరువేరు విభాగాలుగా ఎలా వికసించాయో వివరించగలరు.

3. సామాజిక సాంస్కృతిక మానవ శాస్త్రం ఒకే విధమైన విషయాన్ని అధ్యయనం చేస్తూ సామాజిక సాంస్కృతిక మానవ శాస్త్రం విభాగాలు రెండూ సామాజిక సాంస్కృతిక మానవ శాస్త్రం స్వరూపం సంతరించుకొన్న తీరు వివరించగలరు.

4. మానవత్వపు సంస్కృతిని, సమాజాన్ని అధ్యయనం చేయడానికి సామాజిక సాంస్కృతి మానవ శాస్త్రంలో ఉపకరించిన వివిధ విధానాలను వర్ణించగలరు.

## 4.1 పరిచయం

ఇంతకు ముందు చదివిన భాగంలో మనము మానవ శాస్త్రాధ్యయనం యొక్క స్వరూపమును వర్ణించి, విభిన్న దేశాల్లో ఉపవిభాగాలు, రంగాలు లేక విభాగాల, గురించి తెలుసుకున్నాము. అంతే కాక మానవ శాస్త్రం లోని ప్రతి రంగం పరిధిని , విభిన్న విభాగాల మధ్య గల సంబంధాలను, విభిన్న విభాగాల సమైక్యత ద్వారా సంక్రమించే మానవశాస్త్ర ఏకత్వాన్ని గురించి తెలుసుకున్నాము. ఈ భాగంలో సామాజిక మానవశాస్త్రం పుట్టుక, వికాసం విధానాలను గురించి తెలుసుకుందాము.

## 4.2 సామాజిక – సాంస్కృతిక మానవశాస్త్రం పుట్టుక

### 4.2.1 ప్రాచీన మరియు శాస్త్రీయ యుగంలో తొలి సామాజిక – సాంస్కృతిక మానవ శాస్త్రం

సామాజిక - సాంస్కృతిక మానవశాస్త్రం అతి ప్రాచీన కాలంలోనే వేళ్ళూనుకొని వుంది. సంస్కృతిక ప్రకృతి మానవ సమాజ వ్యవస్థలకు సంబంధించి ప్రాచీన గ్రీకుల పరిశీలనలు, వ్యూహాపోహలు మొదలు కొని, మానవ సంస్కృతి ప్రగతి, మానవ సమాజ వ్యవస్థల విషయంలో పదిహేడవ, పద్దెనిమిదవ శతాబ్దాల యూరోపియన్ పండితులందించిన వాటి వరకు దీని ఆవిర్భావ చరిత్ర విస్తరించివుంది. ప్రాచీన గ్రీకు పండితులు హెరాడోటస్ (క్రీ పూ.484-425) డెమొక్రిటస్ (క్రీ పూ. 460-370) ప్రొటాగొరస్ (క్రీ పూ 480 - 410). సోక్రటీస్ (క్రీ పూ 470-399), ప్లేటో (427 -347), అరిస్టాటిల్ (క్రీపూ 348 - 322) ఎపి. క్యూరస్ (క్రీపూ 341 - 270), ల్యూక్రెటియస్ (క్రీపూ. 99 -55) వంటివారి రచనల్లో ఈ నాటి సామాజిక -సాంస్కృతిక మానవశాస్త్రంలో సంతులితమైన భావాలు, అంశాలు, ఆసక్తికర విషయాలు వున్నాయి. వారు ఉద్ఘాటించిన భావాలు సంస్కృతి, సమాజం, మానవత, మానవతను ఒక నిర్దుష్ట వైచిత్రిగా చేపట్టే పరిశోధనా క్షేత్రాలుగా మానవ సంస్కృతిని, మానవ సమాజాన్ని వారు భావవ్యక్తీకరణ చేశారు. మానవ సంస్కృతికి, మానవ సమాజానికి సంబంధించిన అంశాలను వారు చేపట్టారు. వారు వర్ణించిన అంశాలలో వాడుక భాషలు, భౌతిక సంస్కృతి, వివాహం, విడాకులు, ప్రభుత్వం మరియు న్యాయం, యుద్ధ తంత్రం, మతం, సామాజిక నియమాలు, విశ్వజనీనమైన విలువలు వంటివెన్నో వున్నాయి. అలాగే వీటిలో ఆసక్తిగొల్పే విషయాలు సైతం వున్నాయి. హిరోడెటస్ (Herodetun) మానవ సంస్కృతి పుట్టుకను గురించి తెలియజెప్పాడు. డెమొక్రిటస్ ఆదిమస్థాయి నుంచి నాగరికత ప్రబలే వరకు సంస్కృతి సాధించే అభ్యుదయాన్ని ఊహించాడు. ప్రొటోగోరస్ ఒక సూక్ష్మ, సాధర్మ్య స్థితినుంచి సంశ్లిష్ట వైధర్మ్య స్థితివరకు సామాజిక పరిణామం గురించి వర్ణించాడు. సోక్రటీస్ విశ్వజనీన విలువలపరంగా మానవ సమాజం వర్తించాల్సిన విధానాన్ని గురించి నొక్కి చెప్పాడు. ప్లేటో ఆదర్శ ప్రాయమైన, లేదా, ఆదర్శంగా నిలిచే సమాజాన్ని గురించి తెలియ జెప్పి మానవ సంస్కృతి, మానవ సమాజంలలో అవిచ్ఛిన్నతను, మార్పును వర్ణించాడు. ప్రత్యేకంగా పేర్కొనదగ్గ విశేషం యేమంటే సంస్కృతి, సమాజాలను అధ్యయనం చేయడంలో అరిస్టాటిల్ అనుసరించిన పద్ధతి నవీన సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్ర విధానాన్ని పోలివుండడం. మానవ ప్రవర్తనకు సంస్కృతి ప్రాతిపదిక అనీ, మానవ ప్రవర్తన నేర్పతగినదనీ సాంఘిక బాంధవ్యాలను పరిశీలించి, విశ్లేషించడం ద్వారా మానవ సమాజాన్ని, ఉత్తమరీతిలో అధ్యయనం చేయవచ్చుననీ ఆయన చెప్పాడు. ఏ పి క్యూరస్ సంస్కృతి, సమాజం మానవుడి సృష్టే అనీ, అందుచేత వారి అవసరాల కనుగుణంగా మానవులు వారి వారి సంస్కృతిని, సమాజాన్ని మార్చు చేసుకొనవచ్చునని వాదించాడు. ల్యూక్రేషియస్ మానవుల యొక్క, మానవ సంస్కృతి పుట్టుక గురించి వివరించాడు. (Haddon 1910:1-6 . Penniman 1935 : 1-10 : Slotikin 1965 : Malefifit :1924 :1-4 : Honigmann 1976 : 1-13).

B R A O U

గ్రీకు రచయితలు చరిత్ర కారులు, తత్వవేత్తలు, మతధర్మజ్ఞులు, మానవత ప్రవృత్తి లోతుపాతులను పరిశోధించారు వివిధ సామాజిక - సాంస్కృతిక అంశాలపై వారి పరిశీలనలు, ఊహాపోహలు, సంస్కృతి, సమాజం ఆవిర్భావం, పురోగమనం, పరిణామం, భిన్నత్వం మరియు ఏకత్వం, నిర్మితి, కార్యశీలతల విషయంలో వారి ఊహాజనిత భావాలు, సంస్కృతి నేర్వదగినదంటూ వారి ఉద్ఘాటన, సంస్కృతి మరియు సమాజం పరిశీలించి, విశ్లేషించాలంటూ వారు చేసిన సూచన ప్రస్తుతం గుర్తింప బడ్డ సామాజిక -సాంస్కృతిక మానవశాస్త్ర పాఠ్యాంశాలుగా రూపొందాయి. వారు సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రజ్ఞులు కారు కాని, సంస్కృతి, సమాజం, మానవతకు సంబంధించిన వారి అధ్యయన విధానం, నవీన సామాజిక - సాంస్కృతిక మానవశాస్త్ర అధ్యయనాలను సరిపోలివుంది. అందు వల్ల, నేడు సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రంగా గుర్తింపు పొందిన రంగంలో సంస్కృతి, సమాజం, మానవతల గురించి వ్రాసిన వారిని తొలి-సామాజిక- సాంస్కృతిక మానవ శాస్త్రజ్ఞులని పేర్కొనవచ్చును. "ఆదిమ" (Proto) అంటే 'మొట్ట మొదటదీ" లేక, సంపూర్ణ వికాసం పొందనది అని అర్థం.మొట్ట మొదటి-సామాజిక సాంస్కృతిక మానవశాస్త్రజ్ఞుల సాధనా విశేషాలను తొలి సామాజిక, మానవశాస్త్రంగా పరిగణించవచ్చును.

తొలి- సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రజ్ఞులు సంస్కృతి, సమాజం మానవత భావాలను ప్రవేశ పెట్టడం ద్వారా ఒక సమ్యక్ పరిశోధనా క్షేత్రంగా సంస్కృతి, సమాజం, మానవతలతో కూడుకొన్న శాస్త్రాన్ని రూపొందించ వచ్చునని రుజువుచేశారు. మానవ ప్రవర్తన నేర్వతగినదనీ, అంతేకాక దైవికంగా సంతరించేది కాదనీ భావ వ్యక్తీకరణచేసి, తొలి-సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రజ్ఞులు మానవుల ప్రవర్తనలో మార్పులు తీసుకొని రావచ్చుననే ఆశను రేకెత్తించారు. సంస్కృతి మానవజాతి సృష్టించుకొన్నదే, సంస్కృతి పుట్టుక, పురోగమనం, పరిణామం మానవజాతి సామర్థ్యాన్ని అనుసరించి వుంటాయి అనే భావాన్ని వెలిబుచ్చడంద్వారా తొలి-సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రజ్ఞులు, మానవ సంస్కృతులు స్థిర ప్రతిష్ఠితాలు కావు సరికదా నిత్య చైతన్య స్రవంతులనీ, అవి సుదీర్ఘ కాలం పాటు జీవనమార్గాలుగా కొనసాగుతూ వచ్చాయనీ సూచించారు. మానవ సంస్కృతి, సమాజంలో అవిచ్ఛిన్నత, మార్పు గమనించదగ్గ అంశాలనీ సూచిస్తూ తొలి -సామాజిక - సాంస్కృతిక మానవ శాస్త్రజ్ఞులు ఒక సంస్కృతిలో మరియు ఒక సమాజంలో భాష, వివాహం, కుటుంబం, ఆర్థికతత్వం, మతం, రాజకీయాలు, చట్టం, కళ, నీతి సూత్రాలు, విలువలు వంటి భాగాలన్నీ అవగాహన చేసుకొనేందుకు దోహదం చేసి విభిన్న సముదాయాలు అంతర్గతంగా సంబంధితాలనీ, ఒక్కచోట మాత్రమే మార్పులు ప్రవేశపెట్టటం చాలా కష్టమైనదీ, కొన్ని సంస్కృతులకు, సమాజాలకు మాత్రమే సర్వసామాన్యమైనది. ఒక సంస్కృతికీ, ఒక సమాజానికీ ప్రత్యేకమైనది ఏదో తెలుసుకొనేందుకుగాను తొలి-సామాజిక- సాంస్కృతిక, సాంస్కృతి మానవ శాస్త్రజ్ఞులు సంస్కృతి మరియు సమాజానికి సంబంధించి విశ్వజనీనతలు, సర్వసాధారణతలు, ప్రత్యేకతలు అవగాహన చేసుకొనే ఆశను పురికొల్పుతూ తులనాత్మక అధ్యయనాన్ని ప్రవేశ పెట్టారు. ఒక్కొక్క సంస్కృతినీ, సమాజాన్నీ, దాని స్వానుగతంగా పరిశీలించాలనే భావాన్ని ప్రవేశ పెట్టే తొలి సామాజిక - సాంస్కృతిక మానవశాస్త్రజ్ఞులు సంస్కృతి, సమాజాన్ని యథాతథంగా అధ్యయనం చేయాలనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. సంస్కృతి మరియు సమాజం పరిశీలించాలి అనీ, పరిశీలనవల్ల తేలిన సమాచారం ప్రాతి పదికగా సంస్కృతినీ, సమాజాన్నీ విశ్లేషించాలన్న భావాలు ప్రవేశపెట్టేవారు పరిశోధనతో ప్రయోగాధార పద్ధతికి దోహదం చేశారు. ఈ విధంగా తొలి సామాజిక సాంస్కృతిక మానవశాస్త్రజ్ఞులు ఉపయుక్తమయ్యే మౌలిక భావాల్ని, సంస్కృతి, సమాజం పరంగా మానవతను అర్థంచేసుకొనేందుకు చేపట్టవలసిన విషయాలు, ఆసక్తికరమైన అంశాలు, అనుసరించాల్సిన విధివిధానాన్ని అందించారు. క్లుప్తంగా, ప్రాచీన లాక్షణిక గ్రీకు రచయితలు సంస్కృతి, సమాజం ఒక అధ్యయన క్షేత్రంగా ఎలా రూపొందినది, సంస్కృతి, సమాజపరంగా మానవత్వపు అవగాహన అధ్యయనంలో ఎలా పాఠ్యాంశంగా రూపొందేది వివరించారు.

BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి

ఈనాటి సామాజిక సాంస్కృతిక మానవశాస్త్రంలో సంతులితమైన భావాలు ఏ పండితుల రచనల్లో కలవు ?

............................................................................................................................................

............................................................................................................................................

............................................................................................................................................

............................................................................................................................................

### 4.2.2 మధ్యయుగంలో తొలి–సామాజిక–సాంస్కృతిక మానవశాస్త్రం

ప్రాచీన, లాక్షణిక కాలంలో గ్రీకు రచయితలు సంస్కృతి, సమాజం, మానవత విషయంలో వెలిబుచ్చిన అభిప్రాయాలు మధ్యయుగం ప్రారంభంతో సడలిపోజొచ్చాయి. రోమన్ సామ్రాజ్య పతనంవల్లా, కొత్త మత ధర్మంగా క్రైస్తవమతం ప్రాదుర్భావంవల్ల క్రైస్తవ నిబంధనలననుసరించి సంస్కృతి సమాజం, మానవత భావాలు నిర్వచించడంతో ఈ పరిణామం వచ్చింది. కాన్‌స్టన్ టైన్ (క్రీ.శ. 180 -337) అధ్వర్యంలో ఆ సామ్రాజ్యంలో క్రైస్తవ మతం పటిష్టమైంది. క్రైస్తవ ఫాదరీలు సంస్కృతినీ, సమాజాన్ని, మానవతనూ దేవుడు సృష్టించాడనీ, దైవం మాత్రమే సంస్కృతినిగాని, సమాజాన్నిగాని, మానవతనుగాని మార్పుచేయగలడనీ, సర్వాంతర్యామి మాత్రమే సంస్కృతికి, సమాజానికి, మానవతకు రక్షకుడని ప్రకటించారు. (Penniman 1935 : 511).

క్రీ.శ. 400 మొదలుకొని క్రీ.శ. 1300 వరకు దాదాపు తొమ్మిది శతాబ్దాల కాలం సంస్కృతి, సమాజం, మానవతలపై క్రైస్తవ చర్చి ఫాదరీల అభిప్రాయాలు చెలామణి అయ్యాయి. దాదాపు 133 వ శతాబ్దపు అంతవరకు యూరోపియన్ మేధావులలో ఆగస్టీన్ (క్రీ.పూ. 354-430) అభిప్రాయాలు ఘనంగా చెల్లుబాటయ్యాయి. మానవజాతి, ముఖ్యంగా దుష్టమైందని, హేతుబద్ధంగా కాదనీ, అందుచేత , మానవ సంస్కృతి, మానవసమాజం, విషయాల్లో మానవజాతి మానవజాతిపైచేసే అధ్యయనం వ్యర్థమైనదనీ మానవుల ఆవిర్భావం నాగరికతల కన్నా, వికాసం, ఉచ్ఛస్థితి, పతనం గురించి బైబిల్‌లో ఏమైతే చెప్పబడిందో అదే సంస్కృతి, సమాజ, మానవతగురించిన వాస్తవగాథ అనీ ఆగస్టీన్ వాదించాడు. ఆగస్టీన్ వాదనల ప్రభావంవల్ల సంస్కృతి, సమాజం, మానవతల గురించి శాస్త్రీయ అధ్యయనం సాగకుండా పోయింది. వాస్తవానికి, సంస్కృతి, సమాజం, మానవతలపై ఆగస్టీన్ అభిప్రాయాలు శాస్త్ర విరుద్ధమైనవి. మానవ శాస్త్రానికి వ్యతిరిక్తమైనవి. తొలి-సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్ర విరుద్ధమైనవి. ఐదవ శతాబ్దంనుంచీ ఈ శాస్త్రవిరుద్ధమైన అభిప్రాయాలు ఎంత పటిష్టంగా కొనసాగాయంటే, కొందరు పండితులు శాస్త్రీయపరమైన పనులుగాని, కొందరి నాయకుల సంస్కరణ చర్యలుగాని ఎనిమిదవ శతాబ్దంనుంచి 14 వ శతాబ్దం వరకు వాటిని మాత్రం మార్చలేక పోయాయి. దాదాపు 13వ శతాబ్ది చివరి వరకూ యీ పరిస్థితి కొన సాగింది. ప్రత్యేకించి, చార్ల్‌మాగ్నే (Charle magne, 742-814 AD) రచించిన ఉన్నత విద్య సంస్కృతి విషయక గ్రంథంగాని, రొజర్ బేగన్ (Roger Begon 1214-1294 AD.) సంస్కృతి, సమాజం, మానవతపై యదార్థ ప్రయోగాత్మక అధ్యయన గ్రంథంగాని ఆగస్టీన్ శాస్త్రీయ విరుద్ధ అభిప్రాయాల ప్రభావంనుండి ప్రజలదృష్టిని మళ్లించలేక పోయాయి. (Malefifit 1974 : 22 -26)

ఏదేనా పదమూడవ శతాబ్దాంతం నాటికి సంస్కృతి, సమాజం, మానవతలపై శాస్త్రీయ అధ్యయనానికి సుహృద్ వాతావరణం నెమ్మదిగా ఏర్పడసాగింది. మానవ సంస్కృతి, మానవ సమాజం, మానవత ఉల్లేఖించినది. భగవంతుడు మాత్రమేనన్న ఆగస్టీన్ ద్వంద్వ అభిప్రాయాలు ; మానవత ఆవిర్భావం గురించిన బైబిల్ సారాంశం, మానవత సంస్కృతి, సమాజం ఆవిర్భావం, వికాసం, ఉచ్ఛస్థితి, పతనంగురించి దైవానికి ఆపాదించిన

BRAOU

సిద్ధాంతాలు కూడా క్రమ క్రమంగా సన్నగిల్లి జొచ్చాయి. ప్రపంచములో వివిధ ప్రాంతాలకు చెందిన రాయబారులు, యాత్రికులు సంస్కృతుల గురించి, సమాజాలగురించి గ్రంథాలు వెలువరిచండంతో ప్రజల మనసులనుండి వైదొలగజొచ్చాయి. మంగోలు నుంచి పోప్ పంపించిన రాయబారి జియొవిన్ని డిప్లానో కార్పైన్ (క్రీ.శ. 1182- 1152) సంస్కృతి, సమాజాలపై మంగోలుల అభిప్రాయం వివరించాడు. యాత్రిక ప్రముఖులలో విలియం రూబ్రేక్విస్ (William Rubruqiois 1215 -1270 A.D.) ఆసియా వాసుల సంస్కృతి, సమాజం గురించి అభిప్రాయాలు వివరించాడు. మార్కొపోలో (Macro Polo 1254 -1324 A. D. ) ఆఫ్రికా ఖండానికి చెందిన పలు ప్రాంతాల్లోని, మంగోలు, చైనాల్లోని సంస్కృతులు, సమాజాలను గురించి వర్ణించాడు. జాన్ మండవిల్లె (John Manda Ville 1372 A D) మధ్య తూర్పు ప్రాంతాల్లో సంస్కృతులు, సంస్కృతులను గురించి వర్ణించాడు. భూమిపై పలు ప్రాంతాలకు చెందిన మానవ సంస్కృతుల, మానవ సమాజాల భిన్నత్వాన్ని అవగాభన చేసుకొనడంలో ఇటువంటి రాయబారుల, యాత్రికుల గ్రంథాలు ఎంతగానో దోహదం చేశాయి. మధ్య యుగంలో అంతరించి, మధ్యయుగం ఆంత్యకాలంలో పునరుద్భవించినా ఈ సంస్కృతి, సమాజపరమైన భిన్నత్వం అవగాహన పట్ల ఆసక్తి వల్ల శాస్త్రీయ ఆగస్టిన్ అభిప్రాయాలు పూర్వకంగానే జారిః పొగాయి.

### 4.2.3 పునరుజ్జీవన కాలంలో తొలి–సామాజిక–సాంస్కృతిక మానవ శాస్త్రం

పదునాల్గవ శతాబ్దికి, పదిహేడవ శతాబ్దికి మధ్య పునరుజ్జీవన కాలంలో తొలి సామాజిక-సాం... ిక మానవశాస్త్రం కొత్త చిగుళ్ళు సంతరించుకొంది.

వివిధ ఖండాలు, ఖండాంతరవాసుల గురించిన పరిజ్ఞానం పెరిగింది. ముఖ్యంగా సముద్రయాన పరిశోధకులు నూతన ఖండాల, నూతన సంస్కృతుల, నూతల సమాజాల సమాచారాన్ని ప్రపంచానికి అందించారు. వాస్కొడిగామా (Vascode Gama 1397 -1491 AD)ఆఫ్రికాలో, భారత దేశంలోవున్న సంస్కృతుల, సమాజాల సమాచారాన్ని కొంతవరకు అందించాడు. క్రిస్టొఫర్ కొలంబస్ (Christopher Columbes 1451 - 1506 A.D). అమెరికా రెడ్ ఇండియన్ల సాంస్కృతిక, సామాజిక వైవిధ్యాన్ని గురించి చర్చించాడు. వాస్కొమూనెజ్‌ది బాల్బోవా (Vasco Munezde Balboa 1472 - 1570 A.D) అమెరికా రెడ్ ఇండియన్ల సాంస్కృతిక, సామాజిక స్థితిగతుల గురించి చర్చించాడు. ఈ సముద్రయాన పరిశోధకులందించిన వివరాలవల్ల ఐరోపా ఖండాంతర ప్రజల ఉని... తెలిసివచ్చి ఆయా ప్రజల వైవిధ్యంతో కూడిని సంస్కృతులు, సమాజాలు ఎలా సంతరించుకొన్నారనే ప్రశ్న ఉద్భవించింది. (Penninan 1935 : 11-65 ; Hodgen 1964 : 209 - 220 ; Malefifit 1974 : 47-54).

వివిధ ఖండాలు, ఖండాంతర సంస్కృతుల పరిజ్ఞానం యూరోపు తత్వ వేత్తల్లో, సమాజంలోని మేధావుల్లో, ఇతర విద్యావేత్తల్లో ఇటువంటి సాంస్కృతిక సామాజిక వైవిధ్యం ఏవిధంగా ఆవిర్భవించిందన్న విషయం తెలుసుకోవాలనే ఉత్సుకతను రేకెత్తించింది. ఫ్రాన్సిస్ బేకన్ (Prancis Bacon 1561 -1626) పరిజ్ఞానంలో సంస్కరణ రావాలని, సంస్కృతులను సమాజాలను యధాతథంగా వర్ణించాలనీ, విశ్వవ్యాప్తంగా సంస్కృతుల, సమాజాల ఏకత్వానికీ, భిన్నత్వానికీ హేతువును సరిగా అంచనా వేయాలనీ వాదించాడు. రెనె డిస్కార్టెస్ (Rene Descartest 1596 -1650) కూడా మానవులతో బాటు సకల ప్రకృతిపట్ల సశాస్త్రీయ పరిజ్ఞానం ఆవశ్యకత గురించి వక్కాణించాడు. థామస్ హాబ్స్ (Thomas Hobbes. 1588-1679 A.D) ప్రకృతి మానవులందర్నీ శారీరకంగా, మానసికంగా ఒకేలా రూపొందించింది కాని, వారిలో సామాజిక సంపర్కాలు విభిన్నమైనవి కావడంతో మానవులు భిన్నభిన్న సంస్కృతుల్ని, సమాజాల్ని రూపొందించుకొన్నారని వాదించాడు. హెర్బర్ట్ (Herbert of Cherbery, 1583 - 1648) అనాగరిక మతాల్లో సారూప్యతలను, తారతమ్యాలను అధ్యయనం చేసి, అన్ని తెలిసిన సమాజాల్లో మతపరంగా సార్వజనీనతను, ప్రతి ఒక్క తెలిసిన సమాజంలోని నిర్దిష్టమైన వాటినీ వివరించాడు.అదేవిధంగా హ్యుగో గ్రేషియస్ (Hugo Grotivs, 1583 -1645) వివిధ మానవ సమాజాల లక్షణాన్ని అధ్యయనం చేసి సామాజిక జీవితమంతటికీ సహజ లక్షణమే ప్రాతిపదిక అనే అభిప్రాయానికి వచ్చాడు. థామస్ మన్(Thomas Mun, 1571-1641) వివిధ మానవ సమాజాల ఆర్థిక తత్వాలను పరిశీలించి,విభిన్న మానవ సమాజాల్లో సార్వజనీనంగావున్న ఆర్థిక తత్వ సూత్రాలను సమీకరించాడు. శామ్యుల్ ప్యూఫెండార్ఫ్



BRAOU

(Samuel Pufendorf 1632-1694) భిన్నభిన్న మానవ సమాజాల్లోని లక్షణాన్ని పునఃపరిశీలించి, సామాజిక జీవనమే సహజ లక్షణానికి ప్రాతిపదిక అని అభివర్ణించాడు. జాన్ లాక్ ( John Lock, 1632 -1704) మానవుల పరిజ్ఞాన వైవిధ్యమే వారి సామాజిక, సాంస్కృతిక వైవిధ్యానికి హేతువై ఉంటుందని అన్నాడు. జననంలో మనిషి మనస్సు అకలంకమైన తెల్ల కాగితం పొరను పోలి వుటుందనీ, అయితే పుట్టిన తరువాత మానవులు పలు ప్రాంతాల్లో వారివారి మనస్సులను వివిధ విధాల్లో సుశిక్షితం చేసుకొని, విభిన్న తరహాల పరిజ్ఞానాన్ని సంతరించు కొంటారని ఆయన వాదం. ఈ పరిజ్ఞానం వైవిధ్యం వల్ల, విభిన్నమైన సామాజిక అన్యోన్యా చర్యలు, వివిధ సామాజిక బాంధవ్యాలు, చివరిగా, వివిధ రకాలైన సంస్కృతులు, సమాజాలు సృష్టించబడుతున్నాయి.

పునరుజ్జీవ యుగపు పండితులు సంస్కృతుల్లో, సమాజాల్లో వైవిధ్యాన్ని "పతనం" అని అభివర్ణించారు. వారు దీనికి సంబంధించి రెండువిధాలైన సిద్ధాంతాలు చెప్పారు. ఒక సిద్ధాంతాన్ననుసరించి, యూరోపియన్లు, అమెరికా, ఆఫ్రికా, ఆసియా వాసులు తొలుదొల్త ఒకే విధమైన సంస్కృతిని సమాజాన్ని కల్గివుండేవారు. కొన్ని శతాబ్దాలు గడిచిన పిదప, అమెరికా, ఆఫ్రికా, ఆసియా ప్రజలు యూరోపియన్లతో విడిపోయారు. ఫలితంగా వారు తమ తొలి సామాజిక, సాంస్కృతిక అంశాలెన్నింటినో కోల్పోయారు. యూరోపియన్లు మాత్రం సరిగా తమ తొలి సాంస్కృతిక, సామాజిక అంశాలను కొనసాగించుకొంటూ, ఒక ఉన్నత స్థాయికిచెందిన వికాసానికి దోహదకారులయ్యారు. యూరోపియన్లు తమ ఉన్నతస్తాయి సాంస్కృతిక , సామాజిక వికాసాన్ని "సంతరించు" కొని వుండగా, యూరోపియన్లు కాని తదితరులు తొలికాలంనాటి ఉన్నతస్థాయి సాంస్కృతిక, సామాజిక వికాసానికి దూరమయి "పతన స్థితి"లో ఉండిపోయారు. ఈ విధమైన ఉన్నతస్థాయి సాంస్కృతిక, సామాజిక వికాసం నుండి దిగజారిన "పతనస్థితి"లో వివిధ స్థాయిలను యూరోపియన్లు కాని వారిలో సామాజిక, సాంస్కృతిక వైవిధ్యంగా పరిగణించవచ్చు. ఈ సిద్ధాంతాన్ననుసరించి మానవులంతా దైవికంగా మొదట్లో ఒకే విధమైనవారు. వేలాది సంవత్సరాలు గడిచిన అనంతరం తొలి స్థితినుంచి "క్షీణదశ" సంక్రమించింది. యూరోపియన్లు తమతొలి భౌతిక స్థాయికి అతిదగ్గరగా వుండగలిగారు కాని ఆసియా ఆఫ్రికా, అమెరికా వాసులు వాతావరణం, వ్యాధి, పెంపకం మూలంగా "క్షీణదశ" ననుభవించారు. యూరోపియన్లు అత్యున్నత సంస్కృతి యూరోపియన్ల యొక్క భౌతికస్థాయి ఫలితంగా సంతరించిన విధంగానే, యూరోపియన్లు కాని తదితరులు భౌతిక "క్షీణదశ" వారి సాంస్కృతిక "క్షీణదశ"కు కారణభూతమైంది. "క్షీణదశ" సాంస్కృతిక "క్షీణదశ"తో ముడిపడివుంది. దీని అర్థంయేమిటంటే, మనుషులంతా "పతనానికి" గుయ్యారు కాని యూరోపియన్లు కాని వారు యూరోపియన్ల కంటే అధికంగా ఇందుకు గురయ్యారు. (Swartz and Jordan 1976 : 13-14)

నాల్గవ, పదమూడవ శతాబ్దాల మధ్యకాలంలో శాస్త్రవిరుద్ధంగా సాగగా, పునరుజ్జీవన దశలో సంస్కృతి, సమాజం, మానవత అధ్యయానికి సంబంధించి కొంత శాస్త్రీయ కృషి జరిగింది. నరపురుషుడు కాకుండా మానవుడే మానవచరిత్రకు అత్యుత్తమరచయిత కాగలడనే మతపరమైన విశేషమే కాని, మానవత్వం గురించిన మానవ సంస్కృతి, సమాజం గురించిన శాస్త్రీయ దృక్పథం కాదనే విషయం మరింతా ప్రజాదరణ పొందజొచ్చింది. (Hodgen 1964 : 214-214)

## మీ అవగాహనను పరీక్షించుకోండి

పునరుజ్జీవన యుగపు పండితులు సంస్కృతుల్లో, సమాజాల్లో వైవిధ్యానికి సంబంధించిన రెండు సిద్ధాంతాలను చెప్పారు. అవి ఏవి?

..........................................................................................................

 ..........................................................................................................

### 4.2.4 వికాసన కాలంలో తొలి – సామాజిక – సాంస్కృతిక మానవశాస్త్రం

క్రీ. శ 1690 నుండి 1790 వరకు, ఈ మధ్య వికసన కాలంలో తొలి-సామాజిక- సాంస్కృతిక మానవ శాస్త్రం పునజ్జీవన కాలంలో ప్రతిపాదితమైన "పతనావస్థ" సిద్ధాంతం ద్వారాను, "ప్రగతి మరియు పరిణామం" అనే కొత్త సిద్ధాంతం ద్వారాను యూరోపియన్ సంస్కృతికి, సమాజాలకే ఐరోపాయేతర సంస్కృతికి, సమాజాలకే మధ్య తారతమ్యాన్ని వివరించడానికి ప్రయత్నించింది. వికాసనకాలంనాటి తొలి-సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రజ్ఞులు ఇటలీకి చెందిన పండితులు, ఫ్రాన్సుకు చెందిన తత్వవేత్తలు సామాజిక మేధావులు, విజ్ఞాన సర్వస్వ గ్రంథకర్తలు , స్కాట్లాండు దేశపు నైతిక తత్వజ్ఞులు, జర్మనీ దేశపు తత్వవేత్తలు.

జియాంబియాట్టిస్టా వికో (Giambiattista Vico, 1668-1744) అనే ఇటలీ దేశ పండితుడు సంస్కృతులు, సమాజాలు నిత్యం మార్పుదశలో వుంటాయి. మార్పు సైతం ఎల్లప్పుడూ కొనసాగే వైచిత్రి, దీనిని శాసనాలు పాలిస్తుంటాయి. మార్పు ప్రగతి తీసుక వచ్చినప్పుడు, సంస్కృతులు, సమాజాలు తమ సరళ స్థాయినుండి సంశ్లిష్ట స్థాయికి పరిణామం చెందుతాయని అన్నాడు. మొదట్లో సంస్కృతులు, సమాజాలు అన్నీ ఒకేవిధంగా వుండేవని వికో వాదం. ఒక్కొక్క సంస్కృతికి సమాజానికి వాటి ప్రత్యేక చరిత్ర వున్నప్పటికీ, అన్నీ ఒకే విధమైన వికాస దశలగుండా కొనసాగుతాయి. అయితే, కొన్ని సంస్కృతులు ,సమాజాలు తదితరాలకంటే వేగవంతంగా అభివృద్ధి చెందుతాయి. అత్యున్నత స్థాయికి చేరుకున్నవి కూడా, తొలుత యింకా తొట్టతొలి దశలో వున్నవాటి మాదిరిగానే వుండేవి. ఇంకా మొట్ట మొదటి దశలోనే వున్న సంస్కృతులను, సమాజాలను అధ్యయనం చేయడం ద్వారా, అత్యంతంగా ముందంజ వేసిన సంస్కృతులు సమాజాలు తమ మొట్టమొదటి దశలో ఏవిధంగా జీవించేవో తెలుసుకొనడానికి సాధ్యమౌతుంది. వాటి చరిత్రగమనంలో అన్ని సమాజాలు ఒకే వికాస దశల్లో గమించాయనీ, సమకాలీన ఆదిమవాసులు, అభివృద్ధి చెందిన సమాజాల యొక్క పూర్వీకులకు ప్రాతినిధ్యం వహిస్తారనీ, మానవత్వపు సంస్కృతినీ, సమాజాన్ని అవగాహన చేసుకొనేందుకు ప్రగతి, పరిణామదశలో మార్పు ప్రాతిపదికలనీ వికో విశ్వసించాడు. (Penniman 1935 : 21-26)

ఫ్రెంచి తత్వవేత్తలు, మేధావులు, విజ్ఞాన సర్వస్వ గ్రంథకర్తలు ఎందరో ఇదే విధమైన తదితర భావాలనేకం వెలిబుచ్చారు. వారిలో ముఖ్యులు మాంటెస్క్యూ (Montesquicr, 1689-1755), కండోరెట్స్ (Condoreis, 1743-1794), టర్గోట్ (Targot, 1727-1781), డెవిస్ డిల్డెరోట్ (Devis Dilderot. 1743-1784), అగస్ట్ కోమ్టే (August Comte 1798-1857), సెయింట్ సైమన్ (Saint Simon, 1760 -1825) జర్మనీ పండితులలో కొందరు- ఇమ్మాన్యుల్ కాంట్ (Immanual Kant, 1724-1804 ), అడెలంగ్ (Adeling, 1732-1806) గాట్ ఫ్రైడ్ హెర్డర్ (Gottfried Herder, 1744-1803), క్రిస్టొఫర్ మీనర్ (Christopher Meiners, 1747-1810) ఫ్రెడరిక్ హెగల్ (Frederic Hegel 1770 -1831) ఇటువంటి భావాలు వెలిబుచ్చిన స్కాటిష్ నైతిక ధర్మ తత్వజ్ఞులు-డేవిడ్ హ్యూం (David Hume, 1711-1810), ఆడం స్మిత్ (Adam Smith, 1723-1790) డుగాల్డ్ స్టువార్డ్ (Dugald Ferguson), లార్డ్ కామెస్ (Lord Kames), లార్డ్ మాన్‌బొడొ (Lord Manboddo) ప్రాచీన గ్రీకుల, రోమన్ల రచనలు, బేకన్ (Bacon) లాక్ (Locke), డిస్కార్టెస్ (Descartes) గ్రంథాలు వారికి ఉత్తేజాన్ని యిచ్చాయి.వారంతా స్పష్టంగా సంస్కృతి, సమాజం సంబంధిత శాస్త్రాన్ని ప్రతిపాదించారు. సంస్కృతి, సమాజశాస్త్రం ప్రయోగ పూర్వకమైంది కావాలని, సంస్కృతులు సమాజాలు సహజ సిద్ధమైన వ్యవస్థలనీ, సంస్కృతుల్నీ, సమాజాలను సర్వసాధారణ శాసనాలు పాలిస్తాయనీ, సాంస్కృతులను, సమాజాలను పాలించే సర్వసాధారణ శాసనాలను ఆగమన విధానం (Inductive method)లో తెలుసుకొన వచ్చుననీ వారు వక్కాణించారు.మానవ ప్రకృతి ప్రతిచోటా ఒక్కలాగే వుంటుందనీ, అందు చేత అన్ని సంస్కృతులు, సమాజాలు ఒకే విధమైన వికాస దశలగుండా పురోగమిస్తాయనీ తులనాత్మక పద్ధతిని వినియోగించి ఈ దశలను పునర్నిర్మాణం



BRAOU

చేయవచ్చుననీ కూడా వారు విశ్వసించారు. పంతొమ్మిదవ శతాబ్దానికి చెందినదే, ఈ నాటికీ చెందినదీ సైతం సామాజిక - సాంస్కృతిక మానవ శాస్త్రం యొక్క అంతర్లీతాంశాలన్నీ మన కిక్కడ లభిస్తాయి (Evans-Pritchard 1962 : 14) అదే సమయంలో కెప్టెన్ కుక్ (Captain Cook 1728-1779) వ్రాసిన పసిఫిక్ సముద్రయానాలు (Pacific Voyages) అంతకు ముందు యూరోపియన్ల దృష్టి కందని ప్రపంచంలోని అనేక విస్మృతాంశాలను కళ్ళకు గట్టేలా చూపింది. విభిన్న సంస్కృతుల పరిజ్ఞానం మరింత పెరిగింది. వివిధ సంస్కృతులు, సమాజాలపై వెలువడ్డ పుస్తకాలకు మార్కెట్లో గిరాకీ పెరిగింది. భూవిజ్ఞాన, చరిత్ర పూర్వరంగాల్లో పురోగతి వల్ల మానవుల జైవిక, సాంస్కృతిక పరిణామం గురించి నిశ్చిత భావాలు వచ్చాయి. (Barnouw. 1979 : 6-7)

వికసన యుగం అంతం నాటికి మానవ జాతి యొక్క సంస్కృతి, సమాజం స్పష్టంగా అధ్యయనం చేసేందుకు పటిష్టమైన పునాదులు పడ్డాయి.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

మానవత్వపు సంస్కృతిని, సమాజాన్ని అవగాహన చేసుకొనేందుకు ప్రగతి, మార్పు ప్రాతిపదికలు మేధావుల, గ్రంథకర్తల పేర్లను రాయండి.

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

## 4.3 సాంస్కృతిక మానవ శాస్త్రం వికాసం

### 4.3.1 విక్టోరియా శకంలో సామాజిక సాంస్కృతిక వికాసం

విక్టోరియా శకం 1819 -1901 మధ్యకాలంలో వికసన మేధాసంపత్తి విభిన్న దేశాల్లో పండితుల్ని ఉత్తేజపరిచి శాస్త్రీయ పరిణామ ఆలోచనా ధోరణి పెంపొందించు కొనడానికి, జైవికమైన, సామాజిక, మరియు మానవజాతి యొక్క సాంస్కృతిక పరిణామం గురించి నిర్దిష్ట సిద్ధాంతాలు చేసేందుకు పురికొల్పింది. పంతొమ్మిదవ శతాబ్దం మధ్య కాలంలో మానవులు మానవ సమాజం యొక్క పరిణామం, సంస్కృతికి సంబంధించిన ప్రభావ పూరితమైన గట్టి భావాలు ప్రకటించారు. మానవ పరిణామం, సంస్కృతికి సంబంధించిన ప్రభావ పూరితమైన అనేక గ్రంథాలు వెలువడ్డాయి. 1859లో చార్లెస్ డార్విన్ (Charies Darwin, 1809 - 1882) ఆల్ఫ్రెడ్ వాలేస్ (Alfred Wallace, 1823-1913 ) మానవుల జైవిక పరిణామంపై గట్టి భావాలు ప్రకటించారు.

మానవ పరిణామంపై డార్విన్, వాలేస్‌లు ప్రకటించిన భావాలు ప్రాథమికంగా మానవ సంస్కృతికి, సమాజానికి సంబంధించినవి కావు. అయితే అవి సర్వసాధారణ పరిణామ దృక్పథానికి కొత్త ఊపు అందించాయి. ఫలితంగా సామాజిక సాంస్కృతిక వ్యవస్థల యొక్క పరిణామం రూపానికి అనేక మంది 1861-1871 దశాబ్ద కాలంలో చాలా విస్తృత గ్రంథాలు రచించారు వీరిలో బాకోఫెన్ (Bachofen 1815-1887), మెయిన్ (Maine, 1822-1888), మేక్ లెన్నన్ (Mc Lennan, 1827 -1881), బాస్టియన్ (Bastian, 1826-1905), టైలర్ (Tylor ·1832 -1917) మోర్గాన్ (Morgan 1818-1881) హెర్బర్ట్ స్పెన్సర్ (Herbert Spencer, 1820 -1903), లబ్బాక్ (Lubbak 1834 -1913), ఫ్రేజర్ (Frazer, 1854-1941), మారెట్ (Marett, 1866-1943) యింకా అనేక మంది వున్నారు. స్వైరితము (Promiscuity) నుండి ఏక వివాహ న్యాయానికి (Monogamous marriage), కమ్యూనిజం నుండి ఆస్తికి, హోదా నుండి కాంట్రాక్టుకు, ద్రిమ్మరితనం నుండి పరిశ్రమకు, దైవశాస్త్రం నుండి

B R A O U

సకారాత్మక (Positive) శాస్త్ర విజ్ఞానానికి, సర్వాత్మ వాదం (Animism) నుండి ఏకదేవతారాధనకు (Monotheism) పరిణామం గురించి వీటిలో చర్చింపబడింది. (Evans Pritchard 1965 : 14-15) వీకో చెప్పిన మాదిరిగానే పరిణామ సిద్ధాంతాన్ని వారు ప్రతిపాదించారు. వారు పరిణామవాదులుగా పరిగణించబడ్డారు. మానవులందరికీ ఒకే విధమైన మానసిక సంపత్తి వున్నదనీ, ఆదిమ క్రూరత్వం, బర్బరత్వం, నాగరికత అనే ఒకే విధమైన వికాసదశల్లో ఒకే మార్గంలో పయనించి పరిణామం పొందుతారనీ వారంగీకరించారు. విభిన్న స్థాయిల్లో వివిధ సమాజాలు ప్రవృద్ధియౌతుండగా, కొన్ని ఇంకా ఆదిమ క్రూరత్వంలోనే వుండిపోయాయి. కొన్ని బర్బరత్వ దశకు మాత్రం చేరుకొనగా, కొన్ని నాగరికత సాధించగలిగాయి. ఇందువల్ల, ప్రపంచంలో సామాజిక, సాంస్కృతిక వైవిధ్యం వున్నట్లు స్పష్టమౌతోంది. ఈ విధంగా పరిణామవాదులు మానవతలో సామాజిక, సాంస్కృతిక వైవిధ్యం ఎందుకు వున్నదో వివరించారు.

ఇంగ్లాండుకు చెందిన టైలర్, అమెరికాకు చెందిన మోర్గాన్ వంటి పరిణామ వాదులు చాలామంది ఆదిమ సమాజీలను అధ్యయనం చేయవలసిన అంశాలుగా పరిగణించారు. బాచోఫెన్, మెయిన్, ఫ్రేజర్ వంటి అనేక మంది పరిణామవాదులు ఆదిమ సమాజాలతో బాటుగా, నాగరక సమాజాలను సైతం అధ్యయనం చేశారు. ఇతర అధ్యయన శాస్త్రాలేవీ కూడా ఆదిమ సమాజాల అధ్యయనం పట్టించుకోనందున, ఇంగ్లాండు అమెరికాలకు చెందిన పరిణామవాదులు ఈ కొరతపట్ల తమ దృష్టిని కేంద్రీకరించారు. "సంశ్లిష్ట" నాగరక సమాజాలను అవగాహన చేసుకొనేందుకు "సరళ" ఆదిమ సమాజాలను గురించిన పరిజ్ఞానం వుండటం మంచిదని పరిణామవాదులు అన్నారు. పరిణామవాదులు చెప్పిన మరో విషయం యేమంటే సాంఘిక, సాంస్కృతిక అభ్యున్నతి తొలిదశలకు చెందిన సజీవ ఉదాహరణలు ఆదిమవాసులు. అందుచేత, ఆదిమానవ సమాజాలను అవగాహన చేసేకొనకుండా అభివృద్ధి సాధించిన సమాజాలను అర్థంచేసుకోలేము అని పరిణామవాదులు లేవనెత్తిన తుది అంశం యూరోపియన్లతో సంపర్కం ఏర్పడ్డ ఆదిమానవులు త్వరితగతిన తమ సంస్కృతులను కోల్పోతున్నారు. గనుక అవి అంతరించి పోక ముందే వాటిని అధ్యయనం చేయడం పరిణామవాదుల విధి. మానవత్వ సంస్కృతి,సమాజం గూర్చి, ప్రత్యేకించి ఆదిమానవ సంస్కృతి, సమాజాల గూర్చి అధ్యయానికి విజ్ఞాన శాస్త్రంలో ప్రత్యేక శాఖ నెలకొల్పారు. మానవతను తేలుసుకొనడానికి మానవత్వం సంస్కృతి, సమాజం శాస్త్రాధ్యయన క్షేత్రాలుగా గుర్తింపు పొందినట్లుగానే మానవత అవగాహన చేసుకొనడానకి శాస్త్రాధ్యయన నలో ప్రత్యేక క్షేత్రాలుగా జీవశాస్త్రం, భాషా, చరిత్ర పూర్వ స్థితి అనే యితర అంశాలు సైతం గుర్తింపు పొందాయి. అన్ని కాలాలకు, అన్ని ప్రాంతాలకు చెందిన సంపూర్ణ మానవతను అవగాహన చేసుకొనడానికి జీవశాస్త్రం, భాష, చరిత్ర పూర్వ స్థితి, సంస్కృతి సమాజం యొక్క సంకీర్ణ పరిజ్ఞానం ఆవశ్యమని కూడా గుర్తించారు. తత్ఫలితంగా, మానవజాతి సంపూర్ణ అధ్యయనాన్ని మానవ శాస్త్రం అని అన్నారు. చాలా విశ్వవిద్యాలయాల్లో ఇది బోధనా, పరిశోధన రంగాల్లో అధ్యయన శాస్త్రంగా ప్రవేశపెట్టబడింది. ఇంగ్లాండులో ఆక్స్‌ఫర్డ్ (1884), కేంబ్రిడ్జ్ (1900), అమెరికాలో క్లార్క్ విశ్వవిద్యాలయం (1887), కొలంబియా విశ్వవిద్యాలయం (1896), కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం (1902) దీనిని ప్రవేశ పెట్టాయి. మానవ పుట్టు పుర్వోత్తరాలు, ఆదిమ సమాజాలు ప్రధాన పాఠ్య విభాగాలుగా మానవశాస్త్రం ప్రత్యేక అధ్యయనశాస్త్రంగా అమల్లోకి వచ్చింది. మానవ పుట్టు పుర్వోత్తరాలు సంబంధించి శారీరక మానవశాస్త్రం; సాంస్కృతిక ఆవిర్భావం గురించి చరిత్ర పూర్వశాస్త్రం; మానవత సంస్కృతి మరియు సమాజం గురించి, ముఖ్యంగా ఆది మానవుల గురించి బోధించే నరవర్గశాస్త్రం మానవశాస్త్రంలో శాఖలుగా రూపొందాయి. పంతొమ్మిదవ శతాబ్దం చివరిభాగంలో సామాజిక సాంస్కృతిక మానవశాస్త్రం రూపు దిద్దు కొంటూన్న తరుణంలో, వివిధ విశ్వవిద్యాలయాల్లోని మానవశాస్త్ర విభాగాల్లో ఇది నరవర్గశాస్త్రంగా వుండేది.

సంస్కృతులు, సమాజాలు ఎందుకు విభిన్నంగా వుంటాయో, ఆయా తారతమ్యాలను పరిణామావాదం సిద్ధాంతపరంగా ఎలా వివరించాలో తెలియచెప్పడం సామాజిక - సాంస్కృతిక మానవశాస్త్రం, లేక నరవర్గశాస్త్రం లక్ష్యం. విశ్వవ్యాప్తంగా నరవర్గశాస్త్రజ్ఞులు ఈ విభాగాన్ని పటిష్టం చేసి, విస్తృత స్థాయిలో గుర్తింపు వచ్చేందుకు

కృషి చేశారు. వివిధ సంస్కృతులు,సమాజాలకు సంబంధించి పలసదేశాల్లో అధికార్లు, గణకులు మత ప్రచారకులు, తదితరులు సేకరించిన విస్తృత సమాచారాన్నంతటినీ, కొద్దిమంది మినహా నరవర్గ శాస్త్రజ్ఞులతో పెద్ద యెత్తున సమీకరించాడు. ఈ సమాచారానికి సంబంధించిన మౌలిక వనరులు చాలా వరకు సరైనవి కావు. క్షేత్రకార్యక్రమంలో పాటించిన సాంకేతిక మెలకువలు కూడా అపరిపూర్ణ స్థితిలోనే వున్నాయి. ఏదేమైనప్పటికీ, నరవర్గశాస్త్రం చాలా వరకు ఆదిమ సంస్కృతులను సమాజాలను, కొంత మేరకు అభివృద్ధి చెందిన సంస్కృతులను, సమాజాలను శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనం చేయడం ప్రారంభించింది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

సామాజిక సాంస్కృతిక మానవశాస్త్రం లేక నరవర్గశాస్త్రం లక్ష్యం యేమిటి ?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

### 4.3.2 ఇరవయ్యవ శతాబ్దంలో సామాజిక – సాంస్కృతిక మానవ శాస్త్రం వికాసం

ఇరవయ్యవ శతాబ్దంలో తొలిదశాబ్దాలలో మానవ శాస్త్రానికి పెద్ద పీట వెయ్యడం జరిగింది. ఇంగ్లాండు, అమెరికా దేశాలలో మానవశాస్త్రం యెక్క వివిధ శాఖలను ప్రధానంగా రెండు భాగాలుగా పునర్వ్యవస్థీకరించారు: శారీరక మానవ శాస్త్రం మరియు, సామాజిక లేక సాంస్కృతిక మానవ శాస్త్రం. శారీరక మానవ శాస్త్రం మానవుడి జైవిక రూప నిర్మాణం పరంగాను, సామాజిక, లేక సాంస్కృతిక మానవ శాస్త్రం మానవుడిని వ్యవహర్తగా, ఆలోచనా పరుడిగా, భావ వినిమయకారుడిగా, (Communicator) పరిగణిస్తూనూ అధ్యయనం చేశాయి. సామాజిక, లేక, సాంస్కృతిక మానవ శాస్త్రంలో అనేక ఉపశాఖలు తలెత్తాయి. అంతరించిన సంస్కృతులకు సంబంధించి చరిత్ర పూర్వ శాస్త్రం, ప్రతి ఒక్క జీవించివున్న సంస్కృతి వర్ణనకు సంబంధించి నరవర్గ వర్ణనశాస్త్రం, జీవించి వున్న సంస్కృతుల వర్ణన, విశ్లేషణ, అర్థ [illegible]కు సంబంధించి నరవర్గశాస్త్రం, మానవశాస్త్ర సంబంధ భాషాశాస్త్రం నరవర్గశాస్త్రంలో ఒక శాఖగా వుంటూ భాషల పుట్టు పూర్వోత్తరాలు, వికాసం, వైవిధ్యం అధ్యయనం చేసింది. పంతొమ్మిదవ శతాబ్దానికి భిన్నంగా, ఇరవయ్యవ శతాబ్దం ప్రారంభంలో ఇంగ్లాండులోను, అమెరికాలోను చరిత్ర పూర్వ శాస్త్రం; నరవర్గ వర్ణనా శాస్త్రం సామాజిక లేక సాంస్కృతిక మానవశాస్త్ర శాఖలుగా పరిగణించినారు. ఐరోపా ఖండంలో "మానవశాస్త్రం" అన్న పేరుతో పిలిస్తే దానినే అమెరికన్లు, బ్రిటిష వారు శారీరక మానవశాస్త్రం అని పిలిచే వారు; అయితే సామాజిక, లేదా, సాంస్కృతిక మానవ శాస్త్రాన్ని నరవర్గ శాస్త్రం లేక 'సమాజశాస్త్రం" అనేవారు.

ఆదిమవాసుల సమాజాన్ని, సంస్కృతిని అధ్యయనంచేసే అమెరికాకు చెందిన మానవ శాస్త్రజ్ఞులు తమను తాము సాంస్కృతిక మానవ శాస్త్రజ్ఞులుగా అభివర్ణించుకోగా, ఆదిమవాసుల సమాజ, సంస్కృతుల్ని అధ్యయనం చేసే బ్రిటిష్ మానవ శాస్త్రజ్ఞులు తమను తాము సామాజిక మానవ శాస్త్రజ్ఞులుగా అభివర్ణించుకొనేవారు. అమెరికా మానవ శాస్త్రజ్ఞులు "సంస్కృతి" అనే పదాన్ని బ్రిటిష్ మానవ శాస్త్రజ్ఞులు "సమాజం" అనే పదాన్ని వ్యవహరిస్తూ, ఆదిమవాసుల సంస్కృతిని, సమాజాన్ని అవగతం చేసేకుంటూ వచ్చారు. మరో మాటలో చెప్పాలీ అంటే, యీ రెండు దేశాలకు చెందిన మానవ శాస్త్రజ్ఞులు ఒకే వాస్తవికతను అధ్యయనం చేసి, విభిన్న రీతుల్లో తమను తాము అభివర్ణించుకొన్నారు. అమెరికా మానవ శాస్త్రజ్ఞుల మాదిరిగానే జర్మన్ మానవ శాస్త్రజ్ఞులు

BRAOU

సైతం "సంస్కృతి" అనే పదాన్నే వ్యవహరిస్తూ, ఆదిమ మానవుల సంస్కృతి, సమాజాన్ని అధ్యయనం చేశారు. అయితే ఫ్రెంచి మానవ శాస్త్రజ్ఞులు బ్రిటిష్ మానవ శాస్త్రజ్ఞులవలే "సమాజం" అనే పదాన్ని వ్యవహరిస్తూ ఆదిమ మానవుల సాంస్కృతిక, సామాజిక వైచిత్ర్యాన్ని అధ్యయనం చేసేందుకు ఇచ్ఛగించే వారు. (Leaf 1974 : 24-25)

సాంస్కృతిక మరియు సామాజిక మనవ శాస్త్రం నడుమ చాలా చిన్నచిన్న తారతమ్యాలున్నాయి. స్థూలభేదాలు మాత్రం కొద్దిపాటి మాత్రమే ఉన్నాయి. సామాజిక మానవ శాస్త్రం సమాజాన్ని తరతరాలుగా ఉనికిని అవిచ్ఛిన్నంగా పరిరక్షించుకొంటూ, ఒక సర్వసామాన్య నివాసాన్ని పంచుకొంటూ, స్వయం సమృద్ధికి నిలయమైవున్న మానవ సముదాయమని నిర్వచించింది. సమాజం అనే పదం ఒక మానవ సముదాయంలో వ్యక్తులను, సమూహాలను ఇతర వ్యక్తులతో కలిసికట్టుగా చేసే విధానాల ప్రాధాన్యత ఉగ్గడిస్తుంది. సాంస్కృతిక మానవ శాస్త్రం సంస్కృతిని ఒకవ్యక్తి అతడియొక్క, లేక ఆమెయొక్క సమాజంనుండి సంతరించు కొనేవాటి సంపూర్ణ మొత్తంగా నిర్వచించింది. అవి : సాంకేతికజ్ఞత, పనిముట్లు, సాంసారిక జీవనం, బాంధవ్యం, ఆర్థిక తత్వం, మతం, రాజకీయాలు, చట్టం, కళ, నీతి సూత్రాలు, విలువలు, మానవులు సృజించిన ఇతర అంశాలు. సమాజం సాంస్కృతిక అంశాలను వినియోగించుకొని, జీవనాపాధి ఏర్పరచుకొంటుంది. సమాజం సంస్కృతి ఒకదానిపై మరొకటి ఆధారపడి వుంటాయి. ఒకటి లేకుండా రెండవది మనలేదు. వీటిలో ఒకటి అధ్యయనం చేయాలీ అంటే రెండవది సైతం అధ్యయనం చేయాల్సి వుంటుంది. ఇందువల్ల సాంస్కృతిక మానవ శాస్త్రం, సామాజిక మానవ శాస్త్రం రెండూ చాలా వరకు సమాంతరంగా వికాసం పొందుతూ, దాదాపు ఒకే మార్గంలో సంస్కృతినీ సమాజాన్నీ చేపట్టేందుకు యత్నిస్తాయి. ( Leaf 1974, 25, Swartzand Jordan 1976 : 28-29)

సాంస్కృతిక, సామాజిక మానవ శాస్త్రం శాఖలు ఒకే విధమైనవి. వాటిలో ముఖ్యమైన శాఖలు నరవర్గ వర్ణనా శాస్త్రం, నరవర్గ శాస్త్రం, చరిత్ర పూర్వ శాస్త్రం, మానవ శాస్త్ర సంబంధిత భాషా శాస్త్రం వాటి లక్ష్యాలు కూడా ఒకే విధమైనవే. పరిణామ సిద్ధాంత వాదుల ప్రభావం క్రింద యీ శాఖలు సాంస్కృతిక, సామాజిక వైవిధ్యం ఎందుకు ఉత్పన్నమౌతున్నదో నిర్వచిస్తాయి. వైవిధ్యంతో కూడిన పరిణామం సంస్కృతులలోను, సమాజాలలోను భిన్నత్వాన్ని తీసుకవచ్చిందని వారు అభివర్ణించారు. పరిణామవాదులకు, వ్యతిరిక్తంగా వ్యాప్తివాదులు (Diffusionists) ముందుకు వచ్చి వైవిధ్యంతో కూడిన వ్యాప్తి మూలకంగా సామాజిక, సాంస్కృతిక భిన్నత్వం వచ్చిందని పేర్కొన్నారు. ఇలియట్ స్మిత్ (Elliot Smith, 1871-1937), విలియం జేమ్స్ పెర్రీ (William James Perry, 1887-1949) వంటి ఇంగ్లాండు దేశపు వ్యాప్తి వాదులు ఈజిప్టు దేశంలోనే సంస్కృతి ఆవిర్భవించిందనీ, విభిన్న స్థాయిల్లో ప్రపంచంలోని పలు ప్రాంతాలకు వ్యాపించిందనీ వాదన లేవదీశారు. అందువల్లనే, సామాజిక మరియు సాంస్కృతిక భిన్నత్వం ఉత్పన్నమైంది. కాని ఫ్రెడరిక్ రాట్జెల్ (Fredrich Ratzal, 1844-1904), ఫ్రిట్జ్ గ్రేబ్నర్ (Fritz Graebner 1877-1934), లియో ఫ్రోబినస్ (Leo Froebenius 1873-1938), ఫాదర్ విలియం ష్మిడ్ (Father Wilhelm Schnidt, 1868-1954) వంటి జర్మన్ వ్యాప్తి వాదులు భిన్న భిన్న సాంస్కృతిక అంశాలు ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో ఆవిర్భవించి ఆపిమ్మట విశ్వవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోను వివిధ స్థాయిలో వ్యాప్తించాయని అభిప్రాయపడ్డారు. తత్ఫలితంగా సంస్కృతుల్లో సమాజంలో వైవిధ్యం ఉత్పన్నమైందనీ వారి అభిప్రాయం. కాని ఫ్రాంజ్ బోస్ (Franz Boas 1858-1942) ఆయన అనుయాయులైన క్లార్క్ విస్లర్ (Clark wissler, 1870-1947), ఎ.ఎల్.క్రోబర్ (A.L. Kroeber, 1876-1960), రాబర్ట్ హెచ్. లోరి (Robert H Lowrie 1883- 19 7) లెస్లీ స్పియర్ (Leslie Spier, 1893-1961) సాంస్కృతిక అంశాలు వ్యాప్తి చెందాయనే వాదాన్ని త్రోసిపుచ్చి, ఒక సమాజం నుండి మరొక సమాజానికి సాంస్కృతిక అంశాల వ్యాప్తి గురించి నేరుగా తొలిసమాచారం జాగ్రత్తగా సేకరించాలని వాదించారు. సంస్కృతిని, సమాజాన్ని అవగాహన చేసుకొనడానికి ఒక శాస్త్రీయ ఆధారం నిర్మించడంలో ప్రయోగాధారంగా, క్షేత్రంగా కృషి అవశ్యకమైనదని ఉగ్గడించారు.

BRAOU

సామాజిక, సాంస్కృతిక వైవిధ్యం ఎందుకు ఉత్పన్నమైనదో వివరించడానికి పరిణామవాదులు, వ్యాప్తివాదులు చేసిన సిద్ధాంతాలు ఎంతో కాలం నిలువలేదు. మొదటి ప్రపంచ యుద్ధం అనంతరం బ్రోనిస్లో మాలినోస్కి (Bronislow Malinowski, 1884-1942), రాడ్‌క్లిఫ్ బ్రౌన్ (Radcliffe- Brown, 1888-1955) ఇరువురు ఇంగ్లీషు ప్రముఖులు సాంస్కృతిక, సామాజిక అంశాల పరిణామం గాని, వ్యాప్తిగాని సామాజిక, సాంస్కృతిక చరిత్రల పునర్నిర్మితిని ఏవిధంగాను వివరించలేవనీ, కేవలం సాంస్కృతిక సామాజిక లేక, సాంస్కృతిక మానవ శాస్త్రం యొక్క ఏకైక విషయం కారాదనీ వాదన లేవతీశారు. సాంస్కృతిక, సామాజిక వైవిధ్యం ఎందుకు గలదనేది చెప్పే బదులు సాంస్కృతిక , సామాజిక వైవిధ్యం ఏ తీరుగా వున్నదో చెప్పడం మంచిదని వారన్నారు. ఇదే ఉద్దేశంతో మానవ శాస్త్రజ్ఞులు సమాజాలను సందర్శించి ఆయన సమాజాల్లో భాషలు నేర్చుకొని, అక్కడే రెండు మూడు సంవత్సరాలు వుండి, సాంస్కృతిక, సామాజిక అంశాలను గమనించి, తిరిగి వచ్చి ఆయా వివరాలను పొందుపరచి తామేం చూశారో వర్ణించి వ్యక్తుల, సమూహాల వివిధ అవసరాలను తీర్చడానికి సాంస్కృతిక, సామాజిక అంశాలు ఒక్కొక్కటి ఎలా వర్తిస్తాయో వివరించాలని సూచించారు. కార్యాచరణ విధానం సిద్ధాంతంగా వుంటూ, క్షేత్ర కృషి చేపట్టాల్సిన దుర్గతి కావాలని, ఇది సామాజిక లేక సాంస్కృతిక మానవ శాస్త్రంలో ముఖ్యమైనవి వారు ఉద్ఘాటించారు. వారి అభిప్రాయాన్ననుసరించి, మానవ సంస్కృతి మరియు మానవ సమాజం యొక్క వైవిధ్యం ఎలా ఉత్పన్న మైందో వివరించడం సాంస్కృతిక, లేక సామాజిక మానవ శాస్త్రం ముఖ్యలక్ష్యం. మాలి నోస్కి, రాడ్ క్లిఫ్‌బ్రౌన్‌ల యొక్క ప్రకార్యకరణ (Functiconal ) సిద్ధాంతం ప్రభావం వల్ల 1920–1925 మధ్యకాలంలో ఇంగ్లీషు, అమెరికా, జర్మనీ ఫ్రెంచి మానవ శాస్త్రజ్ఞులు సంస్కృతి యొక్క పరిణామం, వ్యాప్తిలపైనుండి ఆసక్తి ఆవలికి మళ్ళించి, ఇప్పుడు జీవించి వున్న సంస్కృతుల ప్రకార్యకరణ విశ్లేషణ (Functional Analysis) శ్రద్ధ చూపారు.

రెండవ ప్రపంచ యుద్ధ సమయంలోను, ఆతరువాత, ఎంతోమంది ఆంగ్ల ప్రజలకు, అమెరికా వాసులకు, జర్మన్లకు, కెనడావాసులకు, ఫ్రెంచి ప్రజలకు యింకా యితరులకు కూడా ప్రపంచంలోని మారుమూల ప్రాంతాలతోను, అక్కడి ప్రజలతోను సంపర్కం సర్వసాధారణమైపోయింది. సామాజిక, సాంస్కృతిక మానవ శాస్త్రజ్ఞులు మారుమూల ప్రాంతాలలో నివశించే ఆదిమానవులను సైతం అధ్యయనంచేసి, ప్రపంచంలో విభిన్న ప్రాంతాలకు చెందిన పల్లీయ సమాజాలను, పారిశ్రామిక పట్టణ సమాజాలను కూడా అధ్యయనం చేయడం ప్రారంభించారు. వారు క్షేత్రకృషి చేపట్టే సమాచారం సేకరించారు. అమెరికాలో క్రోబార్ (Kroe-ber, 1876 -1960), రాబర్ట్‌లోయీ (Robert Lowie, 1883-1957), రూత్‌బెనెడిక్ట్ (Rulth Benedict 1887 - 1948) రాల్ఫ్‌లింటన్ (Rulph Linton, 1893 - 1953), మార్గరెట్‌మీడ్ (Margaret mead, 1901-1978), కోరా డ్యుబోయిస్ (Cora Dubois, B. 1903) మొదలైన ఫ్రాంజ్‌బోయిస్ శిష్యులు, అబ్రామ్‌కార్డినర్ (Abram kardiner. B. 1891) వంటి ఇతరులు కూడా అమెరికా సాంస్కృతిక మానవశాస్త్రానికి ప్రాతినిధ్యంవహించి, విభిన్న సమాజాల్లో సంస్కృతికి, వ్యక్తిత్వానికి మధ్య సంబంధాన్ని అధ్యయనంచేసి, సాంస్కృతిక మరియు సామాజిక వైవిధ్యం ఎలా సంభవిస్తున్నదో వివరించారు. వీరిలో కొందరు సాంస్కృతిక మానవ శాస్త్రజ్ఞులతో బాటు యింకా కొందరు హెర్స్ కోవిట్స్ (Hers Kovits 1895-963) క్లక్‌హాన్ (Kluckhohn, 1805-1960) రాబర్ట్ రెడ్‌ఫీల్డ్ (Robert Redfield, 1897 -1953) వంటివారు గిరిజన, పల్లియ సమాజాల్లో సంభవిస్తూన్న సాంస్కృతిక పరిణామాల్ని అధ్యయనంచేసి, యీ గిరిజన పల్లీయ సమాజాల్లో గిరిజనులకు, పల్లీయుల్లో పారిశ్రామికంగా అభివృద్ధి సాధించిన సమాజాలతో సంపర్కంవల్ల సామాజిక, సాంస్కృతిక వైవిధ్యం, అదృశ్య మౌతుందన్నదని వివరించారు.

మాలినోస్కి (Malinoueski ), రాడ్‌క్లిఫ్-బ్రౌన్‌ల (Redcliffe Brown ) శిష్యవర్గంలో ఇవాన్స్ ప్రిచార్డ్ (Evans Pritchard) మేయర్ ఫోర్టెస్ (Mayer Fortes), రేమండ్ ఫిర్త్ (Raymond Firth), మాక్స్‌గ్లక్‌మన్ (Max Gluckman), ఫ్రెడ్ ఎగ్గన్ (Fred Eggan), ఫ్రెడరిక్ నాడెల్ (Frederick Nadel) తదితరులు అనేక మంది ప్రముఖ వ్యక్తులున్నారు. ఈ మానవశాస్త్రజ్ఞులు, వారి శిష్యులు ప్రపంచవ్యాప్తంగా బ్రిటిష్ సామాజిక

మానవ శాస్త్రానికి ప్రాతినిధ్యం వహించారు. మాలినోస్కి , రాడ్‌క్లిఫ్- బ్రౌన్‌ల ప్రకార్యకరణ సిద్ధాంత (Functional Theory) పరంగా సాంస్కృతిక మరియు సామాజిక వైవిధ్యాన్ని వీరు వివరించారు.

1945 అనంతరం మానవతయొక్క సామాజిక మరియు సాంస్కృతిక వైవిధ్యాన్ని వివరించేందేకు పరిణామ సిద్ధాంతంపట్ల ఆసక్తిని తిరగదోడడం జరిగింది. కొత్త పరిణామ సిద్ధాంతాన్ని కొత్తపరిణామవాదం అని పిలుస్తారు. లెస్లీవైట్ (Leslic white, 1900-1975) సాంస్కృతిక మరియు సామాజిక వైవిధ్యం ఎందువల్ల సంభవిస్తున్నధో వివరించాడు. ప్రజలు వ్యయపరుస్తున్న శక్తి పరిమాణం మొత్తం సంస్కృతికీ సంస్కృతికీ, సమాజానికీ సమాజానికీ మారుతూంటుంది. అదే తరుణంలో ఆ ప్రజలు ఒకానొక దశలో క్రూరత్వం, బర్బరత్వం, నాగరికత వంటి వాటినుండి గమనించినప్పుడు నిర్దిష్ట ప్రమాణంలో శక్తి వ్యయం చేసేందువల్లి అన్ని సంస్కృతులు, అన్ని సమాజాలు ఏకత్వం సంతరించు కొంటాయి. జూలియన్ స్టువార్డు (Julian Steward 1902-1972) సంస్కృతులకు చెందిన విభిన్న సమూహాలే విభిన్న మార్గాల్లో పరిణమిస్తూన్న దృష్ట్యా సాంస్కృతిక మరియు సామాజిక వైవిధ్యం ఉత్పన్న మౌతోందని అంటాడు. గార్డన్ చైల్డ్ (Gordon Childe, 1892-1957), మార్షల్ సాలిన్స్ (Marshal Sahlins) ఎల్మాన్ సర్వీస్ (Elman Service) నిర్దిష్ట సంస్కృతులు మరియు సమాజాలు విభిన్న మార్గాల్లో విభిన్న పరిసరాలకు అనువుగా సర్దుబాటు చేసుకోవడంవల్లా అదేతరుణంలో అన్ని సంస్కృతులు మరియు సమాజాలు ఒకేవిధమైన పురోగమించడం వల్లా సాంస్కృతిక మరియు సామాజిక వైవిధ్యం సంభవిస్తున్నదని అన్నారు.

లెవి స్ట్రాస్ (Lovie Strauss, 1908) అనే ఫ్రెంచి మానవ శాస్త్రజ్ఞుడు వివిధ సమాజాలను, సంస్కృతులను అధ్యయనం చేసి, సాంస్కృతిక, సామాజిక వైవిధ్యం ఏ విధంగా ఎందుకు సంభవిస్తున్నదో వివరించాడు. విభిన్న సంస్కృతులకు చెందిన ప్రజలు విభిన్న మార్గాలలో ఆలోచించి, విభిన్న మార్గాలలో వారి అనుభవాలను వర్గీకరించుకొనడం వల్ల సాంస్కృతిక, సామాజిక వైవిధ్యం సంభిస్తున్నదని అంటాడు. విభిన్న మార్గాల్లో ఆలోచించి, అనుభవాలను వర్గీకరించడమే గాకుండా, వర్గీకరణలను వారు తమ భాషలో ప్రదర్శిస్తారని కూడా ఆయన అంటాడు. అటువంటి వర్గీకరణలను అర్థాలు అధ్యయనం చేసినట్లయితే, ఏ విధంగా సాంస్కృతిక, సామాజిక వైవిధ్యం సంభవిస్తున్నదో తేటతెల్లమౌతుంది. లెవీ స్ట్రాస్ యీ విధమైన వివరణను సామాజిక మానవశాస్త్రంలో సంజ్ఞాన ప్రక్రియ (Cognitive Approach) అని పేర్కొన్నారు.

పరిణామవాద అధ్యయానాల వలెనే, ప్రకార్యకరణ అధ్యయనాలు, సాంస్కృతిక చరిత్ర అధ్యయనాలు మరియు సంజ్ఞాన అధ్యయనాలు, సామాజిక మరియు సాంస్కృతిక మార్పు, సంస్కృతి మరియు వ్యక్తిత్వంలకు చెందిన అధ్యయనాలు సామాజిక, సాంస్కృతిక మానవశాస్త్రంలో ప్రధాన భాగాలుగా నిలిచాయి. సంస్కృతి, చరిత్ర, భాష, ఆర్థికతత్వం, రాజకీయాలు, సంకేతాలు; మతం, బాంధ్యవ్యం, వివాహం, కుటుంబం, పురాణాలు, జానపదాలు, కళ, యుద్ధం, విద్య, వ్యక్తిత్వం మొదలైన అంశాలు సామాజిక, సాంస్కృతిక మానవ శాస్త్రంలో ఆసక్తి రేకెత్తించే ప్రత్యేక క్షేత్రాలయ్యాయి. అమెరికా, ఆఫ్రికా, ఆసియా మొదలైన నిర్దిష్టప్రాంతాలలో నివసించే మానవ సమూహాల సంస్కృతికి, సమాజానికి సంబంధించిన ప్రత్యేక అధ్యయన విభాగాలు కూడా సామాజిక, సాంస్కృతిక మానవ శాస్త్రంలో చేర్చబడ్డాయి. అనేక మానవ సమస్యల పరిష్కారానికి ఈ ప్రత్యేక విభాగాలన్నింటి నుండి సమాచారం వినియోగించడాన్ని అనుప్రయుక్త సామాజిక, లేదా సాంస్కృతిక మానవ శాస్త్రం అని పేర్కొన్నారు. సామాజిక, లేక సాంస్కృతిక మానవ శాస్త్రంలో ఇది ఒక విడిశాఖగా రూపొందింది. ఈ ప్రత్యేక విభాగాలన్నింటికీ దోహదం చేసేందుకుగాను, జార్జీపీటర్ మర్డాక్ (George Peter Murdock, B, 1897) అనే అమెరికాకు చెందిన సామాజిక మరియు సాంస్కృతిక మానవ శాస్త్రజ్ఞుడు, ఆయన శిష్యవర్గం, సన్నిహితులు కుటుంబం, బాంధవ్యం, బంధువు, స్థానిక సమూహాలు, వివాహం, బ్రతుకుతెరువు, కళ, యుద్ధం, మతం, రాజకీయాలు, సాంఘిక తరగతులు, పురాణం, జానపదం .మహిళల ప్రతిపత్తి, అనేక ఇతర అంశాలకు చెందిన

BRAOU

పేర్కొనదగిన విషయాలను సంకలించారు. ఇవి 863 సమాజాల నుండి సేకరించడం జరిగింది. ఈ విషయాలు పొందు పరచిన ఫైళ్లను మానవ సంబంధాల క్షేత్రాల ఫైళ్ల (HRAF) అంటారు. విశ్వవ్యాప్తంగా సామాజిక, సాంస్కృతిక మానవ శాస్త్రజ్ఞుల శాస్త్రీయ అవశ్యకతలకు తోడ్పడేందుకు ఈ ఫైళ్ళను వివరాల భాండాగారాలుగా (Data Bank) రూపొందించారు.

గత మూడు దశాబ్దాల కాలంలో సంస్కృతి చరిత్రంకు సంబంధించిన చరిత్ర పూర్వశాస్త్రం, మానవ భాషకు సంబంధించిన మానవ శాస్త్ర సంబంధ భాషాశాస్త్రం, సామాజిక, సాంస్కృతిక మానవ శాస్త్రంలో అంతర్భాగంగా వుంటూ ప్రత్యేకతలుగా తీసుకొన బడడం అధిక మౌతూవచ్చి, మానవ శాస్త్రంలో ఇవి ప్రముఖ విభాగాలయ్యాయి. ఇవి ప్రస్తుతం పురావస్తు మానవ శాస్త్రం, భాషామానవ శాస్త్రంగా వున్నాయి.

గత మూడు దశబ్దాలలో మరొక పరిణామం కూడా వచ్చింది. "సంస్కృతి" పై కేంద్రీకరిస్తూ అమెరికా తరహా కృషికి, "సమాజం" పై కేంద్రీకరిస్తూ బ్రిటిష్ తరహా కృషికి మధ్య, అంతరం వైదొలగి, అనేక మంది అమెరికాకు చెందిన మానవ శాస్త్రజ్ఞులు సాంస్కృతిక మానవ శాస్త్రం అనడానికి బదులుగా సామాజిక మానవశాస్త్రం అని వ్యవహరించడం ప్రారంభించారు. 1967 లో సామాజిక మానవశాస్త్రం స్థితిని పర్యవేక్షించిన శాస్త్రకారులతో కూడిన మానవశాస్త్ర పరిశీలక బృందం సామాజిక మరియు సాంస్కృతిక మానవ శాస్త్రం నడుమ రెండింటికీ వైవిధ్యాన్ని చూపబూనడం వృధా ప్రయాస మాత్రమే అని నిర్ణయానికి వచ్చింది. సామాజిక మానవ శాస్త్రం అంతరంగిక వ్యక్తిగత సంబంధాలు, సామాజిక సమూహాల అధ్యయనానికి పరిమితంకాగా, సాంస్కృతిక మానవ శాస్త్రం ఆచారం, సంప్రదాయం, విలువల అధ్యయనానికి సంబంధించినదని యీ బృందం ఉద్ఘాటించింది. ఆచారాలు విలువలు అంతరంగిక వ్యక్తిగత సంబంధాలతో ముడివడగా, సాంప్రదాయాలు, వ్యవస్థాయుత సామాజిక సమూహాల్లో చెలామణిలో వుంటాయి. అందుచేత, యీబృందం సామాజిక మరియు సాంస్కృతిక మానవశాస్త్రం ఒకటిగానే వుంటుందని అంటూ, దీనిని సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రంగా పేర్కొంది. (Smith and Fisher 1970-2021).

1970 దశకం నుండి అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోని, బ్రిటన్, కెనడా, న్యూజీలాండ్, ఆస్ట్రేలియాల్లోని, మానవ శాస్త్రవేత్తలు, బ్రిటిష్ కామన్ వెల్త్‌లో మాజీ మరియు ప్రస్తుత సభ్యులు సామాజిక -సాంస్కృతిక మానవ శాస్త్రం తమ ప్రత్యేక అధ్యయనాంశంగా చేపట్టారు. సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం అనేపదం సామాజిక మరియు సాంస్కృతిక మానవ శాస్త్రజ్ఞులు వర్ణించి, వివరించిన సామాజిక, సాంస్కృతిక వైచిత్రాలకు వర్తిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. అయినా సామాజిక మానవ శాస్త్రం, సాంస్కృతిక మానవ శాస్త్రం కొన్ని ప్రముఖ సారూప్యతలు కలిగివున్నప్పటికీ, వాటి మధ్య ప్రదాన తారతమ్యాలు సైతం వున్నాయనీ, వాటిని విడివిడిగానే పరిగణించాలనేవారు కూఢ కొద్దిమంది వున్నారు (Leach 1982 : 37). కాని గత దశాబ్దకాలంలో ఫ్రాన్సు, నెదర్లాండ్స్, స్కాండి నేవియన్ దేశాలతో బాటు అన్ని దేశాల్లోనూ సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రం అనే పదం శాస్త్రీయ ప్రాచుర్యాన్ని సంతరించుకొంది అయినా యింకా ఐరోపాఖండంలోని కొన్ని దేశాల్లో ఇప్పటికీ ఈ ప్రత్యేక అధ్యయనాన్ని 'నరవర్గశాస్త్రం' లేదా 'సమాజశాస్త్రం' అనే వ్యవహరిస్తున్నారు. భారత దేశంలో సామాజిక మానవశాస్త్రం వాడుక ప్రపంచంలో ఇతర ప్రాంతాల్లో వాడుకలో వున్న సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రాన్నే సూచిస్తుంది. (Sarana 1977 : 6-7). మానవతను సంస్కృతి, సమాజం పక్షంగా సాధ్యమైనంత సంపూర్ణ అవగాహన చేసుకొనేందుకు కృషిచేయడమే సామాజిక -సాంస్కృతిక మానవ శాస్త్రం యొక్క లక్ష్యం అన్ని ప్రాంతాల్లోను, అన్ని అభివృద్ధి స్థాయిల్లోను సంస్కృతులను, సమాజాలను ఇది అధ్యయనం చేస్తుంది. సమాజాలు ఆదిమ సంతతి గిరిజనులు కావచ్చు, పల్లీయ సమాజాలు కావచ్చు. పట్టణ పారిశ్రామికీకరణ సమాజాలు కావచ్చు. భవిష్యత్తులో మానవత్వం యొక్క సమాజం సంస్కృతి గురించి జోస్యం చెప్పేందుకు కూడా సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం కొంతమేరకు కృషిచేస్తుంది.

BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి

సంజ్ఞా ప్రక్రియ అంటే ఏమిటి ?

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

## 4.4. సామాజిక మానవ శాస్త్రం విధానాలు

### 4.4.1 శాస్త్రీయ విధానం

సామాజిక మరియు సాంస్కృతిక వైచిత్రాల అధ్యయనానికి సామాజిక సాంస్కృతిక మానవశాస్త్రం అనేక విధానాలు అవలంబిస్తుంది. ఆవిధానాలు ఏవంటే, శాస్త్రీయ విధానం, చారిత్రిక విధానం, తులనాత్మక విధానం, విషయ పరిశీలక విధానం, గణాంక విధానం, నరవర్గ వర్ణవిధానం, క్షేత్రకృషి, పరిశీలనాత్మక విధానం వంటి వివిధ పేర్లతో శాస్త్రీయ విధానం వ్యవహృతమౌతోంది.

వివరాల సేకరణ, పాత సిద్ధాంతాల పరిశీలన, కొత్త సిద్ధాంతాలు స్థిరీకరించడం వంటి శాస్త్రీయ విధానం మీద ఆధారపడటం సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం విశిష్టతగా పరిగణిస్తున్నారు. శాస్త్రీయ విధానంలో అనేక విస్తృత చర్యలున్నాయి. అవి : సమస్య ఎంపిక, క్షేత్రం ఎంపిక; పరికల్పన (Hypothesis) రూపొందించడం, క్షేత్రకృషి విశ్లేషణ, పరికల్పన వ్యాఖ్య, ఋజువు; సాధారణీకరణము.

i) శాస్త్రీయ విధానంలో ప్రథమ చర్య సమస్య ఎంపిక, క్షేత్రం ఎంపిక ఎంచుకున్న సమస్య మానవ సమాజాలలో సామాజిక ఏర్పాట్లు సూచించే సమాజ నిర్మితికి సంబంధించినది కావచ్చును. ఈ సందర్భంగా సామాజిక ఏర్పాట్లు వైవాహిక బంధాలు సాంసారిక సంబంధాలు, బంధుత్వ సరళులు, రాజకీయ సంబంధాలు కావచ్చును. ఎంచు కొన్న సమస్య ఆర్థిక తత్వానికి సంబంధించినది కావచ్చును. అప్పుడు పరిశోధకుడు విభిన్న సమాజాల్లోని ప్రజలు ఏమార్గాల్లో ఆహారం ఉత్పత్తి చేస్తున్నారో, నివాసం, పనిముట్లు, ఆయుధాలు వగైరా ఎలా పంపిణీ అవుతున్నదీ, వినియోగించుకొంటున్నదీ తెలుసుకోవాల్సి వుంటుంది. ఎంచుకున్న సమస్య మతసంబంధమైనది కావచ్చును. అలా అయితే, సకల మానవ సమాజాల్లోను విశ్వాసాలు అతీంద్రియాలు, అలౌకిక శక్తులు పరిశోధకుడు అధ్యయనం చేస్తాడు. ఎంపిక చేసుకొన్న సమస్య కళాసంబంధమైంది కావచ్చు. పరిశోధకుడు విభిన్న కళారూపాన్ని అధ్యయనం చేసి, సంస్కృతి, సమాజం యొక్క వివిధ అంశాలతో కళకు ఏ విధమైన సంబంధం వున్నదీ గ్రహిస్తాడు. పరిశోధనకు ఎంచుకున్న సమస్య జానపదాలకు, కల్పిత గాధలకు సంబంధించినది కావచ్చును.అప్పుడు సంకేతరూపాలు, జానపద కథల సందర్భోచిత భావాలు, పుక్కిటి పురాణాలు, పురాణగాధలు తెలుసుకొనేందుకు ప్రయతిుంచారు. మానవ సంస్కృతి యొక్క మౌలిక ప్రవృత్తిని లేక, నిర్మితిని కనుగొనడానికి పుక్కిటి పురాణాలు, జానపద గాథలు వినియోగించవచ్చును. సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రజ్ఞులలో మానవ సంస్కృతి యొక్క మౌలిక ప్రవృత్తిని లేక నిర్మితిని శోధించే వారిని నిర్మాణ శాస్త్రజ్ఞ (Structuralists) లంటారు. నిర్మాణ శాస్త్రజ్ఞులు సామాజిక నిర్మాణ శాస్త్రజ్ఞులని పొరబడరాదు. సామాజిక నిర్మాణ శాస్త్రజ్ఞులు సామాజిక ఏర్పాట్లను, వాటి పాలనా సూత్రాలను అధ్యయనం చేయడంలో ఆసక్తి చూపగా, నిర్మాణ శాస్త్రజ్ఞులు సంస్కృతియొక్క వివిధ అంశాల మధ్య మౌలికమైన సంబంధాలు అధ్యయనం చేయడంలో ఆసక్తి చూపుతారు. పరిశోధకుడు వాతావరణం, చట్టం, చట్టాల అమలు, రాజకీయాలు, శిశువుల పెంపకం,

యుద్ధం సామాజిక నియంత్రణ, సంస్థ నిర్వాహణ, ఆరోగ్య పరిపాలన, పట్టణ ప్రణాళికావిధానం, పారిశ్రామిక సంబంధాలు, కార్మిక వ్యవస్థ, సంస్కృతి సామాజిక పరిణామం, గ్రామీణాభివృద్ధి, గిరిజన సంక్షేమం మొదలైన సమస్యలను సైతం అధ్యయనానికి ఎంచుకోవచ్చును. సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం ఆసక్తి కనబరచే తరహాల సమస్యలకు అంతమే లేదు. విద్యార్థి చేపట్టిన ప్రత్యేకత మీద ఆధారపడి సమస్య ఎంపిక జరుగుతుంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

సామాజిక మరియు సాంస్కృతిక వైచిత్ర్యాల అధ్యయనానికి మానవశాస్త్రం ఉపయోగించే విధానాలేవి ?

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

ii) శాస్త్రీయ విధానంలో ద్వితీయ చర్య క్షేత్రం ఎంపిక, క్షేత్రం అంటే అర్థం పరిశోధనకు దృశ్య ప్రాంగణం అని. అధ్యయనానికి ఎంపిక చేసుకున్న సమస్యను బట్టి ఈ పరిశోధనా దృశ్య ప్రాంగణం వుంటుంది. ఎంపిక చేసుకొన్న సమస్య గిరిజన సమాజానికి, ఒక పల్లియ సమాజానికి, లేదా పారిశ్రామిక సమాజానికి చెందిన ఒక ప్రత్యేక అంశానికి సంబంధించింది కావచ్చును. పరిశోధనా దృశ్య ప్రాంగణం, లేక క్షేత్రం ఒక గిరిజన సమాజంలోనో, పల్లీయ సమాజంలోనో, పారిశ్రామిక సమాజంలోనో ఎంచుకోవాలి. ఈ పరిశోధనా క్షేత్రం గిరిజన, పల్లియ, లేదా పారిశ్రామిక సమాజంలో ఒకే ఒక వ్యక్తికో, ఒక చిన్న కుటుంబాల సముదాయానికో, ఒక గ్రామానికి, ఒక జిల్లాకు, ఇరుగు పొరుగుకు, ఒక నగరానికి, ఒక మతానికి, నగరంలో ఒక భాగానికి పట్టణప్రాంతాలకు, మొత్తం దేశానికి పరిమితం చేసుకోవచ్చును.

BRAOU

iii) మూడవ చర్య పరికల్పన ( Hypothesis) రూపొందించడం. ఒక పరికల్పన ఒక తరగతి వైచిత్రి గూర్చి పరీక్షించుకోవలసిన పథకం. వైచిత్రి యొక్క అతిసాధారణీయ తరగతి సిద్ధాంతాన్ని రుజువు చేయడం గాని, త్రోసి పుచ్చడంగాని జరగాలి. ఈ సమస్య ద్వారా మానవ శాస్త్రజ్ఞుడు చర్చనీయాంశంగా వున్న ఒక అంశంవైపు దృష్టి కేంద్రీకరిస్తాడు. ఉదాహరణకి సమస్య ఇలా వుండవచ్చు. కుటుంబ పరిణామాలకి, బాంధవ్య పరిణామాలకి మధ్య సంబంధం ఏమిటి ? ఆర్థిక తత్వంలో నూతన పంథాకి, సామాజిక పరిణామానికి మధ్య సంబంధం ఏమిటి ? ప్రజలు సమాజంలో వీరి ప్రతిపత్తిని పెంపొందించుకోవడానికి చేపట్టే విధానలేమిటి? భారతదేశంలో ఉమ్మడి కుటుంబవ్యవస్థ విచ్చిన్న మవుతున్నదా ? కూలీల పని అలవాట్లను మార్చడం వల్ల పారిశ్రామికోత్పత్తిలో పెరుగుదల సాధించవచ్చునా ? ఇటు వంటి సమస్యలను దృష్టిలో వుంచుకొని, పరికల్పన రూపొందించుకోవాలి. ఉదాహరణకి కుటుంబం మరియు బాంధవ్యం గురించిన సమస్యపై పరికల్పన ఇలా వుంటుంది.కుటుంబ నిర్మాణంలో మార్పులు బాంధవ్య వ్యవస్థలో మార్పులకి దారితీసాయి. క్షేత్రంలో ఋజువు చేయడానికి గాని, ఖండించడానికి గాని అనువుగా పరిల్పనలు వెలువరించాలి.

iv) శాస్త్రీయ విధానంలో నాల్గవచర్య క్షేత్ర కృషి. సమస్యకు పరికల్పనకు సంబంధించిన వివరాలు సేకరించాలి. క్షేత్రకృషి ద్వారా ఇలా చేయాలి. సంస్కృతిని, సమాజాన్ని అధ్యయనం చేయడానికి క్షేత్రకృషి ప్రత్యక్ష అనుభవంగా వుంటుంది. (Spradley and Mcurdy 1975 : 42). క్షేత్రకృషి ద్వారా సమస్యను గురించిన వివరాలను మనం సాధిస్తాం.

పంతొమ్మిదవ శతాబ్దంలో కొందరు మానవ శాస్త్రజ్ఞులు బాగా వున్న వారు క్షేత్రం సందర్శించి కొంతకాలం అక్కడేవుండి క్రైస్తవ మిషనరీలు, పరిపాలనాధికార్లు, యాత్రికులు, వర్తకులు ఇతరులు వ్రాతపూర్వకంగా

వెల్లడించిన వివరాలనే సేకరించారు. అప్పటికింకా క్షేత్రకృషి నిర్వహించేందుకు క్రమబద్ధమైన విధానం లేదు. అందువల్ల, పంతొమ్మిదవ శతాబ్దం చివరిలో ఇంగ్లాండులో ఎ.సి. హెూల్డన్, (A.C. Holdon) అమెరికాలో ఫ్రాంజ్ బోస్ (Franz Boas) భాగస్వామి పరిశీలన, వంశ వృక్షం, ముఖాముఖీ, నియమిత విధానాలు మరియు ప్రశ్నావళి, జనాభా లెక్కల సేకరణ, చిత్రపటాల తయారీ మొదలైన శాస్త్రీయ మెలకువలు పెంపొందించడానికి ప్రయత్నించారు.

అయినప్పటికీ, ఇరవయ్యవ శతాబ్దం తొలి చతుర్థాంకంలో మాత్రమే మాలినోస్కీ క్షేత్రకృషి సంప్రదాయాన్ని రూపొందించిన పిదప, మనవ శాస్త్రజ్ఞులు అటు తరువాత శాస్త్రీయ క్షేత్రకృషిలో కార్యకర్తలయ్యారు. 1920 ల నుండి క్షేత్రకృషిలో శిక్షణను పాఠ్యప్రణాళికలో పొందుపరిచారు. క్షేత్రకృషిలో విద్యార్థులకు శిక్షణ గడిపేందుకుగాను పట్టభద్రస్థాయి, పట్టభద్రానంతరస్థాయి కార్యక్రమాలు రూపొందివారు. క్షేత్రకృషి ఎలా సంసిద్ధమవ్వాలి, క్షేత్రంలో వివరాలెలా సేకరించాలి, విశ్లేషణ ఏవిధంగా జరగాలి, క్షేత్రవివరాలు ఎలా వ్యాఖ్యానించాలి.

మానవ శాస్త్రజ్ఞుని ప్రయోగశాలే ఒక క్షేత్ర కేంద్రం, ఒక వృక్ష శాస్త్రజ్ఞుడు గాని, ఒక జంతుశాస్త్రజ్ఞుడుగాని ఒక మొక్క నమూనాను, లేక ఒక జంతు నమూనాను ప్రయోగశాలకు తీసుకవచ్చి పరిశీలిస్తాడు. కాని మానవ శాస్త్రజ్ఞుడు తన నమూనాను, అంటే సముదాయాన్నో లేక సమాజాన్నో ప్రయోగశాలకు కొనిరాలేడు. అతడే ఆ సముదాయం వద్దకు, లేక సమాజంలోకి వెళ్ళి అధ్యయనం చేయాల్సి వుంటుంది. చెరువు గుర్రంవద్దకు రాకుంటే గుర్రమే చెరువు వద్దకి వెళ్లాలి. మానవ శాస్త్రజ్ఞుడు తన క్షేత్ర కేంద్రం సందర్శించి క్షేత్ర కృషి చేస్తాడు.

క్షేత్రాన్ని సందర్శించిన అనంతరం మానవ శాస్త్రజ్ఞుడు అనేక సాంకేతిక మెలకువలు పాటించి తద్వారా వివరాలు సేకరిస్తాడు. క్షేత్రంలో మెలకువలలో ఒకటి భాగస్వామి పరిశీలన క్షేత్ర కృషి సంప్రదాయాన్ని అనుసరించి, మానవ శాస్త్రజ్ఞుడు క్షేత్ర కేంద్రంలోనే వుంటూ, తానే క్షేత్ర కృషి చేయదలచుకొన్నాడో అక్కడి ప్రాంతీయ భాష నేర్చుకొని, భాగస్వామి పరిశీలన అనుసరించాలి. పరిశీలకుడు క్రియల భావాల్ని తాను స్వయంగా భాగస్వామి అయితే గాని సరిగ్గా అవగాహన చేసుకోలేడు. గనుక ఒక్క పరిశీలన మాత్రమే చాలు. అలాగే సరైన పరిశీలనా సామర్థ్యం లేకుండా ఆచరణలు, ఆచారాలు, సంప్రదాయాలు, ప్రజలు పాటించే విలువలకు సరైన అర్థం ద్యోతకం కాదు, కనుక ఒక్క భాగస్వామ్యం కూడా చాలదు. అందువల్ల, మానవ శాస్త్రజ్ఞుడు సమాజం, సంస్కృతులకు సంబంధించిన వాస్తవాలు తెలుసు కొనేందుకు క్షేత్ర దైనందిన జీవనంలో పాలు పంచుకొని, పరిశీలన చేయాలి.

BRAOU

భాగస్వామి పరిశీలనద్వారా వివరాలన్నీ సేకరించడం వీలు కాదు. క్షేత్ర కార్య కర్తకు గతంలోని సంఘటనలు తెలుసుకోవాల్సి రావచ్చు. భాగస్వామి పరిశీలనలో లభించిన సమాచారాన్ని తనిఖీ చేయాల్సి రావచ్చు. లేక ఒక ప్రత్యేక విషయం గురించిన వ్యక్తుల అభిప్రాయాలు తెలుసుకోవాలనిపించవచ్చు. వివిధ వయస్కులైన, వివిధ హెూదాలకు చెందిన స్త్రీ పురుషులు ఒకే విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయవచ్చు. క్షేత్రం కేంద్రంలో కొందరు సభ్యులకు మత విశ్వాసాల గురించి కొంతవరకు తెలిసివుండవచ్చు లేదా కొని కార్యకలాపాల వెనుకగల కారణం తెలిసివుండవచ్చు. క్షేత్ర కార్యకర్తకు కల్పితగాథలు, పురాణగాధలు, కధలు సేకరించాలనిపించవచ్చు. ఈ కోవలకు చెందిన సమాచారాన్నంతటినీ ముఖా ముఖీ ఇంటర్వ్యూల ద్వారా సేకరించ వచ్చును.

సమాచార పరిశీలనకు మరొక మెలకువ వంశవృక్షాల సేకరణ వంశవృక్షాల వల్ల క్షేత్ర కార్యకర్త కుటుంబ నిర్మాణం, కుటుంబాలు, ఇతర సమూహాల మధ్య వైవాహిక సంబంధాలు, బాంధవ్యాలకు సంబంధించిన సమాచారం సేకరించగలుగుతాడు.

విషయపరిశీలన సేకరణ, జీవితచరిత్రల సేకరణ ప్రత్యక్ష సమాచారాన్ని రాబట్టేందుకు ముఖ్యమైన క్షేత్రమెలకువలు, విస్తృతంగా ఇంటర్వ్యూలు జరిపి క్షేత్రకార్యకర్త వ్యక్తుల జీవితచరిత్రలు సేకరిస్తాడు. అధ్యయనం చేస్తున్న వ్యక్తి యొక్క జీవితకాలంలో సంభవించిన మార్పు వివరాలను జీవితచరిత్రలు అందజేస్తాయి. తాను

కనుగొన్న అంశాలు బేరీజు వేసేకొనేందుకు విషయపరిశీలనలు నిర్దిష్ట ఉదాహరణలుగా క్షేత్రకార్యకర్తకు దోహదం చేస్తాయి.

అభిప్రాయ సేకరణ, దృక్పథం పద్ధతిని వివరాల సేకరణ క్షేత్ర కృషిలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. సంస్కృతి, సమాజం గురించి ప్రజల అభిప్రాయాలన్ని సమాచారాన్ని ఎమిక్ వివరాలుగాను, సంస్కృతి, సమాజం గురించి మానవ శాస్త్రజ్ఞని దృక్పథాల సమాచారాన్ని ఎటిక్ వివరాలుగాను పరిగణిస్తారు. ఈ రెండు విధాలైన వివరాలు అధ్యయనాన్ని పరిపుష్టం చేస్తాయి.

క్షేత్రకృషిలో నమూనా సేకరణ మరొక ప్రధానమైన మెలుకువ. ప్రతిఒక్క వ్యక్తికి సంబంధించిన సమాచారం సేకరించడం దుర్లభమైనప్పుడు నమూనా సేకరణ అవసరమౌతుంది. కొద్ది సంఖ్యలోగల వ్యక్తుల, విస్తృత సమూహానికి ప్రాతినిద్యం వహించ గలరని సరైన నమూనావల్ల తేటతెల్లం కాగలదు. క్షేత్ర కేంద్రాల్లోని మొత్తం జనాభా నుండి ఇటువంటి నమూనాలు తీసుకోవచ్చు.

సమాచార సేకరణకు సాంకేతిక సాధన సంపత్తి ప్రధానమైనదిగా పరిగణించ వచ్చు. స్థబ్ద ఛాయాచిత్రాలు (Still Photography), చలనచిత్రాలు, టేప్‌రికార్డింగ్, రేడియోటేప్‌లు శాశ్వత రికార్డులుగా నిలుస్తాయి. క్షేత్ర కేంద్రంలో ప్రజలకు వాటిని ప్రదర్శించి చూపవచ్చును. ఈ మార్గంలో కొన్ని సంఘటనల గురించి సవివరమైన సమాచారాన్ని జాగ్రత్తగా రాబట్టవచ్చు.

v) శాస్త్రీయ విధానంలో ఐదవచర్య పరికల్పన యొక్క విశ్లేషణ, వ్యాఖ్య ఋజువు. మానవ శాస్త్రజ్ఞుడు వివరాలు సేకరించి క్షేత్రం విడిచి, తిరిగి వచ్చి సంవత్సరకాలం లేదా ఇంకా అధికసమయం వివరాల విశ్లేషణకు, వ్యాఖ్యానానికి వినియోగిస్తాడు. విన్యాసము (Configuration) లో కూడుకొనివున్న విభాగాలని ప్రత్యేయ విభజన ప్రక్రియ విశ్లేషణ అంటారు. ( Spradlly and Mc Curdy 1975 : 667) అధ్యయనం చేస్తున్న సమస్యపై సేకరించిన సంపూర్ణ సమాచారాన్ని వివరాలు అంటారు. క్షేత్రవివరాలను వర్గీకరించుకొని ఒక క్రమపద్ధతిలో పెట్టుకొంటారు. ఏ సమాచారం ముందుంచాలీ, ఏది తరువాతా ఏది తుదిలో వుంచాలీ అనే విషయం పరిశోధకుడి విచక్షణకు వదలివేయబడుతుంది. వివరాలను ఈ విధంగా పొందుపరచినట్లయితే, అది సంపూర్ణంగా అర్థవంత మౌతుంది. ఈ సంపూర్ణత్వమే విన్యాసం (Configuration). ఈ విన్యాసంలో ప్రతి భాగం సాధారణంగా శాస్త్రజ్ఞుడి రచనలో, లేక నివేదికలో ఒక్కొక్క అధ్యాయంగా వుంటుంది. ప్రతిభాగం సమస్యయొక్క ఒక్కో నిర్దిష్ట అంశాన్ని వివరిస్తుంది. నివేదిక పరిశీలించిన అనంతరం దాని సంపూర్ణ స్వరూపం విన్యాసంగా పరిగణించబడితే, ఒక్కొక్క అధ్యాయం చూసిన మీదట లభించినది విన్యాసంలో అంతరంగిక విభాగం అవుతుంది. శాస్త్రజ్ఞుడు సంపూర్ణత్వంలోని అంతరంగిక విభాగాలను విడివిడిగా చేసి ఒక అర్థవంతమైన పద్ధతిలో కూరుస్తాడన్నమాట. దీనినే విశ్లేషణ అంటారు.

విశ్లేషణ, వ్యాఖ్య ఒకేసారి జరుగుతాయి. వివరాలు విశ్లేషించే సమయంలో, పరికల్పన ఋజువు చేయటానికి శాస్త్రజ్ఞుడు వాస్తవాలు కనుక్కోవచ్చు. లేదా వాస్తవాలు పరికల్పనకు మద్దతు నివ్వకపోవచ్చు. నూతన-పరిణామం, ప్రకార్యకరణ, సామాజిక నిర్మాణం తీర్మాణంవంటి కొన్ని సిద్ధాంతాల ఆసరాతో వివరాలు వ్యాఖ్యానిస్తారు. వివరాల వ్యాఖ్యకు ప్రస్తుత సిద్ధాంతాలు సరిపోవని ఋజువైనప్పుడు, నూతన వ్యాఖ్యానాలు కల్పించవచ్చు. చివరిగా శాస్త్రజ్ఞుడు అనేక ప్రశ్నలకు జవాబులు సూచిస్తాడు : పరికల్పన దృవీకరింపబడిందా, లేక ఖండింపబడిందా? కనుగొన్నవి ఏమిటి? అధ్యయనంలోవున్న క్షేత్ర కేంద్రం నుండి ఏవేవి గ్రహించవచ్చును ?

vi ) సామాజిక - సాంస్కృతిక మానవశాస్త్రంలో శాస్త్రీయ విధానంయొక్క చివరిచర్య సాధారణీకరణం. పరికల్పన దృవీకరించబడితే, అప్పుడు శాస్త్రజ్ఞుడు పరికల్పనకు మద్దతుగా సమాజాల ఉదాహరణం కోసం అన్వేషిస్తాడు. ఇతర సమాజాల నుండి అందిన వాస్తవాలవల్ల పరికల్పనకు ఋజువు చేయగలిగితే, పరికల్పన యొక్క ప్రకటన, లేదా, ప్రతిపాదిత సిద్ధాంతం సాధారణీకరణ అవుతుంది. ఈ సాధారణీకరణను అన్ని సమాజాలకు అన్ని సంస్కృతులకు వర్తింపచేయడానికి గాను విభిన్న సంస్కృతుల్లో సమాజాల్లో మళ్ళీ

BRAOU

మళ్ళీ దీనిపై ప్రయోగాలు జరుపవచ్చు. సామాజిక - సాంస్కృతిక మానవ శాస్త్రం యొక్క దీర్ఘకాలిక లక్ష్యం ప్రతిచోటావున్న ప్రజల ప్రవర్తన వర్ణించేందుకు అర్థవంతమైన, శాస్త్రీయ సూత్రాలు రూపొందించడంలో శాస్త్రీయమైన వివరాల క్రోడీకరణ క్రమబద్ధమైన విశ్లేషణ. విస్తృతసంఖ్యలో వున్న సంస్కృతులు, సమాజాల వివరాల తులనాత్మక పరిశీలననుండి ఆవిర్భవించిన సాధారణీకరణ పై యీ సూత్రాలు ఆధారపడి వుండాలి. ఇటువంటి వివిధ సాధారణీకరణ, సూత్రాలు రూపొందించి శాస్త్రజ్ఞులు మొత్తం మానవత యొక్క సంస్కృతులకు, సమాజాలకు చెందిన సాధారణతలు, విశ్వజనీనతలు, ప్రత్యేకతలు తెలుసుకోవచ్చు.

### 4.4.2 చారిత్రక విధానం

మానవతయొక్క సంస్కృతి సమాజంలో సమూహాల సంస్థల చరిత్రల అవగతం చేసేకునేందుకుగాను సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్ర చరిత్రిక విధానం అవలంబిస్తుంది. చరిత్రగతాన్ని పరిశీలిస్తుంది. చారిత్రక విధానంలో మానవ శాస్త్రజ్ఞుడు సంస్థల, సమూహాల పుట్టుపూర్వోత్తరాలు. అభివృద్ధి కొన్ని సామాజిక, సాంస్కృతిక సమస్యలు, అధ్యయనం చేయగలుగుతాడు. సమకాలీన సమాజానికి చెందిన అనేక సాంఘిక సమస్యలు, ప్రక్రియలు గతంలో వేళ్ళూని ఉన్నాయి. ఒక ప్రత్యేక సమస్య ఎలా ఉత్పన్నమైందీ అదేవిధంగా పరిణమించినదీ చారిత్రక విధానం ద్వారా అవగతం చేసుకొవచ్చును. ఒకానొక సమూహం వేరానికెందువల్ల పాల్పడిందో తెలుసుకోవాలను కొంటే, ఆసమూహంయొక్క చారిత్రక నేపథ్యం తెలుసుకోవాల్సివస్తుంది. అలాగే, సతీసహగమనం ధర్మస్వరూపాలను చారిత్రక విధానంలోనే తెలుసుకో గలుగుతారు. ఒక ఆర్థిక వ్యవస్థ, ఒక సాంకేతిక వ్యవస్థ ఒక మత వ్యవస్థ ఒక రాజకీయ వ్యవస్థ, ఒక పౌరాణిక వ్యవస్థ, ఒక బాంధవ్య వ్యవస్థ, ఇతర వ్యవస్థలు ఒక సమాజంలో ఎలా సంభవించాయో, వాటి ప్రవృత్తి ఏమిటో తెలుసుకోవాలంటే యీ సంస్థలన్నింటి చరిత్ర పరిశోధించాల్సి వుంటుంది. ఈ విధంగా చారిత్రక విధానం సామాజిక - సాంస్కృతిక మానవశాస్త్రజ్ఞానికి కొన్ని సంస్థలు, సమూహాలు, వ్యవస్థలు, సమస్యలు, ప్రక్రియలు గురించి తెలుసుకొనడానికి దోహదం చేస్తుంది.

### 4.4.3 విషయ పరిశీలక విధానం

సామాజిక - సాంస్కృతిక మనవశాస్త్రం ఒక వ్యక్తి, ఒక సమూహం, ఒక తెగ, లేదా ఒక సమాజ జీవిత విధానాన్ని అందించడానికి గాను విషయపరిశీలన విధానాన్ని అవలంబిస్తుంది. విషయ పరిశీలన విధానం కేవలం ఒక్క అంశాన్ని మాత్రమే గాక, ఒక వ్యక్తి లేక సంస్థ, సముదాయం లేక సమాజం యొక్క అన్ని అంశాలను అధ్యయనం చేసేందుకు పరిశీలిస్తుంది. ఈ విధానం సాంకేతిక, ఆర్థిక, సాంఘిక, మత, రాజకీయ, తదితర అంశాలన్నింటికీ, మార్పుకు చెందిన అంశాలతో బాటుగా పరిశీలించి అధ్యయనానికి చేపట్టిన ఖండిక జీవనం యొక్క సంపూర్ణ చిత్రాన్ని అందిస్తుంది.

విషయ పరిశీలనకు సంబంధించిన వివరాల సేకరణకు గాను, క్షేత్రకృషి అవలంబిస్తారు. వివరాల సేకరణకు పరిశీలన ముఖాముఖీ ఇంటర్వ్యూలు, ప్రశ్నావళి, షెడ్యూలు, జీవిత చరిత్రల, వంశ వృక్షాల, ఆత్మకథల సేకరణ వంటి మెళుకువలను వినియోగించడం జరుగుతుంది. ఈ విధంగా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి, వ్యాఖ్యానించి, కొన్ని నిర్ణయాలకు రావచ్చును. హైదరాబాద్ సమీపంలో వున్న షామీర్‌పేట గ్రామాన్ని ఈ విధంగా అధ్యయనం చేసిన ఎస్. సి. దుబే (S.C. Dube) విషయపరిశీలన విధానం అవలంబించారు. షామీర్ పేట గ్రామంలో సంభవించిన అనేక మార్పులతో బాటుగా అక్కడి ఆర్థిక, సాంఘిక, రాజకీయ, మత జీవితాన్ని ఆయన చిత్రీకరించాడు. ఇలాంటి గ్రామ అధ్యయనాలు, నిర్దిష్ట సంస్థల సమూహాల, నిర్దిష్ట వ్యక్తులకు సంబంధించి అనేక మంది భారతీయ, విదేశీ మానవ శాస్త్రజ్ఞులు అందించిన అధ్యయనాలన్నీ ఈ వర్గం క్రిందికే వస్తాయి.

### 4.4.4 తులనాత్మక విధానం

సంస్కృతులు, సమాజాల విశ్వజనీన, సాధారణ, ప్రత్యేకరూపాలను, సామాజిక మరియు సాంస్కృతిక వ్యవస్థల ప్రక్రియల అంతరంగిక గమనశీలం తెలుసుకోవడానికి సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్ర తులనాత్మక విధానాన్ని అవలంబిస్తుంది.

BRAOU

సామాజిక - సాంస్కృతిక మానవ శాస్త్రం రెండు తరగతుల తులనాత్మకత వినియోగిస్తుంది. ఏకకాలీన తులనాత్మక విధానం, భిన్న కాలీన తులనాత్మక విధానం. ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రాంతంలో ఏకకాలీన తులనాత్మక విధానం ఒక నొక సమయంలో అనేక సంస్కృతుల, సమాజాల క్రమబద్ధ తులనాత్మక పరిశీలన అయితే భిన్న కాలీన తులనాత్మక విధానం భిన్న కాలాల్లో సంస్కృతి, సమాజం క్రమబద్ధ తులనాత్మక పరిశీలన విధానం. ఏకకాలీన తులనాత్మక పరిశీలన ననుసరించి ప్రస్తుతం, లేదా, యిటీవలి గతంలో ఒకానొక సమయంలో ప్రపంచం చుట్టూతా మానవ ప్రవర్తన యొక్క నియత ధర్మాలను తెలుసుకొనేందుకు ఉపకరిస్తుంది. భిన్నకాలీన తులనాత్మకతల వల్ల సంస్కృతులు, సమాజాల పరిణామం గురించి తెలుసుకోవడానికి వీలవుతుంది. (Hunter and Whitten 1976 : 15 ).

సామజిక - సాంస్కృతిక మానవశాస్త్రం పద్ధతులు, ప్రక్రియల అధ్యయనానికి తులనాత్మక విధానాన్ని వినియోగిస్తుంది. దీనికి అనుగుణంగా ఉపయోగపడుతున్న పద్ధతుల నవలంబించి మానవ ప్రవర్తనను అధ్యయనం చేపడుతుంది. సామాజిక పద్ధతి, సాంస్కృతిక పద్ధతి, మానసిక పద్ధతి వీటిలో ఒక్కొక్క పద్ధతిని మళ్ళీ అనేక ఉప-పద్ధతులుగా విభజించవచ్చును. ప్రతిఒక్క పద్ధతి యొక్క అంతరంగిక గమనశీలాన్ని (Dynamics), అన్ని పద్ధతుల అన్యోన్య చర్యల (Iterations) ను విశ్లేషించడం సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం ముఖ్యోద్దేశం: ప్రతి సంస్కృతి, సమాజంలోను, అన్ని సంస్కృతులు, సమాజాలలోను ఏకకాలీన, భిన్నకాలీన మార్గాలలో ప్రతిఒక్క పద్ధతిని సామాజిక -సాంస్కృతిక మానవశాస్త్రం అధ్యయనం చేసుంది. ఇటువంటి తులనాత్యకతలవల్ల ఒక్కొక్క పద్ధతి ఎలా రూపొందిందీ, ఒక సంస్కృతిలో, ఒక సమాజంలో, ఒక పద్ధతి అన్ని యితర పద్ధతులతో ఎలా సంబంధం కలిగివున్నదీ, మానవ సంస్కృతి అంతటిలోను ఎలా సంబంధం కలిగివున్నదీ తెలుసుకోవడానికి వీలవుతుంది. (Hunter and Whitten 1976 : 17)

ఇప్పటికే అందుబాటులో వున్న అనేక వనుల ద్వారా ఇటువంటి తులనాత్మకతలను రూపొందించేందుకు గాను వివరాలు సేకరించడం జరుగుతుంది. మానవ సంబంధాల ప్రాంత ఫైళ్ల వివరాల యొక్క ఒక వనరులను సంగ్రహపరుస్తాయి. లిఖిత కార్డుల చయనికలు, జిరాక్ తీసిన పేజీల రూపంలోవున్న యీ ఫైళ్ళు అనేక గ్రంథాలయాల్లో పొందుపరచబడుతవి. ఫైళ్ళ విస్తృత సూచిక పద్ధతిని వినియోగించుకొని పరిశోధకుడు అధ్యయనం చేసిన ఏ సంస్కృతి, మరియు సమాజంలోనైనా దాదాపు ప్రతి ఒక్క అంశానికి సంబంధించి నిర్దిష్ట సమాచారాన్ని కనుగొనవచ్చును. ఇదేవిధంగా, అన్ని తెలిసిన సంస్కృతుల, సమాజాల ప్రపంచవ్యాప్త సర్వేలు, లేక, నమూనాలు (Samples) కూడా మానవ శాస్త్రజ్ఞుని ప్రయోజనార్థం వివరాలకు సంబంధించిన మరో పెద్ద వనరును పొందు పరుస్తాయి.

BRAOU

#### 4.4.5 గణాంక విధానం

గత తరం నుండి సామాజిక - సాంస్కృతిక మానవశాస్త్రం గణాంక విధానాన్ని వినియోగించడం మొదలు పెట్టింది. 1945 ముందు ఇ బి టైలర్,ఫ్రాంజ్ బోస్ (E.B. Tylor and Franz Bose )ఇరువురూ వివాహ సంబంధిత వివరాలను కొన్నింటిని జాతిపై పరిసర ప్రభావానికి సంబంధించిన కొన్ని వివరాలను విశ్లేషించడానికి గణాంక సాంకేతిక మెళుకువలను అనుసరించింది. 1945 నుండి జి.పి. ముర్డోక్ (G.P. Murdock) బాంధవ్యం మౌలిక వివరాల విశ్లేషణకు గణాంక సాంకేతిక పద్ధతుల్ని అనుసరించాడు. ఎ. యల్. క్రోబర్ (A.L. Kroeber ), హెరాల్డ్ డ్రైవర్ (Herald Driver), ఇతరులు కూడా కాలిఫోర్నియాలో సాంస్కృతిక అంశాల సర్వేకి గణాంక విధానాన్ని అవలంబించారు. క్లాడి లెవి స్ట్రాస్ (Claude Levi-Strauss) సామాజిక-జనాభాశాస్త్ర (Socio Demographic) పరిశోధనలకు గణాంక పద్ధతుల వినియోగాన్ని సమర్థించారు. గత రెండు దశాబ్దాల కాలంలో సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రజ్ఞులు కంప్యూటర్ సాంకేతికజ్ఞతను తరచు వినియోగిస్తూ గణాంక విశ్లేషణకు పరిమాణాత్మక వివరాలను వాడేవారు. సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రంలో నూతన గణాంక విధానం ఒక ప్రధాన విధానమైంది. (Sarana 1977 : 37- 38, 42-43, Alland Jr. 1980 : 352-353)

సామాజిక - సాంస్కృతిక మానవశాస్త్రం విభిన్న తరహాల సామాజిక, సాంస్కృతిక వైచిత్రాల నడుమవున్న సంబంధాలను తెలుసుకోవడానికి, మరేయితర విధానంవల్ల వెలుగులోనికి రాని మానవ సంస్కృతి, మానవ సమాజ విశ్వజనీనతలు, సాధారణలు, ప్రత్యేకతలు పరిశీలించడానికి గణాంక విధానాన్ని వినియోగించారు. ఉదాహరణకి, ఫ్రాంజ్ కాన్సియన్ (Franz Cancian) మెక్సికోలోని జినాకాంటెకోలకు సంబంధించిన మత పరమైన వ్యవస్థను అధ్యయనం చేయడానికి యీ విధానాన్ని అనుసరించాడు. సామాన్య పరిశీలనల్లో జినాకాంటెకోలలో సాంఘిక వర్గాలు లేవని తేలింది. అయితే గణాంక విశ్లేషణ అనంతరం జినాకాంటెకోలలో సారూప్య మతస్థాయి కుటుంబాల వారినే వివాహం చేసుకొనడానికి యిచ్ఛగిస్తారని, పుత్ర సంతానానికి సాధారణంగా వారి తండ్రులస్థాయి మతపరమైన హోదా వస్తుందనీ విశదమైంది. (Plog Jolly and Bates 1976 : 227)

సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రంలో సాంస్కృతిక మరియు సామాజిక వైచిత్రాల విభిన్న తరహాల మధ్య విస్పష్టమైన సంబంధాన్ని ఎత్తి చూపడానికి తరుచు గణాంక విధానం ఉపకరిస్తుంది. ఉదాహరణకి, మానవ శాస్త్రజ్ఞుడు మత్తుమందుల వినియోగంలో ఆదాయం స్థాయి ఎలా ప్రభావం చూపిస్తుందో అధ్యయనం చేయవచ్చు. ఆదాయం స్థాయి ఎంత ఉన్నతమైతే, అంత అధికంగా మత్తుమందుల వినియోగం ఉంటుందని అతడు ఒక నిర్ణయానికి రావచ్చును. అయితే గణాంక పరంగా ఋజువైతేగాని యిలాంటి తొందర పాటు నిర్ణయాలకు అస్పష్ట ఆధారాలతో రావడం సరికాదు. గణాంక విధానం వల్ల, ఆదాయం స్థాయికి మత్తుమందుల వినియోగానికి మధ్య అన్యోన్య సంబంధం, లేక, సంబంధం చెప్పుకోదగ్గంతగా వున్నట్లు ఋజువు కావచ్చును.

సమాజాల ప్రజావర్గ స్థితిని (Demographic Conditions) అవగతం చేసుకోవడానికి, పుట్టుకల రేటు, మరణాల రేటు, వివాహ వయస్సు, సంతానోత్పత్తి రేటు తెలుసుకొనడానికి గణాంక విధానం అత్యంత ఆవశ్యకం. సామాజిక ప్రవృత్తుం అధ్యయనంలో ఇది కీలక పాత్ర వహిస్తోంది. ఈవిధంగా గణాంక విధానాలు విభిన్న తరహాల సామాజిక సాంస్కృతిక వైచిత్రాల నడుమ సంబంధాలను ఆవిష్కరించడానికి, ముమ్మరంగా ప్రతీప -సాంస్కృతిక తులనాత్మకతలు చేయడానికి, మానవ సమాజం యొక్క సైద్ధాంతిక సాధారణతలను పరీక్షించడానికి అత్యంత ఆవస్యకమైనదిగా వ్యవహరిస్తోంది. "అంకెలు అసత్యం చెప్పవు" కనుక సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రంలో పరిశోధనలకు గణాంక విధానం ఎంతో ప్రయోజకరంగా వుంటూన్నది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

తులనాత్మకవిధానం అంటే ఏమిటి ?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 4.5. సారాంశం

ఈ భాగంలో మనము సామాజిక మానవశాస్త్రం పుట్టుకను గురించి తెలుసుకొన్నాము. సంస్కృతి, సమాజం,మానవత అనే భావాలనే తొలి సామాజిక సాంస్కృతిక మానవ శాస్త్రజ్ఞులు తెలిపారు. నేడు సామాజిక సాంస్కృతిక, మానవశాస్త్రంగా గుర్తింపు పొందిన రంగంలో సంస్కృతి, సమాజం, మానవతల గురించి వ్రాసిన వారిని తొలి సామాజిక సాంస్కృతిక మానవ శాస్త్రజ్ఞులని పేర్కొనవచ్చును. ఆదిమ అంటే మొట్ట మొదటిదీ



B R A O U

లేక సంపూర్ణ వికాసం పొందనిది అని అర్థం. ఆదిమవాసుల సమాజాన్ని, సంస్కృతిని అధ్యయనం చేసే అమెరికాకు చెందిన మానవ శాస్త్రజ్ఞులు తమను తాము సాంస్కృతిక మానవ శాస్త్రజ్ఞులుగా అభివర్ణించుకోగా, ఆదిమవాసులు సమాజ, సంస్కృతుల్ని అధ్యయనం చేసే బ్రిటిష్ మానవ శాస్త్రజ్ఞులు తమను తాము సామాజిక మానవ శాస్త్రజ్ఞులుగా అభివర్ణించుకొనేవారు. అమెరికా మానవ శాస్త్రజ్ఞులు సంస్కృతి అనే పదాన్ని, బ్రిటిష్ మానవ శాస్త్రజ్ఞులు సమాజం అను పదాన్ని వ్యవహరిస్తూ, ఆదిమవాసుల సంస్కృతిని, సమాజాన్ని అవగతం చేసుకుంటూ వచ్చారు. 1970 దశాబ్దం నుండి అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోని, బ్రిటన్, కెనడా, న్యూజీలాండ్, ఆస్ట్రేలియాల్లోని మానవ శాస్త్రవేత్తలు, బ్రిటిష్ కామన్‌వెల్త్‌లో మాజీ మరియు ప్రస్తుతపు సభ్యులు సామాజిక సాంస్కృతిక మానవ శాస్త్రం తమ ప్రత్యేక అధ్యయనాంశంగా చేపట్టారు. సామాజిక మరియు సాంస్కృతిక వైచిత్ర్యాల అధ్యయనానికి సామాజిక సాంస్కృతిక మానవ శాస్త్రం అనేక విధానాలు అవలంబిస్తుంది. ఆ విధానాలు ఏవంటే శాస్త్రీయ విధానం, చారిత్రిక విధానం, తులనాత్మక విధానం, విషయ పరిశీలక విధానం, గణాంక విధానం.

## 4.6 పదకోశం

| | |
|---|---|
| 1. విశ్లేషణ (Analysis) | విన్యాసంలో అంతర్గత భాగాలను విడదీసే ప్రక్రియ. |
| 2. ప్రయోగాధార పద్ధతి (Empirical) | సరైన ఋజువు లేక అనుభవాలపై ఆధారపడినది. |
| 3. క్షేత్రకృషి (Field Work) | ఒక సంస్కృతి మరియు సమాజం అధ్యయనానికి ప్రత్యక్ష అనుభవం, మానవ శాస్త్రజ్ఞులు అక్కడి సాంస్కృతిక సామాజిక జీవనం పరిశోధించి, చిత్రించడానికి అవసరమైన కార్యక్రమాలన్నింటిలోను ఉత్తమమైనది. |
| 4. వంశవృక్షం (Genealogy) | ఒక వ్యక్తి యొక్క లేదా బంధు సమూహం యొక్క వార్త సత్య వివరాలు లేదా రికార్డు. |
| 5. మానవ సంబంధాల క్షేత్రీయ ఫైళ్లు (Human Relations Area Files, HRAF) | ప్రపంచంలోని వివిధ సంస్కృతులు, సమాజాల సమాచారం వున్న ఫైళ్లు |
| 6. ఆగమన విధానం (Inductive method) | పటిష్ఠ వివరాల పరిశీలన నుంచి మరింత నిగూఢ సాధారణ తలకు హేతు వివరణ లేదా పరిశోధనా క్రియ. ఈ విధానం అనుమితాంశ విధానానికి భిన్నమైనది. అనుమితాంశ విధానం అంటే సాధారణ సిద్ధాంతం, లేదా, సూత్రాల నుంచి మరింత పటిష్ఠ ఫలితాలకు, లేదా తుది నిర్ణయాలకు హేతు వివరణ లేదా పరిశోధనా క్రియ. |
| 7. భాగస్వామ్య పరిశీలన (Participant Observation) | మానవత యొక్క సంస్కృతి, సమాజంపై వివరాల సేకరణ ఒకసాంకేతిక పద్ధతిగా మరొక సమాజం కార్య కలాపాల్లో పాలుపంచుకొని పరిశీలించడం. |
| 8. సామాజిక, సాంస్కృతిక మానవశాస్త్రం (Social Cultural Anthropology) | విభిన్న సంస్కృతులు మరియు సమాజాల మధ్య వున్న సంబంధాలు, వాటిలో జీవన విధానం వాటియొక్క వ్యవస్థ లుగా వున్న వివాహం, బాంధవ్యం, ఆర్థిక తత్వం, మతం, రాజకీయాలు, సామాజిక నియంత్రణ, చట్టంద్వారాను, |

B R A O U

వాటి సమూహాలైన కుటుంబం, గోత్రం, యితర బాంధవ్య సమూహాలు, ఆర్థిక సమూహాలు, మత సమూహాలు రాజకీయ సమూహాలు, తదితరాల ద్వారాను అధ్యయనం చేసే నూతన శాస్త్ర విభాగం.

## 4.7 చదవ దగిన గ్రంథాలు


1. Beattie, Joh H.M. (1964) — Other cultures; Aims, Methods and Scope of Social Anthropology, London; Cohen & West.
2. Evans - Prtchand E.E. 1962 — Essay in Social Anthropology
   1964 — Social Anthropology.London; Cohen & West.
3. Firth. R. 1951 — British Social Anthropology American Anthropologist.pp, 477 - 489.
4. Frazer, J. 1908 — The Scope of Social Anthropology, London; The Mackmillan & Company.
5. Hoebel, E. A. , 1949 — Man in the primitive World, New york; Mc Graw-Hill Book Company.
6. Hoebel, E. A. & Frost, E. L. 1976 — Cultural & Social Anthropology, New youk; Mc Graw Hill Book Company.
7. Hoebel, E. A. & Weaver. T 1979 — Anthropology & The Human Experience New york, Mc Graw Hill Book Company.
8. Kluck hohn C. (1949) — Mirror for Man; Anthropology and Modern Man, Mc Graw Hill Book Company.
9. Kottah, C. P. 1979 — Cultural Anthropology (Second Edition) New york; Random House Publications.
10. Lowie, P. H. 1939 — History of Ethnological Theory, New york; Holt, Rinchant & Winston.
11. Malinowski, B (1926) — Social Anthropology - Encyclopaedia Britaunica 13th edition, London; The Macmillan Company.
12. Mead, M. (1963) — The Teaching of Anthropology American Anthropology Association Memoir, 94 pp 595-6.7.
13. Murdock G.P. 1951 — British Social Anthropology American Anthropologist.LIII pp 465 - 475.
    1954 — Sociology and Anthropology in Joh Gillen (ed) for a Science of Social Man.
14. Nadel S. F. (1951) — Foundations of Social Anthropology. Vol. 1, London; Cohen & West.
15. Nanda S. (1980) — Cultural Anthropology
16. Olien, M. D. 1978 — The Human Myth; An introduction to Anthropology.
17. Piddington, R. 1952 — An introduction to Social Anthropology.
18. Sarana G. 1977 — Introducing Anthropology


B R A O U

## 4.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. **ఈ క్రింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయండి.**

1. విక్టోరియా శకంలో సామాజిక సాంస్కృతిక మానవశాస్త్రవికాసాన్ని వివరించండి.
2. ఇరవయ్యవ శతాబ్దంలో సామాజిక సాంస్కృతిక మానవశాస్త్రం వికాసాన్ని వివరించండి.

II. **ఈకింది ప్రశ్నకు 15 పంక్తులలో జవాబు రాయండి**

1. శాస్త్రీయ విధానానికి, చారిత్రానుశీలన విధానానికి మధ్య తేడాలేమిటి.

BRAOU

# భాగం - 5 : సామాజిక మానవ శాస్త్రం : స్వభావము, పరిధి - ఇతర సామాజిక శాస్త్రాలతో దీనికి గల సంబంధం

విషయక్రమం


5.0 లక్ష్యాలు, ఉద్దేశ్యాలు
5.1 పరిచయం
5.2 సామాజిక - సాంస్కృతిక మానవ శాస్త్రం యొక్క పరిధి
  5.2.1 పరిమిత పరిధి
  5.2.2 పరిమిత మరియు విశ్వజనీన పరిధి
  5.2.3 విశ్వజనీన పరిధి
5.3 సాంస్కృతిక మానవ శాస్త్రం యొక్క స్వభావము
  5.3.1 దీని ప్రత్యేకాధ్యయనాలు సుబోధకం చేసిన స్వభావం.
  5.3.2 దీని పరిశీలిసలో మొత్తం వస్తువు సుబోధకం చేసిన స్వభావం
5.4 ఇతర సామాజిక శాస్త్రాలలో దీనికి గల సంబంధం
  5.4.1 సామాజిక - సాంస్కృతిక మానవ శాస్త్రం, సమాజశాస్త్రం
  5.4.2 సామాజిక - సాంస్కృతిక మానవ శాస్త్రం, మనోవిజ్ఞానశాస్త్రం
  5.4.3 సామాజిక - సాంస్కృతిక మానవ శాస్త్రం, చరిత్ర
  5.4.4 సామాజిక - సాంస్కృతిక మానవ శాస్త్రం, ఆర్థిక శాస్త్రం, రాజనీతి శాస్త్రం.
5.5. సారాంశం
5.6 పదకోశం
5.7 చదవదగిన పుస్తకములు
5.8 నమూనా పరీక్షా ప్రశ్నలు


## 5.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

సామాజిక మానవ శాస్త్రం పరిధిని, స్వభావాన్ని, పరిచయం చేసి, ఇతర సమాజశాస్త్రాలతో దీనికి గల సంబంధాన్ని పరిచయం చేయడం ఈ భాగం ముఖ్యోద్దేశం.

ఈ భాగం చదివిన తరువాత మీరు

1. సామాజిక - సాంస్కృతిక మానవశాస్త్రం తనకు గల పరిమిత పరిధి, విశ్వాంతర పరిధిగా ఎలా మార్చుకున్నది వివరించగలరు.

2. సామాజిక - సాంస్కృతిక మానవ శాస్త్రం తన వివిధ అంశాల, క్షేత్ర ప్రత్యేక అధ్యయనాలతో, విశ్వజనీనతలు, సాధారణతలు, ప్రత్యేకతలు సాధించేందుకు కొన్ని మౌలిక ప్రశ్నలకు ఏవిధంగా సమాధానాలను సూచిస్తుందో చూపగలరు.

3. ఈ శాస్త్రం యొక్క కొన్ని ప్రత్యేక అధ్యయనాలు మానవ స్వభావ అధ్యయనాలను, కొన్ని చారిత్రక అధ్యయనాలకు కొన్ని సామాజిక శాస్త్రాలకు పరిగణింపదగినవైనా, ఈ సామాజిక సాంస్కృతిక మానవశాస్త్రం మొత్తం మీద ఒక సామాజిక శాస్త్రాధ్యయనంగా ఎలా రూపొందిందో చూపగలరు.



B R A O U

4. ఏఏ సామాజిక శాస్త్రాలు దీనికి అత్యంత సన్నిహితమైన అనుబంధశాస్త్రాలో, ఇతర సామాజిక శాస్త్రాలతో దీనికి ఏ విధమైన సంబంధాలు వున్నవో చూపగలరు.

## 5.1 పరిచయం

ఇంతక్రితం మనం సామాజిక మానవ శాస్త్రం యొక్క పుట్టుక, అభివృద్ధి, విధానాలను గురించి తెలుసుకున్నాం. సమాజాన్ని అధ్యయనం చేయడానికి సామాజిక సాంస్కృతిక మానవశాస్త్రంలో ఉపకరించిన వివిధ విధానాలను తెలుసుకున్నాం. ఈ భాగంలో సామాజిక మానవశాస్త్రం యొక్క పరిధిని, స్వభావాన్ని, ఇతర సమాజశాస్త్రాలతో దీనికి గల సంబంధాన్ని గురించి తెలుసుకుందాం.

## 5.2 సామాజిక మానవశాస్త్ర పరిధి

### 5.2.1 పరిమిత పరిధి

తమను తాము సామాజిక మానవ శాస్త్రజ్ఞులుగా పిలుచుకొన్న , తొలి బ్రిటిష్ మానవశాస్త్రజ్ఞులు సామాజిక మానవ శాస్త్ర పరిధి పరిమితమైనదని వక్కాణించారు. ఇదే అభిప్రాయాన్ని ఉగ్గడిస్తూ 1908 లో సర్ జేమ్స్ ఫ్రేజర్, సామాజిక మానవ శాస్త్రం అనాది మానవ సమాజాల శాస్త్రీయాధ్యాయనికి మటుకే పరిమితమైనదిగా అభివర్ణించాడు. (Frazer 1908 :4) సుమారు 15 సంవత్సరాల తరువాత రాడ్ క్లిఫ్ బ్రౌన్ (Rad Cliffe-Brown) గాని, బ్రోనిస్లా మాలినోస్కి (Bronislaw Malinowski ) గాని సర్ జేమ్స్ ఫ్రేజర్ అభి ప్రాయాన్ని ఖండించలేదు. ఆదిమ గిరిజన తెగల్ని ఇక క్రమపద్ధతిలో పరిశోధించడానికి సామాజిక మానవ శాస్త్రం కట్టుబడిందన్నారు వారు. (Rad cliffe-Brown 1923 : 45 ; Malinowski 1926 : 112).

### 5.2.2 పరిమిత మరియు విశ్వజనీన పరిధి

1940 దశాబ్దంనుండి సామాజిక మానవ శాస్త్ర పాఠ్యాంశాలపై బ్రిటిష్ మానవ శాస్త్రజ్ఞుల అభిప్రాయాలవల్ల సామాజిక మానవశాస్త్రాన్ని కొందరు పరిమిత పరిధిగల అధ్యయనంగాను, మరికొందరు విశ్వజనీన పరిధిగల అధ్యయనంగాను ఎలా పరిగణించారో తెలుస్తుంది. సామాజిక మానవశాస్త్రం పరిధి విశ్వజనీనమైనదిగా అభివర్ణించిన వారంతా, సామాజిక మానవశాస్త్రం యీ భూగోళంలో కొన్ని ప్రాంతాలకు చెందిన వివిధ ఆదిమ సమాజాలతో బాటుగా, ప్రపంచంలో వివిధ ప్రాంతాల ప్రస్తుత సమాజాలు, పట్టణ సమాజాలు అధ్యయనం చేయడం ప్రారంభించింది కనుక, దీని అధ్యయనాంశం ఒక్క కోవకు చెందిన సమాజానికి మాత్రమే పరిమితం గాక, అన్ని ప్రాంతాలలోని అన్నిరకాల సమాజాలకు సంబంధించిందిగా వుంటున్నదనీ, ఇందువల్ల దీని పరిధి మానవత మాదిరిగా విస్తృతమై, విశ్వజనీనమైనదనీ వివరించారు. ఇందువల్ల సుమారు రెండు దశాబ్దాలపూర్వం ఫ్రెజర్, రాడ్ క్లిఫ్ బ్రౌన్, మలినోస్కి నిర్వచనాలు 1944 నాటికల్లా సామాజిక మానవశాస్త్రం విశ్వజనీన పరిధిని వివరించే ప్రతిపత్తిని కోల్పోయాయి. రాడ్ క్లిఫ్ బ్రౌన్ స్వయంగా తన నిర్వచనాన్ని పునః పరిశీలించుకొని 1944 లో, సామాజిక మానవ శాస్త్రం అన్నికాలాల్లో, అన్ని ప్రాంతాలకూ చెందిన సమాజాల వివిధస్థాయిల్లో వికాసాన్ని అధ్యయనం చేస్తుందని వివరించాడు. (Radddiffe Brown 1944:257 - 260) మాలినోస్కి, ఇవాన్స్ ప్రిచ్చార్డ్ (Evans Pritchard), ఇతరులు కూడా సామాజిక మానవశాస్త్రం విశ్వజనీన పరిధి గురించి ఇదే విధమైన అభి ప్రాయాన్ని వ్యక్తంచేశారు. (Murdock 1951 : 465-472; Firth 1951; 475-89; Evans Pritchard 1964 : 5 ). ఈ ప్రముఖ సామాజిక మానవ శాస్త్రజ్ఞుల అభిప్రాయాలు ఇలా అభివ్యక్తమైనా కూడా, ఎస్. ఎఫ్ నాడెల్, రాల్ఫ్ విడ్డింగ్టన్ వంటి పేరు ప్రఖ్యాతులున్న సామాజిక మానవ శాస్త్రజ్ఞులు 1950 దశాబ్దం తొలి సంవత్సరాలలో కూడా సామాజిక మానవశాస్త్రం పరిధి ఆదిమ సమాజాల అధ్యనానికి పరిమితమై వున్నదని

ఉగ్గడించారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లోని ఆదిమ గిరిజన తెగల అధ్యయనానికి మాత్రమే ముఖ్యంగా సమాజ మానవశాస్త్రం అంకితమై వుందని వారి విశ్వాసం (Nadel 1951 : 2-7, piddington 1952:2). బ్రిటిష్ సామాజిక మానవ శాస్త్రజ్ఞులలో ఈ విధంగా 1940 నుండి 1955 వరకు యీ మధ్య కాలంలో కొందరి దృష్టిలో సామాజిక మానవశాస్త్రం పరిధి పరిమితమై వుండగా, దీని పరిధి విశ్వజనీనమైనదని మరికొందరి దృక్పథం. అందువల్ల 1955 సంవత్సరాంతం వరకూ సామాజిక మానవశాస్త్రం యొక్క పరిధి పరిమితం- మరియు- విశ్వజనీనంగా వుంది.

సామాజిక మానవశాస్త్రం పరిధి పరిమితస్థాయి నుండి పరిమితం –మరియు- విశ్వజనీన శీలానికి పరిణతి చెందుతూ, దీని లక్ష్యం సైతం, ఆదిమప్రజల ప్రవర్తనకు సంబంధించిన సాధారణతలను పరిశోధించడం నుండి ఆదిమప్రజల ప్రవర్తనను క్రమబద్ధంచేసే శాసనాల పరిశోధనకో లేదా, మొత్తం మానవ సమాజం యొక్క ప్రవర్తనను క్రమబద్ధంచేసే శాసనాల పరిశోధనాలకో మళ్ళింది. 1940 దశాబ్దానికి ముందు, సామాజిక మానవశాస్త్రం యొక్క లక్ష్యం ఆదిమ సంస్కృతులు, సమాజాలలో భిన్నత్వం ఉత్పన్నం కావడానికి కారణభూతమైన శాసనాల పరిశోధన అని ఉద్ఘాటిస్తూ వచ్చారు. కాని 1940 దశాబ్దం తరువాత, కొందరు సామాజిక మానవశాస్త్రం లక్ష్యం ఆదిమ సమాజాల నిర్మితి వ్యవస్థ ప్రకారం (Function) తెలనాత్మకంగా వర్ణించి, సారూప్యతలను, తారతమ్యాలను తెలుసుకొని, దాని ప్రాతిపదికపై సాధారణతలను సాధించి ఆదిమప్రజల ప్రవర్తన క్రమబద్ధం చేసేటటువంటి కొన్ని న్యాయసూత్రాలను కనుగొనడం అని అభిప్రాయపడ్డారు. ఐతే, మరికొందరు సామాజిక మానవ శాస్త్రం లక్ష్యం అన్ని కోవలకు చెందిన సమాజాల నిర్మితి, వ్యవస్థ ప్రకారం బేరీజు వేసి, నిర్మితిని, వ్యవస్థకు, ప్రకార్యానికి సంబంధించిన సారూప్యతలను, తారతమ్యాలను గుర్తించి, ఆ ప్రాతిపదికపై సాధారణతలను సాధించి మొత్తం మానవ సమాజంయొక్క ప్రవర్తనను క్రమబద్ధం చేసే కొన్ని న్యాయసూత్రాలను వివరించడం అని వాదించారు.

తొలి బ్రిటిష్ సామాజిక మానవ శాస్త్రజ్ఞుల వలెనే, తొలి అమెరికన్ సాంస్కృతిక మానవ శాస్త్రజ్ఞులు కూడా సాంస్కృతిక మానవశాస్రం పరిధికూడా ఆదిమవాసుల సంస్కృతుల, సమాజాల అధ్యయనానికి పరిమితమైనదని అభివర్ణించారు. 1900 నుండి 1915 వరకు యీ మధ్యకాలంలో ఫ్రాంజ్‌బోస్ (Franz Boas) ఆల్ఫ్రెడ్ క్రోయిబర్ (Alfred Kroeber), ఎడ్వర్డ్ సెపిర్ (Edward Sapir) సాంస్కృతిక మానవశాస్త్రం పరిధి ఆదిమ సంస్కృతుల అధ్యయనానికి మాత్రమే పరిమితమని ఉద్ఘాటించారు. (Radcliffe Brown 1923 : 127-131).

1937 నుండి కొందరు అమెరికన్ సాంస్కృతిక మానవశాస్త్రజ్ఞులు సాంస్కృతిక మానవశాస్త్రం పరిధి పరిమితమైనదని నిర్వచించగా, మరికొందరు ఇది విస్తృతమనీ, లేదా విశ్వజనీనమైనదనీ వాదిస్తూ వచ్చారు. రాబర్ట్‌లోయీ, (Robert Lowie), క్లైడ్ క్లక్‌హోన్ (Clyde Kluckhon), మరి అనేకమంది సాంస్కృతిక మనవశాస్త్ర పరిధులు మానవ సంస్కృతి పరిధులతో ఏకీభవిస్తాయని బివర్ణించారు. అంటే అందులో భావం సాంస్కృతిక మానవశాస్త్రం అన్ని కాలాల్లోను, అన్ని ప్రాంతాలలోను మానవ సంస్కృతుల యొక్క విభిన్న స్థాయిలలోని వికాసాన్ని అధ్యయనం చేస్తుంది అని (Lowie 1937: 3; Kluckhon 1949 : 3-7) అయినప్పటికీ, సాంస్కృతిక మానవశాస్త్రం పరిధి ఆదిమ సమాజాల అధ్యయనానికి మాత్రమే చాలా వరకు నిబద్ధమై పరిమితంగా వుంటుందని పరిగణించేవారింకా వున్నారు. (Hoebel 1949 : 3-10). ఈ విధంగా, 130 దశాబ్దానికి, 1950 దశాబ్దానికి నడుమ సాంస్కృతిక మానవశాస్త్రం పాశ్చాత్యంపై అమెరికన్ మానవ శాస్త్రజ్ఞుల అభిప్రాయాలు పూర్వపు ఐదు దశాబ్దాల కాలంలో సాంస్కృతిక మానవశాస్త్రం పరిధి పరిమిత శీలం నుంచి విశ్వజనీన శీలానికి పరిణతిని సూచిస్తాయి. ఈ పరిణామం బ్రిటిష్ సామాజిక మానవశాస్త్రజ్ఞుల తీరుగానే వున్నది.

బ్రిటిష్ సామాజిక మానవశాస్త్రం మాదిరిగానే అమెరికా సాంస్కృతిక మానవ శాస్త్రం కూడా దీని పరిధి పరిమితశీలం నుండి మిశ్రిత శీలానికి మళ్ళినందున లక్ష్యానికి సంబంధించిన దీని దృక్పథాన్ని మార్పు చేసుకుంది. 1930 దశాబ్దానికి ముందు, సాంస్కృతిక మానవశాస్త్రం ఆదిమ సంస్కృతులను పద్ధతులు వ్యవస్థలు, ప్రకార్యాల



BRAOU

వర్ణన, తులనాత్మక పరిశీలన చేసి, ఆదిమ సంస్కృతుల మధ్య సారూప్యతలను, తారతమ్యాలను గురించి, ఆ ప్రాతిపదికపై ఆదిమ సంస్కృతుల ప్రవర్తనను పాలించే సాధారణతలను సాధించడం లక్ష్యంగా పెట్టుకొంది. 1937 తరువాత, సాంస్కృతిక మానవ శాస్త్రం యొక్క పరిమిత లక్ష్యంతో కొద్ది మంది అమెరికన్ మానవ శాస్త్రజ్ఞులు ఏకీభవించగా, వారిలో హెచ్చుమంది సాంస్కృతిక మానవశాస్త్రం యొక్క లక్ష్యం అన్ని మానవ సంస్కృతుల పద్ధతులను, వ్యవస్థలను, ప్రకార్యాలను వర్ణించి, బేరీజు వేసి, అన్ని సంస్కృతుల నడుమ సారూప్యతలను, తారతమ్యాలను అవగాహన చేసుకొని, ఆ ప్రాతిపదికపై సాధారణతలను సాధించి, మొత్తం మానవత యొక్క ప్రవర్తనను క్రమబద్ధం చేసే కొన్ని న్యాయ సూత్రాలను వివరించడమని పేర్కొన్నారు. (Nanda 1980 : 5)

పై చర్చ మూలంగా, 1940 దశాబ్దానికి ముందు, సామాజిక మానవ శాస్త్రం, సాంస్కృతి మానవశాస్త్రం రెండూ ఆదిమ సమాజాలను అధ్యయనం చేస్తాయని రూఢి అయింది. ఇందుచేత, సామాజిక మానవశాస్త్రానికి, సాంస్కృతిక మానవశాస్త్రానికీ కూడా పరిధి విస్తృతమైంది కాదు. కాని, 1940 దశాబ్దం అనంతరం, సామాజిక మానవశాస్త్రం, సాంస్కృతిక మానవ శాస్త్రం ఆదిమ సమూహాల అధ్యయనం నుంచి అన్నితరహాల సమాజాల అధ్యయనానికి తమ పరిధిని విస్తృతం చేసుకున్నాయి.

ఇక్కడ మరో విషయం గురించి నొక్కి చెప్పాలి. సమాజంయొక్క నిర్మితి, వ్యవస్థ, ప్రకార్యంపై కేంద్రీకరించి, మానవ ప్రవర్తనను పాలించే న్యాయసూత్రాలను కనుగొనడం సామాజిక మానవశాస్త్రం లక్ష్యమనీ, సంస్కృతి పద్ధతి, విధానం, ప్రకార్యంపై కేంద్రీకరించి, మానవ ప్రవర్తనను పాలించే న్యాయసూత్రాలను కనుగొనడం సాంస్కృతిక మానవ శాస్త్రం లక్ష్యమనీ బ్రిటిష్ అమెరికన్ మానవశాస్త్రజ్ఞులు ఉద్ఘాటించినా, వారు ఎప్పుడూ వారి వారి అభిప్రాయాలకు నిబద్ధులై వుండిపోలేదు. సామాజిక మానవ శాస్త్రజ్ఞులు "సాంస్కృతిక లేదా, సామాజిక జీవనాన్ని" అధ్యయనం చేయగా, సాంస్కృతిక మానవశాస్త్రం సమాజం యొక్క నిర్మితి, వ్యవస్థ ప్రకార్యములకు సంబంధించి కృషి చేసింది. (Srinivas 1960 : xix, Beattre 1964 : 16-17)

### 5.2.3 విశ్వజనీన పరిధి

బ్రిటిష్ సామాజిక మానవశాస్త్రం అమెరికన్ సాంస్కృతిక మానవశాస్త్రం 1960 దశాబ్దంలో ప్రవేశిస్తుండగా, మరింత సన్నిహితమై, సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రం పేరిట ఒకే పరిశోధనా రంగంగా ఏకీకృతమైనవి. అదే తరుణంలో మానవశాస్త్రజ్ఞులు ఆదిమ గిరిజన జాతుల అధ్యయనం నుండి దృష్టి మళ్లించి, సంక్లిష్ట సమాజాల పరిశీలన పట్ల ఆసక్తి చూపనారంభించారు. వారు ఆర్థిక, విద్యావిషయక, రోగవిజ్ఞాన, న్యాయ సంబంధ, రాజనీతి, వైద్య, మనోవిజ్ఞాన, అనుప్రయుక్త, పట్టణపరిసర వంటి మానవశాస్త్ర అధ్యయన క్షేత్రాలపై పరిశోధన ముమ్మరం చేశారు. అంతే గాక, ఇటీవలి గతంలోని అనేక సమాజాలపై ఎంతో సమాచారాన్ని సేకరించారు. వారింకా సాంస్కృతిక పద్ధతులు, సామాజిక నిర్మితులు, సామాజిక వ్యవస్థలు, ఆర్థిక, రాజకీయ, మత, యితరవ్యవస్థలు, జనపదం పురాణాలు, వైద్యం, న్యాయ, విద్య, సాంకేతికతత్వం ఇంకా అనేక యితరమైన విభిన్న కాలాల్లోని ప్రపంచంలోని విభిన్న ప్రాంతాలకు చెందిన, వివిధ స్థాయిలలో వికాసంచెందిన సాంస్కృతిక, సామాజిక అంశాలను గురించి వివరాలను సేకరించారు. ఈ వివరాలు వినియోగించి, వివిధ సమాజాలు జీవించాయో వర్ణించి అన్ని సంస్కృతుల్లో, అన్ని సమాజాల్లో సారూప్యతలు, తారతమ్యాలు ఎలా ఉత్పన్నమయ్యాయో తెలియజెప్పి, మొత్తం మానవత ప్రవర్తనను పాలించే కొన్ని న్యాయసూత్రాలను వివరించడానికి ప్రయత్నించారు.

సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం అన్ని తరహాలకు చెందిన సమాజాలలోను, బంధుత్వం, వివాహం, ఆర్థిక సంస్థలు కార్యకలాపాలు, మతసంస్థలు కార్యాచరణలు, రాజకీయ ప్రవర్తన, పురాణాలు, జానపదగాథలు, సంకేతాలు మొదలైనటువంటి సంబంధిత సంస్థలు, సమూహాలపరంగా అన్నితరహాల సమాజాల జీవనసంబంధాలు, పద్ధతులు అధ్యయనమని ఇప్పుడు నిర్వచింపబడింది. (Sarana 1977 : 10 ). ఇది ప్రత్యేక, సాధారణీకృత, విశ్వజనీన సామాజిక, సాంస్కృతిక వైచిత్రాలకు సంబంధించినది (Kottak 1979 :12). ఇది అన్ని సమయాలలో

అన్ని ప్రాంతాలలో అన్నిస్థాయిల వికాసపరంగా సంస్కృతుల సమాజాల అంశాలన్నింటినీ అధ్యయనం చేస్తుంది గనుక, దీని పరిధి విశ్వజనీనమైనది. మొత్తంమీద సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం పరిధిని ఈ క్రిగువ ప్రతిపాదిత మాటల్లో చక్కగా తెలియజేయవచ్చును.

i) మానవులు సంస్కృతికి సృష్టికర్తలు, సంస్కృతివల్ల సృజింపబడ్డారు.

ii) వారి సంస్కృతులపై ఆధారపడి, మానవులు వారి పరిసరాలతోను, వారిలో వారు అంతరంగికంగాను అన్యోన్యచర్యలు ఆచరించి , సమాజంగా రూపొందుతారు.

iii) సంస్కృతులు, సమాజాలయొక్క భిన్నత్వం అన్నికాలాల్లో, అన్ని ప్రాంతాలలో మానవతయొక్క అభేద్యమైన ఏకత్వంలో వేళ్లూనివున్నప్పటికీ విభిన్నములై వున్న సమస్యల బహుముఖ పరిష్కారాలను పట్టి చూపుతుంది.

iv) మానవతయొక్క సామాజిక - సాంస్కృతిక వైచిత్రాలు కొన్ని ఒకేవిధమైన సామాజిక - సాంస్కృతిక న్యాయసూత్రాలచే పాలించబడతాయి. సామాజిక, సాంస్కృతిక మానవశాస్త్రంయొక్క లక్ష్యం యీ విశ్వజనీన న్యాయసూత్రాలను పరిశోధించడం.

i) తొలి ప్రతిపాదన భావాన్ని తెలుసుకొనడానికి మనం ప్రయత్నిద్దాం :మూడు బిలియన్ల సంవత్సరాలకు పూర్వం జీవి దృగ్గోచరమైంది. అతి సూక్ష్మజీవరూపాలు సంశ్లిష్ట జీవరూపాలను ఉత్పన్నంచేయగా, అవి తిరిగి దాదాపు 450 మిలియన్ల సంవత్సరాలకు పూర్వం చేపలను ఉత్పన్నం చేశాయి; యించుమించు 225 మిలియన్ల సంవత్సరాల క్రితం ఉభయచరాలనుంచి సరీసృపాలు పుట్టుకొచ్చాయి : దాదాపు 190 మిలియన్ల సంవత్సరాల పూర్వం సరీసృపాలనుంచి పక్షులు పుట్టుకొచ్చాయి; యించుమించు 110 మిలియన్ల సంవత్సరాల క్రితం పక్షులనుంచి క్షీరజాలు ఉద్భవించాయి, సుమారు 100 మిలియన్ల సంవత్సరాల క్రితం క్షీరజాలనుంచి ఆదిమానవులు (Primater) ఉద్భవించారు, ఆదిమానవులనుంచి తోకలేని కోతులకు, మానవులకూ కూడా పూర్వీకుడుగా ఒక జంతువు ఉద్భవించింది. తోక లేని కోతులు ఒక శాకగాను, తోకలేని కోతులవంటి వెన్నుగల మానవాకృతులు (Pithecines) మరొక శాఖగాను రూపొందాయి.

సుమారు 7,50,000 సంవత్సరాల క్రితం వెన్నుగల మానవాకృతులు (Pithecines) (Pitheconthoropines) తొలి మానవులకు జన్మనిచ్చాయి. తొలి మానవులు పనిముట్లను తయారు చేసుకోవడమేగాక ఆ పనిముట్లు వినియోగించారు; నిప్పు కనిపెట్టారు, జంతువుల్ని వేటాడేవారు, కందుమూలాలు, పండ్లు; కాయలు అడవుల్లో సేకరించేవారు; బహిరంగ ప్రదేశాల్లో, గుహల్లోని నివాసాల్లోని, రాతి ఆవాసాల్లో, గుడిసెల్లో, నివసించేవారు ; ఉడికించిన ఆహారం తినేవారు; వయో, లింగభేదాలను గురించి వారిలో వారు పనిని పంచు కొనువారు; అనేక గుర్తులు : శబ్దాలద్వారా భావప్రకటనలు చేసేవారు, సహకార జీవన సాగిస్తూ, సంచార బృందాల్లో నిసించేవారు. వారి పనిముట్లు, ఆహారసేకరణ, వేటాడే విధానం, శ్రమ విభజన, ఆహారపు టలవాట్లు, నిప్పుతయారీ మెళుకువలు, భావాల ప్రకటన, సహకార విధానాలు, నివాసాలు, పరిసరాల గురించిన వారి పరిజ్ఞానం వారి సంస్కృతిగా పరిణమించాయి. ఒకే సమయంలో వారు వారి సంస్కృతి అనుసరించారు. సంచార బృందాలుగా రూపొందారు. సామూహిక జీవన లేదా, సామాజిక జీవనం కొనసాగించారు అంటే వారి సమాజంలో చిన్న సంచార బృందాలు వుండి, ఆ సంచార బృందాలు అల్లిన సామాజిక బంధాల పరంపర వుండేదన్నమాట.

సుమారు 1,00,000 సంవత్సరాల క్రితం తొలి మానవులు మానవ పూర్వజీవులకు జన్మలిచ్చారు. వీరు ఆఫ్రికా, ఆసియా, (near derthals )ఐరోపా ప్రాంతాలలో విస్తృతంగా వుండేవారు. విభిన్న ప్రాంతాల్లో నివసిస్తూ వీరు విభిన్న తరహాల పనిముట్లు తయారు చేసి వినియోగించారు. నిప్పును విస్తృతంగా వినియోగించారు; వ్యక్తిగతంగాను, సామూహికంగాను వేటాడేవారు; వేటాడటంలో కొత్త పద్ధతులు కనిపెట్టారు; అనేక రకాలైన కూరగాయల ఆహార పదార్థాలు సేకరించారు. వయో లింగ బేదాలు ప్రతిభ ఆధారంగా పనిని పంచుకొనేవారు; భావాలు ప్రకటించేందుకు అనేక గుర్తులను, శబ్దాలను వినియోగించేవారు; మరణానంతర ఆత్మలను

BRAOU

విశ్వసించేవారు; మరణించిన వారిని పాతి పెట్టేవారు; మరణించిన వారి గౌరవార్థం కర్మకాండలు నిర్వహించేవారు. చిత్రాలు గీసేవారు, బొమ్మలు తయారు చేసేవారు; మనోల్లాస కార్యకలాపాల్లో పాల్గొనేవారు; ఆవాసాలను నిర్మించుకొని చిన్న చిన్న సంచార బృందాలుగా నివసించేవారు, వారు పనిముట్లు, వేట, సేకరణ కార్యకలాపాలు, శ్రమ విభజన, భావప్రకటన, మతంలో విశ్వాసం, కళ, నివాసాలు, మనోల్లాసం సంస్కృతిగా రూపొంది, యీ సాంస్కృతిక అంశాలపై ఆధారపడ్డ వారి సామూహిక జీవనం వారి సమాజంగా రూపొందింది. తొలి మానవుల కంటె వీరి సంస్కృతి, సమాజం ఎంతో సంక్లిష్టంగా వుండేవి. వాస్తవానికి, వారు విభిన్న పరిసరాలకు అనుగుణంగా సర్దుబాటు చేసుకోవలసి రావడం వల్ల వారి సంస్కృతి, సమాజం ఆసియా, ఆఫ్రికా, ఐరోపా ఖండాలకు చెందిన విభిన్న ప్రాంతాలలో భిన్నత్వాన్ని కనబరిచాయి. ప్రతి ఒక్క సంస్కృతికి ఒక నిర్దిష్ట జీవన స్వరూపం వుంది. ఈ నిర్దిష్టరూపం నిర్దిష్ట పరిసరాల్లో జీవించే ప్రజలకు నిర్దిష్టంగా మార్గదర్శకత్వం వహించేది. ఈ విధంగా సాంస్కృతిక, సామాజిక వైవిధ్యం సంతరించింది.

ఈ విధంగా 40,000 సంవత్సరాలక్రితం ఆధునిక మానవులు (Cromogrons) పశ్చిమ ఐరోపా ప్రాంతంలో దృగ్గోచరమయ్యారు. పశ్చిమ ఐరోపా ప్రాంతంలో వారు దృగ్గోచరమై కొద్దికాలం తరువాత ఆధునిక మానవులు అన్ని వైపులా విస్తరించారు. వారు హంగరీ, రష్యా, మధ్యప్రాచ్య ఉత్తర ఆఫ్రికా, దక్షిణ ఆఫ్రికా, చైనా, ఆగ్నేయాసియా చేరుకున్నారు. ఆగ్నేయాసియా నుండి ఆస్ట్రేలియా చేరుకున్నారు. రష్యా తూర్పు ప్రాంతాల నుంచి బేజింగ్ జలసంధి ద్వారా ఉత్తర అమెరికా చేరుకొని అక్కడినుంచి దక్షిణఅమెరికా వెళ్ళారు. ఇదేమార్గంలో ఆధునిక మానవులు పశ్చిమ ఐరోపాలో కనిపించారు; తతిమ్మా ప్రపంచంలో స్థిరపడ్డారు. ఆధునిక మానవులు ఆగమనంతో గతంలో ఎన్నడూ లేనంతగా సాంస్కృతిక, సామాజిక వికాసం ముమ్మరమైంది. వేట, సేకరణలకు తోడుగా వారు చేపలు పట్టేవారుగా మారారు. వారి సంక్లిష్ట శ్రమవిభజన, వారి ఆహారపు అలవాట్లు, వారి కళలు, వారి మతం, వారి మంత్రతంత్రాలు, పరిసరాలపట్ల వారి పరిజ్ఞానం, జంతువుల గమనం, నిర్దిష్ట ఋతువుల్లో ఆహారం, జంతువుల అందుబాటు వారి భాష, వారి ఆవాసాలు, వారి స్థిరనివాసాలు, వారి విస్తృత మనోల్లాస కార్యకలాపాలు అన్నీ కలిసి వారి సంస్కృతిగా రూపొందాయి. వారి సాంసారిక సమూహాలు, వారి గ్రామాలు, వారి సహకార సంఘం వారిసమాజంలో భాగాలయ్యాయి. వారి సంస్కృతి, సమాజం యీ విధంగా తొలి మానవులు, మానవుల పూర్వీకులకంటె మరింత క్లిష్టంగా వున్నాయి.

సుమారు 10,000 సంవత్సరాలక్రితం ఆధునిక మానవులు వారి సంస్కృతిని సామాజిక జీవనాన్ని విప్లవాత్మకం చేశారు. వారు వ్యవసాయం ప్రారంభించారు. వ్యవసాయ శాశ్వతగ్రామాలు ఏర్పడేందుకు దారితీసింది. వ్యవసాయానికి తోడుగా, వారు ఇళ్ళల్లో పాడి పశువుల పెంపకం ప్రారంభించారు. ఫలితంగా, అడవుల్లో లభ్యమయ్యే వేటాడిన ఆహారంమీద ఆధారపడడానికి బదులుగా వారి గ్రామాలకు సమీపంలో అనేక ఆహారపదార్థాలను పండించుకో నారంభించారు. వ్యవసాయం మీద ఆధారపడటం వల్ల, పంటకాలం కానప్పుడు వారికి ఎంతో విరామసమయం లభించేది. ఆ విరామకాలాన్ని వినియోగించుకొని వారు కుండల తయారీ, నేత, బట్టల అల్లకం, సంగీతం, నాట్యం యితర చేతిపనులు కళలు అనేకం కనిపెట్టగలిగేవారు. శ్రమవిభజన సంక్లిష్టమైంది. వృత్తులలో వైవిధ్యం అధికమైంది. వ్యాపార వాణిజ్యాలు కనిపెట్టి విస్తరించుకొన్నారు. వ్రాత కనిపెట్టారు. గ్రామాలు పట్టణాలుగా, నగరాలుగా మార్పు చెందాయి. జాతి రాష్ట్రాలు రూపొందాయి రాజ్యాలు నిర్మితమయ్యాయి. నాగరికతలు వెలిశాయి. తొలి 3 మిలియన్ల సంవత్సరాల తొలి మానవులు మానవ పూర్వీకులు వున్నప్పటి కాలంతో పోల్చిచూస్తే 10,000 సంవత్సరాల మానవుని సాధన సిద్ధి నమ్మశక్యం కానిదిగా కనిపిస్తున్నది. ఈ మానవ విజయాలన్నీ చివరికి యీనాడు మనకుగల తరహాల సంస్కృతులు, సామాజిక జీవన వికాసానికి దారి తీసాయి. ఈనాడు అద్భుత మైన సంస్కృతీ వైవిధ్యంవుంది.

తొలిమానవుల, మానవ పూర్వీకుల ఆధునిక మానవుల సంస్కృతి, సమాజం గురించి పైన తెలిపిన వివరాలనుండి మనం అర్థం చేసేకోగలది ఏమిటి ? తొలి మానవులు సంస్కృతిని సృజించారు. వారు దానిని వారి సంతానానికి సంతరింపజేశారు. ఒక తరం నుండి మరొక తరానికి, ఒక వ్యక్తినుండి మరొకవ్యక్తికి గుర్తులు,

BRAOU

ధ్వనులుద్వారా సంస్కృతి ప్రసరితమైంది. తొలి మానవులు వారి వారసులు ఎలా ప్రవర్తించాలి అనే విషయంలో అవగాహనలకు ఒక సార్వజనీన ప్రాతిపదికను లేదా, వివిధాభిప్రాయాల పరంపరను సంస్కృతి కల్పించింది. సంస్కృతి ఒక పరికరంలో ఉపకరిస్తుంది; వారి ప్రవర్తన విషయంలో యిదొక మార్గదర్శకంగా వ్యవహరించింది; జీవన ప్రక్రియగా పనిచేసింది. తొలిమానవుల ప్రవర్తనకు సంస్కృతి యొక్క నిబంధనలు మార్గదర్శకత్వం వహించాయి. సంస్కృతి నియమాలు బోధింపబడ్డాయి; అవి ఆదర్శాలుగా ఆమోదించారు. అంటే దీని భావం, తొలి మానవులు సంస్కృతిని సృష్టించారు; అయితే ఒకానొక భావంలో సంస్కృతిచే సృజింప బడ్డారన్నమాట. తొలి మానవులు వారి సంస్కృతిని మానవ పూర్వీకులకు అందించగా వారు ఆ సంస్కృతిని మరింత ఇనుమడింపజేశారు. మానవ పూర్వీకులు వారి సంస్కృతిని ఆధునిక మానవులకు ప్రసరింపజేయగా వారు దానిని యీనాటి మన సంస్కృతి తరహాగా అయ్యే వరకు మహత్తరంగా విస్తరించారు. తొలి మానవులు సంస్కృతిని సృష్టించారు. మానవ పూర్వీకులు ఆ సంస్కృతికి మరికొంత కలిపారు. అదేవిధంగా ఆధునిక మానవులు మానవ పూర్వీకులనుండి తమకు సంతరించిన సంస్కృతికి మరికొన్ని నూతనాంశాలను జోడించారు. మన వారసులనుండి మనకు సంక్రమించిన సంస్కృతికి మనం అధికసంఖ్యలో అంశాలను కలిపాము. అంటే ఒక విధంగా, మానవ పూర్వీకులు, ఆధునిక మానవులు, మనము సంస్కృతిని సృష్టించామన్న మాట. తొలిమానవుల వలెనే, మానవ పూర్వీకులు, ఆధునిక మానవులు, మనమూ సంస్కృతికి సృష్టికర్తలం. మనం మన సాంస్కృతిక కట్టుబాట్లను పాటించిన విధంగానే, మనం భావిస్తాం, మనం ఆచరిస్తాం. అందుచేత మనం సంస్కృతిచేత సృజింపడ్డామన్న మాట.

ii) సామాజిక – సాంస్కృతిక మానవశాస్త్రం పరిధికి సంబంధించిన రెండవ ప్రతిపాదిత అంశాన్ని మనం ఇప్పుడు పరిశీలిద్దాం. మానవులు వారి సంస్కృతిని అనుసరిస్తూ, పరిసరాలతోనూ, తమలోతాము అన్యోన్య చర్యలుగావిస్తూ ఒక సమాజంగా రూపొందుతారని రెండవ ప్రతిపాదనలో చెప్పబడింది. సంస్కృతిపై ఆధారపడివుంటూనే తొలిమానవులు, మానవ పూర్వీకులు, ఆధునిక మానవులు కొన్ని నిబంధనలననుసరించి, వారి పరిసరాలకు అను గుణంగా సంచరించారు. పరిసరాలు అంటే, ప్రకృతి సిద్ధమైన పరిసరాలు, సామాజిక పరిసరాలు వారి సంస్కృతి యొక్క నిబంధనల ననుసరించి, వారు ఆహారం పొందారు. ముడి సరుకులు సాధించారు. పనిముట్లు తయారుచేసుకున్నారు. నివాసాలు నిర్మించుకొన్నారు. యిలా ఎన్నో సాధించారు. ఈ కార్యకలాపాలన్నిటా, వారు ఒకరిపై ఒరకు ఆధారపడ్డారు. పరస్పరం సహకరించుకొన్నారు. సామూహిక జీవనం సాగించారు. అంటే సాంస్కృతిక నిబంధనల ననుసరించి, భౌగోళిక పరసరాలకనుగుణంగా, వారిలో వారు అన్యోన్యచర్యలు సాగించారని భావం. ఈ విధంగా, పరిసరాలతో అన్యోన్యచర్యలను, వారిలో వారు అన్యోన్యచర్యలను నెరపుకొని, ఒక సమాజంగా రూపొందడానికి సంస్కృతి, ప్రజలకు మార్గదర్శకత్వం వహించిదన్నమాట. జంతువులకు ఒక సమాజం వుంది. కాని వాటి సమాజం సంస్కృతిపై ఆధారపడిలేదు. ఒక మానవ సమాజం మాత్రమే సంస్కృతిపై ఆధారపడివుంది.

iii) సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం పరిధికి సంబంధించి మూడవ ప్రతిపాదన తెలుసుకోవడానికి మనం ప్రయత్నిద్దాం. మానవత ఒక్కటేగాని, దాని సంస్కృతులు సమాజాలు విభిన్నమైనవని సూచిస్తుంది మూడవ ప్రతిపాదన. సంస్కృతులు, సమాజాలకు చెందిన యీ ఏకత్వం, భిన్నత్వం సమస్యలకు పరిష్కారాల విషయంలోవున్న భిన్నత్వంవల్ల ఉత్పన్నమైంది. మానవులందరికీ సంస్కృతి వుంది. మానవులందరికీ సమాజం వుంది. అందుచేత, మానవులలో సాంస్కృతిక ఏకత్వం, సామాజిక ఏకత్వం వున్నాయి మానవులందరికీ, జైవిక, సాంస్కృతిక, సామాజిక ఏకత్వం వున్నట్టయితే, సంస్కృతిలోను, సమాజంలోను భిన్నత్వం ఎందుక ండాలి. మానవులకు అవసరాలున్నాయి; ఆకలి, కామవాంఛ, పునరుత్పత్తి, బిడ్డలపెంపకం ఆకలి తీర్చుకొనకుండా, వ్యక్తులు జీవించలేరు. కామ వాంఛలు తీరకుంటే, వ్యక్తులకు పునరుత్పత్తి అవకాశం కలుగదు. పునరుత్పత్తి లేనిదే సమాజం కొనసాగలేదు. బిడ్డ పెంపకం ద్వారా, పిల్లలకు సంస్కృతిని సంక్రమింపజేయకుంటే సంస్కృతి కొనసాగదు. ఇదే మరోమాటల్లో చెప్పాలంటే, ఆకలి తీరకుంటే వ్యక్తుల ఉనికి ఉండదు. కామవాంఛలు



BRAOU

తీరడంద్వారా తమను పోలిన పునరుత్పత్తి లేకుంటే సమాజం అంతరిస్తుంది. సంస్కృతి విన్నవారికి సంక్రమించకుంటే, నశిసిపోతుంది. అందుచేత మానవులందరూ వారి అవసరాలను తీర్చుకోవాల్సివుంది. కాని మానవులంతా ఒకె మార్గంలో యీ అవసరాలను తీర్చుకోరు. వారు విభిన్న పరసరాల్లో జీవిస్తూన్నందున, వారు విభిన్న మార్గాల్లో వారి వారి పరసరాలతో అన్యోన్యచర్యలు గావించాల్సివుంది. వేలాది సంవత్సరాలకు పూర్వం మానవులు పశ్చిమ ఐరోపాలో దృగ్గోచరమయ్యారు. ఆ తరువాత యీ భూగోళంలో తతిమ్మా ప్రాంతాలన్నింటా స్థిరపడ్డారు. ఈ పరిసరాల భిన్నత్వంవల్లనే వారు విభిన్న మార్గాల్లో పరిసరాలతో అన్యోన్య చర్యలు నెరపి, వారందరికీ సార్వజనీనమైన వారి అవసరాలకు తీర్చుకోవాల్సి వచ్చింది. విభిన్న తరహాల పరిసరాలతో అన్యోన్యచర్యలు నెరపేందుకుగాను, వారు విభిన్న ప్రణాళికలు రూపొందించుకొన్నారు. లేదా, సాంకేతిక పరిభాషలో సంస్కృతి అని పిలువబడుచున్న జీవన విధానాలు రూపొందించుకొన్నారు. వారి ప్రణాళికలను, విధానాలను అనుసరించి, వారు సమూహాలుగా విడివడి, విభిన్నతరహాల సామాజిక జీవనం కొనసాగించారు. మానవత్వం చరిత్రలోని చాలా వాటిలో ప్రతిఒక్క సంస్కృతి ఒకే ఒక జీవనవిధానం మాత్రమే. ప్రతి ఒక్క సంస్కృతి, ఒక ప్రత్యేక సాంకేతిక స్థాయిలో ఒకతరహా పరిసరాలకు అనుసరణీయమైవుంటూ, ప్రతి ఒక్క సంస్కృతి ప్రత్యేక చారిత్రక సంఘటనల పరంపరవల్ల ఏర్పడుతుంది. అందువల్ల సంస్కృతుల, సమాజాల భిన్నత్వం అన్ని ప్రాంతాల్లోను, అన్నికాలాల్లోను, మానవతయొక్క అవిభాజ్యమైన ఏకత్వంలో వేళ్లూనివున్న విభిన్న సమస్యలకు బహుముఖ పరిష్కారాలను ప్రతిఫలిస్తుంది.

iv) సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం పరిధికి సంబంధించిన నాల్గవ ప్రతిపాదనయొక్క భావాన్ని మనం ఇప్పుడు పరిశీలిద్దాం. వాటిలో భిన్నత్వం వున్నప్పటికీ అన్ని సంస్కృతులు అన్ని సమాజాలు కొన్ని ఒకే విధమైన సూత్రాలవల్ల నిబద్ధమౌతున్నాయని యీ ప్రతిపాదన చెబుతూంది. సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం అన్ని ప్రాంతాలలోను, అన్ని కాలాల్లోను వున్న అన్ని సంస్కృతులను అధ్యయనం చేసుంది. సంస్కృతులు, సమాజాల భిన్నత్వం భయానకమైంది. కెనడాలో ఎస్కిమోలు (Eskimos), సైబీరియాలో చక్చీలు (Chuekchees) వంటివి యీ భూమిమీద అత్యంత శీతల ప్రాంతాలలో జీవించే సమాజాలున్నాయి. కాంగోలో ఇటూరి (Ituri), మలయాలో సెమాంగ్ (Semang) వంటి దట్టమైన అడవులలో నివశించే తెగలున్నాయి. ఇప్పటికీ బహిరంగస్థలాల్లోనే నిసించే ఆస్ట్రేలియా దేశపు తెగలు కొన్ని వున్నాయి. ఈనాడు కూడా వెనిజులాకు చెందిన రెడ్ ఇండియన్ తెగలు కొన్ని చెట్ల తొర్రల్లో జీవిస్తున్నాయి. ఇప్పటికీ కపోడోసియా (Cappodocia) వాసులు గుహల్లో నివసిస్తున్నారు. ఎస్కిమోలు మంచుగడ్డలతో కట్టిన ఇళ్ళల్లో నివసిస్తారు. ప్రపంచంలోని పలు పారిశ్రామిక ప్రాంతాలలో అనేక సమాజాలు అనేక తరహాల ఇళ్ళల్లో నివసిస్తూ ఆకాశాన్నంటే ఎత్తైన భవనాల్లో పనిచేస్తున్నారు. ఈ సమాజాలన్నిటిలో వైవిధ్యం వుది. అవి విభిన్న స్థాయిల్లో వికాసం పొంది వున్నాయి. వాటిలో సాంస్కృతిక, సామాజిక వైవిధ్యం వున్నప్పటికీ, అవి ఒకే విధమైన సార్వజనీన సూత్రాలచే పాలించబడుతున్నాయి. సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం అన్ని ప్రాంతాల, అన్ని కాలాల అన్నిస్థాయిల్లో వికసనం సాధించిన అన్ని సమాజాలను, అన్ని సంస్కృతులను అధ్యయనం చేస్తుంది. ఇది తెగలను అధ్యయనం చేసుంది. ఇది పల్లియుల్ని (Pearauts) అధ్యయనంచేస్తుంది; ఇది అన్ని తరహాల పారిశ్రామికీకృత పట్టణ సమాజాలను అధ్యయనం చేస్తుంది. ఇది అన్ని సామాజిక అంశాలను, సాంస్కృతిక అంశాలను పరిశోధిస్తుంది. సామాజిక, సాంస్కృతిక ఏకత్వాన్ని పరిశీలిస్తుంది. సామాజిక సాంస్కృతిక వైవిధ్యాన్ని పరిశీలిస్తుంది; విశిష్ట గుణాత్మకమైన, సాధారణ, విశ్వజనీన సామాజిక, సాంస్కృతిక వైచిత్ర్యాలను తెలుసుకొనడానికి ప్రయత్నిస్తుంది; మొత్తం మానవతయొక్క సంస్కృతిని, సమాజాన్ని పాలించే న్యాయసూత్రాలను కనుగొనేందుకు కృషి చేస్తుంది. వాస్తవానికి, సామాజిక-సాంస్కృతిని, మానవశాస్త్రం పరిధి విస్తృతమైంది. కాంగోలోని ఉష్ణమండల వర్షపాతం గల అటవీ ప్రాంతపు మారుమూల తెగ యొక్క సంస్కృతి, సమాజం సైతం బొంబాయి, టోక్యో, లండన్, పారిస్, మెక్సికో, న్యూయార్క్ అత్యాధునిక సమూహాలవ నాదిరిగానే ఎంతో శ్రద్ధవహించి తీవ్రంగా పరిశీలించ దగ్గదే. అంటే సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం పరిధి విశ్వజనీనమన్న మాట. మానవత యొక్క సంస్కృతి, సమాజం వలెనే యిది ఎంతో ఆసక్తికరమైంది.



BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి

సామాజిక - సాంస్కృతిక మానవ శాస్త్రం పరిధిని నాలుగు ప్రతిపాదిత మాటల్లో చెప్పవచ్చును. అవి ఏమిటి?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

## 5.3 సామాజిక – సాంస్కృతిక మానవశాస్త్రం స్వభావము

### 5.3.1 ప్రత్యేకతలవల్ల తేలిన స్వభావము

సామాజిక - సాంస్కృతిక మానవ శాస్త్రం ప్రతి ఒక్క సంస్కృతి యొక్క ప్రతి అంశాన్ని, ప్రతి ఒక్క సమాజం యొక్క ప్రతి అంశాన్ని, ప్రతి వ్యకికీ అతడికి లేదా, ఆమెకు సమాజంతో గల సంబధంలోని ప్రతి అంశాన్నీ పరిశీలించడం; వివిధ సంస్కృతుల, వివిధ సమాజాల ప్రతిఒక్క అంశాన్ని, ఒక భౌగోళిక ప్రాంతంలో వ్యక్తులకు వారి వారి సమాజాలతో గల సంబంధాలలో ప్రతి ఒక్క అంశాన్నీ పరిశీలించడం; అన్ని సంస్కృతుల, అన్ని సమాజాల అన్ని అంశాలను, ప్రపంచంలోని అన్ని భౌగోళిక ప్రాంతాలలో వ్యక్తులకు, వారివారి సమాజాలకు గల సంబంధాలలోని అన్ని అంశాలను పరిశీలించడం. క్లుప్తంగా, సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం ఒక ప్రత్యేక సంస్కృతి, సమాజం యొక్క అన్ని అంశాలను, ఆక నిర్దిష్ట భౌగోళిక ప్రాంతంలోని వివిధ సంస్కృతులు, సమాజాల అన్ని అంశాలను, ప్రపంచంలోని మొత్తం మానవత యొక్క సామాజిక - సాంస్కృతిక అంశాలన్నింటినీ అధ్యయనం చేస్తుంది.

ప్రత్యేక విభాగాలు (Specialsations) గా పిలువబడే శాఖలు, ఉపశాఖల పరిశీలన ద్వారా సామాజిక - సాంస్కృతిక మానవశాస్త్రం స్వభావాన్ని స్పష్టంగా అవగాహన చేసుకోవచ్చును. సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రాన్ని రెండు ప్రధాన విభాగాలుగా విభజించవచ్చును. నరవర్గ వర్ణనా శాస్త్రం, నరవర్గశాస్త్రం. నరవర్గ వర్ణన శాస్త్రం సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రానికి వాస్తవికతా ప్రాతిపదికగా రూపొందుతుంది. ఒక ప్రత్యేక సంస్కృతి, సమాజం యొక్క వివరణాత్మక వర్ణనను నరవర్గ వర్ణనాశాస్త్రం అంటారు. ఇటువంటి వర్ణనను చేసే మానవ శాస్త్రజ్ఞుడు నరవర్గ వర్ణనా శాస్త్రజ్ఞుడని పిలువబడతాడు. నరవర్గ వర్ణనాశాస్త్రం భావలిపి సంబంధింతం (Idiographic), అంటే, సాధారణ సూత్రాలు, నిబద్ధతలు, న్యాయసూత్రాలు వెదకడానికి ప్రయత్నించకుండా ఒక సమాజం యొక్క సాంస్కృతిక, సామాజిక వైచిత్రి సంపూర్తి యథాతథ వర్ణన కిది పూను కొంటుంది. ఈ విధంగా నరవర్గ వర్ణనా శాస్త్రం సామాజిక సాంస్కృతిక మానవశాస్త్రంలోని ఒకే ఒక్క సంస్కృతి ఒకేఒక్క సమాజం యొక్క ప్రతి ఒక్క అంశం పరిశీలనా ప్రకృతిని వివరిస్తుంది.

నరవర్గ శాస్త్రంలో విభిన్న సంస్కృతులు, సమాజాలను తులనాత్మకంగా, సాధారణీకరించి, అధ్యయనం చేయడం జరుగుతుంది. ఇది న్యాయపూర్వకమైనది. అంటే సాధారణ సూత్రాలు, నిబద్ధతలు, న్యాయసూత్రాలు నెలకొల్పేందుకు ఇది యత్నిసుంది. నరవర్గశాస్త్రం ఒకే సమాజం నుండి గాక విభిన్న సమాజాల నుంచి వివరాల సేకరిస్తుంది. అందుచేత ఇది వివిధ సంస్కృతులు, సమాజాలయొక్క నరవర్గ వర్ణనల వినియోగించుకొని, వాటిని తులనాత్మకంగా బేరీజు చేసి సామాజిక, సాంస్కృతిక సారూప్యతలు, తారతమ్యాలు వివరించడానికి యత్నిస్తుంది. ఈ సందర్భంలోనే సంస్కృతులకు, సమాజాలకు చెందిన విశ్వజనీనతలు, సాధారణతలు

ప్రత్యేకతలు సాధించబడ్డాయి. మరో మాటల్లో చెప్పాలంటే, నరవర్గ శాస్త్రం సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం యొక్క ప్రపంచంలోని మొత్తం మానవత సామాజిక-సాంస్కృతిక అంశాలన్నింటి పరిశీలనా ప్రకృతి తెలియ జేస్తుంది. వివిధ ఉప శాఖలు, లేదా ఉప-ప్రత్యేక విభాగాల అధ్యయన ప్రకృతి యీ వాస్తవాలను స్పష్టంగా తెలియజేస్తుంది.

నరవర్గ శాస్త్రాన్ని అనేక అంశాలవారిగా ప్రత్యేక విభాగాలుగా, ప్రాంతీయ ప్రత్యేక విభాగాలుగా విభజించారు. సాంకేతికవిజ్ఞత, ఆహార పదార్థాలు, కుటుంబం, బంధుత్వం, రాజకీయ జీవితం, కళ, సంగీతం, నాట్యం, జానపదం, వైద్యం, మతం, విద్య, పరిజ్ఞానం, సంకేతాలు, పరిసరాలకు అనుసరణవంటి విభిన్న సాంస్కృతిక, సామాజిక అంశాల అధ్యయనానికి నరవర్గ శాస్త్రం అంకితమైనపుడు, అంశాల సంబంధమైన ప్రత్యేక విభాగాలు ఉద్భవించాయి. దీని ననుసరించి, నరవర్గ వర్ణనా శాస్త్రం నరవర్గ సాంకేతిక శాస్త్రం, సామాజిక నిర్మితి, ఆర్థిక మానవశాస్త్రం, రాజకీయ మానవశాస్త్రం, కళయొక్క మానవ శాస్త్రం, నరవర్గ సంగీత శాస్త్రం, మత సంబంధ మానవశాస్త్రం, విద్యావిషయక మానవశాస్త్రం వంటి అనేక అంశాల పరంగా ప్రత్యేక విభాగాలుగా విభజించబడింది.

నరవర్గ సాంకేతిక శాస్త్రం భౌతిక పదార్థ సంస్కృతిని అధ్యయనం చేస్తుంది. నరవర్గ వృక్షశాస్త్రం మూలికా విశేషాల్ని (Herbalism), కూరగాయల పదార్థాలను పరిశోధిస్తుంది. నరవర్గ జంతుశాస్త్రం జంతు వైచిత్రిని, జంతు ఆహార పదార్థాలను పరిశీలిస్తుంది. సామాజిక నిర్మితి మానవశాస్త్రం మానవ సమాజాలలో సామాజిక యేర్పాట్లు ప్రకృతి, యీ ఏర్పాట్లు వనరుల ఫలితాల ప్రకృతిని నిర్ణయించేందుకు కృషి చేస్తుంది. సామాజిక ఏర్పాట్లలో వ్యక్తికీ, వ్యక్తికీ సంబంధాలు, వ్యక్తికీ సమూహానికీ సంబంధాలు, సమూహానికీ,సమూహానికీ సంబంధాలు వున్నాయి. ఇటువంటి శాశ్వత, సామాజికంగా ఆమోదిత సాంఘిక సంబంధాలవంటి మొత్తం ఆకృతి ఒక సమాజంలోని సామాజిక నిర్మితి, సామాజిక నిర్మితి ఒక సమాజానికి అస్థిపంజరం. కాలానికి లోబడి యీ సామాజిక సంబంధాల ఆకృతి ఎలా పనిచేసేది సామాజిక వ్యవస్థ సూచిస్తుంది. సమాజ పరిరక్షణ కోసం సమాజ వ్యవస్థ తోడ్పాటు సామాజిక క్రియ ఈ విధంగా, సామాజిక నిర్మితి సామాజిక సంబంధాల యొక్క లేదా, సామాజిక ఏర్పాట్ల యొక్క విధానాన్ని సూచిస్తుంది. ఈ సామాజిక ఏర్పాట్ల విధానం యొక్క వనరులలో వివాహం, బంధుత్వం, ఆర్థిక తత్వం, రాజకీయాలు, న్యాయం పలువిభాగాలు వున్నాయి. ఈ ఏర్పాట్ల యొక్క విధానం ఫలితాలు సామాజిక వ్యవస్థ, సామాజిక కార్యం-కాలానికీ లోబడి సామాజిక సంబంధాల విధానం ఎలా పనిచేస్తుందో సామాజిక వ్యవస్థ సూచిస్తుంది. సమాజ పరిరక్షణకోసం సామాజిక ఏర్పాట్ల విధానం చేసిన తోడ్పాటు సామాజిక ప్రకార్యం. ఈ విధంగా, సమాజ నిర్మితి మానవశాస్త్రం అన్ని సమాజాలలో సామాజిక ఏర్పాట్లు తెలుసుకొనేందుకు, ఈ ఏర్పాట్లు వనరులు, తదనంతరం ఫలితాలు తెలుసుకొనడానికి యత్నిస్తుంది.

**ఆర్థిక మానవశాస్త్రం :** విభిన్న సమాజాల్లోని ప్రజలు ఆహారం నివాసం, పనిముట్లు, ఆయుధాలు, మొదలైనవి వివిధ మార్గాల్లో ఎలా ఉత్పత్తిచేసేదీ, ఉత్పత్తి చేసినవన్నీ ఎలా పంపిణీ అయి, వినియోగిస్తున్నదీ పరిశీలిస్తుంది.విభిన్న మార్గాల ఉత్పత్తిని, పంపిణీని, వినియోగాన్ని తులనాత్మకంగా బేరీజువేసి, అన్ని సమాజాల ఆర్థిక ప్రవృత్తిని పాలించే కొన్ని సాధారణతలు సాధిస్తుంది.

**రాజకీయ మానవశాస్త్రం :** అన్ని సమాజాలలో అధికార వినియోగానికి సంబంధించిన వ్యవస్థను ప్రవర్తనా గమనాన్ని అధ్యయనం చేస్తుంది. ఆర్థిక మానవశాస్త్రం వలెనే, రాజకీయ మానవశాస్త్రం కూడా అన్ని సమాజాలలో రాజకీయ ప్రవర్తనను క్రమబద్ధంచేసి కొన్ని సాధారణ సూత్రాలను, లేదా, న్యాయ సూత్రాలను సాధిస్తుంది. న్యాయ మానవశాస్త్రం అన్ని మానవ సమాజాలలో న్యాయం, నిర్ణయాలు చేయడానికి సంబంధించి అధ్యయనం చేస్తుంది.

**మత మానవశాస్త్రం లేదా మతపరమైన మానవశాస్త్రం :** అన్ని సమాజాలలో మతాలను అధ్యయనం చేస్తుంది. ఈ సందర్భంలో అన్ని సమాజాలలో వుండే ఆది భౌతికాలకు, శక్తులకు సంబంధించిన విశ్వాసాలను యిది పరిశీలిస్తుంది.

BRAOU

Dr. BRAOU LIBRARY Acc. No: CM – 030)
Class No: 301

**కళ మానవశాస్త్రం :** ప్రతిఒక్క సంస్కృతిలో కళను ఒక అంతర్గత భాగంగా పరిగనించి అధ్యయనం చేస్తుంది. జానపదాలు , పుకాణాలు జానపద గాధలను, పురాణాలను, ఇతిహాసాలను అన్ని సంస్కృతులలో అంతర్గత భాగాలుగా పరిశీలన చేసి, మానవ సమాజం యొక్క మౌలిక ప్రకృతిని పరిశోధించడానికి యత్నించారు.

**నరవర్గ సంగీతశాస్త్రం :** సంగీతంలో మెళుకువలు, నిర్మితి, మానవ సమాజం యొక్క సామాజిక సాంస్కృతిక అంశాలతో దాని సంబంధం అధ్యయనం చేస్తుంది. నాట్యం, నాటకం,గ్రాఫెక్ ప్లాస్టిక్ ఆర్ట్స్ ఆటలు తదితర విలాసాలలో ఆసక్తిని చూపే ప్రత్యేక క్షేత్రాలలో ప్రతీప-సాంస్కృతిక అధ్యయనం కూడా వున్నది.

**మనోవిజ్ఞాన మానవశాస్త్రం :** సంస్కృతికి మానవుడి మనస్సుకు మధ్య సంబంధాన్ని పరిశోధిస్తుంది. విభిన్న సమాజాలలో వాటి సంస్కృతులెలా వున్నదీ, సమాజాలు విషయాన్నెలా సంగ్రహిస్తాయో ఏది నిర్ణయం చేస్తున్నదీ, సాంస్కృతిక పరిణామాలు సమాజాలను మానసికంగా ఎలా ప్రభావితం చేస్తున్నదీ, సంస్కృతికీ, వ్యక్తి మనస్తత్వానికి ఏఏ సంబంధాలున్నదీ యిది పరిశీలిస్తుంది.

**సంజ్ఞాన మానవశాస్త్రం :** మానవ ప్రవర్తనకు అంతర్గతంగా వున్న నిబంధనలు భావాల పరంగా సంస్కృతి అధ్యయనం, ఇది సంస్కృతిని 'క్రియకు నమూనా రూపంగా' (Blue print) ఒక 'వ్యాకరణం' లేదా, ప్రవర్తనా నియమాల విధంగా, 'శాసనసంహిత' (Code) నిర్వచిస్తుంది. సంజ్ఞాన, మానవశాస్త్రం యీ 'శాసన సంహిత' (Code) ను భేదిస్తుంది. 'సంస్కృతి'ని నేర్చుకొనేప్పుడు ప్రజలు నేర్చుకొనేది ఒక్క ఆచారాలను మాత్రమే గాక, వారి స్వంతఅనుభవాల సంజ్ఞాన, వ్యవస్థీకరణ మార్గాలు తెలియడం కూడా మరోమాటల్లో చెప్పాలంటే, సామాజిక, సాంస్కృతిక వైచిత్రాలను సంజ్ఞాన పరచి, వ్యవస్థీకృతం చేసేందుకు విభిన్న సమాజాలు వినియోగించే నియమాలు, సూత్రాలు, లేదా శాసనాలు పరిశోధించడం సంజ్ఞాన మానవశాస్త్రం లక్ష్యం.

**రోగ విజ్ఞాన చిహ్నాలు (Semioti) :** మానవశాస్త్రం లేదా సంకేత మానవశాస్త్రం సంస్కృతిని పాలుప చుకొన్న సంకేతాలు, భావాల విధానంగా పరిగణిస్తుంది. సంకేతాలకు మానవ ప్రవర్తనకు మధ్య ఉన్న సమాజాల్లోను వున్న సంబంధాన్ని ఇది పరిశోధిస్తుంది. వివిధ సమాజాలలో వినియోగించే సంకేతాలు ప్రజల వర్తనంపై చూపే ప్రభావాన్ని యిది పరిశీలిస్తుంది.

**సాంస్కృతిక పరిసర పరిశీలన శాస్త్రం :** మొత్తం పరిసరాలను ప్రజలెలా దత్తం చేసుకుంటున్నదీ అధ్యయనం చేస్తుంది.

**సామాజిక-సాంస్కృతిక గమనశీలం :** స్థల కాలాదులలో ఆచారాలు, సమూహాలు మార్పుచెందేందుకు లేదా కొనసాగేందుకు స్థితిగతులు, ప్రక్రియలను అధ్యయనం చేస్తుంది.

**నరవర్గ చరిత్ర పురాణాలు :** పుక్కిటి సాంప్రదాయాల రూపంలోని సమూహాల యొక్క 'లిఖిత చరిత్ర'ను అధ్యయనం చేస్తుంది.

**విద్యా మానవశాస్త్రం :** అన్ని సమాజాలలోను విద్యా ప్రక్రియలు, సమస్యలు అధ్యయనం చేస్తుంది.

**వైద్యమానవశాస్త్రం :** సంస్కృతిలోని ఒక అంశంగా వ్యాధిపట్ల ప్రమాణీకృత చర్యలను, ఆరోగ్యాన్ని వ్యాధిని ప్రభావితం చేసే సాంస్కృతిక అంశాలను, మానవుడి జైవిక, జన్యులక్షణాలకు వ్యాధికిగల సంబంధాన్ని వివిధ మానవ అవాసాలకు అధ్యయనం చేస్తుంది.

**పోషకాహార మానవశాస్త్రం :** ఆహార పదార్థాలు, పోషకాహారం, జైవిక విశేషాలు, విభిన్న సమాజంలో సంస్కృతి అధ్యయనం చేస్తుంది.

**పట్టణ మానవశాస్త్రం :** సమకాలీన పట్టణాలు, నగరాలలో వివిధ తరహాల జీవన మార్గాలను అధ్యయనం చేస్తుంది.



B R A O U

**అనుప్రయుక్త సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం :** సమకాలీన, ఆర్థిక, సామాజిక, సాంకేతిక సమస్యలకు పరిష్కారం కోసం ప్రపంచంలోని పలు విభిన్న సమాజాలలో చేసిన అధ్యయనం వల్ల లభ్యమైన మానవశాస్త్ర పరిజ్ఞానాన్ని వినియోగించుకొని కృషిచేస్తుంది..

నరవర్గ శాస్త్రంలో అంశాలపరమైన ప్రత్యేక విభాగం ఏమైనప్పటికీ, అసంఖ్యాక సమాజాలలో, లేదా అన్ని సమాజాలలో సామాజిక, సాంస్కృతిక వైచిత్ర్యాల యొక్క ఒక నిర్దిష్ట అంశాన్ని తులనాత్మకంగా పరిశీలించడమే ప్రతిఒక్క ప్రత్యేకవిభాగం యొక్క తొలి లక్ష్యం.. వీటినుండి మానవ ప్రవర్తనను పాలించే కొన్ని సాధారణతలకు, నిబద్ధతలను సూత్రాలను, లేదా న్యాయసూత్రాలను చిత్రిస్తుంది. నరవర్గ శాస్త్రంలోని ప్రతిఒక్క ప్రత్యేక విభాగానికి చెందిన మానవశాస్త్రజ్ఞుడు స్థలకాలాల్లో ప్రతిచోటా సంస్కృతులనుంచి సమాజాల నుంచి వివరాలు సేకరించి, ప్రపంచంలోని అనేక సమాజాలపై గాని, అన్ని సమాజాలపై గాని సాధారణీకరణ ప్రాతిపదిక మోపడానికి ప్రయత్నిస్తాడు.

నరవర్గ శాస్త్రంలో అంశాలపరమైన ప్రత్యేక విభాగాలకు భిన్నంగా, ప్రాంత ప్రత్యేక విభాగాలు సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రంలో మరో ప్రకృతిని వివరిస్తాయి. నిర్దిష్ట భౌగోళిక ప్రాంతాలలో నెలకొన్న సంస్కృతులు, సమాజాల ప్రతిఒక్క అంశాన్ని పరిశీలించే ప్రకృతిని యివి సూచిస్తాయి. నరవర్గ శాస్త్రంలో భౌగోళిక ప్రాంతపరమైన ప్రత్యేక విభాగాలు ఆఫ్రికా నరవర్గ శాస్త్రం , ఆగ్నేయాసియా నరవర్గ శాస్త్రం, ప్రాచ్య సమీప నరవర్గ శాస్త్రం, ఉత్తర అమెరికా నరవర్గ శాస్త్రం ; దక్షిణ అమెరికా నరవర్గ శాస్త్రం, ఒషియానియా నరవర్గ శాస్త్రం మొదలైనవి. ప్రతిఒక్క ప్రాంత ప్రత్యేక విభాగం ఆ భౌగోళిక ప్రాంతంలో నెలకొనివున్న అన్ని సమాజాల సామాజిక-సాంస్కృతిక వైచిత్ర్యాల యొక్క అంశాలన్నింటినీ అధ్యయనం చేసి, ఆ భౌగోళిక ప్రాంతంలో నెలకొన్న అన్ని సమాజాల ఒక్కొక్క ప్రతి సామాజిక సాంస్కృతిక అంశాలను నిర్ణయం చేసే సూత్రాలు లేదా న్యాయ సూత్రాలు సాధించేందుకు ప్రయత్నిస్తుంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

ఆర్థిక మానవశాస్త్రం ఏ అంశాన్ని అధ్యయనం చేస్తుంది ?

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

సంజ్ఞాన మానవ శాస్త్రం లక్ష్యం ఏమిటి ?

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

### 5.3.2 అధ్యయనం మొత్తం వస్తువు వల్ల తేలిన స్వభావము

వివిధ ప్రత్యేక విభాగాల నుండి అవగాహన చేసుకొన్న సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం ప్రకృతిని, దాని అధ్యయనంలోని, మొత్తం వస్తువు పరిశీలించడం వల్ల కూడా అర్థం చేసుకోవచ్చును. ఇప్పటికే చెప్పిన



BRAOU

విధంగా, సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం అన్ని ప్రాంతాలలోని, అన్ని కాలాలలోని అన్ని సంస్కృతులను, సమాజాలను అధ్యయనం చేస్తుంది. వివిధ ప్రత్యేక విభాగాలు కూడా దీనినే తెలియజేస్తాయి. మరో మాటల్లో చెప్పాలంటే అన్ని ప్రత్యేక విభాగాలు మానవ సమాజం మీద, మానవ సమాజం యొక్క సంస్కృతి మీద దృష్టిని కేంద్రీకరిస్తాయి. సామాజిక-సాంస్కృతిక అధ్యయనం యొక్క మొత్తం వస్తువు ప్రపంచ వ్యాప్తంగా మానవ సంస్కృతి, మానవ సమాజం.

భూగోళం అంతటా పరివ్యాప్తమై వున్న మానవులనందరినీ కలిపితే మానవ సమాజం అవుతుంది. మానవ సమాజం జంతు సమాజానికి విభిన్నమైనది. మానవ సమాజానికి సంస్కృతి వుంది జంతు సమాజానికి సంస్కృతి లేదు. మానవ సమాజాన్ని సాంకేతిక పరిభాషలో సమాజం అని పిలుస్తాం. అందువల్ల,సమాజానికి సంస్కృతి వున్నది. సమాజం ఒక్క ప్రాంతంలో మాత్రమే నెలకొల్పబడలేదు. భూగోళం విభిన్న భాగాలలో, లేదా, ప్రాంతాలలో ఇది వ్యాపించివుంది. ఇందువల్ల సమాజం ప్రజల యొక్క చిన్న చిన్న సమూహాలుగా విభజింపబడింది ఇటువంటి ప్రతిఒక్క సమూహాన్ని సమాజం అని పిలుస్తున్నాం. ప్రతిఒక్క సమాజానికి సంస్కృతి వుంది. ఇందువల్ల ఒక సమాజం సమాజంలోని ఒకానొక ప్రత్యేక భాగాన్ని సూచిస్తుంది. ఒక సంస్కృతి సంస్కృతిలోని ఒకనిర్దిష్ట భాగాన్ని సూచిస్తుంది. ఒక సంస్కృతి ఒక సమాజం రూపొందించిన జీవన విధానం మాత్రమే అవుతుంది. ఒకానొక ప్రత్యేక సాంకేతిక స్థాయితో కూడిన ఒక తరహా పరసరాలలో ఇది ఒక అనుసరణ అయినందువల్ల, చారిత్రక పరిస్థితుల్లో ఒక ప్రత్యేక పరంపర మూలంగాను ఇది ఉనికిని సంతరించుకొంది.

ప్రతి ఒక్క సమాజానికి సమూహాల రూపంలో అనేక అంతర్విభాగాలు వున్నాయి. సమూహాలు సంఘాలు కావచ్చును, సంస్థలు కావచ్చు. సముదాయాలు (Communites) గ్రామాలు, పట్టణాలు, నగరాల రూపంలో వున్నాయి. సంఘాలు (Associations) కుటుంబాలు, బంధుత్వ సమూహాలు, ఆర్థిక సమూహాలు, రాజకీయ సమూహాలు, మండళ్ళు, న్యాయస్థానాలు, మత సమూహాలు, విద్యా సమూహాలు, లైంగిక సమూహాలు, వయో సమూహాలు, విలాస సమూహాలు, క్లబ్బులు మొదలైనవి. ఈ సమూహాలలోని సభ్యులు పరస్పరం అన్యోన్య చర్యలు నెరపుకొని, వారి అవసరాలను తీర్చుకొంటారు. అయితే, వారు కొన్ని సుస్థిర నియమాలకు, పద్ధతులకు లోబడి అన్యోన్యచర్యలు సాగిస్తారు. సమూహ కార్యాచరణ లక్షణమైన ప్రక్రియ లేక, నియమాల సుస్థిర రూపాలు సంస్థలు (Institutions) ఏ ఏ ఆచారాలను ఆమోదించాలి, వేటికి ప్రాధాన్యతనివ్వాలి, ఎవరు ఏ విధమైన తరహా కార్యాచరణ చేపట్టాలీ, ఏ సాంకేతిక తరహా చేపట్టాలి, ఏ విధమైన సంకేతాలు వినియోగించాలీ, ఏ విధమైన సాంకేతిక జీవనం గడపాలీ, ఏ విధమైన కళ, ఏ రూపంలోని మతం, ఏ విధమైన రాజకీయజీవితం, ఏ విధమైన విలువలు పాటించాలీ అనేది సంస్థలు నిర్దేశిస్తాయి. మరో మాటల్లో చెప్పాలి అంటే, సంస్థలు అన్ని కలిసి జీవిత విధానాన్ని లేదా, సంస్కృతిని రూపొందిస్తాయి. వివిధ సమూహాల జీవిత విధానం అనుసరించి, వాటి కార్యకలాపాలు చేపట్టి, వాటి అవసరాలు తీర్చుకొని మనుగడ సాగిస్తూ సమాజం కొనసాగేందుకు జాగ్రత్త పడుతూండగా, సంస్థలు సాంస్కృతికాంశాలను నిర్దేశిస్తున్నాయి. సమూహాలు ఒక సమాజం యొక్క అంశాలను నిర్దేశిస్తున్నాయి.

నరవర్గ వర్ణశాస్త్రం సూక్ష్మంగా ఒక సమాజం యొక్క, ఒక సంస్కృతి యొక్క అన్ని అంశాలను వర్ణిస్తుంది. అయితే నరవర్గ శాస్త్రం తన అసంఖ్యాకమైన ప్రత్యేక విభాగాల ద్వారా అనేక నరవర్గ వర్ణశాస్త్రాలను సమీకరించి, ఒక నిర్దిష్ట ప్రాంతంలోని అనేక సంస్కృతులు, సమాజాల యొక్క ఒకే ఒక అంశాన్ని గాని ప్రపంచవ్యాప్తంగా వున్న అన్ని సంస్కృతుల్ని, సమాజాలను గాని, తులనాత్మకంగా బేరీజువేసి, ఏవి విశ్వజనీనమో, ఏవి సాధారణమో, యీ సంస్కృతులూ, సమాజాలన్నింటిలో ఏవి ప్రత్యేక రూపాలో కనుగొని చివరిగా సంస్కృతులు, సమాజాల ఆయా అంశాలను పాలించే నిబద్ధతలు, సూత్రాలు లేదా న్యాయసూత్రాలు సాధిస్తుంది.. ఆ మార్గంలో సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రం వివిధ సంస్కృతులను, సమాజాలను పాలించే నిబద్ధతలు, సూత్రాలు లేదా న్యాయసూత్రాలు పరిశోధిస్తుంది. ఈ న్యాయసూత్రాలు మూడు పెద్ద ప్రశ్నలకు సమాధానం



BRAOU

చెప్పేందుకు యత్నిస్తాయి; సమాజాలు, సంస్కృతులు ఎందుకు విభేదిస్తున్నాయి ? సమాజాలు, సంస్కృతులు ఎలా భిన్నమయ్యాయి ? వ్యక్తికి, సంస్కృతికి, సమాజానికి మధ్యగల సంబంధం ఏమిటి? 'ఎందుకు' అనే తొలి ప్రశ్నకు ఇలా సమాధానం వస్తుంది. భేద సంబంధమైన పరిణామం, భేద సంబంధమైన వ్యాప్తి సాంస్కృతిక అంశాలలో వుండటం వలన సమాజాలు, సంస్కృతులు విభేదం చూపుతున్నాయి. 'ఎలా అనే' రెండవ ప్రశ్నకు సమాధానం విభిన్న మార్గా లలో ఒకే విధమైన మానవ అవసరాలను అవి తీర్చవలసి రావటంవల్ల, లేక సామాజిక, సాంస్కృతిక అంశాలను విభిన్న మార్గాలలో సంజ్ఞానపరిచి, వ్యవస్థీకృతం చేయవలసిరావటాన, సమాజాలు, సంస్కృతులు విభేదిస్తున్నాయి. మూడవ ప్రశ్నకు సమాధానం; ఒక వ్యక్తిని అతడి లేక ఆమె మనుగడ సురక్షితం చేసుకొనేందుకు సమాయత్తపరచేందుకు సంస్కృతి, సమాజం యొక్క మనుగడను సాధ్యతరం చేసేందుకు కృషి జరుగుతుంది. నరవర్గ సాంకేతిక శాస్త్రం, నరవర్గ చరిత్ర, సామాజిక-సాంస్కృతిక గతిశాస్త్రం వంటి ప్రత్యేక విభాగాలు సాధించిన సూత్రాలు లేదా న్యాయసూత్రాలు తొలి ప్రశ్నకు సమాధానం చెబుతాయి. సామాజిక నిర్మిత మానవశాస్త్రం, నరవర్గ పరిసర పరిశీలన శాస్త్రం, లేదా సాంస్కృతిక పరిసర పరిశీలన శాస్త్రం, రాజకీయ మానవశాస్త్రం, సంజ్ఞాన మానవశాస్త్రం, రోగ విజ్ఞాన సంకేత మానవశాస్త్రం వంటి ప్రత్యేక విభాగాలు చిత్రించిన సూత్రాలు లేదా న్యాయ సూత్రాలు రెండవ ప్రశ్నకు సమాధానం చెబుతాయి. మనోవిజ్ఞాన మానవశాస్త్రం వల్ల పరిశోధించిన సూత్రాలు లేదా న్యాయసూత్రాలు మూడవ ప్రశ్నకు సమాధానమిస్తాయి.

ఈ ప్రత్యేక విభాగాల అధ్యయనం యొక్క వస్తువు, విభిన్న ప్రత్యేక విభాగాలు సమాధానం యిచ్చేందుకు ప్రయత్నించిన ప్రశ్నలను వివరించడానికి ప్రత్యేక విభాగాలు పరిశోధనా యత్నం చేసినా సూత్రాలు లేదా న్యాయసూత్రాలు సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం యొక్క ప్రకృతిని స్పష్టంగా యిలా చూపుతున్నాయి; ఒక సమాజం, ఒక సంస్కృతి యొక్క **భావలిపి సంబంధిత** (Idiographic) అధ్యయనం సమాజం, సంస్కృతి యొక్క **న్యాయసంబంధ** (Nemothetic) అధ్యయనం, సంక్షిప్తంగా అన్ని కాలాల్లోను, ప్రపంచవ్యాప్తంగా వున్న సామాజిక, సాంస్కృతిక వైచిత్ర్యాలను యిది అధ్యయనం చేస్తుంది. అయితే అప్పుడు దీని అసలు ప్రకృతి ఏది ? ఇది ఒక మానవతా, ఇది ఒక చారిత్రక అధ్యయనమా లేక ఒక సామాజిక శాస్త్రమా? ఇందులో అవన్నీ నిబడీకృతమై వున్నాయి. ఇది మానవతకు, చారిత్రక అధ్యయనాలకు, లేదా సామాజిక శాస్త్రాలకు సంబంధించిన తరహాలలో దేనిక్రిందికి జమకాదు. సాంకేతిక శాస్త్రం, జానపదాలు, కళలు, పురాణాలు,నరవర్గ సంగీతశాస్త్రం నరవర్గ వృక్షశాస్త్రం, నరవర్గ జంతుశాస్త్రం, సంజ్ఞాన మానవశాస్త్రం, రోగవిజ్ఞాన సంకేతాల మానవశాస్త్రం వంటి దీని ప్రత్యేక విభాగాల ప్రకృతి భాషా యొక్క కళలకు సంబంధించిన మానవతా ప్రకృతికి ప్రాతినిధ్యం వహిస్తుంది. సంస్కృతులవల్ల మానవతకు సంతరించిన నిర్వచనం, ప్రపంచంలో మానవుడి నవబంధాల విషయమై మానవుడి ఆలోచన యిందుకు దోహదపడ్డాయి. నరవర్గ చరిత్ర సామాజిక-సాంస్కృతిక గతశాస్త్రం వంటి దీని ప్రత్యేక విభాగాలు ప్రపంచం లోని విభిన్న ప్రాంతాల్లో అనేక సంస్కృతులకు, సమాజాలకు సంబంధించిన గతాన్ని పరిశోధించే చారిత్రక అధ్యయనం యొక్క ప్రకృతికి ప్రాతినిధ్యం వహిస్తాయి. అయితే సమాజ నిర్మితి మానవశాస్త్రం, రాజకీయ మానవశాస్త్రం, న్యాయ మానవశాస్త్రం, ఆర్థిక మానవశాస్త్రం, మనోవిజ్ఞాన మానవశాస్త్రం వంటి దీని యొక్క కొన్ని ప్రత్యేక విభాగాల ప్రకృతి మానవజాతిని ఒక సమూహంలో సభ్యురాలిగా, సమూహం నియమాలకు అనుసరించేదిగా, వస్తువులు, సేవల ఉత్పత్తిదారులు, వినియోగదారుగా మానసిక విలక్షణతలను కలిగిన దానిగా పరిగణించే ఒక సమాజశాస్త్రం ప్రకృతికి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ విధంగా సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం దేనికీ లోబడని ఒక అధ్యయన శాస్త్రంగా పరిగణించవచ్చు. దీనిలోని కొన్ని ప్రత్యేక విభాగాలను హ్యూమానిటీస్ జాబితాలో చేర్చవచ్చు కొన్నింటిని చారిత్రిక అధ్యయనాల క్రిందికి చేర్చవచ్చు.

ఏదేమైనా రెండు కారణాల మూలంగా సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రాన్ని ఒక సామాజిక శాస్త్రంగా పరిగణించవచ్చు. ఒక కారణం ఏమంటే, సామాజిక శాస్త్రాలతో సరితూగే దీని ప్రత్యేక విభాగాలు కొన్ని తతిమ్మావాటికంటే ముమ్మరంగా విస్తరించి, ప్రస్తుతం ఆ తతిమ్మా ప్రత్యేక విభాగాలన్నింటి కంటే అధికంగా



BRAOU

ప్రాధాన్యతను సంతరించుకొన్నాయి. రెండవ కారణం ఏమంటే, ప్రత్యేక విభాగాలు ఎమైనా, చివరికవి సామాజిక సాంస్కృతిక ఏకత్వం యొక్క లేక భిన్నత్వం యొక్క "ఎందుకు" "ఎలా" అనే ప్రశ్నలకు సమాధానాలు చెబుతాయి; వ్యక్తికి, సంస్కృతికి, సమాజానికీ గల సంబంధం విషయంలో 'ఏమిటి' అనే ప్రశ్నకు బదులిస్తాయి. మూడు ప్రశ్నలకు ఇటువంటి వివరాలు మానవత యొక్క సామూహిక ప్రవర్తనను అవగాహన చేసుకోవడంలో ఎప్పుడూ విఫలం కాలేదు. అందుచేత అవన్నీ సామాజిక శాస్త్రాలతో సమ ఉజ్జీస్థానాన్ని పొందాయి. ప్రస్తుతం సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రానికి సామాజిక శాస్త్రాలలో స్థానం లభించింది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

సమాజంలోని అంతర్విభాగాలేమిటి ?

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

మానవశాస్త్రాన్ని ఒక సామాజిక శాస్త్రంగా పరిగణించటానికున్న కారణాలేవి ?

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

BRAOU

## 5.4 ఇతర సామాజిక శాస్త్రాలతో సంబంధాలు

### 5.4.1 సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం, సమాజశాస్త్రం

సామాజిక శాస్త్రాలలో సామాజిక సాంస్కృతిక మానవశాస్త్రం, సమాజశాస్త్రం అత్యంత సన్నిహితమైనవి. సుమారు రెండువందల సంవత్సరాల క్రితం ఇవి రెండు జంట కవలలుగా వుంటూ, పెరుగుతూ వచ్చాయి. ఆ కాలంలో 'సమాజ శాస్త్రం' అనే పదం 'నరవర్గ' శాస్త్రానికి పర్యాయంగా వుండేది. 'సమాజ శాస్త్రానికి', 'నరవర్గ శాస్త్రానికి' పాఠ్యాంశంలోగాని, పరిశోధనా పద్ధతుల్లోగాని తారతమ్యాలేవీ వుండేవి కావు. ప్రపంచంలోని విభిన్న ప్రాంతాలలోని 'వివిధ ఆదిమ సమూహాలు, ఆధునికంగా ముందడుగు వేసిన ప్రజలు ఎలా నివసించేవారో పరిశీలించడానికి మాత్రమే యీ రెండు పదాలు ఉపయుక్తమయ్యేవి. అయితే, 1900 సంవత్సరానికల్లా యీ రెండు అధ్యయనాలు విడిపోయాయి. సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం తన పరిధిని ఆదిమ సమాజాల అధ్యయనం పరంగా నిర్వచించగా, సమాజ శాస్త్రం అభివృద్ధి చెందిన సమాజాల పరిశీలన పరంగా తన పరిధిని నిర్వచించుకొంది. ఇదే విధంగా యీ అధ్యయనాలు రెండూ వాటి విశిష్టాత్మక లక్ష్యాలను, పద్ధతులను కూడా నిర్వచించుకొన్నాయి.

గత శతాబ్దంలో సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం అన్ని స్థలాల్లో, అన్ని కాలాల్లో అన్ని తరహాల సమాజాలు అన్ని స్థాయిల్లోను సాధించిన అభివృద్ధిని పరిగణన లోనికి తీసుకునేలా పరిధిని విస్తృతం చేసుకొంది. సమాజశాస్త్రం పట్టణ సమాజాలతోబాటు పల్లీయ సమాజాల అధ్యయనానికి పరిధిని విస్తరించింది. సామాజిక-

సాంస్కృతిక మానవ శాస్త్రం ఇప్పుడు అన్ని తరహాలకు చెందిన ఆదిమ సమాజాలను, పల్లియ సమాజాలను, పట్టణ సమాజాలను అధ్యయనం చేస్తున్నది.

సామాజిక –సాంస్కృతిక మానవ శాస్త్రానికి, సమాజ శాస్త్రానికి ఈ దిగువ సారూప్యతలు వున్నాయి.

(i) మానవ సమాజంలోను, వ్యవస్థలోను, సమూహాలలోని మానవుల ప్రవర్తన విషయికంగాను, సామాజిక సంబంధాల పద్ధతులలోను రెండింటికి ఒకే విధమైన శ్రద్ధ వున్నవి.

(ii) మానవ సమాజం యొక్క యితర అంశాల పరంగానే రెండూ మానవ ప్రవర్తన పద్ధతులను, సామాజిక సంబంధాల స్వరూపాలను పరిశీలిస్తాయి.

(iii) ఇవి రెండూ కూడా సామాజిక వైచిత్రాల యొక్క సారూప్యతలను, తారతమ్యాన్ని, ఏతత్వాన్ని, భిన్నత్వాన్ని పరిశీలించేందుకు భేదము నేర్పరు రాని అనేక సైద్ధాంతిక పద్ధతులను వినియోగిస్తాయి.

(iv) పాశ్చాత్యాంశానికి సంబంధించినంత వరకు రెండూ ఒకచోటనే కలుస్తాయి. ఒకప్పుడు ఒక్క సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రానికే పరిమితమై పల్లియ సమాజాల అధ్యయనాన్ని యిప్పుడు సమాజశాస్త్రం కూడ చేపట్టింది. అలాగే ఒకప్పుడు ఒక్క సమాజశాస్త్రం పరిధికే లోబడివున్న పట్టణ ప్రాంతాల అధ్యయనాన్ని యిప్పుడు సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం కూడా చేపట్టింది.

(v) పట్టణ సమాజాల విశ్లేషణకు సంబంధించి రెండు ఒకేచోట కేంద్రీకృతం కావడం అధికమౌతున్నది. ఇతర సంస్కృతులను, సమాజాలను అధ్యయనం చేసినప్పుడు ఉపయోగించిన తరహాలకు చెందిన విశ్లేషణను మాత్రమే పట్టణ సంస్కృతులు, సమాజాల అధ్యయనంలో కూడా సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం వినియోగిస్తున్నది. ఆయినాయిటీవలి సంవత్సరాలలో సమాజ శాస్త్రజ్ఞులు వాటిని వివరాల సేకరణ మెళుకువలను, విశ్లేషణ మెళుకువలను యిది పట్టణ సమాజాలు, సంస్కృతులు అధ్యయనంలో అనుసరిస్తోంది. అలాగే పల్లియ సమాజాలు, సంస్కృతులు అధ్యయనంలో సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్ర పరమైన అనియత ఇంటర్వ్యూలు, సమాచారం ఇచ్చేవారితోబాటు ముమ్మకృషి వంటి మెళుకువల్లో కొంతవిలువ వున్నదని సమాజశాస్త్రజ్ఞులు గ్రహించారు.

సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రానికి, సమాజ శాస్త్రానికి మధ్య యీ దిగువ తెలిపిన తారతమ్యా లున్నాయి.

i) అధ్యయనం చేసే తరహా సమాజాల విషయకంగా రెండూ విభేదిస్తున్నాయి. సమాజశాస్త్రం పల్లియ, పారిశ్రామిక సమాజాల అధ్యయనానికి పేరుపడివుండగా, సామాజిక – సాంస్కృతిక మానవశాస్త్రం పల్లియ, పారిశ్రామిక సమాజాలతో బాటుగా ఆదమ సమాజాల అధ్యయనానికి పేరొందింది.

ii) ఈ రెండింటికీ వాటి దృక్పథాల విషయంలో భేదం ఉంది సామాజిక-సాసంస్కృతిక మానవశాస్త్రానికి సంపూర్ణ దృక్పథం (Holistic Perspective) విషయకంగా సమాజశాస్త్రానికి భిన్నంగా వున్నది. సమాజశాస్త్రం చాలా అరుదుగా మాత్రమే సామాజిక విషయాలకు భిన్నమైనవి పరిశీలిసుంది. కొన్నిసార్లు మాత్రమే సాంస్కృతిక అంశాల దిశగా దృష్టి మళ్ళిస్తుంది. కాని సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం సామాజిక సాంస్కృతిక, మనోవిజ్ఞాన, ఆర్థిక, రాజకీయ, పరిసర,సంజ్ఞాన, రోగవిజ్ఞాన చిహ్న, విద్యావిషయక, చారిత్రక దృక్పథాల వంటి వెన్నింటినో విస్తృతంగా చేపట్టి మానవ ప్రవర్తనను అర్థం చేసుకొంటుంది. సమాజ శాస్త్రజ్ఞులకు భిన్నంగా, సామాజిక – సాంస్కృతిక మానవ శాస్త్రజ్ఞులు మానవ ప్రవర్తన సంక్లిష్టత విషయంలో సున్నితంగా వ్యవహరిస్తారు. ఈ విధంగా సామాజిక-సాంస్కృతిక మానవవశాస్త్రంలో సంపూర్ణ దృక్పథం విశిష్ట గుణంగా వుంది.

iii) ఈ రెండింటికీ వాటి సైద్ధాంతిక శ్రద్ధానక్తుల విషయంగా భేదం వుంది. సమాజశాస్త్రానికి మ్యూజియంలు లేవు. సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రజ్ఞులు వారు అధ్యయనం చేసే విభిన్న తరహాల సమాజాల నుండి భౌతిక సంస్కృతికి చెందిన నమూనావస్తువులు (Specimens) సేకరించి మ్యూజియంలో

భద్రపరుస్తారు. అయితే, ఛాయా చిత్రాలు, ఫిల్ములు వీడియోటేపులు, ఆడియోటేపులు వంటి ప్రత్యామ్నాయంగా డాక్యుమెంటేషన్‌కు, ఆధునిక మెళుకువలు గత కాలానికి భిన్నంగా అందుబాటులో వుండటంవల్ల సమకాలీన సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రజ్ఞులు భౌతిక పదార్థ సంస్కృతి నమూనా సేకరణ విషయంలో అంతగా పట్టించుకొనడం లేదు.

iv) వివరాల సేకరణ విశ్లేషణ పద్ధతులలో ఈ రెండింటికీ భేదం వుంది. (అ) ముమ్మర అధ్యయనానికీ, విస్తృత పర్యవేక్షణ వున్న భేదానికి సంబంధించి సామాజిక - సాంస్కృతిక మానవశాస్త్రానికి , సమాజ శాస్త్రానికి విశేషంగా విధానాత్మక తారతమ్యం గోచరిస్తుంది. సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రజ్ఞుడు, క్షేత్రకృషిలో భాగస్వామి -పరిశీలకుడుగా వ్యవహరిస్తూ, సామాజిక మరియు సాంస్కృతిక వైచిత్ర్యాలకు ఉదాహరణగా వ్యక్తులను పరిగణించి వీరిని ముమ్మరంగా అధ్యయనం చేస్తాడు. అనేక ప్రశ్నలపట్ల ఆసక్తి కనబరుస్తాడు. అతడికి సమాచారం యిచ్చే వారిని వారికి తోచిన అంశంపై మాటాడేందుకు పురికొల్పుతాడు. అతడిలో స్వేచ్ఛ మసిలే కొద్దిమంది ప్రజలతో చనువిచ్చి సన్నిహిత సంబంధాలు పెంపొందించుకొంటాడు గాని, కేవలం ప్రాతినిధ్యం వహించే నమూనా వ్యక్తులను మాత్రమే ఎంపిక చేసుకొనడు. ఈవిధంగా అతడికి ఎంతో విరివిగా సమాచారం లభిస్తుంది. ఏమైనా యిటీవలి సంవత్సరాలలో సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రజ్ఞులు ఎక్కువగా తాము అధ్యయనం చేయదలచిన ఒక పెద్ద సమాజానికి ప్రాతినిధ్యం వహించే కొద్దిమంది నమూనా వ్యక్తులను ఎంపిక చేసుకొని సమాచారం వివరిస్తూ సేకరిస్తున్నారు. ఇందుకు భిన్నంగా సమాజ శాస్త్రజ్ఞుడు నిర్దిష్ట ప్రశ్నలకు విస్తృతంగా, భారీ యెత్తున నిమగ్నుడు కావడం ఒక విశేషం అతడికి సమాచారం యిచ్చేవారిలో ఔచిత్యానికి; తాను వినియోగించే యితరుల సమాచారం వివరాలలోని ఒప్పందం అధికంగా పరిశీలిస్తాడు. (ఆ) సమాజ శాస్త్రజ్ఞులు పరిమానాత్మకంగా వ్యవహరిస్తే సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రజ్ఞులు గణాత్మకంగా వ్యవహరిస్తారు. (ఇ) సమాజశాస్త్రజ్ఞులు పల్లీయ, పారిశ్రామికీకృత సమాజాలలోని అధిక సంఖ్యాక ప్రజలపై విస్తృత పర్యవేక్షణ చేసిన మీదట సాధారణీకరణ చేస్తారు. సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రజ్ఞులు వారి అభిప్రాయాలను ఏర్పరచు కొనేందుకు గాను ఒకచిన్న సమూహం యిచ్చే సమాచారం నుండి సమీప, సన్నిహిత పరిజ్ఞానం మీద ఆధారపడతారు. (ఈ) సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రజ్ఞులు అధ్యయనంలో వ్యక్తిగతంగా నిమగ్నం కావడం వల్ల, ఒక ప్రత్యేక, ప్రశ్నకు సమాధానం పొందడానికి వారాల తరబడి కృషి చేస్తారు. ఇందుకు భిన్నంగా సమాజ శాస్త్రజ్ఞులు వారికి సమాచారం అందించే వారితో ప్రగాఢంగా ప్రమేయం పెట్టుకొనకుండా సమాజంలోని విస్తృత నమూనాల పర్యవేక్షణకే పూనుకొంటారు. (ఉ) సమాజశాస్త్రం ఈ సామాజిక సమస్యలకు, సామాజిక కృషి ఎక్కువగా శ్రద్ధవహిస్తుంది : అపరాధం, నేరం, పేదరికం, మానవసికవ్యాధి, గృహచ్ఛిద్రాలు. సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రం అనుప్రయుక్త, పట్టణ మానవశాస్త్ర వికాసంతో కూడిన పట్టణ ప్రాంతాల సామాజిక సమస్యలపై తమ దృష్టి మళ్ళించేందుకు యత్నిస్తున్నారు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రానికి, సమాజ శాస్త్రానికి ఉన్న సారూప్యతలేమిటి.

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

BRAOU

తెలుసుకోవడానికి కొంత వరకు చరిత్రపై ఆధారపడుతుంది. చరిత్రకారులు కొంతవరకు సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రజ్ఞులవలెనే వ్యవహరిస్తారు. ముఖ్యంగా, సామాజిక స్వరూపాన్ని అధ్యయనం చేసే చరిత్రకారులు తమను తాము స్థూల చరిత్రకారులుగా (Macro Historians) లేదా, సామాజిక చరిత్రకారులుగా (Social Historians) అభివర్ణించుకొంటారు. వారి కృషి సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రజ్ఞుల కృషికి సమాంతరమైంది.

సామాజిక -సాంస్కృతిక మానవశాస్త్రానికి, చరిత్రకు మధ్య కొన్ని భేదాలు వున్నాయి.

i) రెండూ గతాన్నే అధ్యయనం, చేసినా, చరిత్రకారులకు భిన్నంగా సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రజ్ఞులు తరుచు మరీ మారుమూల గతాన్ని గురించి పరిశోధిస్తారు.

ii) రెండూ వ్యక్తులకు, వ్యక్తిగత సంఘటనలకు సంబంధించినవేగాని, చరిత్ర కారులకు భిన్నంగా సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రజ్ఞులు వీటికంటూ మానవ అనుసరణలు, సంస్థల రూపంలో వున్న భారీ పరిణామాలలో కూడిన సంఘటనలకే అధికంగా ప్రాధాన్యత నిస్తారు.

iii) చేపట్టిన తరహాల సమాజాల విషయంలో రెండూ విభేదిస్తాయి. చరిత్ర అక్షరాస్యత సమాజాన్ని అధ్యయనంచేస్తుంది. సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం అక్షరాస్యతకు పూర్వపు నిరక్షరాస్య సమాజాలతో వ్యవహరిస్తుంది.

iv) శ్రద్ధ వహించే విషయాల్లో రెండూ విభేదిస్తాయి. చరిత్రలో ఆసక్తి కాలగతిలో ఒక సంఘటనను లేదా, నిర్దిష్ట సంఘటనలను వివరించడం మీద కేంద్రీకృతమై వుంటుంది. చరిత్రకారుడు సంఘటనలను నమోదు చేసే వానిగా వ్యవహరిస్తూ అప్పుడా సమయంలో, స్థలంలో ఏం జరిగింది అనే విషయానికి ప్రాధాన్యత నిస్తాడు. సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రజ్ఞుని ప్రధాన ఆసక్తి ఒక సంఘటనలను లేక నిర్దిష్ట సంఘటనలను వివరించడంపై గాక, అనేక సంఘటనల పరస్పర సంబంధాన్ని వినియోగించే ఆ సంఘటనలను నిబద్ధంచేసే సాధారణీకరణలు, సూత్రాలు, లేదా న్యాయసూత్రాలు సాధించడంపై కేంద్రీకరిస్తారు.

v) పరిజ్ఞానం వ్యవస్థీకరించుకోనే మార్గాలలోను, చర్యలు చేపట్టే పద్ధతుల్లోను రెండూ విభేదిస్తాయి. చరిత్రకారులకు రంగం గ్రంథాలయం, డాక్యుమెంటు వారికి పనిచేసేయూనిట్ ఎప్పుడో పోగొట్టుకొన్న ఉత్తరాల, లేదా, నివేదికల ప్యాకట్టును పరిశోధించడం వారికి ఆనందం కలిగిస్తుంది. ఒక సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రజ్ఞునికి ఒక గిరిజన సమూహం, ఒక పల్లియ సముదాయం,లేదా ఒక పట్టణ జనాభా పరిశోధనాక్షేత్రం, వారు వ్యక్తిపై ఒక ప్రజానీకంపై కృషి చేస్తారు. ఒక నూతన ఆచారాన్ని లేదా, ఒక నూతన తరహా సామాజిక బంధాన్ని పరిశోధించడం వారికి ఆనందం కలిగిస్తుంది.

BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి

సామాజిక సాంస్కృతిక మానవశాస్త్రానికి, చరిత్రకు మధ్య భేదాలేమిటి ?

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

### 5.4.4. సామాజిక సాంస్కృతిక మానవశాస్త్రం, ఆర్థికశాస్త్రం, రాజనీతిశాస్త్రం

సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రానికి మరియు ఆర్థిక శాస్త్రానికి, రాజనీతి శాస్త్రానికి పరస్పర సంబంధాలు సమాజశాస్త్రంతోను, మనోవిజ్ఞాన శాస్త్రంతోను చరిత్ర తోనూ ఉన్నంత సన్నిహితంగా వుండవు.

i) సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం ఆర్థిక, రాజకీయ, న్యాయపరమైన సమాజంలోని యితర సామాజిక-సాంస్కృతిక అంశాలను అధ్యయనం చేస్తుంది. ఇందుకు భిన్నంగా ఆర్థికశాస్త్రం, రాజనీతి శాస్త్రం సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రంలోని అంశాలలో ఒక్క అంశంతోనే వ్యవహరిస్తుంది. అది ఆర్థిక సంబంధితం గావచ్చు, రాజకీయాంశం కావచ్చు. అంటే, సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం మానవ ప్రవర్తనయొక్క అన్ని రంగాలను అధ్యయనం చేస్తూండగా, ఆర్థిశాస్త్రం రాజనీతి శాస్త్రం మానవ ప్రవర్తనలోని ప్రత్యేక రంగాలనే అధ్యయనం చేస్తాయి.

ii) ఆర్థిక శాస్త్రం చాలావరకు అధునాతన దేశాల్లోని వస్తువుల ఉత్పత్తి, పంపిణీ, వినియోగం విధానాలను అధ్యయనం చేస్తుంది. సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం ఆదిమ పల్లీయ కొంతవరకు పట్టణ సమాజాల భౌతిక వనరుల ఉత్పత్తి, పంపిణీ, వినియోగ విధానాలను అధ్యయనం చేస్తుంది.

iii) ఆర్థిక విధానాలను అధ్యయనం చేసేటప్పుడు ఆర్థికశాస్త్రం సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం పూర్తిగా విభిన్న విధాలైన సమస్యలను ఎదుర్కొంటాయి. ఆర్థికశాస్త్రం వస్తువుల ఉత్పత్తి , పంపిణీ వినియోగం, వాటి విలువలు, ధరలు మొదలైన సమస్యలను చేపట్టి పరిశీలిస్తుంది. కాని సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం ఆదిమ, పల్లీయ ఆర్థిక వ్యవస్థలను సమాజాలకు వర్తించకపోవచ్చునని ఇది నిర్ధారిస్తుంది. ఆదిమ, పల్లీయ ఆర్థిక వ్యవస్థలను అధ్యయనం చేసే సమయంలో సామాజిక - సాంస్కృతిని మానవశాస్త్రం ఆర్థిక సూత్రాలను సిద్ధాంతాలను స్వీకరించి, ఆర్థికతత్వవేత్తలు ఏం చెప్పారు, ఏం చేశారూ అనేది గ్రహిస్తుంది.

iv) ఆర్థిక తత్వం వలెనే, రాజనీతి శాస్త్రం కూడా మానవ ప్రవర్తన లోని ఒకే అంశంతో వ్యవహరిస్తుంది. ఒక వైపు ప్లేటో (Plato) అరిస్టాటిల్ (Aristotle)ల నుండి నేటి ప్రముఖ రాజనీతి తత్వవేత్తల్లో ఒకరైన డేవిడ్ ఈస్టన్ (David Easton) వరకు పాశ్చాత్య మేధావుల తాత్విక భావనలను పరిశీలిస్తుంది. మరొకవైపు ఆయా దేశాల రాజ్యాంగం పార్లమెంటరీ తదితర వ్యవస్థలను వర్తమాన సమాజాలకు సంబంధించిన వాటిని అధ్యయనం చేస్తుంది. రాజనీతి శాస్త్రానికి భిన్నంగా, సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రం పూర్తిగా విభిన్నమైన తరహాల సమస్యలను పరిశీలిస్తుంది. అక్షరాస్యతకు పూర్వీకుల, నిరక్షరాస్యులు దేశిరాష్ట్రాల్లో జీవించని యితర సమాజాల రాజకీయాలను అధ్యయనం చేస్తుంది.

(v) సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రం పాశ్చాత్య నాగరిక దేశాల రాజకీయవ్యవస్థ చుట్టూతా నెలకొని వున్న రాజనీతి శాస్త్రసూత్రాలు, సిద్ధాంతాల నుంచి అధికంగా తెలుసుకొన లేకపోయింది.

సమాజ శాస్త్రం, మనోవిజ్ఞాన శాస్త్రం, చరిత్రతో సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రానికి చాలా సన్నిహిత సంబంధం వున్నది కాని, ఆర్థిక శాస్త్రం, రాజనీతి శాస్త్రంలతో అంతంత మాత్రమే సంబంధంవుంది. ఈ అధ్యయనాలన్నిటినుంచీ సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రం కొంత సంతరించుకొన్నది. అంతేగాక యిది అధ్యయనాలకు తులనాత్మక సంపూర్ణ దృక్పధాల తోడ్పాటుతో వాటి మందగమనాన్ని సరిదిద్ది పరిపుష్టం చేసింది.

ఆసక్తిమాపే అంశాల పరిధితో, అన్ని తరహాల సమాజాల పట్ల శ్రద్ధ చూపుతూ, అన్ని కాలాల్లోనూ యీ భువిపై ప్రతిమూల వున్న అన్ని తరహాల సమాజాలకు చెందిన మానవతలను అర్థం చేసుకుంటూ, మానవతను అవగాహన చేసుకొనడానికి సంబంధించిన యితర అధ్యయనాలకు భిన్నంగా నిలదొక్కుకుంది. సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రం నిర్దిష్ట సమస్యలను చేపట్టే మార్గాల విషయకంగా కూడా సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం వైవిధ్యాన్ని సంతరించుకొంది. మానవ సమాజానికి సంస్కృతి పునాదిగా చేసుకొని విశిష్ట పద్ధతిలో ఇది కృషి చేస్తుంది. సంస్కృతి, సమాజం పట్ల ప్రగాఢ సంబంధంలో ఒక భాగంగా, సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం సంపూర్ణత్వాన్ని (Holism) తన విశిష్ట పద్ధతిగా స్వీకరించింది. సంపూర్ణత్వం పట్ల, లేదా, విభిన్న కాలల్లో ప్రపంచంలోని విభిన్న ప్రాంతాలకు చెందిన జీవనమార్గాలను తులనాత్మకంగా పరిశీలించడం పట్ల సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం యింతగా శ్రద్ధ చూపడానికి ముఖ్య కారణం తులనాత్మకత ప్రతి



BRAOU

ఒక్క సమాజానికి సంబంధించిన సంస్కృతిని ఉద్దీంపచేసేందుకు, మొత్తం మానవతను విశ్వజనీనమైన పరిశోధనల ప్రాతిపదికను నెలకొల్పడానికి సమాజాల యొక్క సమూహాలన్నింటినీ సర్వ సాధారణమైనదేదో, ప్రత్యేక సమాజాలకు విశిష్టమైనదేదో తెలుసుకొనేందుకు దోహదం చేస్తుంది.

## 5.5 సారాంశం

ఈ భాగంలో మనము మానవ శాస్త్రం యొక్క ఒక శాఖగా సామాజిక, సాంస్కృతిక మానవశాస్త్రం ఎలా ఆవిర్భవించిందీ తెలుసుకున్నాము. ఇంగ్లాండులో సామాజిక మానవశాస్త్రం, అమెరికాలో సాంస్కృతిక మానవ శాస్త్రంవేరువేరు విభాగాలుగా అభివృద్ధిచెందినాయి. దాదాపు ఒకే విధమైన వైచిత్రిని అధ్యయనం చేయడాన్ని యిందులో తెలుసుకున్నాం. ఇంతే కాక అలా ఒకే విధమైన వైచిత్రిని అధ్యయనం చేస్తూ సామాజిక సాంస్కృతిక మానవశాస్త్రం విభాగాలు రెండూ సామాజిక సాంస్కృతిక మానవశాస్త్రస్వరూపం సంతరించుకొన్న తీరు సంస్కృతిని, సమాజాన్ని అధ్యయనం చేయడానికి సామాజిక సాంస్కృతిక మానవ శాస్త్రంలో ఉపకరించిన వివిధ విధానాలు గురించి తెలుసుకున్నాము.

## 5.6 పదకోశం

| | |
|---|---|
| 1 నరవర్ణనాశాస్త్రం (Ethnography) | ఒక సంస్కృతి యొక్క లేదా ఒక సమాజం యొక్క వర్ణనకు అంకితమైన సామాజిక -సాంస్కృతిక మానవశాస్త్ర ప్రధాన విభాగం. |
| 2. నరవర్గ చరిత్ర (Ethno history) | నరవర్గశాస్త్రంలో ఒక శాఖ, స్వస్థల మౌలిక సంప్రదాయాలను, జన్య విశేషాలను అధ్యయనం చేస్తుంది. |
| 3. నరవర్గ శాస్త్రం (Ethnology) | సామాజిక - సాంస్కృతిక మానవశాస్త్రంలో ప్రధాన విభాగం, ఇది తులనాత్మకమైనది; న్యాయసంబంధితం. (comparative) (Nomothetic) |

## 5.7 సంప్రదింపు గ్రంథాలు


1. Beattie, John H.M. — Other Cultures : Aims, Methods and Scope of Social Anthropology
2. Evans - Pritchard, E.E — Essays is Social Anthropology
3. Firth, R — "British Social Anthropology" American Anthropology (1951)
4. Frazer, J — The Scope of Social Authropology
5. Hoebel, E.A — man in the Primitive World
6. Hoebel, E.A. and Frost,E.L — Cultural and Social anthropology
7. Hoebel, E.A and Weaver, T — Anthropology and the Human Experience.
8. Kluckhohn,C — Mirror for man : Anthropology and Modern Life
9. Kottak, C.P — Caltural Anthropology
10. Lowie, R.H — History of Ethnological Theory
11. Malinowski, B — "Social Anthropology", in Encyclopadia Braitannica.




BRAOU

| | | |
|---|---|---|
| 12. | Mead,M | The Teaching of Anthropology Americal Anthropology Association |
| 13. | Murdock, G.P | "British Social Anthropology" American Anthrologist. (1951) |
| | | "Sociology and Anthropology" in John Gillen (Ed) For a Science of Social Man |
| 14. | Nadel, S.F | Foundations of Social anthropology Volume |
| 15. | Nanda, S | Cultural Anthropotogy |
| 16. | Olien, M.D | the Human MYth ; An Introduction to Anthropology |
| 17. | Pierre de Bie | "The Teching of Socialogy, Social Psychology and Social Anthropology, in The University Teaching of Social Sciences : Sociology, Social Psychology and Anthropology Paris : UNESCO |
| 18. | Piddington, R | An Introduction to Social Anthropology Volume -1 London : Oliver and Boyd |
| 19. | Sarana, G | Introducing Anthropology Calcutta Indian Anthropological Society |
| 20. | Srinivas, M.N (Ed) | Method in Social Anthropology : Selected Essays of A.R. Radeliffe Brown. |
| 21. | Swartz, M,J and Jordan, D.K | Anthropology : persepective on Humanity |
| 22. | Alland Jr, A | To Be Human : An Introduction to Anthropology |
| 23. | Barnouw, V | Anthropology : A General Introduction. |
| 24. | Evans-Pritchard, E.E | Essays in Social Anthropology. |
| 25. | Hoddon, A.C | A History of Anthropology. |
| 26. | Hodgen, M.T | Early anthropology in the Sixtenth and Seventeenth Centuries. |
| 27. | Hoebel, E.A and Weaver, T.A | Anothropology and the Human Experience |
| 28. | Honigmann, J.J | The Development of anthropological Ideas |
| 29. | Hunter, D.E and Whitten, P | The Study of anthropology |
| 30. | Leach, E.R | Social Anthropology |
| 31. | Leaf, MJ | Frontiers of Anthropology : An Introduction to Anthropological Thinking |
| 32. | Malefijit, Annemaric De Waal | Images of Man |
| 33. | Penniman, T.K | A Hundred Years of anthropology |
| 34. | Pi-Sunyer, O and Salzmann, Z | Humanity and culture : An Introduction to Anthropology |


BRAOU

## 5.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ దిగువ తెలిపిన వాటిని 30 లైన్లలో వివరించండి.

1. గ్రీకుల రచనల్లో సామాజిక – సాంస్కృతిక మానవశాస్త్రం పుట్టుకను వర్ణించండి.
2. ఈనాటి సామాజిక –సాంస్కృతిక మానవశాస్త్రం అంశాలు, ఆసక్తికర రంగాలు ముందు రోజుల్లో ఎలా వుండేవో పరిశీలించండి.

# భాగం – 6 : సంస్కృతి నిర్వచనం, లక్షణాల దృక్పథం

విషయక్రమం


6.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

6.1 పరిచయం

6.2 సంస్కృతి అంటే అర్థం

6.3 సంస్కృతి నిర్వచనము

  6.3.1 ప్రచారంలోవున్న నిర్వచనం

  6.3.2 ప్రాధాన్యతా పూర్వక ప్రాతిపదికపై మానవశాస్త్రబద్ధమైన నిర్వచనము

  6.3.3 వస్తుగత ప్రాతిపదికపై మానవ శాస్త్ర బద్ధమైన నిర్వచనాలు

6.4 సంస్కృతి ప్రత్యేక లక్షణాలు

  6.4.1 సంస్కృతి నేర్చుకోవచ్చు

  6.4.2 సంస్కృతి అలవరచుకోవచ్చు

  6.4.3 సంస్కృతి సానుగుణ్యంగా మలుచుకోవచ్చు

  6.4.4 సంస్కృతి సామాజికమైనది

  6.4.5 సంస్కృతి సంతోషదాయకం

  6.4.6 సంస్కృతి నిర్మితం

  6.4.7 సంస్కృతి భావస్ఫోరకం

  6.4.8 సంస్కృతి సమగ్రం చేయదగినది

  6.4.9 సంస్కృతి చైతన్యవంతమైనది

6.5 సంస్కృతి-ప్రవృత్తులు

  6.5.1 తేట తెల్లం, అస్పష్టం

  6.5.2 ఆసాంతం సవివరమైనది, సూచితంగా భావగర్భితమైనది

  6.5.3 ఆదర్శ భావకల్పన, వాస్తవం

  6.5.4 మానవశీలం, అతీంద్రియం (Eidos)

  6.5.5 జైవికం (organic) పరాజైవికం (Superorganic)

6.6 సారాంశం

6.7 పదకోశం

6.8 చదవదగిన పుస్తకములు

6.9 నమూనా పరీక్షప్రశ్నలు


## 6.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

సంస్కృతి నిర్వచనాలను, లక్షణాలను, ప్రవృత్తులను పరిచయం చేయడం ఈ భాగం ముఖ్యఉద్దేశ్యం.

ఈ భాగం చదివిన తరువాతమీరు

1. సంస్కృతి భావం గురించి ప్రజాదరణ పొందిన, మానవశాస్త్ర సంబంధమైన అర్థాన్ని వివరించగలరు.
2. అసంఖ్యాకంగా ప్రాచుర్యంలో వున్న మానవశాస్త్ర సమ్మతమైన నిర్వచనాలు, అభిప్రాయాలు, సంస్కృతి భావం వల్ల ఎలా అవగతం అవుతాయో చూపగలరు.

B R A O U

3. విభిన్న నిర్వచనాలు, అభిప్రాయాలు సంస్కృతి యొక్క సాటిలేని విస్తారగుణాన్ని ఏవిధంగా తెలియ చెపుతాయో వివరించగలరు.

4. సంస్కృతి యొక్క తత్వాన్ని గుణగణాన్ని విశదం చేసేందుకుగాని సంస్కృతికి సంబంధించిన విభిన్న లక్షణాలను, ప్రవృత్తులను వివరించగలరు.

## 6.1 పరిచయం

క్రిందటి భాగంలో మనము ప్రస్తుత శతాబ్దపు తొలి ఆరు దశకాల్లోను సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం తనకు గల పరిమితి పరిధిని విశ్వాంతర పరిధిగా ఎలా మార్చుకున్నదో పరిశీలించాము. సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రం తన వివిధ అంశాల, క్షేత్ర ప్రత్యేక అధ్యయనాలతో, విశ్వజనీనతలు, సాధారణతలు, ప్రత్యేకతలు సాధించేందుకు కొన్ని మౌలిక ప్రశ్నలకు ఏవిధంగా సమాధానాలను సూచిస్తుందో తెలుసుకున్నాము. ఇవికాక ఏఏ సామాజిక శాస్త్రాలు దీనికి, అత్యంత సన్నిహితమైన అనుబంధశాస్త్రాలో, ఇతర సామాజిక శాస్త్రాలతో దీనికి ఏవిధమైన సంబంధాలు వున్నవో తెలుసుకున్నాము. ఈ భాగం లో సంస్కృతిని గురించి తెలుసుకుందాము.

## 6.2 సంస్కృతి అంటే అర్థం

మానవ శాస్త్రం యొక్క కీలకమైన భావం సంస్కృతి. మానవ శాస్త్రంలో ఉపవిభాగాలన్నిటిలో ఇది కేంద్రస్థానం వహిస్తోంది. దీనికి ప్రాచుర్యంలో వున్న అర్థం, మానవ శాస్త్రబద్ధమైన అర్థానికి భిన్నంగా వుంది. నిత్య వాడుకలో సంస్కృతి అనే పదం జీవితంలోని శ్రేష్ఠమైన విషయాలను, నాగరిక వర్తనం, పరిశుద్ధత, మేధాసంపత్తి, మనిషి సృజనాత్మక శక్తి వంటి వాంఛనీయమైన గుణగణాలను సూచిస్తుంది. "సంస్కారం వున్న మనిషి" "సంస్కారి", "ఉన్నత వర్గాలవారికి సంస్కృతి వుంటుంది.", "నాటకాలకు,కచేరీలకు, చిత్రకళా ప్రదర్శనలకు వెళ్ళి చూసి సంస్కృతి అలవరుచుకో" అనే మాటల్లో పలువురికి తెలిసిన అర్థాల్లో భావ వ్యక్తీకరణ జరుగుతుంది. కొన్నిసార్లు మొరటు, మొండిమనిషి అనే భావంలో "సంస్కార హీనుడ"ని కూడా అంటుంటాం. ఈ విధంగా ప్రజల వాడకంలో విభిన్న వ్యక్తులు, సమూహాలు, విభిన్న సమాజాలు "అధికంగానో, అల్పస్థాయిలోనో సంస్కృతి కలిగివుంటాయి" కొందరు వ్యక్తులు, కొన్ని సమూహాలు, కొన్ని సమాజాలు "సంస్కార రహితం" కావటంవల్ల "ఏ మాత్రం సంస్కృతి కలిగి వుండవు.".

మానవులందరికీ సంస్కృతి వుండటం వల్ల మానవశాస్త్ర గతమైన భావంలో సంస్కృత విహీనుడైన వ్యక్తి అనేది ఏదీ లేదు. ప్రతి ఒక్క సమాజానికి ఒక సంస్కృతి వుంటుంది; అయితే కొన్ని సంస్కృతులు నిరాడంబరంగానూ; కొన్ని సంస్కృతులు సంక్లిష్టం గానూ వుటాయి. అలాగే ప్రతి ఒక్క మానవుడికి సంస్కృతి వుంటుంది; అయితే కొందరు సంక్లిష్ట సంస్కృతుల్లో పాలు పంచుకొంటారు. సంస్కృతి అనేం సజాతి ధర్మ ప్రవృత్తి. (Genus Homo) మానవ జీవితానికిదే ఆధారభూతమైంది. ఇది జీవశాస్త్రం మీదనే నిలిచిన జైవికం కాదు. అభివృద్ధి చెందిన మెదడు, చురుకైన చేతులు, ధారాళంగా మెదిలే నాలుక వంటి మానవ జైవికతత్వం మానవుల జీవితానికి సానుకూలమైన రూపాన్ని సంతరించు కొనడానికి తోడ్పడింది. జీవించేందుకు అనుగుణమైన స్వరూపం సంతరించేకొనడం జైవికం కాదు. మానసిక, బాంధవ్య, పదార్థ సాంకేతిక గతిక్రమాలు, ఉత్పత్తులకిది ఒక పరిపూర్ణత. ఈ పరిపూర్ణతనే మానవ శాస్త్రజ్ఞులు సంస్కృతి అన్నారు. మన పూర్వీకులు సంకేతాలు (Symbols) సృజించి, వినియోగించగలిగే సామర్థ్యాన్ని సంతరించుకొనడంతో సంస్కృతి వచ్చింది. కనీస పదార్థ సంబంధ వస్తువులు లేకుండా మానవ జీవనం సాధ్యం కాదు. తోటిజీవుల మధ్య సంబంధ బాంధవ్య వ్యవస్థ లేకుండా మానవజీవితం ఆచరణ సాధ్యం కాదు. భావాలు, నిబంధనలు, ఆదర్శాలు, ఆలోచనా ధోరణులు లేకుండా మానవుడికి అసాధ్య మౌతుంది. సంకేతాలు, భావాలు, ఆదర్శాలు, నిబంధనలు,

BRAOU

ఆలోచనా ధోరణులు, బాంధవ్య వ్యవస్థ, వస్తుసామాగ్రి అన్ని కలిసి మనో సంబంధ బాంధ్యవ్యపరమైన, పదార్థ సాంకేతికజ్ఞత ప్రక్రియలు, ఉత్పత్తులు అవుతాయి. వీటన్నిటి సమన్వయంతో జీవన స్వరూపం అనే పరిపూర్ణత సిద్ధిస్తుంది. ఈ జీవన స్వరూపమే సంస్కృతి. ఇది మానవులకు సంపూర్ణ జీవన మార్గం. ఇది మానవ జీవనానికి శక్తివంతమైన మార్గదర్శిగా పనిచేస్తుంది. మార్గదర్శిగా వుంటూ, ఇది మానవుడికి మంచీ చెడ్డా, వాంఛనీయమైనదీ, అవాంఛనీయమైనదీ, ప్రధానమైనదీ, అప్రధానమైనదీ, సహేతుకం, నిర్హేతుకం, హేతుబద్ధం కానిదీ తెలుసుకోవడానికి ఉపకరిస్తుంది. ఇదిలా తోడ్పడటం వల్లనే మానవులు పరస్పరం సయోధ్యతో మసులుతూ సాంఘిక సంబంధాలు పరిరక్షించుకుంటూ, వారి జీవితావసరాలను తీర్చుకోగలుగుతున్నారు. మానవుడి సమస్యలు పరిష్కరించేందుకు సంస్కృతి ఒక ప్రణాళికా విధానాన్ని కల్పిస్తుంది.

సంస్కృతి కేవలం ఒక స్వరూపచిత్రం కాదు, చారిత్రికంగా సృష్టించబడ్డ జీవన స్వరూప చిత్రణం. అంటే సంస్కృతి దాదాపు ఐదు మిలియన్ల సంవత్సరాల క్రితం సృష్టించబడిందని అర్థం. ప్రతీ తరంలోనూ అంతో యింతో నూతనత్వం సంతరించుకొంటూ, ఆవిధంగా ఇది విస్తృతం అవుతూ వచ్చింది. ఈనాడు మనకు గల సంస్కృతి మన తొలినాటి పూర్వీకులు సృష్టించిన సంస్కృతికి తదనం తరపుతరాలవారు జోడించిన సంస్కృతి యొక్క సమ్మిశ్రితం. మరోమాటలో చెప్పాలంటే, సంస్కృతి తరతరాలుగా సంకలితమైంది. క్లుప్తంగా కాలం గడుస్తూన్న కొలదీ సంస్కృతి ప్రవర్ధమానమవుతూ, అప్పటికే వున్నవాటికి నూతనాంశాలు జోడింపబడుతూ వస్తున్నవి.

సంస్కృతి ఒక్క మానవజాతికి పరిమితం. జంతుకోటిలో సంకేతం, సంస్కృతి వినియోగించే ఒకే సంతతి మానవజాతి. చింపాజీల వంటి మన సమీప బంధువులు స్వయంగా అనుభవపూర్వకంగానూ, ఇతరుల నుండీ నేర్చుకొనడమే గాకుండా, నిర్దిష్ట మనో సంకల్పాలతో పనిముట్లను మెరుగుపరచడం, భాషా సాజ్ఞల ఆధారంగా సాంజ్ఞాపూర్వక భావప్రకటనా విధానాలు నేర్చుకోవడం వంటి కనీసపు మౌలిక సామర్థ్యాలలో మనతో భాగస్వామ్యం వహిస్తున్నాయి. అయితే వాటికి అపరిపూర్ణ స్థాయిలో సంస్కృతి పూర్వపు సామర్థ్యం ఆదిమ సాంస్కృతిక సామర్థ్యం మాత్రమే వున్నాయి. సాంస్కృతిక సామర్థ్యం వుండాలీ అంటే సృజనాత్మకశక్తి భాష, గుర్తులు వినియోగించే సామర్థ్యం వుండి తీరాలి. మన సమీప జంతు బంధువులకు యీ సామర్థ్యాలు, శక్తి యుక్తులు లేవు. భాష ఒక్క మానవుడికే పరిమితమైన శక్తి. ఇదేవిధంగా గుర్తు తయారీ కూడా మానవుడికే పరిమితమై వున్న సామర్థ్యం. మన సమీప జంతు బంధువులకు కనీసపు అపరిపూర్ణ స్థితిలోని సాంస్కృతిక పూర్వ సామర్థ్యం వున్నట్లు కనిపించినా, నేర్చుకొనే చాతుర్యం, భావప్రకటన, యింకా నిల్వచేయడం, ప్రక్రియ సమాచార వినియోగం, మానవుల సంస్కృతిలో వున్న స్థాయిలో ఏది “మంచిది” ఏది “చెడు” ఏది“చేసితీరాలి” ఏది “చేయతగదు” ఏది “చేయవచ్చు” అనేటటు వంటి అవగాహనలు ఏర్పరచుకొనేనైతిక అంశాలున్న సాంస్కృతిక సామర్థ్యాలు లేవు. కేవలం, ఒకడు ఎలా ప్రవర్తించి వుండేవాడో వివరించే సమాచారం కాకుండా, సంస్కృతిలో నైతిక శక్తి మానవుడి కార్యాచరణకు మార్గదర్శకంగా వుంటుంది. ఆదిమ సంస్కృతిలో నైతిక శక్తి జాడలేం కానరావు; ఆదిమసంస్కృతిలో నైతిక శక్తి మృగ్యం.కోతులకు గాని, తోకలేని కోతులకుగాని, వాటి జీవితంలో నైతికశక్తి లేదు. నైతికత సంస్కృతిలో ఒక భాగం. నైతిక శక్తి వల్ల మానవులు కేవలం తామెలా చేయగలరు అనేదిగాకుండా, వాటి నెలా చేసి తీరాలీ అనేది నేర్చుకుంటారు. అందువల్ల మానవ సంస్కృతికి నైతిక పునాది వుంది; అది మానవుల (Primate) జీవితంలో నైతిక ప్రాతిపదిక ఏదీ లేదు.

సంస్కృతి జన్యుగతం కాదు. జైవిక వారసత్వం నుండి గాక సంస్కృతి సామాజిక పరిజ్ఞానం నుండి వచ్చింది. ఇది తలిదండ్రుల నుండి తమ సంతతికి వారసత్వంగా రాదుకాని తలిదండ్రులు సంతతికి సంక్రమింప జేయవచ్చును. జంతువుల వలె, మానవులు ప్రవర్తనను వారసత్వంగా సంక్రమింపజేయలేరు. జంతుప్రవర్తన స్వభావసిద్ధమైంది. జంతువులకు ప్రవర్తన, గరిష్ట స్థాయిలో ఆదిమ సంస్కృతి సంక్రమిస్తుంది; మానవులు సంస్కృతిని సంతరింప జేసుకుంటారు. ఒక నిర్జన మనం కొన్ని చీమగుడ్లు పాదిగాం అనుకొందాం. ఇలా ఉత్పన్నమయ్యే చీమలబారు వాటిముందు తరాల సామాజిక ప్రవృత్తిలో సహా పునరుత్పత్తి అవుతుంది. చీమలన్ని

BRAOU

కలగలిసి సామూహికంగా అనుసరించే నియమాలు కొన్ని వుంటాయి. అయితే యీ నియమాలు వాటి ముందు తరానికి సంబంధించిన యితర చీమలతో అన్యోన్య చర్యల ఫలితంగా నేర్చుకొన్నవికావు. అందుచేతనే గత తరంలోని తమ కుటుంబ సభ్యుల్లో ఏ ఒక్క చీమని చూచివుండనప్పటికీ కొత్తగా పొదగబడ్డ చీమలు వాటిలాగే (ముందు తరం చీమలవలెనే) వుంటాయి; వాటిలాగే సంచరిస్తాయి. మన సమాజంలో నుండి శైశవ దశలో వున్న పసిబిడ్డలు కొందరిని యీవిధంగా (వాదనకోసం కొద్దిసేపు ఇది సాధ్యమే అని తలుద్దాం) వుంచాయనుకొందాం. ఆ పసిపిల్లల తరం తీరుతెన్నులు వారి తల్లిదండ్రుల తరానికి భిన్నంగా వుండడాన్ని గమనిస్తాం. ఫలితం సంస్కృతి విహీనమైన మూక మిగులుతారు. వాళ్ళు ఏలాగో బతికి బయటపడగలిగితే (అది అసాధ్యమే) వారు యీ భూమ్మీద తదితర జీవిత మార్గానికి భిన్నమైన తమ స్వంత సంస్కృతిని పెంపొందించుకో గలగవచ్చును. ఏ ఇతర వ్యక్తికి తెలిసినదిగాని తలిదండ్రుల సంస్కృతిని ప్రతిబింబించేదిగాని భాషను వారు మాట్లాడక పోవచ్చు. మన సంస్కృతికి చెందిన వారికే జన్మించినప్పటికీ, అటువంటి వ్యక్తులు ఒకరు నేర్పకుండా మన సంస్కృతిని సంతరించుకొనే విధానం ఏదీ లేదు.

సంస్కృతిలో ఏకత్వమూ వుంది; భిన్నత్వమూ వుంది. మానవులందరికీ సంస్కృతి వుంది. సంస్కృతికి సంబంధించిన యీ అంశం సాంస్కృతిక ఐక్యతను సూచిస్తుంది. విభిన్న మానవ సమూహాలకు, లేదా సమాజాలకు విభిన్న సంస్కృతులు వుంటాయి. మానవులందరికి సంస్కృతి వుంది కాని అన్ని సంస్కృతులు ఒక్కలా లేవు. ఈ విషయంలో సంస్కృతికీ ఒక సంస్కృతికీ మధ్య భేదం వివరించడం అవసరం. సంస్కృతి అనే పదం మొత్తం మీద మానవ సమాజం అంతటి యొక్క జీవన మార్గాన్ని సూచించగా, ఒక సంస్కృతి అనే పదం మానవ సమాజంలో, సాంకేతిక పరిభాషలో ఒక సమాజం అని పిలువబడే ఒక నిర్దిష్ట విభాగం యొక్క జీవిత విధానాన్ని సూచిస్తుంది. ఒక సంస్కృతి అని ఒక నిర్దిష్ట భావంతో పిలిస్తే, సంస్కృతి అని సర్వసాధారణ, లేదా, సాధారణ భావంలో అంటాం.

సంస్కృతులన్నీ అదే సాధారణ హేతు ప్రమాణాల వర్గాలతో సంకలించబడ్డవే. వాటన్నిటి లోనూ సాంకేతిక ఆర్థిక, రాజకీయ, న్యాయ సంబంధ, మత సంబంధ, సౌందర్య భూత, మనోల్లాస, విద్యా విషయకమైనవిగా వర్గీకరించదగ్గ అంశాలుంటాయి. ఈ విషయంలో సంస్కృతులన్నింటిలో ఐక్యత గోచరిస్తుంది (Wisster 1923). ప్రతిచోటా సంస్కృతులన్నింటో యీ విధమైన అంశాలు ఎందుకుంటాయీ అంటే, ప్రజలందరూ ఒకే గ్రహం మీద భిన్నభిన్న ప్రాంతాల్లో ఒకే విధమైన జైవిక లక్షణాలతో జన్మించినందువల్ల ననేది తేటతెల్లమౌతుంది. మానవజాతి ఒక్కటే; గ్రహమూ ఒక్కటే కాని గ్రహంలో ప్రాంతాలు విభిన్నమైనవి. భూమి అనే ఒక గ్రహం మీద మానవజాతికి ఒక ప్రాంతంలోని సాంకేతిక, ఆర్థిక, సాంఘిక, రాజకీయ, న్యాయ సంబంధ, మత సంబంధ, సౌందర్య భూత, మనోల్లాస, విద్యా విషయక అంశాలకు మరో ప్రాంతంలోని వాటికీ భేదం వుంటుంది. ఈ విషయంలో సంస్కృతుల్లో భిన్నత్వం వుంటుంది. ప్రతి ఒక్క సమాజానికి ఒకానొక సంస్కృతి వుంటుంది. ఆయా సంస్కృతులు కొన్ని స్వల్పంగా, కొన్ని తీవ్రంగా భిన్నత్వాన్ని సంతరించుకొంటాయి. ఈ తారతమ్యాలు ఏమైనప్పటికీ, మానవులంతా సంస్కృతిలో పాలు పంచుకొంటారు. మరో మాటలో చెప్పాలంటే, ప్రతి ఒక్క సంస్కృతీ కొన్ని అంశాలకు సంబంధించి అన్ని యితర సంస్కృతుల్ని యిష్టపడుతుంది. కొన్ని అంశాల్లో కొన్ని సంస్కృతులతో ఏకీభవిస్తుంది. ప్రతి ఒక్క యితర సంస్కృతితోను విభేదిస్తుంది. సాంస్కృతిక ఏకత్వమూ వుంది, భిన్నత్వమూ వుంది.

సాంస్కృతిక ఏకత్వమూ భిన్నత్వమూ గురించి సామాజిక-సాంస్కృతిక మానవ శాస్త్రం పరిశోధన చేస్తుంది. ఇటువంటి పరిశోధన వల్ల సంస్కృతి మానవ జీవితానికి, సమాజానికి ప్రాతిపదికగా ఎలా పనిచేస్తుంది అనే విషయం మనకు అవగతమౌతుంది. ఈ విషయంలో సామాజిక-సాంస్కృతిక మానవశాస్త్రం ప్రతి సాధ్యమైన ప్రాంతంలోను, వివిధ కాలాల్లో సంస్కృతుల్ని అధ్యయనం చేసి, అంతరాంతరాల్లో పరిశీలించి, వాటి వివరాలన్నింటినీ వర్ణించి, తులనాత్మకంగా చూచి, వాటిలో సారూప్యతలను, తారతమ్యాలను చిత్రించి, ఆవిధమైన సమాచారం నుండి అన్ని సమాజాలకు సర్వసామాన్యమైనదేదో, ఒక సమాజాల సమూహానికి

సర్వసామాన్యమైనదేదో, ప్రతి సమాజంలోను సాటిలేని ప్రత్యేకత ఏదో గుర్తించి, ఆ మీదట సాంస్కృతిక-సాంఘిక ఏకత్వాన్ని భిన్నత్వాన్ని వివరిస్తుంది. సామాజిక -సాంస్కృతిక మానవ శాస్త్రంలో యీ వర్ణనాత్మక, తులనాత్మక, వివరణాత్మక విధానం పరస్పర సాంస్కృతిక పద్ధతి అవలంబిస్తుంది; లేదా, మానవ జీవితాన్ని అవగాహన చేసుకొనేందుకు ప్రాతిపదికగా వివిధ స్థలాల్లో, కాలాల్లో సంస్కృతుల్ని తులనాత్మకంగా చూస్తుంది. ఈ ప్రక్రియలో సంస్కృతి భావం మౌలికమైనది. మానవ జీవనం యొక్క విభిన్న సరళుల గురించి మన పరిజ్ఞానంలో చాలా వరకు ఇది ప్రాతిపదిక కల్పిస్తుంది. ఆ మీదట మానవ జీవితం, మానవ సమాజం పోల్చి చూసి వివరించడానికి సాధన సామాగ్రి సమకూరుస్తుంది. మానవజాతికి మానవజాతి మూలకంగా అవగాహన చేసుకొనేందేకు దోహదం చేస్తుంది. ఇందువల్ల మానవశాస్త్రం సంస్కృతి యొక్క శాస్త్రీయదృక్పథం రూపంలో మానవ పరిజ్ఞానానికి గణనీయంగా దోహదం చేసినట్లయింది. మానవశాస్త్రంలో సంస్కృతి మూలం కాదా !

## మీ అవగాహనను పరీక్షించుకోండి

సంస్కృతి అంటే ఏమిటి ?

......................................................................................................................................

......................................................................................................................................

......................................................................................................................................

......................................................................................................................................

## 6.3 సంస్కృతి నిర్వచనం

### 6.3.1 ప్రచారంలో వున్న నిర్వచనం

సంస్కృతి ప్రాథమికంగా జైవికమైన పదం. ఇది "కల్చర్" ("కనిపెట్టి చూస్తు పరిచర్య చేయడం), "కాలెర్", ("దున్ను", "పోషించు") అనే పశువులు, మొక్కలు పెంచి సంరక్షించడానికి సంబంధించిన లాటిన్ పదాలనుండి ఉద్భవించింది. ఈ తొలినాటి వాడుక యిప్పటికీ సాగుచేయడం వంటి పదాల్లో వుంది. ప్రథమంగా జర్మనీలో 18వ శతాబ్దంలో దీనిని మానవ సమాజాలకు వర్తింపజేయడం జరిగింది. జర్మన్లు కల్టర్ (Kultur) ను ప్రాచుర్యంలోకి తెచ్చారు. వారు యీ పదానికి రెండు అర్థాలు యిచ్చారు.

i) క్రూరత్వం, బర్బరత్వం నుంచి ఉన్నత దశకు ఎదగడం,

ii) సమాజంలో ఉన్నత విలువలు, సంస్కృతి (Kultur) కిచ్చిన అర్థాలు రెండు మానవ జీవితం ముందడుగు వేయటాన్ని సూచిస్తున్నాయి.

### 6.3.2 ప్రాధాన్యతా పూర్వకప్రతిపదికపై మానవశాస్త్ర బద్ధమైన నిర్వచనాలు

సంస్కృతికి నిర్వచనం చెప్పిన తొలిమానవ శాస్త్రజ్ఞుడు సర్ ఎడ్వర్డ్ బర్నెట్ టైలర్ (1832-1927). 1871 లో ఆయన సంస్కృతిని నిర్వచించినప్పటినుండి వంద లాది నిర్వచనాలు ప్రతిపాదించారు. యీ సంఖ్య యింకా పెరుగుతూనేవుంది ఈనాడు సంస్కృతికి 200 పైగా నిర్వచనాలు వున్నాయి.

సంస్కృతి సూచించే నిర్దిష్ట విశేషాలపై భిన్నాభిప్రాయాలు ఉండడంతో మానవ శాస్త్రజ్ఞులు సంస్కృతి అంటే సరైన నిర్వచనం ఏదీ అనే విషయం గురించి విభేదిస్తున్నారు. "మనుషుల్ని పశువుల నుండి వేరు చేసి చూపేది" సంస్కృతి అని కొందరంటారు. (అస్వాల్డ్ Oswald 1907). "ఒక సమాజం ఏ చేస్తుందో, ఏం

ఆలోచిస్తుందో (చెబుతుందో, అని సైతం మనం కలపవచ్చు)" అది సంస్కృతి అని యితరులు అంటారు (సెపిర్ Sapir 1921). అయినా మరికొందరు సంస్కృతి అంటే "మానవ సంఘం ఉత్పతి" అని విశ్వసిస్తున్నారు. (Groves; 1928) "గుర్తులు మాధ్యమంగా ఉత్పన్నమైన ప్రవర్తన అంతా 'సంస్కృతి' అని కొందరు పరిగణిస్తున్నారు. (Bain 1942). కొందరు మానవ శాస్త్రజ్ఞులు భావాలు కలబోసిన విధానం సంస్కృతి అని భావిస్తున్నారు. (Goodenough 1963). విశ్వాసాలు, భావాలు, విలువల సంచయం సంస్కృతి అని కొందరు విశ్వసిస్తున్నారు. (Geertz 1957). చాలామంది సంస్కృతి అంటే విశ్వాసాలు, భావాలు, విలువల ఉనికి మాత్రమేకాదు, ప్రవృత్తుల సాంప్రదాయక విధానాలు కూడా అని భావిస్తున్నారు. కాని యితరులు చాలామంది సంస్కృతి అంటే పనిముట్లు,ఆవాసాలు, ఆయుధాలు, కళాసంపదకు తోడు విశ్వాసాలు, భావాలు, విలువలేగాక, ప్రవృత్తుల సాంప్రదాయక విధానాలు సముదాయం అని అంటున్నారు. (Tylor 1871; Parsons 1949). మానవ శాస్త్రజ్ఞులంతా సంస్కృతి జీవితమార్గం అనీ, నీతి సంస్కృతిలో భాగం అనీ అంగీకరిస్తున్నారు.

ఈ మానవ శాస్త్ర గత నిర్వచనాలన్నింటినీ రెండు అంశాల ప్రాతిపదికపై వివిధ తరగతులుగా వర్గీకరించవచ్చును; నిర్వచనాల ఉద్ఘాటన, నిర్వచనాల్లో వస్తువు (Kroeber and Kluckhohn 1952; Keesing 1974). ఉద్ఘాటన ప్రాతిపదికగా వివిధ తరగతులు :

i) వర్ణనాత్మక నిర్వచనాలు

ii) చారిత్రక నిర్వచనాలు

iii) ప్రమాణపూర్వక నిర్వచనాలు (Normative)

iv) సంజ్ఞాన (Cognative) నిర్వచనాలు

v) నిర్మితి నిర్వచనాలు

vi) జన్య నిర్వచనాలు

i) వర్ణనాత్మక నిర్వచనాలలో సంస్కృతికి సంబంధించిన వివిధాంశాల గురించిన విస్తృత ప్రకటనలు కూడా వున్నాయి. టైలర్ (Tylor) చెప్పిన వర్ణనాత్మక నిర్వచనం సంస్కృతి అంటే " సమాజంలో ఒక సభ్యుడిగా మనిషి పరిజ్ఞానం , విశ్వాసం, కళ, నీతిసూత్రాలు, న్యాయం, ఆచారాలతో సహా యితర శక్తియుక్తుల, సంతరించుకొన్న అలవాట్ల మొత్తం, సంక్లిష్టత" (Tylor 1871). క్లార్క్ విస్లర్ (Clark Wissler) కూడా సంస్కృతికి ఒక వర్ణనాత్మక నిర్వచనం యిచ్చాడు. విశాల దృక్పథంలో సంస్కృతి అంటే నిర్వచనం "భాష, వివాహం, ఆస్తి విధానం, మర్యాద, మన్నన, పరిశ్రమ, మొదలైన సామాజిక కార్యకలాపాలన్నీ" అంటాడు విస్లర్ (Wissler 1920). ఇదేవిధంగా లోయీ (Lowie) "విశ్వాసాలు, ఆచారాలు, కళా ప్రమాణాలు, ఆహారపు అలవాట్లు, నిపుణతలు, తన సృజనాత్మ క్రియవల్ల గాకుండా, నియత, అనియత విద్య ద్వారా గతంనుండి సాంప్రదాయికంగా ఒక వ్యక్తి తన సమాజం నుండి సంతరించుకొనే మొత్తం అంతా" సంస్కృతి అని నిర్వచించాడు. (Lowie 1937) . ఈ వర్ణనాత్మక నిర్వచనాల ఉద్ఘాటన యేమంటే, సంస్కృతిలో సాంకేతికజ్ఞత, ఆర్థికతత్వం, సాంఘిక వ్యవస్థ, రాజకీయ వ్యవస్థ, మతం, కళ, విద్య, నీతిసూత్రాలు వైఖరులు యింకా యితరమైనవి అసంఖ్యాకంగా అంశాలు వున్నాయనీ, యీ అంశాలన్నింటినీ, వీరికూర్చారనీ, ఒక సంక్లిష్టమైన మొత్తంగా, ఒక సమగ్ర సంపూర్ణతగా, లేదా, ఒక సమైక్య విధానంగా ఏర్పాటు చేశారనీ, వర్ణనాత్మక నిర్వచనాలలో రెండు లోపాలున్నాయి : 1) సంస్కృతిలోని అన్ని అంశాలు లెక్కలోనికి తీసుకొనడంలోను వర్ణించడంలోను అవి విఫలమయ్యాయి. 2) గత వారసత్వం మాత్రమే సంస్కృతిగా సంతరించబడిందని అవి సూచిస్తాయి. గత వారసత్వంతో బాటుగా ప్రస్తుత విజయాలు సంస్కృతిగా అయ్యాయని అవి చెప్పవు.

ii) సంస్కృతి యొక్క చారిత్రక నిర్వచనాలు సంస్కృతి చారిత్రకంగా సృజింపబడిందనీ, ఇది ఒక తరంనుండి మరొక తరానికి అందివచ్చే సామాజిక సంప్రదాయం, లేదా, సామాజిక వారసత్వం అనీ ఉద్ఘాటిస్తాయి.

రాల్ఫ్ లింటన్ (Ralph Linton) సంస్కృతి "మానవత్వపు సంపూర్ణ సామాజిక వారసత్వం" అని నిర్వచిస్తూ, సంస్కృతి అంటే "సామాజిక వారసత్వం యొక్క ఒకానొక ధోరణి (strain)" అన్నారు. (Linton 1936). మాలినోస్కి (Malinowski) కూడా సంస్కృతిని "సామాజిక మానవత్వం" లేదా "వారసత్వంగా సంతరించుకొన్న ఘటనాత్పూర్వకాలు, వస్తుసంపద, సాంకేతిక విధానాలు ,భావాలు, అలవాట్లు విలువలు" అంటారు. (Malinowski 1931). ఈ నిర్వచనాలన్నీ తెలియజెప్పేది; మానవులకు జైవిక వారసత్వం, సామాజిక వారసత్వం కూడా వున్నవి అని మానవులు తమ తల్లిదండ్రులనుండి జైవిక లక్షణాలను సంతరించుకొంటారు. కాని వారికి సంస్కృతి తల్లిదండ్రులనుండి వారసత్వంగా సంతరించదు, దానిని పొందుతారు. ఈ నిర్వచనాలలో ప్రధానమైన ండు లోపాలు వున్నాయి. (1) సంస్కృతులు మార్పు చెందవని అవి సూచిస్తాయి. (2) సంస్కృతిలో ప్రతిఒక్క అంశం తల్లిదండ్రులనుంచి, బంధువులనుంచి,యితరులనుంచి పొందబడులవేగాని, వ్యక్తిగత సృజనాత్మకత మూలంగా సంస్కృతికేదీ చెర్చబడదు అని అవి తెలుపుతాయి. ఆవిధంగా అవి సంస్కృతికి స్థిరత్వాన్ని ఆపాదిస్తూ, మానవులకు సంస్కృతిని సృష్టించగల శక్తియుక్తుల్ని వదలి వేస్తున్నాయి.

iii) ప్రమాణీకృత నిర్వచనాలు నియమాలు, నిబంధనలు, ప్రమాణాలు, కట్టుబాట్లు, భావాలు, విలువలు మొదలైన సమాజంలో సంస్కృతి క్రమబద్ధం చేసేవాటికి ప్రాధాన్యత నిస్తాయి. రేమండ్ ఫెర్త్ (Raymond Firth) అనుసరించి సంస్కృతి "ప్రవర్తనా వైఖరుల" యొక్క "పూర్ణమొత్తం" (Firth 1939). క్లూక్‌హాన్, కెల్లీ యిరువురి దృక్పథంలో సంస్కృతి "మనిషి ప్రవర్తనకు కీలకంగా మార్గదర్శకత్వం వహిస్తూ ఏదేని ఒక కాలంలో ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ, హేతుబద్ధంగానూ, నిర్హేతుకంగా, హేతు విహితంగా జీవనం కోసం చారిత్రకంగా సృష్టించిన అన్ని విధానాలు" (Kluckhohn and Kely 1945). ఈ నిర్వచనాల ననుసరించి, కేవలం సమాజం ఆశించింది మాత్రమే సంస్కృతితో చేరుతుంది. కాని, సమాజంలో యదార్థంగా జరుగుతూ వున్నది మాత్రం కాదు. అంటే, ప్రమాణీకృత నిర్వచనాలే ఆదర్శప్రాయమైనదే సంస్కృతిలో చేరుతుందికాని, యధార్థంగా జరుగుతున్నది కాదు. అందుచేత, సంస్కృతి ప్రమాణీకృత, నిర్వచనాలు సంకుచిత మైనవి, కృత్రిమమైనవి.

iv) సంస్కృతి యొక్క సంజ్ఞాన నిర్వచనాలు సంస్కృతులను భావాలు సర్దుకు పోవడం, నేర్చుకోవడం, అలవాటు. విధివిధానం, మనస్తత్వం వ్యవస్థలుగా అభివర్ణిస్తాయి. "మనిషి నియమకానికి, నిత్యం కొనసాగే అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి అయిన సర్వసాధారణ, అంతో యింతో ప్రమాణబద్ధమైన భావాలు, వైఖరులు, అలవాట్లు సంస్కృతిలో వుంటాయి అంటాడు యంగ్ (Young 1942). సంస్కృతిని వాటి జైవిక, సాంఘిక అవసరాలు తీర్చేటటువంటి, వాటి పరిసరాలకు తగ్గట్టు మలచబడే పదార్థ సంబంధ, మేధా సంబంధ సంపత్తి పూర్ణమొత్తం" సంస్కృతి అని నిర్వచించాడు పిడ్డింగ్టన్ (Piddington 1950). గుడెనఫ్ (Goodenough) నిర్వచనం అనుసరించి సంస్కృతిలో 'ఏదీ కాగలదో నిర్ణయించడం కొరకు ప్రమాణాలు, దీని పట్ల ఎలా భావిస్తున్నాడో నిర్ణయించడం కోసం ప్రమాణాలు, ఒకరు ఎలా చేయతలపెడతారో నిర్ణయించడం ప్రమాణాలు వుంటాయి". (Goodenough 1963). ఈ నిర్వచనాలన్నీ సంజ్ఞాన దృక్పథం సంస్కృతిని తెలియజేస్తాయి. సంస్కృతి భౌతికం కాదని, ఇందులో వస్తువులు ప్రజలు, లేదా ప్రవర్తన చేరదనీ, ఇందులో భావాలు, ప్రమాణాలు, లేదా ఒక సమాజంలోని సభ్యులు స్వయంగా చేస్తున్నట్లు గమనిస్తారో అవి వుంటాయని ఈ నిర్వచనాలు సూచిస్తాయి. ఈ నిర్వచనాల్లో రెండు లోపాలు వున్నాయి; (1) ప్రజల మనుల్లో ఏది వున్నదో, దానిని మాత్రమే అందిస్తాయి. (2) సంస్కృతియొక్క మొత్తం స్వరూపాన్ని అవి అందించలేవు.

v) సంస్కృతి యొక్క నిర్మితి నిర్వచనాలు సంస్కృతి వ్యవస్థ ప్రాధాన్యతను చెబుతాయి. ఉదాహరణకి, రాబర్ట్ రెడ్ ఫీల్డ్ (Robert Red field) సంస్కృతిని "సంప్రదాయంగా వస్తున్న కళలో, కళాత్మక విషయాల్లో అభివ్యక్తమైన ప్రాచీన సాంప్రదాయక అవగాహనల, ఒక మానవ సమూహం పాత్రచిత్రణ యొక్క వ్యవస్థ"గా నిర్వచించాడు. (Red field 1941). ఇక్కడ సంస్కృతి యొక్క విభిన్న భాగాల కూర్పు ప్రాధాన్యం వహిస్తుంది. మరో మాటలో చెప్పాలీ అంటే, యీ నిర్వచనం సంస్కృతి యొక్క వ్యవస్థను దృష్టిలో పెట్టుకొని వేసింది.

BRAOU

నిర్మితి నిర్వచనాల్లో రెండు లోపాలున్నాయి : (1) సులభ గ్రాహ్యంకాని ప్రవర్తన వీటిలో ప్రస్తావించ బడలేదు, (2) అసాంప్రదాయక ప్రవర్తన యొక్క విధానాలు విస్మరించబడ్డాయి.

vi) జన్యు సంబంధ నిర్వచనాలు సంస్కృతి యొక్క ఆవిర్భావానికి బాధ్యత వహించే విషయాలపైనా, శక్తులపైనా దృష్టిని కేంద్రీకరింపజేస్తాయి. డేవిడ్ బిడ్నే (David Bidney) మాటల్లో సంస్కృతి అంటే "మానవ ప్రకృతి యొక్క స్వయంపోషణకు, ప్రకృతి పరిసరాలకు సంబంధించిన చైతన్య ప్రక్రియ, ఉత్పత్తి మరియు జీవనంలో వ్యక్తి గతంగా, సాంఘికంగా లక్ష్యాలు సాధించేందుకు ప్రకృతిలోని ఎంపిక చేసుకొన్న కీలకవనరుల అభివృద్ధి' అంటాడు (Bidney 1947). ఇదే ధోరణిలో ముర్డోక్ (Murdock) సంస్కృతిని "ఇది పాలుపంచుకొన్నది కావున, వ్యక్తిగత జీవిత పరిధిని మించి ఇది కొన సాగినందున, ఒక వ్యక్తి అసహాయక స్వయింకృషి వల్ల సాధించగలిగే శక్తిని దాసిలోను, వాసి లోను కూడా విస్తృతంగా ఇది అధిగమించినందున, పరావ్యక్తిగా (Super individual ) గోచరమయ్యేటటువంటి సాంఘిక ప్రసారితమైన అనుకూలంగా తీర్చిదిద్దిన ప్రవర్తనతో కూడిన ఒక శరీరం" అని నిర్వచించాడు. (Murdock 1947). ఈ నిర్వచనాలు సంస్కృతిని ఒక సమూహం యొక్క వైచిత్రిగా,వ్యక్తులతో ప్రమేయం లేనిదిగా ఒక తరం నుండి మరొక తరానికి ప్రసరింప బడినదిగా, ఏ కాలంలోనైనా కొందరు వ్యక్తుల పుట్టుకకు ముందు మరణానంతరం కొనసాగుతూ ఇది వున్నట్లుగా, మానవులంతా తమ జీవితకాలంలో దీనిని నేర్చుకొని, వారు మరణించి పోయేముందు యితర వ్యక్తులకు అందించి వెళ్లేదిగా అభివర్ణించబడింది. ఒక బృదంలో వ్యక్తులందరూ విభిన్నంగా సంస్కృతిలో భాగస్వామ్యం వహిస్తారనీ, మనకు తెలిసిన ఏ సాంఘిక బృందంలోనైనా ప్రతి సభ్యుడూ ప్రతి ఒక్క ఇతరుని నుండి నేర్చుకొన్నది అతడుగాని, ఆమెగాని మొత్తం అంతా పంచుకోరనీ చెప్పబడింది. ఈ విధంగా జన్యు సంబంధ నిర్వచనాలు కొన్ని సాధనాప్రక్రియలకు సంస్కృతి ఒక తుది ఉత్పత్తి అని ఉద్ఘాటిస్తాయి. మానవులు సంస్కృతి సృష్టికర్తలనీ, సంస్కృతి వల్ల సృష్టించబడ్డారనీ ఉద్ఘాటిస్తాయి.

ఇప్పుడు మనం సంస్కృతి నిర్వచనాల్లో వున్న వస్తువు ననుసరించి సంస్కృతి యొక్క మానవ శాస్త్రపరమైన నిర్వచనాల్లోని తరగతులను చర్చిద్దాం.

1. భావయుక్తమైన దృక్పథం ఇచ్చే నిర్వచనాలు
2. నిగూఢ దృక్పథం ఇచ్చే నిర్వచనాలు
3. సంకేత పూర్వక దృక్పథం ఇచ్చే నిర్వచనాలు
4. అన్వయ పూర్వక దృక్పథం ఇచ్చే నిర్వచనాలు
5. సంజ్ఞాన దృక్పథం ఇచ్చే నిర్వచనాలు
6. సాధనాత్మక దృక్పథం ఇచ్చే నిర్వచనాలు

(1) సంస్కృతి పట్ల భావయుక్తమైన దృక్పథం కల్పించే నిర్వచనాలుఅనేదేమంటే సంస్కృతిలో వస్తువు గణనీయంగా వాస్తవికత అనీ, స్వయంగా ఉనికి గలదనీ, టైలర్, బిడ్నే అందించిన నిర్వచనాలు ఇదే అభిప్రాయాన్ని తెలుపుతున్నాయి. సంస్కృతికి టైలర్ యిచ్చిన నిర్వచనంలో ప్రజల మనస్సుల్లోని విషయాలు (పరిజ్ఞానం, నమ్మకాలు, నీతి సూత్రాలు), ప్రజల ప్రవర్తన తీరుతెన్నులు (ఆచారాలు, అలవాట్లు), ప్రజలు ప్రతిష్ఠించిన విషయాలు (కళ, న్యాయం) చేరివున్నాయి. బిడ్నే తను సంస్కృతి కిచ్చిన నిర్వచనంలో సంస్కృతి వ్యవసాయ విషయాల (వ్యవసాయోత్పత్తులు), కళా విషయాల (పారిశ్రామికోత్పత్తులు), సామాజికాంశాల (సాంఘిక వ్యవస్థ వంటి సాంఘిక కార్యక్రమాల ఉత్పత్తులు), మానసిక విషయాల (భాష, మతం, కళవంటి సృజనాత్మక యోచనోత్పత్తులు) ఉత్పత్తి అంటాడు. సంస్కృతిలోని ప్రతి అంశాన్నీ ఇంద్రియాల ద్వారా గ్రహించవచ్చుననీ, సంస్కృతిలోని అంశాలన్నీ వాస్తవమైనవనీ, అందుచేత సంస్కృతి గణనీయ వాస్తవికత, అనే విశ్వాసం ఆధారంగా యీ నిర్వచనాలు ప్రతిపాదించబడ్డాయి.

BRAOU

(2) సంస్కృతికి నిగూఢ దృక్పథాన్ని ఆపదించే న్విచనాలు సంస్కృతిలో వస్తువు నిగూఢమని ఉద్ఘాటిస్తాయి. సెపిర్, లింటన్ ప్రజల జీవిత మార్గం విషయం ఒకటి, మనం అధ్యయనం చేసి వ్రాసే అంశం విషయం మరొకటి అంటున్నారు. మొదటిది వాస్తవికత అయితే, ఆ తరువాతిది దానినే మనం అవగాహన చేసుకోవడం అవుతుంది. మొదటి దానిని సంస్కృతి అని పిలిస్తే, తరువాతది "సంస్కృతి-నిర్మాణం" మాత్రమౌతుంది (Sapir 1932; Linton 1938). సంస్కృతి పటిష్ట వాస్తవికతను దేనినీ అభివ్యక్తం చేయవనీ, ఒక నిగూఢతేననీ రాడ్‌క్లిఫ్ బ్రౌన్ (Rad Cliffe Brown 1940) అంటాడు. "పటిష్ట ప్రవర్తన నుండి వచ్చిన నిగూఢత సంస్కృతి, కాని దానికది ప్రవర్తనకాదు" అంటారు. క్రోయిబర్ క్లక్‌హాన్ (Kroeber and Kluckhohn 1952) బీల్స్, హెూయిజర్ కూడా "సంస్కృతి దానికది ప్రవర్తనకాదు ప్రవర్తన నుండి వచ్చిన నిగూఢత" అని అంటారు (Beals and Hoijer 1953). ఈ నిర్వచనాన్నీ సంస్కృతి అంటే ప్రవర్తన కాదనీ, అది కార్యకలాపం కాదనీ కాని, అది వాస్తవికతకు ఒక నమూనా, లేదా, వాస్తవికత నుండి వచ్చిన నిగూఢత అనీ ఉద్ఘాటిస్తాయి.

(3) సంస్కృతికి సంకేత దృక్పథం కలిగిస్తున్న నిర్వచనాలు సంస్కృతి యొక్క వస్తువు సంకేత యోచనగా వర్ణిస్తాయి. లెస్లి వైట్ (Leslic White) మాటల్లో సంస్కృతి "అవయవాతీతం (అజన్య, అశరీరక) సంకేతకరణపై ఆధారపడి విషయాలు, సంఘటనలు లౌకిక అనంతత్వం (Temporal Continuum)" (White 1959). మేరెట్ (Maret) రెడ్‌ఫీల్డు (Read field) వంటి అనేక మంది ఇతర పండితులు దాదాపు ఇదే విధమైన నిర్వచనాలు ఇచ్చారు. ఈ నిర్వచనాలు మానవభాష సంకేతపూర్వకమని చెబుతాయి. భాషలో సంకేతాలుంటాయి. సంకేతాలు అర్థాలను సూచిస్తాయి. ప్రతి భావానికి ప్రతి సంఘటనకు ప్రతి విషయానికి ప్రజలు అర్థం యిస్తారు. అర్థభూయిష్టమైన ప్రతి విషయం సంకేతమే అప్పుడు సంస్కృతిలో సంకేతపూర్వక యోచన మినహా ఏదీ లేదు.

(4) సంస్కృతికి సంజ్ఞాన దృక్పథం కల్పించే నిర్వచనాలు సంస్కృతిలోని వస్తువులు ఒకరియొక్క స్ఫురణలు (Perceptions) తరగతులవారిగా అందించే ప్రక్రియలుగా నిలుస్తాయి. వార్డ్ గుడునఫ్ (Ward Goodenough) సంస్కృతి యొక్క వస్తువులు గ్రహించేందుకు, విశ్వసించేందుకు, అంచనా వేసుందుకు, ఆచరించేందుకు ప్రమాణాలుగా వర్ణిస్తాడు. (Goodenecugh 1963). సంస్కృతియొక్క వస్తువు "ప్రణాళికలు సాధనోపకరణాలు, (Recipe), నిబంధనలు, నిర్మాణాలు, కంప్యూటర్ ఇంజనీర్లు ప్రవర్తన శాసించేందుకు కార్యక్రమాలని పిలిచే-యాంత్రిక నియంత్రణ విధానాల సముదాయం" గా నిలుస్తుందని అభివర్ణించాడు క్లిఫ్ఫర్ గీర్ట్ (Clifford Geerytz). ఈ నిర్వచనాలు సంస్కృతి వస్తువు అధ్యయనం చేస్తున్న ప్రజల తలలకెక్కించి మాత్రమే తెలియజెప్పగలుగుతామని ఉద్ఘాటిస్తాయి. ప్రజలెలా ఆలోచిస్తారో, ఎటువంటి దృక్పథంతో చూసి ప్రపంచాన్ని వర్గీకరిస్తారో, వారెలా వినియోగిస్తారో, అనుసరిస్తారో, ప్రవర్తన యొక్క పాలుపంచుకొనే నియమాలనెలా మలుచుకొంటారో, వారికి ప్రవర్తన వారే దృక్పథాన్వయంతో వివరిస్తారో అవగాహన చేసుకొనడమే వాటి లక్ష్యం.

(5) సంస్కృతి అన్వయదృక్పథం కల్పించె నిర్వచనాలు సంస్కృతి యొక్క వస్తువులు సాధారణంగా ఒక బృందంలోని సభ్యులకు భౌతిక, సామాజిక పరిసరాలయొక్క నిర్దిష్ట స్థితిగతులను తమకుతాము మలుచుకొనడానికి ఎలా దోహదం చేస్తాయో నిర్ణయిస్తాయి. బిడ్నే (Bidney) ముర్డోక్ (Murdock), స్టువార్డ్ (Steward), అనేకమంది యితరుల సంస్కృతికిచ్చిన నిర్వచనాలు యీ అభిప్రాయాన్నే వ్యక్తీకరిస్తున్నాయి. వారి దృష్టిలో సంస్కృతి సంతరించుకోవడం అంటే, భౌతిక, సామాజిక పరిసరాలను మనకు మనం అన్వయించుకోవడాన్ని నేర్చుకోవడమే. అన్వయనుగుణమైన ప్రాథమికాంశాల పరిపూర్ణత్వమే సంస్కృతి ఒక పరిసరాల్లో అధికంగా అన్వయ అనుగుణంగా వుంటే, మరో పరిసరాల్లో అన్వయానుగుణమే కాదు. ఒక సంస్కృతిలో అంతర్గతమైన కొన్ని అంశాలు మిగతా వాటి కంటే హెచ్చుగా అన్వయానుగుణంగా వుండవచ్చును. సంస్కృతి యొక్క వస్తువులు సాధారణంగా అన్వయానుగుణంమైనవివన్నీ యీ నిర్వచనాలు ఆరోపిస్తున్నప్పటికీ, సంస్కృతియొక్క



BRAOU

వస్తువులన్నీ అవశ్యం అన్వయానుగుణమైనవి కానక్కరలేదు. అన్వయం విషయంలో కొన్ని తటస్థంగా వుంటాయి. ఉదాహరణకి, వస్త్రధారణ పైఖరులు జైవిక అవసరాలతోగాని, పరిసర స్థితిగతులతోగాని ప్రత్యక్షంగా సంబంధ కలిగి వుండకపోవచ్చును. ప్రత్యేకించి బొత్తాలు, రవిక చేతులు ఏవిధమైన అన్వయ విలువలకి లేనుకావు. సంస్కృతి వస్తువులలో కొన్ని కేవలం గతంలోనే అన్వయపూర్వకంగా వున్నవైతే, కొన్ని యిప్పటికీ అన్వయానుగుణమైనవికావు.

(6) సాధనాత్మక దృక్పథం కల్పించే నిర్వచనాలు సంస్కృతిలోని వస్తువులు మానవుడి అవసరాలను తీర్చేందుకు సాధనాలుగా పనిచేస్తాయని భావిస్తారు. సంస్కృతి అంటే ఒక వ్యక్తికి అతడి యొక్క లేదా, ఆమె యొక్క జైవిక, మానసిక, సామాజిక ఆవశ్యకతలను సాధించుకొనే పరిపూర్ణ జీవిత విధానం అని మాలినోస్కీ అంటాడు. (Malinowski 1931). సమాజం తన ఆవశ్యకతలను సాధించుకొన్న ఫలితంగా, సంప్రదాయాలు అందించి, సంతరించే ప్రక్రియగా సంస్కృతిని అభివర్ణిస్తాడు రాడ్‌క్లిఫ్ బ్రౌన్ (Rad Cliffe Brown 1940). ఈ నిర్వచనాలు సంస్కృతియొక్క వస్తువులను సూక్ష్మ సాధనాలుగానూ, సంస్కృతిని మొత్తం మీద వ్యక్తులు ఆవశ్యకతలను సాధించుకొనేందుకు, సమాజాలు, ప్రజల యొక్క సమాజాల యొక్క జీవనం సాధ్యతరం చేసుకొనడానికి భారీ సాధనంగానూ అభివర్ణిస్తాయి.

పైన సూచించిన వివిధ తరహాల నిర్వచనాలు సంస్కృతి మానవ శాస్త్రం లో కేంద్రీయ భావమని చెబుతాయి. మానవశాస్త్రవేత్తలలో సంస్కృతి ఎలా రూపొందుతుందనే విషయమై ఏకీభావం లేదు. ప్రతీ దృక్పథం ప్రయోజనదాయకమైన పరిశోధనలకు దారితీసింది. ఏ దృక్పథం తదితరం కంటే ఉన్నతం కాదు. మానవ శాస్త్రజ్ఞులంతా సంస్కృతితో బాటు ద్వైదీభావనకు లోనయ్యే సంక్లిష్టమైందని ఏకీభవిస్తారు. నేర్చుకొనే ప్రక్రియ ద్వారా ఒకతరం నుండి మరొక తరానికి, ఒక బృందంలో ఒక వ్యక్తినుండి మరొక వ్యక్తికి లభిస్తున్న విశ్వాసం, అంచనా, ఆచరణలతో కూడిన ఒకరితో ఒకరు పాలుపంచుకొనే మార్గాన్ని సంస్కృతి సూచిస్తుందని కూడా అంతా ఆమోదిస్తారు. నీతి సంస్కృతిలో ఒక భాగమని కూడా అంతా అంగీకరిస్తారు. వారి నిర్దిష్ట అభిప్రాయాలతో ప్రమేయం లేకుండా, మానవ శాస్త్రజ్ఞులంతా ఒక విస్పష్ట మానవ శాస్త్రీయ దృక్పథాన్ని రూపొందించారు. ఆ దృక్పథంలో రెండు విభాగాలున్నాయి. ఒక విభాగం సమాజం యొక్క సంస్కృతి పరంగా బృంద జీవనంలో ప్రతి అంశం పరిశీలిస్తూ, ఏ విధంగా పనిచేస్తున్నదో అవగాహన చేసుకొనడానికి మానవ శాస్త్రం కృషిచేసే మార్గాన్ని వివరిస్తుంది. రెండో విభాగం ప్రతీప సాంస్కృతిక (Cross-Cultural) సాదృశ్య వినియోగం, లేదా, ప్రపంచంలోని విభిన్న ప్రాంతాల్లో విభిన్న సంస్కృతులను, మానవుడి చరిత్ర గమనంలో వివిధ కాలాల్లో సార్వజనీనతలు, సర్వసాధారణతలు, ప్రత్యేకతలు తెలుసుకొనేందుకు, తులనాత్మక పరిశీలన చేస్తుంది. ఈ విధంగా మానవ శాస్త్రజ్ఞులు ఒక సమాజం యొక్క సంస్కృతిని, లేదా, అందులో ఒక అంశాన్ని వర్ణిస్తారు; లేదా, విభిన్న సంస్కృతుల్ని వర్గీకరించి, సరిపోల్చి చూసి వ్యాఖ్యానం చేస్తారు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

వస్తువు ననుసరించి సంస్కృతి యొక్క మానవశాస్త్ర పరమైన నిర్వచనాల్లోని తరగతులేమిటి ?

......................................................................................................................

......................................................................................................................

......................................................................................................................

......................................................................................................................

......................................................................................................................



BRAOU

## 6.4 సంస్కృతి లక్షణాలు

గత ఏడెనిమిది దశాబ్దాలుగా, మానవ శాస్త్రజ్ఞులు ప్రతిప సంస్కృతులను తులనాత్మకంగా పరిశీలించి, ప్రపంచంలో అన్ని సంస్కృతులలోను సర్వసామాన్యంగా వుండే కొన్ని ప్రత్యేక లక్షణాలను సాధించారు. మానవశాస్త్రజ్ఞులు చిత్రించిన రీతిలో సంస్కృతి లక్షణాలను మనం ఇప్పుడు చర్చించు కొందాము.

### 6.4.1 సంస్కృతి నేర్వతగినది

సంస్కృతి యొక్క ఒక సామాన్య లక్షణం యేమంటే ఇది నేర్వతగినది. సంస్కృతి సహజాతం (instinctive) గాని, జైవికంగా సంతరించుకోగలిగేది కాని కాదు. సమాజంలోని యితర ప్రజలతో సాంఘిక సహచర్యంవల్ల సంస్కృతిని నేర్చుకోగలుగుతాం. మానవులు జీవించేందుకై, మరే యితర జంతువులకంటే కూడా అధికంగా, సాంఘికంగా పరిజ్ఞానం సంతరించుకోవడం మీద ఆధారపడతారు. ఒక తరంనుండి మరొక తరానికి వచ్చే మానవ సంస్కృతి నేర్చుకొనే విధానాన్ని సంస్కృతీకరణ (Enculturation) అని పిలుస్తారు. మానవులలో నేర్చుకోవడానికి గల ప్రాధాన్యతకు మానవ శిశువులు, బాలలు సుదీర్ఘంగా ఆధారపడడానికి సంబంధంవుంది. మన సంక్లిష్టమైన మెదడు మనకు నేర్చుకొనే శక్తియుక్తుల్ని యిస్తున్నా, మనం చాలా నెమ్మదిగా నేర్చుకొనే శక్తిని పెంపొందించేకొంటాం. జీవించడానికి ఇతరుల ఆసరా అవసరమౌతుంది. మనం ఇతరులనుండి నేర్చుకొనేందుకు వీలుగా సమాజం మౌలిక సందర్భాలు కల్పిస్తుంది. కొన్ని ఉన్నత తరగతి జంతువులు ఉన్నత స్థాయిలో నేర్చుకొనే శక్తికలిగివున్నా వాటికి దీర్ఘకాలం పాటు ఆధారం, బృందజీవనం అవసరం. ఏఒక్క జంతు సంతతికీ, మానవ జాతికి వున్నంత గొప్పగా నేర్చుకొనే శక్తిలేదు. జీవనం కోసం నేర్చుకొనే ప్రవృత్తి మీద యింత అధికంగా మరే జంతువూ ఆధారపడదు.

### 6.4.2 సంస్కృతి అలవరచుకొంటాం

సంస్కృతి యొక్క మరొక లక్షణం యేమంటే దీనిని అలవరచుకొంటాం. అన్ని జంతువులకి నేర్చుకొనే శక్తివుంది. కాని ఒక్క మానవులకి మాత్రమే తగు పరిమాణంలో, వారికి అబ్బిన అలవాట్లను వారి పిల్లలకు సంక్రమింపజేసే శక్తియుక్తులు వున్నాయి.

B R A O U

### 6.4.3 సంస్కృతి సామాజికమైనది

సంస్కృతి నేర్వదగినదీ, అలవరచుకొనేదీ మాత్రమే కాదు. అది సామాజిక పరమైనది. సంస్కృతి యొక్క సామాజిక ప్రవృత్తిని రెండు మార్గాల్లో అర్థం చేసుకొవచ్చు. దీని అర్థం చేసుకోగల తొలిమార్గం, మనం సమాజంలో సంస్కృతిని నేర్చుకొని, సమాజంలో దీనిని అలవరచుకొంటాం. సామాజిక అనుభవం వల్ల మన సంస్కృతిని మనం నేర్చుకొంటాం. దీనిని అర్థంచేసుకొనేందుకు మరోమార్గం యిదొక సామూహిక వైచిత్ర్యం, ఒక సమాజంలో సభ్యులు వివిధంగా దీనిని పంచుకొంటారు. అంటే, సమాజంలో ఏ ఒక్క సభ్యుడూ సంస్కృతి లక్షణాలన్నింటినీ పొందలేడు. ఒక సమాజంలోని సభ్యులందరూ ఒకే రంగానికి, ఒకే వయస్సుకు, ఒకే విధమైన సమూహానికి, ఒకే ఆర్థిక సమూహానికి, ఒకే రాజకీయ సమూహానికి చెంది వుండరు. విభిన్న తరహాల వ్యక్తులు విభిన్న హోదాల్లో వివిధ పాత్రలు పోషిస్తారు. ఫలితంగా, ఒక సమాజంలో వివిధ తరహాల ప్రజలు సంస్కృతిలో పాలుపంచుకొంటారు. మనం సంస్కృతిని సామాజికం అని నిర్వచిస్తే దాని అర్థం, సంస్కృతిలో ఒక సామూహిక వైచిత్ర్యం అనే సమాజంలో మనం దీనిని నేర్చుకొని, అలవరచుకొంటాం.

### 6.4.4 సంస్కృతి మలుచుకోదగ్గది

సాధారణంగా, నిర్దిష్ట భావంలోనూ కూడా సంస్కృతి మలుచుకోతగినదని చెప్పవచ్చు. సాధారణ భావంలో, సాంఘికంగా సంతరింపబడ్డ పరిజ్ఞానం మానవజాతి యొక్క భారీ తరహా మలుచుకోదగ్గ సాధనమనీ, అంటే, మానవులు తమ పరిసరాల కనుగుణంగా తమను మలుచుకొనే పెద్ద మార్గం సంస్కృతి అని అర్థం. సంస్కృతి

మలుచుకోదగ్గ విధానమనే యీ దృక్పథం క్రింద, సంస్కృతిలోని ప్రతి ఒక్క భాగమూ మలుచుకోతగినదే కానవసరం లేదు. మలుచుకొనే అంశాలకు వస్తే, సంస్కృతి యొక్క కొన్ని భాగాలు లేదా, అసలు తోడ్పడక పోవచ్చు. కొన్ని భాగాలు దుష్టంగా మలుచుకోదగ్గవి కావచ్చు. చిట్టచివరకి, యిలా దుష్టంగా మలుచుకో దగ్గవి చక్కబడవచ్చు. లేదా, చాలా పూర్తిగా సమసిపోవచ్చు. ఒకానొక పరిసరాల్లో తమకు తాము పునరుత్పాదనకు దోహదం చేసే జీవన విధానం సంస్కృతి అని అర్థం. ప్రతి సంస్కృతి దాని పరిసరాల వినియోగంలో అత్యంత విశిష్ట విధానమని దీని అర్థం కాదు. నడుస్తూన్న సంస్కృతి అదే పరిసరాల్లో సమతుల్యంగా అనుసరించదగిన అసంఖ్యా మైన ప్రత్యామ్నాయాల నుండి ఒక సాధ్యమైన పరిష్కారానికి ప్రాతినిధ్యం వహిస్తుంది.

### 6.4.5 సంస్కృతి సంతృప్తిదాయకమైనది

సంస్కృతి ఎల్లప్పుడూ ఆవశ్యకంగా, మానవుల యొక్క మౌలికంగా జైవికమైన అవసరాలన్నింటినీ తీరుస్తుంది. మానవుల అవసరాలను తీర్చినంతకాలం సంస్కృతి లక్షణాలు కొనసాగుతాయి. మానవులకు కావలసినవి తీర్చడంలో అవి విఫలమైతే కొత్తవాటిని ప్రతిష్టించడం జరుగుతుంది. అవసరాలను తీర్చడం పరిపుష్టమైన, పటిష్టమైన సంస్కృతి లక్షణాలను పరిపోషిస్తుంది.

### 6.4.6 సంస్కృతి నిర్మితమైనది

సంస్కృతికి ఒక నిర్మితి వుంది. దీని అంతర్భాగాల ఖండికలతో ఇది నిర్మితమైంది. ఖండికల, లేదా, అంతర్భాగాల స్వరూపం ద్వారానే సంస్కృతి యొక్క నిర్మితిని మనం తెలుసుకోగలుగుతాం. సంస్కృతి నిర్మితిలో అంతర్భాగాలు దాని లక్షణాలు, సంక్లిష్టతలు.

మన శరీర నిర్మాణంలో ఖండిక ఒక కణం. అలాగే, సంస్కృతి యొక్క ఖండిక ఒక లక్షణం. సంస్కృతి లక్షణం " ఒకానొక సంస్కృతిలో అతి సూక్ష్మమైన గుర్తుపట్టగలిగిన ఖండిక " (Herskovits 1948). ఉదాహరణకి, ఒక గొడ్డలి, ఒక కలం, ఒక ఆచారం, ఒక ఆచరణ, ఒక విశ్వాసం, ఒక ప్రార్థన, ఒక కర్మకాండ సంస్కృతి లక్షణలే. ఒక లక్షనానికి స్వరూపం, వాడుక, కార్యాచరణ, అర్థం వుంటాయి. స్వరూపం రూపాకృతుల్ని, వాడుక ఆలక్షణాన్ని ప్రజలు ప్రవేశపెట్టే మార్గాల్ని, కార్యాచరణ సంపూర్ణ సంస్కృతిలో లక్షణం యొక్క ప్రతిపత్తిని, అర్థం ఒకానొక లక్షణానికి ప్రజలు కట్టబెట్టిన స్థాయీ సంపూర్ణత్వాన్ని తెలియజేస్తాయి. (Linton 1936).

మానవ శరీరంలోని వివిధ కణాలు ఒక కండరం వంటి ధాతువు లేదా, స్వజీవాణువులుగా రూపొందుతాయి. మానవ శరీరంలో యిలాంటి ధాతువులెన్నో వుంటాయి ; అదే విధంగా ఒక సంస్కృతి సముదాయంలో జీవసంబంధంగా కలగలిగే లక్షణాల పరంపర వుంటుంది (Herskovits 1948). ఒక సముదాయంగా రూపొందే లక్షనాలన్నీ ఒక ఖండికగా వుంటాయి. లేదా ఒక తరంనుండి మరో తరానికి సంక్రమించే విధంగా వుంటాయి. ఉదాహరణకి, నాగటి సముదాయం ఒక ఖండిక. దుక్కిదున్నే జంతువులు, జీను, సాధనం. ఒక నడిపేవ్యక్తి యిందులో వుంటారు. ఈ సముదాయం తొలిసారిగా సుమారు 5000 సంవత్సరాల క్రితం మెసపొటేమియాలో గోచరించింది. కాని యీ మొత్తం సముదాయం దాదాపు ప్రపంచం నలుమూలలా ఒక ఖండికగా వ్యాప్తిచెందింది. నాగటి సముదాయం వలెనే, ఆటో మొబైల్ సముదాయం, అక్షరమాల సముదాయం యిలా ఎన్నో ఉన్నాయి. అక్షరమాల సముదాయం యింకా యీ భూగోళంపై కొన్ని ప్రాంతాలకి చేరవలసివుంది.

ఒకానొక సంస్కృతిలో చాలా లక్షణాలు వుంటాయి. లక్షణాలు సముదాయాలుగా రూపుదిద్దుకొంటాయి. ఒక్కొక్క సముదాయం ఒక్కొక్క ఖండికగా పనిచేస్తుంది. లక్షణాలు, సముదాయాలు ఒక క్రమపద్ధతిలో కూర్చబడి వున్నాయి. లక్షణాలు, సముదాయాల కూర్పు ఒక సంస్కృతి యొక్క ప్రణాళిక, లేదా, నిర్మితి అవుతుంది.

### 6.4.7 సంస్కృతి భావస్ఫోరకం

సంస్కృతి యొక్క భావస్ఫోరక శీలం ఒక సమాజంలో సభ్యుల సాంస్కృతిక పరిజ్ఞానాన్ని సూచిస్తుంది.



BRAOU

సాంస్కృతిక పరిజ్ఞానం అంటే, ఒక సమాజంలో సభ్యులయొక్క ఆలోచన, ఆచరణ, లేదా, ఏదెలా ఆలోచించి, ఆచరించి తీరాలీ అనేవిషయంలో పరస్పర అభిప్రాయాలు అని అర్థం. ఈ విధంగా సంస్కృతిక పరిజ్ఞానం ఆదర్శవంతమైన కట్టు బాట్లు, లేదా, చేసి తీరాల్సిన, ఖచ్చితంగా చేయవలసిన, అంతస్స్పర్ధమైన, ఆచరణ యోగ్యమైన ప్రజల మనోభావాలతో కూడి వుంటుంది. ఏది చేసితీరాలి, ప్రవర్తనా సరళిలో వుండి తీరాల్సిన మార్గాలేమిటి అనే విషయంతో ఒక సమాజానికి గల భావాలు యివి.

ఆదర్శ ప్రమాణాలు అనేక విధాలు కొన్ని పరిస్థితులను ఎదుర్కొనేందుకు వున్న ఒకే ఒక ఆమోదిత ప్రవర్తనా మార్గాన్ని నిర్బంధ ప్రమాణం సూచిస్తుంది. ఉదాహరణకి ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్టణం ఏజెన్సీ ప్రాంతానికి చెందిన బగతలలో ప్రతివ్యక్తి తన గోత్రానికి చెందని వ్యక్తినే వివాహం చేసుకోవాలనే నిర్బంధపు కట్టుబాటు వుంది. ఆపాదించు కొన్న ప్రమాణాలు ఉన్నతంగా పరిగణించే ఆ ఆమోదిత మార్గాలను సూచిస్తాయి. ఉదాహరణకి, ఒక బగత మేనరికం వివాహం చేసుకోవాలని అనుకొంటాడు. తతిమ్మా వాటికంటే చాలా తరుచుగా మననునుంచి బయటపెట్టే ఆమోదిత మార్గాలను విలక్షణ ప్రమాణాలు సూచిస్తాయి. ఉదాహరణకి, బగత తెగవారిలో ఏక వివాహ న్యాయం చాలా తరుచుగా గోచరిస్తుంది. ప్రత్యామ్నాయ ప్రమాణాలు సమతుల్యంగా ఆమోదించబడే మార్గాలను సూచిస్తాయి. ఒక బగత అబ్బాయికాని, అమ్మాయికాని పరస్పర ఒప్పందంతో వివాహం ఆచరించవచ్చును. లేకుంటే వారు ఇందుకు ప్రత్యామ్నాయంగా లేచిపోవడం ద్వారా పెళ్ళిచేసుకోవచ్చు. అదుపు చేయబడ్డ, లేదా, ప్రత్యేక ప్రమాణాలు ఒక సంఘంలో కొందరు సభ్యులకు ఆమోదిత మార్గాలను సూచిస్తాయి. ఉదాహరణకి, బగత తెగ వారిలో, వితంతువైన వదినగారిని వివాహం చేసుకొనే ఆచారం ఒక్క చిన్న సోదరునికి మాత్రమే వర్తింపజేస్తారు. అంటే, పురుషుడు తన పెద్ద సాదరుని వితంతువును పెళ్ళి చేసుకోవచ్చును గాని, తన తమ్ముని యొక్క వితంతువును పెళ్లిచేసుకోరాదని అర్థం.

ప్రవర్తనాపరమైన ప్రమాణాలు ఆదర్శ ప్రమాణాలకు తుల్యంగా వుండవచ్చును. లేదా, ఆదర్శ ప్రమాణాలకు భిన్నంగా వుండవచ్చును. ప్రతీ సంస్కృతిలోను ప్రజలు ఏం చేస్తారు. ప్రజలు ఏం చేసితీరాలి అనే వాటి మధ్య గణనీయమైన అగాధం వుంటుంది. ఈ విధంగా బగత తెగవారు కార్యాచరణలో ఖచ్చితంగా గోత్ర బహిర్వివాహ ఆదర్శానికి కట్టుబడి వుంటారు. అందువల్ల, ప్రవర్తనా ప్రమాణాలు ఆదర్శ ప్రమాణాలతో ఏకీభవిస్తాయి. అయినా, బగతులలో ప్రవర్తనా ప్రమాణాలలో కొన్ని ఆదర్శ ప్రమాణాలకు సమ ఉజ్జీకావు. బగతవారిలో "చిన్న పాటి సామాన్య అబద్ధం" ("little white lie") ఒక ప్రవర్తనా పరమైన ప్రమాణంగా కొనసాగుతోంది. "సంపూర్ణ వాస్తవం, వాస్తవం మినహా మరేదీకాదు".

ప్రతి సమాజంలోను, ఆదర్శ ప్రమాణాలు ఎల్లప్పుడూ ప్రవర్తనపై ఒత్తిడి తీసుక వస్తాయి. సాంఘికంగా ఆమోదిత దిశల్లోకి సక్రమంగా మళ్ళిస్తూ, తెలిసిన అతిక్రమణలను శిక్షిస్తూ ప్రవర్తనను అదుపుచేస్తూ, సంస్కృతి ఒక ఆదర్శ ప్రమాణాల, అర్థాల, ప్రతీ క్షణం విధానంగా వుంటుంది. ఆదర్శ ప్రమాణాలు, ప్రవర్తనా ప్రమాణాలు రెండూ సంస్కృతిలో వున్నాయి.

### 6.4.8 సంస్కృతి సమాకలమైనది

సంస్కృతి సమాకలనం అయ్యేందుకు దోహదం చేస్తుంది. సాంస్కృతిక లక్షణాలలో పరస్పరం సర్దుకు పోయే తత్వాన్ని సాంస్కృతిక సమైక్యత సూచిస్తుంది. ఒక సంస్కృతి అంటే కేవలం లక్షణాలు, సంక్లిష్టతలు, ప్రమాణాలు, వస్తువుల, విలువల జాబితా మాత్రమే కాదు. సాంస్కృతిక లక్షణాలు ఒక విధానంగా రూపొందేందుకు అనువుగా పరస్పర సంబంధం కలిగివుంటాయి. సంస్కృతిలోని అన్ని లక్షణాలు, సంక్లిష్టతలు కలిసి ఇమిడేందుకు దోహదం చేస్తాయి. లక్షణాలు, సంక్లిష్టతలలో అంతర్లీనమై వున్న విలువలు నిర్దుష్టంగా వుండేందుకు దోహదం చేస్తాయి. సంస్కృతి యొక్క సమైక్యత ఒక ఉన్ముఖత్వం మాత్రమే; ఏ సంస్కృతి సంపూర్తిగా సమైక్యత కాదు.



BRAOU

### 6.4.9 సంస్కృతి చైతన్యవంతమైనది

సంస్కృతి సుస్థిరత్వాన్ని, మార్పునూరెండింటినీ ప్రదర్శిస్తుంది. అది కొద్ది సంవత్సరాలు మాత్రమే, లేదా, వేలాది సంవత్సరాల కాలం పాటుగా స్థిరంగా వుండవచ్చు. వాస్తవానికి, విశాల స్వరూపాలలోను, వాటియొక్క కొన్ని అంశాలతోను వేలాది సంవత్సరాలకు పైగా సుస్థిరతను ప్రదర్శించిన చరిత్రపూర్వ సంస్కృతులు వున్నాయి. మన సంస్కృతిలోనే గత రెండువేల సంవత్సరాలుగా స్థిరత్వాన్ని ప్రదర్శించిన దేవాలయాలు, కర్మకాండలు వంటి కొన్ని సంస్కృతిక అంశాలు వున్నాయి. కాని, మన సంస్కృతి 2000 సంవత్సరాలకి పూర్వం వలెనే వుందా? కానేకాదు. సంస్కృతులు మారుతూంటాయి. కొంతకాలంపాటు సంస్కృతులు సుస్థిరమై వుండవచ్చును కాని కొంతకాలం తరువాత చైతన్యాన్ని పుంజుకుంటాయి. సంస్కృతి ఒక విధానం, ఒక సంక్లిష్ట వలయం, ఒక పాలెగూడు గనుక సంస్కృతికి చెందిన ఒక భాగం లోని పరిణామం, యితర భాగాల్లో మార్పుకు, సర్దుబాటుకు దారితీస్తుంది. విభిన్న సంస్కృతుల్లో పరిణామం రేటు విభిన్నంగా వుటుంది. కొన్ని సంస్కృతులు వేగంగా మార్పుకు లోనైతే, యితర సంస్కృతులు నెమ్మదిగా మారుతాయి. మార్పురేటు పరిసరాల స్థితిగతులు, సాంకేతిక స్థాయి, నూతనత్వం సంతరించుకొనే శక్తి, విలువలు వంటి అంతరంగిక విషయాలపై కొంత వరకు దాడి, యుద్ధం, వలస, వ్యాప్తి వంటి బాహిర విషయాలపై కొంతవరకూ ఆధారపడి వుంటుంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

సంస్కృతి లక్షణాలను పేర్కొనండి.

........................................................................................................................................

........................................................................................................................................

........................................................................................................................................

........................................................................................................................................

## 6.5 సంస్కృతి ప్రవృత్తులు

ప్రపంచ సంస్కృతులను పరిశీలించిన తరువాత గుణగణాలను సూచిస్తాయి. ఈ సాంస్కృతిక ప్రవృత్తులలో కొన్ని : తేటతెల్ల, అస్పష్టం; అసాంతం సవివరమైనది. సూచితంగా భావగర్భితమైనది; ఆదర్శ భావకల్పన, వాస్తవికత; మానవశీలం అతీంద్రియం; జైవికం, పరాజైవికం.

### 6.5.1 తేటతెలం, అస్పష్టం

సంస్కృతి యొక్క తేటతెల్లమైన ప్రవృత్తులు ఒక పరిశీలకుడు కనుగొన్నట్లుగా సంస్కృతి గుణవిశేషాలను సూచిస్తాయి. పరిశీలకుడు మానవశాస్త్రజ్ఞుడు కావచ్చును లేదా, సంస్కృతియొక్క కొన్ని భాగాలు తెలియనే తెలియవని సంఘంలోని ఒక సభ్యుడు కావచ్చును. తేటతెల్లమైన ప్రవృత్తి సులభంగా కనుగొనగలిగిన సంస్కృతి గుణవిశేషాలకు సంబంధించినది. తేటతెల్లమైన సాంస్కృతిక అంశాలు నేరుగా గ్రహించదగిన కళాకృతులు (Artefacts), చర్యలు, వాక్కురూపంలో వ్యక్తీకరణలు, మానవ నిర్మిత వస్తువులు (Artefacts), ఇళ్లు, దుస్తులు, వాహనాలు, పుస్తకాలు, ఇతర పనిముట్లు, తదితర సాధన సామాగ్రి చేరివున్నాయి. చర్యలు లేదా, ఆచరణల (Actions)లో వివిధ పరిస్థితుల్లో నిర్వహించిన విన్యాసాలు, చికిత్సా అభ్యాసాలు, క్రీడలు, మర్యాదపూర్వకంగా బహిరంగంగా వ్యక్తం చేసే సంకేతాలు. అనేక యితరమైనవి వుంటాయి. మాట వ్యక్తీకరణల్లో ఒక సమూహాన్ని



BRAOU

ద్దేశించిన వ్యాగ్రూపాలు, పాటలు, పొడుపు కథలు, సామెతలు, యింకా ఎన్నో వున్నాయి. ఒక పరిశీలకుడు వీటిని చూసే అవకాశాలు పుష్కలంగా లభించేందువల్లా, వాటిని అనుభవపూర్వకంగా చూసి, రికార్డు చేయగలిగి నందువల్లా సులభంగా కనుగొన గలుగుతాడు.

అస్పష్టత సంస్కృతికి సంబంధించిన సులభంగా కనుగొనలేని అంశాలకు చెందుతుంది. సంస్కృతి యొక్క అస్పష్ట అంశాలు ఏమంటే : మనోభావాలు, విశ్వాసాలు, భయాలు, విలువలు. అవి సూటిగా పరిశీలించేందుకు అందుబాటు కావు. ప్రజలు ఏం చెబుతున్నారు, ఏం చేస్తున్నారు అనే వాటిద్వారానే వీటిని తెలుసుకోగలం. వారేం భావిస్తున్నారో, విశ్వసిస్తున్నారో ప్రజలు ఎల్లప్పుడూ వ్యక్తం చేయలేరు; కొన్ని నిగఢ భావాలు వ్యక్తం చేయడం వారికి తరచూ చాలా కష్టమౌతుంది. పరిశీలకులకు అస్పష్టాంశాలు కనుగొనడం దుస్సాధ్యం. వాటిలో కొన్ని పరిశీలకులు ఎప్పుడూ కనిపెట్టనే లేరు. సమాజంలో పసిపాపకి, పిన్నవయస్కుడికీ సుబోధకం కావడం చాలా కష్టం, దుస్సాధ్యం.

### 6.5.2 సవివరం, భావగర్భితం

సంస్కృతి అంశాల ఉనికిపట్ల ప్రజలకున్న అవగాహనకు సంబంధించినది అసాంతం సవివర ప్రవృత్తి, కాగా, సూచితంగా భావగర్భితమైన ప్రవృత్తి ప్రజలకు లీలామాత్రంగా అవగాహనగల, లేదా, అసలు అవగాహన లేని సాంస్కృతిక అంశాలను సూచిస్తుంది. అసాంతం సవివరమైన, సూచితంగా భావగర్భితమైన ప్రవృత్తులు సంస్కృతి సంతరించుకొన్న ప్రజల యొక్క అనుభవపూర్వకమైనవి కాగా, తేటతెల్లమైన, అస్పష్టమైన ప్రవృత్తులు పరిశీలన దృక్పథాన్ని సూచిస్తాయి.

వాటిని సంతరించు కొన్న వ్యక్తులు అప్పటికప్పుడు సవివరమైన సాంస్కృతిక అంశాలను వచించవచ్చు, వర్ణించవచ్చు, లేదా విమర్శించవచ్చు. కాని సంస్కృతికి చెందిన కొన్ని అంశాలపట్ల ప్రజలకు లీలమాత్రంగా అవగాహన ఏర్పడుతుంది, లేదా, అవగాహనే వుండదు, అందుచేత స్పష్టంగా వ్యక్తం చేయలేరు.

### 6.5.3 ఆదర్శభావకల్పన, వాస్తవికత

సాంస్కృతిక అంశాల ఆదర్శ భావకల్పన, వాస్తవికత ప్రవృత్తుల గురించి యిప్పటికే వివరంగా చర్చించడం జరిగింది. ప్రవర్తనతీరు ఎలా వుండితీరాలని ప్రజలు అంటారో వారేమార్గంలో జీవించాలనుకొంటారో, లేదా వారెలా జీవిస్తున్నట్లుగా విశ్వసిస్తున్నారో ఆదర్శ భావకల్పనా ప్రవృత్తి సూచిస్తుంది. ఉదాహరణకి, కెనడాలోని జేమ్స్‌బే పశ్చిమక్లోస్తా తీరానికి చెందిన అట్టావా పిస్కాట్ క్రీ భారతీయుడు ఔదార్యాన్ని ఒక ఉత్తమ వ్యక్తి లక్షణంగా భావిస్తారు. మంచి స్లెడ్జి బృందానికి (Sledge Team) పది కుక్కలు వుండి తీరాలని వారి విశ్వాసం. వారి సమాజంలో ప్రతి ఒక్కరికీ సరిపడా భుక్తి లేదని వారు పక్కాణిస్తారు. ఇవి మూడు ప్రజల ఆదర్శ మనోభావాలే. సంస్కృతి యొక్క వాస్తవిక పరిస్థితిని చూస్తే అట్టా వాపిస్కాట్ భారతీయులులేమంత అపురూప ఔదార్య వంతులేంకారు; పదికంటే తక్కువేవున్న కుక్కలు చాలా బరువుతో కూడిన స్లెడ్జి బళ్ళను లాగుతుంటాయి. క్రీ భారతీయులందరూ తీవ్రమైన ఆకలి బాధకి లోనుకావడం లేదు. మరో మాటలో చెప్పాలంటే, సాంస్కృతిక అంశాల యొక్క ఆదర్శ భావకల్పనకీ, వాస్కృతవికతకి మధ్య పొంతన కొరవడింది. (Honigmann 1959).

### 6.5.4 మానవశీలం, ఆతేంద్రియం (Ethos and Eidos)

వివిధ విశ్వాసాలు, ఆలోచనాలు, ప్రవృత్తి రూపేణా సంస్కృతి యొక్క ఉద్వేగ పూరిత, ఆవేశపూర్వక గుణాల వ్యక్తీకరణను మానవ శీలం సూచిస్తుంది. (Batson 1930). సంస్కృతి యొక్క ప్రతి అంశానికీ చెందిన కేంద్రీయశక్తి, ఆసక్తి దాయకమైన సారాంశం లేదా విధానం, రంగులవలె యిది నిర్ణయిస్తుంది. ప్రజలకేది వుండితీరాలీ, చేయాలీ, యోచించాలీ, భావించాలీ అనే విషయాన్ని యిది నిర్ణయిస్తుం. అన్ని చర్యల్లోను; ఆలోచనల్లో; భావాల్లోను ఒకే ఆవేశంతో వ్యక్తీకరించడానికి ఒక సంస్కృతిలోని ప్రజలందరికీ యిది

BRAOU

సరిదిద్దుతుంది.ఈ ప్రకృతి ననుసరించి, మానవశీలాన్ని రెండు తరగతులుగా వర్గీకరించవచ్చును. అపోల్లోనియన్ (Apollonian) మానవశీలం, అపోలో, డయోనిసస్ (Dionysus) మానవశీలం. అపోలో, డయోనిసస్ విభిన్న భావోద్వేగ గుణశీలం కలిగిన గ్రీకు, రోమన్, దేవతలు, అపోలోకి నిశ్చల మనస్తత్వం, నిర్మలత్వం, నిగ్రహశక్తి, సమతుల స్వభావం వుంటే, డయోనిసస్ హింసాప్రకోపం, ప్రచోదకత్వం, విపరీతధోరణి, అస్థిరతలకి పెట్టింది పేరు. అపోలో, డయోనిసస్‌ల భావోద్వేగ గుణాలను పోలిన సంస్కృతులను అపోల్లోనియన్ మానవశీలం, డయోనిసస్ మానవశీలం అని పిలుస్తారు. అపోల్లోనియన్, డయోనిసస్ మానవ శీలాలు కలిగిన సంస్కృతుల్ని సంతరించుకొన్న ప్రజల ప్రవర్తనెలా వుంటుంది ? అపోల్లోనియన్ మానవశీలం సంతరించుకొన్న సంస్కృతిగల ప్రజల ప్రవర్తన ప్రశాంతంగా మితంగా, సమతులస్థితిలో; సౌందర్యాధనా భావంతో వుండగా డయోనిసిసన్ మానవ శీలంతో కూడిన సంస్కృతిగల ప్రజల ప్రవర్తన ఇందుకు భిన్నంగా వాచాలతతో, విజృంభిస్తూ, అస్థిరంగా, పశుప్రాయంగా వుటుంది. (Beneolict 1934).

అతీంద్రియ ప్రవృత్తి ఒక సంస్కృతి యొక్క నిర్వాచనాల (Constituents )నుండి వుత్పన్నమైన నియత రూపం. లోలోపల సంజ్ఞాన (Cognitive) ప్రక్రియలు జరుగుతూ, ఆ రీత్యా ఒక సంస్కృతి దాని యొక్క నియత రూపాన్ని లేదా, అతీంద్రియాన్ని సంతరించుకొంటుంది. సంస్కృతి యొక్క అంశాల పరిపూర్ణత్వామే అతీంద్రియం. ఇందుకు భిన్నంగా, యీ పరిపూర్ణత్వానికీ రంగు పులిమేభావోద్వేగ గుణం మానవశీలం. మానవ శీలం ఉద్వేగపూరితం కాగా అతీంద్రియ సంజ్ఞానంగా పరిగణింపబడుతుంది (Kroeber 1947).

### 6.5.5 జైవికం, పరాజైవికం

సంస్కృతి జైవికం, ఎందువల్లనంటే ఇది తుదకు మానవ శరీరం (Human Organism ) యొక్క జైవిక ప్రకృతిలో వేళ్ళూని వుటుంది. ఆచరణకు, యోచనకు, భావనకు, వస్తువులు తయారుచేసి వినియోగించేందుకు మానవులు లేకుంటే సంస్కృతి ఉండేది కాదు. అందువల్ల సంస్కృతి జైవికం (White 1959).

సంస్కృతి జైవికమైనది, పరాజైవికం. ఒకసారి సృష్టింపబడ్డ తరువాత ఆపైన సంస్కృతి ఒక పరాజైవిక గుణాన్ని అనుసరించే వ్యక్తులకు అతీత స్థాయిలో సంస్కృతి వుండే గుణాన్ని సంతరించుకొంటుంది. దీనిని పరిపుష్టం చేస్తూన్న మానవ వాహకాలతో బాటుగా తన సొంత శాసనాలు, ప్రక్రియలతో సంస్కృతి ఒక మహోద్భుతంగా రూపుదిద్దుకోగలిగింది. (Kroeber 1927). దీని ననుసరిస్తూన్న ఒకానొక తరాన్ని గిరిగీసి చూపి, ఒక తరం నుంచి మరొక తరానికి సంక్రమిస్తూ పోయే గుణానికి సంబంధించినంతవరకూ సంస్కృతి పరాజైవికం. దీని మూలం జైవికంగాక యితరమైనది వుంటుందని దాని అర్థం కాదు. సంస్కృతిని మానవులు సృష్టించారు; ఇది కొనసాగే విషయంలో మానవుడి ఎంపికపైనే ఆధారపడివుటుంది. మానవుల నిర్ణయాల ననుసరించి సంస్కృతిని మార్పు చేయవచ్చును. అంటే దీని అర్థం సులభంగా సంస్కృతిని మార్చవచ్చునని కాదు.

పరాజైవికం జైవికానికి విఘాతం కలిగించవచ్చును. ఉదాహరణకి, కొన్ని సాంస్కృతిక లక్షణాలు మానవుల జైవిక జీవితానికి తప్పని సరిగా హాని కలిగిస్తున్నాయి. అలా మనలో కొందరు మరపట్టిన బియ్యం తింటూ బెరి-బెరి అనే వ్యాధికి గురౌతున్నారు. మనం మరపట్టని బియ్యం తింటే యీ వ్యాధి నయమౌతుంది. మనం యీ విధంగా సంస్కృతితో, సంస్కృతి వల్ల శారీరకంగా హానికరమైన అలవాటును అలవరచుకొన్నామన్న మాట.కాని సంస్కృతి సార్వ భౌమత్వం వహిస్తుంది. మరబట్టిన బియ్యం తినడమే సక్రమమైనది, సరైనది అంటుంది. యీ చర్య జీవితానికే హానికరమైనదైనా సరే, ఒక కాలంలో సరైనదిగా చెలామణి అయ్యేది, అదే సమాజంలో వేరొక కాలంలో తప్పుగా మారవచ్చు. అప్పుడు పరాజైవికం జైవికానికి భిన్నమైన పద్ధతి లేక, అద్భుతంగా వుంటూ, జైవికం నుండి కొంతవరకు స్వతంత్రంగా చెలామణి అవుతుంది. మానవులు సంస్కృతికి సృష్టికర్తలు, దీనికి లోబడ్డ జీవులు సంస్కృతీ వ్యవహర్తలు కూడా.

BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి

సంస్కృతి ప్రవృత్తులేమిటో రాయండి.

....................................................................................................

....................................................................................................

....................................................................................................

....................................................................................................

## 6.6 సారాంశం

ఈ భాగంలో మనము సంస్కృతి అర్థము, లక్షణాలు, ప్రవృత్తులను గురించి తెలుసుకున్నాము. మానవశాస్త్రం యొక్క కీలకమైన భావం సంస్కృతి. మానవ శాస్త్రంలో ఉపవిభాగాలన్నిటిలోను యిది కేంద్రస్థానం వహిస్తోంది. మానవ శాస్త్రజ్ఞులంతా సంస్కృతితో బాటు నేర్చుకొనే ప్రక్రియద్వారా ఒక తరం నుండి మరొక తరానికి ఒక బృందంలో ఒక వ్యక్తినుండి మరొక వ్యక్తికి లభిస్తున్న విశ్వాసం, అంచనా, ఆచరణలతో కూడిన, ఒకరితో ఒకరు పంచుకొనే భాగమని కూడా అంతా అంగీకరిస్తారు. సంస్కృతి నేర్వతగినది, అలవరచుకోదగినది, సామాజికమైనది, మలచుకోదగ్గది, సంతృప్తిదాయకమైనది, నిర్మితమైనది, భావస్ఫోరకమైనది. తేటతెల్లం, అస్పష్టం, అసాంతం సవివరం, భావగర్భితం, ఆదర్శ భావకల్పన, వాస్తవికత, మానవశీలం, అతీంద్రియం, జైవికం, పరాజైవికం సంస్కృతి ప్రవృత్తులు.

## 6.7 పదకోశం

| | |
|---|---|
| కళీకృతులు (Artifact) | మానవులు సృష్టించిన, తయారు చేసిన లేదా, మార్పుచేసిన ఒక వస్తువు. |
| సంజ్ఞానం (Cognition) | జ్ఞానం పొందే ప్రక్రియ |
| వ్యాప్తి (Diffusion) | ఒక సమాజం నుండి మరొక దానికి సంస్కృతి యొక్క అంశం వ్యాప్తి |
| సంస్కృతీకరణ (Enculturation) | వ్యక్తులు తమ సమాజం యొక్క సంస్కృతిలో అనుభవం పరిశీలన, బోధన ద్వారా నేర్చుకొనే ప్రక్రియ |
| నూతనత్వ సాధన (Innovation) | వినూత్నమైన ప్రస్తుతం వున్నప్పటికంటే విభిన్నంగా వాసిగల ఒక భావం, పనిముట్టు లేక నైపుణ్యం. |
| సహజాతం (Instinct) | మానవేతర జంతుప్రవర్తనను చిత్రీకరించే స్వతస్సిద్ధ లక్షణాలు |
| పద్ధతి (Pattern) (తీరు) | ఒక పనిముట్టు, నైపుణ్యం చేత విశ్వాసం, ప్రవర్తన వంటి వాటిలో ఒకే విధమైన సారూప్యతలు తిరిగి గోచరించడం |
| పురాసంస్కృతి (preculture or protoculture) | సంస్కృతి యొక్క తొలి, మొట్ట మొదటి రూపం, జాడ |



B R A O U

| | |
|---|---|
| సంకేతం (Symbol) | అర్థం కేటాయించబడ్డ ఏదేని ఒక వస్తువు లేక, సంఘటన, సంకేతం విచక్షణా పూర్వకం, అస్పష్టం, ప్రజలు ఆమోదించిన అర్థాన్ని తెలుపుతుంది. ఈ విధంగా సంకేతం విచక్షణా పూర్వకంగా, సాంప్రదాయకంగా మరేదో విషయాన్ని సూచిస్తుంది. |
| ఇతివృత్తం (Theme ) | సవివరంగా గాని, సూచిత భావగర్భితంగా గాని వుంటూ సామాన్యంగా ప్రవర్తనను నియంత్రించే, లేక ఆచరణకు పురికొల్పే ప్రమాణ ప్రాతిపదిక, లేదా, స్థితి. |
| విలువ (Value) | వాంఛనీయమైన, లేక, అవాంఛనీయమైన స్థితిగతులను సూచించే ఏదేని ఒక భావం, ప్రజలు ప్రపంచాన్ని విలక్షణంగా చూసే మార్గం. |

## 6.8 చదవదగిన పుస్తకములు


| | |
|---|---|
| Evans pritchard E.E | Essays in Social Anthropology |
| Frazer.J | TheScope of Social Anthropology |
| Hoebel E.A | Man in the Primitive world |
| Hoebel E.A and Frost E.L | Cultural and Social Anthropology |


## 6.9 నమూనా పరీక్ష ప్రశ్నలు

I ఈ క్రింది ప్రశ్నలకు 30పంక్తులలో జవాబులు రాయండి

1. సంస్కృతి యొక్క ప్రవృత్తులను వివరించండి.
2. సంస్కృతి యొక్క లక్షణాలను వివరించండి

II ఈ క్రింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయండి

1. సంస్కృతి అర్థాన్ని వివరించండి
2. వస్తుగత ప్రాతిపదికపై మానవ శాస్త్ర బద్ధమైన నిర్వచనాలను వివరించండి.

B R A O U

# భాగం - 7 : సాంస్కృతిక ప్రక్రియలు

విషయక్రమం

7.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
7.1 పరిచయం
7.2 సాంస్కృతిక ప్రక్రియలు
7.2.1 సాంస్కృతిక ప్రక్రియ అనగా ఏమి?
7.2.2 సాంస్కృతిక ప్రక్రియల రకాలు
7.2.3 వివిధ సాంస్కృతిక ప్రక్రియల మధ్య భేదాలు
7.3 పరిణామపు ప్రక్రియ
7.3.1 సాంఘిక సాంస్కృతిక అవిచ్ఛిన్నత (Continuity)
7.3.2 సాంఘిక సాంస్కృతిక నూతన కల్పన (Innovation)
7.3.3 సాంఘిక సాంస్కృతిక ఎంపిక (Selection)
7.4 సారాంశం
7.5 పదకోశం
7.6 చదవదగిన పుస్తకములు
7.7 నమూనా ప్రశ్నలు

## 7.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

సాంస్కృతిక ప్రక్రియలను పరిచయం చేయడం ఈ భాగం ముఖ్య ఉద్దేశ్యం.

ఈ భాగం చదివిన తర్వాత మీరు

1. సాంస్కృతిక ప్రక్రియలను నిర్వచించి వివరించగలరు.
2. వివిధ రకాల సాంస్కృతిక ప్రక్రియలను వివరించగలరు.
3. వివిధ రకాల సాంస్కృతిక ప్రక్రియ మధ్య తేడాలను వివరించగలరు.
4. సంస్కృతిలో, సమాజములో సాంస్కృతిక ప్రక్రియలు యే విధంగా పనిచేస్తాయో వివరించగలరు.

## 7.1 పరిచయం

కిందటి భాగంలో మనము సంస్కృతి యొక్క అర్థము, నిర్వచనాలను, లక్షణాలను, ప్రవృత్తులను గురించి తెలుసుకున్నాము. ఈ భాగంలో పరిణామం (evolution), విసరణం (diffusion), పరసంస్కృతీకరణ (Acculturation) సంస్కృతి మార్పిడి (Trans culturation) గురించి తెలుసుకుందాము.

## 7.2 సాంస్కృతిక ప్రక్రియలు

### 7.2.1 సాంస్కృతిక ప్రక్రియ అనగా ఏమి ?

ఒక సంస్కృతిక ఒక సందర్భాన్ని లేక మార్పును కలిగించడానికి దోహదపడే ఒక నిర్దిష్ట కార్యాన్ని సాంస్కృతిక ప్రక్రియ అంటారు. మానవుల అస్తిత్వాన్ని సమాజంలో సర్దుబాటు ప్రోత్సహించే చర్యలేగాక,



BRAOU

జీవిత విధానాన్ని మార్చగల లేక జీవన విధానంలో మార్పులను నిరోధించే చర్యలు కూడా సాంస్కృతిక ప్రక్రియలో చేరివుంటాయి.

ప్రజలు తమ పరిసరాలకు, తమలోతాము సర్దుబాటు చేసుకొనేందుకు కూడా సాంస్కృతిక ప్రక్రియ సహాయ పడును. సమాజంలో ప్రజలు తమ తోటి వారితోనూ, ప్రకృతి పరిసరాలతోను సర్దుబాటు చేసుకొనే విషయంలో సంస్కృతి వారికి మార్గదర్శక సూత్రాలను అందజేస్తుంది. తమ పరిసరాలను పూర్తిగా వశంలోనికి తెచ్చుకొని అవసరమైన వనరులను పొందడానికి, ఆహార సంపాదనకు జీవిత భాగస్వామిని పొందడానికి, కుటుంబం ఏర్పాటు చేసుకోవడానికి, బంధువుల నుండి సహాయ సహకారాలను పొందడానికి, తగాదాల పరిష్కారానికి, సృష్టికర్త సహాయం లభ్యం చేసుకొనేందుకు సంస్కృతి సమాజంలోని వ్యక్తులకు, సమూహాలకు మార్గం చూపుతుంది.

సంస్కృతిలోని ఒక నిర్దిష్ట భాగంలోగానీ, అన్ని భాగాలలోగానీ, మార్పులు కలిగించడం కూడా సాంస్కృతిక ప్రక్రియ ద్వారా జరగవచ్చును. సంస్కృతిలోని నిర్దిష్ట భాగాలలో సాంకేతిక నేర్పులు ఆర్థిక, సాంఘిక, రాజకీయ, మత, నైతిక విషయాలను పేర్కొనవచ్చు. సంస్కృతిలో ఏదో ఒక ప్రత్యేక భావంలో గాని, అన్ని భాగాలలోగాని మార్పులను కలగజేసే సాంస్కృతిక చర్య కూడా ఒక రకమైన సాంస్కృతిక ప్రక్రియయే.

ఒక సమాజం సంస్కృతిలో ఒక చర్యగా సాంస్కృతిక ప్రక్రియ రూపు దాల్చవచ్చు. అమలులో వున్న విధానంలో ఎట్టి మార్పునైనా అది వ్యతిరేకించవచ్చు. గొడ్డు మాంసం లేక పందిమాంసం పుష్టికరమైన ఆహారంగా నీకు ఎవరైనా సూచించవచ్చు. నీవు యీ సూచనను అంగీకరించకపోవచ్చు. నీ సాంస్కృతిక నిబంధనలు, విధానాలు ఇందుకు వ్యతిరేకంగా వుండవచ్చు. మీ సమాజంలో అమలులోనున్న ఆహారపు అలవాట్లలో యీ విధమైన మార్పుకు మీ సంస్కృతి అభ్యంతరం తెలపవచ్చు. ఈ విధంగా మార్పుకు వ్యతిరేకత లేక అడ్డు ఒక సాంస్కృతిక చర్యయే. మార్పుకు యీ వ్యతిరేకత సాంస్కృతిక ప్రక్రియలకు మరొక ఉదాహరణ.

సాంస్కృతిక ప్రక్రియ అనేక యితర రూపాలలో కనిపిస్తుంది. ఒక సాంస్కృతిక విషయం లేక సాంస్కృతిక విషయాల సముదాయం రూపాన్ని లేక స్వభావాన్ని మార్పు చేసే చర్య కావచ్చు. ఒక సమాజంలోని ఏదైనా సాంస్కృతిక లక్షణం లేక వ్యవస్థ లేక అనేక వ్యవస్థల రూపాన్ని, ఉపయోగాన్ని అర్థాన్ని; విధులను మార్చడానికి చర్య రూపంలో సాంస్కృతిక ప్రక్రియ కనిపించవచ్చు. వ్యక్తుల ప్రవర్తనలో ఒక ప్రత్యేక అంశాన్నిగానీ, పూర్తి ప్రవర్తనముగానీ మార్చే చర్య కావచ్చు.

ఒక సాంస్కృతిక ప్రక్రియవల్ల ఒక సమాజం సంస్కృతిలో మార్పుల పరంపర జరిగే అవకాశమున్నది. సంస్కృతి సాలెగూడువలె ప్రజల జీవనానికి ఒక డిజైన్ వంటిది. ఈ సాలెగూడులో ఒక దారం ఏ విధమైన వత్తిడికి గురైనా, దాని ప్రభావం మిగతా అన్ని దారాలపై కనిపిస్తుంది. దారాలన్నీ ఒక దానితో ఒకటి కలిసి వుండడమే దీనికి కారణం. అదే విధంగా సమాజంలోని భిన్న విషయాలు-ఆర్థిక, రాజకీయ, మత సంబంధమైన, యితర విషయాలు-పరస్పర సంబంధాలు కలిగివుంటాయి. ఆర్థిక వ్యవస్థలో మార్పు కలిగితే దాని ప్రభావం రాజకీయాలు, మతం మొదలైన వాటిపై కూడా కనిపించవచ్చు. ఈ విధంగా, ఒక సాంస్కృతిక ప్రక్రియ సంస్కృతిలో ఒక భాగంలో కలిగించే మార్పు, సంస్కృతిలోని అనేక యితర భాగాలలో కూడా మార్పులు కలగజేసే అవకాశమున్నది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

సాంస్కృతిక ప్రక్రియ అంటే ఏమిటి?

.............................................................................................................................



BRAOU

...........................................................................................................................

...........................................................................................................................

...........................................................................................................................

### 7.2.2 సాంస్కృతిక ప్రక్రియలలో రకాలు

సాంస్కృతిక ప్రక్రియలలో అతి ప్రధానమైన రకాలు : పరిణామం, వివరణం (diffusion), పరసంస్కృతీకరణ (Acculturation), సంస్కృతి మార్పిడి (Transculturation), సంస్కృతీ స్వీకరణ (Enculturation).

ఒక నిర్దిష్ట దిశలో, ముఖ్యంగా సాధారణ స్థితినుండి సంక్లిష్ట స్థితికి, సామాజిక, సాంస్కృతిక మార్పులను కలిగించే ప్రక్రియనే పరిణామం అంటారు. పరిణామానికి ఆంగ్ల పదమైన 'ఇవల్యూషన్' అనే మాట లాటిన్ భాషలోని 'ఇవాల్వెర్' అనే పదం నుండి రూపొందింది. ఈ లాటిన్ పదానికి 'అభివృద్ధి చెందు' లేక 'వికసించు' అని అర్థం. అందువల్ల పరిణామం క్రమంగా సంక్లిష్టమైన దశల ద్వారా సంస్కృతి సమాజం అభివృద్ధిని సూచిస్తుంది.

సంస్కృతి ప్రాథమికాంశాలు, సంస్కృతి సముదాయాలు, లేక సంస్కృతిలోని భిన్నవిషయాలు ఒక సమూహం నుండి మరొక దానికి, ఒక సమాజం నుండి మరొక దానికి విస్తరించడాన్ని వివరణం *(Diffusion)* అంటారు. ఒక మానవ సమూహం లేక సమాజం మరొక సమూహం లేక సమాజం సంస్కృతి మూలకాలను అరువు తెచ్చుకుంటుంది. ఒక ప్రత్యేక సమూహం లేక సమాజం సంస్కృతిలో ప్రత్యేక విషయాన్ని గాని సంస్కృతి సముదాయాన్ని గాని రూపొందించుకోవచ్చు. ఆ విధంగా రూపొందిన సాంస్కృతిక విషయం లేక సముదాయం వాటిని అరువుతీసుకొనే సమూహాలకు లేక సమాజాలకు విస్తరిస్తాయి.

రెండు పూర్తిగా భిన్నమైన సంస్కృతులు అతి సన్నిహిత సంబంధాలను పెంపొందించుకున్నప్పుడు, వాటిలో సంభవించే సాంస్కృతిక మార్పులను తెలియజేసే సాంస్కృతిక ప్రక్రియను పరసంస్కృతీకరణ అంటారు. వేర్వేరు సంస్కృతులు గల సమాజాలు ప్రత్యక్షంగా గానీ, మధ్యవర్తిత్వం ద్వారా గానీ సన్నిహితమై, తత్ఫలితంగా వాటిలో ఒక సమాజం సంస్కృతిలో ప్రముఖమైన మార్పులు కలిగితే పర సంస్కృతీకరణ జరుగుతుంది. మరొక విధంగా చెప్పాలంటే, ఒక సమాజంలోని ఆచార సంప్రదాయాల విస్తరణవల్ల మరొక సమాజం సంస్కృతి మార్పులు చెందుతుంది. ఒక సంస్కృతి, మరొక భిన్నమైన సంస్కృతిలో సన్నిహితమైనప్పుడు మొదటి సంస్కృతిలో ప్రధానమైన మార్పులు కలిగించే ప్రక్రియను పరసంస్కృతీకరణ అంటారు.

రెండు పూర్తిగా భిన్నమైన సంస్కృతులు పరస్పరం సన్నిహిత సంబంధాలను పెంపొందించుకొని, ఒక దాని నుండి మరొకటి సాంస్కృతిక లక్షణాలను యిచ్చిపుచ్చుకుంటే సంస్కృతి మార్పిడి *(Transculturation)* సంభవిస్తుంది. రెండు సమాజాలు ప్రత్యక్ష సన్నిహిత సంబంధాలను పొంది, వాటి సంస్కృతులలో పెద్ద మార్పులు కలిగినప్పుడు యీ సాంస్కృతిక ప్రక్రియ జరుగుతుంది.

సంస్కృతీ స్వీకరణ *(Enculturation)* అనే ప్రక్రియ ద్వారా ఒక పసి పాప తన సమాజపు సంస్కృతిని అలవర్చుకుంటుంది. ఈ ప్రక్రియ ద్వారా సంస్కృతికి ఒక తరం నుండి మరొక తరానికి అందజేయబడుతుంది. ఒక వ్యక్తి తన సమాజంలోని సంస్కృతి ద్వారా ఏ విధంగా ప్రభావితుడౌతాడో, ఆ సంస్కృతిలో ఏ విధంగా పాల్గొంటాడో యీ ప్రక్రియ తెలియజేస్తుంది. సంస్కృతీ స్వీకరణ బాల్యంలో ప్రారంభమైనా, జీవితమంతా కొనసాగుతుంది. ఈ ప్రక్రియలో వ్యక్తుల మధ్య సంబంధాలకు ప్రాధాన్యత వుంటుంది. దీని ఫలితంగా సాంస్కృతికంగా అనుభవించలేని వ్యక్తి అటువంటి అనుభవంగల వ్యక్తుల భావాలకు, అభిరుచులకు అనుగుణంగా తన భావాలను, అభిరుచులను మలుచుకుంటాడు. భావాలు, నమ్మకాలు, సంప్రదాయాలు, నీతి సూత్రాలు, నిబంధనలు విలువలు మొదలైన వన్నీ సంస్కృతిలో భాగాలు. ఇవన్నీ సమాజంలోని వ్యక్తులు నేర్చుకొని,

BRAOU

తమ మస్తిష్కాలలో భద్రపర్చుకుంటారు. వారు తమ వ్యక్తిగత లక్షణాలను తమ మాటలద్వారా, చేతలద్వారా తాము ఉపయోగించే వస్తువులు, పనిముట్ల ద్వారా వ్యక్తీకరిస్తారు. భావాలు, నమ్మకాలు, యితర వ్యక్తిగత లక్షణాలు ఒకరి మనసు నుండి మరొకరి మనసుకు ప్రత్యక్షంగా ప్రయాణం చేయజాలవు. అందువల్ల, పసిబిడ్డలు వీటిని గ్రహించడానికి వీలుగా పెద్దలు వాటిని తమ మాటలు, చేతల ద్వారా వ్యక్తీకరించాలి. ఈ విధంగా సంస్కృతీ స్వీకరణ అనే ప్రతి సంస్కృతిలో నిరంతరం కొనసాగే ప్రక్రియ ద్వారా సాంస్కృతికంగా అనుభవంలేని వ్యక్తులు, అనుభవం వున్న వారినుండి; వారి లక్షణాలను పోలిన లక్షణాలను పెంపొందించుకుంటారు. (హెర్స్కోవిట్స్ 1948, టైలర్ 1980)

## మీ అవగాహనను పరీక్షించుకోండి

సాంస్కృతిక ప్రక్రియలలో అతి ప్రధానమైన రకాలేమిటి?

.......................................................................................................................................................

.......................................................................................................................................................

.......................................................................................................................................................

.......................................................................................................................................................

విసరణం అంటే ఏమిటి?

.......................................................................................................................................................

.......................................................................................................................................................

.......................................................................................................................................................

.......................................................................................................................................................

## 7.2 వివిధ సాంస్కృతిక ప్రక్రియల మధ్య భేదాలు

పరిణామం, విసరణం, పర సంస్కృతీకరణ, సంస్కృతి మార్పిడి, సంస్కృతీ స్వీకరణ ప్రక్రియల మధ్య భేదాలేమిటి? పరిణామం వైవిధ్యం - సమైక్యతలతో కూడిన అవిచ్ఛిన్న ప్రక్రియ ముందుకు, అభివృద్ధి దిశగా జరుగుతున్న మార్పులను, పెరుగుతున్న సంక్లిష్టతను పరిణామం సూచిస్తుంది. ఒక సంస్కృతి లేక సమాజం యొక్క రూపం, వ్యవస్థ, వ్యవస్థాపనతో మార్పులే పరిణామం అని చెప్పవచ్చు. ఒక పరిణామం గూర్చి మాట్లాడుతున్నామంటే ఆ జీవి యితర జీవులనుండి ఏ విధంగా రూపొందిందో తెలుపుతున్నామని అర్థం. అదే విధంగా ఒక సంస్కృతి లేక సమాజం పరిణామాన్ని గూర్చి తెలుపుతున్నామంటే ఆ సంస్కృతి లేక సమాజం తన రూపం, వ్యవస్థ, వ్యవస్థాపనలో మార్పులు చెంది నూతన రూపం, వ్యవస్థ, వ్యవస్థాపన పొందకపోతే, ఒక నూతన సంస్కృతి లేక సమాజం ఆవిర్భవించాయని చెప్పజాలం.

ఒక సంస్కృతి లేక సమాజం అన్ని భాగాలలో జరిగే మార్పులను పరిణామం వర్ణిస్తుంది. ఒక సంస్కృతి లేక సమాజం రూపొందుచున్నప్పుడు దాని భాగాలలో విస్తరణ వైవిధ్యం అధికంగా జరుగుతాయి. కాని ఆ భాగాలన్నీ పరస్పరం సర్దుబాటు చేసుకుంటాయి లేక సమైక్యత పొందుతాయి. ఒక సంస్కృతి లేక సమాజం అతి సాధారణంగా వున్నప్పుడు లేక ప్రారంభదశలో ఒకే రకమైన వ్యవస్థలను, వర్గాలను కలిగివుంటాయి. ఉదాహరణకు ఒక సమాజంలో చిన్న కుటుంబాలు, చిన్న సంచార బృందాలు కలిగివుండవచ్చు. ప్రతి

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

2. పరిణామం, విసరణలలో తేడా లేమిటి?

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

## 7.3 పరిణామం యొక్క ప్రాథమిక ప్రక్రియ

పరిణామం సంక్లిష్టమైన ప్రక్రియ. దీని ప్రధాన అంతర్భాగాలు – సాంఘిక సాంస్కృతిక అవిచ్ఛిన్నత, సాంఘిక సాంస్కృతిక నూతనకల్పన, సాంఘిక సాంస్కృతిక ఎంపిక.

### 7.3.1 సాంఘిక సాంస్కృతిక అవిచ్ఛిన్నత

(1) పరిణామం అంటే మార్పు. అవిచ్ఛిన్నత మార్పుకు విరుద్ధమైనది. అందువల్ల సాంఘిక సాంస్కృతిక అవిచ్ఛిన్నత పరిణామానికి వ్యతిరేకం అనిపించవచ్చు. కాని పరిణామంలో అవిచ్ఛిన్నత దాగివుంటుంది. పరిణామం వల్ల ప్రాథమికాంశాల అవిచ్ఛిన్న పునాదికి నూతన ప్రాథమికాంశాలను చేర్చడం జరుగుతుందేగాని, వున్నవాటిని కొత్తవాటితో బదలాయించడం జరగదు. వయసు, లింగభేదాలను బట్టి ఆదిమానవులు శ్రమ విభజనను, కొన్ని నిబంధనల ప్రకారం సామూహిక జీవనాన్ని సృష్టించారు. ఇవి యీనాటికీ కొనసాగుతున్నాయి. ఆది మానవుల పూర్వీకులు నిప్పు చేయడం, ఆహారాన్ని వండుకోవడం, మతసంబంధమైన నమ్మకాలను, ఆచారాలను కనుగొన్నారు. ఇది యిప్పటికీ మన సంస్కృతిలో భాగాలుగా వున్నాయి. ఆధునిక మానవులు వ్యవసాయానికి కొన్ని ఉపకరణాలను, సాంకేతిక పద్ధతులను, కేలండరును, ధాతు విజ్ఞాన సంబంధమైన తేలిక పద్ధతులను, న్యాయం కలిగించే విధానాన్ని సృష్టించారు. అక్షరాలు, పుస్తకాలువంటి మౌలిక అంశాలు మూడువేల సంవత్సరాల కాలం నుండి వస్తున్నాయి. ఇప్పుడు మీరు చదువుతున్న పాఠాలను కలిగియున్న పుస్తకాల తయారీలో వుపయోగించిన కాగితం తయారీ, ముద్రణ, పుస్తక బైండింగులలో కొన్ని వందల సంవత్సరాల క్రిందటే ప్రవేశ పెట్టబడిన అంశాలున్నాయి. సామాజిక, సాంస్కృతిక అవిచ్ఛిన్నతకు సాక్ష్యాలెన్నో మనచుట్టూ కనిపిస్తున్నాయి. ఆదిమానవులు, ఆటవిక జాతులు, ఆధునిక మానవులు సృష్టించిన యీ ప్రాథమికాంశాల అవిచ్ఛిన్నత లేకపోతే మానవజాతి వివిధ సంస్కృతులకు పునాది లేకుండా పోయేది.

*సామాజిక సాంస్కృతిక అవిచ్ఛిన్నతకు కారణాలేవి?* ఒక కారణం సమాజంలోని ప్రజల బుద్ధిపూర్వకమైన; స్వచ్ఛందమైన కృషి అని చెప్పాలి. ప్రతి సమాజం, సంస్కృతిలో అవిచ్ఛిన్నతను కొనసాగించడానికి ప్రజలకృషి కనిపిస్తుంది. ప్రతితరంలో ప్రజలు తమ అనుభవాలతోనే ఒక సంస్కృతిని సృష్టించుకోవలసి వస్తే మానవజాతి సాంస్కృతికంగా, సామాజికంగా అభివృద్ధిని కొనసాగించివుండేది కాదు. అప్పుడు ప్రతి తరంలో సంస్కృతి, సమాజం కొన్ని లక్షల సంవత్సరాల పూర్వంవలనే వుండేది. సంస్కృతి, సమాజంలో ఎటువంటి అభివృద్ధిలేకుండా వుండేది. ఇటువంటి పరిస్థితి రాకుండా చూడడానికే ప్రజలు సామాజిక, సాంస్కృతిక అవిచ్ఛిన్నతను కొనసాగించడానికి కృషి చేస్తారు. తర తరాలుగా మానవుల అనుభవాల

BRAOU

ఫలితమే సామాజిక, సాంస్కృతిక అవిచ్ఛిన్నత. ఒక సంస్కృతి, సమాజం పరిణామం చెందడానికి యీ అనుభవమే సంచితమైన ప్రాధమికాంశాల పునాది ఔతుంది. ఈ విధంగా ప్రతి సమాజం, ప్రతి సంస్కృతి అతి సామాన్యస్థితి నుండి అతి సంక్లిష్టస్థితికి పరిణామం చెందే ప్రయత్నం చేస్తున్నప్పుడు తమ లక్షణాలలో కొన్నిటిని కొనసాగించడానికి కృషిచేస్తాయి.

### 7.3.2 సాంఘిక, సాంస్కృతిక నూతనకల్పన

సాంఘిక, సాంస్కృతిక నూతన కల్పన పరిణామంలో మరొక అంతర్భాగ ప్రక్రియ. నూతనకల్పన (Innovation) నాలుగు రూపాలలో కనిపిస్తుంది. నవకల్పన (Invention), ఆవిష్కరణ (Discovery) మార్పు వినరణం. ఏదైనా కొత్తదైన భావం, పరికరం లేక సాంకేతిక పద్ధతిని నవకల్పన అంటారు. సమాజంలోని ప్రజలకు కొత్త సమాచారాన్ని తెలిపే విషయాన్ని ఆవిష్కరణ అంటారు. ఉదాహరణకు ఒక కొత్త ఖండాన్ని కనుకొనడం, లేక భౌతిక శాస్త్రంలో నూతన సూత్రాన్ని కనిపెట్టడంవల్ల ఒక సమాజానికి కొత్త సమాచారం లభిస్తుంది. అప్పటికే లభిస్తున్న సమాచారాన్ని నూతన సమ్మేళనం (Combination) రూపంలో అందిస్తే అది నవకల్పన అవుతుంది. ఉదాహరణకు మోటారు కారు ఒక నవకల్పన. దాని నిర్మాణానికి అవసరమైన పెట్రోల్ యింజన్, గేర్లు, డ్రైవ్‌షాఫ్ట్ కేరేజ్ బాడీ మొదలైనవన్నీ అప్పటికే తయారుగా వుంటాయి. కొత్త విషయం ఏమంటే వీటన్నిటినీ కలిపి కారు తయారు చేయడం.

నూతన కల్పనలో మూడవ రూపం మార్పు. సంస్కృతిలో ఏదో ఒక భాగంలో జరిగే మార్పు. ఇటువంటి మార్పులు ఒక సమాజంలో అప్పటికే లభిస్తున్న సమాచారానికి అదనంగా ఏమీ కలపవు. ఉదాహరణకు వివిధ ఇండో-యురోపియన్ భాషలలో మాత (Mother) అనే అర్థం వచ్చే మాటలన్నిటికి ప్రారంభంలో ఒక మూల పదం వున్నది. దీని వల్ల భాషా స్వరూపంలో మార్పు ఏ విధంగా జరుగుతుందో తెలుస్తున్నది. ఇదే విధమైన మార్పులు గాథలలోనూ, పాటలలోనూ, సంస్కృతి యితర రూపాలలోనూ జరిగాయి. ఏదైనా సాంస్కృతిక అంశం నూతన రూపం పొందితే అది కూడా నూతన కల్పనే ఔతుంది.

వినరణం కూడా సాంఘిక, సాంస్కృతిక నూతన కల్పనకు ఒక రూపమే. దీనిలో సమాచారం ఒక సమాజం నుండి మరొక సమాజానికి ప్రసారణం (Transmission) జరుగుతుంది. ఈ ప్రసారణం సమాజంలోని ఒక ఉప విభాగం నుండి మరొక ఉప విభాగానికి కూడా జరగవచ్చు. నవకల్పన ఆవిష్కరణవలెనే వినరణంవల్ల ఒక సమాజానికి అనుసరణ చేసుకొనే సౌకర్యం కలుగుతుంది. అయితే వినరణం మానవ సమాజానికి, కొత్త సమాచారం ఏదీ అందచేయదు. ఎందుకనగా వినరణం చెందే సాంస్కృతిక అంశాలు అప్పటికే ఒక సమాజంలో వుంటాయి. అవి యితర సమాజాలకు చేరడమే యీ ప్రక్రియలో జరుగుతుంది. అందువల్ల యీ యితర సమాజాలు కొత్త సమాచారాన్నేమీ పొందవు. కాని ప్రతి నవకల్పన, ఆవిష్కరణ నూతన సాంస్కృతిక అంశాలను అదనంగా సృష్టించి, సమాజానికి కొత్త సమాచారాన్ని అందజేస్తాయి. ఈ విధంగా నవకల్పన, ఆవిష్కరణ, మార్పు, వినరణం అనే నాలుగు ప్రక్రియల సంస్కృతి సమాజం పరిణామానికి దోహదం చేస్తాయి.

### 7.3.3 సాంఘిక, సాంస్కృతిక ఎంపిక

సాంఘిక, సాంస్కృతిక, ఎంపిక ఒక సమాజం సంస్కృతిలో ప్రాధమికంగా మనుగడకు దోహదంచేసే ప్రక్రియ. ఈ ప్రక్రియలో రెండు భాగాలున్నాయి. సమాజం లోపల ప్రాధమికాంశాలు ఎంపిక మరియు సమాజాల ఎంపిక.

సమాజంలో ఎంపిక గుడ్డిగా, స్వయంప్రేరకంగా గాని, లేక హేతుబద్ధంగా యిష్టపూర్వంగా గాని జరగవచ్చు. అయితే యీ రెండవ రకం ఎంపికే తరచుగా జరుగుతుంది. ఒక సమాజంలో రెండు పరస్పర విరుద్ధ వర్గాలున్నాయనుకుందాం. ఒక వర్గంలో కడవల తయారీలో నేర్పరులైన కొందరు వ్యక్తులున్నారని భావిద్దాం.

B R A O U

రెండు వర్గాల ఘర్షణలో ఒక వర్గం మరొక దానిని నాశనం చేయవచ్చు. ఆ ఘర్షణలో పడవల తయారీలో నేర్పరులైన వ్యక్తులు మరణించవచ్చు. ఇటువంటి పరిస్థితులలో ఎవరు జీవించాలో, ఎవరు మరణించాలో అనే నిర్ణయం ఎవరూ చేయజాలరు. పడవల తయారీలో నేర్పరులు ఆ సంఘర్షణలో మరణిస్తే పడవల తయారీ విజ్ఞానాన్ని ఆ సమాజం కోల్పోతుంది. ఇటువంటి సందర్భంలో ఎంపిక ప్రక్రియ సమాజంలోని ప్రజల యిష్టాయిష్టాలతో సంబంధం లేకుండానే జరుగుతుంది. ఇది గుడ్డిగా జరిగే ఎంపిక.

సమాజాల ఎంపికలో అనేక సమాజాల భవిష్యత్తు యిమిడి వుంటుంది. ఒక సమాజం మరొక దానిని సైనిక శక్తితో నాశనం చేయడానికి ప్రయత్నించవచ్చు. దీనికి భిన్నంగా, ఒక సమాజం మరొక దానిని అహింసా పద్ధతుల ద్వారా అంతం చేయవచ్చు. ఉదాహరణకు, ఒక చిన్న ఆటవిక సమాజం మరొక పెద్ద, అభివృద్ధి చెందిన సమాజంతో సంపర్కాం పొందవచ్చు. దీని ఫలితంగా, అభివృద్ధి చెందిన పెద్ద సమాజం ఆ చిన్న ఆటవిక సమాజాన్ని తనలో అంతర్భాగం చేసుకొని దాని ప్రత్యేక మనుగడను అంతం చేయవచ్చు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

పరిణామం ప్రాథమిక ప్రక్రియలేమిటి?

..........................................................................................................................................................

..........................................................................................................................................................

..........................................................................................................................................................

..........................................................................................................................................................

## 7.4 సారాంశం

సాంఘిక సాంస్కృతిక అవిచ్ఛిన్నత, సాంఘిక, సాంస్కృతిక నూతనకల్పన, సాంఘిక, సాంస్కృతిక ఎంపిక ప్రక్రియల ద్వారానే సంస్కృతులు, సమాజాలు దిగువ స్థాయి నుండి ఉన్నత స్థాయికి, సామాన్యస్థితి నుండి సంక్లిష్ట స్థితికి, ఏకత్వదశనుండి అనేకత్వదశకు పరిణామం చెందుతాయి. కొన్ని మౌలిక సాంఘిక, సాంస్కృతిక అంశాలు కొనసాగడానికి, అనేక నూతన సాంస్కృతిక అంశాలు సృష్టించబడడానికి, మార్పులు చెందడానికి, సమ్మిళితం కావడానికి, ఒక సమాజంలో అనేక సాంఘిక, సాంస్కృతిక అంశాల ఎంపికకు, కొన్ని సాంస్కృతిక అంశాల అంతర్ధానానికి, మరికొన్నింటి పరిరక్షణకు, సమాజాల వైవిధ్యానికి చెందిన కొన్ని మౌలిక ధోరణుల సృష్టికి, సమాజాలలో, భిన్న తరాలలో సాంఘిక, సాంస్కృతిక అభివృద్ధులలో భేదాలను, సంస్కృతి, సమాజం పరిణామానికి ఈ ప్రక్రియలు దోహదం చేస్తాయి.

## 7.5 పదకోశం

ఆర్టిఫాక్ట్స్ (Artifacts) : మనుష్యుల నేర్పరితనము కళీ కేశలములచే నిర్మింపబడిన వస్తువు.

## 7.6 చదవ దగిన పుస్తకములు

1. Barnett, H. G (1953) Innovation : The Basis of Cultural Change, New York: Mc Graw Hill Book Company.

2. Gold Schmidt, W (1959) — Man's way : A preface to the understanding of Human Society, New York : Holt, Reinhart & Co

3. Herskovits, M. J. 1948 — Man & his Works : The Science of cultural Anthropology New York : Alfred A. Kropp

4. Herskovits, M. J. 1952 — 'Introduction' in Sol Tax (ed) Acculturation in the Americas, Chicago : University of Chicago Pr.

5. Holigmann, J. J. 1959 — The world of Man, New York, Harber & Row Brother

6. Knoeber, A. L. 1948 — Anthropology, New York : Harcourt & Brace

7. Herskovits, M. J. 1959 — Cultural Anthropology : An Abridged Revision of Man and His works. New Delhi. Oxford & IBH Publishers.

8. Penski, G 1870 — Human Societies : A Macro level introduction to Sociology, New York. Mc Graw Hill Book Comp.

9. Nanda, S. 1980 — Cultural Anthropology. New York, D. Van Nostrand Company.

10. Tylor, R. B. — Cultural Ways : A concise edition of Introduction cultural Anthropology. Third Edition.

## 7.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు వ్రాయుము.**

1. సంస్కృతి అను పదమును నిర్వచింపుము. సంస్కృతి అను మాటకు మానవ శాస్త్ర అర్థాలను తెలుపుము.
2. సంస్కృతి యొక్క వివిధ వర్ణనాత్మక, చారిత్రాత్మక నిర్వచనాలను తెలుపుము. వాటి మధ్య పోలికలను, తేడాలను వివరించుము.
3. "సంస్కృతి నేర్చుకొనేది, బోధింపబడేది, సాంఘికమైనది, సంతోషపరుచునది" చర్చింపుము.
4. సాంస్కృతిక ప్రక్రియ అంటే ఏమిటో వివరింపుము.
5. పరిణామం అనే మౌలిక ప్రక్రియను చర్చింపుము.

**II. ఈ కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబు రాయండి.**

1. మానవ శాస్త్రంలో సంస్కృతి ఏ విధంగా కీలక ప్రక్రియ అయిందో క్లుప్తంగా తెలుపుము.
2. సంస్కృతి యొక్క సంస్థాగతమైన, గతిశీల లక్షణాలను క్లుప్తంగా పరిశీలింపుము.
3. పరిణామం, విసరణం మధ్య తేడాలేవి.
4. పర సంస్కృతీకరణ అనగా నేమి ?

# ఖండం – IV

## సమాజం

భాగం : 8 : గిరిజన, పల్లీయ, నగర సమాజాల లక్షణాలు

భాగం : 9 : గిరిజన తెగకు, కులానికి మధ్య భేదాలు

భాగం : 10 : జాతి, సంస్కృతి

B R A O U

# భాగం – 8 : గిరిజన, పల్లీయ, నగర సమాజాల లక్షణాలు

విషయక్రమం


8.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

8.1 పరిచయం

8.2 గిరిజన సమాజం

8.2.1 వ్యాప్తి (occurance) ఉద్భవం

8.2.2 పుట్టు పూర్వోత్తరాలు (origins)

8.2.3 నిర్వచనం

8.2.4 లక్షణాలు (characteristics)

8.3 పల్లె సమాజం

8.3.1 వ్యాప్తి

8.3.2 పుట్టు పూర్వోత్తరాలు

8.3.3. నిర్వచనం

8.3.4 లక్షణాలు

8.4 నగర సమాజం

8.4.1 వ్యాప్తి

8.4.2 పుట్టు పూర్వోత్తరాలు

8.4.3 లక్షణాలు

8.5 గిరిజన పల్లె సమాజాలు – పోలికలు, భేదాలు

8.6 సారాంశం

8.7 పదకోశం

8.8 చదవ దగిన పుస్తకములు

8.9 నమూనా పరీక్ష ప్రశ్నలు


BRAOU

## 8.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

గిరిజన, పల్లీయ, నగర సమాజాలను పరిచయం చేయడం ఈ భాగం ముఖ్య లక్ష్యం.

ఈ భాగం చదివిన తరువాత మీరు

1. గిరిజన సమాజం అంటే ఏమిటో వర్ణించగలరు. ప్రపంచంలో గిరిజన సమాజాలు ఎక్కడెక్కడ వ్యాపించి యున్నాయి, వాటి లక్షణాలేమిటో వ్రాయగలరు.
2. పల్లె సమాజాలను వివరించి వాటి లక్షణాలను వివరించగలరు.
3. నగర సమాజాల లక్షణాలను వివరించగలరు.

## 8.1 పరిచయం

ఇతకు ముందు భాగాలలో మనము సంస్కృతి, సాంస్కృతిక ప్రక్రియలను గురించి తెలుసుకున్నాము. ఈ భాగంలో గిరిజన సమాజము, పల్లె సమాజము, నగర సమాజాల వ్యాప్తి, పుట్టు పూర్వోత్తరాలు, నిర్వచనము, లక్షణాల గురించి తెలుసుకుందాము.

## 8.2 గిరిజన సమాజం (Tribal Society)

### 8.2.1 విస్తరణ

గిరిజన సమాజాలు ప్రపంచంలో అనేక ప్రదేశాలలో ఉన్నాయి. ఆసియాలోని అనేక ప్రాంతాలలోనూ, ఆఫ్రికాలో చాలా ప్రదేశాలలోనూ, ఐరోపాలో అక్కడక్కడా ఉత్తర దక్షిణ అమెరికాలోని అనేక ప్రాంతాలలోనూ, ఆస్ట్రేలియాలోని పలుప్రాంతాలలోనూ, మలేషియాలో దాదాపు అన్ని ప్రాంతాలలోనూ, అదే విధంగా మైక్రోనిషియా, పాలినిషియాలోని చాలా ప్రాంతాలలోనూ గిరిజన సమాజాలు వ్యాప్తి చెంది ఉన్నాయి.

### 8.2.2 పుట్టు పూర్వోత్తరాలు

ప్రపంచంలో అన్ని సమాజాలకన్నా ఉనికి విషయంలో గిరిజన సమాజాలు (Tribal Societies) విశిష్టమైన స్థానాన్ని పొంది ఉన్నాయి. మానవ సమాజ చరిత్రను తీసుకుంటే ఈ భూమండలంపైన మానవుడు పుట్టినప్పటినుండి నేటివరకూ కూడా గిరిజన సమాజాలు ప్రపంచ వ్యాప్తంగా ఉంటూనే ఉన్నాయి. గిరిజన సమాజాల ఉనికిని గురించి మానవ శాస్త్రవేత్తలలో అనేక భిన్నాభిప్రాయాలు ఏర్పడ్డాయి. L. M. మోర్గన్ (L.M. Morgan) వంటి మానవ శాస్త్రవేత్తల ఉద్దేశం ప్రకారం నేటి ఆధునిక ప్రపంచంలో ఉన్న అనేక గిరిజన సమాజాలలో చరిత్ర పూర్వయుగానికి (Pre-Historic) చెందిన సమాజాలలో ఉండే అనేక లక్షణాలు గోచరిస్తాయి. అయితే ఫ్రాంజ్ బోయజ్ (Franz Boas) వంటి కొందరు మానవ శాస్త్రవేత్తల ఉద్దేశం ప్రకారం నేటి ఆధునిక కాలంలో ఉన్న గిరిజన సమాజాలు, నగర సమాజాల వలెనే పరిణామ ప్రక్రియ (Evolutionary Process) ద్వారా ఏర్పడినవి. అనేక మంది పురాతత్వ శాస్త్రవేత్తల, మానవవేత్తల ఉద్దేశం ప్రకారం నేటి ఆధునిక కాలంలో ఉన్న వేటాడడం, ఆహార సేకరణచేసే గిరిజన తెగలవారు చరిత్ర పూర్వయుగం నాటి గిరిజన తెగల వారిని పోలి ఉన్నారనీ, చేపలు పట్టడం, తోటలు పెంచడం, పశుపోషణ, వ్యవసాయం మొదలగు వృత్తుల్ని చేసే ఆదిమ సమాజాలు సాంస్కృతంగా అభివృద్ధి చెందిన సమాజాలుగా పరిణామం చెంది ఉన్నాయనీ భావించడం జరిగింది.

BRAOU

### మీ అవగాహనను పరీక్షించుకోండి

గిరిజన సమాజాలు ఏ ప్రదేశాలలో ఉన్నాయో రాయండి.

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

### 8.2.3 నిర్వచనం

ఒకే రకమైన సంస్కృతిని, బంధుత్వ సంబంధాన్ని కలిగి ఉన్న చిన్న ప్రజా సముదాయాన్ని ఆదిమ సమాజం అని మోర్గన్ నిర్వచించాడు. L. M. మోర్గన్ ఉద్దేశం ప్రకారం ఆదిమ సమాజంలో రాజకీయ వ్యవస్థాపన ఉండదు; అందువల్ల అది రాజకీయ వ్యవస్థ కానేరదు. నేటి ఆధునిక కాలానికి చెందిన రాడ్క్లిఫ్ బ్రౌన్ (Radcliff - Brown), జార్జి పీటర్ ముర్డక్ (George Peter Murdock) వంటి అనేక మంది మానవ శాస్త్రవేత్తలు ఒకే భౌగోళిక ప్రదేశంలో నివసిస్తూ, ఒకే పేరూ ఒకే రకమైన సంస్కృతీ, ఒకే రకమైన భాషా, ఒకే పరిశ్రమ సాంప్రదాయం మొదలగు వాటిని కల్గి ఉండి, కొన్ని సందర్భాలలో ఒకే నాయకుని కలిగి ఉండే సమాజాన్ని గిరిజన సమాజం అని నిర్వచించారు.

19వ శతాబ్దానికి చెందిన మానవ శాస్త్రవేత్తల వలెనే నేటి ఆధునిక కాలానికి చెందిన అనేక మంది మానవ సమాజం అక్షరాస్యతలేని సమాజం (Primitive Society) అతి చిన్న సమాజంగానూ నిర్వచించారు. ఇలా ఎన్నో కాలాలకు చెందిన ఎందరో మానవ శాస్త్రవేత్తలు గిరిజన సమాజాన్ని నిర్వచించారు. అయితే వారి నిర్వచనాన్నీ ఏకాభిప్రాయాన్ని సూచించలేకపోయాయి. ఆధునిక మానవ శాస్త్ర వేత్తల నిర్వచన ప్రకారం గిరిజన సమాజం అనేది సాంస్కృతిక పరమైన ఏకరూపతను కలిగి ఉండి, లిపిలేని భాషను మాట్లాడుతూ ఉండి, వివిధ సాంఘిక విభాగాల్ని కలిగి ఉండి, స్వయంపాలితమైన రాజకీయ వ్యవస్థను కలిగి ఉండి, సామాజిక విలువలూ, ప్రపంచ దృక్పథం వంటి విషయాలలో ఏకైక్యతా, సారూప్యతను కలిగి ఉండే చిన్న మానవ సముదాయమే గిరిజన సమాజం. ఇదే విధంగా మనం ఎన్నో నిర్వచనాల్ని చూడవచ్చు. అయితే ఈ నిర్వచనాల ద్వారా ఆదిమ సమాజాల యొక్క స్వరూప స్వభావాల్ని మనం సంపూర్ణంగా అర్థం చేసుకోలేము. ఈ ప్రపంచంలో ఉండే అనేకమైన గిరిజన సమాజాలు కానటువంటి ఇతర సమాజాలతో గిరిజన సమాజాల్ని పోల్చి చూసినపుడే వాటి స్వరూప స్వభావాల్ని మనం అర్థం చేసుకోగలుగుతాము.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

గిరిజన సమాజాన్ని నిర్వచించండి.

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

### 8.2.4 గిరిజన సమాజ లక్షణాలు

గిరిజన సమాజానికి అనేక లక్షణాలున్నాయి. ఆ లక్షణాల్ని ఐదు శీర్షికల కింద చెప్పవచ్చు. ఈ ఐదు రకాలైన లక్షణాల్ని ప్రపంచంలోని దాదాపు అన్ని గిరిజన సమాజాలూ సర్వసాధారణంగా కలిగి ఉంటాయి. వాటిని గురించి తెలుసుకుందాం.

I. ఈ ప్రపంచంలో ఉన్న ఏ ఇతర సమాజాలకన్నా గిరిజన సమాజాలకు సుదీర్ఘమైన చరిత్ర ఉంటుంది. ఇంత సుదీర్ఘమైన చరిత్ర వీటికి ఎందుకు ఉంటుందంటే ఈ గిరిజన సమాజాలు ప్రపంచంలోని తదితరమైన అన్ని సమాజాలకన్నా చాలా పూర్వకాలంలో పుట్టి ఉండడమే దానికి కారణం.

II. ప్రపంచంలో ఉన్న అన్ని రకాలైన గిరిజన సమాజాల్ని పరిశీలిస్తే మనకు ఒక విషయం అర్థమవుతుంది. అది ఏమిటంటే ఈ అన్ని గిరిజన సమాజాల సంస్కృతి - వైవిధ్యాన్నికల్గి ఉంటుంది. అంటే ఒక గిరిజన సమాజ సంస్కృతి మరొక గిరిజన సమాజ సంస్కృతికి భిన్నంగా ఉంటుంది. కొన్ని గిరిజన సమాజాలు ఆహార సేకరణ, వేటాడడం అనే దశలో ఉండగా మరికొన్ని గిరిజన సమాజాలు తోటలు పెంపకం దశలోనూ, మరికొన్ని గిరిజన సమాజాలు పశుపోషణా సాంస్కృతిక దశలోనూ మరికొన్ని గిరిజన సమాజాలు వ్యవసాయిక సాంస్కృతి దశలోనూ ఉంటాయి. ఉదాహరణకు ఆఫ్రికాలోని బుష్‌మెన్, భారత దేశంలోని అండమాను ద్వీపవాసులూ ఆహార సేకరణ, వేటాడడం మొదలగు సాంస్కృతిక దశలో ఉండగా రష్యాలోని చుక్‌చీ మొదలగు సమాజాలు తోటల పెంపకం దశలో ఉంటాయి. ఈ విధంగా మనం పరిశీలిస్తే వివిధ గిరిజన సమాజాలు సాంస్కృతిక భిన్నత్వాన్ని కలిగి ఉంటాయని మనం సులభంగా అర్థం చేసుకోగలుగుతాం.

III. గిరిజన సమాజం అనేది ఏకరూపతను కలిగి ఉంటుంది. గిరిజన సమాజ ప్రజలలో తన్ని జీవిత విధానాలలోనూ ఈ ఏకరూపత మనకు గోచరిస్తుంది. సాంకేతిక - ఆర్థికమైన ఏకరూపతా గిరిజన సమాజాలలో

B R A O U

ఉంటుంది. అందువల్ల సూక్ష్మమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని వారు కలిగి ఉంటారు. ఆర్థిక కార్యకలాపాలు కూడా స్వల్పంగానే ఉంటాయి. దానికి తోడు వారు వినిమయం చేసే వస్తువులుకూడా చాలా తక్కువే. పెద్ద పెద్ద సమాజాల ఆర్థిక నియంత్రణకు చాలా దూరంగా ఉండడం, అంటే వారి అదుపులో లేకుండా ఆర్థిక పరమైన స్వేచ్ఛను కలిగి ఉండడం పరిసరాలపై ప్రత్యక్షంగా ఆధారపడి ఉండడం అనేవి గిరిజన సమాజాల ఆర్థిక ఏకరూపతను సూచిస్తాయి. గిరిజన సమాజాలలో ఏకరూపత అనేది సామాజిక వ్యవస్థాపనకు కూడా సంబంధించి ఉంటుంది. గిరిజన సమాజాలలోని సామాజిక వ్యవస్థాపన అనేది సర్వసాధారణంగా బంధుత్వ వ్యవస్థకు సంబంధించి ఉంటుంది. గిరిజన సమాజాలలో సామాజిక పరస్పర చర్య (Interaction) వివిధ రకాలైన కార్యకలాపాలూ అనేవి ముఖ్యంగా కుటుంబం, వంశం, గోత్రం మొదలైన బంధుత్వ వ్యవస్థలపై ఆధారపడి ఉంటుంది.

IV. గిరిజన సమాజం అనేది స్వయం ప్రతిపత్తిని కలిగిన రాజకీయ వ్యవస్థాపనను కలిగి ఉంటుంది. ఇది అతిశక్తివంతంగా ఉంటుంది. గిరిజన సమాజాలలోని సామాజిక, రాజకీయ వ్యవస్థాపన అనేది ఆచారంపైనా, సమాజంలో ఉన్న శక్తివంతులూ, పలుకుబడికలవారూ అయిన వ్యక్తులపైనా పూర్తిగా ఆధారపడి ఉంటుంది. ఏ గిరిజన సమాజమూ గిరిజనేతర సమాజాల (Non-Tribal Societies) యొక్క ఆధీనంలో ఉండవు. అవి స్వతంత్రంగా ఉంటాయి.

V. గిరిజన సమాజం సర్వసాధారణంగా ఒక భౌగోళిక ప్రదేశంలో స్థిరపడి ఉంటాయి. వాటికి ఒక పేరుంటుంది. ఒకే భాషలో మాట్లాడడం, ఒకే సంస్కృతిని పంచుకోవడం, అంతర్వివాహ పద్ధతిని అనుసరించడం, వాటి సభ్యులు పరస్పర సమైక్యతా భావాన్ని కలిగి ఉండడం జరుగుతుంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

గిరిజన సమాజ లక్షణాలేవిటో పేర్కొనండి.

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

BRAOU

## 8.3 పల్లె సమాజం (Peasant Society)

### 8.3.1 విస్తరణ

పల్లె సమాజాలు ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలోనూ విస్తరించి ఉన్నాయి. ఆసియా, పసిఫిక్ దీవులు, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలోనూ, పారిశ్రామిక రంగంలో ఎనలేని అభివృద్ధిని సాధించిన ఐరోపా దేశాలైన ఇంగ్లండ్, ఫ్రాన్సు, జర్మనీలలోనూ విస్తారంగా పారిశ్రామికాభివృద్ధిని సాధిస్తున్న పోలెండు వంటి దేశాలలోను పల్లె సమాజాలు విస్తరించి ఉన్నాయి. చరిత్రను పరిశీలించి చూస్తే పల్లె సమాజాలు, రాజ్యాలకూ, సామ్రాజ్యాలకూ వేలాది సంవత్సరాలుగా వెన్నుముకలుగా ఉంటూ వచ్చాయి. మానవ జాతిలోని అధిక సంఖ్య పల్లెలలోనే నివసిస్తున్నది. జార్జి ఫోస్టర్ (George Foster) అభిప్రాయం ప్రకారం ఈ భూమండలంపైన మానవ జాతి ఉద్భవించినప్పటి నుండి మొత్తం ప్రజా బాహుళ్యంలోని సగానికిపైగా పల్లె సమాజాలలోనే నివసించారు.

### 8.3.2 పుట్టుపూర్వోత్తరాలు

పల్లె సమాజాలు అతి ప్రాచీన కాలంలోనే ఉద్భవించాయి. పూర్వకాలంలో నగరాలు లేవు. అయితే కొంతకాలానికి నగర రాజ్యాలూ, అటు పిదప నగరాలూ ఉద్భవించాయి. వివిధ దేశాలూ, రాజ్యాలూ, సామ్రాజ్యాలూ, నాగరికతలూ చాలా విశాలమైన భౌగోళిక ప్రదేశాల్ని ఆక్రమించుకోవడం మొదలవ్వడంవల్ల అవి వ్యవసాయ సమాజాల్ని ప్రభావితం చేయడం, వాటిని అదుపులోకి తీసుకోవడం కూడా ప్రారంభమయింది. రాజకీయ పరమూ, వాణిజ్యపరమూ అయిన విషయాలలో ఈ పెద్ద పెద్ద సామ్రాజ్యాలూ, రాజ్యాలూ, దేశాలూ, నాగరికతలూ పల్లె సమాజాలను ప్రభావితం చేయడం, అదుపు చేయడం ప్రారంభమయినప్పటికీ పల్లె వాసులు నగరాలకు వలస పోకుండానే నగరాలతో సంబంధాల్ని పెట్టుకోవడం మాత్రమే జరుగుతూ ఉండేది. పల్లె వాసులు వినియోగించుకోగా ఏర్పడిన మిగులు (Surplus) ఆహార ధాన్యాలూ పనిముట్లూ నగరాలలోనూ పట్టణాలలోనూ ఉన్న విపణి (Market) వీధులకు ప్రవేశించడం మొదలు పెట్టాయి. పన్నుల రూపంలోనూ లేక మార్కెట్టులో వ్యాపార వస్తువులుగానూ ఇవి నగరాలకూ, పట్టణాలకూ ప్రవేశించడం మొదలయింది. ఇవి రాజ్యాలయొక్క, సామ్రాజ్యాల యొక్క ఆర్థిక వ్యవస్థలలో ముఖ్యమైన అంశాలుగా ఏర్పడ్డాయి. రాను రాను పల్లె సమాజాలు నగరాలలోనూ, పట్టణాలలోనూ నివసించే మేధావివర్గాలతో సంబంధాలు ఏర్పరచుకోవడం ద్వారా పరస్పరం ప్రభావితమయినాయి. ఈ విధంగా నగరాలలోనూ, పట్టణాలలోనూ సంబంధాలు ఏర్పడినప్పటికీ పల్లె సమాజాల యొక్క స్వంత సంస్కృతి మాత్రం మరుగునపడక ఈ నాటికీ సజీవంగా కొనసాగుతోంది.

---

## మీ అవగాహనను పరీక్షించుకోండి

---

పల్లె సమాజాలు విస్తరించి ఉన్న దేశాలను పేర్కొనండి.

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

### 8.3.3 నిర్వచనం

అనేక మంది మానవ శాస్త్రవేత్తలు పల్లె సమాజాల్ని అనేక రీతులగా నిర్వచించారు. పల్లె సమాజాన్ని నిర్వచించిన మొదటి మానవ శాస్త్రవేత్త A. L. క్రోబర్ (A. L. Kroeber). క్రోబర్ పల్లె సమాజాన్ని ఒక "సమభాగం" (Part-society) అనీ, లేక సాంకేతిక పరంగానూ, ఆర్థిక పరంగానూ, రాజకీయ పరంగానూ, పరిపాలనా పరంగానూ, మత పరంగానూ, నైతిక పరంగానూ ఒక పెద్ద సమాజంపై కొంతవరకూ ఆధారపడి ఉండే సమాజాన్ని పల్లె సమాజం అని క్రోబర్ నిర్వచించాడు. ఒక దేశం, లేక రాజ్యం అనేది ఒక పెద్ద సమాజం అని క్రోబర్ వివరించాడు. ఈ పెద్ద సమాజం యొక్క ఆధీనంలో పల్లె సమాజాలుంటాయి. ఈ పల్లె సమాజాలు గ్రామీణ సముదాయాల్ని కలిగి ఉంటాయి. అయితే ఇవి స్వతంత్ర ప్రతిపత్తిని మాత్రం కలిగి ఉండవు. ఒక నిర్ణీతమైన భౌగోళిక ప్రదేశంలో ఇవి విస్తరించి ఉంటూ ఒక పెద్ద సమాజం చేత పరిపాలింపబడుతూ ఉంటాయి.

జార్జి ఫోస్టర్ (George Foster) పల్లె సమాజాన్ని "అర్థ సమాజం" (Half Society) అని నిర్వచించాడు. ఇతని ఉద్దేశం ప్రకారం ఒక దేశం వంటి పెద్ద సమాజంలో రెండు భాగాలుంటాయి. ఒక భాగంలో వ్యవసాయ



BRAOU

గడపడానికి అలవాటుపడి ఉన్నారు. ఈ పాత పద్ధతుల్ని విడనాడమని పల్లె వాసులకు నచ్చచెప్పడం అనేది చాలా కష్టమైన విషయం.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

పల్లె సమాజాల లక్షణాలను పేర్కొనండి.

............................................................................................................................................

............................................................................................................................................

............................................................................................................................................

............................................................................................................................................

## 8.4 నగర సమాజం (Urban Society)

### 8.4.1 విస్తరణ

మానవ సమాజ చరిత్రలోనూ, మానవజాతి చరిత్రలోనూ నగర సమాజాలు ఉద్భవించడం ఒక అపూర్వ సంఘటన అని చెప్పవచ్చు. నగరాలు మొట్ట మొదట క్రీస్తు పూర్వం 4000 సంవత్సరాలనాడు మెసపు టోమియాలో ఉద్భవించాయి. తరవాత టైగ్రిస్, సింధు, నైలునదులు ప్రవహించిన మైదాన ప్రాంతాలలో ఈ నగరాలు ఉద్భవించాయి. ఇదే విధంగా ప్రాచీనకాలంలో కొన్ని ప్రాంతాలలో నగరాలు ఉద్భవించాయి. 18వ శతాబ్ది ఉత్తర భాగంలో ఏర్పడ్డ పారిశ్రామిక విప్లవం తరవాత నగరాల సంఖ్య అభివృద్ధి కావడం మొదలయింది. ప్రాచీనకాలంలో ఉద్భవించిన అనేక నగరాల్ని విస్తరింపచేశారు. దీనితోపాటు అసంఖ్యాకమైన కొత్త కొత్త నగరాలు పారిశ్రామిక విప్లవానంతరం ఏర్పడ్డాయి. ఈ కొత్త నగరాలు ముఖ్యంగా 1770-1850 సంవత్సరాల మధ్య కాలంలో ఏర్పడ్డాయి. ఈనాడు ప్రపంచంలో నగరాలు అనేక ప్రాంతాలలో ఏర్పడ్డాయి. థాయిలాండ్, పాకిస్తాన్, భారతదేశాలలో నగరాలు తక్కువగా ఉన్నాయి. ఈ దేశాల జనాభాలో సుమారు 10 శాతం మాత్రమే నగరాలలో నివసిస్తున్నారు. పారిశ్రామికంగా విస్తృతమైన అభివృద్ధి చెందిన అమెరికా సంయుక్త రాష్ట్రాలూ, యునైటెడ్ కింగ్‌డమ్, కెనడా, అర్జెంటీనియా, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, పోలెండ్ మొదలగు దేశాలలో నగరాల సంఖ్య చాలా యెక్కువ. ఈ దేశాలలోని జనాభాలో సుమారు 70 శాతం నగరాలలో నివసిస్తున్నారు.

### 8.4.2 పుట్టుపూర్వోత్తరాలు

చారిత్రకంగా చూస్తే నగరాలపుట్టుక అనేది నగర రాజ్యాలు (City States) జాతిరాజ్యాల (Nation States) పుట్టుకతో ముడిపడి ఉంది. ప్రపంచంలోని మొదటి నగరాలు సుమారు 6 వేల సంవత్సరాలనాడు ఉద్భవించాయి. ప్రాచీన నగరాలు రాజకీయ శక్తులకూ, ప్రభుత్వానికి కేంద్రాలుగా ఉండేవి. చాలా నగరాలు మతపరమూ, ఆర్థికపరమూ అయిన కేంద్రాలుగా పనిచేసేవి. ధనవంతులూ శక్తి వంతులూ నగరాలలో నివసిస్తూ విశిష్టమైన నగర జీవన విధానాన్ని రూపొందించడం మొదలు పెట్టారు.

అయితే నగర సముదాయాలు పల్లె వాసులపై పరాన్నభుక్కులు (Parasites)గా ఆర్థికంగా ఆధారపడి జీవిస్తూ ఉండేవారు. పల్లెలలోని రైతులూ, శ్రామికులూ ఉత్పత్తి చేసిన మిగులు పదార్థాలపై ఆధారపడి నగరవాసులు జీవిస్తూ ఉండేవారు. వ్యవసాయ ఉత్పత్తులలోని మిగులు పదార్థాలూ, పన్నులూ నగరాలలోని పాలక వర్గాల పోషణకు తోడ్పడుతూ ఉండేవి.

ప్రాచీన కాలంలో ఏర్పడ్డ ఈ నగరాలు పారిశ్రామిక విప్లవం సంభవించే వరకూ పెద్ద మార్పులేకుండానే కొనసాగాయి. అయితే పారిశ్రామిక విప్లవం తరవాత నగరాలలో కూడా విప్లవాత్మకమైన మార్పులేర్పడ్డాయి. వ్యవసాయరంగంలో సాధించిన సాంకేతికాభివృద్ధి వల్ల కొద్ది పాటి వ్యక్తుల సహాయంతోటే ఎక్కువగా ఉత్పత్తి చేయడం సాధ్యపడింది. సాంకేతిక రంగంలో సాధించిన అభివృద్ధివల్ల ప్రజా ప్రసార సాధనాలూ, ప్రయాణ సౌకర్యాలు ఎంతగానో అభివృద్ధి చెందినాయి. ప్రజల ఆరోగ్య ప్రమాణాలు కూడా గణనీయంగా పెరగడం మొదలయింది. పల్లెల నుండి పట్టణాలకూ, పారిశ్రామిక వాడలకూ ప్రజలు వలస పోవడం బాగా పెరగడం మొదలయింది. స్వల్పకాలంలోనే ప్రజల వృత్తులలోనూ, జీవన విధానాలలోనూ ముందెన్నడూ లేనంత మార్పు లేర్పడ్డాయి. ఆఫ్రికా, ఆశియా ఖండాలలోని అనేక ప్రాంతాలలో నగరాలు ఏర్పడడం మొదలయింది. రాజకీయ, పారిశ్రామిక, వ్యాపారపరమైన ప్రయోజనాలను నెరవేర్చుకోవడం కోసం తూర్పు, పడమర దేశాల మధ్య ఏర్పడుతున్న సంబంధాల ఫలితంగా ఆఫ్రికా, ఆసియాలలోని అనేక ప్రాంతాలలో నగరాలు ఉద్భవిస్తున్నాయి. పరిశ్రమలు శీఘ్రగతిని నెలకొల్పబడుతున్నాయి.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

1. నగరాల సంఖ్య ఏదేశాలలో యెక్కువగా ఉన్నదో రాయండి.

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

2. పారిశ్రామిక విప్లవం నగరాలలో తెచ్చిన మార్పు లేమిటో రాయండి.

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

**8.4.3 లక్షణాలు**

నగర సమాజాలకు కొన్ని ముఖ్యమైన లక్షణాలున్నాయి. వాటిని గురించి ఈ కింద పరిశీలిద్దాం.

I. నగర సమాజాలకు కూడా పల్లె సమాజాలతో సమాంతరమైన చరిత్ర ఉంది. పల్లె సమాజాలు, నగర సమాజాలూ కవలపిల్లల వంటివి. అవి ఒక దానివెంట మరొకటి ఉద్భవించాయి.

II. నగర సమాజం బహు రూపతను కలిగి ఉంటుంది. నగరాలలో చాలా ఎక్కువ మంది ప్రజలు నివసిస్తూ ఉంటారు. నగరాలలో పల్లెలకూ, ఇతర నగరాలకూ, చివరకు ఇతరదేశాలకూ సంబంధించిన ప్రజలు నివసిస్తూ ఉంటారు. వివిధరకాలైన ప్రజానీకానికి నగరాలు వివిధరకాలైన ఆర్థిక, సామాజిక పరమైన ఎన్నో అవకాశాల్ని కల్పిస్తూ ఉంటాయి. వివిధ రకాలైన ఉప సంస్కృతులూ (Sub-Cultures) విస్తృతమైన శ్రమ విభజనా, ఆదాయాలలో ఎంతో వ్యత్యాసాలుండడం, అధికారాలూ, పలుకుబడి మొదలైన అనేక అంశాలు నగర సమాజంలో బహురూపత ఏర్పడడానికి కారణమవుతున్నాయి.

III. నగర సమాజంలో తరచు అనేక రకాలైన ప్రయాణాలు జరగడం, అనేక రకాలైన భావ ప్రసారాలు జరగడం సంభవిస్తూ ఉంటాయి. ఈ ప్రయాణాలూ, భావప్రసారాలూ నగరాలలో అంతర్గతంగా జరగడమే కాకుండా ఆ నగరాలుండే దేశంలోని వివిధ ప్రదేశాలకూ కూడా జరుగుతూ ఉంటాయి. ఈ ప్రయాణాలూ, భావప్రసారాలూ అనేక లక్ష్యాలవల్లా అనేక విధుల్ని నెరవేర్చడం వల్లా అనేక రకాలుగా ఉంటాయి. అంతే కాకుండా సాంకేతిక అభివృద్ధి, భిన్నత్వం అనేవి కూడా ఈ సందర్శనలూ, భావప్రసారాలూ వివిధ రకాలుగా రూపొందడానికి హేతువులవుతున్నాయి.

IV. నగర సమాజంలో ఉండే సామాజిక వ్యవస్థలో వ్యక్తిగత సంబంధాలు చాలా తక్కువగా ఉంటాయి. ఇవి వ్యక్తిగత సంబంధాలుకావు. నగరాలలో ఉండే అధిక జనాభా, వారి వారి వివిధ రకాలైన లక్ష్యాలూ, ప్రజలలో భిన్నత్వాలు మొదలైన అంశాలు సామాజిక సంబంధాల్ని తప్పక ప్రభావితంచేస్తే ఉంటాయి. నగరాలలో నివసించేవారు ప్రతిరోజూ ఎంతోమంది కొత్త కొత్త వారిని చూస్తూ ఉంటారు. ఈ కొత్త వారికి నగరవాసులకూ ఎటువంటి సంబంధ బాంధవ్యాలూ ఉండక పోవచ్చు. నగరంలోని ఒక వ్యక్తికి భౌతికంగా అనేక మందితో సంబంధం ఉండవచ్చు. అయితే ఏదోకొద్ది మందితో మాత్రమే సామాజిక సంబంధాలు ఉంటాయి.

V. నగర సమాజాలలో ఉండే ఆర్థిక వ్యవస్థ "జటిలమైన శ్రమవిభజన" (Complex Division of Labour)నూ, వ్యాపార నిమిత్తం చేసే ఉత్పత్తినీ కలిగి ఉంటుంది. నగరాలలో "పని" అనేది అనేక వేలరకాలైన ప్రత్యేక నైపుణ్యాలు కల్గిన వృత్తులుగా విభజింపబడి ఉంటుంది. నగరాలలో ఉండే ప్రధాన వృత్తులు పారిశ్రామిక రంగానికి చెంది ఉంటాయి. నగరాలలో ఉత్పత్తిచేసే అసంఖ్యాకమైన వస్తువులు వ్యాపార నిమిత్తం ఉత్పత్తి చేయబడతాయి. నగరాలలో ఆర్థిక రంగంలో పోటీ అత్యధికంగా ఉంటుంది.

VI. నగర ప్రజల ఆర్థిక ప్రవర్తన ద్వంద్వ విధంగా ఉంటుంది. నగర ప్రజలలో అధిక భాగం పొదుపు చేయడం, ఖర్చు చేయడం అనే ద్వంద్వ వైఖరుల్ని కలిగి ఉంటాయి. ఇలాటి ద్వంద్వ వైఖరి ఉండడానికి కారణం ఏమిటంటే నగరాలలో డబ్బు సంపాదించడానికి ఎన్నో మార్గాలున్నాయి; దానికితోడు వినిమయంచేసే వస్తువుల్ని కొనడానికి కూడా ఎన్నో మార్గాలూ, ఎన్నో అవసరాలూ ఉంటాయి.

VII. నగర సమాజం పల్లె సమాజంతో సంబంధాన్ని కలిగి ఉంటుంది. రేడియో, సినిమా; టెలివిజన్ వంటి ప్రసార సాధనల వలన, ప్రయాణ సౌకర్యాలు అభివృద్ధికావడం వలన, హాటళాలలూ మొదలగు అనేక అంశాల వలన నగర జీవన విధానాలూ, విలువలూ, అభిరుచులూ పల్లె సమాజాలకు వ్యాపిస్తున్నాయి. నగరాలలో అనేక ఆలోచనా విధానాలు పల్లె సమాజాల్ని ప్రభావితం చేయడం, వాటివల్ల ప్రభావితం కావడం కూడా జరుగుతోంది. పల్లెసీమలలోని ప్రజల ఆర్థిక సంక్షేమం అనేది నగరాలలోనూ, రాష్ట్ర మరియు దేశ రాజధానుల లోనూ తీసుకునే నిర్ణయాలపైన ఆధారపడి ఉంటుంది. పల్లెలూ, చిన్న చిన్న పట్టణాలూ నానాటికీ పెరుగుతున్న నగరాలయొక్క ఆధిపత్యం నుండి తప్పించుకోలేవు. అయితే దేశం యొక్క యావత్ శక్తి పల్లె ప్రజల పైనే ఆధారపడి ఉంటుందన్న భావం పల్లె జీవితం మంచిదన్న ఉద్దేశం మాత్రం ప్రజల హృదయాలలో నిలిచిపోతాయి.

VII. నగర సమాజాలు మార్పును ఆహ్వానిస్తాయి. గ్రామాలకన్నా నగరాలు మార్పు చెందే స్వభావాన్ని చాలా ఎక్కువగా కలిగి ఉంటాయి. అనేక నూతన విషయాలు ఎక్కువగా నగరాలలోనే కనుగొనబడుతూ ఉండడంవల్ల నగరాలూ శీఘ్ర గతిని మార్పు చెందుతూ ఉంటాయి. పల్లెల కన్నా నగరాలు విస్తృతమైన గతిశీలతను కలిగి ఉంటాయి. దీనివల్ల కూడా నగరాలలో మార్పులు ఎక్కువగా ఏర్పడుతూ ఉంటాయి. నగరాలలోనూ పారిశ్రామిక వాడలలోనూ, మురికివాడలు అసహ్యకరమైన వాతావరణాన్ని సృష్టిస్తూ ఉంటాయి. ఈ నగరాలలోనూ, పారిశ్రామిక వాడలలోనూ పరిశుభ్రమైన గాలీ, వెలుతురూ ఉండదు, వాతావరణ కాలుష్యం ఎక్కువ. అయితే నగరాలూ, పట్టణాలూ సాంప్రదాయ బద్ధంగా వస్తున్న పీడన నుండి విముక్తి పొందే అనేక అవకాశాల్ని కల్పించి మార్పుకు ఎంతగానో తోడ్పడతాయి.

BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి

నగరాల ముఖ్య లక్షణాలను పేర్కొనండి.

......................................................................................................................

......................................................................................................................

......................................................................................................................

## 8.5 గిరిజన, పల్లీయ సమాజాలు - సారూప్యాలు, భేదాలు

(i) గిరిజన సమాజాలు పల్లీయ సమాజాలకన్నా బహు పురాతనమైనవి. రాజ్యము, దేశము, నాగరికత ఉద్భవానికి ముందు పల్లీయ సమాజాలు లేవు.

(ii) గిరిజన సమాజాలలో వివిధ రకాలయిన జీవనాధారాలు ఉంటాయి. ఆహార సముపార్జన, వేట, చేపల వేట, తోట సేద్యము, పశుపోషణ మరియు వ్యవసాయం. కాని పల్లీయ సమాజాల్లో జీవనాధారం ముఖ్యంగా వ్యవసాయం మీద ఆధారపడి ఉంటుంది.

(iii) గిరిజన సమాజాలు, పల్లీయ సమాజాలు రెండూ కూడా సాధారణ సాంకేతిక సామాగ్రిపై ఆధారపడి, జీవనాధార చర్యలకు ఎక్కువ ప్రాముఖ్యత నిచ్చి, పరిమితమైన వినిమయ సంపత్తి కలిగి, పరిసర వాతావరణ మరియు, చెట్ల చీడ, పీడలలో ప్రత్యక్షంగా సంబంధము కలిగి ఉంటారు.

(iv) సర్వ సాధారణంగా గిరిజన సమాజాలు కొద్ది పాటి వస్తు సామాగ్రిని కలిగి ఉంటాయి. ఏమైనప్పటికీ, గిరిజన సమాజాలు ఇటీవలి కాలం వరకూ చాలావరకు స్వయం పోషకమైనవిగానే ఉన్నవి.

రాజకీయ పరంగా వలస సామ్రాజ్యాధికారము వచ్చేవరకూ ఇవి స్వయం ప్రతిపత్తి గలిగి ఉన్నవి. గిరిజన సమాజాలు స్వయం పాలనాధికారము కలిగి, రాజకీయ సమస్యలను వారి సమూహమునందే పరిష్కరించు కుంటూ, పరాధికరమంటే ప్రతికూలత కలిగి ఎవరిమీద ఆధారపడకుండా ఉంటారు. ఆర్థికపరంగా వీరు మార్కెట్ వ్యవస్థాపనలో పాలు పంచుకోకుండా, అదుపులో నుంచు కోకుండా, వారి పరిమిత వనరులను ఉన్నత అధికార వర్గములతో సరిపోల్చుకోరు.

గిరిజన సమాజాలకు వ్యతిరేకంగా ప్రస్తుత పల్లీయ సమాజాలు, దేశంలోని నగర సమాజంలో ఉండే స్థానిక, ఉన్నత వర్గాలు సంపద, అధికార ఏకస్వామ్యాధి పత్యం కలిగి ఉన్నచోట ఉంటాయి. తదనుగుణంగా స్వయం పాలనాధికారమనే భావన, జీవన నిర్ధాయకాలు పూర్తిగా విరుద్ధమైనవి. ఈ పరిస్థితులు గ్రామీణ పేదరికమును మరింత పెంచాయి. అందువలన నిశ్చయుగా పల్లీయ సమాజాలు సమాజంలోని దిగువ స్థాయికి చెంది, గిరిజన సమాజములతో ఎంత మాత్రము పోల్చలేము.

## 8.6 సారాంశం

ఈ భాగంలో మనము గిరిజన సమాజం అంటే ఏమిటో, దాని ప్రత్యేకత ఏమిటి, ప్రపంచంలో గిరిజన సమాజాలు ఎక్కడెక్కడ వ్యాపించి ఉన్నాయి, వాటి లక్షణాలేమిటి అనే అంశాలను గురించి తెలుసుకున్నాము. ఆఫ్రికాలో 6000 గిరిజన సమాజాలు, ఆసియాలో 3,600 ఆదిమ లేక గిరిజన సమాజాలు, ఐరోపాలో 100 గిరిజన సమాజాలు, ఉత్తర దక్షిణ అమెరికాలో 500 గిరిజన సమాజాలు, ఆస్ట్రేలియాలో, మలేషీయాలో, మైక్రోనీషియా, పనీషియాలో 1000 గిరిజన సమాజాలున్నాయని అంచనా వేసారు. పల్లె సమాజాలు

BRAOU

ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలోను విస్తరించి ఉన్నాయి. మానవ జాతిలోని అధిక సంఖ్య పల్లెలోనే నివసిస్తున్నారు. నగరాలు మొట్టమొదట క్రీస్తు పూర్వం 4000 సంవత్సరాలనాడు మెసపుటోమియాలో ఉద్భవించాయి. 18వ శతాబ్ది ఉత్తర భాగంలో ఏర్పడ్డ పారిశ్రామిక విప్లవం తరువాత నగరాల సంఖ్య అభివృద్ధి కావడం మొదలైంది.

## 8.7 పదకోశం

| | | |
|---|---|---|
| 1. | స్థిరవైఖరి (Base Attitude) | కొత్త విషయాల యెడల ఆసక్తి లేక పోవడం |
| 2. | మార్కెట్టు ఆర్థిక విధానం (Market Economy) | ఉత్పత్తికీ, పంపకానికీ సంబంధించిన ప్రాథమిక సమస్యలన్నిటినీ మార్కెట్టులో స్థిరపరచే ఆర్థిక విధానం |
| 3. | విరామ సమయం (Leisure) | జీవనోపాధికోసం పనులు చేసుకునే సమయం కాకుండా మిగిలిన విశ్రాంతి సమయం |
| 4. | జీవనోపాధి (Subsistence) | ప్రాథమిక జీవితావసరాలూ, వాటిని నెరవేర్చుకునే పద్ధతులు |
| 5. | సాంకేతికత (Technology) | మానవుడు అసంఖ్యాకమైన తన అవసరాల్నీ, కోర్కెల్ని సఫలీకృతం చేసుకోడానికి తన పరిసరాలలో ఉండే భౌతిక సంపదను వినియోగించు కునేందుకు ఉపయోగించే సమాచారం, పద్ధతులూ, వస్తు సముదాయం. |
| 6. | విలువలు (Values) | ఒక సమూహంలోని సభ్యులంతా ఆమోదించే సర్వసాధారణ నైతిక విశ్వాసాలు. |

## 8.9 నమూనా ప్రశ్నలు

I. **ఈ కింది ప్రశ్నలకు 30 వంక్తులలో జవాబులు వ్రాయుము.**

1. ఆదిమ సమాజాన్ని నిర్వచించి, వాటి విస్తరణ, పుట్టుపుర్వోత్తరాలను గురించి వివరించండి.
2. ఆదిమ సమాజం యొక్క లక్షణాల్ని పేర్కొనండి.
3. పల్లె సమాజ నిర్వచనాల్ని పేర్కొని, పల్లెసమాజాల విస్తరణ పుట్టు పుర్వోత్తరాలను విశదపరచండి.
4. పల్లె సమాజం యొక్క లక్షణాల్ని పేర్కొనండి.
5. నగర సమాజం అంటే ఏమిటో తెలిపి, వాటి విస్తరణ పుట్టు పుర్వోత్తరాలను గురించి వివరించండి.
6. నగర సమాజాల ముఖ్య లక్షణాల్ని వివరించండి.

II. **ఈ కింది ప్రశ్నలకు 15 వంక్తులలో జవాబు రాయండి.**

1. ఆదిమ సమాజాన్ని నిర్వచించండి.
2. పల్లె సమాజాన్ని నిర్వచించండి.
3. ఆదిమ సమాజాల పుట్టు పుర్వోత్తరాల్ని వివరించండి.
4. పల్లె సమాజాల పుట్టు పుర్వోత్తరాల్ని పేర్కొనండి.
5. నగర సమాజాల పుట్టు పుర్వోత్తరాల్ని పేర్కొనండి.
6. పల్లె సమాజాన్ని నిర్వచించిన మానవ శాస్త్ర వేత్తలందరు ఏయే విషయాలలో ఒక అంగీకారానికి వచ్చారో తెలియ చేయండి.



BRAOU

# భాగం – 9 : గిరిజన తెగలకు, కులానికి మధ్య భేదాలు

విషయక్రమం


9.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

9.1 పరిచయం

9.2 భారతదేశంలో తెగలు

- 9.2.1 తెగల నిర్ధారణ
- 9.2.2 తెగల నివాసం
- 9.2.3 గిరిజనుల లక్షణాలు

9.3 భారతదేశంలో కులాలు

- 9.3.1 కులాల నిర్ధారణ
- 9.3.2 కులాల నివాసం
- 9.3.3 కుల వ్యవస్థ పుట్టుక
- 9.3.4 కుల వ్యవస్థ లక్షణాలు
- 9.3.5 ఆధునిక కాలంలో కుల వ్యవస్థ
- 9.3.6 కుల వ్యవస్థ పని, తీరు తెన్నులు

9.4 గిరిజనులకూ, కులాలకు మధ్య గల భేదాలు

- 9.4.1 ఎంపిక చేసుకున్న ప్రమాణాలను బట్టి ఏర్పడే పోలికలూ, భేదాలు

9.5 సారాంశం

9.6 పదకోశం

9.7 చదవదగిన పుస్తకములు

9.8 నమూనా ప్రశ్నలు


BRAOU

## 7.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

భారత దేశంలోని తెగ, కులం అనే పదాలను పరిచయం చేయడం ఈ భాగం ముఖ్య ఉద్దేశ్యం.

ఈ భాగం చదివిన తరువాత మీరు

1. తెగలను నిర్వచించి వాటి ముఖ్య లక్షణాలను వివరించగలరు.
2. కులాన్ని నిర్వచించి దాని లక్షణాలను వివరించగలరు.
3. భారత దేశంలో కుల వ్యవస్థ యెలా పని చేయుచున్నది వివరించగలరు.
4. ప్రస్తుతము కుల వ్యవస్థలో ఏర్పడ్డ మార్పులను వివరించగలరు.
5. కొన్ని అంశాల ద్వారా కులాల మధ్య తెగల మధ్య గల పోలికల్ని, భేదాల్ని వివరించగలరు.

## 9.1 పరిచయం

ఎనిమిదవ భాగంలో మనము గిరిజన, పల్లియ, నగర సమాజాల గురించి తెలుసుకున్నాము. ఈ భాగంలో తెగలు, కులాల గురించి తెలుసుకుందాము. భారత దేశంలో ఏ సమూహాన్ని తెగలుగా భావిస్తారు,

అవి ఎక్కడ నివసిస్తాయి, వాటి లక్షణా లేమిటి, మరియు ఏ సమూహాల్ని కులాలుగా భావిస్తారు, వాటి నివాసస్థలాలేవి, కుల వ్యవస్థ యొక్క పుట్టు పూర్వోత్తరాలేమిటి, లక్షణాలేమిటి, దానిలో ఏర్పడ్డ మార్పు లేమిటి అనే అంశాలను తెలుసుకుందాము. ఇవి కాకుండా చారిత్రక పరమూ, భౌగోళిక పరమూ, భాషాపరమూ, ఆర్థిక పరమూ రాజకీయపరమూ, మత పరమూ అయిన అంశాలను, కులాలను, కులాలు, తెగల మధ్యగల పోలికలను, భేదాలను గురించి తెలుసుకుందాము.

## 9.2 భారత దేశంలో తెగలు

### 9.2.1 తెగల నిర్ధారణ

మన దేశంలో వేటిని తెగలని పిలుస్తామో ముందుగా తెలుసుకుందాం. మన దేశంలోని అతి ప్రాచీన సమూహాలు (Most Ancient Groups) తెగలు (Tribes) అని పిలవబడతాయి. ఈ తెగలవారిని ఆదిమవాసులనీ, ఆదిమజాతులనీ, ఆదిమ సమూహాలనీ ఇంకా ఎన్నో పేర్లతో పిలుస్తూ ఉంటారు. 1950వ సంవత్సరంలో అమలులోకి వచ్చిన మన భారత రాజ్యాంగంలో ఈ తెగలకు సంబంధించిన విషయాల్ని ఒక షెడ్యూలులో పొందుపరచారు. అప్పటినుండి ఈ తెగలను షెడ్యూల్డ్ తెగలు (Scheduled Tribes) అని పిలవడం మొదలయింది. మన దేశంలో సుమారు 427 తెగల వారున్నారు.

### 9.2.2 తెగల నివాసం

మన దేశంలో సుమారు 45 మిలియన్ల ప్రజలు తెగలకు చెంది ఉన్నారు. వీరిలో 90 శాతం మంది కొండలలోనూ, పర్వతాలలోనూ ఎడారులలోనూ నివసిస్తున్నారు. మిగిలిన 10 శాతం మంది ఆదిమ తెగలవారు మైదాన ప్రాంతాలలో (Plains) నివసిస్తున్నారు. మన దేశంలో సుమారు 90 శాతం మంది ఆదిమ తెగలకు చెందినవారు అడవులలోనూ కొండలలోనూ నివసిస్తున్నారంటే చారిత్రకంగా వారు హిందూ సంస్కృతికి, అభివృద్ధి ప్రక్రియకూ ఎంత దూరమై పోయారో మనకు అర్థమవుతుంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

భారత దేశంలోని తెగల సంఖ్య యెంతవుంటుంది?

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

తెగలను షెడ్యూల్డ్ తెగలు అని ఎందుకు పిలుస్తారు?

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

BRAOU

### 9.2.3 తెగల లక్షణాలు

నిర్దిష్ట ప్రదేశం, ప్రత్యేక సంస్కృతి, ఒకేపేరు ఒకే భాష, అంతర్వివాహం, సమిష్టి ఆంక్షలూ, ఆర్థిక స్వయంసమృద్ధి; విశిష్ట సామాజిక రాజకీయ వ్యవస్థలూ అనేవి తెగల ముఖ్యలక్షణాలు. భారతదేశంలో తెగలన్నీ ఖచ్చితమైన ప్రాంతీయ సమూహాలు (Territorial Group) అంటే ప్రతి తెగా నిర్ణీత ప్రదేశంలో నివసిస్తూ ఉంటుంది. ప్రతి తెగకూ ఒకపేరు ఉంటుంది. ప్రతి తెగకూ ఒక భాష ఉంటుంది. అయితే కొన్ని తెగలు తమ భాష, ఇతరుల భాషలతో కలిసిన మిశ్రమ భాషలో మాట్లాడుతారు.

ప్రతి తెగకూ ఒక ప్రత్యేకమైన సంస్కృతి ఉంటుంది. సర్వసాధారణంగా ఒక తెగకు చెందినవారు వారితెగలోని వారినే పెళ్ళి చేసుకుంటారు. అయితే నూటికి, కోటికి తమ తెగలోని వారిని పెళ్లాడని వారు కూడా ఉంటారు. ఇది చాలా అరుదైన విషయం. ప్రతి తెగలలోని సభ్యులందరూ సమిష్టి ఆంక్షల్ని కలిగి ఉంటారు. ఈ ఆంక్షలు ఇంద్రజాల పరమూ, మత సంబంధమూ అయిన విశ్వాసాలతో కూడుకుని ఉంటాయి. ఈ ఆంక్షలు దైనందిన జీవనంలో వేటిని అనుసరించాలి, వేటిని అనుసరించకూడదు అనే విషయాల్ని తెలియజేస్తాయి.

ప్రతీ తెగా ఆర్థిక సంబంధమైన విషయాలలో స్వయం సమృద్ధమై ఉంటుంది. తెగలలోని ఆర్థిక వ్యవస్థలో చాలా సూక్ష్మమైన సాంకేతిక పద్ధతుల్ని అవలంబించడం జరుగుతుంది. తెగలలో జరిగే ఉత్పత్తి సాధారణంగా ఆ తెగలోని ప్రజలకు ఉపయోగించడం కొరకే. డబ్బు వాడకం చాలా తక్కువ. లాభాన్ని గడించాలనే దృష్టి ఉండనే ఉండదు. ఆర్థిక వ్యవస్థలోని పరస్పర బాధ్యతలు ప్రకృతి సిద్ధమైనవే. ఏదోరకంగా డబ్బు సంపాదించాలనే దృష్టి తెగ సభ్యులలో ఉండదు.

తెగయొక్క సామాజిక వ్యవస్థ (Social System) లో అనేక విభాగాలు ఉంటాయి. ఈ విభాగాల కలియికవల్ల ఏర్పడ్డ ఈ వ్యవస్థ ఎన్నో విధుల్ని నిర్వర్తించే యంత్రాంగంగా పని చేస్తుంది. తెగలో ఉండే వివిధ భాగాలేమిటో తెలుసుకుందాం. కుటుంబాలూ, వంశాలూ, గ్రామాలూ, గోత్రాలూ, గోత్రకూటాలూ, ద్విశాఖలూ, ఉపతెగలూ తెగలోని అంతర్భాగాలు. కొన్ని కుటుంబాలు వంశంగానూ, కొన్ని వంశాలు గోత్రంగానూ, కొన్ని గోత్రాలు గోత్రకూటమిగానూ, కొన్ని గోత్రకూటాలు ద్విశాఖలుగానూ ఏర్పడతాయి. రెండు ద్విశాఖలు మాత్రమే ఒక తెగలో ఉంటాయి. రెండుకానీ అంతకన్నా ఎక్కువగానీ ఉపతెగలు కలిసి తెగగా ఏర్పడవచ్చు. అయితే కొన్ని తెగలలో గోత్రకూటాలూ, ద్విశాఖలూ ఉండవు. కొన్ని తెగలలో ఉపతెగలుండవు.

తెగలో అనేక రాజకీయ విభాగాలుంటాయి. అనేక తెగలలో రాజకీయ పరిషత్తులూ, పంచాయతీలూ ఉంటాయి. అయితే ఈ పరిషత్తులూ, పంచాయితీలూ గ్రామస్థాయిలోనూ, గోత్రస్థాయిలోనూ, గోత్రకూటమి స్థాయిలోనూ, ద్విశాఖ స్థాయిలోనూ కూడా ఉండవచ్చు. కొన్ని సందర్భాలలో ఒక వ్యక్తి రాజకీయపరమూ, మతపరమూ, సామాజికపరమూ అయిన నాయకుడు కావచ్చు.

ఈ విధంగా తెగ అనేక లక్షణాల్ని కలిగి ఉంటుంది. తెగకు ఉండే ఈ లక్షణాలవల్ల మిగిలిన సమూహాలకూ తెగలకూగల భేదం మనకు కొంతవరకూ అర్థమవుతుంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

తెగల లక్షణాలేమిటో రాయండి.

.............................................................................................................................

.............................................................................................................................



BRAOU

..............................................................................................................................................................

..............................................................................................................................................................

## 9.3 భారత దేశంలో కుల వ్యవస్థ

### 9.3.1 కులాల నిర్ధారణ

మన దేశంలో ఉన్న కుల వ్యవస్థను గురించి అర్థంచేసుకోవాలంటే మన దేశంలోని ప్రధానమైన ఐదు శ్రేణి సమూహాల్ని గురించి ముందుగా మనం తెలుసు కోవాలి. బ్రాహ్మణులూ, క్షత్రియులూ, వైశ్యులూ, శూద్రులు అనే వారిని చతుర్వర్ణాలు అని పిలుస్తారు. ఈ చతుర్వర్ణాలతో బాటు పంచమ వర్ణం కూడా ఉంది. ఈ పంచమ వర్ణాన్ని ఒకప్పుడు అస్పృశ్యులుగా పిలిచేవారు. ఈనాడు వారిని హరిజనులు అని పిలుస్తున్నారు. ఈ ప్రతి వర్ణంలోనూ అసంఖ్యాకమైన కులాలు (Castes) ఉపకులాలు (Sub-Castes) ఉంటాయి. ఒక్కొక్క భాషను మాట్లాడే ప్రాంతంలో 200 కులాలున్నాయి. ఇవి తిరిగి 300 ఉపకులాలుగా విభజింపబడతాయి. మన దేశంలో వేలాది కులాలూ, ఉపకులాలూ ఉన్నాయి. మన రాజ్యాంగంలోని ఒక షెడ్యూలులో అస్పృశ్యులు చేర్చబడ్డారు. అప్పటి నుంచీ ఈ అస్పృశ్యుల్ని షెడ్యూల్డు కులాలు (Scheduled Castes) అని పిలుస్తారు. మిగిలిన కులాల్ని పైకులాలనీ, బలహీన వర్గాలనీ పిలవడం మొదలయింది.

### 9.3.2 కులాలు : నివాస స్థలాలు

మన దేశంలోని సుమారు 600 మిలియన్ల ప్రజలు వివిధ కులాలకూ చెంది ఉన్నారు. ఈ కులాలు మన దేశంలోని అన్ని ప్రాంతాలలోనూ వ్యాపించి ఉన్నాయి. కొన్ని ఆదిమ తెగలవారు మైదాన ప్రాంతాలకు వచ్చి కుల సమూహాల మధ్య నివసించడం, అదే విధంగా కొన్ని కులాలవారు అడవులలోనూ, కొండలలోనూ ఉండే ఆదిమ తెగలవారి మధ్యన నివసించడం అనేవి 19వ శతాబ్దం నుంచి ప్రారంభమయింది. చారిత్రకంగా చూస్తే తెగల తరవాతే కులాలు పుట్టాయి.

### 9.3.3. కులవ్యవస్థ – పుట్టుపూర్వోత్తరాలు

కులవ్యవస్థ పుట్టుకను గురించి అనేక మంది అనేక సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. వాటిలో కొన్ని ముఖ్యమైన సిద్ధాంతాన్ని పరిశీలిద్దాం.

అబ్బే డ్యూబియాస్ అనే ఫ్రెంచి దేశపు మతగురువు ఉద్దేశం ప్రకారం హిందూ సమాజంపై ఆధిపత్యాన్ని సంపాదించడం కోసం బ్రాహ్మణులే కులవ్యవస్థను స్థాపించారు. ఈ కులవ్యవస్థ మొదట గంగా మైదానంలో ప్రారంభమై తరవాత భారత దేశమంతా వ్యాపించింది.

వృత్తుల ఆధారంగానే కులవ్యవస్థ ప్రారంభమయిందని నెస్ఫీల్డ్ తలంచాడు. వివిధ వృత్తులలో నైపుణ్యాన్ని సంపాదించిన వివిధ సమూహాలూ కొంత కాలానికి కులాలుగా రూపొందాయని ఇతడు భావించాడు. వృత్తులలో ఉన్న హెచ్చు తగ్గులు కులవ్యవస్థలో అంతస్తులు ఏర్పడ్డానికి తోడ్పడ్డాయి. సరత్ చంద్రరాయ్ ఉద్దేశం ప్రకారం ఇండో-ఆర్యుల తరగతి వ్యవస్థ నుండి, పూర్వద్రావిడ (Pre Dravidian) ఆదిమ తెగల వ్యవస్థ నుండి, ద్రావిడుల వృత్తిపరమైన తరగతుల నుండి కులవ్యవస్థ ఉద్భవించింది.

J. H. హట్టన్ సిద్ధాంత ప్రకారం ఆర్యేతర సమూహాల మతాచారాలూ, మత తరంగాలూ మొదలగు వాటినుండి కులవ్యవస్థ ఉద్భవించింది. ఆర్యేతర సమూహాలలో వివాహాలకూ, ఆహారానికి సంబంధించిన అనేక నిషేధాలు ఉన్నాయనీ, కొత్తవారు చెడు చేస్తారనే భయంవల్ల ఈ నిషేధాలు ఉద్భవించాయనీ హట్టన్ నొక్కి చెప్పాడు. ఆహారంపైనా, వివాహాలపైనా గల ఆంక్షలూ, వృత్తి పరంగా సమాజంలో ఏర్పడ్డ విభజనా, కొత్త, లేక ముఖపరిచయంలేని వ్యక్తుల యెడల, వస్తువుల యెడల ఉండే మూఢనమ్మకాలూ మొదలైన వాటివల్ల

BRAOU

కులవ్యవస్థ ఉద్భవించిందని ఇతడు భావించాడు. కుల వ్యవస్థ బీజాలు అయితే ఆర్యులు మాత్రం వృత్తి సంఘాల్ని సంకుచిత కులవ్యవస్థగా రూపొందించారనీ హట్టన్ పేర్కొన్నాడు.

ఇబట్‌సన్ వృత్తి పరమైన వర్గీకరణ కులవ్యవస్థ ఉద్భవించడానికి కారణమని భావించాడు. కులవ్యవస్థ అనేది సమాజంలోని స్వభావ సిద్ధమైన ఏర్పాటనీ, కుల వ్యవస్థ పుట్టుకలో మత ప్రమేయం ఏమీ లేదని ఇబట్‌సన్ తలచాడు.

సర్ హెర్బర్ట్ హోప్ రిస్లీ సిద్ధాంత ప్రకారం కులవ్యవస్థను ఆర్యులు సృష్టించారు. ఆర్యజాతినీ, ఆర్యసంస్కృతినీ పరిరక్షించుకోవడంకోసం ఆర్యులు కుల వ్యవస్థను రూపొందించారు. అంటే ఆర్యులు పూర్వద్రావిడ తెగల వారిలోనూ ద్రావిడ తెగలవారిలోనూ సంకరం చెందకుండా ఉండేందుకు కులవ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. D. N. మజుందార్, N. K. దత్ అనేవారు గూడా రిస్లీ సిద్ధాంతాన్ని సమర్థించారు.

దాల్‌మన్ ఉద్దేశం ప్రకారం మొట్టమొదట భారతీయ సమాజంలో పురోహితులు, రాచరికంచేసేవారూ, భూకామందులూ అనే మూడు జాతీయ సమూహాలుండేవి. జాతీయ జీవనంలో పురోహితులు మతసంబంధమైన విషయాలకూ, రాచరికంచేసే వారూ రాజకీయ పరమైన విషయాలకూ, భూకామందులు ఆర్థిక పరమైన విషయాలకూ ప్రాతినిధ్యం వహిస్తూ ఉండేవారు. ఈ సమూహాలు బంధుత్వం, వృత్తి అనే వాటిని ఆధారం చేసుకొని ఇంకా చిన్న చిన్న సమూహాలుగా విడిపోయాయి. తత్ఫలితంగా వందలాది కులాలు ఉద్భవించాయని ఇతడు భావించాడు.

కులవ్యవస్థ పుట్టుకను గురించి ఇలాంటి సిద్ధాంతాల్ని ఎంతోమంది రూపొందించారు. ఈ సిద్ధాంతాలన్నింటిలోనూ ఒక ప్రధాన దోషం ఉంది. అది ఏమిటంటే ఒక్కొక్క సిద్ధాంత కర్త కులవ్యవస్థ పుట్టడానికి ఏదో ఒకే విషయం కారణమని ఊహించారు కానీ, మిగిలిన కారణాల గురించి ఆలోచించలేక పోయారు. ఈ పై చెప్పిన సిద్ధాంతాలలోని ప్రతి ఒక్క సిద్ధాంతంలోనూ నిజంలేకపోలేదు. అయితే కులవ్యవస్థ పుట్టుకకు ఏదో ఒకే విషయం కారణం అయివుంటుందని మనం భావించకూడదు. కులవ్యవస్థ ఏదో ఒక కాలంలోనే నిర్దిష్టమైన రూపాన్ని సంతరించుకున్నదని కూడా మనం భావించకూడదు. భౌగోళిక పరమూ, జాతిపరమూ, సామాజిక ఆర్థిక, రాజకీయపరమూ, ఇంద్రజాల, మతపరమూ అయిన అనేక విషయాలు వివిధ ప్రదేశాలలోనూ, వివిధ సమయాలలోనూ, కలిసి పనిచేయడంవల్ల కులవ్యవస్థ ఉద్భవించిందని మనం భావించాలి.

BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి

చతుర్వర్ణాలేవి ?

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

కులవ్యవస్థ పుట్టుకను గురించి ప్రతిపాదించిన సిద్ధాంతాలేమిటి?

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

**9.3.4 కులవ్యవస్థ – ముఖ్య లక్షణాలు**

అనేక మంది మానవశాస్త్రవేత్తలూ, సమాజశాస్త్రవేత్తలు కులవ్యవస్థను విభిన్న దృక్పథాలతో పరిశీలించి దానికి గల ముఖ్యలక్షణాల్ని పేర్కొన్నారు. అవి ఏమిటంటే ఒకపేరు; వంశపారంపర్య సభ్యత్వం, అంతర్వివాహం, శ్రేణి, **ఒకే** సాంప్రదాయవృత్తి, సామాజిక-ఆర్థిక పరమైన సహకారం, మతాచారులు. ఈ ముఖ్యలక్షణాల్ని గురించి పరిశీలిద్దాం.

ప్రతీ కులానికి ప్రత్యేకమైన ఒక పేరుంటుంది. ఒక వ్యక్తి ఒక కులంలో పుడితే జీవితాంతం ఆ కులంలోనే ఆ వ్యక్తి సభ్యత్వం కొనసాగుతుంది. ఆ సభ్యత్వంలో ఎటువంటిమార్పు ఉండదు. ఒక వ్యక్తి అంతస్థులోనూ, వృత్తిలోనూ, చదువులోనూ, ధనం విషయంలోనూ, ఎటువంటి మార్పు ఏర్పడినప్పటికీ కులంలోని సభ్యత్వంలో ఎటువంటి మార్పు ఏర్పడదు.

కులం అనేది అంతర్వివాహ సమూహం. అంటే ఒక కులానికి చెందినవ్యక్తి అదే కులానికి చెందిన వారిని పెళ్ళి చేసుకోవాలి. ఈ నిబంధనను ఎటువంటి పరిస్థితిలోనూ అతిక్రమించకూడదు. ఇది చాల కఠినమైన నిబంధన.

కులవ్యవస్థలో వివిధ కులాలుంటాయి. ఈ కులాలు వివిధ శ్రేణులుగా అమర్చబడి ఉంటాయి. అంటే కులవ్యవస్థలోని వివిధ కులాలు హెచ్చు-తగ్గులు అనే ప్రాతిపదికపై ఆధారపడి వివిధ స్థానాలలో అమర్చబడి ఉంటాయి. ఈ శ్రేణీగత వ్యవస్థలో బ్రాహ్మణులు ఎగువ అంతస్థులోనూ, హరిజనులు దిగువ అంతస్థులోనూ ఉంటారు.

ప్రతీ కులానికి ఒక సాంప్రదాయ బద్ధమైన వృత్తి ఉంటుంది. అంటే ప్రతీ కులానికీ ఉండే వృత్తి అనేది కొన్ని మతాచారాలతోనూ, కొన్ని సాంప్రదాయాలతోనూ కూడుకుని ఉంటుంది. ప్రతి కులానికీ ఒక్కొక్క వంశపారంపర్యంగా సంక్రమించే వృత్తి ఉంటుంది. ఉదాహరణకు ఒక వడ్రంగి కుమారుడు తన తండ్రి వృత్తినే సంక్రమింప చేసుకుంటాడు. అదే విధంగా కుమ్మరి కుమారుడు కుమ్మరి వృత్తినే స్వీకరిస్తాడు. చర్మకారుని కుమారుడు చర్మకారవృత్తినే స్వీకరిస్తాడు.

కులవ్యవస్థలో ఆచార బద్ధమైన సామాజిక- ఆర్థిక పరస్పర సహకారం ఉంటుంది. కులాచారాల ప్రకారం ప్రతీ కులానికి ఒక వృత్తి ఉంటుంది. ఒక కులం వారు ఇతర కులాల వృత్తిని స్వీకరించకూడదు. అందువల్ల దైనందిన జీవనంలో ఒక కులంవారు మరొక కులంవారిపై ఆధారపడి జీవించవలసి వస్తుంది. ఆచారాలతో నిర్ణయింపబడ్డ ఈ అన్యోన్య సహకారం వివిధ కులాలమధ్యా అన్యోన్య బాధ్యతల్ని కూడా నిర్ణయించి ఇవి ఒక తరం నుండి మరొక తరానికి సంక్రమించే పద్ధతిని కూడా రూపొందించడం జరిగింది. ఈ పద్ధతిని యజమాని పద్ధతి అని పిలుస్తారు. యజమాని పద్ధతి అని పిలువబడే కులాల నడుమ ఉండే ఆచారబద్ధమైన ఈ అన్యోన్య సహకార పద్ధతిలో అగ్రకులాలు దిగువ కులాల వారికి ధాన్యం వంటి ఆహార పదార్థాల్ని సరఫరా చేస్తే దానికి ప్రతిఫలంగా వారిసేవల్ని స్వీకరిస్తూ ఉంటారు. ఈ సేవల్ని అందించే వారిని పనిపాట్లు చేసుకునే కులాలవారు అని పిలుస్తారు. ఇంటి పనులూ, వడ్రంగం, క్షురకర్మ, బట్టలు ఉతికించుకోవడం మొదలైన సేవల్ని పనిపాట్లు చేసుకునే కులాలవాళ్ళు అగ్రకులాలవారికి అందిస్తూ ఉంటారు. ఈ పద్ధతి వంశపారంపర్యమూ, సాంప్రదాయబద్ధమూ, అజ్ఞాబద్ధమూ అయిఉండి వివిధ కులాలవారూ పరస్పరం బాధ్యతాయుతంగా నెరవేర్చవలసిన పనులతో కూడుకుని ఉండి ఆ కులాలన్నిటినీ సంధాన పరచడం జరుగుతుంది. ఈ పద్ధతి ద్వారా భారత దేశంలోని వివిధ కులాలవారూ వస్తు సేవామార్పిడి పద్ధతిని కలిగియుండేవారు. అయితే ఈ పద్ధతిలో డబ్బు వాడకం చాలా తక్కువగా ఉంటుంది.

భారత దేశంలోని కులాలు నిర్దిష్టమైన మతాచారాలచేత నియమబద్ధంగా పని చేస్తూ ఉంటాయి. కులవ్యవస్థ అనేది 'వర్ణం' ఆశ్రమం, 'ధర్మం' అనే మూడు సూత్రాలపై ఆధారపడి ఉంటుంది. వర్ణం అంటే రంగు, ఆశ్రమం అంటే మతపరమైన క్రమశిక్షణ, ధర్మం అంటే మతపరం, సమాజపరం అయిన ధర్మాలకు.

BRAOU

బాధ్యతలకూ, కట్టుబాట్లకూ సంబంధించిన విషయం. కులాల్ని నాల్గు వర్ణాలలో కూర్చవచ్చు. ఆ నాల్గువర్ణాలూ ఏమిటంటే (1) బ్రాహ్మణ (2) క్షత్రియ (3) వైశ్య (4) శూద్ర వర్ణాలు. ఒకొక్కొక్క వర్ణంలో అసంఖ్యాకమైన కులాలుంటాయి. ఒక్కొక్క కులంలో అసంఖ్యాకమైన ఉపకులాలుంటాయి. ఒకొక్క వర్ణం ఆ వర్ణానికి సంబంధించిన మతపరమైన క్రమశిక్షణల్నీ, మత సామాజికపరమైన ధర్మాల్నీ, బాధ్యతల్నీ, కట్టుబాట్లనీ అనుసరించడం జరుగుతూ ఉంటుంది. మతపరమైన ఆచారాల ద్వారా ప్రతీ కులం దాని బాధ్యతల్ని అనివార్యంగా నిర్వర్తిస్తూ ఉంటుంది. ప్రతీ కులం వంశపారంపర్యకుల వృత్తుల్ని నిర్వహించడం, తమ కులంలోని వారిని వివాహమాడడం, తమ కులంలోవారు వండిన పదార్థాల్ని తినడం, అస్పృశ్యతను పాటించడం, తమకు సంబంధంలేని వృత్తుల్ని నిర్వర్తించకుండా ఉండడం మొదలగు అనేక విషయాలలో ఒక్కొక్క కులంవారు "ఏమిచేయాలి" "ఏమిచేయకూడదు" అనే విషయాల్ని నిర్ణయిస్తుంది.

అంటరానితనం అనే అమానుష ఆచారంవల్ల కొందర్ని బయటి కులాలవారనీ, అణిచివేయబడ్డ కులాలవారనీ, అంటరానివారనీ పిలవడం జరుగుతోంది. ఈ కులాల వారు కాలక్రమేణా దేవాలయాలకూ, శ్మశానవాటికలకు, నీటిమడుగులకూ, బావులకూ, అందరూనడచే రోడ్లకు, పాఠశాలలకూ, ప్రయివేటు టీ దుకాణాలకూ, హొటళ్లకూ, థియేటర్లకూ ప్రవేశించడానికి, లేక వాటిని ఉపయోగించుకోడానికి ఉండే అర్హతను కోల్పోయేటట్లు చేయబడ్డాయి.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

కులవ్యవస్థ లక్షణాలేమిటో రాయండి.

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

### 9.3.5 ఆధునిక కాలంలో కులవ్యవస్థ

నేటి ఆధునిక కాలంలో కులవ్యవస్థలో ఎంతవరకూ మార్పులేర్పడ్డాయో కూడా మనం తెలుసుకోవలసి ఉంటుంది. ఆధునిక విద్యావిధానం, పారిశ్రామికీకరణ, భావప్రసార సాధనాలలో ఏర్పడ్డ అభివృద్ధి, ఒకే రకమైన నేరాల్ని ఏకులంవారు చేసినా వారందరికీ ఒకే రకమైన శిక్షను విధించే విధంగా అనాటి బ్రిటీషు పాలకులు రూపొందించిన చట్టాలూ, కులాంతర వివాహాల్ని అనుసరించే వివాహ చట్టం, రాజకీయ చైతన్యం, మన దేశానికి స్వతంత్రం రావడం, అస్పృశ్యతా నిర్మూలనా, ప్రజాస్వామ్య ప్రభుత్వ పద్ధతి, బలహీన వర్గాలవారి, ఇదివరలో అస్పృశ్యులుగా భావించబడే కులాలవారి సంక్షేమార్థం రాజ్యాంగంలో పొందుపరచిన ప్రత్యేక ఏర్పాట్లూ, తదితర అనేక కారణాలవల్ల మన దేశంలో కులవ్యవస్థ కొంతవరకూ బలహీన పడింది. మరొక పక్క ప్రతీకులంవారూ వారి వారి కులసంఘాల్ని స్థాపించుకోవడం ద్వారా తమ తమ కులాల్ని శక్తివంతం చేసుకుంటున్నారు. ఒకే వృత్తిని నిర్వర్తించే అనేక కులాలవారు మన దేశంలో వివిధ భాషా ప్రాంతాలలోనూ నివసిస్తున్నారు. వారు సామాజికపరమూ, రాజకీయపరమూ అయిన అధికారాన్ని సముపార్జన చేసుకోవడంకోసం దగ్గరచేరి సంఘటితపడు తున్నారు. ప్రతీకులంవారూ మిగిలిన కులాలవారు తమ కుల ఆధిపత్యాన్ని అధిగమించకుండా ఉండేందుకు విద్యా, ఆర్థిక, మతరంగాలలో తమ ప్రవేశాన్ని పెంచుకోడానికి, తద్వారా ఇతరకులాల ఆధిపత్యాన్ని దిగజార్చడానికి అనేక ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. కొంతమంది దిగువ కులాలవారు తమ ఇరుగుపొరుగున ఉండే అగ్రకులాలవారిని అన్ని రకాలుగా అనుకరించడం మొదలెట్టారు. ఎగువకులాలవారి జీవన విధానాల్ని దిగువ కులాలవారు అనుకరించడాన్ని సంస్కృతీకరణం (Sanskritisation) అని పిలుస్తారు.



BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి

సంస్కృతీకరణం అంటే ఏమిటి?

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

## 9.4 తెగలకూ, కులాలకూ గల పోలికలూ, భేదాలు

కులాలకూ, తెగలకూ గల పోలిక విషయంలో అనేక మంది మానవశాస్త్రవేత్తలు భిన్నాభిప్రాయాల్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే చరిత్ర, భౌగోళిక పరుధులూ, నివాసం, భాషా, ఆర్థిక కార్యకలాపాలూ, సామాజిక వ్యవస్థాపన, రాజకీయ జీవనం, మతం మొదలయ్యైన ప్రమాదాల్ని ఆధారంగా ఎంపిక చేసుకుంటే తెగలకూ, కులాలకూ మధ్యగల పోలికల్నీ, భేదాల్నీ ఈ కింది విధంగా పేర్కొన కలుగుతాం.

I. చారిత్రకంగా చూస్తే తెగలు కులాలకన్నా పురాతనమైనవి. అయితే తెగలూ, కులాలూ సహజీవనాన్ని చేస్తే భారతీయ సమాజానికి పునాదులుగా ఉన్నాయి.

II. సంఖ్య విషయానికొస్తే తెగల ప్రజలకన్నా కులాలమ సంబంధించిన ప్రజల సంఖ్యే ఎక్కువగా ఉంది. మన దేశంలో సుమారు 45 మిలియన్ల ప్రజలు వివిధ తెగలకు చెందినవారై ఉండగా, సుమారు 600 మిలియన్ల ప్రజలు వివిధ కులాలకూ చెందినవారై ఉన్నారు. చాలాకాలం క్రితం నుండి తెగలమధ్య నివసిస్తున్న కులాలవారు తెగల అంతస్థుని పొంది ఉన్నారు. అదే విధంగా ఆహిరులు (Ahtas), గుజ్జారులు (Gujjars) అనే తెగలవారు ఈనాడు కులాలుగా పరిగణింప బడుతున్నారు.

III. భౌగోళికంగా చూస్తే దాదాపు అన్ని తెగలకు చెందినవారూ కొండలలోనూ, అడవులలోనూ నివసిస్తూ ఉండగా, కులాలవారు గ్రామాలలో నివసిస్తారు. అయితే ఈనాడు అనేక మార్పులు జరగడంవల్ల కొందరు తెగలవారు కులాలమధ్యా కొంత మంది కులాలవారు తెగలమధ్యా నివసించడం జరుగుతోంది. దీని ఫలితంగా గ్రామాలలో తెగలవారూ, కులాలవారూ సహజీవనం చేస్తున్నారు. దీనికి చోటానాగపూరులోని సంతాలు (Santal) తెగవారిని ఉదాహరణగా చెప్పవచ్చు.

IV. కులాలకూ, తెగలకూ మధ్య భాషా పరమైన భేదాలు కూడా ఉన్నాయి. తెగలు అనేక రకాలైన భాషా భేదాలు కలిగిన తమ ప్రాంతాలకు సంబంధించిన భాషను మాట్లాడతారు. ఈ భాషకూ కులాలవారు వాడే భాషకూ అనేక భేదాలుంటాయి. ఈ నాటికి సంతాలులు, ఓరియన్లు ముండాలు గోండులూ తమ ప్రత్యేక భాషలోలనే మాట్లాడుతున్నారు. భుమియా వంటి కొన్ని తెగలవారి భాష పూర్తిగా అంతరించి పోయినట్లేనని చెప్పాలి. వారు నివసించే ప్రాంతంలో ప్రముఖంగా ఎక్కువ మంది మాట్లాడే భాష ఏదైతే ఉన్నదో ఆ భాషలోనే ఈ తెగలవారు కూడా మాట్లాడూతూ ఉంటారు.

V. నివాస నమూనాలూ, ఒకచోటి నుండి మరొకచోటికి సంచరిస్తూ ఉండడం అనే విషయాలలో కూడా కులాలకూ తెగలకూ కొన్ని పోలికలూ భేదాలూ ఉన్నాయి. కొన్ని తెగలు సంచారంచేస్తూ ఉంటాయి.

BRAOU

కొన్ని తెగలూ పాక్షికంగా సంచారంచేస్తూ ఉంటాయి. మరికొన్ని తెగలు స్థిరనివాసాన్ని ఏర్పరచుకొని జీవిస్తున్నాయి. ఇదే విధంగా కొన్ని కులాలు సంచారంచేస్తూ ఉంటాయి. అనేకమైన ఇతరకులాలు వివిధ ప్రదేశాలలో స్థిరపడి నివసిస్తూ ఉంటాయి. అసంఖ్యాకమైన తెగలు ఏవిధంగా వివిధ ప్రదేశాలలో స్థిరపడి నివసిస్తున్నాయో, అదే విధంగా అసంఖ్యాకమైన కులాలు కూడా వివిధ ప్రదేశాలలో స్థిరపడి నివసించడం జరుగుతోంది. ఈ తెగలూ, కులాలూ స్థిరపడి నివసించే భౌగోళిక ప్రదేశాలు గ్రామాలు అనబడతాయి. గిరిజన గ్రామాలూ, కులాలు నివసించే గ్రామాలు కూడా ఈనాడు ఆధునిక వ్యాపార రంగంలోనూ, ఆధునిక ఉద్యోగ వ్యవస్థలోనూ భాగస్వామ్యాన్ని పొందుతున్నాయి. దీనితోబాటు గిరిజన గ్రామాలు (Tribal Villages) వాటి ఇరుగు పొరుగున వుండే కులాలు నివసించే గ్రామాలలోనూ, అదే విధంగా కులాలు నివసించే గ్రామాలు వాటి ఇరుగు పొరుగున వుండే గిరిజన గ్రామాలలోనూ సన్నిహిత సంబంధాన్ని కలిగివుంటున్నాయి.

VI. మన భారతదేశంలోని కులాలమధ్యా, తెగలమధ్యా ఆర్థికపరమైన విషయాలలో కూడా కొన్ని భేదాలూ, కొన్ని పోలికలూ ఉన్నాయి. మన దేశంలోని వివిధ తెగలూ వివిధ రకాలైన దశలలోనూ ఉన్నాయి. మన దేశంలోని అండమాను ద్వీపవాసులవంటి తెగలవారు ఆహార సేకరణ, వేటాడ్డంచేసే దశలోనూ, తోడాల వంటి తెగలు పశుపోషణలో జీవించే దశలోనూ, అగౌరియా వంటి తెగలు చేతి పనులు చేసి జీవించే దశలోనూ, కొండరెడ్లు, కోయలు, మొదలగు తెగల వారు వ్యవసాయంచేసే దశలోనూ, ఆంధ్రప్రదేశ్‌లోనూ, మధ్యప్రదేశ్‌లోనూ ఉన్న అనేక తెగలు మొక్కల పెంపకం, పరిశ్రమలలో పనిచేయడం మొదలైన అన్ని రకాలైన ఆర్థిక దశలలోనూ మన దేశంలో తెగలు ఉన్నాయి. ఐతే కులాల విషయానికొస్తే ఆహార సేకరణ, వేటాడి జీవించడం అనే దశలో ఏ కులం లేదు. కులాలలో పశుపోషణతో జీవించేవారూ, చేతిపనులవారూ, వ్యవసాయదారులూ, పురోహితులూ కవులూ, సంగీత విద్వాంసులూ, శిల్పులూ, క్షురకర్మ చేసేవారూ, బట్టల్ని పరిశుభ్రం చేసేవారూ, చర్మకారులూ ఈ విధంగా వివిధ కులాల అనేక వృత్తుల్ని చేస్తూ ఉంటారు. సంతాలులూ ముండాలూ రాజగోండులు మొదలగు అనేక తెగలకు చెందినవారు స్థిరనివాసాలు ఏర్పరుచుకొని వ్యవసాయంచేసి జీవిస్తున్నారు. ఈ తెగలు పల్లీయ సమాజాల (Peasant Society) లక్షణాల్ని కలిగివుంటాయి. ఇటీవలి కాలంలో తెగలవారు వ్యాపార వ్యవస్థలో కూడా పాల్గొంటున్నారు.

VII. ఇక సామాజికా పరమైన లక్షణాల గురించి పరిశీలిద్దాం. మన దేశంలోని తెగలూ, కులాలూ కూడా సామాజిక పరమైన అనేక విభాగాల్ని కలిగివున్నాయి. ఒక్కొక్క విభాగం (Segment) ఒక్కొక్క రకమైన ప్రత్యేక విధిని నిర్వర్తిస్తూ ఉంటుంది. ఈ విభాగాలలో దిగువ స్థానాన్ని ఆక్రమించేది కుటుంబం. అనేక కుటుంబాలు కలిసి ఒక వంశం (Lineage) గా ఏర్పడతాయి. ఇటువంటి అనేక వంశాలు గోత్రంగానూ, అనేక గోత్రాలు ఒక ఉపతెగ గానూ లేక ఒక ఉపకులం (Sub-Tribe) గానూ ఏర్పడతాయి. ఇలాటి అనేక ఉపతెగలు ఒక తెగగానూ, అనేక ఉపకులాలు ఒక కులంగానూ ఏర్పడతాయి. అయితే కొన్ని తెగలలోనూ, కొన్ని కులాలలోనూ ఇటువంటి విభాగాలు ఉండకపోవచ్చు. ఇటువంటి వాటికి మరికొన్ని అదనపు విభాగాలుంటాయి. అవి ఏమిటంటే "ఇంటిపేర్లు" (Surnames) గోత్రకులాలూ (Phratries), ద్విశాఖలూ (Moicties). కొన్ని తెగలకు ఉపతెగలు కానీ, కొన్ని కులాలకు ఉపకులాలూ కానీ ఉండకపోవచ్చు.

అయితే తెగలకూ కులాలకూ ఉన్న ఈ విభాగాలలో కొంత భేదాలుంటాయి. ఉదాహరణకు తెగల గోత్రాలకూ, కులాల గోత్రాలకూభేదం ఉంటుంది. తెగల గోత్ర పూర్వీకుడు ఒక మనిషికానీ, చెట్టుకానీ, ఏదైనా జంతువుకానీ లేక పరిసరంలోని ఏదైనా వస్తువుకానీ అయిఉండవచ్చు. కులాలకు సంబంధించిన గోత్ర పూర్వీకుడు ఏదో ఒక ఋషిగా భావించబడతాడు. అయితే కొన్ని కులాల గోత్ర పూర్వీకుడు ఋషికాదనే విషయాన్ని కూడా మనం ఇక్కడ గుర్తుంచుకోవాలి.

ఒకే పేరు, ఒకే వృత్తి కలిగి ఉండే అనేక ఉపకులాలు ఒక కులంగా ఏర్పడతాయి. అయితే కొన్ని కులాలకు మాత్రం వివిధ రకాలైన వృత్తుల్ని నిర్వర్తించేటటు వంటియూ, వివిధ శ్రేణులకు చెందినటువంటియూ



BRAOU

ఉపకులాల్ని కల్గి ఉంటాయి. ఉదాహరణకు కర్నాటక రాష్ట్రంలోని లింగాయతు అనేకులాన్ని పరిశీలిద్దాం. ఇందులోని ఉపకులాలలో పురోహితులూ, వ్యాపారస్థులూ, చేతిపనివారూ, ఇంటిపన్లు చేసేవారూ, అస్పృశ్యులూ కూడా ఉంటారు.

VIII. రాజకీయంగా చూస్తే ప్రతీ తెగ స్వయం ప్రతిపత్తిని కలిగి ఉంటుంది. చట్టబద్ధమైన, గ్రామ పంచాయితీలు ఆధీనంలో ఉన్నప్పటికీ తెగలు రాజకీయంగా ఈ స్వయం ప్రతిపత్తిని కలిగి ఉంటాయి. అయితే కులాల విషయానికొచ్చేటప్పటికీ సమాజం మొత్తంలో తీసుకుంటే వీటికి స్వయం ప్రతిపత్తిలేదు. కొన్ని అంశాలకు ఆధీనంగా ఉండే లక్షణాలు కులాలకు ఉన్నాయి. కులాలలో హెచ్చుతగ్గులూ, ప్రబలత, ఆధీనతలు ఉంటాయి. తెగ అనేది వివిధ భాగాలతో కూడుకొని ఉన్నప్పటికీ అందులోని సభులందరిలోనూ సమానత్వం అనేది ఉంటుం. అయిత కుల వ్యవస్థ విషయాని కొచ్చేటప్పటికి అవి హెచ్చుతగ్గులను కలిగి ఉండే శ్రేణీబద్ధమైన వ్యవస్థ.

IX. మతపరమైన విషయాలలో కూడా తెగకూ కులానికి కొన్ని పోలికలూ, తేడాలూ ఉన్నాయి. సర్వసాధారణంగా తెగలలో ఆత్మతత్వ విశ్వాసం ఉంటుంది. దానిలో వారు ఆత్మారాధన చేస్తూ ఉంటారు. ఆత్మను నమ్మడం, దానికి సంబంధమైన పూజలు చేయడం మొదలైన ఆత్మకు సంబంధించిన ఆచారాలు తెగలలో ఎక్కువగా ఉంటాయి. అయితే కులాలలో ఆత్మతత్వ విశ్వాసాలకన్నా హిందూమత పరమైన విశ్వాసాలు ఎక్కువగా ఉంటాయి. దేవాలయాలు, విగ్రహాలు మొదలైనవి గిరిజన గ్రామాలలో దాదాపు ఉండవనే చెప్పాలి. అయితే కులాలు నివసించే గ్రామాలలోనూ, పట్టణాలలోనూ దేవాలయాలూ, దేవతావిగ్రహాలు తప్పక ఉంటాయి. కులాలలో పటిష్టమైన పురోహిత వర్గం ఉంటుంది. అంతేకాకుండా మత సంబంధమైన విషయాలకు పవిత్ర గ్రంథాల నుండి, పురాణేతిహాసాలనుండి కులాలు అనేక వివరణల్ని తీసుకుంటూ ఉంటాయి. ఐహికమైన (ప్రపంచ సంబంధమైన) శారీరక కోర్కెలను నెరవేర్చుకుని సుఖవంతమైన జీవనాన్ని కొనసాగించడమే ఉత్తమ జీవిత లక్ష్యంగా తెగలలోని ప్రజలు విశ్వసిస్తారు. అయితే కులంలో ఉత్తమజీవిత లక్ష్యం దీనికి భిన్నంగా ఉంటుంది. ప్రాపంచిక సుఖాలను పూర్తిగా వదులుకుని వేరేలోకంలో (ఆముష్మికా) సుఖవంతంగా జీవితాన్ని కొనసాగించడమనేది కులాల ఉత్తమ జీవిత లక్ష్యం. కులాలవారు ఆధ్యాత్మిక పరమైన దృష్టిని కలిగి ఉంటారు. వీరి నైతిక విలువలూ, మతం, స్వర్గం, నరకం, పాపం, పుణ్యం, ఆధ్యాత్మిక ప్రయోజనాలూ, ఆధ్యాత్మికానందం అనే భావాలతో కూడుకొని ఉంటుంది.

X. ఈనాడు కులాలకు చెందిన ప్రజలూ, తెగలకు చెందిన ప్రజలూ కూడా మార్పు యెడల ఆసక్తిని కనబరుస్తున్నారు. వారు తమంతటతామే సాంప్రదాయ వ్యవస్థలో తమ స్థానాన్ని వదులుకుంటున్నారు. కొన్ని తెగలు కులాలుగా మారుతుండగా, మరికొన్ని తెగలు కులాలకు ఉన్న అనేక లక్షణాల్ని స్వీకరిస్తున్నాయి. తెగలవారికి భారత రాజ్యాంగ పరంగా సంక్రమించిన అనేక సదుపాయాల్ని అనుభవించడానికిగాను కొద్దిపాటి కులాలుతెగలుగా మారుతున్నాయి. అయితే అనేక కులాలవారూ, తెగలవారూ నేటి ఆధునిక సమాజంలో ఉన్న ప్రభుత్వరంగం, వ్యాపార రంగం, పరిశ్రమలూ, పాఠశాలలూ, కళాశాలలూ, తదితరాలైన వివిధ రంగాలలోనూ వృత్తి ఉద్యోగాల్ని సంపాదించుకుని, తమ సాంప్రదాయబద్ధమైన వృత్తుల్ని వదలిపెడుతున్నారు.

ఇంతవరకూ మనం పరిశీలించిన విషయాలవల్ల మన భారతదేశంలోని కులాలకూ, తెగలకూ కొన్ని పోలికలున్నాయని తెలుస్తోంది. ఇలాటి పోలికలుండడానికి మూడు ప్రధాన కారణాల్ని చెప్పవచ్చు. అవి ఏమిటంటే (1) మన దేశంలో ఉన్న అహిర్‌లూ, గుజ్జారులూ మొదలైన అనేక కులాలు తెగలనుండి ఉద్భవించాయి. (2) మన దేశంలో వాడుకలోనున్న "జాతి" అనేపదం అటు కులాలకూ, ఇటు తెగలకూ కూడా ఉపయోగించడం జరుగుతోంది. (3) మన దేశంలో కొన్ని తెగల యొక్క, కులాలయొక్క సాంస్కృతిక లక్షణాలూ, వాటి నిర్మితీ ఒకే విధంగా ఉన్నాయి. వీటిని అవగాహన చేసుకోవడానికి ప్రపంచంలోని వివిధ తెగల్ని వివరించడానికి మానవ శాస్త్రవేత్తలు ఉపయోగించే భావనల్ని (concepts) ఆధారం చేసుకోవచ్చు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

కులాలకు, తెగలకు మధ్య ఉన్న భేదాలేమిటో రాయండి.

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

## 9.5 సారాంశం

భారత దేశంలో అతి ప్రాచీన సమూహాలు, తెగలు అని పిలవబడతాయి. 1950వ సంవత్సరంలో అమలులోకి వచ్చిన మన భారత రాజ్యాంగంలో ఈ తెగలకు సంబంధించిన విషయాల్ని ఒక షెడ్యూలులో పొందు పరచారు. అప్పటి నుండి ఈ తెగలను షెడ్యూల్డ్ తెగలు అని పిలవడం మొదలయింది. మన దేశంలో సుమారు 427 తెగల వారున్నారు. విశిష్ట ప్రదేశం, ప్రత్యేక సంస్కృతి, ఒకేపేరు, ఒకే భాష, అంతర్వివాహం, సమిష్టి ఆంక్షలు, ఆర్థిక స్వయంసమృద్ధి, విశిష్ట సామాజిక రాజకీయ వ్యవస్థలు అనేవి తెగల ముఖ్య లక్షణాలు. భారత దేశం సామాజిక వ్యవస్థను వర్ణించడానికి పోర్చుగీస్ (Postuguese) కాస్టా (Casta) అని పదాన్ని వాడినారు. అటు తరువాత బ్రిటీషువారు కాస్టా అనే పదాన్ని కాస్ట్ (Caste) గా అనువదించారు. బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు అనే చతుర్వర్ణాలు, ఐదవ శ్రేణి అయిన పంచమ వర్ణం కులవ్యవస్థ యొక్క శ్రేణులు. మన దేశంలో సుమారు 600 మిలియన్ల ప్రజలు వివిధ కులాలకు చెంది ఉన్నారు. జె.హెచ్. హట్టన్, యమ్.యన్. శ్రీనివాస్, ఇంకా ఇతర సమాజ శాస్త్రజ్ఞుల ప్రకారం వంశపారంపర్య సభ్యత్వం, అంతర్వివాహం, శ్రేణి, ఒకే సాంప్రదాయవృత్తి, సామాజిక ఆర్థిక పరమైన సహకారం, మొదలైనవి కుల వ్యవస్థ ముఖ్య లక్షణాలు.

BRAOU

## 9.6 పదకోశం

గోత్రం (Clan) — కొన్ని వంశాలకు చెందినవారు తామందరం ఒకే పూర్వీకుని వంశానుక్రమానికి చెందిన వారమని భావించే సమూహం.

అంతర్వివాహం (Endogamy) — తమ సమూహంలో వారిని మాత్రమే వివాహమాడే పద్ధతి.

బహిర్వివాహం (Exogamy) — తమ సమూహంలోని వారిని కాక, ఇతర సమూహానికి చెందిన వారిని వివాహం చేసుకునే పద్ధతి.

వంశం (Lineage) — ఐదు, లేక ఆరు తరాలకు పూర్వం నివసించి అందరికీ తెలిసిన ఒక వ్యక్తి వంశక్రమానికి చెందిన బంధువర్గ సమూహం.

ద్విశాఖ (Moiety) — ఒక తెగ రెండుగా విభజించబడినపుడు అందులోని ఒక్కొక్క భాగాన్ని ద్విశాఖ అంటారు.

గోత్రకూటమి (Dhratry) — ఒకే వ్యక్తి వంశ క్రమంలోని వారమని భావించే కొన్ని గోత్రాల సమూహం.

## 9.7 చదవదగిన గ్రంథాలు


Piddington. R — An introduction to Social Anthoropology

Evans Pritchard. E. E. — Essays in Social Anthropology

Hoebel E.A. — Man in Primitive World.


## 9.8 నమూనా ప్రశ్నలు

I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు వ్రాయుము.

1. భారత దేశంలో తెగ లక్షణాలను పేర్కొనండి.
2. భారత దేశంలో కులవ్యవస్థ పుట్టుపూర్వోత్తరాల గురించిన వివిధ సాంఘిక శాస్త్రవేత్తల సిద్ధాంతాలను వివరించండి.
3. భారత దేశంలోని కులవ్యవస్థ ముఖ్య లక్షణాల్ని పేర్కొనండి.
4. సమకాలీన భారత దేశంలో కులాలకూ, తెగలకూ గల పోలికల్నీ, భేదాల్ని వివరించండి.

II. ఈ కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబు రాయండి.

1. ఒక సమూహాన్ని తెగ అని పిలవడానికి గల ఆధారాలేమిటి?
2. భారత దేశంలో తెగలు నివసించే ప్రదేశాలేమిటి?
3. "యజమాని వ్యవస్థ" అనే పదాన్ని వివరించండి.
4. వర్ణం, ఆశ్రమం, ధర్మం అంటే ఏమిటి?
5. భారత దేశంలో కులవ్యవస్థలో జరుగుతున్న మార్పుల్ని వివరించండి.
6. భారత దేశంలోని కులాలు నిర్దిష్టమైన పరిధిలో ఎలా నడుచుకుంటాయి?

BRAOU

# భాగం – 10 : జాతి, సంస్కృతి

విషయక్రమం

10.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
10.1 పరిచయం
10.2 జాతి నిర్వచనం
10.3 జాతికి, సంస్కృతికి మధ్యన ఏమైనా సంబంధం వుందా?
10.3.1 ఏకజన్యు, బహుజన్యు సిద్ధాంతాలు
10.3.2 పరిణామ సిద్ధాంతాలు
10.3.3. పతన సిద్ధాంతాలు
10.3.4 పురాతత్వశాస్త్ర సిద్ధాంతాలు
10.3.5 జాతి తత్వ సిద్ధాంతాలు
10.4 జాతికి, సంస్కృతికి మధ్యగల సంబంధం శూన్యమే
10.4.1 శాస్త్రవేత్తల వాదనలు
10.4.2 UNESCO ప్రతిపాదన (Unesco Statement)
10.5 సారాంశం
10.6 పదకోశం
10.7 చదవదగిన పుస్తకములు
10.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

## 10.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

జాతిని నిర్వచించడం, సంస్కృతి అనేది జాతిపై ఆధారపడి ఉందని చెప్పే వివిధ రకాలైన సిద్ధాంతాల్ని పేర్కొనడం, జాతికి, సంస్కృతికి మధ్యగల సంబంధం శూన్యమే అనే అంశాలను పరిచయం చేయడం ఈ భాగం ముఖ్య ఉద్దేశం.

ఈ భాగం చదివిన తర్వాత మీరు

1. జాతిని నిర్వచించగలరు.
2. సంస్కృతి అనేది జాతిపై ఆధారపడి ఉందని చెప్పే వివిధ రకాలైన సిద్ధాంతాల్ని వివరించగలరు.
3. జాతికి సంస్కృతికి మధ్యగల సంబంధం శూన్యమే అనే శాస్త్రవేత్తల వాదనలను వివరించగలరు.

## 10.1 పరిచయం

ఇంతకు ముందు చదివిన భాగంలో భారతదేశంలో ఏ సమూహాన్ని గిరిజనులుగా భావిస్తారో, వారు ఎక్కడ నివసిస్తారో వాటి లక్షణాలు ఏమిటో అనే విషయాల్ని తెలుసుకున్నాము. ఇవి కాక భారత దేశంలో ఏ సమూహాల్ని కులాలుగా భావిస్తారో, కుల వ్యవస్థ లక్షణాలు, దానిలో ఏర్పడ్డ మార్పులు తెలుసుకున్నాము. ఈ భాగంలో మనము జాతిని, సంస్కృతిని గురించి తెలుసుకుందాము.

BRAOU

## 10.2 నిర్వచనం

జాతి (Race) అనేది ఒక ప్రత్యేకమైన ప్రజా సమూహాన్ని సూచించే పదం. "ఒక సమూహంలోని వ్యక్తులమధ్య పరిమితమైన వ్యత్యాసాలున్నప్పటికీ వారందరూ ఒకే విధమైన సర్వసాధారణ అనువంశిక లక్షణాల్ని కలిగి ఉండడం ద్వారా ఇతర ప్రజాసమూహాలలో స్పష్టంగా వేరుచేయబడే ఒక సమూహాన్ని జాతి అని నిర్వచించవచ్చు".

వివరణ

జాతి అనే భావనవల్ల వివిధ రకాలైన ప్రజల్ని వారి వారి సర్వసాధారణమైన శారీరక లక్షణాల ఆధారంతో వివిధ వర్గాలుగా వర్గీకరించవచ్చు. జాతికి ప్రమాణంగా తీసుకునే శారీరక లక్షణాలు వంశపారంపరమైనవి. పరిసరాలలో ఎన్నో మార్పులు జరుగుతున్నా ఈ లక్షణాలు సర్వసాధారణంగా స్థిరంగా ఉంటాయి. ఈ శారీరక లక్షణాలు చిన్న సమూహాలకు కాకుండా పెద్ద సమూహాలు కలిగి ఉంటాయి. ప్రజల్ని వివిధ రకాలైన జాతులుగా వర్గీకరించడానికి ఈ కింది శారీరక లక్షణాల్ని ఆధారంగా చేసుకుంటారు.

I వెంట్రుకల రంగు కళ్లు, శరీరం యొక్క రంగు.

II కేశాకృతి – నిటారుజుట్టు, నొక్కుల జుట్టు, ఉంగరాలజుట్టు, జుట్టు.

III తల ఆకృతి – ముఖ్యంగా తలయొక్క పొడవు వెడల్పుల నిష్పత్తి.

IV శరీర ఆకృతి – శరీరం, పొడవు, పొట్టి మధ్య రకంగా ఉండడం మొదలైనవి.

V ముఖ్యలక్షణాలు – జన్యుసంచలనం రక్త సమూహాలు.

VI భౌగోళిక సరిహద్దులూ.

B R A O U

ఈ ప్రధానమైన ఏడురకాల భౌతిక లక్షణాల్ని ఆధారంగా చేసుకొని జాతుల్ని వర్గీకరించడం జరుగుతుంది. అయితే జాతిపరమైన వర్గీకరణ విషయంలో ఎన్నో సమస్యలు ఎదురవుతు ఉంటాయి. మొదటి సమస్య ఏమిటంటే ఈ శారీరక లక్షణాలు సమిశ్రమమై ఉండడం యదార్థానికి ఏ ఒక్క శారీరక లక్షణం ప్రాథమిక మైనదికాదు. ఒక జాతికి వర్గీకరించడానికి ఒక ప్రమాణాన్నీ, ఉపజాతి (Sub-Race) ని వర్గీకరించడానికి మరొక ప్రమాణాన్నీ ఉపయోగించడం జరుగుతుంది. ప్రధాన జాతి (Main Race)ని, వర్గీకరించడానికి కేశాకృతిని (Hair-Form) ప్రమాణంగా తీసుకోవడం, ఈ ప్రభావ జాతిని ఉపజాతులుగా వర్గీకరించడానికి ఆకృతి (Stature) నాసికా సూచికా (Nasal Index) రంగు (Pigmentation) మొదలైన, వాటిని ప్రమాణాలుగా తీసుకోవడం జరుగుతోంది.

రెండవ సమస్య ఏమిటంటే కొన్ని మానవ వర్గాల్ని ఒక సమూహంగా పరిగణించడం కష్టమవుతుంది. ఉదాహరణకు పాలినీసియన్లు (Polynesians), దక్షిణ భారత దేశంలోని వారూ, ఆఫ్రికాలోని బుష్‌మెన్ (Bushmen) అనే వారూ ఒకే జాతి లక్షణాల్ని కాకుండా అంతకన్నా ఎక్కువ జాతుల లక్షణాల్ని కలిగి ఉన్నారు. అందువల్ల ఇటువంటి ప్రజల్ని ఒక్కొక్క వర్గం కింద చేర్కొనడం కష్టం. ఒక ప్రజాసమూహానికి ఒక జాతికి చెందిన ముక్కు ఆకృతీ, మరొక జాతికి చెందిన శరీర ఛాయ ఉండవచ్చు.

మూడవ సమస్య ఏమిటంటే కొన్ని శారీరక లక్షణాలు పరిసరాలవల్ల మార్పు చెందవచ్చు. ఉదాహరణకు శరీరం రంగూ, శరీరపు ఎత్తు అనేవి పరిసరాల ప్రభావానికి లోనుకావచ్చు. అటువంటప్పుడు ఈ లక్షణాల్ని జాతిపరమైన వర్గీకరణకు కానీ, వివిధ రకాలైన మానవ సమూహాల మధ్యగల చారిత్రక సంబంధాల్ని నిర్ధారణ చేయడంలో వీటిని ప్రమాణాలుగా తీసుకోకూడదు.

నాల్గవది, ఇటీవలి కాలంలో రక్త వర్గాలవంటి జన్యు లక్షణాల్ని ఆధారంచేసుకుని చేసే జాతి వర్గీకరణ అనేక చిక్కు సమస్యల్ని ఎదుర్కొంటున్నది. వివిధ మానవ సమూహాలలోనూ జన్యుసంచలను ఏర్పడ్డానికి శాస్త్ర వేత్తలు కనిపెట్టే కారణాలు రోజు రోజుకూ ఎక్కువవుతున్నాయి. కారణాలు ఇలా పెరిగిపోవడంవల్ల వారు తమ జాతి వర్గీకరణలో రోజురోజుకూ ఇంకా ఎక్కువ జాతుల్ని చేర్చవలసి వచ్చే సమస్య ఏర్పడుతోంది.

ఐదవది జాతి వర్గీకరణ అనేది ఎక్కువగా జైవిక పరమైన (Biological) పోలికలకే ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. ఈ జాతిపరమైన వర్గీకరణ ఏదో కొద్దిపాటి ఇతర వ్యత్యాసాల (Variations) ను తెలియజేయడం లేక అసలు ఇతర వ్యత్యాసాలను గురించి ఏమాత్రం తెలియచేయక పోవడం జరుగుతోంది. అందువల్ల కొందరు మానవశాస్త్రవేత్తలు జాతి అనేపదాన్నే ఉపయోగించకూడదని భావించారు. మానవులందరూ ఒకే జాతి (మానవజాతి)కి చెందినవారనీ, మానవ జీవితాన్ని కొనసాగించడానికి అవసరమైన జైవిక లక్షణాలు మానవులందరిలో ఒకే రకంగా ఉన్నాయనీ స్పష్టమవుతోంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

1. జాతిని నిర్వచించండి.

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

2. ప్రజలను వివిధ రకాల జాతులుగా వర్గీకరించడానికి ఏ లక్షణాల్ని ఆధారంగా చేసుకుంటారు?

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

BRAOU

## 10.3 సంస్కృతికి, జాతికీ మధ్య ఏమైనా సంబంధం ఉందా ?

### 10.3.1 ఏకజన్య, బహుజన్య సిద్ధాంతాలు

10వ శతాబ్దానికి చెందిన ఏకజన్య (Monogenic) బహుజన్య (Polygenic) సిద్ధాంతాల ప్రకారం వివిధ సంస్కృతుల స్థాయిలలో ఉన్న భేదాలు జాతిపరమైన అంశాల కారణంగా ఏర్పడ్డాయి. కెరోలస్ లిన్నెయస్ (Carolus Linnacus) అనే స్వీడన్‌కు చెందిన ప్రకృతి శాస్త్రవేత్త మానవుల్ని నాల్గు రకాలుగా వర్గీకరించాడు. అవి ఏమిటంటే (1) అమెరికన్ (American) (2) యూరోపియన్ (European) (3) ఆసియాటిక్ (Asian) (4) ఆఫ్రికా (Africa). ఈ నాల్గు వర్గాలలో లిన్నెయస్ శ్వేత జాతులైన యూరోపియన్లను అత్యున్నతమైన వర్గంగా భావించాడు.

లిన్నెయస్ పేర్కొన్న నాల్గువర్గాలూ ఒకే జాతి వర్గానికి చెందిన వారనీ వారిలో కనిపించే తేడాలు వాతావరణం, ఆహారపు అలవాట్లూ, జీవన పద్ధతులూ, రోగాలూ, భూగోళిక ప్రదేశం మొదలైన అంశాల ప్రభావంవల్ల

ఏర్పడతాయని బఫ్ఫన్ (Buffon) పేర్కొన్నాడు. లెన్నెయస్ పేర్కొన్న ఈ మానవ వర్గాలను స్పష్టంగా తెలుసుకోడానికి బఫ్ఫన్ జాతి (Race) అనే పదాన్ని ప్రవేశపెట్టాడు.

జాన్ ఫ్రెడెరిక్ బ్లూమెన్ బాచ్ (Johann Friedrich Blumenbach) మానవుల్ని ఐదు రకాలైన జాతులుగా విభజించాడు. అవి ఏమిటంటే (1) కాకాసియన్లు (Caucasians - తెలుపుజాతి) (2) మంగోలియన్లు (పసుపుపచ్చని జాతి) (3) ఇథియోపియన్లు (Ethiopians నల్లజాతి) (4) అమెరికన్లు (ఎఱ్రజాతి) మలేయులు ((Malays గోధుమరంగు జాతి).

జాతులలో ఉన్న భిన్నత్వాన్ని వివరించే రెండు సిద్ధాంతాలు 18వ శతాబ్ది చివరి భాగంలో ఏర్పడ్డాయి. అవి ఏమిటంటే (1) ఏకజన్య సిద్ధాంతం (Monogenic Theory) (2) బహుజన్య సిద్ధాంతం (Polygenic Theory). అమెరికా దేశానికి చెందిన సామ్యూల్ స్టాన్‌హోప్ స్మిత్ (Samuel Stanhope Smith) అనే ఆయన 1787వ సంవత్సరంలో ఏకజన్య సిద్ధాంతానికి పునాదులు వేయడం జరిగింది. మానవులందరూ ఒకే వర్గానికి చెందిన పూర్వీకుల నుండి ఉద్భవించారనీ మానవులందరూ ఒకేజాతి వారనీ, వారిలో ఏర్పడ్డ జాతిపరమైన భేదాలు వాతావరణ ప్రభావం వల్ల ఏర్పడ్డాయనీ ఇతడు భావించాడు.

1799వ సంవత్సరంలో ఛార్లెస్ వైట్ (Charle's White) అనే ఒక ఇంగ్లీషు శాస్త్రవైద్యుడూ, మరికొంతమంది పండితులూ ఏకజన్య సిద్ధాంతాన్ని అంగీకరించలేదు. వారి ఉద్దేశంలో ప్రపంచంలో అనేక రకాలైన మానవజాతి వర్గాలున్నాయి. ఒక్కొక్కటీ ఒక్కొక్క ప్రత్యేకమైన మానవజాతికి వర్గంగా సృష్టింపబడ్డాయి. ఒకొక్క మానవజాతి వర్గం (Human Species) ఒక్కొక్క ప్రత్యేకమైన జాతి (Race) ఉద్భవించడానికి తోడ్పడ్డాయి. తెల్లజాతి వారికి నల్లజాతివారికి శరీర నిర్మాణ పరమైన కొన్ని భేదాల్ని పేర్కొని వాటి ద్వారా ఈ రెండు జాతుల ప్రజలూ వేరు వేరు మానవ జాతివర్గాలకు సంబంధించిన వారని రుజువుచేయవచ్చని ఛార్లెస్ వైట్ భావించాడు. మానవులలో జాతుల పుట్టుకను గురించి ఏకజన్య వాదులకూ, బహుజన్య వాదులకూ భిన్నాభిప్రాయాలున్నప్పటికీ పసుపుపచ్చ, ఎరుపు, గోధుమ రంగులు కలిగినవారూ అందులో ముఖ్యంగా నలుపురంగు కలవారు తెల్లజాతి వారికన్నా తక్కువ వారని వీరందరూ పేర్కొన్నారు. ప్రతీజాతి ఒక్కొక్క సంస్కృతి (Culture)ని నిర్మించిందనీ, తెల్లజాతులవారు నిర్మించిన సంస్కృతులకన్నా గొప్పదని ఈ రెండు సిద్ధాంతాల్ని బలపరచేవారూ భావించడం జరిగింది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

ఏకజన్య, బహుజన్య సిద్ధాంతం అంటే ఏమిటి ?

.....................................................................................................................................

.....................................................................................................................................

.....................................................................................................................................

.....................................................................................................................................

### 10.3.2 పరిణామ సిద్ధాంతాలు

ఛార్లెస్ డార్విన్ (Charles Darwin) ఆల్‌ఫ్రెడ్ రస్సెల్ వేలెస్ (Alfred Russel Wallace) అనే పండితులు పరిణామ సిద్ధాంతాన్ని రూపొందించారు. పరిణామ సిద్ధాంతం రూపొందిననాటి నుంచీ ఏకజన్య సిద్ధాంతం బహుజన్య సిద్ధాంతాల యెడల శాస్త్రవేత్తల (Scientists) ఆసక్తిని కనబరచడం మానివేశారు. మానవ సమాజాల అధ్యయనం (Study) లో పరిణామవాద దృక్పథాలు ఏర్పడ్డాయి. జీవులు పరిణామం చెందినట్లే సంస్కృతులూ, సమాజాలూ కూడా పరిణామం చెందుతాయి. డార్విన్, వెలేస్‌ల ప్రాకృతికవరణ సిద్ధాంతం (Theory of



BRAOU

Natural Selection) సామాజిక డార్విన్‌వాదం (Social Darwinism) ఆవిర్భవించడానికి తోడ్పడిందని చెప్పాలి. ఉన్నత జాతులూ (Superior Races) ఉన్నత సంస్కృతులూ (Superior Cultures) అనే భావాన్ని సమర్థించడానికి సామాజిక డార్విన్‌వాదం, ప్రాకృతికవరణ సిద్ధాంతాన్ని ఉపయోగించుకోవడం జరిగింది.

సామాజిక డార్విన్ వాదం అనేది సమాజం మరియు మానవుల ప్రవర్తనల గురించి సేకరించిన భావాల సముదాయం. సామాజిక డార్విన్ వాదులనబడే వారు చెప్పే భావాల్ని డార్విన్ కానీ, వెలెస్ కానీ ఎప్పుడు పేర్కొనలేదు. అంతేకాదు, డార్విన్ వేలెస్ పండితుల పరిణామ సిద్ధాంతాన్ని ఆమోదించిన 19వ శతాబ్దికి చెందిన పండితులెవ్వరూ కూడా ఈ భావాల్ని తమ రచనలలో పేర్కొనడం జరగ లేదు.

సామాజిక డార్విన్ సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన వారిలో ఇంగ్లీషు సమాజ శాస్త్రవేత్త (Sociologist) అయిన హెర్బర్ట్ స్పెన్సర్ (Herbert Spencer) ముఖ్యుడు. వ్యక్తులు పెద్దపెద్ద తప్పుల్ని చేస్తున్నప్పుడు వారిని నిరోధించక అనుమతించడం మంచి ఎందుకంటే దానివల్ల మూర్ఖులూ, ఏ విషయం పట్టించుకోని తలస్సంగా ఉండే వ్యక్తులూ క్రమేపి సమాజం నుండి తొలగించబడతారనీ, అప్పుడు మానవజాతి బాగా అభివృద్ధి పొందగలదనీ స్పెన్సర్ వాదించాడు. ఉదాహరణకు స్పెన్సర్ చెప్పిన ఒక విషయాన్ని తీసుకుందాం. నిపుణుడైన వైద్యుని దగ్గరకు చికిత్సకోసం వెళ్లాలని తెలియని ఒక అమాయకుడు బూటకపు వైద్యుని దగ్గరకు వెళ్లడంవల్ల అతడు మరణిస్తాడు. ఇటువంటి మూర్ఖులు మానవజాతి నుండి తొలగించబడడంవల్ల మానవజాతి అభివృద్ధి పొందుతుంది. సమాజంలో తప్పుడు నివేదికల్ని ఇచ్చేవారి బారినుండి, చట్టవిరుద్ధంగా వైద్యం చేసేవారి బారినుండి చట్టాల్ని రూపొందించడం ద్వారా ప్రజల్ని రక్షించడ మనేది ప్రకృతి చర్యకు వ్యతిరేకమని స్పెన్సర్ భావించాడు. అందువల్ల ప్రకృతి చర్యను వ్యతిరేకించడానికి చట్టాలు చేయకుండా ఉండడమనేది ప్రభుత్వం యొక్క నైతిక విధి అని స్పెన్సర్ పేర్కొన్నాడు. వివిధ సమాజాల మధ్య ఏర్పడే యుద్ధాలు అనివార్యమనీ, అవి మానవాళికి అభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయనీ స్పెన్సర్ భావించాడు. ఇటువంటి యుద్ధాలు జరగడంవల్ల అధమం (Inferior) గా స్థితిలో ఉండే జాతులకు చెందిన ప్రజల్ని చంపివేయడం, అధమస్థాయిలో ఉండే సంస్కృతుల్ని నిర్మూలించడం జరుగుతుందని స్పెన్సర్ అభిప్రాయపడ్డాడు. స్పెన్సర్ ఉద్దేశాలు పాశ్చాత్య తెల్లజాతుల సామ్రాజ్యాధిపత్యాన్ని హేతుబద్ధంగా వివరించడానికి తోడ్పడ్డాయి.

వివిధ జాతులలో అంతర్గతంగా ఉండే స్వాభావిక లక్షణాలు వివిధరకాలైన సంస్కృతులలో వ్యత్యాసాలు ఏర్పడ్డానికి తోడ్పడతాయని స్పెన్సర్ పేర్కొన్నాడు. ప్రాచీన గ్రీకు ప్రజలు స్వతంత్రంగా జీవించడానికి ఎక్కువగా అభిమానించేవారనీ, ఇది ఆ ప్రజలలో ఉండే అంతర్గతమైన స్వాభావిక లక్షణమనీ స్పెన్సర్ భావించాడు. అందువల్లనే ప్రాచీన గ్రీకు ప్రజలు గొప్ప సామ్రాజ్యాన్ని నిర్మించారనీ, వారి సంస్కృతి ఇతర జాతుల సంస్కృతులన్నిటికన్నా ఉన్నతమైనదనీ స్పెన్సర్ పేర్కొన్నాడు. అయితే ఇన్కాస్ (Incas), అజ్‌టెక్స్ (Aztecs) అనే జాతుల ప్రజలు అంతర్గతంగా విధేయులుగా ఉండే స్వభావాన్ని కల్గి ఉంటారనీ, అందువల్లనే ఈ జాతులవారు ఎటువంటి పోరాటమూ లేకుండానే వలస వచ్చిన యూరోపియన్లకు లొంగిపోయారనీ స్పెన్సర్ అభిప్రాయపడ్డాడు. తెల్లజాతివారికి ఉన్నతమైన ప్రజ్ఞాపాటవాలూ ఉన్నతమైన సంస్కృతీ ఉన్నదనీ అందువల్లనే వారు ఇతర జాతులకు పరిపాలకులయ్యారనీ కూడా స్పెన్సర్ భావించాడు. సామాజిక డార్విన్ సిద్ధాంతాన్ని అనుసరించిన వారిలో మాక్స్‌ముల్లర్ (Max Muller) కూడా ముఖ్యుడు. ఇతను కూడా జాతిపరమైన మానసిక భేదాలు వివిధ సంస్కృతులలో ఉండే భేదాలను కారణమని భావించినాడు. నీగ్రోలకు మానసిక శక్తులు తక్కువగా ఉండుటచేతనే వారి సంస్కృతి కూడా చాలా తక్కువ స్థాయిలో ఉన్నదని మాక్స్ ముల్లర్ పేర్కొన్నాడు.

L. M. మోర్గాన్ (L. M. Morgan) అమెరికా దేశానికి చెందిన పరిణామ సిద్ధాంతకర్త. ఇతని అభిప్రాయ ప్రకారం వివిధ జాతులకూ వివిధ స్థాయిలలో మానసిక పరమైన శక్తి సామర్థ్యాలుంటాయనీ, ఆర్యజాతికి అత్యున్నతమైన మానసిక శక్తి సమార్థ్యాలున్నాయనీ మోర్గాన్ భావించాడు. ఒక జాతి యొక్క సాంస్కృతిక

BRAOU

ఔన్నత్యం అనేది ఆజాతి యొక్క మానసికశక్తి సామర్థ్యాలపై ఆధారపడి ఉంటుందనీ, ఒకజాతి ఔన్నత్యం అనేది అజాతి యొక్క సాంస్కృతి ఔన్నత్యానికి ప్రమాణమనీ మోర్గాన్ పేర్కొన్నాడు.

E. B. టైలర్‌కు కూడా దాదాపు ఇదేరకం ఉద్దేశం ఉంది. వివిధ జాతులూ వివిధ రకాలైన మానసిక శక్తుల్ని కలిగి ఉంటారనీ, అందువలే ప్రజ్ఞాపాటవాల విషయంలోనూ, నైతిక పరమైన విషయాలలోనూ ఆయాజాతులు వాటి యొక్క మానసిక శక్తులలో ఉండే తేడాంవల్ల వివిధ రకాలైన సంస్కృతుల్ని రూపొందించుకుంటారని టైలర్ భావించాడు.

### 10.3.3 జాతితత్వ సిద్ధాంతాలు

వంశపారంపర్యంగా సంక్రమించే జన్యుసంబంధమైన లక్షణాలవల్ల కొన్ని జాతులు మరికొన్ని జాతులకన్నా ఉచ్ఛస్థాయిలో ఉంటాయని భావించే దానిని జాతితత్వం (Racism) అని అంటారు. జాతి తత్వాన్ని విశ్వసించే వారిని జాతితత్వ వాదులు (Racist) అని పిలుస్తారు.

సాంస్కృతిక వైవిధ్యం, సాంస్కృతిక ఉచ్ఛస్థితి అనేవి జాతివైవిధ్యంవల్లా, జాతి ఉచ్ఛస్థాయివల్లా ఏర్పడతాయని జాతితత్వ వాదులు అభిప్రాయపడుతూ ఉంటారు. శ్వేతజాతి (White Race) ఉన్నతమైన జాతిఅనీ నలుపు, పచ్చ రంగులు కలిగిన జాతులు హీనజాతులు (Inferior Races) అనీ జాతితత్వ వాదులు భావిస్తూ ఉంటారు. జర్మనీ, బ్రిటన్, అమెరికా సంయుక్త రాష్ట్రాలలో కొందరు శాస్త్రజ్ఞులు ఆర్యసిద్ధాంతం (Aryan Theory) అనే దానిని ప్రతిపాదించారు. ఆర్య సిద్ధాంతం ప్రకారం ఉత్తర ఐరోపాలోని ఒక తెల్లజాతి ఉన్నతమైన జాతి అని భావించడం జరుగుతుంది. నిర్మూలనావాదులు (Abolitionists) అనేవారు కొందరున్నారు. నిర్మూలనావాదులు జాతిసమానత్వాన్ని, బానిస విధాన నిర్మూలనను ప్రబోధించారు. అయితే ఈ నిర్మూలనా వాదుల దృష్టిలో పసుపురంగు, నలుపు రంగు గల జాతులు ఉన్నతమైనవి. ఈ నిర్మూలనా వాదులసంఖ్య చాలా తక్కువ.

హీన జాతులకు చెందిన బానిసలను నియమించి కొన్ని ఉన్నతమైన జాతులు ప్రపంచంలోని అన్ని సంస్కృతులనూ, నాగరికతలనూ నిర్మించాయని జాతితత్వ వాదులు భావిస్తారు. ఉన్నత జాతులు చురుకైనవి. కాబట్టి చరిత్రలో అతిప్రధానమైన పాత్రను నిర్వహించాయనీ, హీన జాతులలో ఇటువంటి చురుకుతనం లేకపోబట్టి అవి ఇతరులకు ఆధీనంగా ఉండే పాత్రను నిర్వహించాయనీ కూడా ఈ జాతితత్వవాదులు అభిప్రాయపడతారు. సంస్కృతి, నాగరికతలలో ఏర్పడ్డ అభివృద్ధి జాతి పరంగా ఉండే ప్రత్యేకతలపై ఎటువంటి ప్రభావాన్నీ చూపవనీ, అయితే ఒక జాతియొక్క సహజమైన జైవిక లక్షణాల సంస్కృతీ, నాగరికతల అభివృద్ధీ లేక పతనం అనే వాటిని నిర్ణయిస్తాయని జాతితత్వ వాదులు భావిస్తారు.

శ్వేతజాతులన్నీ సమానమైన ఉన్నత స్థాయిలో ఉండవనీ, వీటిలో కొన్ని శ్వేతజాతులు మరికొన్ని శ్వేతజాతులకన్నా అభివృద్ధి చెంది ఉంటాయని జాతితత్వ వాదులు వాదిస్తారు. వివిధ శ్వేతజాతులూ వివిధ దేశాలలో పుట్టడంవల్ల వారిలో జైవికపరమైన వైవిధ్యాలు ఏర్పడతాయని వీరుభావిస్తారు. జాతి ఔన్నత్యం అనేది ప్రత్యేకంగా ఒక దేశంలో పుట్టడంవల్ల ఏర్పడుతుందని ఆరోపించేవారు. తమ దేశమే గొప్పదేశమని భావిస్తూ ఉంటారు. ఉత్తర ఐరోపాలోని కొందరు తాము ఉన్నతమైన జాతివారమనీ, తామే నిజమైన ఆర్యులమనీ భావిస్తారు. వీరిని నార్డిక్ జాతి (Nordic Race) అని పిలుస్తారు. జర్మను భాషలో నార్డిక్ అంటే "ఉత్తర ఐరోపా వాసి" (North European) అని అర్థం. నాగరికతల నిర్మాణతలూ, వాటిని సజీవంగా కొనసాగించేట్లు చేసేవారు నార్డిక్ జాతివారేనని జాతితత్వవాదులు వక్కాణించి చెపుతూ ఉంటారు.

నార్డిక్ జాతి అత్యుత్తమమైన జాతి అని భావించే జాతితత్వ సిద్ధాంత కర్తలలో ఫ్రెంచి దేశానికి చెందిన గోబిన్యూ (Gobineau), ఇంగ్లాండు దేశానికి చెందిన రిచ్చర్డ్ వేగ్నర్ (Richard Wagner), స్టీవర్ట్ ఛాంబర్లేన్ (Stewart Chamberlain) లు ముఖ్యులు. (1) శ్వేతజాతి (White Race) (2) పసుపు జాతి (Yellow Race) (3) నల్లజాతి (Black Race) అనే మూడు జాతులూ ప్రధానమైన జాతులని గోబిన్యూ భావించాడు.

మొదటగా రెండు జాతులు మిశ్రమం చెందినపుడు నాగరికత ఉద్భవిస్తుందని ఇతడు భావించినాడు. అయితే తెల్లజాతుల వారిలో పసుపుజాతికి, నల్లజాతికి చెందిన 'హీనరక్తం' (Inferior Blood) ఎక్కువగా కలిస్తే అది నాగరికత పతనానికి దారితీస్తుందని గోబిన్యూ అభిప్రాయపడ్డాడు. తన జాతి మిశ్రమ భావనను ఆధారంచేసుకుని ఇతడు చరిత్రకు భాష్యం చెప్పాడు.

రిచర్డ్ వేగ్నర్, గోబిన్యూ సిద్ధాంతానికి చాలా ప్రాధాన్యతనిచ్చాడు. గోబిన్యూ ఉద్దేశాన్ని కొంత మార్పుచేసి ఆ సిద్ధాంతాన్ని వేగ్నర్ జర్మనీదేశ చరిత్రకు అన్వయింపచేశాడు. జర్మనీ దేశంలో ట్యూటన్ (Tewton) ఔన్నత్యాన్ని ప్రదర్శించిన పరిపాలక వర్గం వారేకాక జర్మనీ దేశస్థులందరూ కూడా ఉన్నతమైనస్థితి కలిగినవారేనని వేగ్నర్ వాదించాడు. జర్మన్ ప్రజలు ట్యూటానిక్‌కు చెందిన రక్తాన్ని కలిగి ఉండడంవల్ల దానిని గౌరవించాలని బోధించాడు. జర్మన్ జాతి మిగిలిన జాతులకన్నా, జర్మన్‌భాష మిగిలిన భాషలకన్న, జర్మన్ సంస్కృతి మిగిలిన సంస్కృతులకన్నా అత్యుత్తమైనదని వేగ్నర్ అభిప్రాయపడ్డాడు. జర్మన్ భాషా, జర్మన్ సంస్కృతీ అనేవి జర్మన్‌జాతి లక్షణాలకు ప్రతిబింబాలని ఇతడు భావించాడు.

ఛాంబర్లిన్ జర్మన్ జాతివాదాన్ని ఇంకా ముందుకు నడిపించాడు. ఏసుక్రీస్తు యూదు (Jews)లకు చెందినవాడు కాడనీ, ఇతడు ట్యూటన్‌కు చెందినవాడనీ ఛాంబర్లిన్ విశ్వసించాడు. దానికి కారణం చెపుతూ క్రైస్తవమత భావాలు ట్యూటన్ ప్రజలకు అనుకూలమైనవనీ అవి యూదులకు ప్రతికూలమైనవనీ ఇతడు పేర్కొన్నాడు. ఇతర దేశాలకు చెందిన మహనీయులలో కూడా ట్యూటన్ లక్షణాలున్నాయని ఇతడు కనుగొన్నాడు. మార్కోపోలో (Marco Polo), కొపర్నికస్ (Copernicue), గెలీలియోలు (Galilio) యదార్థానికి జర్మనీలే అని ఇతడు అభిప్రాయ పడ్డాడు. జాతి అనేది అంతర్గతమైనదనీ దానిని పరిశీలించడానికి కపాలశిఖరాన్ని (Skull) కొలతల్నీ, శరీరపురంగునూ, తదితర లక్షణాల్నీ ఆధారంగా చేసుకోకూడదనీ, అయితే జాతిని పరిశీలన చేయడానికి అంతర్ దృష్టి (Intuition) పై ఆధారపడి ఉండాలనీ ఛాంబర్లిన్ పేర్కొన్నాడు. హిట్లర్ యొక్క జాతిదురహంకారానికి గోబిన్యూ, ఛాంబర్లిన్‌ల సిద్ధాంతాలూ బీజాలు నాటాయని చెప్పాలి. జర్మన్‌ల జాతితత్వం లేక జాతి దురహంకారం యొక్క లక్షణమేమిటంటే వారు ప్రపంచంలోని అన్ని జాతుల్నీ అధిగమించి ఉండాలని భావించడం. మిగిలిన అన్ని జాతులూ జర్మన్ జాతికి విధేయతను ప్రదర్శించి వారికి బానిసలుగా మారే లక్షణాన్ని కల్గి ఉంటాయని జర్మన్ జాతి దురహంకారులు భావించడం జరుగుతుంది.

గోబిన్యూ, ఛాంబర్లిన్‌ల జాతి సిద్ధాంతాలు మొదటి ప్రపంచయుద్ధం తరవాత కాలంలో అమెరికన్ జాతి తత్వ వాదులు ప్రముఖమైనవిగా భావించారు. గోబిన్యూ సిద్ధాంతాన్ని వలసను వ్యతిరేకించేవారు ఎక్కువగా బలపరచారు. అమెరికాలో చాలా పూర్వ కాలంనాడు స్థిరపడిన అత్యున్నతమైన నార్డిక్ కౌ జాతిని ఐరోపాలోని తూర్పు, పడమర ప్రాంతాలనుంచి వలస వస్తున్నవారు బలహీన పరుస్తున్నారని వలసను వ్యతిరేకించేవారు భావించడం జరిగింది. అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని ఉన్నత జాతుల్ని వలస వస్తున్నవారున్నారని కొందరు అమెరికన్ పండితులు వాదిస్తున్నారు. నార్డిక్‌జాతి అత్యున్నతమైన జాతి అనీ, నార్డిక్ జాతి ప్రజలు ప్రపంచంలోని అత్యున్నతమైన సంస్కృతుల్నీ, నాగరికతల్నీ సృష్టించారనీ, వారు ప్రపంచాన్నంతటినీ పరిపాలించగల సమర్థులనీ ప్రచారం చేసే జాతి దురహంకార తత్వం 1940వ సంవత్సరం వరకూ ఎంతో ఉధృతంగా ఉండేది.

జాతి పరమైన వైవిధ్యాల్ని సక్రమంగా అవగాహన చేసుకోడానికి అంతర్ దృష్టి అవసరమని ఛాంబర్లిన్ ఒక పక్క వాదించగా, మరొకపక్క శారీరక లక్షణాల్ని లెక్కలోకి తీసుకోవడం ద్వారా జాతి లక్షణాల్ని నిరూపించాలని మరొకొందరు భావించడం జరిగింది.

అమెరికాకూ, ఐరోపాకూ చెందిన కొందరు మానవ శాస్త్రవేత్తలు వివిధ జాతులకు చెందిన ప్రజల మెదడు పరిమాణాన్నీ, వారి ప్రజ్ఞా పాటవాల్ని లెక్కకట్టి వివిధ జాతులూ వివిధ రకాలైన మానసిక శక్తుల్ని కలిగి ఉండి వివిధ రకాలైన సంస్కృతుల్ని నిర్మించారనే నిర్ణయానికి వచ్చారు. అంతేకాకుండా నార్డిక్ జాతి ప్రజలు అత్యున్నతమైన మానసిక శక్తుల్నీ నిర్మించారని ఈ మానవ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అయితే



BRAOU

## 10.5 సారాంశం

జాతి అనేది ఒక ప్రత్యేకమైన ప్రజా సమూహాన్ని సూచించేపదం. ఒక సమూహంలోని వ్యక్తుల మధ్య పరిమితమైన వ్యత్యాసాలున్నప్పటికీ వారందరూ ఒకే విధమైన సర్వ సాధారణ అనువంశిక లక్షణాల్ని కలిగి ఉండడం ద్వారా ఇతర ప్రజా సమూహాలలో స్పష్టంగా వేరుచేయబడే ఒక సమూహాన్ని జాతి అంటారు. వెంట్రుకలరంగు కేశాకృతి, తల ఆకృతి, శరీర ఆకృతి, భౌగోళిక సరిహద్దులు, జన్యుల లక్షణాలు వివిధ లక్షణాల్ని ఆధారంగా చేసుకొని ప్రజలు వివిధ రకాలైన జాతులుగా వర్గీకరించడం జరుగుతుంది.

## 10.6 పదకోశం

| | |
|---|---|
| 1. ఏకజన్య సిద్ధాంతం (Monogonism) | మానవులంతా ఒకే పూర్వీకుల సంతతి వారనీ మానవులంతా ఒకే జాతి వర్గంవారనీ, వివిధ మానవ సమూహాలలో గోచరించే వైవిధ్యాలు వివిధ వాతావరణ పరిస్థితుల వల్ల ఏర్పడినవనీ తెలియజేసే సిద్ధాంతం. |
| 2. బహుజన్య సిద్ధాంతం (Polygonism) | మానవులలో అనేక జాతులున్నాయనీ, ఒకొక్క జాతి ప్రత్యేకంగా సృష్టింప బడిందనీ చెప్పు సిద్ధాంతాం. |
| 3. జాతి తత్వం (Racism) | వంశపారంపర్యంగా సంక్రమించే జన్యు లక్షణాల వల్ల కొన్ని జాతులు మరికొన్ని జాతులకన్నా ఆధిక్యతను కలిగి ఉన్నాయనుకునే విశ్వాసం. |
| 4. సామాజిక డార్విన్ సిద్ధాంతం (Social Drawinism) | ఈనాటి మానవ సామాజిక సాంస్కృతిక వ్యవస్థాపనను వివ రించడానికి లేక సమర్థించడానికి డార్విన్ వివరించిన జైవిక సూత్రాల్ని సవ్యంగాకానీ, అపసవ్యంగా కానీ ఉపయోగించుకోవడం. |

## 10.7 చదవదగిన గ్రంథాలు


Leech E. R. — Social Anthropology
Haddon — History of Anthropology
Nanda — Cultural Anthropology
Hoebel, E.A. — Man in the primitive world.
Evans Pritchard — Essays in Social Anthropology.


## 10.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు వ్రాయుము.

1. భావనను నిర్వచించి, వివరించండి.
2. జాతి పరమైన వర్గీకరణలో ఏర్పడే సమస్యలేమిటి?

3. ఏక జన్యు సిద్ధాంతాన్ని, బహుజన్యు సిద్ధాంతాన్ని విశ్వసించేవారు జాతిపరమైన, సాంస్కృతిక పరమైన భేదాల్ని ఏ విధంగా పరిశీలించారు?
4. సామాజిక డార్విన్ సిద్ధాంతం అంటే ఏమిటో వివరించి, 19వ శతాబ్దానికి చెందిన పరిణామవాదులు జాతికి సంస్కృతికీ గల సంబంధాన్ని ఎలా వివరించారో పేర్కొనండి.
5. జాతి తత్వవాదులు జాతికీ సంస్కృతికీ గల సంబంధాన్ని ఎలా వివరించారో పేర్కొనండి.
6. నార్డిక్ జాతి యొక్క సాంస్కృతిక, జాతిపరమైన ఆధిక్యతను గురించిన వేగ్నర్, ఛాంబర్లిన్‌ల అభిప్రాయాల్ని వ్యక్తం చేయడం.
7. జాతి, సంస్కృతులకు గల సంబంధాన్ని గురించిన శాస్త్రవేత్తల అభిప్రాయాలేమిటి.

II. ఈ కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయండి.
1. మానవ సమూహాల్ని జాతులుగా వర్గీకరించడంలో శారీరకపరమైన ఏ లక్షణాల్ని ఉపయోగిస్తారో వివరించండి.
2. ఏకజన్యు సిద్ధాంతం అంటే ఏమిటి ? దీనికి బహుజన్యు సిద్ధాంతానికి గల తేడా ఏమిటి ?
3. కెరొలస్ లెన్నియస్ పేర్కొన్న మానవ సమూహాల వర్గీకరణను పేర్కొనండి.
4. లెన్నియస్ పేర్కొన్న వర్గీకరణ గురించి బఫన్ ఉద్దేశాలేమిటి ?
5. సామాజిక డార్విన్ సిద్ధాంత మంటే ఏమిటి ?
6. జాతి, సంస్కృతుల గురించి హెర్బర్ట్ స్పెన్సర్ అభిప్రాయం ఏమిటి ?
7. నార్డిక్ జాతి ఆధిక్యత గురించి జాతితత్వ వాదుల అభిప్రాయం ఏమిటి ?
8. గోబిన్యు సిద్ధాంతంలోని ప్రధానాంశలేమిటి ?
9. నార్డిక్ ఔన్నత్యాన్ని గురించిన వేగ్నర్ సిద్ధాంతాన్ని వివరించండి.
10. నార్డిక్‌ల ఔన్నత్యాన్ని గురించిన ఛాంబర్లిన్ సిద్ధాంతాన్ని పేర్కొనండి.

BRAOU

# ఖండం – V

## కుటుంబం, వివాహం, బంధుత్వం


భాగం 11 : వివాహం : నిర్వచనం, లక్షణాలు, విధులు

భాగం 12 : వివాహ భాగస్థులను సంపాదించే మార్గాలు-వివాహ రూపాలు

భాగం 13 : కుటుంబం : నిర్వచనం, లక్షణాలు, విధులు

భాగం 14 : కుటుంబాల రకాలు

భాగం 15 : బంధుత్వం నిర్వచనం, బంధుత్వ పరిభాష

భాగం 16 : బంధు సమూహాలు – వంశం, గోత్రం, గోత్రకూటమి, ద్వశాఖ


BRAOU

# భాగం 11 : వివాహం, నిర్వచనం, లక్షణాలు, విధులు

విషయక్రమం

11.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
11.1 పరిచయం
11.2 వివాహం నిర్వచనాలు
    11.2.1 తొలి నిర్వచనాలు
    11.2.2 ఆధునిక నిర్వచనాలు
11.3 వివాహ లక్షణాలు
    11.3.1 నియమావళి
    11.3.2 భాగస్వామి ఎంపిక
    11.3.3 ఆర్థికాంశాలు
    11.3.4 ఆచారాలు
    11.3.5 నిబంధనలు
    11.3.6 నివాసం
    11.3.7 అధికారం
    11.3.8 స్థిరత్వం
11.4 వివాహ విధులు
    11.4.1 జైవిక విధులు
    11.4.2 ఆర్థిక విధులు
    11.4.3 సామాజిక విధులు
    11.4.4 విద్యా విధులు
11.5 సారాంశం
11.6 పదకోశం
11.7 చదవదగిన పుస్తకములు
11.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

## 11.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

వివాహం నిర్వచనాలను, లక్షణాల్ను విధులను పరిచయం చేయడం ఈ భాగం లక్ష్యం.

ఈ భాగం చదివిన తరువాత మీరు ।

1. వివాహాన్ని నిర్వచించగలరు.
2. వివాహం లక్షణాలను వివరించగలరు.
3. వివాహం యొక్క విధులను పేర్కొనగలరు.

## 11.1 పరిచయం

ఇంతకుముందు భాగంలో మనము జాతి, సంస్కృతి గురించి తెలుసుకున్నాము. ఈ భాగంలో వివాహం నిర్వచనాలను, లక్షణాలను, విధులను గురించి తెలుసుకుందాము.



B R A O U

## 11.2 వివాహం – నిర్వచనాలు

### 11.2.1 తొలి నిర్వచనాలు

అన్ని మానవ సమాజాలకు వర్తించే వివాహ నిర్వచనాన్ని రూపొందించడానికి గడచిన 120 సంవత్సరాలుగా మానవ శాస్త్రవేత్తలు అవిరళ కృషి చేశారు. ఈ మానవ శాస్త్రవేత్తలు రూపొందించిన నిర్వచనాల్ని రెండు రకాలుగా వర్గీకరించడం జరిగింది. 1955వ సంవత్సరానికి ముందర నిర్వచించిన నిర్వచనాలు ఒక వర్గానికి 1955వ సంవత్సరం తరువాత రూపొందించిన నిర్వచనాలు వేరొక వర్గానికి చెందుతాయి.

వివాహం రూపొందడానికి ఆధారమైన వివిధ ప్రమాణాల్ని తొలి నిర్వచనాలు తెలిపాయి. 19వ శతాబ్దానికి చెందిన పరిణామవాదుల ప్రకారం స్త్రీ పురుషులు కలసి నివసిస్తూ, తమకు గల పరస్పర లైంగిక హక్కుల్ని వారు స్పష్టంగా అంగీకరిస్తూ, మతపరమైన ఆచారాలచేత ఆమోదం పొందిన స్త్రీ పురుషుల సంయోగమే వివాహం (Wester Mark 1924). అయితే ఈ నిర్వచనం అన్ని మానవ సమాజాలకూ వర్తించే విధంగా లేదు. ఎందుకంటే కొన్ని సమాజాలలో మతపరమైన ఆచారాలతో సంబంధం లేకుండానే వివాహాలు జరుగుతాయి; కొన్ని సమాజాలలో దంపతులు ఒక ఇంట్లో కలసి నివసించడం జరగదు. మరికొన్ని సమాజాలలో దంపతులు వైవాహికేతర లైంగిక సంబంధాల్ని కూడా కలిగి ఉంటారు.

ఈ శతాబ్ది పూర్వార్ధంలో కొందరు మానవ శాస్త్రవేత్తలు రూపొందించిన నిర్వచనాలు కూడా దాదా ఇదే విధంగా ఉన్నాయి. ముర్డక్ పండితుని నిర్వచనాన్ని పరిశీలిద్దాం. ఒకేచోట నివసించడం పరస్పర ఆర్థిక సహకారాన్ని కల్గి ఉండడం, వ్యష్టి కుటుంబాన్ని రూపొందించడం, మొదలైన అంశాలతో కూడుకుని ఉన్న విశ్వవ్యాపిత సంస్థగా వివాహాన్ని ముర్డక్ నిర్వచించాడు. (Murdock 1949 : 8). అయితే ఈ నిర్వచనం కూడా అన్ని సమాజాలకూ వర్తించదు. ఎందుకంటే కేరళ లోని నాయరు వంశానికి చెందిన భార్యాభర్తలు వేరువేరు ఇండ్లలో నివసిస్తారు. వారిలో ఆర్థికపరమైన సహకారం ఉండదు. దానికితోడు వారి వివాహం వ్యష్టి కుటుంబ నిర్మాణానికి దారి తీయదు.

దీనికి భిన్నంగా ఉండే మరొక నిర్వచనాన్ని కొందరు మానవ శాస్త్రవేత్తలు రూపొందించారు. ఈ నిర్వచన ప్రకారం "వివాహమనేది స్త్రీ పురుషుల సంయోగం, ఈ సంయోగం ద్వారా ఆ యువతికి పుట్టిన సంతానం దంపతుల చట్టబద్ధమైన సంతానంగా ఆమోదింపబడుతుంది. (Seligman 1951 : 110). ఈ నిర్వచనం కూడా అన్ని మానవ సమాజాలకూ వర్తించదు. ఒక పురుషుడు అనేక మంది స్త్రీలతో కూడడం, ఒక స్త్రీ అనేకమంది పురుషులతో సంయోగం చెందడమనేది ఖచ్చితంగా చెప్పాలంటే వివాహం కానేరదు. న్యూయర్ అనే సమాజంలో ఒకే లింగానికి చెందిన వ్యక్తుల మధ్య వివాహం జరుగుతుంది. దీనిని "స్త్రీ వివాహం" అంటారు. భర్తను కోల్పోయిన ఒక స్త్రీ మగ సంతానం లేకపోతే చనిపోయిన తన భర్త పాత్రను అనుకరిస్తూ మరొక యువతిని వివాహం చేసుకుని, ఆమెకు సంతానం కల్గడానికి ఆమెతో కూడగుని బంధువుని లేక స్నేహితుని సహాయం కాంక్షిస్తుంది. ఆ విధంగా పుట్టిన సంతానం చనిపోయిన తన భర్త సంతానంగా భావింపబడుతోంది. న్యూయర్ సమాజంలోని ఈ స్త్రీ వివాహం అనేది స్త్రీ పురుషుల మధ్య జరిగే సంయోగం కాదు. పై నిర్వచనాన్ని లెక్కలోకి తీసుకుంటే ఇది వివాహం కానేకాదు.

అన్ని మానవ సమాజాలకూ వర్తించేటట్లు వివాహ నిర్వచనాన్ని రూపొందించడమనేది కష్టసాధ్యమైన విషయమని మానవ శాస్త్రవేత్తలు ఒక అభిప్రాయానికి వచ్చారు.

### 11.2.2 ఆధునిక నిర్వచనాలు

గడిచిన 25 సంవత్సరాలుగా వివాహ నిర్వచనం రూపొందించడం విషయంలో గొప్ప పునరాలోచన ఏర్పడింది. అన్ని మానవ సమాజాలకూ సంబంధించేట్లుగా ఉండే వివాహ నిర్వచనాన్ని రూపొందించడానికి

మానవ శాస్త్రవేత్తలు మళ్లీ ప్రయత్నాలు చేయడం మొదలు పెట్టారు. కాథలిన్ గోగ్ (Kathleen Gough) అనేక మానవ శాస్త్రవేత్త నిర్వచనం ప్రకారం వివాహం అనేది "ఒక స్త్రీ మరియు ఒకరు కానీ అంతకన్నా ఎక్కువమంది పురుషుల నడుమ ఉండే సంబంధం, ఆ సంబంధం నిబంధనల్ని అతిక్రమించకుండా ఆ యువతికి పుట్టే సంతానానికి వారు నివసించే సమాజం, లేక సమూహంలోని సభ్యులు సర్వసాధారణంగా జన్మతః సంక్రమింపచేసుకునే గౌరవాన్నీ, హక్కుల్నీ ఆ సంబంధం ఆ సంతానానికి కలుగచేస్తుంది. అయితే ఈ నిర్వచనం సూడాన్‌లోని ఆజందే తెగలో ఆమోదించే స్త్రీలింగ వివాహాల్ని గురించి వివరించలేకపోయింది.

విలియం స్టీఫెన్స్ నిర్వచనం ప్రకారం "వివాహం అనేది సమాజం న్యాయబద్ధంగా ఆమోదించిన లైంగిక సంయోగం, ఇది బహిరంగ తీర్మానంతో ప్రారంభమయి, శాశ్వత సంబంధాన్ని కొనసాగించడానికి కృత నిశ్చయంతో ఉండి దంపతులూ వారి భావి సంతానం మధ్యన పరస్పర ఆర్థిక బాధ్యతల్నీ స్పష్టమైన కొన్ని వైవాహిక బాధ్యతల్నీ తెలియపరచే న్యాయబద్ధమైన లైంగిక సంయోగమే వివాహం (Stephons 1963, 1-2). అయితే ఈ నిర్వచనం కూడా అనేక సమాజాలలోని వివాహ లక్షణాల్ని వదిలివేసింది. అనేక సమాజాలలో కొంత నిర్ణీత కాలంలో మైథునం (Intercourse) నిషేధింపబడి ఉంటుంది. దానికి తోడు మరికొన్ని సమాజాలలో వైవాహికేతర లైంగిక సంబంధాలు ఆమోదింపబడతాయి. విడాకుల రేటు ఎక్కువగా ఉన్న సమాజాలతో వివాహ సంబంధాలు శాశ్వతంగా కొనసాగవు. కొన్ని కొన్ని సమాజాలలో స్త్రీ పురుషుల సంయోగం ఎటువంటి వైవాహిక ఒప్పందాన్ని కల్గి ఉండదు. వీటన్నిటినీ పరిశీలిస్తే స్టీఫెన్స్ నిర్వచనం కూడా అన్ని సమాజాలకూ వర్తించదు. అన్ని సమాజ పరిస్థితులకూ వర్తించే విధంగా వివాహ నిర్వచనాలను రూపొందించడం కష్టమని దీనిని బట్టి మనకు తెలుస్తోంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

వివాహాన్ని నిర్వచించండి.

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

## 11.3 వివాహం – లక్షణాలు

### 11.3.1 నియమావళి (Charter)

వివాహాలకు ఒక నియమావళి ఉంటుంది. వివాహ నియమావళి అనేది వివాహం ఎందుకు పుట్టింది, దీని ఆశయాలేమిటి అనే వాటిని విశదపరుస్తుంది. ఒక సమాజంలో ఉండే వివాహ నియమావళి మరొక సమాజంలో ఉండే నియమావళికి భిన్నంగా ఉంటుంది. కొన్ని సమాజాలలో వివాహాన్ని దైవసృష్టిగా భావిస్తారు. మరికొన్ని సమాజాల వారు ఆ సమాజ ప్రాచీనుల మానసిక సృష్టిగా భావిస్తారు. ఈ విధంగా వివాహ ఉనికిని గురించి భిన్నాభిప్రాయాలుంటాయి. వివాహ లక్ష్యాలు కూడా సమాజానికి సమాజానికి మారుతూ ఉంటాయి. కొన్ని సమాజాల ప్రకారం స్త్రీ పురుషుల మధ్య సన్నిహిత సంబంధాన్ని నెలకొల్పడమే వివాహ లక్ష్యం; మరికొన్ని సమాజాల ప్రకారం సంతానోత్పత్తిని గావించి వంశాన్ని శాశ్వతంగా కొనసాగేట్లు చేయడం వివాహ లక్ష్యం. సైబీరియాలోని చుక్చీ తెగలో వివాహ లక్ష్యం ఇలా ఉంటుంది. పురుషుడు వేటాడి తెచ్చిన



BRAOU

జంతువుల్ని శుభ్రపరచి వాటి మాంసాన్నీ, చర్మాన్నీ తియ్యడానికి ఆహారం వండడానికి, దుస్తుల్ని తయారు చేయడానికి పురుషునికి స్త్రీ అవసరం ఎంతైనా ఉంటుంది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి వివాహం స్త్రీ పురుషుల్ని సంయోగ పరుస్తుంది. ఆర్కిటిక్ సముద్రంలోని కెనడా దీవిలో నివసించే ఎస్కిమో పురుషులు తాము పెద్ద పెద్ద పడవల్ని, నడుపుతున్నపుడు వాటిని క్రమబద్ధంగానూ వరుస క్రమంలో ఉంచడానికి స్త్రీలను పెళ్లిచేసుకుంటారు. సంపూర్ణ జీవనాన్ని కొనసాగించడానికి మనుషులకు అవసరమైన లైంగిక, ఆర్థిక, తదితర అత్యవసరం కార్యకలాపాలుగా కూడుకుని ఉండి, సమాజం ఆమోదించిన స్త్రీ పురుషుల సన్నిహిత సంబంధం అనేది దాదాపూ అన్ని మానవ సమాజాలూ అంగీకరించే వివాహ లక్ష్యంగా చెప్పవచ్చు. ఇదంతా గమనిస్తే వివాహానికి ప్రధానమైన రెండు లక్ష్యాలున్నాయి. అవి ఏమిటంటే కుటుంబ స్థాపన; దైనందిన జీవితానికి కావలసిన సహకారాన్నీ భద్రతనూ కలుగుచేసుకోవడం. వివాహ నియమావళి తెలియజేసే ప్రాథమికాంశాలేమిటంటే లైంగిక సాన్నిహిత్యం, వంశం, శ్రమ, ఆస్తిపాస్తులూ, బాంధవ్యాలూ, విస్తృత సాంఘిక సంబంధాలూ వివాహ ఉనికిని సమర్థిస్తూ వివాహ నియమావళి ఈ అంశాల్ని తెలియబరుస్తుంది.

### 11.3.2 జీవిత భాగస్వామి ఎంపిక

జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకోవడమనేది కూడా ఒక వివాహ లక్షణమే కొన్ని సమాజాలలోని వ్యక్తులు తమ జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకోవడంలో స్వేచ్ఛను కలిగి ఉంటారు. అయితే చాలా సమాజాలలో వ్యక్తులకు ఈ విషయంలో స్వేచ్ఛ ఉండదు. వివాహాన్ని తల్లిదండ్రులు కానీ, బంధువులు కానీ ఏర్పాటు చేస్తూ ఉంటారు.

ప్రేమ, కామవాంఛ, ఒంటరితనం, సంతానం కావాలనే కోరిక, సంపూర్ణ ప్రయోజనమని హోదా పొందాలనే ఆంకాంక్ష, తమ సందుల పెంపకాన్ని అభివృద్ధి పరచుకోవాలనుకోవడం, పడవల్ని నడపడంలో సహకారం, పొలంలో పంటలు పండించుకోవడంలో సహకారం మొదలైన ప్రత్యేక కోర్కెలు స్వేచ్ఛగా తమ జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకోనే అవకాశం కల సమాజాలలో ఆ స్వేచ్ఛకు కారణాలుగా ఉంటాయి. అయితే కొన్ని సమజాలలో ఇటువంటి స్వేచ్ఛ లేదని తెలుసుకున్నాము. అలా స్వేచ్ఛ లేకపోవడానికి కొన్ని ప్రధాన కారణాలున్నాయి. అవి ఏమిటంటే కన్యాశుల్క పరిమితి, కాబోయే దంపతుల బంధు వర్గ గౌరవ మర్యాదలూ, దేవర న్యాయం (Levirate), భార్యభగనీ న్యాయం (Sorratc) మొదలైన భాధ్యతలూ, వివాహ ఏర్పాట్లకు సంబందించిన సంప్రదాయాలూ మొదలైనవి.

వయోపరిమితులు, వ్యక్తిగత లక్షణాలు కూడా జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకోవడంలో ముఖ్యపాత్ర వహిస్తాయి. ఆడవాళ్లు ఏ వయసులో వివాహమాడాలి, మగవాళ్లు ఏ వయసులో వివాహమాడాలి అనే విషయాలు సమాజాల్ని బట్టి మారుతూ ఉంటాయి. కొన్ని సమాజాలలో వధూవరులిద్దరూ సమాన వయస్కులై ఉంటారు. మరి కొన్ని సమజాలలో వధూవరులలో ఒకరు మరొకరికన్నా కొంత పెద్దవారై ఉంటారు. మరికొన్ని సమాజాలలో ఒకరికన్నా మరొకరు అనుభవజ్ఞులై ఉండాలి. ఇక వధూవరుల వ్యక్తిగత అర్హతల విషయానికొద్దాం. చక్కని శరీర సౌష్టవం, కష్టించి పనిచేయడం, పొదుపరితనం, నిజాయితీ, వినయం, శీలం అనేవి మంచి భర్తగానూ, మంచి భార్యగానూ ఏర్పడ్డానికి తోడ్పడతాయి.

---

**మీ అవగాహనను పరీక్షించుకోండి**

నియమావళి అంటే ఏమిటి?

...........................................................................................................................................

...........................................................................................................................................

...........................................................................................................................................

...........................................................................................................................................



B R A O U

జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకోవడానికి స్వేచ్ఛ లేకపోవడానికి ప్రధాన కారణాలేమిటి?

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

### 11.3.3 ఆర్థిక వ్యవహారాలు

వివాహ సంస్థలో ఆర్థిక వ్యవహారాలకు కూడా ప్రాధాన్యత ఉంది. చాలా సమాజాలలో కన్యాశుల్కం ఇవ్వడం ఒక ఆచారం. అలా కాకుండా వరుని కుటుంబం వారు కానీ అతని బంధువులు కానీ వధువు కుటుంబ వారికీ లేక ఆమె బంధువులను కొంత సొమ్మును ఇవ్వడం జరుగుతుంది. మరికొన్ని సమాజాలలో వధుసేవ ఉంటుంది. అంటే కన్యాశుల్కం ఇవ్వడానికి బదులు వరుడు వధువు కుటుంబానికి సేవలు చేస్తాడు. మరికొన్ని సమాజాలలో బహుమతి మార్పిడి ఉంటుంది. అంటే వివాహ సంబంధాన్ని ఏర్పరచుకోబోయే రెండు సమూహాల వారే సమాన విలువైన బహుమతుల్ని ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకుంటారు. కొన్ని సమాజాలలో వధువులను పరస్పరం మార్పిడి చేసుకుంటారు. ఒక వ్యక్తి తన సోదరిని కానీ లేక తన బంధువుల యువతిని కానీ ఎదుటి సమూహంలోని వ్యక్తికిచ్చి అతని సోదరిని తాను వివాహమాడతాడు. సొమ్ము ఏ రూపంలోనూ ఇవ్వడం జరుగదు. మరికొన్ని సమాజాలలో వధువు కుటుంబం వారే వరుని కుటుంబం వారికి కానీ అతని బంధువులకు కానీ కొంత సొమ్మునిస్తారు. పెళ్లిలో ఇచ్చే పారితోషికం చాలా సమాజాలలో కన్యాశుల్కం రూపంలోనే ఉంటుంది. ముర్డక్ (Murdock) పరిశీలించిన 565 సమాజాలలోని 60 శాతం సమాజాలలో కన్యాశుల్కం ఆచార పద్ధతి ఉన్నది. 13 శాతం సమాజాలలో వధుసేవ, 3 శాతం సమాజాలలో వరకట్నం ఇవ్వడం వివాహాచారాలుగా ఉన్నాయి.

### 11.3.4 ఆచారాలు

వివాహాచారాలు వివిధ సమాజాలలోనూ విభిన్న రూపాలలో ఉంటాయి. మతపరమైన ఆచరణలూ, ఉపవాసం, తాగుడు, పాటలూ, నృత్యాలూ, ఆడంబరాలు, విచిత్ర వేషాలు - ఈ విధంగా వివాహాచారాలు అనేక రూపాలలో ఉంటాయి. చాలా తక్కువ సమాజాలలో వివాహాచారాలుండవు. కొన్ని సమాజాలలో వివాహాచారాలు కొద్దిపాటే ఉంటాయి. ఎక్కువ సమాజాలలో దీర్ఘకాలం జరిగే మతపరమైన వివాహ తతంగాలుంటాయి. సాధారణంగా ఒక దాని తరువాత మరొకటి వరుసక్రమంలో జరిగే ఈ వివాహ తతంగలు కొన్ని రోజుల దగ్గర నుండి కొన్ని నెలల వరకూ జరుగుతుంటాయి.

కొన్ని సమాజాలలో పెళ్ళి నిశ్చయం జరిగే ప్రధానాలూ, పారితోషికాల్ని పరస్పరం ఇచ్చిపుచ్చుకోవడం, మొదలైన తతంగాలు ఆడంబారానికి చిహ్నాలుగా ఉంటాయి. తరువాత జరిగే పెళ్ళితంతులూ, ఇంద్రజాలం, మతపరమైన ఆచరణలూ, అవమానించడం ద్వారా ఆగ్రహాన్ని వ్యక్తం చేయడం, ఆడ - మగ పెళ్లి వారి మధ్యన ఏర్పడే పోట్లాటలూ, శీల పరీక్షలూ, దంపతులకు సూచనలు, వివాహ ఒప్పందాన్ని ఖాయ పరుచుకోవడం, ఊరేగింపులూ, దంపతుల్ని సంధానపరిచే చిహ్నంగా వారి జుట్టు పెనవేయడం వంటి మతపరమైన తంతులూ, పెళ్లికి కులబహుకరణ, కన్యాశుల్కానికి అవశేష చిహ్నంగా ఉండే ఉంగరాన్ని ఇవ్వడం మొదలైన అనేక ఆచారాల్ని వివాహ సమయంలో ఆచరించడం జరుగుతుంది.

### 11.3.5 నిర్దిష్ట నియమాలు

సామాజిక ఒత్తిడుల ప్రభావ కారణంగా కొన్ని వివాహానికి సంబంధించిన నిర్దిష్ట నియమాలు ఏర్పడ్డాయి. ఈ నియమాలు నిర్దిష్టపరంగానూ, సాంప్రదాయ లిఖితంగాను, కొన్ని అధిగణన పరంగానూ ఉంటాయి. నిషిద్ధ

నియమాలు ఏ వ్యక్తిని వివాహ మాడాలో చెపుతాయి. అది గణన నియమాలు ఒక వ్యక్తి తాను ఎవరిని పెళ్లి చేసుకోవడానికి ప్రత్యేక హక్కులు ఉంటాయో తెలియజేస్తాయి.

నిషిద్ధ నియమాలు అగమ్యగమనం (వావి వరుసలు లేకుండా సంభోగించడం) పై విధింపబడే ఆంక్షల రూపంలో ఉంటాయి. తండ్రీ - కూతురూ, తల్లీ - కొడుకు, సోదరుడు - సోదరీ మొదలైన రక్త బంధువుల మధ్య లైంగిక సంబంధం ఏర్పడ్డం కానీ, వివాహం జరగడం కానీ సంభవిస్తే దానిని అగమ్యగమనం (Incest) అని పిలుస్తారు. ప్రాచీన ఈజిప్ట్, ఇన్కాన్, పెరూ, హవాయ్‌లకు చెందిన రాజవంశాల వారు కొన్ని మతపరమూ, రాజకీయ పరమూ అయిన కారణాల వల్ల సోదరుడూ - సోదరిలకు మధ్య వివాహాన్ని అనుమతించడం జరిగింది. అయితే ఈ ఆచారం రాజవంశాల వరకే పరిమితమై ఉండేది. ఇతరులకు ఇది వర్తించదు. ఇలాంటి కొన్ని రాజవంశాలలో తమ ప్రపంచ వ్యాప్తంగా అగమ్యగమనం నిషేధించబడింది.

ఇక సాంప్రదాయ విహిత వివాహ నియమాలకు వద్దాం. సాంప్రదాయ విహిత వివాహ నియమాలు అంతర్వివాహం, బహిర్వివాహం రూపాలలో ఉంటాయి. ఒక వ్యక్తి తన జీవిత భాగస్వామిని తన బంధువర్గం, తన సమూహం నుండి కాక బయటి నుండి ఎంపిక చేసుకునే నియమాన్ని బహిర్వివాహం (Exogamy)అని పిలుస్తారు. బహిర్వివాహం తిరిగి అనేక రూపాలలో ఉంటుంది. వంశ బహిర్వివాహం, గోత్ర బహిర్వివాహం, గోత్ర కూటమి బహిర్వివాహం, ద్విశాఖ బహిర్వివాహం, గ్రామ బహిర్వివాహం అని బహిర్వివాహం అనేక రూపాలలో ఉంటుంది. దీని అర్థమేమిటంటే ఒక వ్యక్తి తన వంశానికి, గోత్రానికి, గోత్రకూటమికి, ద్విశాఖకూ, గ్రామానికి చెందిన వ్యక్తిని కాక అన్యుల్ని వివాహమాడాలి. ఈ బహిర్వివాహ పద్ధతి ఎందుకు ఏర్పడిందో వివరిస్తూ మానవ శాస్త్రవేత్తలు అనేక సిద్ధాంతాల్ని రూపొందించారు. వాటిని పరిశీలిద్దాం.

(i) ఎడ్వర్డ్ బర్నెట్ టైలర్ సిద్ధాంత ప్రకారం పాతరాతి యుగంలో వేటాడ్డం, ఆహారాన్ని సేకరించడం చేసే జట్లు అదే కాలంలో నివసించే ఇతర సముదాయాల వారితో శాంతియుత సహజీవనం చేయాలనుకునే వారు. అలా చేయడానికి వారి స్త్రీలను వీరు, వీరి స్త్రీలను వారు వివాహం చేసుకునే వారు. సమూహాల మధ్య ఏర్పడ్డ ఈ వైవాహిక మార్పిడి పద్ధతి వారు మనుగడ కొనసాగించడానికి తోడ్పడే ఒక ముఖ్య అవసరంగా ఏర్పడింది. అంటే అతి ప్రాచీన కాలంలోని ప్రజలు శాంతియుత సహజీవనం చేయడానికి బహిర్వివాహాల్ని ఆచరించేవారు. అతి ప్రాచీన కాలంలో ఏర్పడ్డ ఈ ఆచారం ఈనాటి వరకూ కొనసాగుతూనే ఉంది.

(ii) వెస్టర్ మార్క్ మహాశయుని ఉద్దేశం ప్రకారం ఒకే గ్రామంలో నివసించే పిల్లలు లైంగికంగా ఒకరినొకరు ఆకర్షించుకోలేక పోవచ్చు. పరిచయం బాగా ఉన్నందువల్ల ఒకరి లోటు పాట్లు మరొకరికి తెలుస్తాయి. దానిలో ఒకరంటే మరొకరికి గౌరవం తగ్గుతుంది. పరిచయం ఉన్నటువంటి వారి యెడల ఏర్పడే ఇటువంటి అయిష్టత వల్లనే బహిర్వివాహ ఆచారం ఏర్పడ్డం, అది ఈనాటి వరకూ కొనసాగడం జరిగింది. (Westermark 1929 : 36 - 37).

(iii) ఆడ్రీ రిచర్డ్స్ (Audrey Richards) సిద్ధాంతం ప్రకారం వేటాడ్డం, ఆహారాన్ని సేకరించడం మొదలు కార్యకలాపాలూ చేసే దశలో ఉండే సమాజాల వారికి ఆహారం లభ్యం కావడం కష్టంగా ఉండేది. ఇటువంటి సమాజాలకు స్త్రీలు, పిల్లలూ భారంగా ఉండేవారు. ఈ భారం నుండి తప్పించుకోడానికి ఆడపిల్లల్ని చిన్నతనంలోని చంపివేసేవారు. ఇది స్త్రీ శిశుహత్య (Female infanticide)కు దారి తీసింది. స్త్రీ శిశుహత్యల వల్ల ఆడవారి కొరత ఏర్పడింది. అందువల్ల బయటి సమాజాల నుండి స్త్రీలను తెచ్చుకుని వివాహమాడవలసిన ఆవశ్యకత ఏర్పడింది. దానివల్ల బయటి సమాజాలతో పోరాడి స్త్రీలను అపహరించవలసి వచ్చేది. ఇది వధూ పరిగ్రహణకు దారి తీసింది. చాలా ఆదిమ సమాజాలలో ఒక సామెత ఉంది. అది ఏమిటంటే "మేము పోరాడిన వారినే వివాహమాడతాం"; "మేము మా శత్రువులను వివాహం చేసుకుంటాం" ఈ సామెతలు పరిగ్రహణ వివాహాల్ని స్పష్టంగా తెలియచేస్తున్నాయి. ఈ విధంగా ఆలోచిస్తే బహుశ ఆహార కొరత బహిర్వివాహం ఉద్భవించడానికి కారణం కావచ్చు. (Richards 1939).

(iv) అనేక మానవ శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం బహిర్వివాహ పద్ధతి అనేది వంశం, గోత్రం, గోత్రకూటమి, ద్వేశాఖల వంటి ఏక వంశానుక్రమం కల్గిన సమూహాలలో ఎక్కువగా ఉంటుంది. ఇటువంటి వంశక్రమం కల్గిన సమూహాల వారు తామందరు రక్తబంధువులమనీ, ఒకే వంశం వారి మధ్య వివాహాలు నిషేధం అనీ వారు భావించడం వల్ల బహిర్వివాహం ఉద్భవించింది.

అంతర్వివాహం (Endogamy) అనేది అన్యసమూహాల వారిని కాకుండా తమ సమూహంలోని వారినే పెళ్ళి చేసుకునే పద్ధతి మన దేశంలోని అనేకమంది ఆదిమ తెగల వారు తమ తెగలో వారినే వివాహమాడతారు. అదే విధంగా మన దేశంలోని అనేక కులాల వారు తమ కులం వారిని పెళ్లి చేసుకుంటారు. అన్యుల్ని వివాహమాడరు. తమ సమూహ పవిత్రతను కాపాడుకోవడం కోసం, తమ జైవిక లక్షణాలు సంకరం కాకుండా ఉంచుకోవడం కోసం అతర్వివాహపద్ధతిని అనుసరించడం జరుగుతుంది.

అధిగణన వివాహ నియమం ప్రకారం ఒక వ్యక్తికి ప్రత్యేకించి కొందరు బంధువుల్ని వివాహం చేసుకునే హక్కు ఉంటుంది. దేవర న్యాయం, భార్య భగనీ న్యాయం అనేవి అధిగణన వివాహాలకు చక్కని ఉదాహరణలు. తల్లి సహోదరుల సంతానాన్ని వివాహం చేసుకోవడం, తండ్రి సహోదరి సంతానాన్ని వివాహం చేసుకోవడం అనేవి కూడా అధిగణన వివాహాలే. ఈ రకం వివాహాల్ని మానవశాస్త్రవేత్తలు రెండు విధాలుగా పేర్కొన్నారు. ఇద్దరు అన్నతమ్ముల సంతానం మధ్య జరిగే వివాహాన్నీ లేక ఇద్దరు అక్కచెల్లెళ్ల సంతానం మధ్య జరిగే వివాహాన్ని 'సమాంతర పిత్రీయ సంతతి వివాహం' (Parellel Cousin Marriage) అని పిలుస్తారు. ఒక వ్యక్తి తన తండ్రి సోదరి సంతానాన్ని కానీ లేక తల్లి సోదరుడి సంతానాన్ని కానీ వివాహమాడితే ఆ వివాహాన్నీ 'మేనరికం వివాహం' (Cross Cousin Marriage) అని పిలుస్తారు.

పితృవంశీయ మేనరికం, మాతృవంశీయ మేనరికం అనే రెండు విధాల మేనరిక వివాహాలున్నాయి. ఒక వ్యక్తి యొక్క తల్లి సోదరుడి సంతానం మాతృవంశీయ మేనబిడ్డ అని పిలవబడుతుంది. ఆ వ్యక్తి యొక్క తండ్రి సోదరి సంతానం పితృ వంశీయ మేనబిడ్డ అని పిలువబడుతుంది. మాతృ వంశీయ మేనరిక వివాహంలో మాతృవంశీయ మేనబిడ్డతో వివాహం జరుగుతుంది. పితృవంశీయ మేనరిక వివాహంలో పితృవంశీయ మేనబిడ్డతో వివాహం జరుగుతుంది.

ఇంకా వివరంగా చెప్పాలంటే పితృవంశీయ మేనరికం వివాహంలో ఒక వ్యక్తి తన తండ్రి సోదరి యొక్క కూతుర్ని వివాహం చేసుకుంటాడు. మాతృవంశీయ మేనరికంలో ఒక వ్యక్తి తన తల్లి యొక్క సోదరుడి కుమార్తెను వివాహం చేసుకుంటాడు. అటు తల్లి సోదరుడి కుమార్తెను గానీ, లేక తండ్రి సోదరి కుమార్తెను గానీ పెళ్లి చేసుకునే హక్కు ఉంటే ఆ ద్వంద్వ పద్ధతిని "ద్విపార్శ్య మేనబిడ్డ వివాహం" (Bilateral Cross Marriage) అని పిలుస్తారు.

మేనరిక వివాహాల సంఖ్యతో పోల్చిచూస్తే సమాంతరపిత్రీయ సంతతి వివాహాలు చాలా అరుదు. సమాంతర పిత్రీయ వంశ వివాహాలలో కూడా మాతృ వంశీయ వివాహాలకన్న పితృవంశీయ వివాహాలు ఎక్కువగా జరుగుతాయి.

ఐరోపా ఖండంలో తప్ప ప్రపంచంలోని దాదాపు అన్ని ప్రాంతాలలోనూ మేనరిక వివాహాలు విస్తరించి ఉన్నాయి. మన దేశంలో మేనరికం వివాహాలు దక్షిణ భారత ప్రాంతంలోనూ, ద్రావిడ భాషల్ని మాట్లాడే ప్రజల్లోనూ ఎక్కువగా జరుగుతాయి.

దేవర న్యాయ పద్ధతిలో ఒక వ్యక్తి తన సోదరుడు మరణించిన తరువాత అతని భార్యను వివాహ మాడతాడు. వీరికి జన్మించిన సంతానం చనిపోయిన వ్యక్తి యొక్క సంతానంగా భావించబడుతుంది. ఈ విషయంలో రెండవ భర్త చనిపోయిన తన సోదరుని పేరిట బీజోత్పత్తి చేస్తాడు. దేవర న్యాయం రెండు విధాలు. ఒక వ్యక్తి చనిపోయిన తన అన్నగారి భార్యను అంటే వదినగారిని వివాహం చేసుకోవడాన్ని 'కనిష్ఠ

దేవర న్యాయం' (Junior Levirate) అనీ; తన తమ్ముడు చనిపోయిన తరువాత అతని భార్యను అంటే మరదల్ని పెళ్లాడితే దానిని 'జేష్ట దేవర న్యాయం' (Senior Levirate) అని పిలుస్తారు.

ఒక యువతి చనిపోయిన తన సోదరి భర్తను పెళ్ళిచేసుకోవడాన్ని 'భార్య భగినీన్యాయం' (Sororate)అని పిలుస్తారు. భార్య భగినీన్యాయం ఆచారంగా ఉన్న చాలా సమాజాలలో ఒక వివాహిత స్త్రీ చనిపోతే ఆ స్త్రీ సోదరిని ఆమె భర్త కిచ్చి వివాహం చేసే ఏర్పాటు బంధువర్గాల వారే చేయ్యాలి.

దేవరన్యాయం, భార్య భగినీన్యాయం అనేవి కొన్ని ఉపయోగాలన్ని కూడా సమాజానికి కల్పిస్తాయి. వితంతువులకు సక్రమమైన సామాజిక ఆర్థిక సహకారాన్ని దేవరన్యాయం ద్వారా ఆమెను వివాహమాడిన వ్యక్తి కలుగజేస్తాడు. బంధువర్గ వ్యవస్థకు ఎటువంటి విఘాతం ఏర్పడకుండా చనిపోయిన లోటు దేవర న్యాయం భర్తీ చేస్తుంది. ఒక వ్యక్తి సంతానం లేకుండా చనిపోతే అతని వంశం అంతరించిపోతుంది. అయితే దేవరన్యాయ పద్ధతి వల్ల వంశం కొనసాగుతుంది. భార్య భగినీ న్యాయం కూడా సమాజానికి కొన్ని ఉపయోగాల్ని కల్పిస్తుంది. ఒక వ్యక్తి కన్యాశుల్కం ఇచ్చి వివాహం చేసుకుంటాడు. అతని భార్య చనిపోతే తనకు సేవ చేసే వారుండరు. కన్యాశుల్కం వృధా అవుతుంది. భార్య భగినీన్యాయం వల్ల చనిపోయిన యువతి సోదరి ఆ వ్యక్తికి తిరిగి భార్య అవడం వల్ల ఆ నష్టం భర్తీ అవుతుంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

దేవర న్యాయం, భార్య భగినీ న్యాయం అంటే ఏమిటి?

......................................................................................................................................................

......................................................................................................................................................

......................................................................................................................................................

......................................................................................................................................................

......................................................................................................................................................

B R A O U

### 11.3.6 నివాసం

కొత్తగా వివాహమైన దంపతులు ఎక్కడ నివసించాలో తెలియజేసే లక్షణం కూడా వివాహానికి ఉంది. కొన్ని వివాహ నియమాలు వివాహం జరిగిన తరువాత కూడా కొనసాగుతాయి. అట్టి నియమాలలో నివాసం ఒకటి. కొత్తగా పెళ్లయిన వారు ఎక్కడ నివసించాలి అనే నియమాల్ని సమాజం విధిస్తుంది. వీటిని నివాస నియమాలు అని పిలుస్తారు. ఈ నివాస నియామాలు ఒక్కొక్క సమాజంలో ఒక్కొక్క విధంగా ఉంటాయి. నివాసాలు సర్వ సాధారణంగ పితృ స్థానికమూ (Patrilocal), మాతృ స్థానికము (Matrilocal), ద్విస్థానికమూ (Bilocal) మాతుల స్థానికమూ (Evancu Local) నూత్న స్థానికమూ (Neolocal) అయి ఉంటాయి. వీటిలో ఒక్కొక్క సమాజం ఒక్కొక్క పద్ధతిని అనుసరించడం జరుగుతుంది.

పితృ స్థానిక నివాస పద్ధతిని అనుసరించే సమాజాలలో భార్య పుట్టింటిని వదలి అత్తవారింట్లో కానీ, సమీపాన గానీ భర్తతో పాటు కలసి నివసిస్తుంది. మాతృస్థానిక పద్ధతి ప్రకారం భర్త తన పుట్టింటిని వద్దని అత్తవారింట్లో కానీ, లేక వారికి సమీపంగా ఉన్న ఇంట్లో కానీ భార్యతో పాటు కలసి నివసిస్తాడు. ద్విస్థానిక పద్ధతి ఉండే సమాజాలలో పితృ స్థానిక నివాసాలు రెండూ ఉంటాయి. మాతుల స్థానిక పద్ధతిలో దంపతులు మేనమామాతో కానీ లేక అతని సమీపంలో ఉన్న ఇంట్లో కానీ అటు భర్త పుట్టింట్లో కానీ నివసించడం జరగదు. వారు నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఇంట్లో నివసిస్తారు.

### 11.3.7 అధికారం

వివాహం ఇద్దరూ లేక అంతకన్నా ఎక్కువ మంది వ్యక్తుల మధ్య సంబంధాల్ని నెలకొల్పి కొత్త కొత్త పాత్రల్ని సృష్టిస్తుంది. అందువల్ల ఈ పాత్రలు అనుసరించే అధికారం పద్ధతి కూడా రూపొందింపబడాలి. అధికారం ఎవరి చేతిలో ఉండాలి అనే విషయం ఒక్కొక్క సమాజంలో ఒక్కొక్క రకంగా ఉంటుంది. కొన్ని సమాజాలలో అధికారం మగవారిచేతిలో ఉండగా, మరికొన్ని సమాజాలలో ఈ అధికారం ఆడవారిచేతిలో ఉంటుంది. మగవారి చేతిలో అధికారం ఉండే సమాజాలలో ఈ అధికారం భర్త చేతిలోగానీ, అతని తండ్రి చేతిలో కానీ ఉంటుంది. ఆడవారు అధికారాన్ని వహించే సమాజాలలో ఈ అధికారం భార్య చేతిలో గానీ లేక ఈమె తల్లి చేతిలో కానీ ఉంటుంది. అధికారం మాతులపరమైన సమాజాలలో తల్లి సోదరుడి చేతిలో అధికారం ఉంటుంది.

### 11.3.8 స్థిరత్వం

వైవాహిక సంబంధాల స్థిరత్వం అనేది సమాజాల్ని బట్టి మారుతూ ఉంటుంది. అనేక విద్యారహిత సమాజాలలో వివాహ సంబంధాలు పటిష్టంగా ఉండవు. ఒక వ్యక్తి అనేక మందిని పెళ్లాడడం జరుగుతుంది. వైవాహిక సంబంధాలు విడాకుల ద్వారా రద్దవుతూ ఉంటాయి. కొన్ని సమాజాలలో విడాకులు తీసుకోవడం ఎంత సులభమో మరికొన్ని సమాజాలలో విడాకులు తీసుకోవడం అంత కష్టం. కొన్ని సమాజాలలో దంపతులలో ఏ ఒక్కరైనా మరణించినపుడు మాత్రమే వివాహ సంబంధాలు రద్దవుతాయి. ఈ విధంగా చూస్తే కొన్ని సమాజాలలో వివాహ సంబంధాలు ఎక్కువ స్థిరంగానూ, మరికొన్ని సమాజాలలో తక్కువ స్థిరంగానూ ఉంటాయి. ఇక పునర్వివాహాల విషయానికి వద్దాం. మన భారతదేశం వంటి సాంప్రదాయబద్ధ సమాజాలలో పునర్వివాహం అనేది కొన్ని వర్గాల ప్రజలకు అనాలోచితమైన విషయం. ఇస్లాం మతం వంటి మతాలున్న సమాజాలలో పునర్వివాహం అనేది సాధ్యమైన విషయమే. ఇది ఆవిష్కరింపబడుతుంది కూడా.

B R A O U

## మీ అవగాహనను పరీక్షించుకోండి

1. వివాహ నియమాలంటే ఏమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

2. అగమ్యగమనం అంటే ఏమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 11.4 వివాహ విధులు

### 11.4.1 జైవిక విధులు

దాదాపు అన్ని జంతుజాలాలూ లైంగిక కార్యకలాపం ద్వారానే తమ సంతానాన్ని అభివృద్ధి పరుచుకుంటాయి. మానవులు కూడా తమజాతి ప్రత్యుత్పత్తి కోసం విధిగా లైంగిక సంబంధాల్ని ఏర్పాటు చేసుకుంటారు. అయితే జంతువుల వలె కాకుండా లైంగిక సంబంధం మానవులలో శాశ్వతంగా కొనసాగుతూ ఉంటుంది. స్త్రీ పురుషుల మధ్య లైంగిక సంబంధం ఉన్నంత మాత్రాన దానిని వివాహంగా భావించకూడదు. వివాహం అనేది కొన్ని నియమాల్ని అనుసరిస్తూ ఏర్పడ్డ శాశ్వత సంబంధం. ఈ నియమాల్ని సమాజాలే ఏర్పాటుచేస్తాయి. దంపతులు ఒకరితో మరొకరు లైంగికపరమైన హక్కును కలిగి ఉంటారు. లైంగిక కార్యకలాపాల్ని క్రమబద్ధం చేయడానికి వివాహం ఒక సాధనంలా తోడ్పడుతుంది. దీర్ఘకాలం ఉండేదీ, న్యాయసమ్మతమయినదీ అయిన స్త్రీ పురుషుల లైంగిక సంబంధాన్ని వివాహ సంస్థ క్రమబద్ధం చేస్తుంది. లైంగికావసరాల్ని సంతృప్తి పరచడానికీ, సంతానాన్ని కల్గ చేయడానికీ వివాహం ఒక సాధనంలా తోడ్పడుతుంది. ప్రత్యుత్పత్తి వల్ల మానవజాతి అభివృద్ధిని చెంది సమాజం శాశ్వతంగా కొనసాగుతుంది.

### 11.4.2 ఆర్థిక విధులు

స్త్రీ పురుషుల నడుమ శ్రమ విభజన ఉంటుంది. ఈ శ్రమ యొక్క ఫలితాన్ని పంచుకునేందుకు సమాజం ఒక పద్ధతిని కలిగి ఉంటుంది. ఈ సమస్యను పరిష్కరించడంలో కూడా వివాహం ఒక సాధనంలా పనిచేస్తుంది. వ్యక్తిస్థాయిలోనూ, అంతర్ వ్యక్తి గత స్థాయిలోనూ వ్యవస్థాపరమైన శ్రమవిభజనను అమలుపరచడంలో వివాహ సంస్థ కీలక పాత్రను నిర్వహిస్తుంది. ఆహార సముపార్జనలోనూ, నీరూ, వసతి మొదలగు వాటిని లభ్యం చేసుకోవడంలోనూ, తదితర అవసరాల్ని పొందడంలోనూ ఇతరుల సహకారం లేకుండా మానవుడు తన జీవితాన్ని కొనసాగించలేడు. స్త్రీ పురుషుల నడుమ ఆర్థిక సహకారాన్ని ఏర్పాటుచేసి తద్వారా సమాజంలో వ్యక్తులు తమ మనుగడ కొనసాగించడానికి తగిన సౌకర్యాల్ని కలుగజేయడం ద్వారా వివాహ సంస్థ ఆర్థిక విధుల్ని నెరవేరుస్తుంది.

### 11.4.3 సామాజిక విధులు

వ్యక్తి తన వంశాన్ని కొనసాగించుకోవాలనే ప్రధాన వాంఛపైన వివాహం ఆధారపడి ఉంటుంది. కొత్త కొత్త బంధువుల్ని సంపాదించుకోవడంలో వివాహం విశిష్టమైన పాత్రను నిర్వహిస్తుంది. వివాహం అనేది భార్యాభర్తల కలయిక మాత్రమే కాదు. ఆ ఇద్దరికీ చెందిన బంధువర్గాల కలయిక. వివాహానంతరం కుటుంబ సంస్థను స్థాపించడం, అది శాశ్వతంగా కొనసాగేటట్లు చేయడం, వ్యక్తికీ వ్యక్తికీ నడుమ సంబంధాలు కొనసాగేటట్లు చేయడం, ఒక బంధువర్గ సమూహాన్ని మరొక బంధువర్గ సమూహంతో సంధాన పరచడం, అనే విషయాలన్నీ వివాహ సంస్థతోబాటే రూపొందుతాయి. ఈ విధంగా వివాహసంస్థ అనేక సామాజిక విధుల్ని నెరవేరుస్తుంది.

### 11.4.4 విద్యా విధులు

సంతానం జన్మించడం, వారు జాగ్రత్తగా పెరగడం అనేవి మానవ సమాజంలో కేంద్రక స్థానాన్ని వహిస్తాయి. మానవులు బాల్యంలో చాలా కాలంపాటు ఎదుటి వారిపై ఆధారపడి జీవిస్తారు. ఇలా ఆధారపడి జీవించే శిశువుల బాధ్యత తల్లి తండ్రులది. తల్లిదండ్రులు సాంస్కృతిక శిక్షణ ద్వారా విద్య గడిపి ఆ పిల్లలు వారి సమాజం సంస్కృతిని సముపార్జన చేసుకుని జైవిక, సామాజిక పరమైన కార్యకలాపాల్ని జయప్రదంగా నిర్వర్తించేటట్లు చేయాలి. ఈ పెద్ద బాధ్యత తల్లిదండ్రులపై ఉంది. సంస్కృతి ఒక తరం నుండి మరొక తరానికి చేర్చే బాధ్యత వివాహ సంస్థ తల్లితండ్రులపై పెట్టింది. విద్యా, సాంస్కృతిక శిక్షణ లేకపోతే మానవ సంస్కృతికి మనుగడే ఉండదు. వ్యక్తి తన జీవితాన్ని కొనసాగించడానికి, సంస్కృతి తరతరాలుగా సజీవంగా కొనసాగడానికి వీలు కల్పించడానికి వివాహ సంస్థ విద్యా విధిని నిర్వర్తిస్తుంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

వివాహం ముఖ్య విధులేమిటి?

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

## 11.5 సారాంశం

ఈ భాగంలో గడిచిన శతాబ్దానికి, ఈ శతాబ్దానికి చెందిన మానవ శాస్త్రవేత్తలు అన్ని సమాజాలకు వర్తించేటట్లు వివాహాన్ని నిర్వచించడం తెలుసుకున్నాము. వివాహ నియమావళి, జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకునే పద్ధతులూ, ఆర్థిక కార్యకలాపాలూ, ఆచారాలూ, నియమాలూ, నివాసం, అధికారం, స్థిరత్వ స్థాయి, స్త్రీ పురుషుల పునర్వివాహం అనే వివాహపు వివిధ లక్షణాలు తెలుసుకున్నాము. లైంగిక కార్యకలాపాల నిర్దేశిక సూత్రాల్ని రూపొందించడం, తల్లి తండ్రులనుసరించవలసిన విధుల నిర్మాణం, వ్యక్తి శ్రామికశక్తిని అదుపులో పెట్టడం, రెండు కుటుంబాల్ని లేక అంతకన్నా పెద్దదైన రెండు సమూహాల్ని సంధాన పరచడం చిన్న పిల్లలకు శిక్షణ ఇచ్చే ఏజెన్సీల ఏర్పాటు, వ్యక్తి సంస్కృతి, సమాజం సజీవంగా ఉండేటట్లు చూడడం వంటి వివాహ విధులను తెలుసుకున్నాము.

## 11.6 పదకోశం

| | |
|---|---|
| జట్టు (Band) | వేటాడి, ఆహారాన్ని సేకరించే సంచార జాతుల ప్రాథమిక స్థానిక సమూహం |
| గోత్రం (Clan) | ఇది ఏకపక్ష బంధు సమూహం. దీనిలోని సభ్యులు తామందరం ఒకే పూర్వీకుని లేక ఒకే పూర్వీకుల సంతతి వారమని భావిస్తారు. |
| స్త్రీ శిశుహత్య (Female Infanticide) | స్త్రీ శిశువుల్ని చంపివేయడం |
| వంశం (Lineage) | ఏక వంశాను క్రమాన్ని అవలంబించే సమూహ సభ్యులు తామందరం ఒక వంశజుని సంతానం వారమని భావించి తమ మధ్యన ఉండే వంశ సంబంధాన్ని గుర్తించకలిగిన వారి సమూహం. |
| ద్విశాఖ (Moiety) | ద్విశాఖ అంటే సగాన్ని సూచిస్తుంది. ఇది బంధుత్వం పైన ఆధారపడే ఒక తెగ రెండు శాఖలుగా ఏర్పడితే దానిని ద్విశాఖ అంటారు. |
| పాత రాతి యుగం (Palaeolithic Age) | పాత రాతియుగం అనేది 2.5 మిలియను సంవత్సరాల నుండి 10,000 సంవత్సరాల పూర్వం మధ్యలో ఉండే |

B R A O U

| | |
|---|---|
| | కాలం. ఈ కాలంలో పెచ్చులు తీసిన రాతి పరికరాల్ని వాడేవారు. |
| గోత్రకూటమి (Phratry) | కొన్ని గోత్రాల సమూహాన్ని గోత్ర కూటమి అంటారు. |
| ఏక వంశానుక్రమం (Unilineal Descent) | స్త్రీకానీ, పురుషుడు కానీ తమ వంశకర్తగా భావించే మాతృ వంశానుక్రమం, లేక పితృవంశానుక్రమం. |

## 11.7 చదవదగిన గ్రంథాలు


| | |
|---|---|
| Evans Pritchard E.E. | Essays in Social Anthropology |
| Frager, J. | The Scope of Social Anthoropology |
| Hoebel E.A, | Man in premitive world |
| Nanda, S. | Cultural Anthropology |
| Piddington, R. | An introduction to Social Anthropology |


## 11.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

I ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయండి.

1. తొలి వివాహ నిర్వచాల్ని పేర్కొనండి.
2. ఆధునిక వివాహ నిర్వచనాల్ని వివరించి, దాని లక్షణాల్ని పేర్కొనండి.
3. వివాహంలో ఉండే నిషిద్ధపరము, సాంప్రదాయ విహిత పరము, ఆదిగణపరములయిన వివాహ నియమాల్ని వివరించండి.
4. అంతర్వివాహం అంటే ఏమిటి? అంతర్వివాహ పుట్టుక, దాని ఆచరణలను గురించి మానవ శాస్త్రవేత్తలు రూపొందించిన సిద్ధాంతాల్ని పేర్కొనండి.

II. ఈ క్రింది ప్రతి ప్రశ్నకు 15 పంక్తులలో జవాబు రాయండి.

1. ఆధునిక వివాహ పద్ధతులను పేర్కొనండి.
2. వివాహ నియమావళిని వివరించండి.
3. అగమ్యగమనం, అగమ్యగమన ఆంక్ష యొక్క అర్థములను తెలుపుము.
4. దేవరన్యాయ, భార్యభగనీన్యాయ వివాహాలను వివరించండి.
5. వివిధ రకాల అధికార పద్ధతిని వివరించండి.

BRAOU

# భాగం – 12 : వివాహ భాగస్థులను సంపాదించే మార్గాలు – వివాహ రూపాలు

విషయక్రమం


12.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

12.1 పరిచయం

12.2 వివాహ భాగస్థులను సంపాదించే మార్గాలు

  12.2.1 సంప్రదింపుల ద్వారా సంపాదించడం

  12.2.2 సేవ ద్వారా సంపాదించడం

  12.2.3 వినిమయం ద్వారా సంపాదించడం

  12.2.4 అర్హత పరిశీలన ద్వారా సంపాదించడం

  12.2.5 అపహరణ ద్వారా సంపాదించడం

  12.2.6 పట్టుదల ద్వారా సంపాదించడం

  12.2.7 పరీక్ష ద్వారా సంపాదించడం

  12.2.8 లేచిపోవడం ద్వారా సంపాదించడం

12.3 వివాహ రూపాలు

  12.3.1 ఏక వివాహం

  12.3.2 బహు వివాహం

12.4 సారాంశం

12.5 నమూనా పరీక్షా ప్రశ్నలు


## 12.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

ప్రపంచములోని వివిధ సమాజాలలో వివాహం కొరకు భాగస్థులను సంపాదించుకోవడానికి గల పద్ధతులను, వివాహం వివిధ రూపాలను పరిచయం చేయడం ఈ భాగం ముఖ్య ఉద్దేశం.

ఈ భాగం చదివిన తర్వాత మీరు

1. వివాహ భాగస్థులను సంపాదించే పద్ధతులను వివరించగలరు.
2. వివాహం యొక్క వివిధ రూపాలను వివరించగలరు.

## 12.1 పరిచయం

పదకొండవ భాగంలో మనం వివాహం యొక్క తొలి, ఆధునిక నిర్వచనాలను తెలుసుకున్నాము. ఈ భాగంలో భాగస్థులను సంపాదించే మార్గాలను, వివిధ రూపాల వివాహాలను గురించి తెలుసుకుందాము.

## 12.2 వివాహ భాగస్థులను సంపాదించే మార్గాలు

**వివాహ భాగస్థులను సంపాదించే రూపాలు, ఉపరూపాలు**

వివాహ భాగస్థులను సంపాదించే మార్గమంటే భార్యనుగానీ, భర్తనుగానీ సంపాదించుకునే విలక్షణమైన



BRAOU

# భాగం12 : వివాహ భాగస్థులను సంపాదించే మార్గాలు–వివాహ రూపాలు

విషయక్రమం


12.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
12.1 పరిచయం
12.2 వివాహ భాగస్థులను సంపాదించే మార్గాలు
12.2.1 సంప్రదింపుల ద్వారా సంపాదించడం
12.2.2 సేవ ద్వారా సంపాదించడం
12.2.3 వినిమయం ద్వారా సంపాదించడం
12.2.4 అర్హత పరిశీలన ద్వారా సంపాదించడం
12.2.5 అపహరణ ద్వారా సంపాదించడం
12.2.6 పట్టుదల ద్వారా సంపాదించడం
12.2.7 పరీక్ష ద్వారా సంపాదించడం
12.2.8 లేచిపోవడం ద్వారా సంపాదించడం
12.3 వివాహ రూపాలు
12.3.1 ఏక వివాహం
12.3.2 బహు వివాహం
12.4 సారాంశం
12.5 పదకోశం
12.6 చదవదగిన పుస్తకములు
12.7 నమూనా పరీక్షా ప్రశ్నలు


## 12.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

ప్రపంచములోని వివిధ సమాజాలలో వివాహం కొరకు భాగస్థులను సంపాదించుకోవడానికి గల పద్ధతులను, వివాహం వివిధ రూపాలను పరిచయం చేయడం ఈ భాగం ముఖ్య ఉద్దేశం.

ఈ భాగం చదివిన తర్వాత మీరు

1. వివాహ భాగస్థులను సంపాదించే పద్ధతులను వివరించగలరు.
2. వివాహం యొక్క వివిధ రూపాలను వివరించగలరు.

## 12.1 పరిచయం

పదకొండవ భాగంలో మనం వివాహం యొక్క తొలి, ఆధునిక నిర్వచనాలను తెలుసుకున్నాము. ఈ భాగంలో భాగస్థులను సంపాదించే మార్గాలను, వివిధ రూపాల వివాహాలను గురించి తెలుసుకుందాము.

## 12.2 వివాహ భాగస్థులను సంపాదించే మార్గాలు

**వివాహ భాగస్థులను సంపాదించే రూపాలు, ఉపరూపాలూ**

వివాహ భాగస్థులను సంపాదించే మార్గమంటే భార్యనుగానీ, భర్తనుగానీ సంపాదించుకునే విలక్షణమైన



BRAOU

పద్ధతి. అది భార్యనుగానీ, భర్తనుగానీ తెచ్చుకోడానికి అవలంబించే కార్యక్రమం, లేదా పద్ధతి. ఖచ్చితంగా చెప్పాలంటే, దానిని జీవిత సహవర్తిని సంపాదించుకునే పద్ధతి అనవచ్చు.

జీవిత సహవర్తిని సంపాదించుకొనే పద్ధతికి స్థూలంగా మూడు రూపాలున్నాయనవచ్చు. (i) సంప్రదింపుల ద్వారా సంపాదించడం: యేర్పాటు చేయబడిన పెండ్లి అని దీన్ని మామూలుగా అంటుంటారు. దీనికి తల్లిదండ్రుల ఆమోదం అవసరం. (ii) పాక్షిక స్వేచ్ఛతో జీవిత సహవర్తిని సంపాదించడం: ఇక్కడ కూడా తల్లిదండ్రుల ఆమోదం అవసరం. (iii) వధూవరులలో ఎవరో ఒకరు సంపూర్ణ స్వేచ్ఛతో జీవిత సహవర్తిని సంపాదించడం: పరమ స్వేచ్ఛతో జీవిత సహవర్తిని సంపాదించుకోవడం. ఇందులో తల్లిదండ్రుల ఆమోదం అవసరం లేదు.

జీవిత సహవర్తిని సంపాదించుకొనే ఈ మూడు స్థూల రూపాలలోనూ పలు ఉపరూపాలు ఉన్నాయి. సంప్రతింపుల ద్వారా జీవిత సహవర్తిని సంపాదించడంలో సంప్రదింపుల ద్వారా సంపాదించడం, సేవల ద్వారా సంపాదించడం, వినిమయం ద్వారా సంపాదించడం, అర్హతా పరిశీలన ద్వారా సంపాదించుకోవడం, అనే ఉపరూపాలు కనిపిస్తాయి. పాక్షిక స్వేచ్ఛతో జీవిత సహవర్తిని సంపాదించుకోవడమనేది అపహరణ ద్వారా, పట్టుదల ద్వారా, పరీక్ష ద్వారా సంపాదించుకునే ఉపరూపాలలో కనిపిస్తుంది. పరమ స్వేచ్ఛతో జీవిత సహవర్తిని సంపాదించుమనేది లేచిపోవడం ద్వారా సంపాదించుకునే రూపంలో జరుగుతుంది. ఈ వివిధ ఉపరూపాలన్నిటినీ ఇప్పుడు వివరంగా చర్చిద్దాం.

(జీవిత సహవర్తి = mate, spouse consort = భార్య, లేక భర్త )

(వివాహ భాగస్థుడు = marriage partners = వధూవరులు)

## మీ అవగాహనను పరీక్షించుకోండి

జీవిత సహవర్తిని సంపాదించుకునే పద్ధతికున్న రూపాలేమిటి?

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

### 12.2.1 సంప్రతింపుల ద్వారా జీవిత సహవర్తిని సంపాదించడం

సంప్రదింపుల ద్వారా జీవిత సహవర్తిని సంపాదించడం అన్ని రకాల సమాజాలలోను సాధారణంగా ఉంది. అండమాన్ దీవులలోని అండమానీయులు, ఆంధ్రదేశంలోని చెంచులు, ఆఫ్రికాలో కాంగో ప్రాంతంలోని ఇడూరి, సాలమాన్ దీవులలోని సివాయ్, ఆస్ట్రేలియాలోని ఆదివాసుల లాంటి సరళమైన సమాజాలలోను, చైనీయులు, హిందువులు, జపానీయులు, యూరపియనులు, అమెరికనులు లాంటి సంశ్లిష్ట సమాజాలలోను అది కనిపిస్తుంది.

సంప్రతింపుల ద్వారా జీవిత సహవర్తిని సంపాదించడంలో దీర్ఘ చర్యాక్రమం యిమిడి ఉంది. అవసరాన్ని బట్టి వరుని తల్లిదండ్రులుగానీ, వధువు తల్లిదండ్రులుకానీ ప్రతిపాదనలు చేసి, సంప్రతింపులు ప్రారంభిస్తారు.



BRAOU

సంప్రతింపులలో తరచుగా మధ్యవర్తులు ఉంటారు. మధ్యవర్తికి అనేక కుటుంబాల గురించి యే ఒక్క కుటుంబానికీ తెలియజాలనంత సమాచారం తెలిసి ఉంటుంది. అంతేకాక, మధ్యవర్తి ద్వారా జరిగే సంప్రతింపులు విఫలమైనప్పుడు, ప్రతిపాదనలు చేసిన కుటుంబానికి అవమానం జరిగినట్లుండదు.

సంప్రతింపుల ద్వారా జీవిత సహవర్తిని సంపాదించు కోవడంలో పలు విషయాలు పరిగణనలోకి వస్తాయి. సాధారణంగా ఒక కుటుంబం లేదా బృందం అల్లునిగానీ, కోడలినిగానీ ఎంపిక చేసుకోవడంలో కింది నాలుగు విషయాలలో ఒకటిగానీ, ఇంకా ఎక్కువగానీ పరిగణనలోకి వస్తాయి.

(1) మొదటి పరిగణన ఓలి చెల్లించడం, లేదా కట్నం చెల్లించడం, లేదా కానుకల వినిమయం. ఓలి చెల్లించడం అత్యధిక భాగం సమాజాలలో ప్రముఖమైన వ్యవహారం. ఓలిని సంతతిమూల్యం అని, లేదా కన్యా సంపద అని కూడా అంటారు. స్త్రీని నష్టపడినందుకే కాక, ఆమెకు పుట్టే పిల్లలను నష్టపడినందుకు కూడా పరిహారంగా అది చెల్లింపబడుతుంది. ఓలిని స్వయంగా పెండ్లికూతురు కాక, ఆమె తల్లిదండ్రులో యితర బంధువులో వినియోగించుకుంటారు. గనుక, వివాహమంటే వ్యష్టి వ్యవహారం కాదనీ, బృంద వ్యవహారమనీ అది నిరూపిస్తుంది. ఓలి చెల్లించడం ద్వారా పెండ్లికొడుకు ఆ పిల్లను పెండ్లాడే హక్కు, ఆమె పిల్లలమీద హక్కు పొందుతాడు వివాహ స్థిరత్వానికి ఓలి ప్రముఖంగా తోడ్పడుతుంది; ఎందుకంటే, వివాహబంధం రద్దైతే, ఓలిని వాపసు ఇవ్వవలసి రావచ్చు. ఓలి అనేది పెండ్లికొడుకు వాళ్లకు భారమైన ఖర్చు, పెండ్లికూతురు వాళ్లకు డబ్బు సంపాయిండానికి జీవితంలో లభించే ప్రధాన అవకాశాలలో ఒకటి. కట్నం (వరకట్నం) చెల్లింపులతో పరిస్థితి తల్లక్రిందులైంది. కానుకల వినిమయమంటే పెండ్లి కొడుకు వాళ్లకూ, పెండ్లి కూతురు వాళ్లకూ మధ్య కానుకల ఆదాన ప్రదానాలు. వధువు వైపు వాళ్లు వరునివైపు వాళ్లకు కానుకలు గాని, కట్నంగాని ఇవ్వవచ్చు. వరుని వైపు వాళ్లు వధువువైపు వాళ్లకు కానుకలు గానీ, ఓలి గానీ ఇవ్వవచ్చు.

(2) జీవిత సహవర్తిని సంప్రతింపుల ద్వారా సంపాదించడంలో మరొక పరిగణన పెండ్లికొడుకు యొక్క, పెండ్లికూతురు యొక్క తల్లిదండ్రులకూ, బంధువర్గానికీ గల ప్రతిష్ఠ. ప్రతిష్ఠ అనేది సాంఘిక స్థాయి రూపంలోనూ ఉండవచ్చు, వ్యక్తిగత గుణాల/రూపాల, రూపంలోను ఉండవచ్చు; ఇవి ఆహ్లాదకరమైన వైవాహిక బంధాలకు దారి తీస్తాయి.

(3) సంప్రతింపుల ద్వారా జీవిత సహవర్తిని సంపాదించడంలో గల మూడవ పరిగణన వివాహపు శాశ్వతత్వం. మేనరికపు వివాహం లేదా జ్ఞాతి వివాహం చేసుకోవాలనే బాధ్యతల వల్ల వివాహబంధం శాశ్వతంగా ఉంటుంది.

(Cross-cousin = మేనబావ, మేనమరదలు, parallel cousin = జ్ఞాతి)

(4) సంప్రతింపుల ద్వారా, జీవిత సహవర్తిని సంపాదించడంలోని నాల్గవ పరిగణన దేవర వివాహపు, లేదా భార్యాభగనీ వివాహపు బాధ్యతలు. యీ బాధ్యతల ప్రకారం ఒక పురుషుడు తన సోదరుడు మరణిస్తే వితంతువైన అతని భార్యను పెండ్లాడి తీరాలి, లేదా తన భార్య మరణిస్తే ఆమె సోదరిని పెండ్లి చేసుకొని తీరాలి.

(దేవరుడు = భర్త సోదరుడు; భగని = సోదరి)

ఈ నాలుగు పరిగణనలలో ఒక దానిమీదగానీ, కొన్నిటిమీదగానీ ఆధారపడి జరిగే సంప్రతింపులు ముగిసిన తర్వాత, ప్రతిపాదనలు అంగీకరింపబడినాయనే విషయం గురించీ, ఓలి లేదా కట్నం, లేదా కానుకల వినిమయం గురించి, కాబోయే వివాహానికి అనుసరించవలసిన కార్యక్రమాల గురించీ లాంఛనయుతమైన ప్రకటన చేయబడుతుంది.

ఈ విధంగా, సంప్రతింపుల ద్వారా జీవిత సహవర్తిని సంపాదించుకోవడంలో ప్రతిపాదనలు చేయడమూ, పలు పరిగణనల ఆధారంతో సంప్రతింపులు ప్రారంభించి ముగించడమూ, వివాహం కొరకు అనుసరించ వలసిన సాంప్రదాయిక చర్యా క్రమాల విషయంలో ఒప్పందమూ ఇమిడిఉన్నాయి.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

సంప్రతింపుల ద్వారా జీవిత సహవర్తిని సంపాయించడం ఏ దేశాలలోని సమాజంలో కనిపిస్తుంది.

.................................................................................................................................................

.................................................................................................................................................

.................................................................................................................................................

.................................................................................................................................................

### 12.2.2 సేవ ద్వారా జీవిత సహవర్తిని సంపాదించడం

సేవా ద్వారా జీవిత సహవర్తిని సంపాదించడమంటే వాస్తవంగా సంప్రతింపుల ద్వారా సంపాదించడమే; అయితే ఓలికి బదులుగాగానీ, తోడుగాగానీ వధువు సేవ ఉంటుంది. వధూసేవ అంటే వివాహానికి ముందుగానీ, తరువాతగానీ, వివాహకాలంలో గానీ, వధువు కుటుంబం కొరకు కొంత కాలంపాటు వరుడు చేసేపని సేవ ద్వారా జీవిత సహవర్తిని సంపాదించుకునే పద్ధతి. సైబీరియాలోని చుక్చీ, పశ్చిమ కెనడాలోని కస్కా రెడ్ ఇండియనులు, అమెరికాలోని ఒజిబ్వా రెడ్ ఇండియనులు, బొలీవియాలోని సిరియోనా రెడ్ ఇండియన్‌లు, సిక్కింలోని లేప్చాలు, ఫిలిప్పైన్‌లలోని సుబానుమ్, బస్తర్‌లోని మురియాగోండులు లాంటి అనేక సమాజాలలోనూ, చైనాలోనూ, భారత దేశంలోనూ అనేక రైతు సమాజాలలోనూ ఉంది.

సేవ ద్వారా జీవిత సహవర్తిని సంపాదించుకునే పద్ధతిలో; వరుని కుటుంబం తమ ప్రతిపాదనలు వధువు కుటుంబానికి తెలియబరచి, సంప్రతింపులు ప్రారంభిస్తారు. సంప్రతింపులలో, ఓలికి ప్రత్యామ్నాయంగాగానీ, అనుబంధంగాగానీ వధువు తల్లిదండ్రుల కొరకు వరుడు ఎంత పని, లేక సేవచేయవలసింది ఉభయ కుటుంబాలూ ఒక ఒప్పందానికి వస్తారు. సైబీరియాలోని చుక్చీ, బస్తర్‌లోని మురియా గోండులు లాంటి కొన్ని సమాజాలలో, ఓలి చెల్లించడమో, సేవ చేయడమో యేదో తన కిష్టమైనది వరుడు కోరుకోవచ్చు. పశ్చిమ కెనడాలోని కస్కా రెడ్ ఇండియన్‌లు, సిక్కింలోని లేప్చాలు, ఫిలిప్పైన్‌లోని సుబానుమ్ లాంటి మరికొన్ని సమాజాలలో వరుడు ఓలి చెల్లించాలి, వధూసేవా చేయాలి.

వధూ సేవ ద్వారా జీవిత సహవర్తి సంపాదించుకోవడంలో పలు విషయాలు పరిగణింపబడతాయి.

(1) మొదటి పరిగణన వధువు కుటుంబానికి వరుడు ఎంత కాలం సేవ చేయాలనేది సేవాకాలం కొద్ది వారాలు కావచ్చు. సిక్కింలోని లేప్చాలలో అది కొద్ది వారాల నుండి కొద్ది యేండ్ల దాకా ఎంతైనా ఉండవచ్చు. పశ్చిమ కెనడాలోని కస్కా రెడ్ ఇండియన్లలో అది నెలల నుండి రెండేళ్ళ దాకా ఉండవచ్చు. ఉత్తర అమెరికాలోని విన్నిబాగో, హిదత్సా రెడ్ ఇండియన్ జాతులలోనూ, సైబీరియాలోని చుక్చీ జాతిలోనూ, ఫిలిప్పైన్స్‌లోని సుబానుమ్ జాతిలోనూ, మధ్యప్రదేశ్‌లోని గోండులలోనూ, ఆంధ్రదేశంలోని బగతలలోనూ, సవరలలోనూ వధూసేవ రెండేండ్లుగానీ, మూడేండ్లుగానీ ఉంటుంది.

(2) రెండవ పరిగణన వివాహానికి ముందా, అనంతరమా, వివాహ కాలంలోనా ఎప్పుడు వరుడు తన సేవ ప్రారంభించాలనేది. మధ్యప్రదేశ్‌లోని గోండులు, బైగాలు, ఆంధ్రప్రదేశ్‌లోని బగతలు, సవరలు లాంటి కొన్ని సమాజాలలో, పెండ్లికి ముందే పెండ్లికొడుకు తన సేవ మొదలుపెడతాడు. సిక్కింలోని లేప్చా పశ్చిమ కెనడాలోని కస్కా రెడ్‌యిండియనులు లాంటి కొన్ని సమాజాలలో, పెండ్లి జరగకముందుగానీ, పెండ్లి జరిగే కాలంలోగానీ పెండ్లికొడుకు పెండ్లికూతురు కుటుంబానికి సేవనీయవచ్చు. యెస్కిమో, హిదత్సా, విన్నిబాగో, బుష్మెన్ లాంటి ఇతర సమాజాలలో, పెండ్లి తరువాతనే వరుడు వధువు కుటుంబానికి సేవ చేస్తాడు.

BRAOU

(3) మూడవ పరిగణన వధువు కుటుంబానికి వరుడు చేయవలసిన సేవ యొక్క స్వభావం. దీని స్వభావం ఒక సమాజంలో ఉన్నట్లు మరొక సమాజంలో ఉండదు. వరుడు చిన్న పనులూ చేయవలసి రావచ్చు. లేదా కొద్ది వారాల నుండి పలు సంవత్సరాల దాకా పూర్తి కాలం శ్రమ చేయవలసి రావచ్చు. ఉత్తర అలాస్కాలోని ఎస్కిమోలలో, అత్తవారికి ఒక సీల్ (సముద్రజంతువు)ను పట్టియిస్తే పెండ్లికొడుకుసేవ పూర్తి అవుతుంది. విన్నిబాగొ జాతిలో అత్తవారి కుటుంబం కొరకు వేటాడడం, చేపలు పట్టడం, ఇంకా కొన్ని చిల్లర పనులూ వరుడు చేయవలసి ఉంటుంది. కలహరి ఎడారిలోని బుష్మెన్ జాతిలో పెండ్లికూతురు కుటుంబం కొరకు వేటాడడం ద్వారా వరుడు సేవ చేయాలి అతని భార్యకు ముగ్గురు పిల్లలు పుట్టిందాకా అతను ఈ సేవ చేస్తు ఉండాలి. ఆ జాతిలో ఆడపిల్లకు చిన్న వయస్సులోనే పెండ్లి చేస్తారు గనుక, పెండ్లి కూతురు పెరిగి పెద్దై ముగ్గురు పిల్లలను కనాలంటే, మగవాడు పదేండ్లో, ఇంకా ఎక్కువ కాలమో సేవ చేయవలసి ఉంటుంది.

(4) నాల్గవ పరిగణన సేవా కాలంలో వధూవరుల మధ్య ఉండే సంబంధం స్వభావానికి సంబంధించినది.గోండు, బైగ, బగత, సవర లాంటి కొన్ని సమాజాలలో సేవాకాలం పూర్తి అయిన తర్వాతనే పెండ్లి జరుగుతుంది.అంతవరకు వధూవరులు ఒకరికొకరు పరాయివాళ్ళగానే ప్రవర్తించాలి. విన్నిబాగ్ రెడ్ ఇండియనులు, చుక్చీ లాంటి కొన్ని సమాజాలలో వరుడు తన సేవా కాలంలో వధువుతో దాంపత్య జీవితం గడపవచ్చు. కలహరి ఎడారిలోని బుష్మెన్ జాతిలో ఆడపిల్ల వయసు తక్కువగా ఉంటుంది. గనుక, ఆమె పెద్దదయ్యేదాకా వరుడు కొన్నేండ్లు సేవచేసి, తరువాత ఆమెతో దాంపత్య సంబంధాలు పెట్టుకుని, ముగ్గురు పిల్లలు పుట్టిందాకా అత్తవారి కుటుంబానికి సేవచేస్తూ ఉండాలి.

---

### మీ అవగాహనను పరీక్షించుకోండి

---

సేవ ద్వారా జీవిత సహవర్తిని సంపాదించుకొనే పద్ధతి వున్న సమాజాల పేర్లు రాయండి.

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

### 12.2.3 వినిమయం ద్వారా జీవిత సహవర్తిని సంపాదించడం

వినిమయం ద్వారా జీవిత సహవర్తిని సంపాదించడం సంప్రతింపుల ద్వారా సంపాదించడం లాంటిదే. అయితే ఇక్కడ వరుని కుటుంబం వాళ్లు ఓలికి బదులుగా తమ ఇంటి ఆడపిల్లను ఇస్తారు. వరుని చెల్లెలి గానీ, మరొక బంధువునుగానీ, (అనగా రెండు కుటుంబాల మధ్య రెండు వివాహాలు జరుగుతాయి) వినిమయం (మార్చుకోవడం) ద్వారా జీవిత సహవర్తిని సంపాదించుకోవడంలో ఇమిడిఉన్న పరిగణనలు ఈ క్రిందివి.

(1) మొదటి పరిగణన కుమార్తెలను గానీ, చెల్లెళ్లనుగానీ వినిమయం చేసుకోవడం ద్వారా కుటుంబాల మధ్య గల బాంధవ్యాన్ని కొనసాగించడం. స్త్రీల వినిమయం వ్యక్తుల మధ్య, బృందాల మధ్య బంధాన్ని నెలకొల్పడానికి ముఖ్యమైన మార్గం. వినిమయం చేసుకోబడేవి ఏమిటనే విషయం అటుంచి, వినిమయం చేసుకోవడమనే చర్యే సామాజిక సంఘీభావాన్ని సృష్టిస్తుంది.

(2) రెండవ పరిగణన ఓలి చెల్లించవలసిన బాధ్యతను తొలగించడం. యే సమాజంలోనైనా వివాహ వయస్సు గల ఆడపిల్లలు కొద్దిమంది మాత్రమే ఉన్నప్పుడు, స్త్రీలకు భద్రతా విలువ లభిస్తుంది. తరుచుగా



B R A O U

దీనిలో నష్టం పరిహారం చెల్లించవలసిన అవసరం ఇమిడి ఉంటుంది. కుటుంబాల మధ్య స్త్రీలను మార్చుకోవడం ద్వారా యీ కష్టం తొలగిపోతుంది.

వినిమయం ద్వారా జీవిత సహవర్తిని సంపాదించుకోవడం చాలా సమాజాలలో ఉంది. ఆస్ట్రేలియా, మెలనీసియాలలోని గణ సమాజాలలో బాంధవ్యం నెలకొల్పుకోవాలనికోరే కుటుంబాలు స్త్రీలను మార్చుకుంటారు. అనగా ఓ కుటుంబంలోని అన్నా, చెల్లెలు మరొక కుటుంబంలోని చెల్లెలినీ, అన్ననూ పెండ్లి చేసుకుంటారు. (ఈ పద్ధతిని ఎదురు చేసుకోవడం అని తెలుగులో అంటారు). నైజీరియాలోని టివ్ జాతిలో రెండు కుటుంబాల మధ్యగానీ, రెండు బంధు బృందాల మధ్యగానీ స్త్రీలను వినిమయం చేసుకుంటారు. బస్తర్ లోని మురియా గోండులలోనూ, బైగాలలోనూ, ఆంధ్రదేశంలోని బగత, కోయ, సవర జాతులలోనూ, ఇంకా అలాంటి గణ సమాజాలలోనూ వినిమయం ద్వారా జీవిత సహవర్తిని సంపాదించుకోవడం ఉంది. చైనీయులు, హిందువులు, అరబ్బులు లాంటి సంశ్లిష్ట సమాజాలలోనూ ఈ పద్ధతి ఉంది. 'నా సోదరిని తీసుకొని నీ సోదరిని ఇవ్వు' అనే సూత్రాన్ని అరబ్బులు ఈనాటికి అనుసరిస్తున్నారు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

వినిమయం ద్వారా జీవిత సహవర్తిని సంపాదించుకునే పద్ధతి ఉన్న సమాజాలేవి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

### 12.2.4 అర్హతా పరిశీలన ద్వారా జీవిత సహవర్తిని సంపాదించడం

అర్హతా పరిశీలన ద్వారా జీవిత సహవర్తిని సంపాదించే పద్ధతిలో ఆడపిల్ల సమ్మతే కాక, ఆమె తల్లిదండ్రుల సమ్మతి కూడా ఇమిడి ఉంది. ఉదాహరణకు మణిపూర్ లోని కూకీలలో ఒక పిల్లవానికి ఒక పిల్లమీద ఇష్టం కలిగితే, ఆ పిల్ల తల్లిదండ్రులు ఆ పిల్లవాణ్ణి కొన్ని వారాలపాటు తమ ఇంట్లో ఉంచుకుని, పిల్లా, పిల్లవాడు పరస్పరం అవగాహన చేసుకోవడానికి అవకాశం కలిగిస్తారు. తమ మనఃప్రవృత్తులు పరస్పరం అనుకూలంగాను, అనుగుణంగాను ఉన్నాయని పిల్లా, పిల్లవాడు తెల్పుకుంటే, ఆ పిల్లను అతనికిచ్చి పెండ్లి చేయాలని ఆమె తల్లిదండ్రులు నిర్ణయిస్తారు. తమ మనఃప్రవృత్తులు పరస్పరం సరిపడవని పిల్లా పిల్లవాడూ తేల్చుకుంటే, పిల్లవాడు పిల్ల తల్లిదండ్రులకు నష్టపరిహారంగా కొంత డబ్బు చెల్లించి, వెళ్లిపోతాడు.

### 12.2.5 అపహరణ ద్వారా జీవిత సహవర్తిని సంపాదించడం

అపహరణ ద్వారా జీవిత సహవర్తిని సంపాదించడం ప్రపంచంలో అనేక ప్రాంతాలలో ఉంది. అపహరణ వాస్తవమైనదీ కావచ్చు, లాంఛన ప్రాయమైనదీ కావచ్చు. వాస్తవ అపహరణలో యువకుడు యువతిని బలప్రయోగంతో తీసుకుపోయి, పెండ్లి చేసుకుంటాడు. (భారతీయ సంప్రదాయంలో దీన్ని రాక్షస వివాహమంటారు. శ్రీ కృష్ణుడు రుక్మిణిని రాక్షస వివాహం చేసుకున్నాడు). లాంఛనప్రాయమైన అపహరణలో యువకుడు ఏమరుపాటున ఉన్న యువతి నుదుటి మీద వివాహ చిహ్నంగా పరిగణింపబడే గుర్తు పెట్టుతాడు.

(1) వాస్తవ అపహరణ మూడు సందర్భాలలో జరుగుతుంది. ఒక సందర్భంలో యువకుడు శత్రువుల శిబిరం నుండి లేదా గ్రామం నుండి ఒక యువతిని అపహరించి, ఆమెను తనకు లభించిన బహుమతిగా తీసుకుపోయి, పెండ్లాడవచ్చు. వెనెజ్వేలాకు, ఉత్తర బ్రెజిల్ కు చెందిన యనోమామో జాతిలో, ఒక గ్రామంలోని



BRAOU

పురుషులు ఇతర గ్రామాల నుండి స్త్రీలను ఎత్తుకపోయి, పెండ్లి చేసుకుంటారు. నాగాలాండ్‌లోనూ, అరుణాచల్‌ప్రదేశ్‌లోనే గల నాగజాతి వాళ్లలో ఒక గ్రామం మరొక గ్రామం మీద దాడి చేస్తుంది. ఆ దాడిలో స్త్రీలను పట్టుకపోయిన పురుషులు పెండ్లి చేసుకుంటారు.

మరొక సందర్భంలో కూడా వాస్తవ అపహరణ జరుగుతుంది. ఒక యువకుడు తన ప్రేమను తిరస్కరించిన యువతిని బలవంతంగా ఎత్తుకుపోయి పెండ్లి చేసుకుంటాడు. అనగా, అక్కడ యువతి అనుమతి లేకుండా అపహరణ జరుగుతుంది. ఇలాంటి వాస్తవ అపహరణ ఆంధ్రదేశంలోని బగతలలోనూ, సవరలలోనూ, బీహార్‌లోని హొజాతిలోనూ, రాజస్థాన్‌లోని భిల్లులలోనూ జరుగుతుంది.

మూడవ సందర్భం ఎలాంటిదంటే, యువతీ యువకులు పరస్పరం ప్రేమించుకుని, పెండ్లి చేసుకోలేనప్పుడు యువకుడు ఆమె బంధువుల అండదండలతో యువతిని బలప్రయోగంతో ఎత్తుకుపోయి, పెండ్లి చేసుకుంటాడు. అనగా, యీ అపహరణ యువతి అనుమతితోనూ, ఆమె బంధువుల అనుమతితోనూ జరుగుతుంది. బస్తర్‌లోని మురియా గోండులలో యిలాంటి అపహరణ తరుచుగా పిల్లతల్లిదండ్రుల అభ్యర్థనతో జరుగుతుంది. పెండ్లీడు (పెండ్లియీడు) వచ్చిన ఆడపిల్లలకు చాలాకాలం పెండ్లికాకపోతే ఆమెకు అప్రతిష్ఠగా ఉంటుంది. గనుక, ఆమెను అపహరించుకపొమ్మని ఆమె తల్లి దండ్రులే తరుచుగా ఆమె మేనబావను కోరుతారు. మేనబావ వచ్చి ఆమెను ఎత్తుకుపోయేటప్పుడు ఆమె తల్లిదండ్రులు అతని ప్రయత్నాన్ని ప్రతిఘటిస్తున్నట్లు నటిస్తారు. ఆ యువతి కూడా బలవంతంగా తనను ఎత్తుకపోతున్నట్లు నటిస్తుంది.

(2) లాంఛన ప్రాయపు అపహరణ వాస్తవ అపహరణ ఉన్నంత క్లిష్టంగా ఉండదు. బీహార్‌లోని ఖరియా, బిర్‌హోర్ జాతులలో, ఒక పురుషుడు తాను కోరిన యువతిని పెండ్లాడడానికి సూటిగా మార్గం లేనప్పుడు, తిరణాల, సంతలాంటి పదిమంది జనం కలిసే చోట కాచుకుని ఉండి, ఆ యువతి ఏమరినప్పుడు ఆమె నొసటికి నూనెతో కలిపిన కుంకుమ అద్దుతాడు. అతను చేసిన ఈ చర్య ఆమెకూ, అతనికీ జరిగే వివాహానికి సమానంగా పరిగణింపబడుతుంది.

యెవరైనా అపహరణ ద్వారా భార్యనెందుకు తెచ్చుకుంటారు? ఒక కారణం స్త్రీల కొరత. ఉదాహరణకు నాగజాతి వాళ్లు శత్రుదాడుల భయంతో తమ స్త్రీ శిశువులను చంపేవాళ్లు, అందువల్లన వాళ్ళు తరుచుగా శత్రు బృందాల నుండి భార్యలను తెచ్చుకోవలసి వచ్చేది. మరొక కారణమేమిటంటే, వాస్తవ అపహరణ అపాయకరమైనప్పటికీ, చౌకగానూ, సాహసోపేతంగానూ ఉంటుంది. ఉదాహరణకు హొజాతిలో సంప్రతింపుల ద్వారా భార్యను తెచ్చుకోవాలంటే పెద్ద మొత్తం ఓలిగా చెల్లించవలసి ఉంటుంది. అందువల్ల, ఓలిని తప్పించుకోడానికి కన్యాపహరణ అత్యుత్తమ మార్గంగా పరిగణింపబడుతుంది. మూడవ కారణం తల్లిదండ్రులు తమ కుమార్తెకు సకాలంలో పెండ్లి చేయలేకపోవడం. ఉదాహరణకు బస్తర్‌లోని మురియా గోండులు తమ కూతురికి సకాలంలో పెండ్లికాకపోతే, ఆమెను ఎత్తుకపోవడానికి ఆమె మేనబావను ప్రోత్సహిస్తారు.

BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి

అపహరణ ద్వారా జీవిత సహవర్తిని సంపాదించుకొనే పద్ధతి ఉన్న సమాజాల పేర్లు రాయండి.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

### 12.2.6 పట్టుదలద్వారా జీవిత సహవర్తిని సంపాదించడం

పట్టుదలద్వారా జీవితా సహవర్తిని సంపాదించడం చాలా కొద్ది సమాజాలలో మాత్రమే కనిపిస్తుంది. అపహరణ ద్వారా జీవిత సహవర్తిని సంపాదించే పద్ధతిలో యువకుడు తనచేత ప్రేమించబడి, తనను పెండ్లాడడానికి యిష్టపడని యువతిని బలవంతంగా యెత్తుక పోతాడు. దీనికి వ్యతిరేకంగా, పట్టుదలద్వారా జీవిత సహవర్తిని సంపాదించే పద్ధతిలో, యువతి తనను భార్యగా స్వీకరించేటట్లు యువకుని నిర్బంధిస్తుంది. అది రెండు సందర్భాలలో జరగవచ్చు.

(1) యువతి తనచేత ప్రేమించబడి, తనను పెండ్లాడడానికి యిష్టపడని యువకుని నిర్బంధించి, అతను పెండ్లాడేటట్లు చేయవచ్చు. ఉదాహరణకు బీహార్‌లోని బిర్‌హోర్, హోజాతులలో, ఒక యువతికి యే యువకునిమీదనైనా అమిత వ్యామోహం కలిగితే, తల్లి దండ్రులు ఆమెను కొట్టి, తిట్టి, అవమానానికి గురిచేయడమే కాక, అన్నం కూడా పెట్టరు. అప్పటికీ ఆమె తన మనస్సు మార్చుకోకపోతే, తల్లిదండ్రులు చివర కామెను కోరకరాని కొయ్యగా భావించి, ఆమె మొండి పట్టుదలకు లొంగుతారు.

(2) పురుషుడు తన బాధ్యతను ఉపేక్షించినప్పుడు స్త్రీ తన హక్కును నిరూపించి, తన న్యాయమైన స్థానం పొందడానికి ప్రయత్నిస్తే, అది కూడా పట్టుదల ద్వారా జీవిత సహవర్తిని సంపాదించడమౌతుంది. ఉదాహరణకు మధ్యప్రదేశ్‌లోని కమార్ జాతిలో, ఒక స్త్రీ అప్రయత్నపు ప్రణయ వ్యవహారంలో గర్భవతి అయితే, ఆమె ఆ పురుషుని యింట్లో చొరబడి, అతను తనను చట్టబద్ధమైన భార్యగా అంగీకరించేదాకా తన పట్టు వదలదు.

### 12.2.7 పరీక్షద్వారా జీవిత సహవర్తిని సంపాదించడం

తాను కోరిన యువతిని సంపాదించుకోవడానికి యువకుడు ప్రదర్శించే ధైర్య సాహసాలు ఈ పద్ధతిలో ప్రాముఖ్యం వహిస్తాయి. ఉదాహరణకు రాజస్థాన్‌లోని భిల్లులలో హోలీ పండుగనాడు యువకులూ, యువతులూ ఒక చెట్టుచుట్టూగానీ గుంజచుట్టూ గానీ నృత్యం చేస్తారు. ఆ చెట్టు (లేదా గుంజమీద) పైన ఒక టెంకాయా, బెల్లపుముక్కా వుంటాయి. స్త్రీలు లోపలి వలయంగా యేర్పడగా, పురుషులు వెలుపలి వలయంగా యేర్పడతారు. యువకులలో ఒకడు లోపలి వలయాన్ని భేదించుకొని పోయి, చెట్టు (లేదా గుంజ) యెక్కి, అక్కడున్న బెల్లం తిని, కొబ్బరికాయను పగల గొట్టాలి. అది ఆ యువకునికి బలపరీక్ష స్త్రీలు అతని బట్టలూ, జుట్టు పట్టుకొని గుంజుతూ, అతని ప్రయత్నాన్ని ప్రతిఘటిస్తారు. యువకులు యువతుల ప్రతిఘటనను అధిగమించి, చెట్టెక్కి, బెల్లంతిని, టెంకాయను అక్కడే పగులగొట్టి విజయం సాధిస్తే, ఆ యువతులలో యెవరినైనాసరే తన జీవిత సహవర్తిగా యేరుకొని, అప్పుడే తన వెంట తీసుకపోయే హక్కు అతనికి లభిస్తుంది.

### 12.2.8 లేచి పోవడంద్వారా జీవిత సహవర్తిని సంపాదించడం

కృత నిశ్చయులైన వ్యక్తులు తమ పెద్దవాళ్లను ధిక్కరించి, తమ జీవిత సహవర్తులను తామే సంపాదించుకోవడానికి అంతో ఇంతో ఆమోదం పొందిన పద్ధతి యేదంటే, లేచిపోవడం.లేచిపోవడం ద్వారా జీవిత సహవర్తిని సంపాదించుకోవడం ఓషియానియాలోని ఫిజీ జాతిలోనూ, కీన్యాలోని గుసియై జాతిలోనూ, బోర్నియోలోని ఇబాన్ జాతిలోనూ, అమెరికా సంయుక్తరాష్ట్రాలలోని చెయినీ, ఓజిబ్వా రెడ్ యిండియన్ జాతులలోనూ, బ్రెజిల్‌లోని కైంగాంగ్ రెడ్ యిండియన్‌లలోనూ, ఆస్ట్రేలియాలోని కుర్నాయ్ జాతిలోనూ, న్యూగినీలోని క్వోమా, ముందగుమోర్ జాతులలోనూ, పాలినీసియాలోని సమోవా జాతిలోనూ, సొలమన్ దీవుల్లోని సివాయ్ జాతిలోనూ, ఫిలిప్పైన్లలోని సుబానుమ్ జాతిలోనూ ఆస్ట్రేలియాలోని ముర్న్గిన్ జాతిలోనూ, బస్తర్‌లోని మురియా గోండులలోనూ, ఆంధ్రదేశంలోని బగత, సవర, ఖోండ్ మొదలైన గిరిజనులలోనూ, యింకా అనేక సమాజాలలోనూ జరుగుతుంది. లేచిపోవడం ద్వారా జీవిత సహవర్తిని యేరుకొవడం మనకు తెలిసిన ప్రతిసమాజంలోనూ వుంది.

BRAOU

యెవరైన లేచిపోవడంద్వారా జీవిత సహవర్తిని యేరుకోవడం యెందుకు ? తాను గాఢంగా కాంక్షించే పెండ్లిని తన కుటుంబమో, సమాజమో ఆమోదించనప్పుడు గానీ, తనకు నచ్చని వ్యక్తితో తనకు యిష్టంలేని పెండ్లి బలవంతంగా చేయడానికి సన్నాహాలు జరుగుతున్నప్పుడుగానీ, మనిషికి లేచిపోవడమొకటే మార్గతరం.

లేచిపోవడం యే పద్ధతిలో వుంటుంది ? లేచిపోవడంలో సాధారణంగా యువతీ యువకులు కలిసి రహస్యంగా పారిపోవడమూ, తన వివాహాన్ని చివరకు తన పెద్దలు ఆమోదిస్తారనే ఆశతో కొన్నాళ్ళో, కొన్ని నెలలో, ఒకటి రెండేండ్లో యెదురు చూడడమూ వుంటాయి. మొత్తంమీద, ఆపేక్ష గల తల్లి తండ్రులు లేచిపోయిన జంటను సాదరంగా ఆహ్వానించి, వాళ్లను భార్యా భర్తలుగా అంగీకరిస్తారు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

లేచి పోవడం ద్వారా జీవిత సహవర్తిని సంపాదించడం పద్ధతి ఉన్న సమాజాల పేర్లు రాయండి .

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

## 12.3 వివాహ రూపాలు

BRAOU

మనుషులెవరైనా యెంతమందిని పెండ్లాడుతారు ? ఒక మనిషి ఒక సమయంలో ఒకే వ్యక్తిని పెండ్లాడవచ్చు. లేదా పలువురు వ్యక్తులను పెండ్లాడవచ్చు. ఒక మనిషి ఒక సమయంలో ఒకే వ్యక్తిని పెండ్లీ చేసుకుంటే ఆ వివాహ రూపాన్ని దంపతి వివాహ మంటారు, లేదా యేక వివాహ మంటారు. ఒక మనిషి ఒక సమయంలో పలువురు వ్యక్తులను వివాహమాడితే, దాన్ని బహువివాహమంటారు. మరొక విధంగా చెప్పాలంటే, వివాహ రూపం వివాహంలో యిమిడివున్న జీవిత సహవర్తుల సంఖ్య మీద ఆధారపడుతుంది. కింది పట్టీ వివాహపు వివిధ రూపాలనూ, ఉప ఉపరూపాలనూ తెలుపుతుంది.



### 12.3.1 ఏక వివాహం

ఒక వ్యక్తికి యేనిర్దిష్ట కాలంలోనైనా ఒక జీవిత సహవర్తి మాత్రమే వుంటే, ఆ వివాహాన్ని యేక వివాహమంటారు. ఏకకాలిక ఏక వివాహ మనేది యేక వివాహపు ఉపరూపం. దీనిలో ఒక వ్యక్తికి ఒకరి తర్వాత ఒకరు పలువురు జీవిత సహవర్తులు వుంటారు. కానీ యే నిర్దిష్ట కాలంలో నైనా ఒకరే వుంటారు. ఉదాహరణకు మలయా అడవులలోని సెమాంగులలో పురుషునికి యెప్పుడు ఒక భార్య మాత్రమే వుంటుంది. ఆమె మరణించినా, విడాకులద్వారా వాళ్ల విడిపోయినా, అతను మళ్లీ పెండ్లి చేసుకుంటాడు, కానీ అప్పుడు కూడా అతను యేక వివాహిగానే వుంటాడు. జీవితాంతపు యేక వివాహం యేక వివాహపు మరొక ఉపరూపం. దీనిలో ఒక వ్యక్తికి జీవితమంతా ఒకే జీవిత సహవర్తితో గడిచిపోతుంది.

#### ఏక వివాహాన్ని అనుసరించే సమాజాలు

ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో గల అన్ని రకాల సమాజాలలోనూ యేక వివాహం వుంది. ఆహార సంగ్రహణంతోనూ, వేటతోనూ జీవించే సమాజాలైన అండమానీయులలోనూ, భారతదేశపు చెంచులలోనూ, సకాయ్‌లలోనూ యిది కనిపిస్తుంది. తోటలను పెంచి జీవించే భారతదేశపు అబోర్, అంగామి, ఆవో, ఖాసి; లఖర్ లాంటి పలు సమాజాలలోనూ, గొర్రెల మందలను పెంచుతూ జీవించి ఇరాన్ దేశపు బస్సెరి, మంగోలియా దేశపు కాల్మిక్, ఫిన్లండు నార్వేదేశాల లాప్పులు, ఆఫ్రికాలోని డింకా లాంటి సమాజాలలోనూ యేకవివాహంతోపాటు బహు భార్యాత్వం కూడా వుంది. అలాగే భారతదేశంలోని డాఫ్లా, ఒరఓన్, పురుమ్, బోర్నియోలోని దుసున్ లాంటి అనేక వ్యావసాయిక సమాజాలలోనూ, ప్రపంచమంతటా అక్కడక్కడా గల రైతుబృందాలలోనూ యేక వివాహంతో పాటు బహుభార్యాత్వం కూడా వుంది. ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో గల పురోగామి పారిశ్రామిక సమాజాలలో యేక వివాహం అమలులో వుంది.

#### ఏక వివాహాన్ని పాటించడానికి గల కారణాలు

వివిధ సమాజాలు యేక వివాహాన్ని యెందుకు పాటిస్తాయి ? దీనికి జన సంఖ్యాత్మక, ఆర్థిక, జీవశాస్త్రాత్మక, సాంఘిక, న్యాయశాస్త్రాత్మక, మానసిక కారణాలు వున్నాయి.

(1) యేక వివాహం సమతూకం గల స్త్రీ పురుష నిష్పత్తి యొక్క ఫలితం. స్త్రీ పురుష నిష్పత్తి ఒకే విధంగా లేనప్పటికీ, స్త్రీల సంఖ్య, పురుషుల సంఖ్య ప్రపంచ మంతటా రమారమిగా సమానంగా వున్నాయి. అందువల్ల, ఒక పురుషునికి యిద్దరు భార్యలున్నారంటే, అతని మూలంగా మరొక పురుషునికి భార్య దొరకదన్న మాటే.

(2) పరిసరాలలోని వివిధ వనరుల పరిమిత లభ్యతకు అనుగుణంగా మారవలసిన సమస్య యేక వివాహం పరిష్కరిస్తుంది.

(3) యేక వివాహం దాదాపు ప్రతి వ్యక్తికి కనీసం ఒక జీవిత సహవర్తిని కలిగివుండే అవకాశం యిస్తుంది.

(4) యేక వివాహం స్త్రీలకూ; పురుషులకూ ఉభయులకూ సమర్థమైన కామ సంతృప్తిని సమకూరుస్తుంది.

(5) యేక వివాహం స్త్రీలలో కలిగే పరస్పర అసూయలనూ, సంఘర్షణలనూ, అలాగే పురుషులలో కలిగే వాటినీ అతి తక్కువ స్థాయిలో వుంచుతుంది.

(6) యేక వివాహం వారసత్వానికి, ఉత్తరాధికారానికి, బంధు బృందాల సభ్యత్వానికి సాపేక్షంగా సులభమైన నియమాలు ఉండడానికి వీలుకలిగిస్తుంది.

(7) యేక వివాహం సమర్థమైన పిల్లలు పెంపకపు పద్ధతులు అమలుపరచడానికి, తల్లి దండ్రులకూ పిల్లలకూ మధ్య గాఢమైన అనురాగ బంధాలను పెంపొందించడానికి తోడ్పడుతుంది.

BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి

ఏక వివాహం పాటించడానికి కారణాలేమిటి ?

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

### 12.3.2 బహువివాహం

బహు వివాహమంటే యే కాలంలో నైనా ఒక వ్యక్తికి పలువురు జీవిత సహవర్తులు వుండే వివాహ రూపం. బహు వివాహంలో ముడు ఉపరూపాలున్నాయి: బహు భార్యాత్వం, బహు భర్తృత్వం, బహు భార్యా భర్తృత్వం. బహు భార్యాత్వంలో ఒక పురుషునికి యే నిర్దిష్ట కాలంలో నైనా పలువురు భార్యలు వుంటారు. యి ఉపరూపంలో మళ్లీ రెండు రకాలున్నాయి: భగినీ బహు భార్యాత్వం, అభగినీ బహు భార్యాత్వం. భగినీ బహు భార్యాత్వంలో పురుషుని భార్య లందరూ అక్కచెల్లెళ్లుగా వుంటారు. ఆ భార్యలు అక్కచెల్లెళ్ల కానప్పుడు ఆ వివాహం అభగినీ బహు భార్యాత్వ మౌతుంది.

బహు భర్తృత్వం బహు వివాహపు ఉపరూపం. దీనిలో ఒక స్త్రీకి యే నిర్దిష్ట కాలంలో నైనా పలువురు భర్తలు వుంటారు. దీనిలో మూడు రకాలున్నాయి: సోదర బహు భర్తృత్వం, అసోదర బహు భర్తృత్వం, కుటుంబ బహు భర్తృత్వం. సోదర బహు భర్తృత్వంలో భర్త లందరూ అన్నదమ్ములుగా (ఒక తల్లి సంతానంగా) వుంటారు. అసోదర బహు భర్తృత్వంలో భర్తలు సగోత్రీకులుగా (ఒకే గోత్రానికి చెందినవాళ్లుగా) గానీ, యేమీ పరస్పర బాంధవ్యం లేని వాళ్లుగా గానీ వుంటారు. తమిళనాడులో నీలగిరి కొండలలోని తోడాలలోనూ, ఉత్తరప్రదేశ్‌లో జౌన్సర్ బవార్‌లోని ఖాసాలలోనూ, రెండు పద్ధతులూ అమలులో వున్నాయి. భర్తలందరూ సోదరులుగా వుండే పద్ధతీ, సగోత్రీకులుగా వుండే పద్ధతీ. కానీ, నాయర్లలో ఒక స్త్రీకి వుండే పలువురు భర్తలు పరస్పర బాంధవ్యం లేనివాళ్లుగా వుండేవాళ్లు. కుటుంబ బహు భర్తృత్వంలో తండ్రీ, కొడుకూ ఒకే స్త్రీకి భర్తలుగా వుంటారు. బహు భర్తృత్వానికి చెందిన యీ అరుదైన రకం టిబెట్‌లో వుంది.

బహు భార్యా భర్తృత్వం బహు వివాహానికి చెందిన మరొక ఉపరూపం. దీనిలో యే నిర్దిష్ట కాలంలో నైనా ఒక పురుషునికి పలువురు భార్యలూ, ఒక స్త్రీకి పలువురు భర్తలూ వుంటారు. అనగా బహు భార్యాత్వము, బహు భర్తృత్వమూ కలసి వుటాయి. బహు వివాహానికి చెందిన యీ అరుదైన ఉపరూపం నీలగిరి కొండలలోని తోడాలలోనూ, జౌన్సర్ బవార్‌లోని ఖాసాలలోనూ, పాలినీసియాలోని మార్క్వెసాస్‌లలోనూ కనిపిస్తుంది. యీ సమాజాలలో కొందరు పురుషులు యేక వివాహాన్ని పాటిస్తారు. బహు భర్తృత్వాన్ని పాటిస్తారు. దీని ఫలితంగా, ప్రతి పురుషునికి కేవలం అతనికే చెందిన ఒక భార్య వుంటుంది; మరొక భార్య అతనికి అతని సోదరులకూ (లేదా సగోత్రీకులకు) సమష్టిగా వుంటుంది. అనగా, యే నిర్దిష్ట కాలంలోనైనా ప్రతి పురుషునికి యిద్దరు భార్యలు వుంటారు; అదే కాలంలో అతనూ, అతని సోదరులూ (లేదా సగోత్రీకులు) ఒక స్త్రీకి బహు భర్తలుగా వుంటారు. అందువల్ల బహు భార్యాత్వమూ, బహు భర్తృత్వమూ యేక కాలంలోనే వుంటాయి.

BRAOU

## 12.4. సారాంశం

ఈ భాగంలో మనము వివాహ భాగస్థులను సంపాదించే మార్గాలగురించి తెలుసుకున్నాము. సంప్రదింపుల ద్వారా సంపాదించుకోవడం, పాక్షిక స్వేచ్ఛతో జీవిత సహవర్తిని సంపాదించుకోవడం, సంపూర్ణ స్వేచ్ఛతో జీవిత సహవర్తిని సంపాదించుకోవడం, పరమ స్వేచ్ఛతో జీవిత సహవర్తిని సంపాదించుకోవడం అనేవి జీవిత సహవర్తిని యేరుకునే పద్ధతి యొక్క నాలుగు రూపాలు. సంప్రతింపుల ద్వారా జీవిత సహవర్తిని సంపాదించుకోవడం, సేవల ద్వారా, వినిమయం ద్వారా, అర్హత పరిశీలన ద్వారా, అపహరణ ద్వారా, పట్టుదల ద్వారా, పరీక్ష ద్వారా సంపాదించుకోవడం అనేవి వివిధ ఉపరూపాలు. ఏక వివాహం, బహు వివాహం అనేవి రెండు రకాల వివాహ రూపాలు.

## 12.5 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయండి

1. జీవిత సహవర్తిని సంపాదించుకునే వివిధ మార్గాలను వివరించండి?
2. సంప్రతింపుల ద్వారా జీవిత సహవర్తిని యేరుకోవడంలో యే యే విషయాలు పరిగణింపబడతాయి?
3. సంప్రతింపుల ద్వారానూ,, సేవలద్వారానూ, వినిమయం ద్వారానూ, జీవిత సహవర్తిని యేరుకునే పద్ధతుల మధ్యగల ముఖ్యమైన భేధాలేమిటి ?
4. భారతదేశపు గణ సహజం అర్హతా పరిశీలన ద్వారా జీవిత సహవర్తిని యెలా సంపాదిస్తుంది ?
5. వివిధ వివాహ రూపాలను వివరించండి ?

II ఈ క్రింది ప్రతి ప్రశ్నకు సుమారు 10 పంక్తులలో జవాబులు రాయండి.

1. ఓలి చెల్లించడం యొక్క ప్రాముఖ్యమేమిటి ?
2. వివిధ సమాజాలు అపహరణ ద్వారా జీవిత సహవర్తిని యెందుకు సంపాదించుకుంటాయి ?
3. భారత దేశంలోని కొన్ని గణాలు లాంఛనప్రాయపు అపహరణ ద్వారా జీవిత సహవర్తిని యెలా యేరుకొనేది వివరించండి ?
4. పరీక్షద్వారా జీవిత సహవర్తిని సంపాదించే పద్ధతిని క్లుప్తంగా వివరించండి.

BRAOU

# భాగం – 13 : కుటుంబం: నిర్వచనం, లక్షణాలు, విధులు

విషయక్రమం


13.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

13.1 పరిచయం

13.2 కుటుంబం నిర్వచనం

13.2.1 తొలి నిర్వచనాలు

13.2.2 ఆధునిక నిర్వచనాలు

13.3 కుటుంబ లక్షణాలు

13.3.1 దాంపత్య సంబంధాలు

13.3.2 మాతృపితృ సంబంధాలు

13.3.3 దాంపత్య సంతాన సంబంధాలు

13.3.4 ఏక రక్త బంధుత్వ సంబంధాలు

13.3.5 మానసికోద్వేక భావాలు

13.3.6 బాధ్యతా దృష్టి

13.3.7 సామాజిక నియమాలు

13.3.8 కలసి నివసించడం

13.3.9 పరిమితమైన పరిమాణం

13.3.10 కీలక స్థానం

13.3.11 శాశ్వతత్వం - పరివర్తన

13.3.12 విశ్వజనీనత

13.4 కుటుంబం విధులు

13.4.1 లైంగిక విధి

13.4.2 ఆర్థిక విధి

13.4.3 ప్రత్యుత్పత్తి విధి

13.4.4 విద్యా విధి

13.5 సారాంశం

13.6 పదకోశం

13.7 చదవదగిన పుస్తకములు

13.8 నమూనా ప్రశ్నలు


BRAOU

## 13.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

కుటుంబం యొక్క నిర్వచనం, లక్షణాలు, విధులను పరిచయం చేయడం ఈ భాగం ముఖ్య ఉద్దేశ్యం.

ఈ భాగం చదివిన తరువాత మీరు;

1. కుటుంబాన్ని నిర్వచించగలరు.
2. కుటుంబ లక్షణాలను వివరించగలరు
3. కుటుంబ విధులను వివరించగలరు.

## 13.1 పరిచయం

పన్నెండవ భాగంలో మనము వివాహ సంస్థ గురించి తెలుసుకున్నాము. ఈ భాగంలో కుటుంబ సంస్థ యొక్క నిర్వచనాలను, లక్షణాలను, విధులను గురించి తెలుసుకుందాము.

## 13.2 కుటుంబ నిర్వచనాలు

### 13.2.1 తొలి నిర్వచనాలు

వివాహ నిర్వచనాల్ని వర్గీకరించిన విధంగానే 1955 వ సంవత్సరం ముందు కాలంలో నిర్వచించిన కుటుంబ నిర్వచనాల్ని తొలి నిర్వచనాలనీ, 1955వ సంవత్సరం తరవాత కాలంలో రూపొందించిన నిర్వచనాల్ని ఆధునిక నిర్వచనాలనీ వర్గీకరించడం జరిగింది.

19వ శతాబ్దానికి సంబంధించిన పరిణామవాదులు తొలి నిర్వచనాల్ని రూపొందించారు. వివాహం, కలిసి నివసించడం, మానసికోద్వేక సంబంధాలూ, సంసార సేవలకు సంబంధించిన ఒప్పందాలూ అనేవాటిపై ఆధారపడే సమూహాన్నే కుటుంబం అని వీరు నిర్వచించారు. కొందరు పరిణామ వాదుల నిర్వచనాల దృష్టిలో కుటుంబం చిన్న చిన్న సమాజాలలోనూ చాలా అనాగరిక సమాజాలలోనూ ఉండదు; అయితే మరి కొందరు పరిణామవాదుల నిర్వచనాల ప్రకారం కుటుంబం అతిప్రాచీన కాలానికి చెందిన సమాజాలలోనూ, అనాగరిక సమాజాలలోనూ ఉంటుంది.

20వ శతాబ్ది పూర్వార్థానికి చెందిన మానవ శాస్త్రవేత్తలు కూడా కుటుంబాన్ని నిర్వచించారు. రాబర్ట్ హెచ్ లూయీ నిర్వచనం ప్రకారం వైవాహిక సంబంధాలూ, బాధ్యతలూ, విధులూ, కలిసి నివసించడం, తల్లి తండ్రులూ, వారి సంతానాల మధ్య పరస్పర సంబంధాలూ అనే వాటిపై ఆధారపడే సమూహమే కుటుంబం. రాల్ఫ్ లింటన్ (Ralph Linton) కూడా కుటుంబాన్ని ఇదే రీతిలో నిర్వచించాడు. వివాహం తల్లి దండ్రుల విధులూ-బాధ్యతలూ, తల్లి తండ్రులూ వారి సంతానం కలిసి నివసించడం, తల్లి తండ్రులూ వారిసంతానం మధ్య పరస్పర సంబంధాలూ కల్గి ఉండే సమూహమే కుటుంబం అని లింటన్ నిర్వచించాడు. సర్వకాల సర్వావస్థలలోనూ కుటుంబంయొక్క ఉనికి సర్వసాధారణమైనది అని లూయీ, లింటన్‌లు ఇద్దరూ పేర్కొన్నారు.

BRAOU

జార్జి పీటర్ మర్డక్ అనే మానవశాస్త్రజ్ఞుడు 192 సమాజాల్ని పరిశీలించి కుటుంబ నిర్వచనాన్ని రూపొందించాడు. "ఒకేచోట నివసించడం, ఆర్థిక సహకారం, ప్రత్యుత్పత్తి అనే లక్షణాల్ని కల్గి ఉండే సమూహమే కుటుంబం. ఈ సమూహాలలో యువతీ యువకులుంటారు. వారిలో కనీసం ఏ ఇద్దరైనా సామాజిక ఆమోదాన్ని పొందిన లైంగిక సంబంధాన్ని కొనసాగించడం, ఒకరులేక అంతకన్నా ఎక్కువ మంది స్వంత బిడ్డల్నికానీ కల్గి ఉండడం అనేవి ఈ సమూహంలోని ప్రధానాంశాలు". మర్డక్ కూడా లూయీ, లింటన్‌ల వలెనే కుటుంబం సర్వకాల సర్వావస్థలలోనూ ఉంటుందని పేర్కొన్నాడు.

తొలికాలపు కుటుంబ నిర్వచనాల్ని పరిశీలిస్తే వివాహం, కలిసి నివసించడం, సంసారిక సేవలకు సంబంధించిన ఒప్పందాలూ, ప్రత్యుత్పత్తి, తల్లి తండ్రులూ వారిసంతానం మధ్యగల పరస్పర సంబంధాలూ అనేవి కుటుంబంగా ఏర్పడ్డానికి ఒక సమూహానికి కావలసిన ప్రమాణాలు అని మనకు తెలుస్తుంది. వివిధ సమాజాలలోనూ కుటుంబ ఉనికికి సంబంధించిన భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. 19వ శతాబ్దానికి చెందిన కొందరు మానవ శాస్త్రవేత్తలు చిన్న చిన్న సమాజాలలోనూ, అనాగరిక దశలో ఉన్న సమాజాలలోనూ కుటుంబ ఉనికిని నిరాకరించారు. 20వ శతాబ్దానికి చెందిన కొదరు పరిణామవాదులు ఇటువంటి అన్ని రకాలైన సమాజాలలో కూడా కుటుంబం ఉన్నదని వాదించారు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

రాల్ఫ్ లింటన్ నిర్వచనాన్ని రాయండి.

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

## 13.2 ఆధునిక నిర్వచనాలు

గడిచిన 3 శతాబ్దాలుగా మానవ శాస్త్రవేత్తలు నిష్పక్షపాతమైన వైఖరితో సమాజాల ప్రమాణాల్ని ఆధారం చేసుకుని కుటుంబ నిర్వచనాల్ని రూపొందించడానికి అవిరళకృషి చేశారు. వీరిలో ఎడ్మండ్‌లీచ్ (Edmund Leach) అగ్రగణ్యుడు. ఇతడు ప్రశంశనీయమైన ఒక సంక్షిప్త నిర్వచనాన్ని రూపొందించాడు. అయితే ఇతడు తన నిర్వచనాన్ని అన్ని మానవ సమాజాలకూ వర్తించేటట్లు చేయడంలో విఫలుడయ్యాడు. అయితే దానికి బదులు ఇతడు వివాహానికి కుటుంబాలకి ఉన్న వివిధ లక్షణాల్ని వివరించాడు. లీచ్ ఉద్దేశంలో ఒక సమూహాన్ని కుటుంబం అని పిలవాలంటే ఈ ప్రమాణాలుండాలి. వివాహం, చట్టబద్ధమైన పితృత్వ మాతృత్వాలూ, దంపతులు పరస్పరం ఒకరిపై ఒకరు లైంగికపరమైన ఆధిపత్యాన్ని కల్గి ఉండడం, శ్రమసేవలపై దంపతులకు ఒకరిపై మరొకరికి హక్కుకల్గి ఉండడం, సంతాన ప్రయోజనంకోసం సమిష్టి నిధిని ఏర్పాటు చేసుకోవడం అయితే ఈ ప్రమాణాలు అన్ని సమాజాలలో ఎటువంటి మార్పులేకుండా ఒకే రూపంలో ఉండడం అసంభవం. అందువల్ల ఈ ప్రమాణాలలో ఏ ఒక్కదానికానీ, లేక అంతకన్నా ఎక్కువ వాటినికానీ నెరవేర్చే సమూహాన్ని కుటుంబం అని పిలిచే స్వేచ్ఛ మనకున్నదని లీచ్ ముగించాడు.

ఎడ్మండ్ లీచ్‌తో బాటు మెల్‌ఫోర్డ్, స్పిరోగ్రిన్, ప్రిన్స్ పీటర్, కెత్లీన్‌గఫ్ అనేవారు అన్ని సమాజాలకూ వర్తించే కుటుంబ నిర్వచనాన్ని రూపొందిచడానికి ప్రయత్నించి కూడా సంతృప్తికరమైన నిర్వచనాన్ని రూపొందించలేక పోయారు. లెవీ, ఫేలర్స్ కుటుంబం అనేది ఒక ప్రాథమిక బంధువర్గ సమూహం అనీ, ఇది లైంగిక, ప్రత్యుత్పత్తి, ఆర్థిక, విద్యాపరమైన విధుల్ని నెరవేరుస్తుందనీ నిర్వచించారు.

కుటుంబం అనివార్యమైన సంస్థలనీ, అందువల్లనే ఇది అన్ని మానవ సమాజాలలోనూ ఉన్నదనీ గడిచిన మూడు దశాబ్దాలుగా మానవ శాస్త్రవేత్తలు పేర్కొటూ వస్తున్నారు. అయితే కుటంబంలో ఉండే అంశాల విషయంలోనూ, అన్ని మానవ సమాజాలకూ వర్తించే నిర్వచనాన్ని రూపొందించే విషయంలోనూ మానవ శాస్త్ర వేత్తలందరూ ఒక అంగీకారానికి రాలేకపోయారు. అన్ని సమాజాలకూ వర్తించే కుటుంబ నిర్వచనాన్ని రూపొందించడానికి విలియంకు న్యూటన్ స్టీవెన్స్ కూడా ప్రయత్నించాడు. ఇతని నిర్వచన ప్రకారం "కుటుంబం అనేది వివాహం, వివాహ ఒప్పందాలపై ఆధారపడి ఉండే ఒక సమూహం. ఇందులో తల్లి తండ్రుల విధులూ హక్కులూ అమోదించడం, భార్యా భర్తలూ వారి సంతానం కలిసి నివసించడం, భార్యా భర్తల మధ్య పరస్పర ఆర్థిక బాధ్యతలో ఇందులో ఉండే అంశాలు." స్టీఫెన్ నిర్వచనం నాల్గు ప్రమాణాలపై ఆధారపడి ఉంది. అవి ఏమిటంటే వివాహ ఒప్పందం; భార్యా భర్తలమధ్య ఉండే పరస్పర ఆర్థిక బాధ్యతలూ; కలిసి నివసించడం; తల్లి తండ్రుల హక్కులలో బాధ్యతలు. అయితే ఈ నాల్గు ప్రమాణాలు అన్ని సమాజాలలోనూ గోచరించవని స్టీఫెన్స్ పేర్కొన్నాడు. అయితే చాలా సమాజాలలోని కుటుంబాలు ఈ ప్రమాణాల్ని కలిగి ఉంటాయి. అందువల్ల అన్ని మానవ సమాజాలకూ వర్తించే కుటుంబ నిర్వచనాన్ని రూపొందించాలని

BRAOU

స్టీఫెన్స్ భావించాడు. అయితే విశ్వవ్యాపితంగా అన్వయింపబడే కుటుంబ నిర్వచనం లోపించినప్పుడు కుటుంబాన్ని అవగాహన చేసుకునేందుకు స్టీఫెన్స్ నిర్వచనం తోడ్పడుతుంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

ఒక సమూహాన్ని కుటుంబం అని పిలవాలంటే ఏ ప్రమాణాలుండాలి?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

## 13.3 కుటుంబ లక్షణాలు

### 13.3.1 దాంపత్య సంబంధాలు

దాంపత్య సంబంధం అనేది వ్యవస్థాపరమైన లైంగిక లేక వైవాహిక సంబంధం అని అర్థం చేసుకుంటాం. అయితే ఇది లైంగిక సంబంధం వరకే పరిమితమై ఉండదు. లైంగిక సంబంధం అనేది ఒక మిధున సంబంధం. లైంగిక సంబంధం అనేది వ్యవస్థాపరమూ, సామాజికామోదపరమూ, శాస్వతమూ అయిన సంబంధం కావలసిన పనిలేదు. అందువల్ల లైంగికసంబంధాన్ని దాంపత్య సంబంధం అనలేము. వివాహం ద్వారానే దాంపత్య సంబంధం ఏర్పడుతుంది. వైవాహిక పరంగాలేని స్త్రీ పురుషుల సంబంధం దాంపత్య సంబంధం అనబడదు. దాంపత్య సంబంధం లేకుండా కుటుంబం ఏర్పడదు. దాంపత్య సంబంధం స్త్రీ పురుషులకూ భార్యా-భర్తల హోదాను కల్పిస్తుంది. భర్తపై భార్య, భార్యపై భర్త లైంగిక సంబంధమైన గుత్తాధి పత్యాన్ని వహిస్తారు. అందువల్లనే దాంపత్య సంబంధం అనేది కుటుంబ ప్రధాన లక్షణంగా పేర్కొన బడుతోంది.

### 13.3.2 మాతృ-పితృ సంబంధాలు

దాంపత్య సంబంధం ద్వారా భర్త తన భార్యకు సంతాన్ని కల్గించే హక్కును పొందుతాడు. అదే విధంగా భార్య తన భర్తకు సంతానాన్ని కల్పించే హక్కును పొంది ఉంటుంది. జైవిక బద్ధంగా చూస్తే సంతానం అనేది స్త్రీ పురుషుల సంయోగ ఫలితం అని చెప్పవచ్చు. సంతానాన్ని కనే స్త్రీ జైవికపరమైన తల్లిగానూ సంతానాన్ని కల్పించే పురుషుడు జైవికపరమైన తండ్రిగానూ చూడబడతారు. జైవిక పరమైన తండ్రిని "ఉత్పాదకుడు" (Genitor) లేక కన్న తండ్రి అనీ, జైవికపరమైన తల్లిని "ఉత్పాదక కేంద్రం" (Genetrix) లేక కన్న తల్లి అనీ పిలుస్తారు. ఉత్పాదకుడూ, ఉత్పాదక కేంద్రం అని ఇప్పుడు మనం వాడిన పదాలు జైవికపరమైన అర్థాన్నిస్తాయి. అయితే అన్ని సమాజాలలోనూ సంతానానికి సామాజికపరమైన తండ్రి, సామాజికపరమైన తల్లి ఉంటారు. సామాజికపరమైన తండ్రి తరచుగా కన్న తండ్రే అయి ఉంటాడు. కొన్ని సందర్భాలలో అతడు కన్నతండ్రి కాక పోవచ్చు కూడా. అదే విధంగా కన్న తల్లే సాధారణంగా సామాజికపరమైన తల్లి అవుతుంది. అయితే కొన్ని సందర్భాలలో కాకపోవచ్చు కూడా. మన సమాజంలో పెంపుడు తండ్రి సామాజిక పరమైన తండ్రి హోదాను కలిగి ఉంటాడు. మానవ శాస్త్రజ్ఞులు వాడే తల్లీ, తండ్రీ అనే పదాలు సామాజికపరమైన హోదాను కల్గి ఉన్న తల్లిదండ్రులకే వర్తిస్తాయి. సామాజికపరమైన తల్లి హోదాను కలిగిన వ్యక్తిని 'గృహమాత' (Mother) అనీ, సామాజికపరమైన తండ్రి హోదా కల్గిన వ్యక్తిని 'గృహపిత' (Father) అనీ పిలుస్తారు. గృహపిత అనే వ్యక్తిని చట్టబద్ధమైన తండ్రిగానూ, గృహమాత అనే యువతిని చట్టబద్ధమైన తల్లిగానూ సమాజం గుర్తిస్తుంది.

జైవికపరమైన తల్లిదండ్రులూ, సామాజికపరమైన తల్లిదండ్రులూ అనే పదాల్ని వేరువేరు అర్థాలలో వాడడం జరుగుతోంది. అసలు స్త్రీలో బీజాన్ని వేసే వ్యక్తిని జైవిక పిత (Biological Father) లేక కన్న తండ్రి అనీ, ఆ బీజాన్ని స్వీకరించి సంతానాన్ని కనే స్త్రీని జైవిక మాత (Biological Mother) అనీ పిలుస్తారు. బీజాన్ని వేసిన వ్యక్తి సామాజిక పిత కాకపోవచ్చు. అదేవిధంగా బీజాన్ని స్వీకరించే స్త్రీ సామాజిక మాత కాకపోవచ్చు.

భార్యాభర్తలు ఒక శిశువును దత్తత చేసుకున్నారనుకుందాం. ఆ శిశువు ఈ దంపతుల సంయోగానికి జన్మించిన వాడు కాదు. ఈ శిశువు మరొక దంపతుల సంయోగం వల్ల జన్మించడం జరుగుతుంది. అలా ఎవరికి ఈ సంతానం పుట్టిందో వారు ఆ శిశువుకు కన్న తలిదండ్రులవుతారు. ఆ శిశువును పెంచుకునే వారు గృహమాత, గృహ పితలవుతారు. న్యూయర్ సమాజంలోని స్త్రీ మరణించిన తమ భర్త ప్రేతాన్ని వివాహం ఆడతారు. చనిపోయిన భర్త బంధువర్గంలోని పురుషుడు ఈ స్త్రీతో జత కడతాడు. ఈ జంటకు పుట్టిన సంతానం చనిపోయిన వ్యక్తి సంతానంగా భావింపబడుతుంది. యదార్థానికి చనిపోయిన వ్యక్తి సంతానం కల్గడానికి బాధ్యుడు కాడు. అతని బంధువర్గంలోని ఒక వ్యక్తి సంతానం కల్గడానికి బాధ్యుడవుతాడు. ఇతడు జైవికపరమైన తండ్రి మాత్రమే కాగలడు. ఆ సమాజ ఆచారం ప్రకారం ఇతడు గృహపిత లేక సామాజిక తండ్రి హోదాను పొందలేడు. అయితే చనిపోయిన వ్యక్తికి ఈ సామాజికపరమైన తండ్రి హోదా లభిస్తుంది. అయితే ఇతడు జైవికపరమైన కన్నతండ్రి కాజాలడు. అయితే చనిపోయిన వ్యక్తి భార్య ఇటు జైవికపరమైన, అటు సామాజికపరమైన తల్లి హోదాను పొందకలుగుతుంది.

గృహపిత, గృహ మాతా అనేవి జీవశాస్త్రం కల్పించిన సాంస్కృతిక వర్గీకరణ సర్వసాధారణంగా ఒక శిశువు కన్న తండ్రి, కన్న తల్లీ అతని గృహపిత, గృహమాత అయిఉంటారు. అయితే ఇటువంటి విషయాల్ని నిర్ణయించడంలో జీవశాస్త్రమే కాక సమాజ నిబంధనలుకూడా ప్రధానపాత్రను వహిస్తాయి. మన సమాజంలో కానీ, లేక న్యూయర్ సమాజంలో కానీ ఉన్న అనేక సామాజిక నిబంధనలు ఇటువంటి వర్గీకరణకు హేతువులవుతాయి. సంతానం యొక్క చట్టబద్ధమైన తండ్రి లేక గృహపితనూ, చట్టబద్ధమైన తల్లీ లేక గృహమాతకు దాంపత్య సంబంధాలు నిర్ణయిస్తాయి. జీవశాస్త్ర ధృక్పధంలో చూస్తే మనకు జన్మ ఇచ్చిన తల్లే మన కన్నతల్లి అవుతుంది. ప్రతివ్యక్తికి ఖచ్చితంగా ఒక తల్లి ఉంటుంది. సామాజికపరమైన దృష్టిలో చూస్తే మనని కన్న స్త్రీ పెంచుకున్న స్త్రీ మనకు వివాహాన్ని ఏర్పాటు చేసిన స్త్రీ, తండ్రి యొక్క మిగిలిన భార్యలూ వీరు తల్లికాని లేక గృహమాత కానీ అయిఉంటారు. జీవశాస్త్ర దృష్టిలో చూస్తే మన జన్మకు కారకుడైన వ్యక్తే మన కన్న తండ్రి అవుతాడు. ప్రతీవ్యక్తికి ఖచ్చితమైన ఒక తండ్రి ఉంటాడు. సామాజిక దృష్టితో చూస్తే మన జన్మకు కారకుడైన వ్యక్తి లేక పెంచుకున్న వ్యక్తి, పైకి తీసుకువచ్చిన వ్యక్తి, తల్లి యొక్క ఇతర భర్తలూ, వివాహం ఏర్పాటు చేసే వ్యక్తి ఒక వ్యక్తి యొక్క తండ్రి లేక గృహపిత అవుతాడు. ఒక వ్యక్తి యొక్క గృహమాత, గృహపితలకు గల సంబంధం ఏమిటి అనే విషయాల్ని కుటుంబం స్పష్టంగా తెలియచేస్తుంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

దాంపత్య సంబంధం అంటే ఏమిటి?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................



BRAOU

### 13.3.3 దాంపత్య – సంతాన సంబంధాలు

సమాజంచే భార్యాభర్తలుగా ఆమోదింపబడ్డ స్త్రీ పురుషులమధ్యన ఉండే సంబంధాన్నే దాంపత్య సంబంధం అని పిలుస్తారు. ఒక వ్యక్తికీ అతని యొక్క పుట్టింటివారికీ ఉన్న సంబంధం సంతాన సంబంధం అవుతుంది. దంపతులు తాము నెలకొల్పుకున్న కుటుంబం దాంపత్య కుటుంబం (Conjugal Family) అనబడుతుంది. అయితే ఆ కుటుంబ సంతానానికి పుట్టిన కుటుంబం (Natural Family) అవుతుంది. ఒక వ్యక్తి ఏ కుటుంబంలో పుడతాడో ఆ కుటుంబాన్ని ఆ వ్యక్తి యొక్క "జన్మ ప్రాప్త కుటుంబం" (Family of Orientation) లేక పుట్టిన కుటుంబం (Natal Family) అని పిలుస్తారు. దంపతులు వివాహానంతరం స్థాపించుకున్న కుటుంబాన్ని "స్వయం స్థాపికుటుంబం" (Family of Procreation) అనీ "దాంపత్య కుటుంబం" (Conjugal Family) అనీ పిలస్తారు. దంపతుల సంయోగంతో స్వయం స్థాపిత కుటుంబం ఏర్పడుతుంది. ఈ దంపతులకు సంతానం కల్గడంలో జన్మప్రాప్త కుటుంబం" ఏర్పడుతుంది. ఒకే కుటుంబం కొందరికి దాంపత్య కుటుంబంగానూ, మరి కొందరికి జన్మప్రాప్త కుటుంబంగానూ వ్యవహరిస్తుంది. అంటే తల్లి తండ్రులకు దాంపత్య కుటుంబంగానూ, సంతానానికి జన్మప్రాప్త కుటుంబంగానూ ఉంటుంది.

దాంపత్య కుటుంబం, పుట్టింటి కుటుంబంగానూ నిర్మాణంలోనూ, విధి నిర్వహణలోనూ ఒకే మోస్తరుగా ఉంటాయి. అయితే అందులోని వ్యక్తుల అంతస్థులు అనేవి చాలా భిన్నంగా ఉంటాయి. ఒక వ్యక్తికి తన పుట్టింట్లో సంతానంగా అంతస్థును పొంది ఉండడం జరుగుతుంది; అయితే అదే వ్యక్తి మరొక కుటుంబంలో తల్లి లేక తండ్రి అంతస్థును కల్గి ఉండడం జరుగుతుంది. అయితే వీటిలో ఏ ఒక్కటి లేక పోయినా మరొకటి ఉండదు. దాంపత్యపరమూ, సంతానపరమూ అయిన ఈ ద్వంద్వ సంబంధాలు ప్రతీ కుటుంబానికి ఉండే ముఖ్యలక్షణాలే. ఇంకో విధంగా చెప్పాలంటే ప్రతీ కుటుంబం దాంపత్య-సంతాన కుటుంబమే.

### 13.3.4 ఏకరక్త బంధుత్వ సంబంధాలు

దాంపత్య సంబంధంవల్ల ఏక రక్త బంధుత్వ సంబంధాలు ఏర్పడతాయి. మిధున సంబంధాలు కలిగిన స్త్రీ పురుషులకూ వారి సంతానానికి మధ్యగల సంబంధాన్ని *ఏకరక్త బంధుత్వ సంబంధం* (Consanguineal Relationship) అని పిలుస్తారు. దాంపత్య సంతాన సంబంధాలు వైవాహిక ఏక రక్త బంధుత్వ సంబంధంపై ఆధారపడి ఉంటాయి. ఏకరక్త బంధుత్వ సంబంధం దాంపత్య సంబంధంకాకపోవచ్చు. ఎందుకంటే దంపతులిద్దరూ బంధువులు అయి ఉండకపోవచ్చు. అయినప్పటికీ ఏక రక్త బంధుత్వ సంబంధం అనేది దాంపత్య సంబంధంపై ఆధారపడి ఉండడమనేది కుటుంబ ప్రధాన లక్షణం.

### 13.3.5 మానసికోద్వేక భావాలు

మానసికోద్వేక భావాలైన ప్రేమా, పరస్పరాభిమానం, అనురాగం అనే వాటినుండి ఉద్భవించే కారకాల మూలంగానే కుటుంబ సభ్యులందరూ బాగా సన్నిహితులు కాగలుగుతారు. ప్రేమా, పరస్పరానురాగం అనేవి భార్యా భర్తల్నీ, తల్లి తండ్రుల్ని, వారిసంతానాన్నీ దగ్గర చేస్తుంది. సామాజిక భావోద్వేకాలే కుటుంబాన్ని ఒక ఆదర్శవంతమైన ప్రాథమిక సమూహంగా రూపొందిస్తాయి.

### 13.3.6 బాధ్యతా దృష్టి

ఈ మానసిక భావోద్వేకాలతో పాటు కుటుంబానికి కొంతవరకూ ప్రజ్ఞాపరమైన ప్రమాణాలు కూడా ఉంటాయి. ప్రజ్ఞాపరమైన ఈ అంశాలు కుటుంబ సభ్యులనడుమ న్యాయబద్ధమైన బాధ్యతల్ని కలుగ చేస్తాయి.

కుటుంబ సభ్యులలో ఒకరి యెడల మరొకరికి ఉండే ఈ వ్యక్తిగతమైన బాధ్యతల ద్వారా కుటుంబం సక్రమంగా పనిచేయడం, తత్ఫలితంగా సమాజం కూడా సక్రమంగా కొనసాగడం జరుగుతుంది. దీనిని బట్టి కుటుంబంలోని అంతర్ వైయక్తిక బాధ్యతలు అనేవి కుటుంబ లక్షణాలలో ముఖ్యమైన వాటిగా రూపొందాయి.



B R A O U

### 13.3.7 సామాజిక నియమాలు

ప్రతి సమాజంలోనూ కొన్ని నియమాలూ, కొన్ని ప్రమాణాలూ ఉంటాయి. సమాజంలోని సభ్యులు తమ అవసరాల్ని తీర్చుకోడానికి ఎవరు ఎవరితో పరస్పర చర్య జరపాలి, ఎప్పుడు జరపాలి, ఏ విధంగా జరపాలి, తమలోతాము పరస్పర సంబంధాల్ని ఏవిధంగా ఏర్పాటు చేసుకోవాలి, తమ మనుగడ కొనసాగించడానికి ఒకరిపై ఒకరు ఎలా ఆధారపడి ఉండాలి అనే విషయాలకు సంబంధించిన నియమాలూ, మార్గదర్శక సూత్రాలూ ప్రతి సమాజంలోనూ ఉంటాయి. సమాజంలోని వారందరూ నియమాల్ని, ప్రమాణాల్నీ అనుసరించేటట్లు చేయడానికి ఉండవలసిన ముఖ్య అంశాలేమిటంటే సమాజ సభ్యులందరిలో ప్రేమాభిమానాలూ పరస్పరానురాగం, రక్తసంబంధాలూ సమాజ సభ్యులలో ఉండడం సమాజ సభ్యులలో రక్త సంబంధాల్ని ఏర్పాటు చేయడానికికానీ, లేకవారిలో పరస్పరానురాగాన్ని కల్గించడానికగానీ వీలుకల్పించేది దాంపత్య సంబంధాలు మాత్రమే. ఈ దాంపత్య సంబంధాల ద్వారా రక్త సంబంధాల్ని ఏర్పాటుచేసుకోవచ్చు. దాంపత్య సంబంధాలలోనూ, రక్త సంబంధాలలో ప్రజలు జీవించడానికి సమాజ అనుమతిచే పొందినదే కుటుంబ సమూహం. సమాజం అంటే అవి కుటుంబాల సంఘటన. ఈ కుటుంబాల సంఘటన వల్ల సమాజంలో అతి గొప్పదైన సంబంధాల వ్యవస్థ రూపొందడానికి, ఇది క్రమబద్ధంగా కొనసాగడానికి కుటుంబంలోని సామాజిక నియమాలు ప్రధాన పాత్రను నిర్వహిస్తాయి.

---

## మీ అవగాహనను పరీక్షించుకోండి

---

ఏకరక్త బంధుత్వ సంబంధం అంటే ఏమిటి?

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

### 13.3.8 కలిసి నివసించడం

కుటుంబ సభ్యులందరూ ఒకే చోట నివసిస్తారు. అలా నివసించడానికి వారికి ఒక ఇల్లు కావాలి. ఇలా నివసించడానికి ఏదైనా ఒక ఇల్లు లేకపోతే పిల్లల్ని కనిపెంచడం కష్టం. ఒక కుటుంబ సభ్యులందరూ ఒకే ఇంట్లోనో లేక కొన్ని ఇండ్లలోనో కలసి నివసిస్తారు.

### 13.3.9 పరిమితమైన పరిమాణం

ప్రపంచ మొత్తంలో ఎక్కడ చూసినా సమాజంలో కుటుంబం యొక్క పరిమాణం (Size) చాలా పరిమితంగా ఉంటుంది. కుటుటుంబంలో తల్లి తండ్రులూ వారి అవివాహిత సంతానంకానీ లేక తల్లి తండ్రులూ వారి వివాహిత అవివాహిత సంతానంకానీ ఉంటారు. అంతేకాక కొన్ని కుటుంబాలలో తల్లి తండ్రులూ వారి సంతానం, మనుమలూ, మునిమనుమలూ కూడా ఉండి ఉండవచ్చు. అంటే కుటుంబంలో రెండు తరాలకు చెందినవారుకానీ, లేక మూడు నాలుగూ, ఇదూ తరాలకు చెందినవారుకానీ ఉండి ఉండవచ్చు. వంశం, గోత్రం, గోత్రకూటమి, ద్విశాఖ మొదలైన వాటి పరిమాణంలో పోల్చి చూస్తే కుటుంబ పరిమాణం చాలా చిన్నదై ఉంటుంది. ఒకొక్క వంశం, గొత్రం గోత్రకూటమి, ద్విశాఖాలలో ఉండే సభ్యుల సంఖ్య వందలూ, వేలూదాటి పోతుంది. అయితే ఒక్కొక్క కుటుంబంలో కొద్దిపాటి సభ్యులు మాత్రమే ఉంటారు. మన సమాజంలోని కుటుంబాలలో తల్లి తండ్రులూ, వారి అవివాహిత సంతానం లేక తల్లి తండ్రులూ వారి వివాహం అయిన కుమారులూ, అవివాహిత సంతానం లేక తల్లి తండ్రులూ వారి వివాహిత కుమారులూ వారి మనుమలూ ఉంటారు. కుటుంబాలేకాక సమాజంలో వేలాది సభ్యులుండే ఒకే ఇంటి పేరుకు చెందినవారుంటారు.

BRAOU

ఇలాంటి అనేక ఇంటిపేరు సమూహాలు కలిసి గోత్రాలుగా ఏర్పడతాయి. ఈ గోత్రాలలో అనేక వేలమంది సభ్యులుంటాయి. అన్ని సమాజాలలోనూ ఉండే గోత్రం, గోత్రకూటమి, ద్విశాఖలతో పోల్చిచూస్తే కుటుంబాలు పరిమితమైన పరిమాణాన్ని కల్గి ఉంటాయి.

### 13.3.10 కీలక స్థానం

సమాజంలో ఉన్న ఇతర సమూహాలతో పోల్చి చూస్తే కుటుంబం అతి కీలకమైన పాత్రను నిర్వహిస్తుంది. అంతేకాదు సమాజంలో ఇతర సమూహాలు ఉద్భవించడంలో కూడా కుటుంబం కీలకస్థానాన్ని నిర్వహిస్తుంది. ఇతర సమూహాలు కొత్తగా పుట్టిన శిశువును పెంచి పెద్దచేసి సమాజ కార్యకలాపాలలో పాల్గొనేటట్లు చేయలేవు. కుటుంబం శిశువును ఒక సాంస్కృతిక జీవిగా రూపొందించి ఆ శిశువును పెంచి పెద్ద చేసి సమాజంలోని అన్ని ఇతర సమూహాలలోనూ పాల్గొనేటట్లు చేస్తుంది.

ఒక కుటుంబంలోని ఇద్దరు సోదరులు రెండు వంశాలకు అధినేతలు కావచ్చు. ఈ రెండు వంశాలూ పెద్దగా రూపొంది తిరిగి అనేక వంశాలుగా ఏర్పడతాయి. ఇలా ఏర్పడ్డ కొత్తవంశాలు విడిపోవడంవల్ల వాటి మధ్య ఉన్న సంబంధాలు కూడా రూపుమాసిపోతాయి. అయినప్పటికీ వారందరూ ఒకే మూలపురుషుని వంశానికి చెందినవారుగా భావిస్తారు. వీరందరూ కాలక్రమేణా ఒక గోత్రంగా ఏర్పడతారు. ఒక వ్యక్తి కుటుంబాన్ని బట్టి అనేక బంధుత్వాలూ, తద్వారా బంధువర్గాలూ ఏర్పడతాయి. ఇవన్నీ ఏర్పడ్డంలో కూడా కుటుంబం కీలకపాత్రను నిర్వహిస్తుంది. ఒక వ్యక్తి ఒక కుటుంబంలో సభ్యుడు కాకుండా ఒక వంశంలో సభ్యుడుకాలేడు; అదే రీతిగా ఒక వంశంలో సభ్యుడుకాకుండా ఒక గోత్రంలో సభ్యుడుకాలేడు. ఒక వ్యక్తికి కుటుంబంలో ఉండే సభ్యత్వం ద్వారానే అనేక సమూహాలలో సభ్యత్వం ఏర్పడుతుంది. వ్యక్తికి ఇచ్చే సాంస్కృతిక శిక్షణ విషయంలోనూ, అనేక బంధుత్వ సమూహాల్ని రూపొందించడం విషయంలోనూ, సమాజంలోనూ, సమాజంలో ఉండే అనేక సమూహాలలో సభ్యత్వం ఏర్పాటు చేయడం విషయంలోనూ కుటుంబం కీలకమైన పాత్రను నిర్వహిస్తూ సమాజంలో కేంద్రస్థానాన్ని పొందుతుంది.

### 13.3.11 శాశ్వతత్వం – పరివర్తన

కుటుంబానికి శాశ్వతత్వం, పరివర్తన అనే రెండు లక్షణాలు కూడా ఉంటాయి. మానవశాస్త్ర ఉద్దేశం ప్రకారం కుటుంబం అనేది వివాహ సంస్థపై ఆధారపడిన ఒక సమూహం లేక సమితి (Association) కుటుంబం వివాహ సంస్థయొక్క లక్షణాల్ని సిద్ధింపచేయడానికి ఏర్పడ్డ ఒక వ్యవస్థ. అందువల్ల కుటుంబం యొక్క శాశ్వత లక్షణంకానీ, దానిలో ఏర్పడే మార్పుకానీ వివాహసంస్థ యొక్క శాశ్వతత్వంపైనా మరియూ దానిలో ఏర్పడే మార్పులపైనా ఆధారపడవలసిన అవసరం ఏర్పడుతుంది. కొందరు సామాజిక శాస్త్రజ్ఞులు కుటుంబాన్ని శాశ్వత, గతిశీల సంస్థగానూ, ఒక సమితిగానూ ఒక ప్రక్రియగానూ భావించడం జరిగింది.

ఒక కుటుంబాన్ని నిర్దిష్టమైన ఆచారాల సముదాయంగా భావిస్తే అది ఒక సంస్థ అవుతుంది. దంపతులకు లైంగిక సంతృప్తికి కలిగించడం, లైంగిక ప్రవర్తనను క్రమబద్ధం చేయడం, శ్రమవిభజనను నిర్ధారణ చేయడం, సంస్కృతినే ఒక తరం నుండి మరొకతరానికి క్రమబద్ధంగా వ్యాపింప చేయడం, ప్రజలు తమ పరిసరాలకు సక్రమంగా సమన్వయపడేటట్లు చేయడం, తమజాతీ, తమ సమూహాల యొక్క మనుగడ కొనసాగడానికి తగిన నిర్దేశాల్ని రూపొందిచడం మొదలైన విధుల్ని నిర్వర్తించడంలో కుటుంబం ఒక సాధనంలా పనిచేస్తుంది.

కలిసి జీవించడానికి, అందరూ కలిసి తమ మనుగడను కొనసాగించడానికి కావలసిన అవసరాల్ని తీర్చుకోవడానికి ఏర్పడ్డ బంధువుల సమూహంగా కుటుంబాన్ని చూస్తే అది ఒక సమితి అవుతుంది.

కుటుంబం అనేది ఒక బంధువుల యొక్క సమూహం. ఈ బంధువులందరూ కలిసి నివసిద్దామను కుంటారు. అయితే ఈ బంధువులు చేయవలసిన పనులు పరిమితం గానే ఉంటాయి. దంపతులు చేయవలసినపనులేమి టంటే లైంగిక వాంఛను నెరవేర్చుకోవడం, ఆర్థికపరమైన విషయాలలో పరస్పరం సహకరించుకోవడం, సంతానాన్ని కని పెంచి పెద్దచేయడం, వంశం, సంస్కృతీ, సమాజాలు సజీవంగా కొనసాగేట్లు



BRAOU

చేయడం మొదలైనవి. ఇక సంతానం చేయవలసిన పనుల్ని పరిశీలిద్దాం. వారు పెరిగి పెద్దకావడానికి తమ తలిదండ్రుల సహకారాన్ని పొందడం, వృద్ధాప్యంలో తలిదండ్రుల్ని సంరక్షించడం, మొదలైన విధుల్ని సంతానం నెరవేరుస్తూ ఉంటారు. ఒక వ్యక్తి తన కుటుంబం ద్వారా కొన్ని జైవిక, ఆర్థిక, సామాజికపరమైన అవసరాల్ని మాత్రమే తీర్చుకోగలుగుతాడు. అయితే తనకున్న అన్ని అవసరాల్నీ కుటుంబం నెరవేర్చలేదు. ఉదాహరణకు ఒక వ్యక్తి తన కుటుంబ సభ్యులలో ఏ ఒక్కరినీ వివాహం చేసుకోజాలదు. ఎందుకంటే వారందరూ ఏకరక్త బంధువులు కాబట్టి. అందువల్ల ఈ అవసరాల్ని తీర్చుకోడానికి ఇతర కుటుంబంలోని వ్యక్తిని వివాహమాడవలసి వస్తుంది. ఒక వ్యక్తి తన కుటుంబంపైన మాత్రమే ఆధారపడితే అనేక రకాలైన సామాజిక, ఆర్థిక, మత, రాజకీయపరమైన అవసరాల్ని తీర్చుకోలేడు. ఎవరి కుటుంబం వారికి ఏవో కొద్ది పాటి ముఖ్యమైన అవసరాల్ని మాత్రమే నెరవేర్చ కలుగుతుంది. అందువల్లనే కుటుంబాన్ని సమితి అంటే తాత్కాలిక కలయికగా భావించడం జరుగుతోంది.

కుటుంబాన్ని కొన్ని లక్ష్యాలు సాధించడానికి ఏర్పడ్డ క్రమబద్ధమైన నిరంతర చర్యలుగా భావిస్తే అది ఒక ప్రక్రియగా రూపొందుతుంది. ఒక వ్యక్తిని బాధ్యతాయుతమైన సమాజ సభ్యునిగా తీర్చి దిద్దడమే ఈ ప్రక్రియలోని తొలిదశ. ఆ వ్యక్తి ఒక వయోజనునిగా సమాజంలో తాను నిర్వర్తించ వలసిన అన్ని రకాలైన కార్యకలాపాలకూ అతనిని సంసిద్ధ పరచడంలో ఈ ప్రక్రియ యొక్క తరవాత దశ ప్రారంభమవుతుంది. ఆ వ్యక్తికి సంతానం కలగడంలో ఈ ప్రక్రియ యొక్క ఆఖరు దశ ప్రారంభమవుతుంది. ఈ సంతానానికి వయసు పెరుగుతున్న కొద్దీ వారు కూడా పైన చెప్పిన ఈ మూడు దశలలోనూ వారి తలిదండ్రులు నిర్వహించే కార్యకలాపాల్ని నిర్వర్తిస్తారు. దీనిని మనం దృష్టిలో పెట్టుకుని చూస్తే కుటుంబం అనేది నిరంతరం కొనసాగే ఒక సంస్థగా చెప్పాలి. సమాజం సక్రమంగా కొనసాగాలంటే ముందు కుటుంబాలు సక్రమంగా కొనసాగాలి.

ఈ విధంగా మన కుటుంబాల్ని ఏ దృష్టిలో చూసినా కుటుంబంలో అనేక మార్పులేర్పడుతున్న విషయం మనకు స్పష్టంగా తెలుస్తుంది. సంస్థాపరమైన నియమనిబంధనలూ; సమితిపరమైన నిర్మితీ, సభ్యుల కలయిక, దాని విధానాలూ, కార్య కాలాపాలూ అన్నీ మార్పు చెందుతూనే ఉంటాయి. ఏది ఏమయినప్పటికీ అతి ప్రాచీన కాలంలో ఏనాడో మొదలైన కుటుంబాలు ఈనాటి వరకూ కొనసాగుతూనే ఉన్నాయి. ఈ విధంగా చూస్తే కుటుంబాలు శాశ్వతంగా కొనసాగుతూ ఉంటాయి. వాటిలో మార్పుకూడా సర్వదా జరుగుతూనే ఉంటుంది. అంటే కుటుంబాలు ఇటు శాశ్వతత్వాన్నీ, అటు మార్పునూ కూడా కలిగి ఉంటాయి.

### 13.3.12 విశ్వజనీనత

అన్ని మానవ సమాజాలలోనూ, అన్ని అభివృద్ధి దశలలోనూ, అన్ని స్థలాలలోనూ, అన్ని కాలాలలోనూ, కుటుంబం ఉండడంవల్ల దీనిని విశ్వజనీనమైనదని అంటారు. మానవ సమాజంలో ఏదో దశలో కుటుంబం లేదని చెప్పడానికి తగిన ఆధారాలు లేవు. ఇప్పటికీ కనీసం ఏ ఒక్క సమాజంలోనైనా కుటుంబం లేదని చెప్పే ఎటువంటి ఆధారాలూ లేవు. ఏ సమాజంలోనూ వ్యక్తులు తమ ప్రాథమిక దశను కుటుంబంలో జరపలేదని చెప్పే నిదర్శనాలు అసలే లేవు. ఏ సమాజంలోనూ వ్యక్తులు కుటుంబంలో సాంస్కృతిక శిక్షణను పొందలేదని చెప్పే నిదర్శనాలు లేనే లేవు. ఈ విధంగా చూస్తే మనిషి మనుగడా, మానవజాతి మనుగడా, సమాజ మనుగడా కొనసాగడానికి కావలసిన అవకాశాల్ని కుటుంబమే కలుగచేయడం వల్ల ఇది విశ్వజనీనమై ఉన్నది.

---

## మీ అవగాహనను పరీక్షించుకోండి

---

కుటుంబం లక్షణాలను పేర్కొనండి.

..............................................................................................................................

 ..............................................................................................................................

B R A O U

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

## 13.4 కుటుంబ విధులు

### 13.4.1 లైంగిక విధి

కుటుంబంలోని భార్యాభర్తల దాంపత్య సంబంధాలు లైంగిక విధిని నెరవేరుస్తూ ఉంటాయి. జంతుజాలాలలో రతి అనేది ఋతుపరమైనది. ఇది మానవులలో నిరంతరం ఉంటుంది. దీనివల్ల మనుషులలో లైంగిక కార్యకలాపాల యెడల నిరంతరం ఆసక్తి ఉంటుంది. ఈ లైంగిక ఆసక్తి సమాజంలో లైంగికపరమైన సమస్యను ఉత్పన్నం చేస్తుంది. స్త్రీ పురుషులలో లైంగికపరమైన పోటీ అధికమవుతుంది. సమాజమనుగడను కొనసాగించడానికి ఈ పోటీని అదుపుచేయాలి. స్త్రీ పురుషుల మధ్య శాశ్వతమైన లైంగిక సంబంధాన్ని ఏర్పాటుచేయడం ద్వారా ఈ సమస్యను పరిష్కరించాలి. దీనికోసమే దాంపత్య సంబంధాలు ఉద్భవించాయి. భార్యాభర్తల మధ్యగల సంబంధాలు ఆమోదాన్ని పొందిన లైంగిక సంబంధానికి సాధనంగా ఉండడంతోపాటు కుటుంబ వ్యవస్థ రూపొందడానికి పునాదిగా ఏర్పడ్డాయి. అయితే ఏదో కొద్దిపాటి సమాజాలలో మాత్రం దాంపత్య సంబంధం కుటుంబం ఏర్పడ్డానికి కారణం కాకపోవచ్చు. ఇటువంటి సమాజాలలోని తల్లీ-తండ్రి సంబంధాలు కుటుంబం ఏర్పడ్డానికి దారి తీస్తాయి. న్యూజినియాలోని బనారో తెగనూ, తూర్పు ఐరోపాలోని మరికొన్ని తెగలనూ దీనికి ఉదాహరణగా చెప్పవచ్చు. ఈ సమాజాలలోని ఒక వ్యక్తి యొక్క భార్య ఆమె మామగారి బంధువు ద్వారా ఒక శిశువుకు జన్మ ఇచ్చేవరకూ ఆ వ్యక్తి (భర్త) భార్యను సమీపించకూడదు. ఇటువంటి కొద్ది పాటి సమాజాలలో తప్ప దాదాపు అన్ని సమాజాలలోనూ కుటుంబం లైంగిక వ్యవహారాల్ని క్రమబద్ధం చేసి భర్త తన భార్యనూ, లైంగికంగా వినియోగించుకోడానికి సంపూర్ణాధికారాన్ని ఇవ్వడం జరుగుతుంది. (Murdock 1949 : 4-6)

### 13.4.2 ఆర్థిక విధులు

కుటుంబం ఆర్థిక, విధుల్ని కూడా నెరవేరుస్తుంది. భార్యాభర్తల సంబంధం అంటే అది లైంగికపరమైనది మాత్రమే కాదు. వారు ఆర్థికపరమైన సంబంధాన్ని కూడా కలిగి ఉంటారు. అంటే ఆర్థికంగా ఒకరొకొకరు సహకరించుకుంటూ ఉంటారు. అయితే ఆర్థిక సహకారం లేకుండా కేవలం లైంగిక పరమైన సంబంధాలు మాత్రమే ఉన్న సందర్భాలూ ఉన్నాయి. అదే విధంగా లైంగిక సంబంధాలు లేకుండా ఆర్థిక సంబంధాలు మాత్రమే ఉన్న సందర్భాలు కూడా లేక పోలేదు. దానికి ఉదాహరణ చెప్పకుందాం. ఒక యజమానికి అతని కార్యదర్శికి ఎటువంటి ఆర్థికపరమైన సహకారం లేకుండానే లైంగికపరమైన సంబంధం ఉండి ఉండవచ్చు. అదే విధంగా అన్నా చెల్లెళ్ళ మధ్య ఎటువంటి లైంగికపరమైన సంబంధాలూ లేకుండా ఆర్థికపరమైన బాధ్యతలు ఉంటాయి. అయితే ఆర్థికపరమూ, లైంగిక పరమూ అయిన సంబంధాలు ఐక్యంగా ఉన్నపుడే భార్యాభర్తల మధ్య సంబంధాలు ఏర్పడతాయి. ఈ సంబంధాలు కూడా కుటుంబపరంగా మాత్రమే ఏర్పడతాయి. దంపతుల మధ్య ఉండే స్త్రీ పురుష లింగ భేదాలవల్ల వారు పొందే పరస్పర సహకారాలలో ఒక ప్రత్యేకత ఉంటుంది. పురుషుడు సాధారణంగా స్త్రీ కన్నా శారీరకంగా బలవంతుడయి ఉండడంవల్ల కష్టతరమైన పనుల్ని తానే నిర్వర్తిస్తూ ఉంటాడు. గర్భాన్ని ధరించడం, పిలలల్ని పెంచడం వంటి కొన్ని శారీరకపరమైన కారణాలవల్ల స్త్రీలు కొంత తేలికైన పనుల్ని చేస్తూ ఉంటారు. అన్ని సమాజాలలోనూ స్త్రీ పురుషుల భేదాల్ని బట్టి కూడా శ్రమ విభజన ఏర్పడుతుంది. సంతానం కలగడంతో వయస్సుపైనా, తరాలపైనా ఆధారపడే శ్రమవిభజన కుటుంబంలో ఏర్పడుతుంది. చిన్న పిల్లలు పెరిగి పెద్ద అయిన తరవాత తమ తల్లి తండ్రులకు తగిన

BRAOU

సహాయాన్ని అందిస్తూ, వారి పనిభారాన్ని తగ్గిస్తూ ఉంటారు. అదే విధంగా సహోదరులు కూడా పరస్పరం సహకరించుకుంటారు. ముఖ్యంగా వారిలో పెద్దవారు చిన్నవారిని జాగ్రత్తగా చూడడం, వారికి తగినసహాయాన్ని అందిస్తూ ఉండడం జరుగుతూ ఉంటుంది. బాల్యంలో ఆడే ఆటలలో సహకరించడం, పెద్దవారైన తరవాత ఆర్థికపరమైన సహకారాన్ని కలుగచేయడం మొదలైన బాంధవ్యాలు వారి మధ్యన ఉంటాయి. పరస్పర ఆర్థిక బాధ్యతలు తల్లి తండ్రుల్నీ వారి సంతానాన్ని సంధానపరచే బాంధవ్యాన్ని కలుగచేస్తాయి. చిన్న చిన్న సమాజాలలోని కుటుంబాలు ఉత్పత్తికీ, వినిమయానికీ, పంపకానికీ స్వయంసమృద్ధమైన కేంద్రాలుగా ఉండడంవల్ల సమాజంలోని అన్ని రకాలైన ఆర్థికపరమైన పాత్రలూ ఈ కుటుంబాలలోనే ఉంటాయి. అయితే అభివృద్ధి చెందిన సమాజాలలోని కుటుంబాలు ఉత్పత్తికీ, వినిమయానికీ, పంపకానికి సంబంధించిన కార్యకలాపాల్ని నిర్వహించేటటువంటి స్వయం సమృద్ధమైన కేంద్రాలుకావు. అందువల్ల ఈ కుటుంబాలు సమాజంలో ఉండే కొన్ని రకాలైన, ఆర్థిక పాత్రనే కలిగి ఉంటాయి. ఈ విధంగా కుటుంబం అనేక రకాలైన ఆర్థిక విధుల్ని నెరవేరుస్తూ ఉంటుంది.

### 13.4.3 ప్రత్యుత్పత్తి విధి

సమాజం అంటే ఇది ఒక ప్రజాసమూహం. ప్రజలు లేకపోతే సమాజం ఉండదు. సమాజంలో ప్రజలు సర్వకాల సర్వావస్థలలోనూ ఉండేటట్లు చేసే బాధ్యత కుటుంబంపైననే ఉంటుంది. దంపతులమధ్యన ఉండే లైంగిక సంబంధం తలవని తలంపుగానే సంతానం కలగడానికి దారితీస్తుంది. ఈ సంతానం మానసికంగానూ, శారీరకంగానూ పరిపక్వదశకు చేరేవిధంగా వారిని కుటుంబం సాకుతుంది. కొన్ని చిన్న చిన్న సమాజాలలో పుట్టుకరేటు తక్కువగా ఉంటుంది. అందువల్ల ఇటువంటి సమాజాలలోని వారు తమ ఇరుగుపొరుగు సమాజాలపై తరచు దాడులు చేస్తూ పిల్లల్ని ఎత్తుకునివచ్చి వారిని తమ స్వంత బిడ్డలుగానే సాకి పెంచి పెద్దచేస్తూ ఉంటారు. ఇటువంటి సమాజాలలోని కుటుంబాలు ప్రత్యుత్పత్తి కార్యక్రమాన్ని అంతగా కొనసాగించలేవు. ఇటువంటి కొన్ని సమాజాలలో మాత్రమే తప్ప మిగిలిన అన్ని సమాజాలలోనూ కుటుంబాల ద్వారానే ప్రత్యుత్పత్తి (Reproduction) జరుగుతూ ఉంటుంది.

### 13.3.4 విద్యా విధులు

కుటుంబం విద్యాపరమైన విధుల్ని కూడా నిర్వర్తిస్తూ ఉంటుంది. మానవుడు తన బాల్యం నుండి తాను నివసిస్తున్న సమాజం యొక్క అసంఖ్యాకమైన సాంప్రదాయాల్నీ, ప్రజ్ఞాపాటవాల్నీ, నైపుణ్యాల్ని సముపార్జించుకోవాలి. తనలోని అంతర్గత సహజాతుల్ని అదుపులో పెట్టుకుని సమాజం నిర్ణయించిన అనేక క్రమశిక్షణలకు లోబడి ఉండడం అనేదానిని నేర్చుకోవాలి. మనిషి తాను పెరిగి పెద్దవాడై బాధ్యతాయుతమైన వ్యక్తిగా రూపొందడానికి ముందే ఈ విషయాలన్నింటినీ నేర్చుకోవాలి. ఒక వ్యక్తికి సాంస్కృతిక శిక్షణను ఇవ్వడం, విద్యా బుద్ధులు గరిపించడం అనేవి కుటుంబ ప్రధాన బాధ్యతలు. ఈ బాధ్యతల్ని తల్లి తండ్రులు పంచుకోవలసి ఉంటుంది. మగవారు చేయవలసిన పనులను సంబంధించిన శిక్షణను కుమారులకు ఈయవలసిన బాధ్యత తండ్రిపైన ఉంటుంది. అంతేకాకుండా వయోజనులైన పురుషుల కార్యకలాపాలూ, క్రమశిక్షణా అనే విషయాలలో కూడా తండ్రి తన కుమారులకు తగిన శిక్షణ ఈయకలుగుతాడు. వయోజనులైన స్త్రీలు చేసే కార్యకలాపాలూ, వారు అవలంబించవలసిన క్రమశిక్షణ అనే విషయాలలో తల్లి తన కుమార్తెలకు తగిన శిక్ష ఈయకలుగుతుంది. సంతానంలో పెద్దవారు చిన్నవారికి పనిలోనూ, ఆటలలోనూ వారి దైనందిన పరస్పర చర్యల ద్వారా తగిన శిక్షణను ఈయవలసి ఉంటుంది. అయితే కొద్దిపాటి సమాజాలలో మాత్రం సాంస్కృతిక శిక్షణా, విద్యా బుద్ధులు చేకూర్చడం అనే విధుల్ని కుటుంబం నెరవేర్చదు. పశ్చిమ ఆఫ్రికా, ఆస్ట్రేలియాలలోని కొన్ని సమాజాలలో కొన్ని 'వన పాఠశాలలు' (Bush Schools) ఉంటాయి. ఈ పాఠశాలల్లో యువతీయువకులు ఆదిమ సమాజాలకు సంబంధించిన విజ్ఞానాన్ని కొన్ని సంవత్సరాలపాటు నేర్పిస్తారు. దానితోబాటు వారి సమాజాలకు సంబంధించిన అనేక సాంస్కృతిక విషయాల్ని కూడా నేర్పిస్తారు. అభివృద్ధి చెందిన అనేక సమాజాలలో పాఠశాలలూ, కళాశాలలూ, విశ్వవిద్యాలయాలూ విద్యను బోధిస్తాయి. ఏది ఏమయినప్పటికీ

కుటుంబాన్ని మానవునియొక్క మొదటి పాఠశాలగా చెప్పాలి. అసంఖ్యాకమైన సమాజాలలో చిన్న వాళ్లకు విద్యాబుద్ధులు నేర్పించడం, సాంస్కృతిక శిక్షణను ఇవ్వడం అనే విషయాలలో కుటుంబ సభ్యులకు సమిష్టి బాధ్యత ఉంటుంది. ఈ సమిష్టి బాధ్యత కుటుంబ సభ్యులందరి మధ్యనా ఉండే సంబంధాల్ని పటిష్టపరచి దగ్గరకు చేరుస్తుంది. (Murdock 1949 : 9)

## మీ అవగాహనను పరీక్షించుకోండి

కుటుంబం ముఖ్య విధులేమిటి?

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

## 13.5 సారాంశం

కుటుంబం అనేది వివాహం, నివాసం, వివాహ ఒప్పందాలపై ఆధారపడి ఉండే ఒక సమూహం. ఇందులో తల్లి తండ్రుల విధులూ, హక్కులూ ఆమోదించడం, భార్యాభర్తలూ వారి సంతానం కలసి నివసించడం, భార్యా భర్తల మధ్య పరస్పర ఆర్థిక బాధ్యతలో ఇందులో ఉండే అంశాలు. దాంపత్య సంబంధాలు, మాతృ-పితృ సంబంధాలు, దాంపత్య - సంతాన సంబంధాలు, ఏకరక్త బంధుత్వ సంబంధాలు, మానసికోద్వేక భావాలు, బాధ్యతా దృష్టి, సామాజిక నియమాలు, కలసి నివసించడం, పరిమితమైన పరిమాణం, కీలకస్థానం, విశ్వజనీనత (Universality) మొదలైనవి కుటుంబ లక్షణాలు. కుటుంబం యొక్క విధులు- లైంగిక, ఆర్థిక, ప్రత్యుత్పత్తి, విద్యా మొదలగునవి వ్యక్తి మనుగడకు, సంస్కృతి నిరంతరం కొనసాగడానికి సమాజం శాశ్వతంగా ఉండడానికి తోడ్పడతాయి.

B R A O U

## 13.6 పదకోశం

**వన పాఠశాల (Bush School)**: ఇది కొన్ని సమాజాలలో ఉండే సాంప్రదాయ సిద్ధ పాఠశాల. ఇది ఆదిమ సమాజాలలోని వనాలలో ఉంటుంది. ఈ పాఠశాలలో ప్రజలకు వారి సమాజ విజ్ఞానాన్ని నేర్పిస్తారు. దీనితోబాటు వారి సాంస్కృతిక విజ్ఞానాన్నీ, అనేకమైన నిగూఢ విషయాల్నీ ఇక్కడ నేర్పిస్తారు:

**విద్య (Education)**: విద్య అంటే ఎంతో నియత విజ్ఞానాన్ని సముపార్జించడం. విద్యను సాధారణంగా పాఠశాలలో నేర్పిస్తారు. విద్య వేరూ, సాంస్కృతిక శిక్షణవేరు. సాంస్కృతిక శిక్షణలో పిల్లలు వారి సంస్కృతిని గురించీ, సమాజ ఆచారాల్ని గురించీ, శక్తి సామర్థ్యాల గురించీ అనేక విషయాల్ని నేర్చుకుంటారు. చాలా ఆదిమ సమాజాలు విద్యనూ, సాంస్కృతిక శిక్షణనూ ఒకే అంశంగా భావిస్తారు. కొన్ని ఆదిమ సమాజాలూ,

అభివృద్ధి చెందిన అన్ని సమాజాలూ వీటిని వేరు వేరు అంశాలుగా భావిస్తూ విద్య అనేది సాంస్కృతిక శిక్షణలో ఒక భాగంగా చూస్తాయి.

## 13.7 చదవదగిన గ్రంథాలు


| | |
|---|---|
| Leech E. R. | Social Anthropology |
| Haddon | History of Anthropology |
| Nanda | Cultural Anthropology |
| Hoebel, E.A. | Man in the primiture world. |
| Evans Pritchard | Essarys in Social Anthropology. |


## 13.8 నమూనా ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు వ్రాయుము.**

1. కుటుంబ తొలి నిర్వచనాల్ని పేర్కొనండి.
2. కుటుంబ ఆధునిక నిర్వచనాల్ని పేర్కొనండి.
3. విశ్వ వ్యాపితమైనటువంటి కుటుంబ నిర్వచనాన్ని రూపొందించడంలో మానవ శాస్త్రవేత్తల దృక్పధాన్ని పేర్కొనండి.
4. విభిన్న సమాజాలలో ఉండే జైవిక మరియూ సామాజికపరమైన మాతృ పితృత్వాలను వివరించండి.
5. కుటుంబ వివిధ లక్షణాల్ని పేర్కొని వాటిని విశదపరచండి.
6. "భార్యాభర్తల సంబంధం అనేది అన్ని సమయాలలోనూ కుటుంబం రూపొందడానికి ఆధారమవుతుంది" చర్చింపుము.
7. మన సమాజాలలో కుటుంబం నిర్వర్తించే వివిధ విధుల్ని గురించి క్లుప్తంగా విశదపరచండి.

**II. ఈ కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయండి.**

1. దాంపత్య సంబంధం అంటే ఏమిటి?
2. ఉత్పాదకుడు, ఉత్పాదక కేంద్రం, గృహమాత, గృహపిత అనే పదాల్ని వివరించండి.
3. దాంపత్య కుటుంబం, సంతాన కుటుంబాలకు గల భేదాల్ని వివరించండి.
4. సామాజిక జీవనాన్ని క్రమబద్ధం చేయడంలో కుటుంబ ప్రాధాన్యతను పరీక్షించండి.
5. కుటుంబం పరిమిత పరిణామ లక్షణాల్ని ఎలా కలిగి ఉన్నదో వివరించండి.
6. కుటుంబం విశ్వజనీనమైనదా ?

BRAOU

# భాగం - 14 : కుటుంబాల రకాలు

విషయక్రమం

14.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
14.1 పరిచయం
14.2 కుటుంబ వర్గీకరణ
14.2.1 ప్రతిదీ ఒకే నిర్ణాయకాంశం మీద ఆధారపడిన వర్గీకరణలు
14.2.2 బహుళ నిర్ణాయక లక్షణాలమీద ఆధారపడి వర్గీకరణ
14.3 చెంచులలో కేంద్రక కుటుంబం
14.3.1 నివాస ప్రాంతం (Habitat)
14.3.2 నిర్మాణం (Structure)
14.3.3. నిర్మాణం, విధులు (Organization, Functions)
14.4 హిందువులలో విస్తృత కుటుంబం
14.4.1 పంపకం (Distribution)
14.4.2 నిర్మాణం
14.4.3 వ్యవస్థ, విధులు
14.5 సారాంశం
14.6 నమూనా ప్రశ్నలు

BRAOU

## 14.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

వివిధ రకాల కుటుంబాలను పరిచయం చేయడం ఈ భాగం ముఖ్య ఉద్దేశ్యం.

ఈ భాగం చదివిన తరువాత మీరు;

1. ఒకే నిర్ణాయకాంశం ఆధారంతో కుటుంబాల విభిన్న వర్గీకరణ యెలా రూపొందించవచ్చునో చూపగలరు.
2. బహుళ నిర్ణాయకాంశపు ఆధారంతో కుటుంబాల వర్గీకరణను వివరించగలరు.
3. ప్రపంచంలో కనిపించే కుటుంబాలలో యేవి మామూలు రకాలో, యేవి అరుదైన రకాలో తెలిపే టందుకు యిది భిన్న సమాజాలలో భిన్నరకాల కుటుంబాలు యెంత తరచుగా కనిపించేదీ వివరించగలరు.
4. కుటుంబాలలో మామూలు రకాలకూ, అరుదైన రకాలకు చెందిన నిర్మాణమూ, వ్యవస్థీకరణ యెలావుండేదీ, చెంచులు, హిందువులు లాంటి కొన్ని సమాజాలలో అవి యెలా పనిచేసేదీ వివరించగలరు.

## 14.1 పరిచయం

పదమూడవ భాగంలో మనం కుటుంబం యొక్క నిర్వచనాలను, లక్షణాలను, విధులను గురించి తెలుసుకున్నాము. ఈ భాగంలో మనం వివిధ రకాల కుటుంబాలను గురించి, సమాజాలలో భిన్నరకాల కుటుంబాలు యెంత తరుచుగా కనిపించేవీ తెలుసుకుందాము.

## 14.2 కుటుంబాల వర్గీకరణ

### 14.2.1 ప్రతిదీ ఒకే నిర్ణాయకాంశం మీద ఆధారపడిన వర్గీకరణలు

కుటుంబాల వర్గీకరణ అంటే కుటుంబాలను పలురకాలుగా క్రమపద్ధతిలో విభజించడం. కుటుంబాలలో ఒక వర్గీకరణను వివాహ రూపమనే నిర్ణాయకాంశపు ఆధారంమీద నిర్మించవచ్చు. వివాహ రూపాలు యేక వివాహంగానూ, బహు భార్యాత్వంగానూ వుండవచ్చు. అవి ప్రతి సంయోగంలోనూ యిమిడివున్న భర్తల సంఖ్య మీదగానీ, భార్యల సంఖ్యమీదగానీ ఆధారపడతాయి. వివిధ వివాహ రూపాలను ఆధారాలుగా చేసుకొని కుటుంబాలను వివిధ రకాలుగా వర్గీకరించవచ్చు: యేక వివాహకపు కుటుంబాలు, బహు భార్యాత్వపు కుటుంబాలు, బహు భర్తృత్వపు కుటుంబాలు.

వంశాను క్రమమనే నిర్ణాయాకాంశపు ఆచారంమీద మరొక కుటుంబ వర్గీకరణను నిర్మించవచ్చు. వంశానుక్రమం ప్రతి తరంలోనూ తండ్రి ద్వారా జరిగితే, దాన్ని పితృ వంశానుక్రమం అంటారు; తల్లి ద్వారా జరిగితే దాన్ని మాతృవంశానుక్రమం అంటారు, ఒక వ్యక్తి తన వంశానుక్రమం ప్రతి తరంలోనూ తల్లి దండ్రులిద్దరి ద్వారానూ జరిగినట్లు నిర్ణయించుకుంటే, దానిని ద్విపార్శ్వ వంశానుక్రమం అంటారు. ఒక వ్యక్తి తన వంశానుక్రమం ఒక తరంలో తల్లి ద్వారానూ మరొక తరంలో తండ్రి ద్వారానూ జరిగినట్లు నిర్ణయించుకుంటే, దాన్ని ఉభయ వంశానుక్రమం అంటారు. వంశాను క్రమంలోని రకాలను బట్టి కుటుంబాలను పలురకాలుగా వర్గీకరించవచ్చు: పితృ వంశీయ కుటుంబాలు, మాతృవంశీయ కుటుంబాలు, ద్విపార్శ్వ వంశీయ కుటుంబాలు, ఉభయ వంశీయ కుటుంబాలు. నీది పితృ వంశీయ కుటుంబమైతే మీ పూర్వికులను మీ తండ్రి ద్వారా గుర్తిస్తావు. నీది మాతృ వంశీయ కుటుంబమైతే, మీ పూర్తికులను మీ తల్లి ద్వారా గుర్తిస్తావు. నీది ద్విపార్శ్వ వంశీయ కుటుంబమైతే, మీ పూర్వికులను మీ తల్లి తండ్రులిద్దరి ద్వారానూ గుర్తిస్తావు. నీది ఉభయ వంశీయ కుటుంబమైతే, మీ పూర్వికులను ఒక తరంలో మీ తండ్రి ద్వారా గుర్తిస్తావు. కానీ తరువాత తరంలో నీకొడుకు తన పూర్వికులను తన తల్లి ద్వారా అనగా నీభార్య ద్వారా గుర్తించవచ్చు.

నివాసాన్ని నిర్ణాయకాంశంగా తీసుకొని మరొక కుటుంబ వర్గీకరణను రూపొందించవచ్చు. నివాసం అనేమాట వివాహానంతర నివాసానికి వర్తిస్తుంది. వధూవరులు వరుని తల్లి దండ్రులతో కలిసిగానీ, వాళ్ల సమీపానగానీ నివసిస్తే, అది పతిస్థానిక నివాస మౌతుంది; వధువు తల్లి దండ్రులతో కలిసిగానీ, వాళ్ల సమీపాన గానీ నివసిస్తే, అది పత్నీ స్థానిక నివాస మౌతుంది. వధూవరులు వరుని తల్లి దండ్రులతో కలిసిగాని, వాళ్ల సమీపానగానీ లేక వధువు తల్లి దండ్రులతో కలసి గానీ, వాళ్ళ సమీపానగానీ యెక్కడైనా నివసించగలిగితే, అది ఉభయ స్థానిక నివాస మౌతుంది. వధూవరులు వరుని మేనమామతో కలిసిగానీ, అతని సమీపాన గానీ నివసిస్తే అది మాతుల స్థానిక నివాస మౌతుంది. వాళ్లు అందరికీ అంత యింతో దూరంగా క్రొత్త నివాసం యేర్పరచుకుంటే, అది నూత్న స్థానిక నివాస మౌతుంది. యీ నివాసాలను బట్టి కుటుంబాలను పతి స్థానిక కుటుంబాలు, పత్నీ స్థానిక కుటుంబాలు, ఉభయ స్థానిక కుటుంబాలు, మాతుల స్థానిక కుటుంబాలు నూత్న స్థానిక కుటుంబాలు అని పలురకాలుగా వర్గీకరించవచ్చు.

అధికారాన్ని నిర్ణాయకాంశంగా వినియోగించి యింకొక కుటుంబ వర్గీకరణను నిర్మించవచ్చు. అధికారం అంటే కుటుంబ సభ్యులను ఆజ్ఞాపించడానికి, ప్రభావితం చేయడానికి గల హక్కు, అధికారం తండ్రి చేతుల్లో వుంటే దాన్ని పైతృక అధికారం అంటారు. తల్లి చేతుల్లోవుంటే దాన్ని మాతృక అధికారం అంటారు. ఈ రెండు రకాల అధికారాన్ని బట్టి కుటుంబాలను రెండు రకాలుగా విభజింపవచ్చు. పైతృక కుటుంబాలు, మాతృక కుటుంబాలు. పైతృక కుటుంబాలలో అధికారం పురుషులకు సంక్రమిస్తుంది. అది సాధారణంగా వయసులో అందరికంటే పెద్దవాడైన పురుషుని చేతుల్లోగానీ, పెద్దకొడుకు, చేతుల్లోగానీ వుంటుంది. మాతృక కుటుంబాలలో అధికారం స్త్రీలకు సంక్రమిస్తుంది. అది వయసులో అందరికంటె పెద్దదైన స్త్రీ చేతుల్లోగానీ, పెద్దకూతురి చేతుల్లోగానీ వుంటుంది.

B R A O U

ఉత్తరాధికారపు రాకలను బట్టి కూడా కుటుంబాలను వర్గీకరించవచ్చు. పదవి, లేక స్థాయి సంక్రమించడాన్ని ఉత్తరాధికారం అంటారు. ఉత్తరాధికారం పితృ వంశీయంగానూ వుండవచ్చు మాతృ వంశీయంగానూ ఉండవచ్చు. మాతృ వంశీయ ఉత్తరాధికార మంటే పదవులు, లేక స్థాయిల పురుషుల నుండి పురుషులకు స్త్రీల ద్వారా సంక్రమిస్తాయి. పితృవంశీయ ఉత్తరాధికార మంటే పదవులు, లేకస్థాయిలు పురుషుల నుండి పురుషులకు పురుషుల ద్వారా సంక్రమిస్తాయి. యీ భేదాన్ని బట్టి కుటుంబాలను పితృ వంశీయ కుటుంబాలు, మాతృ వంశీయ కుటుంబాలు అని వర్గీకరించవచ్చు.

బంధువుల కూర్పును బట్టి, లేదా బంధుత్వ నిర్మాణాన్ని బట్టి కూడా కుటుంబాలను పలురకాలుగా వర్గీకరించవచ్చు. అనగా, యెన్ని తండ్రి పిల్లలు బృందాలు ఒక స్త్రీతో లంకింపబడి వున్నాయి, లేదా యెన్ని తల్లీ పిల్లల బృందాలు ఒక పురుషునితో లంకింపబడి వున్నాయి అనేది నిర్ణయించడం ద్వారా కుటుంబాలను వర్గీకరించవచ్చు. ఒక తండ్రి పిల్లల బృందం ఒక స్త్రీతో లంకింపబడివుంటే, లేక ఒక తల్లీ పిల్లల బృందం ఒక పురుషునితో లంకింపబడివుంటే, ఆ కుటుంబాన్ని యేక కుటుంబమనీ, ప్రాథమిక కుటుంబమనీ, సరళ కుటుంబమనీ, అణవ కుటుంబమనీ, కేంద్రక కుటుంబం అనీ అంటారు. ఒకటికంటె యెక్కువ తండ్రి పిల్లల బృందాలు నిర్దిష్ట స్త్రీలతో లంకింపబడివున్నా, ఒకటికంటె యెక్కువ తల్లీ పిల్లల బృందాలు నిర్దిష్ట పురుషులతో లంకింపబడివున్నా, ఆ కుటుంబాన్ని సంశ్లిష్ట కుటుంబం అంటారు. సంశ్లిష్ట కుటుంబంలో పలు ఉపరకాలు ఉండవచ్చు. సంశ్లిష్ట కుటుంబంలో ఒకటి కంటె యెక్కువ తల్లీ పిల్లల బృందాలు పలువురు పురుషులతో లంకింపబడివుంటే, అది బహు భర్తృత్వ కుటుంబం ఔతుంది. ఒకటి కంటె యెక్కువ తండ్రి పిల్లల బృందాలు పలువురు స్త్రీలతో లంకింపబడివుంటే, అది బహు భార్యాత్వ కుటుంబం అవుతుంది; ఒకటి కంటె యెక్కువ తండ్రి పిల్లల బృందాలు ఉండి, వాటిలో ప్రతి బృందమూ ఒక స్త్రీతో లంకింపబడివున్నా, లేక ఒకటికంటె యెక్కువ తల్లీ పిల్లల బృందాలు వుండి, వాటిలో ప్రతి బృందమూ ఒక పురుషునితో లంకింపబడివున్నా దాన్ని విస్తృత కుటుంబం అంటారు.

వివాహం, వంశానుక్రమం, నివాసం, అధికారం, కూర్పు (లేదా బంధుత్వ నిర్మాణం) లాంటి నిర్దిష్ట నిర్ణాయక లక్షణాల ఆధారంతో వర్గీకరింపబడిన వివిధ కుటుంబ రకాలను ఈ పట్టీ తెలుపుతుంది.

| నిర్దిష్ట నిర్ణాయక లక్షణం | కుటుంబాల రకాలు |
|---|---|
| **వివాహం** | |
| ఏక వివాహం | ఏక వివాహపు కుటుంబం |
| బహు భార్యాత్వం | బహు భార్యాత్వపు కుటుంబం |
| బహు భర్తృత్వం | బహు భర్తృపు కుటుంబం |
| **వంశానుక్రమం** | |
| పితృ వంశానుక్రమం | పితృ వంశీయ కుటుంబం |
| మాతృ వంశానుక్రమం | మాతృ వంశీయ కుటుంబం |
| ఉభయ వంశానుక్రమం | ఉభయ వంశీయ కుటుంబం |
| ద్విపార్శ్వ వంశానుక్రమం | ద్విపార్శ్వ వంశీయ కుటుంబం |
| **నివాసం** | |
| పతి స్థానిక | పతి స్థానిక కుటుంబం |
| పత్నీ స్థానిక | పత్నీ స్థానిక కుటుంబం |

BRAOU

పలు కేంద్రక కుటుంబాలలో భర్త పాత్ర, తండ్రి పాత్ర నిర్వహిస్తాడు. దీనికి విరుద్ధంగా, బహు భర్తృత్వపు కుటుంబంలో ఒక స్త్రీ పలు కేంద్రక కుటుంబాలలో భార్యా పాత్రా, తల్లి పాత్రా నిర్వహిస్తుంది.

విస్తృత కుటుంబంలో రెండుగానీ, యింకా యెక్కువగానీ, కేంద్రక కుటుంబాలు వుండి, అవి తల్లీ దండ్రులకూ పిల్లలకూ మధ్యగల సంబంధాన్ని విస్తృత పరచడం ద్వారా అనుబంధింపబడి వుంటాయి. అనగా, వివాహితుడైన ఒక యువకుని కేంద్రక కుటుంబం అతని తల్లి దండ్రుల కేంద్రక కుటుంబంతో కలియడం ద్వారా, వివాహానంతర నివాసాన్ని బటి విస్తృత కుటుంబం పతి స్థానికంగానీ; పత్నీ స్థానికం గానీ, ఉభయ స్థానికంగానీ, మాతుల స్థానికంగానీ కావచ్చు. పతి స్థానిక విస్తృత కుటుంబంలో రెండు, లేక యింకా యెక్కువగ కేంద్రక కుటుంబాలు వుండి, అవి తండ్రీ కొడుకుల సంబంధాన్ని విస్తృతం పరచడం ద్వారా అనుబంధింపబడి వుంటాయి. దానిలో భార్యా భర్తలతోనూ, వాళ్ల కొడుకులతోనూ యేర్పడే కేంద్రక కుటుంబాలూ వుంటాయి. <u>పత్నీ స్థానిక విస్తృత కుటుంబంలో</u> ఒకటికంటె యెక్కువగా కేంద్రక కుటుంబాలు వుండి, అవి తల్లీ కూతుళ్ల సంబంధాన్ని విస్తృత పరచడం ద్వారా అనుబంధింపబడివుంటాయి. దానిలో భార్యా భర్తలతోనూ, వాళ్ల కూతుర్ల తోనూ యేర్పడే కేంద్రక కుటుంబమూ వుంటుంది, కూతుళ్ళతో, అల్లుళ్లతో, వాళ్ల పిల్లలతో యేర్పడే కేంద్రక కుటుంబాలూ వుంటాయి. <u>ఉభయ స్థానిక విస్తృత కుటుంబం</u> పతి స్థానిక, పత్నీ స్థానిక విస్తృత కుటుంబాల సమ్మేళనం. దానిలో ఒకటికంటె యెక్కువ కేంద్రక కుటుంబాలు తండ్రీ కొడుకుల సంబంధాన్ని విస్తృత పరచడం ద్వారా గానీ, తల్లీ కూతుళ్ల సంబంధాన్ని విస్తృతపరచడం ద్వారాగానీ, అనుబంధింపబడి వుంటాయి. దానిలో భార్యభర్తలతోనూ, వాళ్ల కొడుకులలో (అందరూ కాక) కొందరితోనూ, కూతుళ్లలో (అందరూ కాక) కొందరితోనూ యేర్పడిన కేంద్రక కుటుంబమూ వుంటుంది. ఆ కొడుకులతోనూ, కూతుర్లతోనూ, వాళ్ల జీవిత సహవర్తులతోనూ, పిల్లలతోనూ యేర్పడే కేంద్రక కుటుంబాలూ వుంటాయి. <u>మాతుల స్థానిక విస్తృత కుటుంబంలో</u> ఒకటి కంటె యెక్కువ కేంద్రక కుటుంబాలు మేనమామా మేనల్లుళ్ల సంబంధాన్ని విస్తృత పరచడం ద్వారా అనుబంధింపబడి వుంటాయి. దానిలో ఒక పురుషుడూ, అతని భార్యా, కూతుర్లూ గల కేంద్రక కుటుంబమూ వుంటుంది. అతని మేనల్లుళ్లతోనూ, వాళ్ల భార్యలతోనూ, పిల్లలతోనూ యేర్పడే కేంద్రక కుటుంబాలూ వుంటాయి.

పతి స్థానిక విస్తృత కుటుంబాలలో అతి సాధారణంగా మూడు తరాల బంధువులు కలసి వుంటారు; తల్లి దండ్రులూ, వాళ్ల పిల్ల కుటుంబాలూ. తల్లి దండ్రులు మరణిస్తే వాళ్ల పిల్లలు కలసి వుండవచ్చు. పలువురు అన్నదమ్ముల కుటుంబపు పెద్దలుగావుంటూ, యిద్దరు లేదా యింకా యెక్కువ సోదరుల కుటుంబాల కలయికవల్ల యేర్పడే యీ విస్తృత కుటుంబపు రూపాన్ని భ్రాతృ సంయుక్త కుటుంబం అంటారు.

భ్రాతృ సంయుక్త కుటుంబాలు భారతదేశంలోనూ, చైనాలోనూ పాకిస్తాన్‌లోనూ, బాల్కన్ దేశాలలోనూ వున్నాయి. పాకిస్తాన్‌లో దాన్ని కుంబా అంటారు. యుగోస్లావియా, రుమానియా, బల్గేరియా, అల్బేనియాలలో దాన్ని జాద్రుగా అంటారు. మడగాస్కర్‌లోని తనాలా జాతిలో గల సంయుక్త కుటుంబం పతి స్థానిక విస్తృత సమాజం లాంటిది.

ఈ జాతి సాధారణమైన విస్తృత కుటుంబాల రకాలు కాక, కొన్ని అసాధారణమైన రకాలు కూడా వున్నాయి. మాతృ కేంద్రికత కుటుంబాలు, యేక రక్త కుటుంబాలు, కాండ కుటుంబాలు మొదలైనవి. యివి ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో కొద్ది సమాజాలలో మాత్రమే వున్నాయి. మాతృ కేంద్రిత కుటుంబం ఒక స్త్రీ ఆమె కూతురూ, ఆ కూతురూ పిల్లలూ గల విస్తృత కుటుంబం. ఒక్కోసారి తల్లి అక్కా చెల్లెళ్లూ, అవ్వలూలాంటి పలువురు ఆడమట్టాలు కూడా ఆ కుటుంబంలో వుంటారు. <u>మాతృ కేంద్రిత కుటుంబం</u> యొక్క విలక్షణ గుణం యేమిటంటే, దానిలో వయసు వచ్చిన శాశ్వత పురుష సభ్యులుండరు. సాధారణంగా దానిలో మూడు తరాల ఆడ మట్టాలు కలసి వుంటారు. మాతృ కేంద్రిత కుటుంబం జమైకా, హైటీ, డొమినికన్ రిపబ్లిక్, తదితర కరిబియన్ దేశాలలోని బీద నీగ్రోలలో విస్తృతంగా

BRAOU

వుంది; దక్షిణ అమెరికాలోని గుయానా, ఈక్వెడార్, కొలంబియాల లోనూ, అమెరికా సంయుక్త రాష్ట్రాలలో పలు ప్రాంతాలలోనూ కూడా వుంది.

ఏకరక్త కుటుంబ మంటే ఒక స్త్రీ, ఆమె కొడుకులూ, కూతుళ్లూ, కూతుర్ల పిల్లలూ గల విస్తృత కుటుంబం. దానిలో కొడుకుల భార్యలూ, పిల్లలూ వుండరు. దానిలో మూడు నాలుగు తరాల ఆడ బంధువులు కలసి వుంటారు. దానికీ మాతృ కేంద్రిత కుటుంబంలోనైనా రక్త బంధువులు మాత్రమే వుంటారు. రెండూ తల్లీ పిల్లల చుట్టూ యేర్పడే కుటుంబ బృందాలు. అయితే రెండింటి మధ్యా రెండు ముఖ్యమైన విషయాలలో భేదం వుంది. మొదటిది, యేక రక్త కుటుంబంలో వయస్కులైన పురుష సభ్యులుంటారు. మాతృ కేంద్రిత కుటుంబంలో వుండరు. రెండవది, మాతృ కేంద్రిత కుటుంబంలో అధికారం వయస్సులో అందరికంటె పెద్దదైన స్త్రీ చేతుల్లో వుంటుంది; యేక రక్త కుటుంబంలో అధికారం అందరికంటె పెద్దదైన స్త్రీ యొక్క సోదరుని చేతుల్లో వుంటుంది. ఆ విధంగా అనేక యేక రక్త కుటుంబం తల్లీ పిల్లల చుట్టూ యేర్పడిన బృందం మాత్రమే కాక సోదరీ సోదర సంబంధం కూడా దీనికి విలోమ గుణంగా వుంది. మాతృ కేంద్రిత కుటుంబంలో సోదరీ సోదర సంబంధం వుండదు. ఆ విధంగా, యేకరక్త కుటుంబం ఒకస్త్రీ, ఆమె సోదరుడూ, ఆమె సంతానమూ కలియగా యేర్పడిన కుటుంబం లేదా ఒక స్త్రీ యొక్క ప్రత్యక్ష వంశీయుల సంయుక్త సమ్మేళనం. దానిని మెలనీసియాలోని దోబువాన్ జాతిలో సుసూ అంటారు. కేరళ మలబార్ తీరంలోని నాయర్లు తరవాడ్ అంటారు. అది అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని న్యూమెక్సికోకు చెందిన జానీ రెడ్ యిండియన్లలలో కూడా వుంది.

కాండ కుటుంబ మనేది ఒక విధమైన పితృ వంశీయ విస్తృత కుటుంబం, దానిలో ఒక ముసలి జంటా, వాళ్ల కొడుకులలో ఒకడూ, కోడలూ, వీళ్ల పిల్లలూ వుంటారు. ఈ రకం కుటుంబం యూరప్‌లోని వ్యావసాయిక జనంలో వుంది.

## 14.3 చెంచులలో కేంద్రక కుటుంబం

### 14.4.1 నివాస ప్రాంతం

చెంచులు ఆంధ్ర ప్రదేశ్‌లోని నల్లమల కొండల ప్రాంతంలో నివసిస్తారు. కేంద్రక కుటుంబం వాళ్లలో అత్యంత సాధారణమైనది.

### 14.3.2 నిర్మాణం

చెంచులలో ఒక పురుషుడు పెండ్లి చేసుకొని, యేక వివాహపు నియమాల ప్రకారమూ, నూత్న స్థానిక నివాస నియమం ప్రకారమూ తన సొంత కుటుంబం యేర్పాటు చేసుకున్నప్పుడు కేంద్రక కుటుంబం యేర్పడుతుంది. ప్రతి వ్యక్తీ (స్త్రీయైనా, పురుషుడైనా) తన చిన్నతనమంతా జన్మ కుటుంబంలో గడిపి, పెండ్లైన తర్వాత ఆ కుటుంబం వదలి, సంతానోత్పాదక కుటుంబం యేర్పరచుకుంటాడు, లేదా యేర్పరచు కుంటుంది.

ఇతర సమాజాలలోని కేంద్రక కుటుంబాలలో లాగే, చెంచుల కేంద్రక కుటుంబంలో కూడా యెనిమిది రకాల పరస్పర సంబంధాలు (లేదా ద్వివ్యక్తిగత సంబంధాలు) వుంటాయి; భార్యా భర్తృ సంబంధం, పితృ పుత్ర సంబంధం, మాతృ పుత్ర సంబంధం, పితృ పుత్రీ సంబంధం, మాతృ పుత్రీ సంబంధం, సోదర సోదర సంబంధం, సోదర సోదరీ సంబంధం, సోదరీ సోదరీ సంబంధం. ప్రతి జంటలోని సభ్యులూ వాళ్ల పరస్పర ప్రవర్తనచేత లంకింపబడి వుంటారు.

చెంచు కుటుంబం పితృ వంశీయం. కుటుంబంలో అధికారం భర్త చేతుల్లో వుంటుంది. కనుక అది పైతృకం. మంత్రవేత్త, పురోహితుడు లాంటి వాళ్లకు సంబంధించిన పదవులూ, స్థాయిలూ పితృ వంశీయ



B R A O U

ఉత్తరాధికారం ద్వారా సంక్రమిస్తాయి. ఆస్తి వారసత్వం పురుష పార్శ్వంలో వుంటుంది. అయితే ఆస్తి అంతా పెద్ద కొడుకుకే చెందాలనే నియమమూ లేదు, కడగొట్టు కొడుక్కే చెందాలనే నియమమూ లేదు. కుటుంబానికి చెందిన చరాస్తినీ, స్థిరాస్తినీ అంతటినీ కొడుకు లందరూ సమానంగా పంచుకోవాలనే నియమాలు అమలులో వున్నాయి. పిల్లలు వివాహాలు చేసుకొని తమ సొంత కేంద్రక కుటుంబాలు నెలకొల్పుకున్నప్పుడు ముసలి తల్లి దండ్రులు కలిసి ఒంటరిగా జీవిస్తారు. పెండ్లైన పిల్లలు అప్పుడప్పుడు వచ్చి తల్లి దండ్రులను చూసిపోతుంటారు. తల్లి దండ్రులు మరీ ముసలి వాళ్లై తమను తాము పోషించుకోలేనప్పుడు, వాళ్లు యేదో ఒక కొడుకు దగ్గరచేరి, జీవితశేషం గడుపుతారు.

### 14.3.3 నిర్మాణమూ, విధులు

కేంద్రక కుటుంబం స్థిర నివాసపు కుటుంబం. దాని సమిష్టి నివాసం చిన్న గుడిసె రూపంలో వుంటుంది. ఒక జంట పెండ్లి చేసుకున్నప్పుడు, వాళ్లు భార్యా భర్తలుగా స్థిరపడి, కాలక్రమాన పిల్లలను కంటారు. పిల్లలు పెరిగి, పెండ్లిండ్లు చేసుకొని సొంత కాపురాలు నెలకొల్పుకునేదాకా, తల్లి దండ్రులూ పిల్లలూ కలసి నివసిస్తారు.

కేంద్రక కుటుంబం సంతానోత్పాదక కుటుంబం. భార్యా భర్తలకు పరస్పరం గుత్త దాంపత్యపు హక్కులు వుంటాయి. (అనగా, కామ సంబంధాలలో ఒకరిమీద ఒకరికి గుత్త హక్కులు వుంటాయి). పిల్లల పుట్టుక దంపతుల వివాహ బంధాన్ని దృఢపరుస్తుంది. దంపతులు ప్రత్యుత్పాదక యేకకంగా పని చేస్తారు. చెంచు సమాజంలో కేంద్రక కుటుంబం కనీసపు సంతానోత్పాదక యేకకంగా వ్యవహరిస్తుంది.

కేంద్రక కుటుంబం ఆర్థిక యేకకంగా పనిచేస్తుంది. కుటుంబంలోని ఆర్థిక సహకారం స్త్రీ పురుషుల శ్రమ విభజన మీద ఆధారపడుతుంది. కుటుంబ భాగస్థులలో ప్రతి ఒక్కరి శ్రమ మరొకరికి భీమాను సమకూరుస్తుంది. పురుషుడు కుందేళ్లూ, జింకలూ, యెలుకలూ లాంటి చిన్న జంతువులనూ, పక్షులనూ వేటాడడానికి పోతాడు. స్త్రీ అడవిలో వేర్లూ, దుంపలూ, ఆకులూ, కాయలూ, పండ్లూ, సేకరిస్తుంది. అడవి చెట్లు పూత పట్టినప్పుడు దంపతులిద్దరూ కలసి తేనె సేకరిస్తారు. అలాగే యిప్పపూలు తెచ్చి నిలువ చేసుకుంటారు. ఒకోసారి స్త్రీకి శాకాహారం దొరకక పోవచ్చు. లేదా వంటచెరకు అవసరం కావచ్చు. లేక పసిపిల్లల మూలంగా ఆమె యిల్లు వదలి పోలేకపోవచ్చు. అప్పుడు పురుషుడు సాయం చేస్తారు. పిల్లలు పెరిగే కొద్దీ, వాళ్ళు పలు ఆర్థిక కార్యకలాపాలలో తల్లి దండ్రులకు సాయం చేస్తారు. ఆర్థిక సహకారం భార్య భర్తలను బంధించడమే కాక, కేంద్రక కుటుంబని తల్లి దండ్రులకూ పిల్లలకూ మధ్య గల వివిధ సంబంధాలను పటిష్ట పరుస్తుంది కూడా. ఆర్థిక కార్యకలాపాల దృష్ట్యా ప్రతి కేంద్రక కుటుంబంలోని చెంచు సమాజపు సూక్ష్మ ప్రపంచంగా పనిచేస్తుంది.

కేంద్రక కుటుంబం శిక్షణాలయంగా కూడా పనిచేస్తుంది. చెంచులలో తల్లి దండ్రులిద్దరూ పసిపిల్లల పెంపకంలో అసాధారణమైన శ్రద్ధ వహిస్తారు. వాళ్లు పిల్లలకు తిండి పెట్టి, నడక నేర్చుకునేటప్పుడు సాయంచేసి, మాట్లాడడానికి ప్రోత్సాహించి వాళ్ల పెరుగుదలకూ, వ్యక్తిగత అభివృద్ధికీ వంద విధాల తోడ్పడతారు. చంటి బిడ్డకు తల్లి సంరక్షకురాలు. అయినా, ఆమె బాలెంతగా వున్న కాలంలో కూడా అమెకు భర్త ద్వారా బోలెడుసాయం లభిస్తుంది. పెద్ద పిల్లలు తమకంటె చిన్న పిల్లలను చూసుకోడానికి అప్పుడప్పుడు వినియోగిం బడతారు. యీ రకమైన పనులకు ఆడపిల్లలు యెక్కువగా వినియోగింపబడినప్పటికీ బాల బాలికలూ ఉభయులూ పదేండ్ల వయసు వచ్చే దాకా తల్లి దండ్రుల ప్రతి నిధులుగా వ్యవహరిస్తారు. పదేండ్లు నిండేటప్పటికి వాళ్లను పనికి పంపుతారు. తల్లి గృహ నిర్వహణలోనూ, ఆహార సేకరణలోనూ కూతురికి శిక్షణ యిస్తాడు. తండ్రి వేటలోనూ, సేకరణ కార్యకలాపాలలోనూ కొడుకుకు శిక్షణ యిస్తుంది. సుమారు పదారేండ్ల వయసు వచ్చేటప్పటికి పిల్లలు ఆర్థిక కార్యకలాపాల విషయంలో పూర్తిగా ప్రయోజనకరమైన వ్యక్తులౌతారు. వాళ్లు తల్లి దండ్రుల ద్వారా పురాణ గాథలూ, జానపద గాథలూ, మత విశ్వాసాలూ, ఆచారాలూ మొదలైన సాంస్కృతిక విషయాలు నేర్చుకొని, వయోజీవితం గడపడానికి కావలసినంత జ్ఞానం సంపాదించు కుంటారు.



BRAOU

చెంచులలో కేంద్రక కుటుంబం మత యేకకంగానూ, వినోద యేకకంగానూ కూడా పనిచేస్తుంది. తండ్రి కుటుంబపు పూజారిగా వ్యవహరిస్తాడు. అతను కుల దేవతనూ, పితృ దేవతలనూ, పలు యితర అభౌతిక శక్తులనూ పూజిస్తాడు. అతని ఆదేశంలో అతని పిల్లలు సజీవమైన వాటితోనూ కూడా యెలా వ్యవహరించ వలసిందీ నేర్చుకుంటారు. కుటుంబపు పెద్దగా అతను సామాజిక జీవిత నియమాల ప్రకారం తన కుటుంబం తన సభ్యులకు వినోదం సమకూరుస్తాడు. వాళ్లు కలసి పాడుతారు, ఆడుతారు. సామూహిక నృత్య సంగీతాల కొరకు అప్పుడప్పుడు గ్రామంలోని యితర కుటుంబాలతో కలుస్తారు. చెంచులలోని కేంద్రక కుటుంబం వృద్ధులను సంరక్షించే సాధనంగా కూడా ఉపకరిస్తుంది. కేంద్రక కుటుంబానికి మూడు ముఖ్యమైన అభివృద్ధి దశలున్నాయి. కొత్త దంపతుల దశ, పిల్లలను పెంచే దశ; పిల్లలు పెరిగి వివాహితులై తమ సొంత స్వతంత్ర గృహాలు, తమ సంతానోత్పాదక కుటుంబాలు, యేర్పరచు కున్నప్పటి అంతిమ దశ. యీ అంతిమ దశలో మొదటి జన్మ కుటుంబం ముసలి జంట మళ్లీ కలసి ఒంటరిగా వుండే ఖాళీగూడు అవుతుంది. కానీ, తల్లి దండ్రులు తమ్ము తాము పోషించు కోలేనంత ముసలివాళ్లై నప్పుడు, యేదో ఒక కొడుకు కుటుంబంలో చేరి, చివరిదాకా ఆ కుటుంబంమీద ఆధారపడి బతుకుతారు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

చెంచుల కేంద్రక కుటుంబం లక్షణాలను రాయండి.

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

## 14.4 హిందువులలో విస్తృత కుటుంబం

### 14.4.1 పరిచయం

హిందువులలోని విస్తృత పితృ వంశీయ విస్తృత కుటుంబం, భ్రాతృ సంయుక్త కుటుంబ రూపంలో వుంటుంది. అది గ్రామాలలోనూ వుంది, పట్టణాలలోనూ వుంది. సంఖ్య దృష్ట్యా చూస్తే అది యెప్పుడు అల్ప సంఖ్యాకంగానే వుంది; కేంద్రక కుటుంబాలకు అపారమైన సంఖ్యాధిక్యం వుంది.

### 14.4.2 నిర్మాణం

భారతదేశంలోని విస్తృత కుటుంబంలో, లేదా సంయుక్త కుటుంబంలో ఒక పురుషుడూ, అతని భార్య, పిల్లలూ, అతని సోదరులూ, ఆ సోదరుల భార్యలూ, పిల్లలూ, అతని కొడుకుల భార్యలూ, పిల్లలూ, అతని సోదరుల కొడుకుల భార్యలూ, పిల్లలూ వుంటారు. కొడుకులు వివాహానంతరం తల్లి దండ్రులనుండి విడిపోకుండా, అదే యింట్లో వాళ్లతో కలసి నివసిస్తూ, ఒక కుండలో వండింది తింటూ, ఆస్తి పంచకుండా వుంటే అలాంటి కుటుంబం యేర్పడుతుంది.

పితృ వంశానుక్రమం, పితృ పుత్ర విస్తరణను సూచించే నిలువు విస్తరణ లేదా అడ్డ విస్తరణను సూచించే సోదర సోదర విస్తరణ, ప్రతి స్థానిక నివాసం సమష్టి ఆస్తి, పితృ వంశీయ వారసత్వ, ఉత్తరాధికారాలు, పైతృక అధికారం – వీటి మీద ఆధారపడుతుంది విస్తృత కుటుంబపు నిర్మాణం.

విస్తృత కుటుంబంలో పలు రకాల ద్వివ్యక్తిగల సంబంధాలు వుంటాయి. కేంద్రక కుటుంబంలో వుండే యెనిమిది రకాల ద్వివ్యక్తి గత సంబంధాలు కాక, విస్తృత కుటుంబంలో తండ్రి యొక్క సోదరుల మధ్య వాళ్ల భార్యల (అనగా తోడుకోడళ్ల) మధ్యా తండ్రి యొక్క సోదరులకూ తోడు కోడళ్లకూ మధ్యా; సోదరుల పసిపిల్లల మధ్యా, పౌత్రీ పౌత్రుల మధ్యా, పితామహీ పితామహులకూ పౌత్రీ పౌత్రులకూ మధ్యా గల ద్వివ్యక్తి గల సంబంధాల లాంటివి కూడా వుంటాయి. ద్వివ్యక్తి గత సంబంధాలలో దంపతి సముదాయాలు కొన్నీ, పిల్లల సముదాయాలు కొన్నీ, యేకోదరుల సముదాయాలు కొన్నీ, నిర్దిష్ట పితామహీ పితామహుల సముదాయాలు కొన్ని, నిర్దిష్ట పౌత్రీ పౌత్ర సముదాయాలు కొన్నీ యిమిడి వుంటాయి.

### 14.4.3 వ్యవస్థ విధులూ

విస్తృత కుటుంబానికి ఒకే గృహంగా గానీ పలు గృహాల రూపంలోగానీ సమష్టి నివాసం వుంటుంది.

విస్తృత కుటుంబం శ్రమ విభజన సూత్రాల ప్రకారం తన పని విధానాన్ని వ్యవస్థీకరించు కుటుంది. కుటుంబంలోని సభ్యులందరూ (స్త్రీలూ, పురుషులూ) యెవరిమీద మితిమీరిన భారం పడకుండా, తమతమ శక్తి సామర్థ్యాలను బట్టి పని చేస్తారు.

విస్తృత కుటుంబం వ్యయ కర్తనం సాధిస్తుంది. సభ్యులు తమ ఆదాయాలను కలిపి, ఆ మొత్తం నుండి కుటుంబ ఖర్చులకు వాడుకుంటారు. ఆర్జించే సభ్యులకూ, ఆర్జించని సభ్యులకూ సమానమైన భాగం వుంటుంది. సరుకులు పెద్ద పరిమాణంలో అవసరమౌతాయి గనుక, వాటిని చౌకగా కొనవచ్చు.పెద్ద కుటుంబం సమిష్టిగా వుంటే, తక్కువ ఖర్చుతో జీవించవచ్చు.

సమష్టి కుటుంబం తన సభ్యులకు తీరిక లభించడానికి అవకాశాలు వుండేటట్లు తన పనిని వ్యవస్థీకరిస్తుంది. స్త్రీలు గృహ కృత్యాలు పంచుకొని, తమ పనులు స్వల్పకాలంలో ముగించి, తక్కిన కాలమంతా తీరికగా వుంటారు.

విస్తృత కుటుంబం తన సభ్యులకు సాంఘిక భీమా సమకూరుస్తుంది. తల్లి దండ్రులను కోల్పోయిన పిల్లలకు అది సుఖ ప్రదమైన శరణాలయంగా పనిచేస్తుంది. వితంతువులకు సరైన జీవనం లభించేటట్లు అది హామీ యిస్తుంది. వృద్ధులనూ, రోగులనూ, అశక్తులనూ అది పోషిస్తుంది.

విస్తృత కుటుంబం తన సభ్యులు బతక గలిగేటందుకూ, అంతిమంగా విస్తృత కుటుంబమనే బృందమే బతక గలిగేటందుకూ ఆ సభ్యులలో త్యాగమూ, ఆపేక్షా, సహకారమూ, నిస్వార్థ సేవా, విశాల హృదయమూ లాంటి కొన్ని సాంఘిక సద్గుణాలు అభివృద్ధి చెందేటట్లు వాళ్లకు శిక్షణ యిస్తుంది. విస్తృత కుటుంబం తన పిల్లలు కుటుంబం లోపల ఒకరిమీద ఒకరు ఆధారపడేటట్లు తర్ఫీదు యిచ్చి, అల్ప వయస్కులు అవాంఛనీయ గుణాలు అలవరచుకోకుండా అడ్డుపడి, తన సభ్యులందరిలోనూ ఆత్మ నిగ్రహాన్ని పాటించే సద్గుణాన్ని పెంపొందిస్తుంది.

విస్తృత కుటుంబం వ్యవసాయ కమతాలు చీలికలు కాకుండానూ, గ్రామీణ పరిస్థితులలో తద్వారా కలిగే అనర్థాలు కలగకుండానూ నివారిస్తుంది; వాణిజ్య పంటలు పండిచే ప్రయత్నంలోనూ, పట్టణ నేపథ్యంలోనూ మొత్తం ఆదాయం తగ్గి పోకుండానూ అది నివారిస్తుంది. ఆ విధంగా ఆర్థిక ఉత్పత్తిలో సాయం చేస్తుంది.

విస్తృత కుటుంబం సోషలిజం చుట్టూ పరిభ్రమిస్తుంది. పురుష సభ్యులలో అందరికంటె పెద్దవాళ్ల, లేదా అందరికంటె సమర్థుల ధర్మకర్తృత్వం కింద పనిచేసే వ్యాపార సంస్థలాగా అది పనిచేస్తుంది. ప్రతి వ్యక్తీ తన సామర్థ్యాన్ని బట్టి పని చేస్తాడు. కానీ తన అవసరాలను బట్టి స్వీకరిస్తారు. ఆ విధంగా అది సోషలిజంమీద ఆధారపడిన బృందంగా పనిచేస్తుంది.

దాని వ్యవస్థీకరణవల్లా, క్రియా నిర్వహణవల్లా విస్తృత కుటుంబానికి కొన్ని విలక్షణమైన సమస్యలు యెదురౌతాయి. ఆ కుటుంబాల సోమరిపోతులకూ, కుక్షింభరులకూ నిలయమౌతుంది. యెందుకంటే,



BRAOU

యేమీ సంపాయించని సభ్యులు కుటుంబ పోషణ కొరకు యేమీ పని చేయకుండా కాలక్షేపం చేయాలని కోరుకోవచ్చు. సమష్టి ఆస్తిని పంచుకునేటప్పుడు దాని సభ్యుల మధ్య ఘర్షణను అది ప్రోత్సహిస్తుంది. ఆస్తి చీలికలు కావడంగానీ, పెట్టుబడి, ఆదాయమూ తగ్గిపోవడం గానీ ఆర్థిక పురోగతి దృష్ట్యా హానికరం. స్త్రీల మధ్యా, పెద్ద వాళ్లకూ చిన్న వాళ్లకూ మధ్యా రేగే యెడతెగని కీచులాటలతో విస్తృత కుటుంబం సతమతమౌతుంది. అంతే కాక, ఆ కుటుంబంలో నూతన దంపతులకు యేకాంతం లభించదు. చివరి విషయం యేమిటంటే, విస్తృత కుటుంబం పెట్టు సంచయనానికి అనుకూలంకాదు, యెందుకంటే, ఒక వ్యక్తి తన ఆదాయాన్ని పెద్ద కుటుంబంతో పంచుకోవలసి వచ్చినప్పుడు, యెక్కువగా మిగిలించడం సాధ్యంకాదు. యీ విధంగా విస్తృత కుటుంబం పద్ధతిలో వ్యవస్థీకరణకూ, క్రియా నిర్వహణకూ సంబంధించిన సద్గుణాలూ రెండూ వున్నాయి.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

హిందువులలోని విస్తృత కుటుంబం విధులేమిటి?

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

## 14.5 సారాంశం

ఈ భాగంలో మనము యేదో ఒక నిర్ణాయకాంశ ఆధారంతో, బహుళ నిర్ణాయకాంశాల ఆధారంతో వర్గీకరించడం తెలుసుకున్నాము. వివాహం అనే నిర్ణాయకాంశం, వంశాను క్రమమనే నిర్ణాయకాంశం, అధికారం అనే నిర్ణాయకాంశం, బంధువుల కూర్పును బట్టి లేదా బంధుత్వ నిర్మాణాన్ని బట్టిగాని కుటుంబాలను వర్గీకరించవచ్చు. ఒకే నిర్ణాయక లక్షణంమీద ఆధారపడి చేసే కుటుంబ వర్గీకరణలు రెండు కారణాలవల్ల సంపూర్ణమైనవి కావు. మొదటిది యేమిటంటే కుటుంబాలను భిన్న రకాలుగా వర్గకరించడానికి వినియోగించే ప్రతి నిర్ణాయక లక్షణము కుటుంబం యొక్క వివిధ పార్శ్వాలను ఒకే సారి పరిగణనలోకి తీసుకోకుండా, కుటుంబం యొక్క ఒక పార్శ్వాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటుంది. (వివాహ వంశానుక్రమాన్నో, నివాసాన్నో, అధికారాన్నో, నిర్మాణాన్నో). రెండవది యే ఒక నిర్ణాయక లక్షణమైనా సర్వత్రా వర్తిస్తుందని చెప్పలేము. అందువల్ల తృప్తికరమైన కుటుంబ వర్గీకరణను విలువ పట్టడానికి బహుళ నిర్ణాయక లక్షణాలను ఉపయోగించాలి.

## 14.6 నమూనా ప్రశ్నలు

I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు వ్రాయుము.

1. ఒకే నిర్ణాయక లక్షణంమీద ఆధారపడిన కుటుంబాల వర్గీకరణలను వర్ణించండి.
2. వంశానుక్రమం అనే మాటను నిర్వచించి, భిన్న వంశాను క్రమాలమీద ఆధారపడిన కుటుంబాలను వర్గీకరించండి.
3. వివాహానంతర నివాసాల రకాలను బట్టి యేర్పడే విస్తృత కుటుంబాలను వర్గీకరించండి.



BRAOU

4. ప్రపంచంలోని బంధుత్వ వ్యవస్థలను వర్గీకరించడం యెట్లానో చూపగలరు.

5. వివిధ సమాజాలలో బంధువర్గ పరిభాష ఏర్పడ్డానికి హేతువులైన వివిధ కారకాల్ని వివరించగలరు.

## 15.1 పరిచయం

ఇంతకు ముందు భాగంలో మనం సామాజిక వ్యవస్థలైన వివాహం, కుటుంబం గురించి తెలుసుకున్నాము. ఈ భాగంలో బంధుత్వ నిర్వచనాన్ని, అర్థాన్ని, వివిధ రకాలైన బంధువుల్ని, బంధువర్గ పదాల్ని వర్గీకరించే విధానాన్ని, బంధువర్గ పరిభాషను గురించి తెలుసుకుందాము.

## 15.2 బంధుత్వ నిర్వచనం, అర్థం

రక్త సంబంధంవల్లకానీ, వివాహం వల్లకానీ ఏర్పడే సంబంధాన్ని (చుట్టరికాన్ని) బంధుత్వం (Kinship) గా నిర్వచించవచ్చు. ఈ నిర్వచనాన్ని ఒక ఉదాదహరణలో వివరిద్దాం. నీవు జన్మించడానికి కారణమైన వ్యక్తిగా సమాజం చేత అమోదింపబడ్డ ఒక పురుషునికి నీకూ ఉన్న సంబంధం ఏమిటి ? అతనిని నీవు బంధువుగా గుర్తిస్తావు. ఈ బంధుత్వాన్ని గుర్తించడానికి నీవు అతనిని "నాన్న" అని పిలుస్తావు. అదే విధంగా నీకూ అతనికి గల సంబంధాన్ని గుర్తిస్తూ అతను నిన్ను "కొడుకు" అని పిలుస్తాడు. ఇదే విధంగా నీకు జన్మ ఇచ్చిన వ్యక్తిగా సమాజంచే ఆమోదించబడ్డ స్త్రీ నీకు బంధువవుతుంది. నీవు ఆమెను "అమ్మా" అని పిలుస్తావు. ఆమె నిన్ను కొడుకు అని సంబోధిస్తుంది. ఇది రక్త సంబంధం ద్వారా ఏర్పడే బంధుత్వం. బంధుత్వం వివాహం ద్వారా కూడా ఏర్పడుతుంది. నీవు ఒక యువతిని పెళ్లాడినప్పుడు మీ ఇద్దరినీ సమాజం దంపతులుగా ఆమోదించడంవల్ల నీవు ఆమెను "భార్య" అనీ నిన్ను ఆమె "భర్త" అని పిలవడం జరుగుతుంది.

అన్ని సమాజాలూ కొన్ని పరిధుల మధ్య సజాతీయ బంధుత్వాల్ని ఆమోదిస్తాయి. అయితే ముందు ఈ సజాతీయ బంధువులు ఎవరూ అనే విషయాన్ని తెలుసుకుందాం. ఒకే పూర్వీకుని నుండి లేక ఒకే పూర్వీకుల నుండి ఉద్భవించామని భావించే వంశం వారందరూ సజాతీయ బంధువులనబడతారు. ఈ సజాతీయ బంధువులు తమ వంశకర్త పురుషుడని భావించినప్పుడు ఆ బంధుత్వాన్ని పితృవంశ బంధుత్వం అనీ, తమ వంశకర్త స్త్రీ అని భావించినప్పుడు మాతృవంశ బంధుత్వం అని పిలుస్తారు. చాలా సమాజాలలో పితృవంశీయ బంధుత్వాన్ని అనువదిస్తారు. అయితే కొద్దిపాటి సమాజాలు మాత్రం మాతృవంశీయ బంధుత్వాన్ని అనుసరిస్తాయి.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

బంధుత్వాన్ని నిర్వచించండి ?

............................................................................................................................

............................................................................................................................

............................................................................................................................

............................................................................................................................

............................................................................................................................

............................................................................................................................



BRAOU

## 15.3 పటం రూపంలో బంధుత్వ వివరణ

బంధుత్వ వ్యవస్థల్ని శాస్త్రీయ బద్ధంగా అర్థం చేసుకోడానికి బంధుత్వ సంబంధాల్ని సాంకేతికమైన గుర్తులూ, సాంకేతికాక్షరాలూ ఉపయోగించి పటం రూపంలో వివరిస్తూ ఉంటారు.

బంధుత్వానికి సంబంధించిన పటాలలో సర్వ సాధారణంగా ఉపయోగించే గుర్తులు ఈ కింద ఇవ్వడం జరిగింది.

Δ పురుషుడు; O స్త్రీ

= వైవాహిక సంబంధం

— ఏకరక్త బంధుత్వ సంబంధం

| వంశక్రమం

బంధుత్వ పటంలో ఉపయోగించే సాంకేతికాక్షరాలు ఈ కింది పటంలో ఇవ్వడం జరిగింది.

తండ్రి - తం

తల్లి - త

భర్త - భ

భార్య - భా

సోదరుడు - సోడు

సోదరి - సోరి

కొడుకు - కొ

కూతురు - కు

పైన చెప్పిన గుర్తుల్నీ, సాంకేతిక అక్షరాల్నీ ఉపయోగించి చిన్నదైన ఒక వ్యక్తి కుటుంబం (Nuclear Family) యొక్క పటాన్ని ఈ కింద ఇవ్వడం జరిగింది.




అన్ని సమాజాలలోనూ ప్రాథమిక బంధుత్వ వర్గీకరణ రెండు రకాలుగా ఉంటుంది. అవి ఏమిటంటే (1) ఏకరక్త బంధువు (2) వైవాహిక బంధువు రక్త బంధువులయినపుడూ లేక ఒకే వంశకర్త యొక్క వంశానికి

చెందిన వారైనపుడూ అటువంటి బంధువుల్ని ఏకరక్త బంధువులు అని పిలుస్తారు. ఈ బంధుత్వాన్ని ఏకరక్త బంధుత్వం అని అంటారు. సోదరులమధ్యా, సోదరీమణుల మధ్యా, సోదర సోదరీమణుల మధ్యా, తల్లితండ్రులూ – వారి సంతానం మధ్యా ఉండే సంబంధాన్ని ఏకరక్త బంధుత్వం అని అంటారు. రక్త సంబంధం అనేది ఏకరక్త బంధుత్వంలో ప్రధాపాత్రను నిర్వహిస్తుంది. అయితే కొన్ని సందర్భాలలో రక్త సంబంధం లేకపోవచ్చు. ఉదాహరణకు ఒక శిశువును ఎవరైనా పెంచుకున్నారనుకుందాం. ఈ శిశువును పెంచుకున్న తల్లితండ్రులకూ పెంపకానికి వెళ్లిన శిశువుకూ ఎటువంటి రక్త సంబంధం ఉండకపోవచ్చు. అయితే పెంపకం జరిగినప్పటినుండీ వారి మధ్య ఏర్పడే సంబంధాన్ని ఏకరక్త బంధుత్వంగానే సమాజం ఆమోదిస్తుంది. దీనిసిబట్టి మనకు తెలిసేదేమిటంటే కొన్ని కొన్ని సందర్భాలలో సమాజ ఆమోదంకూడా ప్రధానపాత్రను నిర్వహిస్తుంది.

ఒక వైవాహిక బంధువుల గురించి తెలుసుకుందాం. వివాహం ద్వారా ఏర్పడే బంధువుల్ని వైవాహిక బంధువులు అని పిలుస్తారు. ఒక వ్యక్తి యొక్క భార్య, అత్తమామలూ, బావమరదీ, మరదలూ మొదలైన వారందరూ వైవాహిక బంధువులవుతారు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

1. ఏక రక్త బంధువులకు ఉదాహరణలివ్వండి.

..............................................................................................................
..............................................................................................................
..............................................................................................................
..............................................................................................................
..............................................................................................................

2. వైవాహిక బంధువులంటే ఎవరు?

..............................................................................................................
..............................................................................................................
..............................................................................................................
..............................................................................................................
..............................................................................................................

## 15.4 బంధుత్వ స్థానం

### 15.4.1 ప్రాథమిక బంధువు

రక్తసంబంధం ద్వారాకానీ, లేక వైవాహిక సంబంధం ద్వారా కానీ ఒక వ్యక్తికీ మరొక వ్యక్తికీ ప్రత్యక్షమైన బంధుత్వం ఉన్నపుడు వారిద్దరూ ప్రాథమిక బంధువులవుతారు. వ్యష్టి కుటుంబంలోని వారందరూ ప్రాథమిక బంధువులే అవుతారు. ఈ కింది పటంలో చూపిన A, B లు ప్రాథమిక వైవాహిక బంధువులవుతారు. ఈ కింది పటంలో చూపిన "A" అనే వ్యక్తికి వారికి "C" ప్రాథమిక ఏకరక్త బంధువవుతాడు. ప్రతివ్యక్తికి ఏడుగురు ప్రాథమిక బంధువులుంటారు.



BRAOU




### 15.4.2 బంధువు

ఒక వ్యక్తి యొక్క ప్రాథమిక బంధువుల యొక్క ప్రాథమిక బంధువులు ఆ వ్యక్తి యొక్క ద్వితీయ బంధువులవుతారు. ఈ కింది పటంలో చూపిన "A" అనే వ్యక్తికి "E" అనే వ్యక్తి ద్వితీయ ఏకరక్త బంధువవుతాడు. "A" కి "D" అనే వ్యక్తి ద్వితీయ వైవాహిక బంధువవుతాడు. ఒక వ్యక్తికి మొత్తంమీద 33 మంది ద్వితీయ బంధువులుంటారు.




### 15.4.3 తృతీయ బంధువు

ఒక వ్యక్తి యొక్క ద్వితీయ బంధువుల యొక్క ప్రాథమిక బంధువులు ఆ వ్యక్తికి తృతీయ బంధువులవుతారు. ఈ కింది పటంలో చూపిన "A" అనే వ్యక్తికి "F" అనే వ్యక్తి వైవాహిక తృతీయ బంధువవుతాడు. "G" అనే వ్యక్తి ఏకరక్త తృతీయ బంధువవుతాడు. ప్రతీ వ్యక్తికి మొత్తం మీద 151 మంది తృతీయ బంధువులుంటారు.



## మీ అవగాహనను పరీక్షించుకోండి

తృతీయ బంధువులంటే ఎవరు ?

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

## 15.5 బంధుత్వ పదాల వర్గీకరణ

### 15.5.1 ఉపయోగించే విధానాన్ని బట్టి వర్గీకరణ

ఒక బంధువుకు ఉండే సంకేతాన్ని లేక పేరును లేక హోదాను సూచించే దానినే బంధుత్వ పదం అని అంటారు. మన జన్మకు కారకుడైన వ్యక్తికి "తండ్రి" అని పేరు పెడతాం. అంటే తండ్రి అనే పేరు బంధుత్వపదం అవుతుంది. ఉపయోగించే విధానాన్ని బట్టి, వాటి భాషా నిర్మితినిబట్టి, వాటి అనుబంధ పరిధినిబట్టి బంధుత్వ పదాల్ని మూడు రకాలుగా వర్గీకరించవచ్చు.

ప్రత్యక్షంగా సంబోధించడం లేక పరోక్షంగా అన్వయించడం ద్వారా బంధుత్వ పదాల్ని రెండు రకాలుగా ఉపయోగించడం జరుగుతుంది. ఇక వ్యక్తి మరొక బంధువుతో మాట్లాడుతున్నపుడు సంబోధన పదాన్ని ఉపయోగించడం జరుగుతుంది. ఒకవ్యక్తి మూడవ వ్యక్తితో మాట్లాడుతూ వేరొక బంధువు గురించి చెప్పేటప్పుడు ఉపయోగించే పదాన్ని అన్వయ పదం అని పిలుస్తారు. ఒక వ్యక్తి యొక్క బంధుత్వ హోదాను తెలియచేసేటప్పుడు ఈ పదాన్ని ఉపయోగించడం జరుగుతుంది. ఉదాహరణకు తండ్రి సోదరిని "మేనత్త" అని అంటాం. కాని పిలిచేటప్పుడు "అత్తా" అని మాత్రమే మనం పిలుస్తూ ఉంటాం. అయితే మనం ఇతరులకు చెప్పేటప్పుడు "అన్న", "అక్క" అని ఎలా చెపుతామో పిలిచేటప్పుడు కూడా "అన్న", "అక్క" అని పిలుస్తాం. కొందరు బంధువుల విషయంలో సంబోధన పదం, అన్వయ పదం ఒకటే అవుతుంది. అయితే మరికొందరు బంధువుల విషయంలో సంబోధన పదం, అన్వయ పదాలు వేరుగా ఉంటాయి.

BRAOU

### 15.5.2 భాషానిర్మితపరం

భాషా నిర్మితిని బట్టి 1) ప్రాథమిక పదం 2) వ్యుత్పన్న పదం 3) వివరణాత్మక పదం అని మూడు రకాలుగా బంధుత్వ పదాల్ని వర్గీకరించవచ్చు.

ప్రాథమిక పదం అనేది కుదించడానికి వీలులేని పదం. ఉదాహరణకు "తండ్రి" అనే పదాన్ని తీసుకుందాం. ఆ పదాన్ని చిన్న చిన్న భాగాలుగా కుదించలేము. అంటే అర్థం ఇచ్చే చిన్న-చిన్న పదాలుగా విభజించడానికి వీలుపడదు.

ఒక వ్యుత్పన్న పదాల విషయానికొద్దాం. తెలుగు భాషలో ఉండే "పినతల్లి" "పినతండ్రి", "సవతికొడుకు" మొదలైన పదాలు వ్యుత్పన్న పదాలనబడతాయి. వ్యుత్పన్న పదంలో ఒక ప్రాథమిక పదంతోబాటు బంధుత్వాన్ని సూచించని వేరొక పదంకూడా ఉంటుంది. "పినతల్లి" అనే పదాన్ని తీసుకుందాం. ఈపదంలోని "తల్లి" అనే పదం బంధుత్వాన్ని తెలుపుతుంది. అయితే "పిన" అనే పదం "తల్లి" అనే పదం కలిపితే "పినతల్లి" అనే పదం వస్తుంది. "పినతల్లి" అంటే తల్లిచెల్లెలు అని అర్థం. రెండుకానీ అంతకన్నా ఎక్కువకానీ ప్రాథమిక పదాలు కలసి ఒక కొత్త పదం ఏర్పడినప్పుడు దానిని వివరణాత్మక పదం అని పిలుస్తారు. స్వీడిష్

భాషలో ఉడే "ఫార్(బోర్" (Farbror) అనే పదం దీనికి ఉదాహరణగా చెప్పవచ్చు. "ఫార్(బోర్" అంటే తండ్రి సోదరుడు అని అర్థం.

### 15.5.3 అనుబంధ పరిధివిబట్టి వర్గీకరణ

ఒక్కొక్క బంధుత్వపదం ఎంతమందికి వర్తిస్తుందో తెలియచేసేదానిని అనుబంధ పరిధి అని పిలుస్తారు. అనుబంధ పరిధిని బట్టి బంధుత్వ పదాల్ని సూచక పదం, వర్గాత్మక పదం అని రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

తరం, లింగబేధం, వంశావళి అనే వాటినే ఒకే తరగతికి చెందిన బంధువుగా నిర్ణయించబడే వారిని ఒక బంధుత్వ పదంతో పిలిస్తే దానిని సూచిక పదం అని పిలుస్తారు. అంటే ఈ పదం ఒకే బంధువుకు వర్తిస్తుంది. "తల్లి", "తండ్రి", "భార్య", "భర్త" అనేవి సూచిక పదాలు. ఇవి ఒక్కరికే వర్తిస్తాయి.

తరం, లింగబేధం, వంశావళి అనే అంశాలను దృష్టిలో పెట్టుకుని ఇద్దరూ లేక అంతకన్నా ఎక్కువ మంది బంధువులకు ఉపయోగించే పదాన్ని వర్గాత్మకపదం అని పిలుస్తారు. ఉదాహరణకు "మామ" అనే తెలుగుపదం తల్లి సోదరునికి, తండ్రి సోదరి భర్తకూకూడా ఉపయోగిస్తాం. అదేవిధంగా "పిన్ని" అనే పదాన్ని తల్లి చెల్లెలుకూ, తండ్రి తమ్ముని భార్యకూ కూడా, ఉపయోగిస్తారు. "తాత" అనే పదాన్ని తల్లితండ్రికీ, తండ్రి తండ్రికీ కూడా ఉపయోగిస్తారు.

ఒక బంధుత్వ పరిభాషలో వర్గాత్మక పదాలుకన్నా సూచికపదాలు ఎక్కువగా ఉంటే దానిని సంకుచిత పరిధి (Narrow Range) అనీ, అట్లుగాక సూచికపదాల కన్నా వర్గాత్మ పదాలు ఎక్కువగా ంటే దానిని "బృహత్ పరిధి" (Broad Range) అనీ అంటారు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

బాషానిర్మితిని బట్టి బంధుత్వ పదాలను ఎన్ని విధాలుగా వర్గీకరించవచ్చు?

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

## 15.6 బంధుత్వ పరిభాష విశ్లేషణ

### 15.6.1 విశ్లేషణకు ప్రమాణాలు

ప్రఖ్యాత మానవశాస్త్రవేత్తలయిన క్రోబర్ (1909), లూయీ (1929) అనేవారు జరిపిన పరిశోధనను ఆధారంగా తీసుకుని బంధుత్వ పరిభాషను విశ్లేషించడానికి 9 ప్రమాణాల్ని రూపొందించడం జరిగింది. అవి ఏమిటంటే 1) తరం 2) లింగం 3) వైవాహిక బాంధవ్యం 4) జ్ఞాతి బాంధవ్యం 5) ద్విధాకరణ 6) ధృవత్వం 7) సాపేక్ష వయస్సు 8) వ్యక్తలింగం 9) మృతబంధువు.

తర ప్రమాణం :

ఈ ప్రమాణాన్ని ఆధారం చేసుకుని వివిధతరాలకు చెందిన బంధువుల్ని గుర్తించగలం. అనేక బంధుత్వ వ్యవస్థలు తరప్రమాణానికి చాలా ప్రాధాన్యం విచ్చాయి. తర ప్రమాణం లేని బంధుత్వ వ్యవస్థలలో రెండు తరాలకు చెందిన బంధువర్గాలవారిని ఒకే వర్గాత్మక పదంతో వర్గీకరించవలసి వస్తుంది. ఓ మహా రెడిండియన్



BRAOU

(Omaha Red Indian) క్రో రెడిండియన్ (Crow Red Indian) తెగలలో ఉపయోగించే కజిన్ (Cousin) సంభాషణను దీనికి ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఈ మహా పరిభాషలో తండ్రి సోదరి సంతానాన్ని, తల్లిసోదరి సంతానాన్నీ ఒకే పదంలో సంబోధిస్తారు. తల్లి సోదరుని సంతానానికి మేనమామలకూ, పినతల్లులకు వాడే బంధుత్వపదాలనే వాడతారు. క్రో ఇండియ తెగలో తండ్రిసోదరి సంతానానికి, తండ్రిసోదరికి సోదరునికీ వర్తించే బంధుత్వ పదాల్నే ఉపయోగిస్తారు. తల్లి సంతానాన్ని, తండ్రిసోదరుని సంతానానికి ఉపయోగించే బంధుత్వ పదాలనే ఉపయోగిస్తారు.

ఆడా, మగా అనే లైంగిక భేదాలపై ఈ ప్రమాణం ఆధారపడి ఉంటుంది. అనేక బంధువ్యవస్థల్లో ఆడా, మగా తేడాల్ని తెలిపే బంధుత్వ పదాల్ని ఉపయోగిస్తారు. అయితే కజిన్ అనే ఇంగ్లీషు పదం దీనికి భిన్నంగా ఉంటుంది. ఎందుకంటే కజిన్ అనే పదంలో ఇటు ఆడవారికీ, అటు మగవారినీ కూడా సంబోధిస్తారు.

**వైవాహిక బాంధవ్య ప్రమాణం :**

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వివాహం, ఆగమ్యగమన నిషేదం అనే అంశాలపై ఈ ప్రమాణం ఆధారపడి ఉంటుంది. దంపతులనేవారు దగ్గర రక్త బంధువులు కానవసరం లేదు. అందువల్ల చాలా సమాజాలు ఎవరు రక్త బంధువులో, ఎవరు వైవాహిక బంధువులో నిర్ణయించే పరిభాషను రూపొందించాయి. అయితే మేనరిక వివాహాలు ఎక్కువగా జరిగే సమాజాలలో ఈ నిబంధన వర్తించదు.

**జ్ఞాతి బాంధవ్య ప్రమాణం :**

ఏకరక్త బంధువర్గంలోని ఒకే తరానికి, ఒకే లింగానికీ చెందినవారిలో ఒక వ్యక్తికి కొందరు దగ్గర బంధువులవుతారు, మరికొందరు దూరపు బంధువులవుతారు అనే వాస్తవం పైన ఈ ప్రమాణం ఆధారపడి ఉంటుంది. ఒక వ్యక్తి యొక్క సోదరులకన్నా, లేక పినతండ్రి, పెద తండ్రి, మేనమామలయొక్క సంతానంకన్నా ఆ వ్యక్తికి తన తలితండ్రులు దగ్గర బంధువులవుతారు. అయితే ఈ ప్రమాణాన్ని చాలా సమాజాలు అంగీకరించవు. అటువంటి సమాజాలలో జ్ఞాతి బంధువులూ, వంశీయ బంధువులూ కలసిపోతారు. ఈ కలసిపోవడాన్ని విలీనం కావడం అని పిలుస్తారు. ఇలా విలీనమై పోయే బంధువులెవరంటే - అన్నదమ్ములూ, అక్కచెల్లెళ్ళూ, పిత్రీయసంతత్, భార్య ఆమె సోదరి కుమారుడూ, మేనల్లుడూ, కుమార్తె, మేన కోడలూ మొదలగువారు.

**ద్విధారణ ప్రమాణం :**

ఈ ప్రమాణం ద్వితీయ బంధువులకూ, దూరపు బంధువులకూ సంబంధించి ఉంటుంది. ఒక వ్యక్తికి పురుషుని ద్వారా కానీ, స్త్రీ ద్వారా కానీ బంధుత్వం ఏర్పడుతుందన్న వాస్తవం పైన ఈ ప్రమాణం ఆధారపడి ఉంది. ఈ భేదాల్ని గుర్తించే సమాజాలలో తల్లి తండ్రినీ, తండ్రి తండ్రినీ సంబోధించడానికి వేర్వేరు పదాల్ని ఉపయోగించాలి. అయితే చాలా సమాజాలలో ఈ ప్రమాణాన్ని ఉపయోగించడం జరగదు. మనం తల్లి తండ్రినీ, తండ్రి తండ్రినీ కూడా "తాత" అని సంబోధిస్తాం.

**ధృవత్వ ప్రమాణం :**

ఒక సాంఘిక సంబంధం ఏర్పడ్డానికి కనీసం ఇద్దరు వ్యక్తులు అవసరమనే వాస్తవంపైన ఈ ప్రమాణం ఆధారపడి ఉంటుంది. ఇద్దరు బంధువులు ఒకరినొకరు సంబోధించుకునేటప్పుడు ఒక్కొక్కరు ఒక్కొక్క బంధుత్వ పదాన్ని ఉపయోగిస్తారు. ఈ ప్రమాణం లేని సమాజాలలో ఆ ఇద్దరు బంధువులూ ఒకే బంధుత్వ పదంతో ఒకరినొకరు సంబోధించుకుంటారు. ఇంగ్లీషులో ఉండే "కజిన్" అనే బంధుత్వ పదం ఈ కోవకు చెందినదే.



B R A O U

**సాపేక్షవయః ప్రమాణం :**

ఒకే తరానికి చెందినవారందరూ సాధారణంగా ఒకే వయస్సును కలిగి ఉండరనే వాస్తవంపైన ఈ ప్రమాణం ఆధారపడి ఉటుంది. ఒక వ్యక్తి రెండవ వ్యక్తి కన్నా చిన్నవాడు కానీ లేక పెద్దవాడు కానీ అయి ఉండడం జరుగుతుంది. ఈప్రమాణం గుర్తించి సమాజాలలోని సహోదరులలో పెద్ద వారికి ఒక పదం, చిన్న వారికి మరొక పదం ఉపయోగించడం జరుగుతుంది. తెలుగులో మనం పెద్ద వాడిని "అన్న" అనీ, చిన్న వాడిని "తమ్ముడు" అనీ పిలుస్తాం.

**వక్తృలింగ ప్రమాణం :**

ఈ ప్రమాణాన్ని కొన్ని సమాజాలలో మాత్రమే అనుసరిస్తూ ఉంటారు. తండ్రిని కుమారుడు ఒక బంధుత్వ పదంతోనూ, కుమార్తె మరొక బంధుత్వ పదంతోనూ సంబోధిస్తారు. ఉదాహరణకు హోయి దా సమాజంలో తండ్రికి రెండు బంధుత్వ పదాలుంటాయి. వాటిలో ఒక పదాన్ని కుమార్తె ఉపయోగిస్తుంది. వేరొక పదాన్ని కుమారుడు ఉపయోగిస్తాడు.

**మృతబాంధవ్య సూచిక ప్రమాణం :**

ఒక వ్యక్తి జీవించి ఉన్నప్పటి పరిస్థితిని ఆధారంగా తీసుకుని ఈ ప్రమాణం పనోస్తు అయితే ఈ ప్రమాణాన్ని చాలా సమాజాలు ఆచరించవు. కాలిఫోర్నియా ప్రాంతంలో ఉండే కొన్ని రెడిండియన్ తెగలలో రెండు బంధుత్వ పదాలుంటాయి. ఒక వ్యక్తి జీవించి ఉండగా ఒక పదంతోనూ, అతడు మరణించిన తరవాత వేరొక పదంతోనూ ఆ వ్యక్తిని సంబోధించడం జరుగుతుంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

బంధుత్వ పరిభాషను విశ్లేషించడానికున్న ప్రమాణాలేమిటి ?

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

BRAOU

## 15.7 బంధుత్వ వ్యవస్థల వర్గీకరణ (Classification of Kinship Systems)

బంధుత్వ పరిభాషకు విశ్లేషించడం యెట్లానో తెలుసున్న తరవాత మనము ఇప్పుడు ప్రపంచంలో బంధుత్వ వ్యవస్థలను యెట్లా వర్గీకరించగలమో తెలుసుకుందాము.

## 15.8 బంధుత్వ పరిభాష – నిర్ధారణాంశాలు

సాధారణంగా ఆరు అంశాలు బంధుత్వ పరిభాషను నిర్ధారణ చేస్తాయి. అవి ఏమిటంటే 1) బహు చారిత్రక ప్రభావాలు 2) భాషా స్వరూపంలో భేదాలు 3) ప్రాథమిక మానసిక ప్రక్రియలు 4) ప్రపంచ వ్యాప్త సామాజిక సూత్రాలు 5) అధిగణన వివాహ ఆచారాలు 6) బంధుత్వ, స్థానిక సమూహం నిర్మాణం.

### 15.8.1 బహు చారిత్రక ప్రభావాలు

క్రోబర్ అనే ప్రఖ్యాత మానవశాస్త్రవేత్త బంధుత్వ పరిభాషను అనేక చారిత్రకాంశాలు ఎలా ప్రభావితం చేశాయో వివరించాడు. అనేక అంతర్గత, బహిర్గత కారణాల వల్ల బంధుత్వ పదాలు మార్పు చెందుతాయని క్రోబర్ అభిప్రాయపడ్డాడు. బంధుత్వ పదాలు వాడుకలోకి ఎలా వచ్చాయో తెలుసుకోవాలంటే వాటిని చారిత్రక దృష్టితో పరిశీలించాలని క్రోబర్ అంటాడు. అంతేకాక అనేక చారిత్రక సంఘటనల వల్ల బంధుత్వ పరిభాష మార్పు చెందుతుందని అతడు పేర్కొన్నాడు.

### 15.8.2 భాషా స్వరూప భేదాలు

ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన మానవ శాస్త్రవేత్తల ప్రకారం భాషా స్వరూపంలో గల భేదాలవల్ల బంధుత్వ పదాలలో తేడాలు ఏర్పడతాయి. గిఫర్డ్ (Gifford) ఉద్దేశం ప్రకారం బంధుత్వ వ్యవస్థలనేవి ప్రాథమికంగా భాషాపరమైనవి, వాటియొక్క సామాజిక స్వభావం ద్వితీయ స్థానాన్ని వహిస్తుంది. కాబట్టి బంధుత్వ పదాలనేవి ఒక భాషా స్వరూపంలో ఉండే భేదాలవల్ల ఏర్పడే పదాలు మాత్రమే. ఆఫ్రికాలో వివరణాత్మక పదాల్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. ఆ ప్రాంతాలలో ఉపయోగించే భాషలన్నింటి యొక్క భాషా స్వరూప లక్షణాలే దీనికి కారణం.

### 15.8.3 ప్రాథమిక మానసిక ప్రక్రియలు

"బంధుత్వ పదాలు మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తాయి" అని క్రోబర్ అంటాడు. ఒక వ్యక్తి ఒక బంధువు ఉంటాడనుకుందాం. ఆ బంధువును ఆ వ్యక్తి "A" అనే సంబోధన పదాన్ని ఉపయోగించి పిలుస్తాడు. "A" యొక్క మరొక ప్రాథమిక బంధువును "B" అని పిలుస్తాడు. ఈ వ్యక్తికి "A" అని సంబోధించే ఇతరబంధువులు కూడా ఉండి ఉండవచ్చు. ఈ "A" యొక్క ప్రాథమిక బంధువును కూడా "B" అనే పిలవవచ్చు. అంటే మొదట చెప్పిన "A", "B" లకు మధ్య ఉన్న సంబంధమే, రెండవసారి చెప్పిన A-B లకు కూడా ఉన్నందువల్ల రెండవ "A" యొక్క ప్రాథమిక బంధువుకూడా ఒక వ్యక్తి చేత "B" అని పిలవబడతాడు కదా ! ఇందులో ఉన్న ప్రధాన సూత్రం మనోవిజ్ఞానపరమైనదే.

### 15.8.4 విశ్వ వ్యాప్త సామాజిక సూత్రాలు

రాడ్‌క్లిఫ్ బ్రౌన్, సాపియర్ అనే మనస్తత్వ శాస్త్రవేత్తల ఉద్దేశ్యప్రకారం కొన్ని సామాజిక సూత్రాలు బంధుత్వ పరిభాషను ప్రభావితం చేస్తాయి. ఉదాహరణకు ద్విధాకరణ ఏకీకృత బంధుత్వ పరిభాష అనే దానిని తీసుకుందాం. ఈ పరి భాషలో ఉద్భవించడానికి కొన్ని సమాజాలలో ఉండే దేవరన్యాయం అనే సామాజిక సూత్రం కారణమవుతుంది.

### 15.8.5 అధిగణన వివాహాచారాలు

వివాహ నియమాలు కూడా బంధుత్వ పరిభాషను ప్రభావితం చేస్తాయి. దేవరన్యాయం, భార్య భగినీ న్యాయం అనే అధిగణన వివాహ పద్ధతులు ద్విధారణకు ఏకీకృత బంధుత్వ పరిభాష ఉద్భవించడానికి దోహదం చేస్తాయని సాపియర్ భావించాడు.

### 15.8.6 బంధుత్వ, స్థానిక సమూహ నిర్మాణం

ముర్డక్ ఉద్దేశం ప్రకారం బహిర్వివాహ బంధువర్గ సమూహాలైన వంశం, గోత్రం, గోత్రకూటమి, ద్వికాశలు, ద్విధాకరణ ఏకీకృత బంధుత్వ పరిభాషతో కూడుకొని ఉంటాయి.

ఈ విధంగా బంధుత్వ పరిభాషను నిర్ధారణ చేయడంలో అనేక అంశాలు కీలకపాత్ర వహిస్తాయి.

BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి

బంధుత్వ పరిభాషను నిర్ధారణ చేసే అంశాలేవి ?

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

## 15.9 సారాంశం

రక్త సంబంధం వల్లకానీ, వివాహం వల్లకానీ ఏర్పడే సంబంధాన్ని బంధుత్వంగా నిర్వచించవచ్చు. ఒకే పూర్వీకుని నుండి లేక ఒకే పూర్వీకుల నుండి ఉద్భవించామని భావించే వంశం వారందరూ సజాతీయ బంధువులనబడతారు. ఈ సజాతీయ బంధువులంతా తమ వంశకర్త పురుషుడని భావించినప్పుడు ఆ బంధుత్వాన్ని పితృ వంశ బంధుత్వం అని, తమ వంశకర్త స్త్రీ అని భావించినపుడు మాతృ వంశ బంధుత్వం అని పిలుస్తారు. వివాహం ద్వారా ఏర్పడే బంధువుల్ని వైవాహిక బంధువులు అని పిలుస్తారు. ఒక బంధువుకు ఉండే సంకేతాన్ని లేక పేరును లేక హోదాను సూచించే దానినే బంధుత్వ పదం అని అంటారు. భాషా నిర్మితిని బట్టి ప్రాథమిక పదం, వ్యుత్పన్న పదం, వివరణాత్మక పదం అని మూడు రకాలుగా బంధుత్వ పదాల్ని వర్గీకరించవచ్చు.

## 15.10 పదకోశం

| | |
|---|---|
| జ్ఞాతిబంధువు (Collateral-Kin) | ఒక బంధువుతో గల సంబంధం వల్ల ఏర్పడిన పరోక్ష బంధువు. |
| అహం (Ego) | బంధుత్వ విశ్లేషణలో బంధుత్వాల్నీ, బంధుత్వ పదాల్నీ గుర్తించడానికి ఏ వ్యక్తి నైతే మనం ఆధారంగా తీసుకుంటామో ఆ వ్యక్తిని అహం అంటారు. |
| వంశ బంధువు (Lineal Kin) | ఒకే వరస క్రమంలో ఉండే బంధువును వంశ బంధువు అని పిలుస్తారు. ఉదాహరణకు తాత – తండ్రి – కొడుకు. |
| ఏకీకరణ (Merging) | వంశ బంధువులకూ, జ్ఞాతి బంధువులకూ ఒకే రకమైన బంధుత్వ పదాల్ని ఉపయోగించే పద్ధతి. |
| సహోదరులు (Siblings) (సహ + ఉదరులు) | సోదరుడు, సోదరిలకు "ఆడా, మగా" భేదాల్ని సూచించకుండా వాడే సాధారణ పదం. |

## 15.11 చదవదగిన పుస్తకములు


Leach E. R. — Social Anthropology

Haddon — History of Anthropology

Nanda — Cultural Anthropology




B R A O U

## 15.12 నమూనా ప్రశ్నలు

I. **ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు వ్రాయుము.**

1. బంధుత్వమంటే ఏమిటో నిర్వచించి దానిని వివరించుము.
2. బంధుత్వ పదాలను విశ్లేషించుటకు ఉపయోగించిన వివిధ సూత్రాలను కొలమానాలను తెలుపుము.
3. బంధుత్వ పదజాలం యొక్క వివిధ నిర్ణయకాంశాలను సూచించుము.

II. **ఈ కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయండి.**

1. ప్రాథమిక, ద్వితీయ, తృతీయ బంధువులను సూచించుము.
2. భాషా నిర్మితిని బట్టి బంధుత్వ పదాలను ఎలా వర్గీకరింతువు ?
3. బంధుత్వ పదాలను వాటి ఉపయోగ విధానాన్ని బట్టి ఎలా వర్గీకరించ గలవు ?
4. లింగనిర్ణయ ప్రమాణాన్ని బంధుత్వ పదాలను సూచించుము.
5. చాలా సమాజాలలో సంబంధించే కొన్ని తరగతుల బంధువుల సమ్మేళనం ఎలా గావించబడుతుందో వివరించుము.
6. ద్రవత్వ ప్రమాణాల్ని వివరించుము.

B R A O U

# భాగం – 16 : బంధుత్వ సమూహాలు, వంశం, గోత్రం, గోత్ర కూటమి, ద్విశాఖ

విషయక్రమం


16.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
16.1 పరిచయము
16.2 బంధుత్వ సమూహాలు - రకాలు
16.2.1 నివాస బంధువర్గాలు
16.2.2 ఏకరక్త బంధువర్గాలు
16.2.3 ఏకరక్త బంధువర్గాలలో రకాలు
16.3 వంశం
16.3.1 నిర్వచనం
16.3.2 రకాలు
16.3.3 వ్యాప్తి
16.3.4 లక్షణాలు
16.4 గోత్రం
16.4.1 నిర్వచనం
16.4.2 రకాలు
16.4.3 వ్యాప్తి
16.4.4 లక్షణాలు
16.5 గోత్ర కూటమి
16.5.1 నిర్వచనం
16.5.2 రకాలు
16.5.3 వ్యాప్తి
16.5.4 లక్షణాలు
16.6 ద్విశాఖ
16.6.1 నిర్వచనం


BRAOU

ఈ భాగం చదివిన తరువాత మీరు

1. వైవాహిక బంధువులు, ఏక రక్త బంధువులు కలిసి నివసిస్తూ, నివాస నియమాలకు అనుగుణంగా నివాస బంధు వర్గంగా ఎలా ఏర్పడతారో వివరించగలరు.

2. వంశానుక్రమ నియమాల ఆధారంగా ఏకరక్త బంధువులు, ఏక రక్త బంధు వర్గాలుగా ఎలా రూపొందుతారో వివరించగలరు

3. వివిధ సమాజాలలో ఉన్న ప్రజలు వంశం, గోత్రం, గోత్ర కూటమి, ద్వైశాఖం ద్వారా వారి జీవితాల్ని బంధుత్వాల్ని ఎలా క్రమబద్ధం చేసుకుంటారో వర్ణించగలరు.

## 16.1 పరిచయం

బంధుత్వం, బంధుత్వ పరిభాషను గురించి ఇంతకు ముందు భాగంలో తెలుసుకున్నాము. అంతేకాక బంధుత్వ నిర్వచనాన్ని, వివిధ రకాల బంధువులెవరో, బంధువర్గ పదాల్ని వర్గీకరించే విధానాలేమిటో, బంధు వర్గ పరిభాషను నిర్ణయించడానికి గల ప్రమాణాల్ని గురించి, బంధు వర్గ పరిభాష ఏర్పడ్డానికి హేతువులైన వివిధ కారకాల్ని గురించి తెలుసుకున్నాము. ఈ భాగంలో బంధుత్వ సమూహాల గురించి తెలుసుకుందాము.

## 16.2 బంధువర్గ రకాలు

బంధువర్గం అంటే ఒక బంధువుల సమూహం అని అర్థం. బంధువర్గాల్ని ప్రధానమైన రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి ఏమిటంటే (1) నివాస బంధు వర్గాలు (2) ఏక రక్త బంధువర్గాలు.

### 16.2.1 నివాస బంధువర్గం

కొందరు బంధువులు కలిసి ఒకేచోట నివసిస్తూ గృహ సంబంధమైన ఒక ప్రత్యేక సమూహంగా ఏర్పడితే దానిని నివాస బంధువర్గం (Residential Kin Group) అని పిలుస్తారు. నివాస బంధువర్గంలోని సభ్యులు సాధారణంగా ఒకే ఇంట్లో ఉంటారు. కొ... లో దగ్గర దగ్గరగా ఉన్న ఇండ్లలో నివసిస్తూ ఉంటారు. ... తినడం, నిద్రించడం, కలిసి పనిచెయ్యడం నివాస బంధువర్గంలోని వారందరూ...

B R A O U

...లు
...3 వ్యాప్తి
16.6.4 లక్షణాలు
16.7 సారాంశం
16.8 పదకోశం
16.9 నమూనా ప్రశ్నలు

## 16.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

వంశం, గోత్రం, గోత్ర కూటమి, ద్విశాఖ అనే బంధుత్వ సమూహాలను పరిచయం చేయడం ఈ భాగం ముఖ్య ఉద్దేశ్యం.



BRAOU

న్ని ప్రాంతాల

ఒకేచోట వంట చేసుకోవడం, ...

... ందరికి ఒకే పొయ్యి ఉంటుంది. ఈ బంధువులలో ఉ...

వయో భేదాలపైన ఆధారపడి ఉంటుంది. నివాస బంధువర్గంలో భార్యా భర్తలూ, ...

నివాస బంధువర్గ సమూహం మూడు రకాలైన విధుల్ని నెరవేరుస్తూ ఉంటుంది. అవి ఏమిటంటే

సంతృప్తిని కలిగించడం (2) ప్రత్యుత్పత్తి (3) పిల్లల పెంపకం, సాంస్కృతిక శిక్షణ. నివాస బంధు ...

"కుటుంబం" అని పిలుస్తారు. ఈ కుటుంబాలు వ్యష్టి కుటుంబాలూ, సమిష్టి కుటుంబాలూ, బహు భార్యత్వ కుటుంబం, బహు భర్తృత్వ కుటుంబాలు మొదలైనవి.

## 16.2.2 ఏకరక్త బంధువర్గాలు :

ఏకరక్త బంధువర్గాల్ని వంశానుక్రమ బంధువర్గాలు (Descent Groups) అని పిలుస్తారు. వంశానుక్రమ సమూహంలోని వారందరూ ఒకే పూర్వీకుని వంశానికి చెందిన వారై ఉంటారు. ఈ పూర్వీకుడు స్త్రీ కానీ, పురుషుడు కానీ అయి ఉండవచ్చు. వారు రక్త సంబంధీకులై ఉంటారు. నివాస బంధువర్గానికీ, ఏక రక్తబంధువర్గానికీ గల భేదాల్ని ఈ కింది పట్టికలో పేర్కొనడం జరిగింది.



BRAOU

| | నివాస బంధువులు | ఏకరక్త బంధువర్గాలు |
|---|---|---|
| 1. | ఒకేచోట కలసి నివసించడం దీని లక్షణం | ఒకే చోట నివసించడం జరగదు |
| 2. | ఇందులో వైవాహిక బంధువులూ, ఏకరక్త బంధువులూ కూడా ఉంటారు. | ఇందులో ఏకరక్త బంధువులు మాత్రమే ఉంటారు. |
| 3. | ఇందులో ఉండే భార్యా భర్తలు వైవాహిక బంధువులు; తల్లి తండ్రులూ వారి సంతానం ఏకరక్త బంధువులు | ఇందులో తల్లితండ్రులూ, సంతానం, సోదరులూ, సోదరీమణులు, ఉంటారు. వీరందరూ ఏకరక్త బంధువులు |
| 4. | నివాస బంధువర్గాల ప్రధాన లక్షణం ఏమిటంటే వీటికి కొన్ని నివాస నియమాలుంటాయి | ఏకరక్త బంధుత్వాల ప్రధాన లక్షణం వంశానుక్రమణ |

**16.2.3 ఏకరక్త బంధువర్గ రకాలు**

ఏకరక్త బంధువర్గాల్ని వంశానుక్రమణ సమూహాలు అని కూడా పిలవవచ్చు. వీటిలో సభ్యత్వాన్ని వంశానుక్రమణ నియమాలు నిర్ణయిస్తాయి. ప్రతివ్యక్తీ ఒక వంశానుక్రమణకు చెంది ఉంటాడు. ఇలా వంశానుక్రమణానికి చెందడాన్ని అనుబంధం (Filiation) అంటారు. ఈ అనుబంధం అటు తల్లి వంశం నుండి కానీ, ఇటుతండ్రి వంశం నుండి కానీ ఏర్పడుతుంది. ఏకరక్త బంధువర్గాలు వివిధ రకాలైన వంశానుక్రమంపై ఆధారపడి ఉంటాయి. వంశానుక్రమాన్ని ఆధారపడి ఏర్పడే సమూహాల్ని నాల్గు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి ఏమిటంటే (1) ఏక వంశానుక్రమ సమూహం (2) తర వంశానుక్రమ సమూహం (3) ద్వంద్వ వంశానుక్రమ సమూహం (4) మిశ్రమ వంశానుక్రమ సమూహం

ఏక వంశానుక్రమ సమూహానికి చెందినవారు తామంతా ఏదో ఒకే వంశకర్త సంతతికి చెందినవారమని భావిస్తారు. ఆ వంశకర్త స్త్రీ అయితే దానిని మాతృ వంశానుక్రమం' అనీ, ఆ వంశకర్త పురుషుడయితే దానిని "పితృ వంశానుక్రమం" అనీ పిలుస్తారు. ఈ వంశ క్రమాలు రెండూ (1) వంశం (2) గోత్రం (3) గోత్ర కూటమి (4) ద్విశాఖ అనే నాల్గ రూపాలలో ఉంటాయి. ఒక వ్యక్తీ, అతని సహోదరులూ (Siblings) అతని తండ్రీ, అతని తండ్రి తండ్రీ, ఇదే పురుష వంశ క్రమంలో ఉన్న దూరపు బంధువులూ పితృ వంశానుక్రమ సమూహం (Patrilineal Descent Group) లో ఉంటారు. ఒక వ్యక్తీ, అతని సహోదరులూ, ఆ వ్యక్తి తల్లి యొక్క సహోదరులూ, అమ్మమ్మ, ఆమె సహోదరులూ, ఇదే స్త్రీ వంశ క్రమంలోని దూరపు బంధువులూ మాతృవంశానుక్రమ సమూహం (Matrilineal Desent Group)లో ఉంటారు. ముర్డక్ పరిశీలించిన 345 సమాజాలలో 238 సమాజాలు (అంటే ఆ శాతంపై బడి) పితృవంశ క్రమాన్నీ, 77 సమాజాలు (22 శాతం పై బడి) మాతృ వంశక్రమాన్నీ అనుసరిస్తున్నాయి. మిగిలిన 30 సమాజాలు (అంటే 1 శాతం పైబడి) మిగలిన వంశక్రమాల్ని అనుసరిస్తాయి.

ఏక వంశానుక్రమ సమూహాల (Ambilineal Descent Groups)లో ఒక్కొక్క తరానికి చెందిన వారందరూ ఒక్కొక్క వంశకర్త నుండి ఉద్భవించామని భావిస్తారు. ఒక తరం వారు తమ వంశకర్త తండ్రి అనీ ఆ తరువాత తరం వారు తమ వంశ కర్త తల్లి అనీ భావిస్తారు. ఇది వేరొక విధంగా కూడా జరుగుతుంది. అది ఏమిటంటే ఒకటి రెండు తరాల వారు తమ వంశకర్త తండ్రి అనీ, ఈ తరాల తరువాత ఉన్న ఒకటి రెండు తరాల వారు తమ వంశకర్త తల్లి అనీ భావిస్తారు. తమ వంశకర్తను నిర్ణయించుకునే స్వేచ్ఛ ప్రతి తరం వారికి ఉంటుంది. సమోయన్ తెగలో తర వంశానుక్రమ పద్ధతి ఉన్నది.

BRAOU

ద్వంద్వ వంశానుక్రమ సమూహాలు (Double Unilineal Descent Groups) అటు తండ్రి యొక్క వంశక్రము నుండి, ఇటు తల్లి వంశక్రమం నుండి కూడా తామూ ఉద్భవించమని భావిస్తారు. ఈ పద్ధతిలో పితృ వంశానుక్రమ నియమాల్నీ, మాతృవంశానుక్రమ నియమాల్నీ కూడా అనుసరించడం జరుగుతుంది. నైజీరియాలోని కొన్ని సమాజాలలోనూ, మన దేశంలో అస్సాంలోని దిమ్‌సా సమాజంలోనూ, నీలగిరి కొండలలోని తోడా సమాజంలోనూ, ఆస్ట్రేలియాలోని కొన్ని సమాజాలలోనూ ఈ ద్వంద్వ వంశానుక్రమ పద్ధతిని అనుసరిస్తూ ఉంటారు. అయితే ఈ సమాజాలు చాలా అరుదుగా ఉంటాయనే చెప్పాలి.

మిశ్ర వంశానుక్రమం సమూహాలు (Mixed Descent) అనేక రకాలుగా ఉంటాయి. కొన్ని సమాజాలలోని పురుష సంతానం (కుమారులు) తమ తండ్రి బంధువర్గానికీ, స్త్రీ సంతానం (కుమార్తెలు) తమ తల్లి బంధువర్గానికీ చెందినవారుగా భావిస్తారు. మరికొన్ని సమాజాలలో కుమారులు తమ తల్లి బంధువర్గానికీ, కుమార్తెలు తమ తండ్రి బంధువర్గానికీ చెందినవారుగా భావిస్తారు. మరి కొన్ని సమాజాలలో సంతానం యొక్క సంఖ్యను బట్టి వంశానుక్రమం నిర్ణయింపబడుతుంది. సంతానం బేసి సంఖ్యలో ఉంటే తమ తల్లి బంధువర్గానికీ, సరిసంఖ్యలో ఉంటే తమ తండ్రి బంధువర్గానికీ చెందుతారు.

ఏక వంశానుక్రమ పద్ధతే ఎక్కువ సమాజాలలో ఉంటుంది. మిగిలిన పద్ధతులు చాలా తక్కువ సమాజాలలో ఉంటాయి.

---

## మీ అవగాహనను పరీక్షించుకోండి

1. వివాహ బంధువర్గ సమూహం విధులేమిటి ?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

2. అనుబంధం అంటే ఏమిటి?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

3. ఏక వంశానుక్రమ సమూహం అంటే ఏమిటి?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

BRAOU

## 16.3 వంశం (Lineage)

### 16.3.1 నిర్వచనం

ఏక వంశానుక్రమాన్ని అవలంబించే ఒక బంధువర్గం వారు తామంతా ఒకే వంశజాని యొక్క సంతతి వారమని భావిస్తే అటువంటి సమూహాన్ని వంశం అని నిర్వచించవచ్చు. అంటే ఏకవంశాను క్రమాన్ని అవలంబించే బంధువుల సమూహం వంశం అవుతుంది. ఇది ఒక ఏకరక్త బంధువర్గ సమూహం (Consanguineous Group) ఇందులోని బంధువులందరూ తాము ఒకే వంశకర్తకూ గల యదార్థ రక్త సంబంధాన్ని చెప్ప కలగడం, దానిని రుజువు చేయకలగడం కూడా జరుగుతుంది.

### 16.3.2 రకాలు

వంశక్రమంలో గల తేడాల్ని బట్టి వంశాన్ని మూడు రకాలుగా వర్గీకరించవచ్చు. ఆ మూడు రకాలూ ఏమిటంటే (1) పితృ వంశం (patri lineage) (2) మాతృ వంశం (Matri lineage) (3) తర వంశం (Ambi lineage). తమ వంశకర్త పురుషుడని భావిస్తే దానిని పితృ వంశమనీ, తమ వంశకర్త స్త్రీ అని భావిస్తే దానిని మాతృ వంశమనీ ఒక్కొక్క తరానికి చెందిన వారు తాము ఒక్కొక్క వంశకర్త సంతతి వారమని భావిస్తే దానిని తర వంశమనీ పిలుస్తారు.

### 16.3.3 వ్యాప్తి

అమెజోనియాలోని ఏటోటో రెడిండియన్లలోనూ, దక్షిణ వెనుజ్యులాలోనూ, బ్రెజిలోనూ ఉండే యనోమామో రెడిండియన్లలోనూ, సైబీరియాలోని గిలియాక్ ల లోనూ, ఆఫ్రికాలోని న్యూయార్క్ లోనూ, భారత దేశం, చైనా మొదలైన దేశాలలోనూ పితృవంశాలు వ్యాపించి ఉన్నాయి.

సిలోన్ లోని వెడ్డా తెగలోనూ, ఉత్తర కెనాడాలోని కర్టిచిన్ తెగలోనూ, మన దేశంలోని కేరళ రాష్ట్రానికి చెందిన నాయరు తెగలలోనూ, మరికొన్ని తెగలలోనూ మాతృవంశ పద్ధతి ఉన్నది.

మైక్రోనీసియాలోని న్యూకురస్ తెగలోనూ, పాలినీసియాలోని సామొయస్ తెగలోనూ, టిబెట్ లోనూ, జపాన్ లోనూ తర వంశ పద్ధతిని అనుసరిస్తారు.

### 16.3.4 లక్షణాలు

1. ప్రతీ వంశానికి సాధారణంగా ఒక పేరు ఉంటుంది. అయితే మన దేశంలో వంశాలకు పేరు ఉండదు.

2. ప్రతీ వంశం అంతర్వివాహక సమూహం. ఒక వంశానికి చెందిన వారందరూ రక్త బంధువులు కాబట్టి ఇతర వంశం వారిని వివాహ మాడతారు. వంశం అనేది అన్ని సమాజాలలోనూ ఈ పద్ధతి ద్వారా వివాహాన్ని క్రమబద్ధం చేస్తూ ఉంటుంది.

3. ప్రతి వంశం సమిష్టి మతాచారాల్ని కలిగి ఉంటుంది. ప్రతీ వంశం అతీత శక్తుల్ని ఆరాధిస్తూ ఉంటుంది. అందువల్ల ప్రతీ వంశానికీ కొందరు దేవతలూ, పురోహితులూ; ప్రత్యేక మతాచారాలూ ఉంటాయి. ప్రతి వంశం వారు చనిపోయిన వంశ పెద్దల్ని ఆరాధించడం ద్వారా వారిని గౌరవిస్తారు.

4. ప్రతి వంశానికి సాధారణంగా సమిష్టి ఆస్తి ఉంటుంది. ఇలా సమిష్టి ఆస్తిని కలిగి ఉండడం, దానిని సంక్రమింపచేసుకోవడం, దానిని సరైన పద్ధతిలో ఉపయోగించుకోవడం అనే విషయాలలో వంశం వ్యవస్థాపగతమైన సంస్థగా పని చేస్తుంది. అయితే కొన్ని సమాజాలలో వంశంలోని కుటుంబాలే ఆస్తిని కలిగి ఉంటాయి. మరికొన్ని సమాజాలలో వంశానికి ఎటువంటి ఆస్తులూ ఉండవు.

BRAOU

5. సమిష్టి కృషి అనేది వంశం యొక్క మరొక లక్షణం. వంశం సమిష్టిగా అనేక పనుల్ని నిర్వర్తిస్తుంది. వేట్టాడం, చేపలు పట్టడం, తోటలు పెంచడం, వంటి విషయాలలోనూ, వివాహ తతంగాలు జరిపించడం, మరణించిన వ్యక్తి గౌరవార్థం చేసే కార్యకలాపాలూ, మతపరమైన ఆచారాలు ఆచరించే సమయాలలో వంశం లోని వారందరూ పరస్పరం సహకరించుకుంటూ సమిష్టిగా కృషి చేస్తారు. అయితే కొన్ని సమాజాలలో ఇటువంటి కార్యకలాపాల్ని వంశంలోని సభ్యులు చేయరు; ఇతర బంధువర్గాల వారు వీటిని నిర్వహిస్తూ ఉంటారు.

6. వంశం ఒక సామాజిక నియంత్రణా యంత్రాంగం. సామాజిక నియంత్రణ (Social Control)ను సమాజంలో నెలకొల్పడానికి వంశం ఒక సాధనంలాగ పనిచేస్తూ ఉంటుంది. ప్రతీ వంశం వంశస్థుల (వంశంలోని సభ్యులలో) ప్రవర్తనను అదుపులో పెడుతుంది. వారి సమాజ ఆచారాల్నీ, సాంప్రదాయాల్నీ, చట్టాల్నీ అతిక్రమించిన వారిని వంశం శిక్షిస్తుంది. సమాజ నియమాల్ని వంశం అమలు పరుస్తూ వంశస్థుల ప్రవర్తనను క్రమబద్ధం చేస్తుంది.

7. వంశస్థులలో అన్యోన్య సహకారం ఎక్కువగా ఉంటుంది. వంశం తమ సభ్యులు ఎదుర్కొనే వివిధ సంఘటనలలోనూ వారికి తోడు నీడగా ఉంటారు. ఒక వంశంలో ఉండే సభ్యులలో ఎవరైనా ఇబ్బందుల పాలైనా, లేక వారి న్యాయ సమ్మతమైన కోర్కెలు తీరకపోయినా వంశంలోని మిగిలిన వారంతా వచ్చి వారిని ఆదుకుంటారు.

8. వంశమొక సైనిక కూటమి. కొన్ని సమాజాలలో వంశం ఒక సైనిక కూటమిగా పనిచేస్తుంది. ఒక గోత్రంలోని కొన్ని వంశాల మధ్య ఏమైనా తగాదాలు ఏర్పడవచ్చు. అటువంటి సందర్భాలలో వంశాలు పోరాటానికి దిగుతాయి. కెన్యాలోని గుస్సీ, మధ్య నైజీరియాలోని టివ్, ఆఫ్రికాలోని న్యూయర్ మొదలైన సమాజాల లోని వంశాలు సైనిక కూటమిగా పనిచేస్తూ ఉంటాయి. అయితే ఇతర గోత్రాలతో పోరాడవలసి వచ్చినపుడు ఒక గోత్రంలోని వంశాలన్నీ ఏకమై ఐక్యపోరాటాన్ని జరుపుతాయి. ఒక వంశంలోని వ్యక్తిని వేరొక వంశంవారు చంపితే మొదటి వంశం వారు రెండవ వంశం వారిపై ప్రతీకారం తీర్చుకునేందుకు పోరాటం చేస్తారు. దీనికి ప్రతీకారంగా రెండవ వంశం వారు తిరిగి మొదటి వంశం వారిపై కొట్లాటకు దిగుతారు. ఇలా ప్రతీకారం తీర్చుకోవడం అనేది కొన్ని సందర్భాలలో తరతరాలుగా వ్యాపిస్తుంది.

వంశం యొక్క లక్షణాల్ని క్లుప్తంగా పరిశీలిద్దాం. ఒక వంశంలో సభ్యత్వం పొందడం, వంశానికి ఒక పేరు ఉండడం, బహిర్వివాహాల ద్వారా వివాహాల్ని క్రమబద్ధం చేయడం, సమిష్టి ఆస్తిని సక్రమంగా వినియోగించుకోవడం, కొన్ని మతపరమైన ఆచారాల ద్వారా సమగ్రతను ప్రదర్శించడం, సమాజ నియమాల్ని అమలు పరచడం, సర్వ సాధారణ శాంతియుత పరిస్థితులలో సభ్యుల యెడల పరస్పర సహకారం, ఆపదలోనూ ఇబ్బందులలోనూ ఉన్న తమ సభ్యుల్ని ఆదుకోవడం, తమ సభ్యుల జీవితాల్నీ, వారి మధ్యన ఉండే సంబంధాల్ని క్రమబద్ధం చేయడం అనేవి వంశం యొక్క ప్రధాన లక్షణాలు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

1. వంశాన్ని నిర్వచించండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................



B R A O U

2. వంశం లక్షణాలను పేర్కొనండి.

.............................................................................................................................................

.............................................................................................................................................

.............................................................................................................................................

.............................................................................................................................................

.............................................................................................................................................

## 16.4 గోత్రం (Clan)

### 16.4.1 నిర్వచనం

తామందరం చాలా పూర్వకాలానికి పూర్వీకుని సంతతి వారమని భావిస్తూ, ఆ పూర్వీకునికి తమకూ గల సంబంధాన్ని జాడతీయలేని ఏక వంశానుక్రమ సమూహాన్ని గోత్రం అని నిర్వచించవచ్చు.

ఈ నిర్వచనం ప్రకారం గోత్రం అనేది ఒక ఏక వంశానుక్రమ సమూహం. ఈ వంశానుక్రమ సమూహానికి అతి ప్రాచీన కాలానికి చెందిన పితృదేవత ఉంటాడు. ఆ పితృ దేవతకు అతని వంశక్రమంలోని వారమని భావించే వారికీ గల సంబంధాన్ని వారు మరచిపోవడం జరుగుతుంది. అందువల్ల ఈ పితృదేవత ఒక పురాణ పురుషునిగా రూపొందడం కూడా జరుగుతుంది.

గోత్రంలో అసంఖ్యాకమైన తరాలకు చెందిన అనేక మంది సభ్యులుగా ఉంటారు. ఈ సభ్యులలో చాలా మంది మధ్య రక్త సంబంధాలు ఉండవు. గోత్రంలో ఉండే సభ్యులు తమకూ, తమ పితృ దేవతకూ గల సంబంధాన్ని జాడతీయలేరు. గోత్రంలోని సభ్యులు తామందరం ఒకే పితృ దేవతకు సంబంధించిన వారమని భావించడం సాంప్రదాయబద్ధమైన విషయం. అంతేకాని తమకూ తాము పితృదేవతగా భావిస్తున్న వారికీ గల సంబంధాన్ని గురించిన వివరణను మాత్రం వారు ఇవ్వలేరు. గోత్రంలోని సభ్యులు తామందరికీ ఒక వంశక్రమం కలదని అంగీకరిస్తాడు. కానీ వారు వారి వంశక్రమాన్ని రుజావు చేయలేరు. గోత్రం అనేది ఒక ఊహాపరమైన వంశక్రమం.

గోత్రంలోని పితృదేవత మనిషే కానవసరం లేదు. ఈ పితృదేవత జంతువు కానీ, చెట్టుకానీ, అజీవ పదార్థం కానీ అయి ఉండవచ్చు. ఈ పితృదేవత సంతానమని గోత్ర సభ్యులు చెప్పుకోవడమే కాదు, అలా చెప్పుకునే హక్కును కూడా కలిగి ఉంటారు.

వంశానికి, గోత్రానికి ఒక ప్రధానమైన భేదం ఉంది. అది ఏమిటంటే వంశానికి రుజావు చేయగల వంశక్రమం ఉంటుంది; గోత్రానికి అంగీకరించే వంశక్రమం ఉంటుంది. వంశం అనేది గోత్రంలో ఒక భాగం. రెండు కానీ అంతకన్నా ఎక్కువగాని వంశాల సమూహం గోత్రం అవుతుంది. అయితే కొన్ని సమాజాలలో వంశాలతో సంబంధం లేకుండానే గోత్రాలు ఏర్పాడతాయి. మరికొన్ని సమాజాలలో గోత్రాలతో సంబంధంలేని వంశాలు ఏర్పడుతూ ఉంటాయి. మరికొన్ని సమాజాలలో వంశాలు విభజింపబడ్డ గోత్రాలుంటాయి.

### 16.4.2 రకాలు

ఏక వంశానుక్రమాన్ని ఆధారం చేసుకుని గోత్రాల్ని రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి ఏమిటంటే (1) పితృవంశ గోత్రాలు (2) మాతృవంశ గోత్రాలు. తమ గోత్రం యొక్క పితృదేవత పురుషుడని భావిస్తే దానిని పితృవంశ గోత్రం అనీ, అట్లుగాక తమ గోత్రం పితృదేవత స్త్రీ అని భావిస్తే అటువంటి గోత్రాన్ని స్త్రీ వంశగోత్రం అని పిలుస్తారు.



BRAOU

16.4.3 వ్యాప్తి

గోత్రాలు ప్రపంచంలో అనేక సమాజాలలో వున్నాయి. సాధారణంగా పితృ వంశీయ గోత్రాల సంఖ్య మాతృ వంశీయ గోత్రాల సంఖ్య కన్నా ఎక్కువగా ఉంటుంది. అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని చిప్పేవా రెడిండియన్లు (Chippewa Red Indians ) సమాజంలోనూ, సూడాన్‌లోని న్యూయెర్ సమాజంలోనూ, దక్షిణాఫ్రికాలోని స్వాజిస్ (Swazis) సమాజంలోనూ, నాగరిక దేశాలైన భారత దేశం, చైనాలలోనూ పితృ వంశం గోత్రాలున్నాయి.

బ్రిటిష్ కొలంబియాలలోని క్వాక్యుటల్ (Kwakiutal) హయిదా (Haida) ట్లిన్‌జిట్ (Tlingit) మొదలైన రెడిండియన్ల సమాజాలలోనూ, అమెరికా సంయుక్తరాష్ట్రాలలోని నవాహో (Navaho), హోపీ (Hopi), జూని (Zuni), చెరోకీ (Cherokee) రెడిండియన్ల సమాజాలలోనూ, ట్రో బ్రియాండ్ ద్వీపవాసులలోనూ, మనదేశంలోని కేరళకు చెందిన నాయరు సమాజంలోనూ, మరి కొన్ని సమాజాలలోనూ మాతృవంశ గోత్రాలున్నాయి.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

1. గోత్రాన్ని నిర్వచించండి ?

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

2. మాతృ వంశ గోత్రాలున్న సమాజాలేవేవి ?

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

16.4.4 లక్షణాలు

I. ప్రతి గోత్రానికి ఒక పేరు ఉంటుంది. ఈ పేరును బట్టి గోత్రాన్ని గుర్తించ కలుగుతాం. ఆవు, గొర్రె, ఎలుగుబంటి, పెద్దపులి, నక్క, గద్ద మొదలైన పేర్లను కొన్ని గోత్రాలు కలిగి ఉంటాయి. చెట్లపేర్లు; పరిసరాలలోని తదితర వస్తువుల పేర్లనూ మరికొన్ని గోత్రాలు కలిగి ఉంటాయి.

II. గోత్రం బహిర్వివాహ సమూహం. గోత్రంలో ఉండేవారందరూ సోదరులూ, సోదరీమణులూ అయి ఉండడంవల్ల వారి మధ్య వివాహాలు జరగవు. ఇతర గోత్రానికి చెందినవారిని వివాహమాడాలి. గోత్ర వ్యవస్థ ఉన్న సమాజాలలో వధువు, వరుడు వేరువేరు గోత్రాలకు చెందినవారై ఉండాలి.

III. ప్రతి గోత్రానికీ సమిష్టి మతాచారాలుంటాయి. ప్రతి గోత్రానికీ ప్రత్యేకంగా ఒక మతం ఉంటుంది. ప్రతి గోత్రానికీ ఆ గోత్ర పితృదేవతలూ, ప్రకృతి అతీతశక్తులూ ఉంటాయి. మతాచారాల్ని అనుసరించడంలో గోత్రసభ్యులు పరస్పరం సహకరించు కుంటారు. వారిమతం కొన్ని పురాణగాథల్ని కల్గి ఉంటుంది. ఈ పురాణగాథలు వారి గోత్రం ఉద్భవించడానికి గల అనేక కారణాల్ని వివరిస్తూ ఉంటాయి. హోపీ రెడిండియన్

సమాజంలో గోత్రానికి సంబంధించిన పవిత్ర వస్తువులూ, దేవాలయాలూ ఉంటాయి. చైనాదేశంలో ప్రతీ గోత్రానికి గోత్రదేవతల్ని ఆరాధించే ప్రార్థనా స్థలాలూ, గోత్రదేవతల స్మృతి చిహ్నాలూ ఉంటాయి. మన దేశంలోని మురియ గోండు సమాజంలో గోత్రానికి కొన్ని ఆధ్యాత్మిక స్థలాలుంటాయి.

గోత్రం సాధారణంగా టోటెమ్ (Totem) ను కలిగి ఉంటుంది. కొన్ని సమాజాలలో గోత్ర పూర్వికుడు ఏదైనా చెట్టుకానీ, జంతువుకానీ అయి ఉండడం జరుగుతుంది. ఇటువంటి పితృదేవతను 'టోటెమ్ పితృదేవత' (Totem Ancestor) అని పిలుస్తారు. అంటే ఆ చెట్టుకానీ, ఆ జంతువుకానీ ఆ సమాజం యొక్క టోటెమ్‌గా భావించబడుతుంది, ఒక గోత్రంవారు తమ టోటెమ్‌ను చంపడం, హాని కల్గించడం, తినడం మొదలైన పనుల్ని చేయరు. ప్రతి గోత్రంవారూ తమ టోటెమ్‌ను నిర్ణీతకాలంలో పూజలు చేయడం ద్వారా దానిని ఆరాధిస్తూ ఉంటారు.

IV. గోత్రాలు సమిష్టి సమూహాలు (Corporate Groups) అని పిలుస్తారు. మధ్యప్రదేశ్‌లోని మురియ గోండు సమాజంలో ఒక్కొక్క గోత్రంవారు పవిత్ర అవశేషాల్ని, దేవాలయాల్ని, పవిత్ర స్థలాల్ని సమిష్టిగా కలిగి ఉంటారు. హయిదా తెగవారిలో ప్రతీ గోత్రానికి వ్యక్తిగతమైన పేర్లూ, శిరస్త్రాణాలూ, పాటలూ సమిష్టి ఆస్తిగా ఉంటాయి. ఫిజ్జీ, ఇఫాలుక్, వాజియా తెగలలో ప్రతి గోత్రానికి కొంత విలువైన భూమి సమిష్టి ఆస్తిగా ఉంటుంది. ఆస్తి పంపకాన్ని క్రమబద్ధం చేయడం, ఆస్తిని తరతరాలకి సంక్రమింప చేయడంతో తగిన అదుపును చేయడం కూడా గోత్రలక్షణాలే.

V. సమిష్టి కృషి అనేది కూడా గోత్రం యొక్క ప్రధాన లక్షణమే. చాలా సందర్భాలలో గోత్ర సభ్యులందరూ కృషి చేస్తారు. వివాహం, మతతరంగాలూ, అంత్యక్రియలూ, పితృదేవతల గౌరవార్థం జరిపే తదితర కార్యకలాపాలలో గోత్ర సభ్యులందరూ ఒకేచోటచేరి కృషి చేయడం ద్వారా వారందరూ సంఘటితపడతారు. ఆర్థిక కార్యకలాపాలు జరపడం, తమ గోత్ర సభ్యులలో ఇబ్బందులకు లోనైనవారికి ఆర్థిక సహాయాన్ని అందించడం, అనారోగ్యానికి గురైనవారికి తగిన సహాయాన్ని అందించడం, విందులూ, వినోదాలూ ఏర్పాటుచేయడం మొదలైన కార్యక్రమాలలో పాల్గొనే సందర్భాలలో గోత్ర సభ్యులు పరస్పరం సంపూర్ణంగా సహరించుకుంటారు. వారి గోత్రం ఉద్భవించడానికి సంబంధించిన అనేక పురాణగాధల్ని చెప్పడంద్వారా ప్రతీ గోత్రం వారూ తాము ఇతర సమూహాలకు భిన్నమైన ఒక విశిష్ట సమూహానికి చెందినవారుగా భావిస్తూ ఉంటారు.

VI. గోత్రం ఒక అధికార మండలం. కొన్ని సమాజాలలోని గోత్రాలు కార్యనిర్వాహక వర్గాల్ని, స్వంత చట్టాల్ని కలిగి ఉంటాయి. ఆ చట్టాల్ని అతిక్రమించే వారిని దండించే అధికారాన్ని కూడా ఈ గోత్రాలు కలిగి ఉంటాయి. ట్రోబ్రియాండ్ ద్వీపవాసులలోనూ, అషంతి అనే తెగలోనూ ఉండే వివిధ గోత్రాలు వివిధ శ్రేణులు (Ranks) గా ఏర్పడతాయి. వీటిలో ఉన్నత శ్రేణిలో ఉన్నది గోత్రం చేస్తూ ఉంటాడు. ఈ రాచరికం వంశపార్యం పర్యగా సంక్రమిస్తుంది. అజ్‌టెక్ అనే సమాజంలో వివిధ గోత్రాలకూ గోత్ర పెద్దలుంటారు. ఈ గోత్ర పెద్దలందరూ కలిసి ఒక అధికార పరిషత్తుగా ఏర్పడతారు. రాజకీయ పరమైన నిర్ణయాల్ని చేయడం, యుద్ధాలు చేయడం, శాంతి భద్రతల్ని నెలకొల్పడం, వివిధ గోత్రాలమధ్య ఏర్పడే తగాదాల్ని పరిష్కరించడం అనే విధుల్ని ఈ పరిషత్తు నిర్వర్తిస్తూ ఉంటుంది.

VII. అన్యోన్య సహకారం, అతిథి మర్యాదలు కూడా గోత్రలక్షణాలే. అషంతి, ఇఫాలుక్ అనే సమాజాలలో బయటి నుంచి ఎవరైనా కొత్తవారు వచ్చి తన గోత్ర సభ్యుల్ని కలుసుకుంటే ఆ గోత్ర సభ్యులు వీరికి చక్కటి అతిథి మర్యాదల్ని చేస్తారు. చైనాలోని ప్రతి గోత్రంవారు తమ గోత్ర సభ్యులలో ఎవరైనా పేదవారుంటే వారిని ఆదుకుంటారు. అంతే కాకుండా చదువుకోడానికి వారికి తగిన ఆర్థిక సహాయాన్ని అందిస్తారు.

VIII. గోత్రం శాసనపరమైన విధుల్ని నెరవేరుస్తుంది. చట్టవిరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే దానికి గోత్రం పూర్తి బాధ్యత వహిస్తుంది. తన సభ్యులు సక్రమంగా ప్రవర్తించేటట్లు చేయడంలో గోత్రానికి బాధ్యత ఉంది.



B R A O U

XI. గోత్రం ఒక సైనిక సమూహం. గోత్ర సభ్యులందరూ సోదరులూ, సోదరీమణులూ కావడంవల్ల అన్ని రకాలైన కష్టాలలోనూ ఒకరికొకరు సహకరించుకుంటారు. వారందరిలోనూ ఒకే రక్తం ప్రవహిస్తోందని భావించడం వల్ల ఒకరినొకరు ఆదుకుంటూ ఉంటారు. ఒక గోత్రంలోని వ్యక్తిని వేరొక గోత్రంవారు చంపివేస్తే, గోత్ర సభ్యులందరూ కలసికట్టుగా ఎదుటి గోత్రంవారిపై పోరాటానికి దిగుతారు. ప్రతీకారం తీరేవరకూ రక్తపాతాన్ని చిందించే యుద్ధాలు గోత్రాలమధ్య జరుగుతూనే ఉంటాయి.

ఈ విధమైన వివిధ రకాలైన లక్షణాల్ని కల్గి ఉండడం ద్వారా గోత్ర సభ్యులు వారి జీవితాన్ని క్రమబద్ధం చేసుకోవడం, తమలోతాము సత్సంబంధాలు నెలకొల్పుకోవడం జరుగుతుంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

గోత్రం ముఖ్య లక్షణాలేమిటి ?

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

## 16.5 గోత్రకూటమి (Phratry)

### 16.5.1 నిర్వచనం

రెండుకానీ, అంతకన్నా ఎక్కువగానీ గోత్రాల్ని కలిగిఉన్న ఏక వంశాను క్రమ సమూహాన్ని గోత్రకూటమి అని నిర్వచించవచ్చు. ఒక్కొక్క గోత్రంవారూ తమ గోత్రకూటమిలో ఉండే ఇతర గోత్రాలవారితో సన్నిహిత సంబంధాల్ని కలిగి ఉంటారు.

### 16.5.2 వ్యాప్తి

గోత్రకూటాలు కొన్ని సమాజాలలో మాత్రమే ఉంటాయి. హోపీ, నవాహో రెడిండియన్ల సమాజాలలోనూ, మురియ గోండులలోనూ, అస్సాములోని రబ్బాలోనూ, నాగాలాండులోని అవోనాగాలలోనూ, ఆంధ్రప్రదేశ్‌లోని రాజగోండులలోనూ గోత్రకూటాలు వ్యాపించి ఉన్నాయి.

### 16.5.3 రకాలు

(1) పితృవంశీయ గోత్రకూటమి (Patri-Phratries) (2) మాతృవంశీయ గోత్రకూటమి (Matri-Phratries) అనే రెండు రకాలైన గోత్ర కూటాలున్నాయి. మురియగోండ్, రాజగో, అవోనాగా, రెబ్బా సమాజాలలో పితృవంశీయ గోత్రకూటాలుండగా, హోపీ, లవాహో రెడిండియన్ సమాజాలలో మాతృ వంశీయ గోత్ర కూటాలున్నాయి.

పితృవంశీయ సమాజాలైన రెబ్బాలో రెండూ, మురియ గోండులలో ఐదూ రాజగోండులలో నాలుగూ గోత్రకూటాలున్నాయి. మాతృ వంశీయ సమాజాలైన హోపి రెడిండియన్లలో ఆరు గోత్ర కూటాలున్నాయి.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

1.గోత్రకూటమి అంటే ఏమిటి ?

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

2. గోత్రకూటాలున్న సమాజాలేవి ?

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

### 16.5.4 లక్షణాలు

I. కొన్ని గోత్రకూటాలకు పేర్లు ఉంటాయి; మరికొన్ని గోత్రకూటాలకు పేర్లుండవు. హోపి గోత్ర కూటాలకు పేర్లుండవు; క్రోరెడండియన్‌ల గోత్రకూటాలకు పేర్లుంటాయి. మన రాష్ట్రంలోని రాజగోండులలో ఉండే నాల్గు గోత్రకూటాలనూ ఏరావెన్‌సగా సర్వేన్‌సగా, సేలెన్‌సగా, నల్వేన్‌సగా అనే పేర్లతో పిలుస్తారు.

II. కొన్ని సమాజాలలోని గోత్రకూడలలో బహిర్వివాహాన్ని పాటిస్తారు, మరికొన్ని సమాజాలలోని గోత్రకూటాలలో బహిర్వివాహ పద్ధతిని పాటించరు. మురియ గోండులలోని గోత్రకూటాలలో బహిర్వివాహాన్ని పాటిస్తారు. క్రోరెడిండియన్లలో ఉన్న ఆరు గోత్రకూటాలలో నాల్గు గోత్రకూటాలు బహిర్వివాహ పద్ధతిని పాటించవు. హోపి రెడిండియన్ సమాజంలో గోత్రకూటమిలో ఉండే వివిధ గోత్రాల వారి మధ్యన వివాహాలు జరగవు.

III. గోత్రకూటమికి ఒకే రకమైన మతాచారాలు ఉండవచ్చు. హోపి సమాజంలోని గోత్రకూటాలలో ఒక్కొక్క గోత్రకూటమి సమిష్టి మతాచారాల్ని కలిగి ఉంటుంది.

IV. కొన్ని సమాజాలలో గోత్రకూటమి ప్రముఖమైన రాజకీయ వ్యవస్థగా పనిచేస్తుంది. అజటెక్స్ సమాజంలోని సామ్రాజ్య నిర్మితిలో గోత్రకూటమి ప్రముఖ పాత్రను నిర్వహిస్తుంది.

V. కొన్ని సమాజాలలోని గోత్రకూటమికి టోటెమ్ ఉంటుంది. టోటెమ్ ఉన్న గోత్రకూటమి సభ్యులు టోటెమ్‌ను తినడంకానీ, చంపడంకానీ చెయ్యరు. ఉదాహరణకు పెద్దపులి గోత్రకూటమివారు పెద్దపులినీ సర్ప గోత్రకూటమివారు త్రాచుపామునూ చంపడం జరగదు. వారు వారి టోటెమ్‌ను ఆరాధిస్తారు.

VI. గోత్రకూటమి ఒక సంఘటిత సమూహం. గోత్రకూటమిలో ఉండే వివిధ గోత్రాలకు చెందినవారు తమతమ గోత్రాల్ని ఒక విశిష్ట సమూహంగా పరిగణిస్తారు.



BRAOU

## 16.6 ద్విశాఖ (Moiety)

### 16.6.1 నిర్వచనం

ద్వివిధ (రెండు) శాఖలు కలిగిన సమాజంలోని ఒక బంధువర్గ శాఖను ద్విశాఖ అని నిర్వచించవచ్చు. ఒక సమాజం రెండు సమూహాలుగా విభజింపబడి నప్పుడు ఆ సమాజంలోని ప్రతి వ్యక్తి ఈ రెండు సమూహాలలో ఏదో ఒక దానిలో తప్పక సభ్యుడై ఉంటాడు. ఈ విధానం వల్ల సమాజం రెండు భాగాలుగా అంటే ద్విశాఖలుగా ఏర్పడుతుంది.

### 16.6.2 వ్యాప్తి

గోత్ర కూటాలకన్నా ద్విశాఖల సంఖ్య ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువగా ఉంటుంది. ఆస్ట్రేలియాలోని ముర్నిగిన్, బ్రిటిష్ కొలంబియాలోని ట్లిన్‌గిట్ రెడిండియన్, అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని విన్నెబాగో రెడిండియన్ మొదలగు సమాజాలలోనూ, మన దేశంలోని అవోనాగా, రెమానాగా, అంగామీనాగా, గోండ్లు, అదిలాబాద్ జిల్లాలోని అన్‌ధ్ నీలగిరి కొండలలోని తోడాల మొదలగు సమాజాలలోద్విశాఖలు వ్యాపించి ఉన్నాయి.

### 16.6.3 రకాలు

ద్విశాఖను కూడా (1) పితృవంశీయ ద్విశాఖ (2) మాతృవంశీయ ద్విశాఖ అనే రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అన్‌ధ్, గోండు, నాగా మొదలగు సమాజాలలో పితృవంశీయ ద్విశాఖ, ముర్నిగిన్, రెడిండియన్ సమాజాలలో ఉండే ద్విశాఖ మాతృ వంశీయ ద్విశాఖ.

### 16.6.4 లక్షణాలు

I. ద్విశాఖకు పేరు ఉండవచ్చు, లేక ఉండకపోవచ్చు. అంటే కొన్ని ద్విశాఖ లకు పేర్లుంటాయి, మరికొన్ని ద్విశాఖలకు పేర్లుండవు. తోడా సమాజంలో ఉన్న రెండు ద్విశాఖలలో ఒక దానికి తార్తరల్ అనీ, రెండవ ద్విశాఖకు తైవాలియాళ్ అనీ పేర్లున్నాయి. బోండాస్ తెగలోని ద్విశాఖలలో ఒక దానిని ఒన్తల్ (త్రాచుపాము) అనీ రెండవ దానిని కిల్లో (పెద్దపులి) అనీ పిలుస్తారు. ఈ విధంగా కొన్ని సమాజాలలోని ద్విశాఖలకు పేర్లుంటాయి. అయితే ఆస్ట్రేలియాలో ఉండే సమాజాలలోని ద్విశాఖలకు ఎటువంటి పేర్లూ ఉండవు.

II. ద్విశాఖలు సర్వసాధారణంగా బహిర్వివాహ పద్ధతిని అనుసరిస్తాయి. అయితే అంతర్వివాహ పద్ధతిని అనుసరించే ద్విశాఖలు అరుదుగా ఉంటాయి. ట్లిన్‌గిట్ ముర్నిగిన్ మొదలైన సమాజాలలో బహిర్వివాహ పద్ధతిని అనుసరిస్తారు. అయితే సేనేకా అనే రెడిండియన్ సమాజంలో కొంత కాలానికి పూర్వం బహిర్వివాహ పద్ధతినే అనుసరించేవారు. అయితే ఇటీవల కాలంలో ఆ సమాజంలో వివాహ పద్ధతులపై అదుపు కోల్పోవడం జరిగింది. దానివల్ల ఇక్కడ ద్విశాఖలలోనే అంతర్వివాహాలు జరుగుతున్నాయి. తోడా సమాజంలోని ద్విశాఖలలో మొదటినుంచీ అంతర్వివాహ పద్ధతినే అనుసరించడం జరుగుతోంది.

III. ద్విశాఖలకు టోటెమ్ ఉండవచ్చు, లేక టోటెమ్ లేకపోవనూవచ్చు. ఒరిస్సాలో ఉన్న బోండా తెగవారు త్రాచుపామును చంపరు. ఎందుకంటే వారు దానిని తమ సోదరుడుగా భావిస్తారు. కిల్లో సమాజానికి పెద్దపులి టోటెమ్ కావడం వల్ల ఆ సమాజ సభ్యులు పెద్దపులిని చంపరు. అంటే బోండా సమాజంవారు తమ వంశకర్త త్రాచుపాము అనీ, కిల్లో సమాజంవారు తమ వంశకర్త పెద్దపులి అనీ భావిస్తారు.

IV. ద్విశాఖ అనేది ద్వివిధ వ్యవస్థాపన ( dual organization) ను కలిగి ఉంటుంది. అంటే ద్విశాఖలు ఉన్న ఏ సమాజంలోనైనా వాటి సంఖ్య రెండు మాత్రమే. ద్విశాఖ ఉన్న సమాజాలలో బంధుత్వ సంబంధాల్ని



BRAOU

సులభంగా అర్థం చేసుకోవచ్చు. ఉదాహరణకు ఒక సమాజంలో బహిర్వివాహాన్ని పాటించే మాతృ క్రమానుగత ద్విశాఖలున్నాయనుకుందాం. ఆ రెండు ద్విశాఖలలో ఒక దాని పేరు తోడేలు (Wolf) రెండవ దాని పేరు గ్రద్ద (Eagle ) అనుకుందాం. తోడేలు ద్విశాఖలోని ఒక వ్యక్తి యొక్క సహోదరులందరూ తోడేలు టోటెమ్‌కు చెందినవారే. ఎందుకంటే వారు మాతృవంశీయ ద్విశాఖకు చెంది ఉన్నారు. అయితే ఆ సమాజంలో బహిర్వివాహ ఆచారం ఉంది, అంటే ఒక ద్విశాఖవారు అదే ద్విశాఖకు చెందినవారిని వివాహమాడ కూడదు. అంటే రెండవ ద్విశాఖకు చెందినవారిని వివాహం చేసుకుంటారు. తల్లి తోడేలు శాఖకు చెందినప్పుడు తండ్రి గద్ద ద్విశాఖకు చెందినవాడని దీనిని బట్టి మనకు తెలుస్తుంది. అందువల్ల ఒక వ్యక్తి యొక్క తండ్రి, తండ్రియొక్క సహోదరులూ గ్రద్ద ద్విశాఖకు చెందినవారై ఉంటారు. ఈ విధంగా ద్విశాఖలు ఉన్న సమాజాలలో బంధుత్వాన్ని సులభంగా అర్థం చేసుకొవచ్చు.

ద్వివిధ వ్యవస్థాపన ఉన్న సమాజాలలో ఒక ద్విశాఖ మరొక ద్విశాఖతో సన్నిహిత సంబంధాన్ని కల్గి ఉంటుంది. ఈ సంబంధాలు ఒక ద్విశాఖకు మరొక ద్విశాఖ అందించు సేవలరూపంలో ఉంటుంది. దీనికి ఉదాహరణగా ట్లిన్‌గిట్ రెడిండియన్ సమాజాన్ని తీసుకుందాం. ఈ సమాజంలో రవన్, ఊల్ఫ్ అనే రెండు పేర్లు కలిగిన ద్విశాఖలుంటాయి. అయితే సేవల విషయాని కొచ్చేసరికి ఏవ్యక్తీ తన ద్విశాఖలోని వారి సహాయాన్ని తీసుకోరు. రెండవ ద్విశాఖలో ఉన్న వారి సహాయాన్ని తీసుకుంటారు. రవన్ ద్విశాఖవారు ఇల్లు కట్టుకున్నా, లేక తదితరములైన పనులలో కావసిన సహాయాన్ని ఊల్ఫ్ శాఖవారి నుండి తీసుకుంటారు. అదే విధంగా ఊల్ఫ్ ద్విశాఖవారు రవన్ ద్విశాఖవారి నుండి సహాయాన్ని తీసుకుంటారు.

ద్వివిధ వ్యవస్థాపన ఉన్న సమాజాలలోని రెండు ద్విశాఖలవారు పరస్పర విరుద్ధమైన సంకేతాన్ని కలిగి ఉంటారు. అంటే ఒక ద్విశాఖ యొక్క సంకేతాలు రెండవ ద్విశాఖ యొక్క సంకేతాలకు పూర్తి వ్యతిరేకంగా ఉంటాయి. విన్నెబాగో రెడిండియన్ సమాజంలో ఒక ద్విశాఖ భూమికిపైన ఉన్నట్లూ మరొక ద్విశాఖ భూమిమీద-ఉన్నట్లూ సంకేతాల్ని కలిగి ఉంటాయి. ఈ ద్విశాఖలు గ్రామంలో ఒకటి కుడివైపునా; రెండవది ఎడంవైపునా నివసిస్తాయి. బొరొరో సమాజంలో ఒక ద్విశాఖ శక్తివంతమైనదిగానూ, మరొక ద్విశాఖ బలహీనమైనదిగానూ భావించడం జరుగుతుంది. అపినయే సమాజంలో ఉండే ఒక ద్విశాఖ సంకేతం సూర్యుడుకాగా మరొక ద్విశాఖ సంకేతం చంద్రుడు. సూర్యుడు సంకేతం ఉన్న ద్విశాఖ ఎరుపు రంగునూ, చంద్రుడు సంకేతంగా ఉన్న ద్విశాఖ నలుపు రంగునూ సంకేతాలుగా వాడతారు.

BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి

1. 'ద్విశాఖ' ను నిర్వచించండి.

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

2. ద్విశాఖ లక్షణాలేమిటి ?

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

## 16.7 సారాంశం

బంధువర్గం అంటే బంధువుల సమూహం అని అర్థం. బంధువు వర్గ సమూహాలు రెండు రకాలు. నివాస బంధువర్గాలు, ఏకరక్త బంధువర్గాలు. కొందరు బంధువులు కలిసి ఒకేచోట నివసిస్తూ గృహసంబంధమైన ఒక ప్రత్యేకమైన ఒక ప్రత్యేక సమూహంగా ఏర్పడితే దానిని నివాస బంధువర్గం అంటారు. ఏకరక్త బంధువర్గాల్ని వంశానుక్రమ బంధువర్గాలు అని పిలుస్తారు. వంశానుక్రమ సమూహంలోని వారందరూ ఒకే పూర్వీకుని వంశానికి చెందినవారై ఉంటారు. వంశానుక్రమాన్ని ఆధారపడి ఏర్పడే సమూహాన్ని నాల్గురకాలుగా వర్గీకరించవచ్చు. ఏక వంశానుక్రమ సమూహం, తర వంశానుక్రమ సమూహం, ద్వంద్వ వంశానుక్రమ సమూహం, మిశ్రమ వంశానుక్రమ సమూహం.

## 16.8 పదకోశం

| | |
|---|---|
| సమిష్టి సమూహం (Corporate Group) | ఒక సమూహ సభ్యులందరికీ కొంత భూమిపైనా తరతర ఆస్తి పాస్తులపైనా సమిష్టి హక్కు ఉంటే ఆ సమూహాన్ని సమిష్టి సమూహం అంటారు. |
| రుజువు చేయగల వంశక్రమం (Demonstrated Descent) | ఇది తమ వంశకర్తకూ ఆ వంశ క్రమం లోని వారికి గల అసలైన సంబంధాన్ని జాడతీయగల వంశానుక్రమం. వంశకర్తకూ తమకూ గల సంబంధాన్ని ఆ వంశస్థులు రుజువు చేయగలుగుతారు. ఇలా స్పష్టంగా సంబంధాన్ని వివరించ కలిగినప్పుడు కొందరు రాతపూర్వకమైన వంశ చరిత్ర (వంశ వృక్షం) ను కూడా కలిగి ఉంటారు. |
| వంశానుక్రమం (Descent) | వంశ పూర్వీకులూ, వారి సంతతి వారూ ఉండే సమూహంలో ఒక వ్యక్తి తాను సభ్యత్వాన్ని పొందే హక్కును కలిగి ఉండడం. |
| అంగీకార వంశానుక్రమం (Stipulated Descent) | ఈ వంశక్రమంలోని వారు తామందరం ఒకే పూర్వీకుని సంతతివారమని భావిస్తారు. ఇది యదార్థానికి వారందరూ అంగీకరించే వంశానుక్రమమే. అయితే తాము పూర్వీకునిగా భావించే వారికీ తమకూగల సంబంధాన్ని జాడతీయలేరు. దానికి ఎటువంటి రుజువునూ చూపలేరు. |

B R A O U

## 16.9 నమూనా ప్రశ్నలు

I. ఈ క్రింది వాటికి 30 పంక్తులలో సమాధానం రాయండి.

1. వంశ క్రమాన్ననుసరించి ఏకరక్త బంధువర్గాల్ని వర్గీకరించండి.
2. వంశం అనగానేమో తెల్పి, వంశంలోని రకాల్ని వంశలక్షణాల్నీ పేర్కొనండి.
3. గోత్రం అంటే ఏమిటి ? వివిధ రకాలైన గోత్రాల్నీ, గోత్ర లక్షణాల్ని వివరించండి.

4. గోత్రకూటమి అంటే ఏమిటి ? గోత్రకూటమి లక్షణాల్ని పేర్కొనండి.
5. ద్విశాఖ అంటే ఏమిటి ? ద్వివిధ వ్యవస్థాపనలో ద్విశాఖ నిర్వహించే పాత్రను పేర్కొనండి.

II. ఈ క్రింది వాటికి 15 పంక్తులలో సమాధానం రాయండి.

1. నివాస సమూహాల ప్రధాన లక్షణాలేమిటి .
2. మిశ్ర వంశక్రమంలోని వివిధ రకాల్ని పరీక్షించండి.
3. వంశానికీ గోత్రానికీ గల భేదాల్ని వివరించండి

BRAOU

## 17.2 ఆర్థిక వ్యవస్థాపన

### 17.2.1 నిర్వచనం

వస్తువుల ఉత్పత్తి, కేటాయింపు మరియు పంపిణీ, ఉపయోగించడం, వినియోగం మొదలైన వాటికి సంబంధించిన మానవ ప్రవర్తనను ఆర్థిక వ్యవస్థాపన అని నిర్వచించవచ్చు.

### 17.2.2 వివరణ

మానవులు ఎక్కడ నివసిస్తున్నా వారికి పోషణ అనేది చాలా ముఖ్యమైన అవసరం. ఎందుకంటే పోషణ లేకపోతే మానవజాతి నశించిపోతుంది. దీనితోపాటు వారు తమ పరిసరాల నుండి ఎన్నో ప్రమాదాల్ని ఎదుర్కొనవలసి వస్తుంది. అందువల్ల ఈ ప్రమాదాల నుండి వారు రక్షణ పొందవలసిన అవసరం ఎంతో ఉంది. మానవులకు ముందుగా తిండి, బట్ట, వసతీ మొదలైన మానవులు జీవించడానికి కావలసిన అతి ముఖ్యమైన అవసరాలు. కాబట్టి వీటిని ప్రాథమికావసరాలు అని పిలుస్తారు. ఈ అవసరాల్ని తీర్చుకోడానికి మానవుడు ప్రకృతిపై ఆధారపడాలి. ఆకల్ని తీర్చుకోడానికి ఆహారం, వెచ్చదనం కోసం బట్టలూ, తగిన రక్షణ కోసం వసతీ అనేవి మానవులకు ఎంతైనా అవసరం. ప్రకృతిలోని కొన్ని అంశాల్ని అదుపులోకి తీసుకోవడం ద్వారా మానవులు వీటిని పొందగలుగుతారు.

ఈ ప్రాథమికావసరాల్ని తీర్చుకోవడంతోపాటు కొన్ని సామాజికపరమైన అవసరాల్ని కూడా తీర్చుకోవాలి. పుట్టుక, వివాహం, చావు మొదలైన జీవిత సంస్కారాలు (Rites of Passage), మతపరమైన తతంగాలు మొదలైన సముదాయ కార్యకలాపాల్ని కూడా నెరవేర్చాలి. ఇటువంటి సామాజికావసరాల్ని నెరవేర్చుకోకుండా మానవుడు వ్యక్తిగతమైనటువంటి, సామూహిక పరమైనటువంటి కార్యకలాపాల్ని నెరవేర్చజాలడు.

ఈ ప్రాథమిక జీవితావసరాలూ, సామాజికావసరాలూ సమర్థవంతంగా నెరవేరాలంటే మానవులు దానికి తగిన విధంగా ప్రయత్నాలు చేయడం, పనినీ, సంబంధాల్నీ క్రమబద్ధం చేసుకోవలసిన అవసరం ఏర్పడుతుంది. ఆహారాన్ని సంపాదించుకోవడం, తమ రక్షణకు ఇతర సౌకర్యాలనూ కలుగజేసుకోవడం, వివిధ రకాలైన లక్ష్యాల్ని సాధించడం కోసం అనేక రకాలైన వస్తుసామాగ్రిని సమకూర్చుకోవాలి. వీటికోసం మానవులు తగిన ప్రయత్నాల్ని చేయడం, వారు చేసే పనిని క్రమబద్ధం చేసుకోవడం జరుగుతుంది. దీని ఫలితంగా మానవులు ప్రకృతిలో పరస్పర చర్యకు సంసిద్ధమవుతారు. ప్రకృతితో జరిపే ఈ పరస్పర చర్య సమాజంచే రూపొందించబడ్డ కొన్ని నియమ నిబంధనలతో కూడుకుని ఉంటుంది. మానవులు ఈ నియమ నిబంధనలకు కట్టుబడి ఉండి ప్రకృతి నుండి ఆహారం, బట్టలూ, ఆశ్రయం మొదలగు వాటిని కలుగజేసుకుంటారు. ఆయా ప్రాంతాలలో నివసిస్తున్న మానవులు కొన్ని కఠినమైన నిబంధనలకు లోబడి ఒక ప్రత్యేక సమూహ పరిధిలోనే వస్తువుల్ని ఉత్పత్తి చేయడం జరుగుతుంది. ఇలా వస్తువుల్ని ఉత్పత్తి చేయడమనేది కొన్ని రీతులపైనా, విధులపైనా, హక్కులపైనా ఆధారపడి ఉంటుంది. ఈ ఉత్పత్తి అనేది కొంతవరకూ జటిలంగా ఉండే సమిష్టి కార్యకలాపాలు ఉత్పత్తికి సాధనాలుగా ఉంటాయి. ఆదిమ సమాజాలలోని ఉత్పత్తి చేసిన వస్తువుల్ని సహకారం, తదితర ఏర్పాట్ల ద్వారా ఆ సమాజ సభ్యులకు సరఫరా చేయడం జరుగుతుంది. ఆదిమ సమాజాంలో తవ్వకపు కర్రా, వేటసామాగ్రి, చేపలుపట్టే పరికరాలూ, వ్యవసాయ సామాగ్రీ మొదలగు వాటి ద్వారా వస్తువుల ఉత్పత్తి జరుగుతుంది. కొన్ని చోట్ల చిన్న చిన్న యంత్రాల్ని కూడా ఉపయోగిస్తున్నారు. వీటితోపాటు ఆదిమ తెగల ప్రజలలో పరస్పర అవగాహన, సామూహిక కార్యకలాపాల్ని క్రమబద్ధం చేసుకోవడం అనేవి కూడా ప్రధానమైన అంశాలే. ఇటువంటి అన్ని రకాలైన ఆర్థిక కార్యకలాపాల కలయికనే ఆర్థిక వ్యవస్థాపన అని పిలుస్తారు.

(1) సమాజ అవసరాల యొక్క లేక డిమాండ్ల (Demands) యొక్క జాబితా (2) అందుబాటులో ఉన్న వస్తువుల్నీ, సేవల్ని పంపిణీ చేయడం (3) ఆ సమాజ సంస్కృతీ అనే ఈ మూడు ప్రధాన అంశాలపైనా

BRAOU

ఆర్థిక వ్యవస్థ అనేది ఆధారపడి ఉంటుంది. వస్తువుల ఉత్పత్తి, పంపిణీ, వినియోగంలకు సంబంధించిన ప్రణాళికాబద్ధమైన మానవుల కార్యకలాపాలే ఆర్థిక వ్యవస్థ అనబడుతుంది. ప్రతి సమాజం యొక్క వ్యక్తిపరమూ, సాముదాయిక పరమైన జీవనానికి అవసరమైన భౌతిక సాధనాల్ని కలుగజేసే ఏర్పాటునే ఆర్థిక వ్యవస్థ అని చెప్పవచ్చు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

1. ఆర్థిక వ్యవస్థాపనను నిర్వచించండి.

........................................................................................................................................................

........................................................................................................................................................

........................................................................................................................................................

........................................................................................................................................................

........................................................................................................................................................

2. ఆర్థిక వ్యవస్థ ఆధారపడే అంశాలేమిటి?

........................................................................................................................................................

........................................................................................................................................................

........................................................................................................................................................

........................................................................................................................................................

........................................................................................................................................................

### 17.2.3 బేసిక్ ఆంత్రోపాలాజికల్ అప్రోచులు : (Basic Anthropological Approaches)

వివిధ రకాల సమాజాల ఆర్థిక వ్యవస్థలను చదవడానికి మానవ సమాజ శాస్త్రజ్ఞులు రెండు పద్ధతులను వాడతారు – సబ్‌స్టాన్‌టివిజము (substantivism), ఫార్మలిజము (formalism). సబ్‌స్టాన్‌టివిజము ప్రకారము పాశ్చాత్య ఆర్థిక వ్యవస్థలలో వాడే భావనలు (concepts) పారిశ్రామికమైనవి కాని గిరిజన సమాజాలలో వాడలేము. ఫార్మలిజము ప్రకారము మనుషులలో వస్తువుల పొదుపు వల్ల, కొరతగా ఉన్న వనరుల పంపకము వల్ల వచ్చే వ్యక్తిగత సంతృప్తి అనే ఆర్థిక సిద్ధాంతాలు అన్ని సమాజాలకు వర్తిస్తాయి..

## 17.3 ఆర్థిక వ్యవస్థాపన – రకాలు : (Types of Economic organization)

మానవ సమాజము సజీవంగా ఉండడానికీ, నిరంతరం కొనసాగడానికీ ఆర్థిక వ్యవస్థాపన అనేది ఏదో ఒక రూపంలో ఉండే అనివార్యమైన సాధనం అని చెప్పాలి. ఒక సమాజం అనేది ఆదిమ సమాజం కావచ్చు, లేక పల్లె సమాజం కావచ్చు లేక నగర సమాజం కావచ్చు. ఈ సమాజంలోని ప్రజలు సజీవంగా ఉండాలంటే వారు ఆహారాన్ని భుజించాలి. దానికోసం వారు వస్తువుల్ని సముపార్జన చేసుకోవడం లేక ఉత్పత్తి చేయడం జరుగుతుంది. వీటితోపాటు కొన్ని ప్రత్యేక సేవలు కూడా వారికి అవసరం. వీటి ద్వారా ఒక సమాజంలోని ప్రజలు వారి భౌతిక, సామాజికపరమైన జీవనాన్ని సంరక్షించుకోగలుగుతారు. వస్తువుల్ని సముపార్జన చేసుకోవడం లేక ఉత్పత్తి చేయడం అనేవి లేకపోతే అటువంటి సమాజం సజీవంగా కొనసాగక నశించిపోతుంది. కాబట్టి ప్రతీ సమాజం ఏదో ఒక రకమైన ఆర్థిక వ్యవస్థాపనను కలిగి ఉంటుంది. కొన్ని సమాజాలలో ఆహార 

BRAOU

ఉపయోగించుకోవడం, ఆ సభ్యులనందరినీ పోషించడం అనే బాధ్యతను కలిగి ఉంటాడు. మరికొన్ని గిరిజన సమాజాలలో ఆస్తి అనేది కుమారులందరిలో చిన్న వానికి సంక్రమిస్తుంది. దీనిని 'కనిష్ట వారసత్వం' (Ultimogeniture) అని పిలుస్తారు.

### 17.4.9 నిపుణులు లేమి (Absence of Specialists)

గిరిజన సమాజాలలోని ఆర్థిక వ్యవస్థాపనలోని వివిధ శాఖలలో ప్రత్యేకమైన నైపుణ్యాలు కలిగిన వ్యక్తులు ఉండరు. కానీ గిరిజన సమాజాలలో శ్రమ విభజన (Division of Labour) అనేది ఉంటుంది. ఈ శ్రమ విభజన వ్యక్తుల యొక్క ప్రత్యేక నైపుణ్యాం మీద ఆధారపడి ఉండదు. ఎందుకంటే గిరిజన సమాజాలలో ఎటువంటి ప్రత్యేక నైపుణ్యాం గల వ్యక్తులూ ఉండడం జరగదు. అయితే గిరిజన సమాజాలలోని శ్రమవిభజన అనేది ఆడా మగా అనే లింగభేదాల్ని బట్టీ; వయస్సును బట్టీ ఆధారపడి ఉంటుంది. ఆడా మగా తేడాల్ని బట్టీ, వయసును బట్టీ ఏర్పడే శ్రమ విభజన కొత్త రాతియుగం (Neolithic Age) నాటికే ఏర్పడింది. అంటే ఇటువంటి శ్రమవిభజన 20 నుండి 25 వేల సంవత్సరాలనాడే ప్రారంభమయినట్లు చెప్పవచ్చు. నైపుణ్యాన్ని బట్టి ఏర్పడే శ్రమ విభజన అనేది దాదాపు అన్ని గిరిజన సమాజాలలోనూ ఉండదనే చెప్పాలి.

### 17.4.10 సాపేక్ష స్థిరత్వం – వెనుకబడిన తనం (Relative Stability And Backwardness)

గిరిజన సమాజాలలోని ఆర్థిక వ్యవస్థ చాలా వెనుకబడి ఉంటుంది. అంటే గిరిజన సమాజాలలోని ఆర్థిక వ్యవస్థ అనేది చాలా తక్కువ స్థలంలో నివసిస్తున్న కొద్దిపాటి ప్రజల అవసరాల్ని తీర్చడానికి మాత్రమే ఈ ఆర్థిక వ్యవస్థ ఉపయోగపడుతుంది. ఇక్కడ ఉత్పత్తి చేసిన వస్తువులు స్థానికంగా తయారుచేసినవి మాత్రమే. మామూలు ప్రజల జీవన ప్రమాణాలతో పోలిస్తే గిరిజన తెగల జీవన ప్రమాణాలు చాలా తక్కువ స్థాయిలో ఉంటాయి. గిరిజన సమాజాలలో సాంకేతిక పరిజ్ఞానం చాలా తక్కువగా ఉంటుంది. వర్తకం, వ్యాపారం అనే వాటి యొక్క యదార్థ స్వరూపం గిరిజన సమాజాలకు తెలియదు. గిరిజన సమాజాలలో ఉండే గృహపరిశ్రమలు మొరటు పద్ధతులపైనా, మొరటు పరికరాలపైనా ఆధారపడి ఉంటాయి.

ఉత్పత్తి రంగంలో ఏర్పడుతున్న మార్పులూ, రూపొందుతున్న నూతన విషయాలూ గిరిజన తెగల వారికి తెలియవు. (1) వస్తువుల్ని ఉత్పత్తి చేయడానికి ఉపయోగించే పద్ధతులు చాలా తక్కువగానూ, ఒకే విధంగానూ ఉండడం (2) కొత్త విషయాల్ని కనిపెట్టలేకపోవడం, కొత్త పద్ధతుల్ని అనుసరించకపోవడం అనే రెండు ప్రధాన విషయాలవల్ల గిరిజన సమాజాలలోని ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా అభివృద్ధి చెందక స్థిరంగా ఉండడం జరుగుతోంది.

BRAOU

---

## మీ అవగాహనను పరీక్షించుకోండి

---

ఆస్తి భావన అంటే ఏమిటి?

........................................................................................................................
........................................................................................................................
........................................................................................................................
........................................................................................................................
........................................................................................................................
........................................................................................................................
........................................................................................................................

## 17.5 సారాంశం

వస్తువుల ఉత్పత్తి, కేటాయింపు మరియు పంపిణీ, ఉపయోగించడం, వినియోగం మొదలైన వాటికి సంబంధించిన మానవ ప్రవర్తనను ఆర్థిక వ్యవస్థాపన అని నిర్వచించవచ్చు. సమాజ అవసరాల యొక్క లేక డిమాండ్ల (Demands) యొక్క జాబితా, అందుబాటులో ఉన్న వస్తువుల్నీ, సేవల్ని పంపిణీ చేయడం, ఆ సమాజ సంస్కృతి అనే ఈ మూడు ప్రధాన అంశాలపైనా ఆర్థిక వ్యవస్థ అనేది ఆధారపడి ఉంటుంది. భూమి వంటి ప్రకృతి వనరుల్ని శ్రమ విభజన వంటి మానవులలో ఉండే సహకారాన్నీ, పరికరాలూ, పరిజ్ఞానంతో కూడుకుని ఉండే సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతీ ఆర్థిక వ్యవస్థ అనేది ఆధారపడి ఉంటుంది. భూమి వంటి ప్రకృతి వనరుల్ని, శ్రమ విభజన వంటి మానవులలో ఉండే సహకారాన్నీ, పరికరాలూ, పరిజ్ఞానంతో కూడుకుని ఉండే సాంకేతిక పరిజ్ఞానాన్నీ ప్రతీ ఆర్థిక వ్యవస్థాపనలోను ఉపయోగించుకోవడం జరుగుతుంది. చిన్న తరహా విధానం, సూక్ష్మమైన సాంకేతిక పరిజ్ఞానం, వినియోగం కోసం ఉత్పత్తి, డబ్బు వాడకం ఎక్కువగా లేకపోవడం, నియమబద్ధమైన మార్కెట్టులేమి, లాభవాంఛలేమి, సాముదాయిక ప్రతిపాదిక, ఆస్తిభావన, నిపుణులు లేమి, సాపేక్షి స్థిరత్వం వెనుకబడిన తనం అనేవి గిరిజన ఆర్థిక లక్షణాలు.

## 17.6 పదకోశం

| | |
|---|---|
| జ్యేష్ఠ వారసత్వం (Primogeniture) | తల్లితండ్రుల ఆస్తిని పెద్ద కుమారుడు గానీ లేక పెద్ద కుమార్తె గానీ సంక్రమించుకునే ఆచారం. |
| జీవిత సంస్కారాలు లేక శరీర సంస్కారాలు (Rites of Passage) | మానవ జీవితంలో ప్రధాన ఘట్టాలైన పుట్టుక, వివాహం, మరణం మొదలైన వాటికి సంబంధించిన సంస్కారాలు. |
| కనిష్ఠ వారసత్వం (Ultimogeniture) | తల్లితండ్రుల ఆస్తిని చిన్నకుమారుడు గానీ చిన్న కుమార్తె గానీ సంక్రమించుకునే ఆచారం. |

BRAOU

## 17.7 నమూనా ప్రశ్నలు

**I. ఈ క్రింది వాటికి 30 పంక్తులలో సమాధానంలు రాయండి.**

1. ఆర్థిక వ్యవస్థాపనను నిర్వచించి దానిని గురించి తగిన వివరణను ఇవ్వండి.
2. గిరిజన తెగల ఆర్థిక విధానం యొక్క ప్రధాన లక్షణాల్ని పేర్కొనండి.
3. గిరిజన సమాజాలలోని అంతర్ సమూహ వ్యాపారం, నిశ్శబ్ద వ్యాపారం, మార్కెట్టు అనే అంశాలను వివరించండి.
4. గిరిజన సమాజాలలోని ఆర్థిక వ్యవస్థ సాపేక్షమైన స్థిరత్వాన్నీ, వెనుకబడిన తనాన్ని ఎందువల్ల కలిగి ఉంటుంది.

**II. ఈ క్రింది వాటికి 15 పంక్తులలో సమాధానంలు రాయండి.**

1. ఆర్థిక వ్యవస్థాపన అంటే ఏమిటో వివరించండి.
2. మానవ సమాజాల యొక్క ప్రాథమిక అవసరాలంటే ఏమిటి?
3. ప్రతి మానవ సమాజానికి ఏదో ఒకరకమైన ఆర్థిక వ్యవస్థాపన ఉండడానికి గల కారణాలేమిటి?

4. వివిధ గిరిజన సమాజాలలో ఉండే వివిధ రకాలైన ఆర్థిక వనరులేమిటి?
5. గిరిజన సమాజంలోని ఆర్థిక విధానం చిన్న తరహా విధానంగా ఎందువల్ల చెప్పబడుతుంది?
6. గిరిజన సమాజంలోని సూక్ష్మసాంకేతిక పరిజ్ఞానం గురించి వివరించండి.
7. గిరిజన సమాజాలు వినియోగం కొసమే ఉత్పత్తిని చేస్తాయా?
8. గిరిజన సమాజాలలో నిశ్శబ్ద వ్యాపారం ఏ విధంగా కొనసాగుతుంది?
9. గిరిజన సమాజాల ఆర్థిక విధానంలో సాముదాయక ప్రాతిపదిక అంటే ఏమిటి?
10. గిరిజన సమాజాలలో ఆస్తి భావన ఎలా ఉంటుంది?
11. గిరిజన సమాజాలలో ఆస్తి సంక్రమణ విషయంలో ఉండే నియమాలేమిటి?
12. గిరిజన సమాజాలలోని ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండడం అంటే అర్థం ఏమిటి?

BRAOU

# భాగం – 18 : గిరిజన తెగల ఆర్థిక వ్యవస్థ రకాలు

విషయ క్రమం


18.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

18.1 పరిచయం

18.2 గిరిజన ఆర్థిక వ్యవస్థలలో రకాలు

18.3 గిరిజన తెగల ఆర్థిక వ్యవస్థ పరిణామ క్రమం

18.4 ఆహార సంగ్రాహక ఆర్థిక వ్యవస్థ

18.4.1 విస్తరణ

18.4.2 ఉదాహరణలు

18.4.3 లక్షణాలు

18.5 వేట – చేపలు పట్టే ఆర్థిక వ్యవస్థ

18.5.1 విస్తరణ

18.5.2 ఉదాహరణలు

18.5.3 లక్షణాలు

18.6 పశుపోషణ ఆర్థిక వ్యవస్థ

18.6.1 విస్తరణ

18.6.2 ఉదాహరణలు

18.6.3 లక్షణాలు

18.7 తోటసేద్య ఆర్థిక వ్యవస్థ

18.7.1 విస్తరణ

18.7.2 ఉదాహరణలు

18.7.3 లక్షణాలు

18.8 వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ

18.8.1 విస్తరణ

18.8.2 ఉదాహరణలు

18.8.3 లక్షణాలు

18.9 సారాంశం

18.10 చదవదగిన పుస్తకములు

18.11 నమూనా ప్రశ్నలు


## 18.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

వివిధ రకాల గిరిజన ఆర్థిక వ్యవస్థలను పరిచయం చేయడం ఈ భాగం ముఖ్య లక్షణము. ఈ భాగం చదివిన తరువాత మీరు :

1. జీవనాధార, సాంకేతికత ఆధారంగా గిరిజన ఆర్థిక వ్యవస్థలు వర్గీకరించ బడ్డాయో వివరించగలరు.

2. గిరిజనుల ఆర్థిక వ్యవస్థ పరిణామ క్రమాన్ని వివరించగలరు.

3. వివిధ రకాల గిరిజనుల ఆర్థిక వ్యవస్థ పోలికలను, భేదాలను వివరించగలరు.

BRAOU

## 18.1 పరిచయం

మానవ శాస్త్రవేత్తల దృష్టిలో ఆర్థిక వ్యవస్థాపన అంటే ఏమిటి, వాటి లక్షణాలేమిటో ఇంతకుముందు భాగంలో తెలుసుకున్నాం. ఈ భాగంలో జీవనాధారం కోసం గిరిజనులు చేసే కృషిని ఆధారం చేసుకొని వారి ఆర్థిక వ్యవస్థను కొన్ని రకాలుగానూ, మరికొన్ని ఉపవర్గాలుగానూ వర్గీకరించడం గురించి ఈ భాగంలో తెలుసుకుందాము. అంతేకాక వివిధ రకాల ఆర్థిక వ్యాప్తి, లక్షణాలను, పోలికలను, భేదాలను గురించి తెలుసుకుందాము.

## 18.2 గిరిజన ఆర్థిక వ్యవస్థలో రకాలు

గిరిజన తెగలవారు తమబతుకు తెరువుకోసం చేసే పనుల్ని ఆధారంగా చేసుకుని మానవ శాస్త్రవేత్తలు గిరిజన తెగల ఆర్థిక వ్యవస్థల్ని రెండు రకాలుగా వర్గీకరించారు. ఈరెండు రకాలైన ఆర్థిక వ్యవస్థల్ని వీరు తిరిగి కొన్ని ఉపవ్యవస్థలుగా విభజించడం జరిగింది. వాటిని గురించి తెలుసుకుందాం.

I ఆహార సంగ్రాహక ఆర్థిక వ్యవస్థ (Food Collection Economy)

(A) ఆహార సేకరణ ఆర్థిక వ్యవస్థ (Food Gathering Economy)

(B) వేట - చేపలు పట్టే ఆర్థిక వ్యవస్థ (Hunting - Fishing Economy)

II ఆహారోత్పాదక ఆర్థిక వ్యవస్థ (Food Production Economy)

(A) పశుపోషక ఆర్థిక వ్యవస్థ (Pastoral Economy)

(B) తోట సేద్య ఆర్థిక వ్యవస్థ (Horticultural Economy)

(C) వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ (Agricultural Economy)

పరిసరాలలో ప్రకృతి సహజంగా లభ్యమయ్యే చెట్లూ, జంతువులూ మొదలగు వాటిపై ఆధారపడి బతుకు తెరువు కోసం ఆహారాన్ని సేకరించే అన్ని రకాలైన పనులతో కూడుకుని ఉండే దానినే ఆహార సంగ్రాహక ఆర్థిక వ్యవస్థ అని చెప్పవచ్చు. ఆహార సంగ్రాహక ఆర్థిక వ్యవస్థను (1) ఆహార సేకరణ ఆర్థిక వ్యవస్థ (2) వేట - చేపలుపట్టే ఆర్థిక వ్యవస్థ అని రెండు రకాలుగా విభజించడం జరిగింది. తినడానికి పనికివచ్చే పండ్లు, కందమూలాలూ మొదలగు వాటిని ఆహార సేకరణ ఆర్థిక వ్యవస్థలో సేకరించడం జరుగుతుంది. వేట-చేపలుపట్టే ఆర్థిక వ్యవస్థలో వేటాడుట, చేపలుపట్టడం అనే కార్యకలాపాలలో ప్రజలు నిమగ్నమయి ఉంటారు.

మొక్కలను, జంతువులనూ పెంచడం అనే బతుకు తెరువుకు చేసేపనులు ఆహారోత్పత్తి ఆర్థిక వ్యవస్థలో ప్రధాన పాత్రను నిర్వహిస్తాయి. ఆహారోత్పత్తి ఆర్థిక వ్యవస్థను తిరిగి మూడురకాలుగా విభజించవచ్చు. అవి ఏమిటంటే (1) తోటసేద్యం (2) పశుపోషణ (3) వ్యవసాయం. తోటసేద్య ఆర్థిక వ్యవస్థలో త్రవ్వకపు కర్రవంటి సాధనాన్ని ఉపయోగిస్తూ తోటల్ని పెంచడం జరుగుతుంది. ఆవులూ, గేదెలూ(బర్రెలూ), ఒంటెలూ, గుర్రాలూ మొదలైన జంతువుల్ని మచ్చిక చేసుకుని వాటిని పెంచడం అనేదానిపైన పశుపోషక ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉంటుంది. వ్యవసాయంలో నాగలితో సేద్యం చేస్తాడు. అందువల్ల దీనిని నాగలిసేద్య ఆర్థిక విధానం అని కూడా పిలుస్తారు.

BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి

1. గిరిజన ఆర్థిక వ్యవస్థలెన్ని రకాలుగా వర్గీకరించారు ?

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

2. ఆహార సంగ్రాహన ఆర్థిక వ్యవస్థ అంటే ఏమిటి ?

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

## 18.3 గిరిజన తెగల ఆర్థిక వ్యవస్థ పరిణామ క్రమం

BRAOU

ఆహార సంగ్రహణ అనేది మానవుని అతిప్రాచీనమైన జీవన విధానం. మానవ సమాజాలు అనేక యుగాలపాటు ఆహార సంగ్రహణపై ఆధారపడి జీవించాయి. పాతరాతి యుగంలో అనేక వేల సంవత్సరాలపాటు మానవుడు ఆహార సంగ్రహణపై జీవించాడు. ఇప్పటికి సుమారు ఎనిమిది లేక పదివేల సంవత్సరాలకు పూర్వం వరకూ, అంటే కొత్త రాతియుగం నాటివరకూ మానవునికి ఆహారాన్ని ఉత్పత్తి చేయడం తెలియదు.

అతి ప్రాచీన కాలంలోని మానవులు ముఖ్యంగా శాఖాహారంపై ఆధారపడి ఉండేవారనీ, దీనితోపాటు గుడ్లూ, క్రిమి కీటకాలూ, ఆయుధాలు లేకుండా వేటాడి పట్టుకునే కొన్ని జంతువుల్నీ ఉపాహారంగా తీసుకునేవారనీ పురాతత్వ శాస్త్ర పరిశోధనా ఫలితాలు తెలియచేస్తున్నాయి. ఆ కాలంలో రాళ్ళూ, మొరటు చేతిగొడ్డళ్ళూ, కర్రలూ మొదలైనవి తప్పవేరే ఆయుధాలు ఉండేవికావు. అడవి మొక్కల్ని సేకరించడం, అడవి జంతువుల్ని చంపడం అనేవి ఆనాటి మానవుని ప్రధాన కార్యకలాపాలు. దాదాపు 10,000 సంవత్సరాలకు పూర్వం వరకూ మానవులు ఆహార సేకరణపైనే జీవనాన్ని కొనసాగిస్తూ ఉండేవారు.

ఆహార సంగ్రాహక దశనుండి ఆహార ఉత్పత్తి దశకు మానవ సమాజాలు అడుగు పెట్టడంతో మానవుల మధ్యన, ప్రకృతి సంపద మధ్యన అంతవరకూ ఉన్న సంబంధాలలో గొప్పమార్పు ఏర్పడింది. సుమారు 10,000 సంవత్సరాలకు పూర్వం ఆహారోత్పత్తిని చేయడం మొదలు పెట్టడంతో ప్రపంచంలో విప్లవాత్మకమైన మార్పులేర్పడ్డాయి. సేద్యంచేయడం, మొక్కల్నీ, జంతువుల్నీ పెంచడం అనేవి ఆహారోత్పత్తిలోని ముఖ్య అంశాలు. మానవులు తమ పరిసరాలయొక్క ఉత్పాదక శక్తిని పెంపొందించడంలో మొదటి సారిగా విజయాన్ని సాధించగలిగారు. అంతే కాకుండా ఆహార సరఫరాలో వారికి కొంత అదుపుకూడా ఏర్పడింది. కాలక్రమేణా ఆహారాన్ని ఉత్పత్తి చేయడమనేది ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకూ విస్తరించడం మొదలయింది.

పై విషయాలు వివిధ రకాలైన ఆర్థిక వ్యవస్థల పరిణామక్రమాన్ని తెలియచేస్తాయి. ఆహార సంగ్రాహక విధానం అనేది అతిప్రాచీనమైన కాలంలో ప్రపంచ వ్యాప్తంగా ఉండేది. ఇటువంటి ఆర్థిక విధాన దశనుండి మానవ సమాజాలు అభివృద్ధి పొందడం, అనేక రకాలైన ఇతర ఆర్థిక వ్యవస్థల్ని రూపొందించడం జరిగింది.

ఆహార సంగ్రాహదశ నుండి మార్పుచెందిన మానవ సమాజాలన్నీ ఒకే రకమైన ఆర్థిక వ్యవస్థను రూపొందించుకోవడం జరగలేదు. కొన్ని సమాజాలు తోటల్ని పెంచే ఆర్థిక వ్యవస్థను రూపొందించుకోవడం, మరికొన్ని సమాజాలు పశుపోషణ, దాని నుండి వ్యవసాయంచేసే ఆర్థిక దశలకు చేరుకోవడం జరిగింది. అయితే మరో కొన్ని సమాజాలు ఆహార సంగ్రాహక దశనుండి పశుపోషణ దశకూ, ఆ దశనుండి తోటలు పెంపకంచేసే దశకూ, ఆ దశనుండి వ్యవసాయంచేసే దశకూ చేరుకోవడం జరిగింది. ఏది ఏమయినప్పటికీ అన్ని మానవ సమాజాలు ఆహార సంగ్రాహక దశనుండి ఆహారాన్ని ఉత్పత్తిచేసే దశకు చేరుకున్నాయన్న విషయం స్పష్టంగా మనకు అర్థమవుతోంది.

---

## మీ అవగాహనను పరీక్షించుకోండి

1.ఆహారోత్పత్తిలోని ముఖ్య అంశాలేమిటి ?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

---

## 18.4 ఆహార సంగ్రాహక ఆర్థికవ్యవస్థ

### 18.4.1 విస్తరణ

ఈ నాటిప్రపంచ జనాభా 3.5 బిలియన్లు. ఈ మొత్తం జనాభాలో ఈనాడు గిరిజన సమాజాలకు చెందిన 2,50,000 మంది ప్రజలు మాత్రమే ఆహార సంగ్రాహక ఆర్థిక విధానంపై ఆధారపడి ఉన్నారు. అంటే ఈనాడు మొత్తం ప్రపంచ జనాభాలో 0.003 శాతం మంది ప్రజలు ఆహార సంగ్రాహక దశలో ఉన్నారు. శీతల ధృవాలలోనూ, ఎడారులలోనూ, ఉష్ణమండలాలలోని దట్టమైన అడవులలోను ఆహార సంగ్రహణపైన ఆధారపడి జీవించే గిరిజన తెగలవారు నివసిస్తున్నారు.

### 18.4.2 ఉదాహరణలు.

ఆహార సంగ్రహణ చేసే వారి కొన్ని ఉదాహరణల్ని పరిశీలిద్దాం. (1) ఆఫ్రికాలోని పిగ్మీలూ, బుష్మెస్ మొదలైన ఆదిమ తెగలూ (2) ఆసియాలోని భారతదేశం, మలయాలలో వీటికి దగ్గరలోని దీవులలో నివసించే కొన్ని తెగలవారూ (3) ఆస్ట్రేలియా దక్షిణ-తూర్పు ప్రాంతంలో నివసంచే కొన్ని ఆదిమ తెగలవారూ (4) దక్షిణ అమెరికాలోని కొన్ని తెగలూ (5) ఉత్తర అమెరికాలోని కొన్ని తెగలూ ఆహార సంగ్రహణతో తమ జీవితాల్ని కొనసాగిస్తూ ఉంటారు.

### 18.4.3 లక్షణాలు

I. ఆహార సంగ్రాహక ఆర్థికవ్యవస్థ ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి ఎక్కువగాగానీ, కొద్దిపాటిగానీ సంచారం చేస్తూ ఉండడం జరుగుతుంది. అడవులలోనూ, ఎడారులలోనూ ఆహారంకోసం, నీటికోసం ఎప్పుడూ సంచరిస్తూ ఉండడం, లేక కొన్ని రుతువులలో మాత్రమే సంచరిస్తూ ఉండడం జరుగుతుంది.

II. ఆహార సంగ్రాహ దశలో ఉన్న సమాజాలలో జనసాంద్రత చాలా తక్కువగా ఉంటుంది.



B R A O U

III. ఆహార సంగ్రాహక దశలో ఉండే ఆర్థికవ్యవస్థలో చాలా చిన్న పరిణామాన్ని కలిగిన స్థానిక సమూహాలుంటాయి. ఈ సమూహాలు ఆర్థికపరమైన స్వయం సమృద్ధిని కలిగి ఉంటాయి. ఒక్కొక్క సమూహం 25 నుండి 30 మంది వ్యక్తుల్ని కలిగి ఉంటుంది.

IV. ఆహార సంగ్రాహక ఆర్థిక వ్యవస్థలో చాలా స్వల్పమైన ఆర్థిక వనరులుంటాయి. చాలా తక్కువ ఆర్థిక పరిజ్ఞానం, చిన్న తరహా శ్రమ విభజనా, చిన్న తరహా భూయాజమాన్యం, అతి స్వల్పమైన మూలధనం ఈ ఆర్థికవ్యవస్థలోని వనరులని చెప్పవచ్చు.

(a) ఆహార సంగ్రాహక ఆర్థికవ్యవస్థ చాలా సూక్ష్మమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉంటుంది. ఆహారాన్ని సేకరించడానికీ, జంతువుల్ని చంపడానికీ ఉపయోగించే వస్తువులూ, పరికరాలూ చాలా తక్కువగా ఉంటాయి. అడవిలో ఆహారాన్ని సేకరించడానికి తవ్వకపు కర్రనూ, ఆహార పదార్థాలు వేసుకునే బుట్టను ఉపయోగిస్తారు. తేనె పట్టుల్ని సేకరించడానికి ప్రత్యేకమైన బుట్టను వాడతారు. గింజలూ, కాయలూ, పళ్లూ మొదలైన వాటిని సేకరించడానికి అనేక రకాలైన సంచులూ, వలలూ, బుట్టలూ వాడడం జరుగుతుంది.

వేటాడడానికి సాధారణంగా అందరూ విల్లంబులూ (bow and arrows), బల్లేము (spear) మొదలగు ఆయుధాల్ని వాడుతూ ఉంటారు. ఆయా గిరిజన తెగలవారు ఉపయోగించే విల్లబులు ఆకారంలోనూ, పరిమాణంలోనూకొంత తేడాల్ని కలిగి ఉంటాయి. ఏదో ఒకరకమైన గొడ్డలిని కూడా వీరు వాడుతూ ఉంటారు. అమెరికాలోని వేటాడే అనేక గిరిజన తెగలవారు దుడ్డు కర్ర (Club) ను వాడుతూ ఉంటారు. దాదాపు అన్ని వేటాడే సమాజాలలోనే బోను వల మొదలగు వాటిని వాడడం, జంతువులు వెళ్లే మార్గాలలో గోతులు తియ్యడం మొదలగు పద్ధతుల్ని అవలంబిస్తూ ఉంటారు. వెంట తరమడం, కొట్టడం అనేవి వేటలో ఉపయోగించే సర్వసాధారణ పద్ధతులు. కొందరు వేటాడడంలో జంతవులకు ఎరను కూడా చూపిస్తూ ఉంటారు.

(b) శ్రమ విభజన (Division of Labour) అనేది అతి సామాన్యమైన పద్ధతిలో నడుస్తుంది. ప్రత్యేకత, నైపుణ్యం అనేవి గిరిజన సమాజాలలో లోపిస్తాయి. వ్యక్తి నైపుణ్యం, సమూహ నైపుణ్యం, ప్రాతీయ నైపుణ్యం అనేవి గిరిజన సజమాజాలలో మనకు గోచరించవు. శ్రమవిభజన ప్రధానంగా ఆడ, మగ అనే లింగభేదం పైననే ఆధారపడి ఉంటుంది. చాలా సమాజాలలో మగవారు వేటకు వెడుతూ ఉంటారు. ఆడవారు తవ్వకపు కర్ర సహాయంతో కంద మూలాల్ని సేకరిస్తూ ఉంటారు. చాలా సమాజాలలో పురుషులు కూడా జట్లు జట్లుగా అడవులలోనికి వెళ్లి పండ్లనూ పూలనూ కందమూలాల్ని సేకరిస్తూ ఉంటారు. వేట అనేది వంటరిగానూ, సామూహికంగానూ కూడా చేయడం జరుగుతుంది. మందలుగా ఉండే దున్నల్ని సామూహికంగా వేటాడుతూ ఉంటారు. అయితే విడిగా తిరిగే కుందేలు వంటి జంతువుల్ని వంటరిగా వేటాడడం జరుగుతుంది.

(c) భూ యాజమాన్యమనేది కొన్ని ప్రత్యేక నిబంధనలపై ఆధారపడి ఉంటుంది. వేటాడడానికీ, ఆహారాన్ని సేకరించడానికి ఎవరు వెళ్లాలి? ఎక్కడకు వెళ్లాలి అనే విషయాలు ముందుగానే నిర్ణయించడం జరుగుతుంది. ఒక గిరిజన తెగలోనివారు వేటాడబోయే ప్రదేశం, ఆహారం సేకరించవలసిన ప్రదేశం ఒక సమావేశం యొక్క ఒడంబడికపై ఆధారపడి ఉంటుంది. ఇవి సామూహిక ఆస్తిగా భావించడం జరుగుతుంది. అంతే కాని ఇవి ఏ ఒక్కవ్యక్తికి చెంది ఉండవు.

(d) ఆహార సంగ్రాహక సమాజాలలో మూల ద్రవ్యరాశి చాలా తక్కువగా ఉంటుంది. ఆహారాన్ని సేకరించే వారికీ, వేటాడే వారికీ ఉండే మూలధనం అతి సామాన్యమైన పరికరాలు మాత్రమే. ఎందువల్లనంటే ఈ తెగలవారు ఎక్కువగా ఇటూ అటూ సంచారం చేస్తూ ఉంటారు. ఆహారం సేకరించేవారూ, వేటకు వేళ్లే వారూ వారి దగ్గర ఉన్న పరికరాల్ని అవసరాన్ని బట్టి పరస్పరం మార్చుకుంటూ ఉంటారు.

V. ఆహార సంగ్రాహక సమాజాలలో ఆహారం సమృద్ధిగా లభ్యమవుతూ ఉండడం, ఆహార కొరత అనేది అరుదుగా ఉండడం అనేది ముఖ్యలక్షణం. ఈ సమాజాలలోని ప్రజలు అడవిలో లభ్యమయ్యే వస్తువుల్నే



B R A O U

VIII. పశుపోషక ఆర్థికవ్యవస్థ అటు నిర్ణీత సమయాలలోనూ, ఇటు అన్ని సమయాలలోనూ ఉండే రాజకీయ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ ఉంటుంది. దండయాత్రలు చేయడం, యుద్ధాలు చేయడం అనేవి పశుపోషక ఆర్థికవ్యవస్థను కలిగిన సమాజాలలో తరచుగా సంభవించే విషయాలే. ఈ కార్యకలాపాల్ని నడిపించడానికి రాజకీయ అధికారం కావలసిన అవసరం ఏర్పడుతూ ఉంటుంది. అయితే విధాన నిర్ణయాలు చేయడం విషయంలో ఒక తెగలో ఉన్న పెద్దవారైన పురుషులందరూ పాల్గొంటూ ఉంటారు. పశుపోషక సమాజాలలో చట్టాల్ని పరిపాలించేందుకు ప్రత్యేకమైన యంత్రాగం ఉండడ మనేది చాలా అరుదైన విషయం.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

పశుపోషణ జీవనాధారంగా చేసుకొని జీవిస్తున్న గిరిజన జాతులు ఎక్కడెక్కడ ఉన్నాయి ?

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

## 18.7 తోట సేద్య ఆర్థికవ్యవస్థ (Horticultural Economy)

### 18.7.1 విస్తరణ

పదివేల సంవత్సరాలకు పూర్వం మధ్య తూర్పు దేశాలలో విత్తనాల నుండి మొక్కలు పుడతాయని తెలుసుకోవడం, ఈ విషయాన్ని మానవుల ఆహార అవసరాల్ని తీర్చుకోడానికి ఉపయోగించడం మొదలయింది. యార్థానికి ఈ విషయాన్ని కనిపెట్టిన వారు స్త్రీలుకాని పురుషులు మాత్రంకారు అని చైల్డ్ అన్నాడు. స్త్రీలు అడవి లోని పంటల్ని కోసి ధాన్యాల్ని తమ ఇండ్లకు తీసుకువచ్చేవారు. ఈ ధాన్యాల్ని నిల్వచేసే ప్రదేశాలలో ఉంచేవారు. ఈ ప్రదేశాల నుండి ఆహారాన్ని తయారుచేసుకోడానికి ఈధాన్యాల్ని తెచ్చుకునేవారు. అయితే ఈ ప్రదేశంలో కొన్ని ధాన్యపు గింజలు మిగిలిపోవడం అవి మొలకెత్తడం జరుగుతూ ఉండేది. దీనిని పరిశీలించిన ఆనాటి స్త్రీలు ఈధాన్యపు గింజల్ని తిరిగి పాతిపెట్టడం, అవి మొక్కలుగా మారడాన్ని కూడా చేయడం జరిగింది. ఈవిధంగా గింజల్ని పాతిపెట్టడం ద్వారా మొక్కలు పుట్టడం, ఆ మొక్కల ద్వారా ఆహారాన్ని సంపాదించుకోవడం అనే విషయాన్ని మొదట స్త్రీలే నిర్వహించారు. అంటే దీనికి స్త్రీలే పునాదులు వేశారని చెప్పాలి. దీనివల్ల తమకు కావలసిన మొత్తం ఆహారాన్నీ, లేక కొద్దిపాటి ఆహారాన్నీ ఉత్పత్తి చేసుకోవడం మానవులకు తెలిసింది. ఇదంతా యాదృచ్ఛికంగానే సంభవించింది. అందువల్ల వీరు వేటపైనా లేక ఆహార సంగ్రహణపైనా ఆధారపడవలసిన అవసరం ఇక లేకపోయింది. ఈ పద్ధతే కొంత కాలానికి వ్యవసాయం చేయడానికి దారితీసింది.

### 18.7.2 ఉదాహరణలు

ఈ నాడు తోట సేద్యంపైన ఆధారపడి ఉన్న సమాజాలు ప్రపంచం మొత్తం మీద నాలుగు ప్రాంతాలలో విస్తరించి ఉన్నాయి. అవి ఏమిటంటే (1) పసిఫిక్ దీవులూ (2) దక్షిణ ఆసియా (3) ఆఫ్రికాలోని సహారా ఎడారి దిగువ ప్రాంతం (4) పశ్చిమార్ధగోళం. ప్రపంచంలోని ఈ నాల్గు ప్రాంతాలలోనూ తోట సేద్య ఆర్థిక వ్యవస్థ ఈనాడు విస్తరించి ఉంది. ఈ తోట సేద్యం పై అనేక మిలియన్ల ప్రజలు ఆధారపడి జీవిస్తున్నారు.



B R A O U

### 18.7.3 లక్షణాలు

I. తోట సేద్య ఆర్థికవ్యవస్థ ఎక్కువగా స్థిరనివాస లక్షణాన్ని కలిగి ఉంటుంది. ఆధునిక కాలంలోని వేట-ఆహార సంగ్రాహక సమాజాలతో పోల్చి చూస్తే తోట సేద్య సమాజాలు దాదాపు ఒక ప్రదేశంలో స్థిరనివాసం ఏర్పరచుకుని ఉంటాయి. ఈ సమూహాలు నేలసారం తగ్గిపోయి నప్పుడు మాత్రం కొద్దిపాటి సంవత్సరాలు వేరే ప్రదేశాలకు వెళ్లవలసిన అవసరం ఏర్పడవచ్చు.

II. తోట సేద్య ఆర్థికవ్యవస్థ ఒక మోస్తరు నుండి బాగా ఎక్కువ జనసాంద్రత గల ప్రజాసమూహాన్ని కలిగి ఉంటుంది. వేట-ఆర్థిక సంగ్రాహ ఆర్థిక విధానాన్ని అనుసరించే వారికి ఒక నిర్ణీత ప్రదేశంలో లభ్యమయ్యే ఆహారం కన్నా తోట సేద్యం చేసేవారికి లభ్యమయ్యే ఆహారం ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల తోట సేద్యం ఎక్కువమంది ప్రజలకూ, ఎక్కువ జనసాంద్రత గల సముదాయాలకూ తగిన ఆహారాన్ని సరఫరా చేయకలుగుతుంది.

III. తోట సేద్య ఆర్థిక విధానం ఒక మోస్తరు నుండి ఎక్కువపరిమాణాన్ని కల్గిన స్వయం సమృద్ధిక స్థానిక సమూహాల్ని కలిగి ఉండడం జరుగుతుంది. ఈ స్వయం సమృద్ధిక సమూహాలు వందలాది ప్రజలు నివసించే గ్రామాలు 2000 మంది నివసించే గ్రామాలు కూడా అరుదుగా ఉంటాయి.

IV. తోట సేద్య ఆర్థికవ్యవస్థలో తక్కువ పాటినుండి ఒక మాదిరి వరకూ ఆర్థిక వనరులుంటాయి.

(a) సాంకేతిక పరిజ్ఞానం చిన్న చిన్న చేతి పనిముట్లనూ, సామాన్యమైన సేద్య పద్ధతుల్నీ కలిగి ఉంటుంది. ఒక్కొక్క సమయంలో కొద్దిపాటి భూమిపైన మాత్రమే సేద్యంచేస్తూ ఉంటారు. తవ్వకపు కర్ర, కొంకి, పార మొదలగు చేతి పనిముట్లను ఉపయోగిస్తారు. వీరు చేసే తోటల సేద్యం (1) పోడులేక మారకపు వ్యవసాయం (2) స్థిర వ్యవసాయం అని రెండు రకాలుగా ఉంటుంది. పోడులేక మారక వ్యవసాయ పద్ధతిలో కొంతకాలంపాటు మాత్రమే ఒక ప్రదేశంలో సేద్యం చేస్తారు. తరవాత కొన్ని సంవత్సరాలపాటు ఆ భూమిలో ఎటువంటి సేద్యం చేయక ఆ భూమి తిరిగి సారవంతం కావడం కోసం దానిని బీడు పెడతారు. తరవాత తిరిగి ఆభూమిలో సేద్యంచేస్తూ ఉంటారు. స్థిరవ్యవసాయం పద్ధతిని అనుసరించే భూమిపై నిరంతరం సేద్యం చేయడం జరుగుతూనే ఉంటుంది. స్థిరవ్యవసాయం చేసే ప్రదేశంలో వేళ్లు, ఫలాల్ని ఇచ్చే మొక్కల్నీ పెంచడం జరుగుతుంది. తోటసేద్యం చేసే వారు చేపలు పట్టడం, వేటాడడం కూడా చేస్తూ ఉంటారు. వీరు విల్లంబులూ, బల్లాలూ, వలలూ, బోనులను కూడా ఉపయోగిస్తారు.

(b) శ్రమ విభజన అనేది వయస్సు, లింగభేదం, కొంత నైపుణ్యాన్ని కల్గి ఉండడంపైన ఆధారపడి ఉంటుంది. బతుకుతెరువుకు సంబంధించిన కార్యకలాపాలలో స్త్రీలు ప్రధాన పాత్రను వహిస్తారు. క్రమబద్ధంగా చేసే తోటపనుల్ని వ్యక్తులుచేస్తూ ఉంటారు. అయితే వ్యవసాయ క్షేత్రాలలో జరిగే కోతలవంటి కార్యకలాపాలు సాముదాయికంగా జరుగుతాయి. పూర్తిస్థాయి నైపుణ్యంగల పని సాధారణంగా ఈ సమాజాలలో ఉండదు. ఒకవేళ ఉన్నా అది చాలా అరుదు. ఈ సమాజాలలోని ప్రజలకు పనిచేసే కాలం తక్కువ. విరామకాలం ఎక్కువగానూ ఉండడంవల్ల చాలా మంది వ్యక్తులు బుట్టలు తయారుచేయడం, కుండలుచేయడం, బట్టలు నేయడం మొదలైన చేతిపనులలో నిమగ్నమవుతూ ఉంటారు.

(c) భూయాజమాన్య హక్కు కొన్ని నిర్దిష్టమైన నిబంధనలపై ఆధారపడి ఉంటుంది. సేద్యంచేసే భూమిని ఎలా సంపాదించుకోవాలి, దానిపై ఏ విధంగా పనిచేయాలి, దానిని ఇతరులకు ఎలా సంక్రమింపచేయాలి అనే విషయాల్ని ఈ నిబంధనలు నిర్ధారణ చేస్తాయి. వేటాడే ప్రదేశాలూ, చేపలుపట్టే ప్రదేశాలూ, అడవి వృక్షాలుండే ప్రదేశాలూ, తోటలుండే ప్రదేశాలూ సమాజ యాజమాన్యంలో ఉంటాయి. అయితే భూమిపై పండించే తోటల్ని ప్రజాస్వామ్య పద్ధతిలో దీర్ఘకాలం పాటు సేద్యం చేసుకోడానికి గోత్రాలకూ, వంశాలకూ, వ్యక్తులకూ సమాజం కేటాయించడం జరుగుతుంది. అయితే దీర్ఘకాలంపాటు ఇలా గోత్రాలలో, వంశాలకూ, వ్యక్తులకూ తోటల్ని కేటాయించడం వ్యక్తిగత ఆస్తికానేరదు.



BRAOU

## 18.9 సారాంశం

గిరిజన తెగవారు తమ బతుకు తెరువు కోసం చేసే పనుల్ని ఆధారంగా చూసుకుని మానవ శాస్త్రవేత్తలు గిరిజన తెగల ఆర్థిక వ్యవస్థల్ని రెండు రకాలుగా వర్గీకరించారు. (1) ఆహార సంగ్రాహక ఆర్థిక వ్యవస్థ (2) ఆహారోత్పాదక ఆర్థిక వ్యవస్థ. ఆహార సంగ్రాహక ఆర్థికవ్యవస్థను ఆహార సేకరణ ఆర్థిక వ్యవస్థ, వేట-చేపలుపట్టే ఆర్థికవ్యవస్థ అని రెండు రకాలుగా విభజించడం జరిగింది. ఆహారోత్పత్తి ఆర్థిక వ్యవస్థను తిరిగి మూడు రకాలుగా విభజించవచ్చు. అవి ఏమిటంటే తోటసేద్యం, పశుపోషణ, వ్యవసాయం. ఆహార సంగ్రహణ అనేది మానవుని అతి ప్రాచీనమైన జీవన విధానం.

## 18.10 చదవదగిన గ్రంథాలు


Hoebel, E.A - Man in the primitive World

Piddington, R - An introduction to Social Anthropology


## 18.11 నమూనా ప్రశ్నలు

I. ఈ క్రింది వాటికి 30 పంక్తులలో సమాధానాలు రాయండి.

1. గిరిజన తెగలలోని వివిధ రకాలైన ఆర్థికవ్యవస్థల్ని సోదాహరణంగా వివరించండి.
2. గిరిజన తెగల ఆర్థికవ్యవస్థ పరిణామ క్రమాన్ని పేర్కొనండి.
3. ఆహార సంగ్రాహక ఆర్థికవ్యవస్థను వివరించి దాని ముఖ్య లక్షణాల్ని పేర్కొనండి.
4. వేట-చేపలుపట్టే ఆర్థికవ్యవస్థ అనగానేమో తెల్పి దాని ముఖ్యలక్షణాల్ని పేర్కొనండి.
5. పశుపోషక ఆర్థికవ్యవస్థను వివరించి దాని ముఖ్యలక్షణాల్ని పేర్కొనండి.
6. తోట సేద్య ఆర్థికవ్యవస్థ అనగానేమో తెల్పి దాని ముఖ్యలక్షణాల్ని పేర్కొనండి.
7. వ్యవసాయ ఆర్థికవ్యవస్థ అనగానేమో తెల్పి దాని ముఖ్య లక్షణాల్ని పేర్కొనండి.

II. ఈ క్రింది వాటికి 15 పంక్తులలో సమాధానం రాయండి.

1. గిరిజన తెగలవారు బతుకు తెరువుకోసం చేసే పనుల్ని బట్టి వారి ఆర్థిక వ్యవస్థను వర్గీకరించండి.
2. మానవుల అతి ప్రాచీనమైన ఆర్థిక విధానం ఎలా ఉండేది ?
3. ఆహార సంగ్రాహక దశనుండి, ఆహార ఉత్పత్తి దశకు మార్పుచెందినప్పుడు మానవులమధ్య ప్రకృతి సంపద మధ్యా ఎటువంటి మార్పు లేర్పడ్డాయి ?
4. వేటపైన, ఆహార సంగ్రాహణపైనా ఆధారపడే సమాజాలలో ఆహార కొరత ఎందువల్ల ఏర్పడుతుంది?
5. తోటసేద్యం ఏ విధంగా ఉద్భవించింది ?

# భాగం – 19 : పరస్పరత, పునర్ పంపిణీ, వినిమయం

విషయక్రమం

19.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
19.1 పరిచయం
19.2 పంపిణీ వినిమయాల అర్థం
19.3 వినిమయ పద్ధతులలోని ప్రధాన రకాలు
19.4 పరస్పర సూత్ర వినిమయ పద్ధతి
19.4.1 సాధారణ పరస్పర వినిమయం
19.4.2 సమతూక పరస్పర వినిమయం
19.4.3 వ్యతిరేక పరస్పర వినిమయం
19.5 పునర్ పంపిణీపై ఆధారపడే వినిమయ పద్ధతి
19.5.1 పరిపాలనాపరమైన పునర్ పంపిణీ
19.5.2 నార్త్ అమెరికన్ ఇండియన్ జాతివారిలో నాయకుడు కాగోరువాడు తన తెగవారికి చేయు విందుపై ఆధారపడే వినిమయ పద్ధతి
19.6 మార్కెట్ పై ఆధారపడే వినిమయ పద్ధతి
19.6.1 మార్కెట్లు ద్రవ్య వినిమయం
19.6.2 ద్రవ్యం యొక్క సామాన్య ప్రయోజనం
19.6.3 ద్రవ్యంపై ఆధారపడే వినిమయ పద్ధతి
19.7 సారాంశం
19.8 నమూనా ప్రశ్నలు

B R A O U

## 19.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

వివిధ గిరిజన సమాజాలలో పంపిణీ వినిమయ విధానాలను పరిచయం చేయడం ఈ భాగం ముఖ్యలక్షణం. ఈ భాగం చదివిన తరువాత మీరు

1. వివిధ గిరిజన సమాజాలలో వస్తువులు, సేవలు ఏ విధంగా పంపిణీ, వినిమయం అవుతాయి అనే విషయాల్ని వివరించగలుగుతారు.
2. పంపిణీలోని పరస్పరత విధానంలో వివిధ గిరిజన సమాజాలు అనుసరించే మూడు రకాలైన పద్ధతులను వివరించగలరు.
3. గిరిజన తెగలలో ఉన్న పునర్ పంపిణీ, దానిలో ఉండే వివిధ రకాల పద్ధతుల్ని వివరించగలరు.
4. గిరిజన సమాజాలలో ఉన్న డబ్బుకు సంబంధించిన వినిమయ పద్ధతిని వివరించగలరు.

## 19.1 పరిచయం

గిరిజన తెగలవారు తమ బతుకు తెరువు కోసం ఎంతో కృషి చేస్తారు. ఈ పనుల్ని ఆధారంగా చేసుకొని శాస్త్రవేత్తలు ఆర్థిక వ్యవస్థల్ని రెండు రకాలుగా వర్గీకరించడం మనం తెలుసుకున్నాము. ఇవి కాక

ఆర్థిక విధానాల పరిణామాన్ని, వ్యాప్తిని, లక్షణాలను గురించి తెలుసుకున్నాము. ఈ భాగంలో గిరిజన సమాజాలలో వస్తువులూ, సేవలు ఏ విధంగా పంపిణీ వినిమయం అవుతాయి అనే విషయాల్ని గురించి తెలుసుకుందాము.

## 19.2 పంపిణ, వినిమయ పద్ధతి అర్థం

ఒక సమూహం లోపలకానీ, లేక వివిధ స్థానిక సమూహాల మధ్యకానీ వస్తువుల్నీ, సేవల్నీ కేటాయించడం లేక వినిమయం చేయడం అనే అంశాన్నే పంపిణీ లేక వినిమయ పద్ధతి అని పిలుస్తారు. ఒక ఆర్థికవ్యవస్థను పరిశీలించేటప్పుడు ఆ ఆర్థిక వ్యవస్థలో వివిధ సమూహాల మధ్య వస్తువులూ, సేవలూ ఏ విధంగా పరస్పరం బదిలీ అవుతూ ఉంటాయో తెలుసుకోవడం జరుగుతుంది.

## 19.3 ప్రధానమైన వినిమయ పద్ధతులు

కార్ల్ పొలన్యీ అనే ఆర్థిక చరిత్రకారుడు మూడురకాలైన వినిమయ సూత్రాల్ని గుర్తించాడు. అవి ఏమిటంటే (1) పరస్పరత (2) పునర్ పంపిణీ (3) మార్కెట్ వినిమయం. వీటిని గురించి కొన్ని విషయాల్ని తెలుసుకుందాం.

I పరస్పరత అనేది (Reciprocity) ఒకే రకమైన అంశాలమధ్య జరిగే వినిమయం. అంటే వ్యక్తులమధ్యా కుటుంబాలమధ్యా, బంధు వర్గాలమధ్యా, స్థానిక సమూహాలమధ్యా జరిగే వినిమయం పరస్పరత అనబడుతుంది. సమానమైన అంతస్థును కల్గి ఉన్న వ్యక్తులమధ్యా సమూహాలమధ్యా ఈ రకానికి చెందిన వినిమయం జరుగుతూ ఉంటుంది. పరస్పరత లేక పరస్పర వినిమయ సూత్రంపై ఆధారపడి ఉండే సమాజాలలో బహుమతి ఒకరికొకరు ఇవ్వడం జరుగుతుంది. వ్యక్తుల మధ్యా, సమాజాలమధ్యా ఏర్పడే బాధ్యతలవల్లే ఇటువంటి మారక విధానం ఉండడం జరుగుతుంది.

II పునర్ పంపిణీ (Redistribution) అనే పద్ధతిలో ఒక సమూహం ఇచ్చిన బహుమానాల్ని కానీ, ఆ సమూహం నుండి సేకరించిన వస్తువుల్ని కాని ఒక కేంద్రస్థానంలోకి చేర్చడం, ఆ కేంద్రస్థానం నుండి వాటిని సమాజానికి పంపిణీ చేయడం జరుగుతుంది. పునర్ పంపిణీవ్యవస్థ వస్తువులన్నీ ఒక దగ్గరకు చేరే కేంద్రాన్నీ, అక్కడి నుండి పంపడం చేసే పద్ధతినీ కలిగి ఉంటుంది.

III వస్తువుల్ని, సేవల్ని సరఫరా, డిమాండ్ సూత్రాల ననుసరించి వినిమయం చేసే పద్ధతి మార్కెట్ వినిమయ పద్ధతి అని పిలవబడుతుంది. వస్తువుల్నీ, సేవల్నీ డబ్బు విలువకట్టి అమ్మకంచేసే లక్షణం మార్కెట్టు వినిమయ పద్ధతిలో ఉంటుంది. మార్కెట్టు వినిమయం అనేది సంపూర్ణమైన ఆర్థిక పరమైన వినిమయం అని చెప్పాలి. ఇటువంటి మార్కెట్టు వినిమయ పద్ధతిలో పాల్గొనే వ్యక్తులు ఎక్కువగా ధనార్జన చేయాలనే దృక్పథాన్నే కలిగి ఉంటారు. మార్కెట్టులు ఉండే సమాజాలలో ఆర్థిక లక్ష్యాలకన్నా సామాజిక లేక రాజకీయ లక్ష్యాల ప్రాముఖ్యత తక్కువగా ఉంటుంది. ఇటువంటి సమాజాలలో వ్యవస్థాపన, కార్యకలాపాలు అనేవి పూర్తిగా ఆర్థిక ప్రయోజనాన్ని కలిగి ఉండడం జరుగుతుంది. ఈ రకమైన ఆర్థిక ప్రయోజనాలే ఒక సమూహం యొక్క సామాజిక జీవనంలో ప్రధానమైన లక్షణాలుగా పరిగణింప బడుతూ ఉంటాయి.

ప్రతీ ఆర్థికవ్యవస్థ ఇప్పుడు మనం చర్చించిన వినిమయ పద్ధతులలో ఒక్క దానినైనా కలిగి ఉండే లక్షణాన్ని పొంది ఉంటుంది. అయితే చాలా ఆర్థికవ్యవస్థలు ఈ వినిమయ పద్ధతులలోని రెండింటికానీ, మొత్తం మూడింటినీకానీ కలిగి ఉండడం జరుగుతుంది. అయితే సాధారణంగా వీటిలోని ఏదో ఒక వినిమయ పద్ధతి సమాజంలో ప్రాబల్యతను కలిగి ఉంటుంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

1. పంపిణి అంటే ఏమిటి ?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

2. ప్రధానమైన వినిమయ పద్ధతులేవి ?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

## 19.4 పరస్పర సూత్రంపై ఆధారపడే వినిమయ పద్ధతి

డబ్బు ప్రమేయం ఏమాత్రం లేకుండా ఇచ్చిపుచ్చుకునే పద్ధతినే పరస్పర వినిమయం అని పిలుస్తారు. ఇందులో బహుమానాలు ఇవ్వడం, సమాన విలువైన వస్తువుల్ని ఇచ్చిపుచ్చుకోవడం, స్వార్థంతో మోసంచేయడం అనే అంశాలుంటాయి. పరస్పర వినిమయం అనేది మూడు రూపాలలో ఉంటుంది. అవి ఏమిటంటే (1) సామాన్య పరస్పర వినిమయం (2) సమతూక పరస్పర వినిమయం (3) వ్యతిరేక సూత్ర వినిమయం.

### 19.4.1 సామాన్య పరస్పర వినిమయం

సామాన్య పరస్పర వినిమయంలో ఏమిఇచ్చారు, దానివిలువ ఎంత, దానిని ఎంత కాలంలో తిరిగి ఇవ్వాలి అనే విషయాల్ని లెక్కచేయడం అనే ప్రసక్తే ఉండదు. ఇటువంటి లావాదేవీలో ఆర్థికపరమైన ప్రయోజనాలకు తావులేదు. వెంటనే ప్రయోజనాన్ని పొందాలనే ఉద్దేశంకానీ, బుద్ధిపూర్వకంగా ఏదైనా వస్తువుని తిరిగి రాబట్టాలనే ఉద్దేశంకానీ ఉండకుండా ఇచ్చే బహుమతి సామాన్య పరస్పర వినిమయం అనబడుతుంది.

I మన సమాజంలో తల్లిదండ్రులమధ్యా వారి సంతానం మధ్యా ఉండే సామాన్య పరస్పర విధానం గురించి మనందరకూ తెలిసినదే. తలిదండ్రులు వారి సంతానానికి కావలసిన వస్తువుల్ని సేవల్ని అందచేస్తూ ఉండడానికి కారణం ఏమిటంటే సంతానంపై తలిదండ్రులకు గల వాత్సల్యం, వారిని పైకి తీసుకురావాలనే బాధ్యతా. తల్లి దండ్రులు వారి సంతానానికోసం ఖర్చుపెట్టే డబ్బును ఒక పట్టికగా తయారుచేయడం, ఆ డబ్బును తిరిగి వారినుండి వాపసుతీసుకోవాలను కోవడం జరగదు కదా ! అయితే తలి దండ్రులు వారి సంతానం నుండి కాంక్షించేది తమ యెడల కృతజ్ఞతాభావం, ప్రేమ, గౌరవం, వారి సంతానం ఆనందంగా ఉండడం అనేవి మాత్రమే.

II వేట-ఆహార సంగ్రహణపై జీవించే మలయన్ అడవులలో నివసించే సెమాయ్, కలహారీ ఎడారులలో నివసించే బుష్మెన్, కొన్ని ఎస్కిమో తెగలవారి సమాజాలలోని సామాన్య పరస్పర వినిమయంలో అనేక



BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి

పునర్ పంపిణీ అంటే ఏమిటి?

.....................................................................................................................................

.....................................................................................................................................

.....................................................................................................................................

.....................................................................................................................................

## 19.6 మార్కెట్టు వినిమయ పద్ధతి (Market Exchange System)

### 19.6.1 ద్రవ్య వినిమయంగా మార్కెట్టు వినిమయం (Market Exchange as Money Exchange)

మార్కెట్టు వినిమయం అనే దానిని ద్రవ్య వినిమయం లేక వ్యాపార వినిమయం అని పిలుస్తారు. ఈ వినిమయ పద్ధతి ఎప్పుడు పుట్టిందో తెలుసుకుందాం. ఆహార సంగ్రాహక ఆర్థికవ్యవస్థ సమర్థవంతంగా రూపొందిన కాలంలో మార్కెట్టు వినిమయ పద్ధతి ప్రారంభమయింది. ఆయా సమాజాలలోని ప్రజలకు సరిపడే ఆహార పదార్థాల్ని ఉత్పత్తి చేయడం కాకుండా, వారి అవసరాలకు సరిపోగా బాగా మిగిలే విధంగా ఆహారపదార్థాల్ని సేకరించడం లేక ఉత్పత్తి చేయడం జరిగే కాలంలో మార్కెట్టు వినిమయ పద్ధతి ప్రారంభమయిందని చెప్పాలి. ఈ కాలంలో ఆహార పదార్థాల్ని ఎల్లప్పుడు ఉత్పత్తి చేస్తూ ఉండేవారు. ఆహార పదార్థాల సరఫరా ఎక్కువ అవుతున్న కొద్దీ ప్రజలు చేసే కార్యకలాపాలలో మార్పులు ఏర్పడడం ప్రారంభమయింది. వివిధ రకాలైన చేతిపనులలోనూ, మతపరమైన పనులలోనూ, యుద్ధాలు చేసే పనులలోనూ ఎక్కువ నైపుణ్యాన్ని సంపాదించడానికి ప్రజలు ఎన్నో ప్రయత్నాల్ని చేయడం జరిగింది. ఆహారాన్ని ఉత్పత్తి చేసే వారి అవసరాలకు సరిపోగా మిగిలే విధంగా సర్వకాలంలోనూ ఆహార సరఫరాను చేయగలిగే విధంగా ఆర్థికవ్యవస్థ రూపొందినప్పుడు డబ్బును ఉపయోగించే ద్రవ్య వినిమయ పద్ధతి లేక వ్యాపార వినిమయ పద్ధతి ప్రారంభమయింది. ఇటువంటి సమాజాలలో జనసాంద్రత చాలా ఎక్కువగా ఉండడం, వ్యక్తులు ఒకరికొకరు సన్నిహిత సంబంధం కలవారై ఉండక అపరిచితులు కావడం జరుగుతుంది. ఇటువంటి సమాజాలలో చేతిపనులలోనూ, వివిధ రకాలైన వృత్తులలోనూ నైపుణ్యాన్ని సంపాదించిన వ్యక్తులుంటారు. వీరికి కావలసిన అవసరాల్ని ఎదుటివారు తీర్చగలుగుతారు. ఈ విధంగా అపరిచితులు ప్రత్యేక నైపుణ్యాన్ని కలిగి ఉండి పరస్పర అవసరాల్ని తీర్చగలిగే పరిస్థితి ఏర్పడినపుడు ద్రవ్య వినిమయ పద్ధతి సమాజాలలో ప్రవేశించిందని చెప్పవచ్చు.

### 19.6.2 సాధారణ ప్రయోజన ద్రవ్యం

మార్కెట్టు వినిమయం డబ్బుతో లేక సాధారణ ప్రయోజనం కలిగిన ద్రవ్యంతో కూడి ఉంటుంది. డబ్బు అనేది విభజింప తగిన, సులభంగా వేరొక చోటికి తీసుకుపోతగిన, విలకడ కలిగిన లక్షణాల్ని కలిగి ఉంటుంది. డబ్బు అనేది వినిమయ సాధనంగానూ, విలువకట్టే ఒక ప్రమాణంగానూ, కూడబెట్టే ధనంగానూ, ప్రాథమికమైన విధుల్ని నెరవేరుస్తుంది. వస్తువుల్ని అమ్మడంలోనూ, కొనడంలోనూ జరిగే వినిమయంలో డబ్బు ఒక సాధనంలాగా ఉపయోగపడుతుంది. కూడబెట్టిన ధనంగా డబ్బు పన్నులు కట్టడం, అప్పులు తీర్చడం వంటి విధుల్ని నెరవేరుస్తుంది. డబ్బు విలువకట్టే ఒక ప్రమాణంగా ఉంటూ వివిధ రకాలైన వస్తువుల యొక్క, సేవల యొక్క విలువల్ని సరిపోలుస్తూ ఉంటుంది. ఈ మూడు రకాలైన ప్రాథమిక విధుల్ని నెరవేర్చే డబ్బును 'సాధారణ ప్రయోజన ద్రవ్యం' అనీ అలా కాకుండా ఒకటి లేక రెండు విధుల్ని మాత్రమే నెరవేర్చే డబ్బును 'ప్రత్యేక ప్రయోజన ద్రవ్యం' అని పిలుస్తారు. సాధారణ ప్రయోజన ద్రవ్యం అనేది

BRAOU

కొద్దిపాటి సమాజాలలో మాత్రమే ఉంటుంది. అయితే ప్రత్యేక ప్రయోజన ద్రవ్యం అనేది అనేక గిరిజన సమాజాలలో ఉంటుంది.

సాధారణ ప్రయోజన ద్రవ్యంలో ఉండే డబ్బుతో అన్ని రకాలైన వస్తువుల్నీ, సేవల్నీ అక్కడికక్కడే వినిమయం చేయడం లేక సమతూక పరస్పర వినిమయ పద్ధతిని అనుసరించి ఉపయోగించడం కాని జరుగుతుంది. పరిమిత ప్రయోజన ద్రవ్యంలో ఉండే డబ్బుతో కొన్ని రకాలైన వస్తువుల్నీ, సేవల్నీ మాత్రమే అక్కడికక్కడే వినిమయం చేయడం కాని సమతూక వినిమయ పద్ధతిని అనుసరించి ఉపయోగించడం కానీ జరుగుతుంది. న్యూగినీయాలోని ఎకాగి అనే సమాజంలో కోణపు ఆకారాన్ని కలిగి ఉండి పసుపు పచ్చ రంగును కలిగిన గవ్వల్ని లావాదేవీలలో డబ్బుగా ఉపయోగిస్తారు. ఆహార పదార్థాల్ని, మచ్చిక చేసుకునే జంతువుల్నీ, పంటల్నీ, భూమినీ తదితర అనేక అంశాల్ని అమ్మడంలోనూ, కొనడంలోనూ ఈ గవ్వల్ని డబ్బుగా ఉపయోగిస్తారు. నష్టపరిహారాన్ని జరిమానానూ చెల్లించే వ్యవహారంలో ఈ గవ్వల్ని డబ్బుగా వాడడం జరుగుతుంది. గవ్వల రూపంలో ఉండే ఈ డబ్బు ఎకాగి సమాజంలో వస్తువులకూ, సేవలకూ విలువకట్టే ప్రమాణంగా తోడ్పడుతుంది. మనీసియాలోని కొన్ని సమాజాలలో గవ్వల రూపంలో ఉండే డబ్బును పందుల్ని కొనుగోలు చేయడం, అమ్మడం అనే వ్యవహారంలోనే ఉపయోగిస్తారు. అంటే ఒక వ్యక్తికి కావలసిన అన్నిరకాలైన వస్తువులూ, సేవలూ వినిమయం చేసుకోడానికి ఈ సమాజాలలో గవ్వల్ని ఉపయోగించడం జరగదు. అందువల్ల ఇది పరిమిత ప్రయోజన ద్రవ్యంగానే ఉపయోగపడుతుంది.

### 19.6.3 ద్రవ్య మారక పద్ధతి (Money Based System of Exchange)

జార్జి డాల్టన్ డబ్బును ఉపయోగించే గిరిజన తెగల పంపిణీ వ్యవస్థను మూడు రకాలుగా వర్గీకరించాడు అవి ఏమిటంటే (1) మార్కెట్టు రాహిత్య వ్యవస్థ (2) పరిమిత మార్కెట్టు వ్యవస్థ (3) ద్రవ్య ప్రాబల మార్కెట్టు వ్యవస్థ. వీటిని గురించి తెలుసుకుందాం.

1. మార్కెట్టు రహిత సమాజాలలోని పంపిణీ పద్ధతి పరస్పర వినిమయం, పునర్ పంపిణీ అనే రెండు ప్రధాన రూపాలలో ఉంటుంది. గొర్రెలూ, పశువులూ, బల్లాలు, గవ్వలు, కుక్కలూ, దంతాలూ, రాతి ఉంగరాలూ మొదలగు ప్రత్యేక ప్రయోజన ద్రవ్యాన్ని ఉపయోగించడం జరుగుతుంది. ఈ ద్రవ్యాన్ని కూడా అంత్యక్రియలూ, వివాహం మొదలగు వాటిలో ఇచ్చే బహుమానాలకు మాత్రమే ఉపయోగించడం జరుగుతుంది.

2. పరిమిత మార్కెట్టు వ్యవస్థ ఉండే సమాజాలలో మార్కెట్టు రహిత సమాజాలలో అనుసరించే పద్ధతుల్నే అనుసరిస్తూ ఉంటారు. ట్రోబ్రియాండ్ ద్వీపవాసులూ, రొస్సెల్ ద్వీపవాసులూ పరిమిత మార్కెట్టును కలిగి ఉంటారు. సమాజంలో ఉత్పత్తి అయిన వస్తువులలో కొద్దిపాటి వస్తువులే ఈ మార్కెట్టు పరిధిలోకి రావడం వల్ల వీటిని పరిమిత మార్కెట్టు అని పిలుస్తారు. భూమి, శ్రమ అనేవి ఈ మార్కెట్టులో జరిగే వ్యాపారంలోని అంశాలుగా ఉండవు. ఈ మార్కెట్టులో ప్రజలు తాము తయారు చేయలేని వస్తువుల్ని తమ దగ్గర ఉన్న వస్తువులతో మార్పిడి చేసి తెచ్చుకోవడం జరుగుతుంది. పరిమిత మార్కెట్టులు స్థానికంగా ఉంటాయి. ప్రజలు తమ స్నేహాల్ని తిరిగి ప్రారంభం చేసుకోడానికీ, చుట్టాల్ని చూడడానికి, ముచ్చట్లు చెప్పుకోడానికీ ఈ ప్రదేశంలో సమావేశమవుతూ ఉంటారు. ఇక్కడ జరిగే లావాదేవీలలో ప్రత్యేక ప్రయోజన ద్రవ్యాన్ని వాడతారు. ఈ లావాదేవీలు ఆర్థికపరమైనవి కావు. ఇవి సామాజికాంశాలతోటే నిర్ణయింపబడుతూ ఉంటాయి. ఈ పరిమిత మార్కెట్టులలోని వినిమయ సరఫరా, డిమాండు అనే సూత్రాల పైన ఆధారపడి ఉండదు.

3. సంపూర్ణ మార్కెట్టులు ఉన్న సమాజాలలో ద్రవ్యం యొక్క ఆధిపత్యం చాలా ఎక్కువగా ఉంటుంది. వ్యాపారం చేసే వస్తువులూ, సేవలలో భూమి, శ్రమ అనేవి కూడా ఉండడం జరుగుతుంది. సప్లయ్, డిమాండ్‌లకు సంబంధించిన యంత్రాంగమే ధరల్ని నిర్ణయించడం జరుగుతుంది. అయితే వ్యాపార

లావాదేవీలు ఎక్కడైనా జరగవచ్చు. పారిశ్రామిక సమాజాలలో మార్కెట్టు స్థలాల ప్రమేయం ఎక్కువగా ఉండదు. పారిశ్రామిక సమాజాలలోని వస్తువుల్ని కొనుగోలు చేయడానికీ, లేక అమ్మడానికీ ప్రజలందరూ ఒకే ప్రదేశంలో సమావేశం కానవసరం లేదు. ఇక్కడ వ్యాపారం అనేది వ్యాపార సూత్రాలపై ఆధారపడి ఉంటుంది. కానీ, వ్యాపారం జరిగే మార్కెట్టు ప్రదేశాలపై ఆధారపడి ఉండదు. అయితే గిరిజన సమాజాలలో పరిమిత మార్కెట్టులూ, లేక మార్కెట్టు ప్రదేశాలు మాత్రమే ఉంటాయి.

## 19.7 సారాంశం

ఒక సమూహం లోపల కానీ లేక వివిధ స్థానిక సమూహాల మధ్య కానీ వస్తువుల్నీ, సేవల్ని కేటాయించడం లేక వినిమయం చేయడం అనే అంశాన్నే పంపిణీ లేక వినిమయ పద్ధతి అని పిలుస్తారు. పరస్పరత, పునర్ పంపిణీ, మార్కెట్ వినిమయం అనేవి మూడు రకాల వినిమయ పద్ధతులు. పరస్పరత అనేది ఒకే రకమైన అంశాల మధ్య జరిగే వినిమయం. పునర్ పంపిణీ అనే పద్ధతిలో ఒక సమూహం ఇచ్చిన బహుమానాల్ని కానీ ఆ సమూహం నుండి సేకరించిన వస్తువుల్ని కానీ ఒక కేంద్రస్థానంలోకి చేర్చడం, ఆ కేంద్రక స్థానం నుండి వాటిని సమాజానికి పంపిణీ చేయడం జరుగుతుంది. వస్తువుల్నీ, సేవల్నీ సరఫరా డిమాండ్ సూత్రాల ననుసరించి వినిమయం చేసే పద్ధతి మార్కెట్ వినిమయ పద్ధతి అని పిలువబడుతుంది.

## 19.8 నమూనా ప్రశ్నలు

I. **ఈ క్రింది వాటికి 30 పంక్తులలో సమాధానాలు రాయండి.**

1. గిరిజన సమాజాలలోని వివిధ రకాలైన వినిమయ పద్ధతుల్ని పేర్కొనండి.
2. సాధారణ పరస్పర వినిమయ పద్ధతిని సోదాహరణంగా వివరించండి.
3. సమతూక పరస్పర వినిమయ పద్ధతిని సోదాహరణంగా వివరించండి.
4. వ్యతిరేక పరస్పర వినిమయ పద్ధతిని సోదాహరణంగా వివరించండి.
5. పునర్ పంపిణీ విధానాన్ని పేర్కొన్ని దానిలోని వివిధ రూపాల్నీ తెలియజేయండి.
6. "సాధారణ ప్రయోజన ద్రవ్యం"; "ప్రత్యేక ప్రయోజన ద్రవ్యం" అంటే ఏమిటో వివరించండి.

BRAOU

II. **ఈ క్రింది వాటికి 15 పంక్తులలో సమాధానాలు రాయండి.**

1. మార్కెట్టు సమాజాలూ, పరిమిత మార్కెట్టు సమాజాలూ, సంపూర్ణ మార్కెట్టు సమాజాలలోని వినిమయ పద్ధతుల్ని పేర్కొనండి.
2. వినిమయ పద్ధతి అంటే ఏమిటి?
3. పరస్పరత అంటే ఏమిటి?
4. పునర్ పంపిణీ అనే పదాన్ని వివరించండి.
5. మార్కెట్టు వినిమయ పద్ధతి అంటే ఏమిటి?
6. సాధారణ పరస్పర వినిమయం అంటే ఏమిటి?
7. సమతూక పరస్పర వినిమయం అంటే ఏమిటి?
8. వ్యతిరేక పరస్పర వినిమయం అంటే ఏమిటి?
9. మూగవస్తు మార్పిడి పద్ధతి అంటే ఏమిటి?
10. పునర్ పంపిణీ పద్ధతి అంటే ఏమిటి?

# ఖండం – VII

## రాజకీయ వ్యవస్థ


భాగం 20 : గిరిజన రాజ్యవ్యవస్థ లక్షణాలు, నాయకత్వ స్వభావం

భాగం 21 : గిరిజన రాజకీయ వ్యవస్థ రకాలు

భాగం 22 : గిరిజన చట్టం – న్యాయం


BRAOU

# భాగం-20 : గిరిజన రాజ్యవ్యవస్థ లక్షణాలు, నాయకత్వ స్వభావం

విషయక్రమం


20.0 లక్ష్యాలు , ఉద్దేశాలు

20.1 పరిచయం

20.2 గిరిజన రాజ్యవ్యవస్థ

20.2.1 రాజ్యవ్యవస్థ అంటే ఏమిటి. ?

20.2.2 గిరిజన రాజ్యవ్యవస్థ అంటే ఏమిటి ?

20.3 గిరిజన రాజ్యవ్యవస్థ లక్షణాలు

20.3.1 ప్రాదేశిక లక్షణం

20.3.2 వ్యవస్థాపన

20.3.3 నాయకత్వం

20.3.4 సంప్రదాయ లేక చట్టబద్ధ లక్షణాలు

20.3.5 సంఘర్షణలు

20.4 సారాంశం

20.5 నమూనా ప్రశ్నలు


## 20.0 ఉద్దేశాలు, లక్ష్యాలు

గిరిజన రాజ్యవ్యవస్థ భావనను పరిచయము చేయడం ఈ భాగం ముఖ్య లక్షణం

ఈ భాగం చదివిన తరువాత మీరు

1. రాజ్యవ్యవస్థ అంటే ఏమిటో, గిరిజన రాజ్యవ్యవస్థ ఏవిధంగా వుంటుందో వివరించగలరు.
2. వివిధ గిరిజన రాజ్యవ్యవస్థలలో నాయకత్వ స్వభావాన్ని వివరించగలరు.
3. గిరిజన రాజ్యవ్యవస్థ లక్షణాలను వివరించగలరు.

BRAOU

## 20.1 పరిచయము

ఇంతకు ముందు భాగంలో మనం గిరిజన ఆర్థిక వ్యవస్థల గురించి తెలుసుకున్నాము. ఈ భాగంలో గిరిజన రాజ్యవ్యవస్థ లక్షణాలను, నాయకత్వ స్వభావం గురించి తెలుసుకుందాం.

## 20.2 గిరిజన రాజ్యవ్యవస్థ

### 20.2.1 రాజ్యవ్యవస్థ అంటే ఏమిటి ?

గ్రీక్ భాషలో పొలిస్ అనే పదం నుండి ఆంగ్లభాషలో రాజ్యవ్యవస్థ అనే అర్థం వచ్చే Polity, విధానం అని అర్థం వచ్చే policy, రాజకీయాలు అనే అర్థం వచ్చే Politics అనే పదాలు ఏర్పడ్డాయి. రాజ్యవ్యవస్థ అంటే ఒక ప్రత్యేక ప్రదేశంలో నివసిస్తూ, ఒక రాజకీయ నాయకుని నాయకత్వంలో మనుగడ సాగించే ప్రజలని నిర్వచించవచ్చు.

ఒక రాజకీయ వ్యవస్థలో ఐదు ముఖ్య విషయాలు వుంటాయి. 1. దానికి ఒక నిర్దిష్ట ప్రాంతం వుటుంది. ఈ ప్రాంతం విస్తీర్ణం విషయంలోనూ, జనాభా విషయంలోనూ పెద్దదిగా గాని, చిన్నదిగా గాని వుండవచ్చు. 2. దానికి, దానిలోని విభాగాలకు వ్యవస్థాపన వుంటుంది. 3. ఏదో ఒక రకమైన నాయకత్వం వుంటుంది. 4. సంప్రదాయాలు లేక చట్టం కూడా వుంటుంది. నాయకుల నిర్ణయాలకు యీ సంప్రదాయాలు లేక చట్టానికి అనుగుణంగా అమలు చేస్తారు. 5. దానిలో అంతర్ రాజ్యవ్యవస్థ సంబంధాలు వుంటాయి.

ప్రతి రాజ్యవ్యవస్థలో ప్రజలందరికీ వర్తించే విధానం వుటుంది. ఈ విధానంలో ప్రజలకోసం చేపట్టే పనులకు మార్గదర్శకంగా సూత్రాలుంటాయి.

ప్రజలందరికీ వర్తించే విధానాన్ని రూపొందించడానికి చేపట్టే పనులు, సంఘటనలు అన్నీ కలసి రాజకీయ ప్రక్రియ ఔతుంది. రాజ్యవ్యవస్థ అములుచేసే విధానం అమలు జరుగుతున్న సమయంలో సంభవించే ప్రోత్సాహించడం, బలవంతంచేయడం, బుజ్జగించడం, వాదించడం, భయపెట్టడం, శిక్షించడం, గౌరవించడం, మొదలైన వాటితో కూడినదే రాజకీయ ప్రక్రియ. ఈ ప్రక్రియకు మూడు ప్రధాన లక్షణాలున్నాయి. 1. ఇది ప్రజలందరికీ చెందుతుంది. 2. ఇది లక్ష్యసాధనకు ఉద్దేశింప బడుతుంది. సాధించ వలసిన లక్ష్యమేమిటో, అవి ఏ విధంగా సాధించాలో నిర్ణయిస్తుంది. 3. అధికారాన్ని వివిధ విభాగాలకు కేటాయిస్తుంది. నిర్ణయాలు చేయడానికి, కార్యక్రమాలను అమలు చేయడానికి యీ అధికార విభజన జరుగుతుంది.

ప్రజలందరికీ వర్తించే విధానాన్ని రూపొందించి, అమలు చేయడానికి, రాజ్య వ్యవస్థ లక్ష్యాల సాధనకొరకై ప్రజలు కార్యక్రమాలను నిర్వర్తించే విధంగా చేయడానికి కృషిచేసే దానిని రాజకీయ వ్యవస్థాపన అంటారు. ప్రతి సమాజంలో యిది వుంటుంది. రాజ్యవ్యవస్థ ప్రధాన లక్ష్యాలు సమాజంలో శాంతి భద్రతలు కాపాడడం, అరాచకాన్ని అదుపు చేయడం. వివిధ రకాల సామాజిక వ్యవస్థలలో (జట్టు సమాజాలు, గిరిజన సమాజాలు, ఏకనాయకత్వం గల తెగలు, రాజ్యాలు) వేర్వేరు రాజకీయ వ్యవస్థాపనలు కనిపిస్తాయి.

BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి

1. రాజ్యవ్యవస్థను నిర్వచించండి.

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

2. రాజకీయ వ్యవస్థ ముఖ్య విషయాలేమిటి .

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

### 20.2.2 గిరిజన రాజ్యవ్యవస్థ

గిరిజన సమాజానికి చెందిన రాజ్యవ్యవస్థ ఒక జట్టు, గ్రామం, వంశం, సోదర సమాజం లేక తెగకు చెంది వుండవచ్చు. ఇది ఒక ప్రదేశానికి పరిమితమై, ఒక రాజకీయ నాయకుని అధీనంలో వుంటుంది.

## 21.2 వివిధ రకాల రాజకీయ వ్యవస్థలు

ఈ శతాబ్దం ప్రారంభంనుండి మానవశాస్త్ర నిపుణులు గిరిజన సమాజాలలోని రాజకీయవ్యవస్థను గూర్చి పరిశోధనలు చేస్తున్నారు. ఈ విషయంలో 1940 లో మేయర్ ఫోర్టెస్, అర్డర్ ఎవాన్స్ - ప్రీచర్డ్ సంపాదకత్వంలో వెలువడిన ఆఫ్రికన్ రాజకీయవ్యవస్థలపై గ్రంథం గిరిజన సమాజాలలో వివిధ రాజకీయ వ్యవస్థల క్రమబద్ధమైన పరిశీలనకు నాంది పలికింది. ఈ ఇరువురు రచయితలు గిరిజన సమాజాలలో జట్టు, రాజ్యరహిత సమాజం, రాజ్యం అనే మూడు ప్రాథమిక రాజకీయ వ్యవస్థలను గుర్తించారు. 1950 సంవత్సరం నుండి జరిగిన పరిశోధనలవల్ల గిరిజన సమాజాలలో రెండు రకాల ప్రాథమిక రాజకీయ వ్యవస్థలు వున్నట్లు తెలుస్తున్నది. అవి కేంద్రీకృతం కాని, కేంద్రీకృతమైన వ్యవస్థలు. వీటిలోని ఉప విభాగాలను 1960 సంవత్సరం నుండి స్పష్టంగా నిర్వచించడం జరిగింది.

కేంద్రీకృతం కాని రాజకీయవ్యవస్థలో అధికారం అనేక ప్రదేశాలలో కనిపిస్తుంది. కేంద్రీకృతమైన వ్యవస్థలో అధికారం ఒకేచోట కేంద్రీకరింపబడి వుంటుంది. కేంద్రీకృతం కాని రాజకీయవ్యవస్థను రాజ్యరహిత రాజకీయ వ్యవస్థ అని కూడా పిలుస్తారు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

రెండు రకాల రాజకీయవ్యవస్థలేవేవి ?

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

BRAOU

## 21.3 కేంద్రీకృతం కాని రాజకీయ వ్యవస్థ (Uncentralized Political Organization)

### 21.3.1 జట్టు వ్యవస్థ

అన్ని రకాల రాజకీయ వ్యవస్థలలో జట్టు వ్యవస్థ అతి సామాన్యమైనది. దీనిలో బంధుత్వం, రాజకీయ నిర్మాణం ఒకే రకంగా వుంటాయి. సంచార జీవనం గల గిరిజనులలో ఆహారాన్ని పోగుచేసి, వేటాడే ప్రజలలో జట్లు స్వయం ప్రతిపత్తి గల సమూహాలుగా ఉంటాయి. దీనిలో విడివిడి కుటుంబాలు వుంటాయి. ఈ జట్టు ఒక నిర్ణీత ప్రదేశంలో వుంటుంది. అక్కడ జనసాంద్రత అతి తక్కువ వుంటుంది. జట్టులోని వయోజన సభ్యులందరూ అంగీకారంతో నిర్ణయాలు చేస్తారు. జట్టులో వివిధ శ్రేణులు, శ్రమలో ప్రత్యేకత, రాజకీయవ్యవస్థ కనిపించవు. జట్టు నాయకులు సాధారణంగా అనేక రంగాలలో నైపుణ్యం కల్గినవారు తెలివితేటలు, నేర్పు అదృష్టం కలిగిన వారై వుంటారు. జట్టులో తప్పుచేసిన వారిని ప్రజాభిప్రాయంతో శిక్షించడం, క్రమబద్ధం చేయడం జరుగుతుంది.

జట్టు వ్యవస్థకు ఎస్కిమోల రాజకీయవ్యవస్థ మంచి వుదాహరణ. దీనిలో సభ్యులకు ప్రత్యేక పాత్రలంటూ వుండవు. ఎస్కిమోలు సాధారణంగా రక్తసంబంధం వల్లగానీ, వివాహంవల్ల గానీ, బంధువులుగావున్న దాదాపు 100 మంది సభ్యులతో కూడిన చిన్న జట్టుగా నివసిస్తారు. వీరి రాజకీయ వ్యవస్థలో షామాన్, (మంత్రగాడు), జట్టుపెద్ద ప్రముఖులు. షామాన్ ప్రాథమికంగా మత నాయకుడుగా వుండి, మతసంబంధమైన

నిషేధాలను ఉల్లంఘించిన వారిని శిక్షిస్తాడు. ఈ శిక్ష జట్టు నుంచి వెలివేయడం వరకూ వివిధ రూపాలలో వుంటుంది. జట్లు నుండి వెలివేయబడడం ఎస్కిమోలకు దాదాపు మరణశిక్షతో సమానంగా వుంటుంది. జట్టుపెద్ద వేట, నివాస స్థలం, జట్టుసభ్యుల పని మొదలైన విషయాలలో నిర్ణయాలు చేస్తాడు. కాని అతని అధికారం పరిమితంగా వుంటుంది. అతడు సభ్యుల ప్రవర్తనను గూర్చి ఎటువంటి నిర్ణయాలు చేయజాలడు. ఎస్కిమోలలో విభేదాలు తల ఎత్తితే వాటిని సామాన్యంగా ముష్టి యుద్ధాలతో, ఇతర రకాలైన పోటీలతో పరిష్కరించు కుంటారు. పోటీ జరుగు తున్న సమయంలో జట్టు సభ్యులందరూ హాజరై పోటీ నిబంధనలు అమలు జరిగేటట్లు చూస్తారు. ఉదాహరణకు ఒక స్త్రీ విషయమై ఇద్దరు పురుషులు తగాదాపడితే వారిద్దరూ ద్వంద్వ యుద్ధం ద్వారా ఆ తగాదాను పరిష్కరించుకుంటారు. మరీ తీవ్రమైన తగాదాలలో కొన్ని సమయాలలో కుటుంబాలమధ్య యుద్ధాలు జరగవచ్చు. దౌర్జన్యం, హత్య దొంగతనాలు వంటి నేరాలను తిరిగి తిరిగి చేసే వ్యక్తులను జట్టుకు ప్రమాదకరంగా పరిణమించిన సమయంలో మరణదండనకు గురిచేస్తారు. మరణశిక్షను జట్టులోని వ్యక్తికి అమలుచేస్తాడు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

జట్టు వ్యవస్థ అంటే ఏమిటి ?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

### 21.3.2 తెగ సంబంధమైన రాజకీయ వ్యవస్థ (Clan based Political Organisation)

గిరిజన రాజకీయ వ్యవస్థలలో తెగపై ఆధారపడిన వ్యవస్థ అనేక గిరిజన సమాజాలలో కనిపిస్తుంది. అనేక గిరిజన సమాజాలలో ప్రతి తెగా రాజకీయ అధికారాన్ని కల్గివుంటుంది. కొన్ని గిరిజన సమాజాలలో తెగల పెద్దలు ఒక మండలిగా ఏర్పడి ఆ సమాజంలోని తగాదాలను పరిష్కరించడం, ఇతర గిరిజన సమాజాలతో సంబంధాల విషయంలో తగిన చర్యలు తీసుకోవడం అనే బాధ్యతలు వహిస్తారు.

అమెరికాలోని విస్కాన్సిన్ రాష్ట్రంలో విన్నెబాగో రెడియిండియన్లలో 12 తెగలుండేవి. ప్రతి తెగకు నిర్దిష్టమైన రాజకీయ విధులుండేవి. ఈ రెడ్ ఇండియన్ల నాయకుడు తండర్ బర్డ్ తెగకు చెందివుంటాడు. ఈ తెగ సమాజంలో శాంతిభద్రతలను కాపాడే బాధ్యత వహించేది. వీరుల తెగ యుద్ధ సమయంలో నాయకత్వాన్ని అందించేది. బేర్ తెగ గ్రామాలలో రక్షక భటులను , వేట సమయంలో రక్షక భటులను, భఫెలో తెగ నాయకునికి సహాయకుణ్ణి, అందజేసేవి. పుట్ వాటర్ స్పిరిట్, ఎల్క్ తెగలు ఇంతకన్న తక్కువ ప్రాధాన్యత గల రాజకీయ విధులను నిర్వహించేవి

### 21.3.3. వంశంపై ఆధారపడిన రాజకీయవ్యవస్థ

తెగపై ఆధారపడిన రాజకీయ వ్యవస్థ వలెనే వంశంపై ఆధారపడిన రాజకీయ వ్యవస్థ కూడా వుటుంది. కాని ఇది తెగపై ఆధారపడిన వ్యవస్థవలె విస్తృతమైనది కాదు. నైజీరియాలో పండ్లతోటలను పెంచే తీవ్ తెగ ప్రజలు, సుడాన్‌లో పశు పాలకులైన "నూయర్" తెగ ప్రజలు వంశంపై ఆధారపడిన రాజకీయవ్యవస్థను కలిగివున్నారు.

నూయర్, తీవ్ తెగల ప్రజలలో వంశాలను అంతకంటే చిన్న ఉపశాఖలుగా విభజిస్తారు. ఉదాహరణకు న్యూయర్ తెగప్రజలు అనేక వంశాలకు చెందివున్నారు. ప్రతి వంశాన్ని మేజర్ వంశాలుగా, ప్రతి మేజర్

వంశాన్ని చిన్న వంశాలుగా, ప్రతి చిన్న వంశాన్ని అతి చిన్న వంశాలుగా విభజిస్తారు. అతి చిన్న వంశాల మూడు నుంచి 5 తరాలకు చెందిన ప్రజలు వుంటారు. అతి చిన్న వంశానికి చెందిన ప్రజలు ఒకే గ్రామంలో నివసిస్తూ ఒకరినొకరు సన్నిహిత బంధువులుగా భావిస్తారు. ఈ అతి చిన్న వంశాలు రాజకీయంగా స్వతంత్రమై వుంటారు. వీటికి ఎగువస్థానంలో కేంద్ర నాయకత్వం వుండదు.

పైన తెల్పిన వివిధ రకాల వంశాలు నిర్దిష్టమైన పేర్లను , ప్రాంతాన్ని ఉమ్మడి భావాలను కల్గివుంటాయి. ప్రతి విభాగం ఒక రాజకీయ సమూహంగా పనిచేస్తుంది.'ఏ' అనే అతిచిన్న వంశం ప్రజలు 'బి' అనే మరో అతిచిన్న వంశం ప్రజలతో పోరాడి నప్పుడు, ఎవరైనా మరణిస్తే పూజారి మాత్రమే దాని విషయంలో పరిష్కారం చేస్తాడు. కాని 'ఏ' అనే అతిచిన్న వంశం ప్రజలు 'సి' లేక 'డి' అతిచిన్న వంశం ప్రజలతో పోరాడినప్పుడు 'ఏ' మరియు 'బి' చిన్న వంశాల ప్రజలు కలసికట్టుగా తమ శత్రువులపై పోరాటం కొనసాగిస్తారు.

వివిధ అతిచిన్న వంశాల ప్రజల మధ్య తీవ్రమైన సంఘర్షణ ఏర్పడినప్పుడు తమకు అతి దగ్గరైన బంధువులు ఏ సమూహంలో వున్నారో దానితో ఇతర సమూహాల ప్రజలు చేరుతారు. ఈ రకమైన వ్యవస్థ బంధుత్వానికి ప్రాధాన్యత నిస్తుంది.

నూయర్ జాతి ప్రజలలో వర్గ సంఘర్షణలు సాధారణంగా జరుగుతాయి. వాస్తవానికి ఈ వర్గ సంఘర్షణలు అతిచిన్న వంశాల ప్రజల మధ్య జరుగుతూ వుంటాయి. ఒక అతిచిన్న వంశానికి చెందినవ్యక్తి హత్య చేయబడితే, దాని ఫలితంగా అంతర్ యుద్ధము జరుగుతుంది. నూయర్ తెగ ప్రజలు పోరాడడానికి సాధారణ కారణాలు ఒక ఆవు గురించి తగాదా లేక ఒక వ్యక్తి ఆవు లేక మేక మరొక వ్యక్తి పంట పొలంలో గడ్డి మేస్తుంటే పొలం యజమాని ఆ జంతువును కొట్టడం, లేక వ్యభిచారం, లేక వేసవిలో వీటికి వాటికి సంబంధించిన హక్కులు, లేక పచ్చిక మైదానాలపై హక్కులకు సబంధించి వుంటాయి. చిన్న తనం నుండే తమ తగాదాలను కొట్లాటద్వారా పరిష్కరించుకోవాలని పెద్దలు పిల్లలకు బోధిస్తారు. రక్తసంబంధమైన పోరాటాలలో సంఘటనలు సాధారణంగా ఈ క్రింది విధంగా వుంటాయి. ఒక వ్యక్తిని చంపిన తర్వాత హంతకుడు చిరుతపులి చర్మం నాయకుని (Leopard Skin Chief) గృహంలో ఆశ్రయం కోరుతాడు. ఆ నాయకుడు అతని చేతిపై బల్లెంతో రెండు నిలువుగాట్లను పెట్టి అతనిని హత్యావేరం నుండి పరిశుద్ధుణ్ణి చేస్తాడు. ఈ పనికి 'బిర్' అనిపేరు. నూయర్ ప్రజల సంప్రదాయాల ప్రకారం నాయకుని ఇంటిలో ఆశ్రయం పొందిన వ్యక్తిపై దాడిచేయకూడదు. కొన్ని రోజుల తర్వాత ఉద్రేకాలు చల్లారుతాయి. అప్పుడు నాయకుడు హంతకుని ఇంటికిపోయి మృతుని కుటుంబానికి 40 నుండి 50 పశువులను పరిహారంగా చెల్లించేందుకు ఒప్పందం చేస్తాడు. తర్వాత మృతుని కుటుంబానికి ఆ పరిహారాన్ని అంగీకరించేటట్టు నచ్చచెబుతాడు. మృతుని కుటుంబానికి ఈ పరిహారాన్ని ఒకే సారిగాని, వాయిదాలలోగానీ చెల్లిస్తారు.పోరాటంలో రెండు పక్షాలలో వ్యక్తులు చంపబడ్డప్పుడు కూడా మృతుల కుటుంబాలకు పరిహారంగా చెల్లిస్తారు.

హత్య జరిగినప్పుడు నాయకుడు మాత్రమేగాక అతని బంధువులు కూడా దానికి బాధ్యత వహిస్తారు. పరిహారం చెల్లించిన తర్వాత కూడా శతృత్వం మనస్సులో కొనసాగుతుంది. వర్గ సంఘర్షణలవల్ల వంశాల ప్రజలమధ్య శతృత్వం కల్గుతుంది. ఒక వ్యక్తి హత్యచేసినప్పుడు ఏమి జరుగుతుందో అతని బంధుత్వంపై, తెగలో అతని స్థానంపై ఆధారపడి వుంటుంది. వర్గ సంపురాణలవల్ల అనేక వంశాల ప్రజలు పరస్పరం కలహించు కొంటారు. అతిచిన్న స్థాయి వంశాలలో శత్రుత్వం పైస్థాయి వంశాల ప్రజలకు కూడా వ్యాపిస్తుంది.

పశువుల యాజమాన్యం వంటి ఇతర రకాలైన తగాదాలలో చిరుతపులి చర్మం నాయకుడు, ఇతర పెద్దలు, రెండు పక్షాలమధ్య చర్చల ద్వారా ఒప్పందం కుదర్చడానికి ప్రయత్నిస్తారు. అయితే వారి సూచనలను అమలుచేసేందుకు తగిన యంత్రాంగం లేదు. తమ నిర్ణయాలను అమలుచేసే అధికారం లేనప్పటికీ, వారు సమాజంలో ఘర్షణలను అంతం చేయడానికి, తప్పులు చేసినవారిని శిక్షించడానికి, సామాజిక భద్రతను నెలకొల్పడానికి ప్రజల ఆసక్తికి ప్రాతినిధ్యం వహిస్తారు. ప్రజాభిప్రాయం వారికి మద్దతుగా వుంటుంది. కాబట్టి

వారి నిర్ణయాలు సాధారణంగా అంగీకరించడం జరుగుతుంది. పరిష్కారం కుదరకపోతే అన్యాయం జరిగిందనుకొన్న పక్షం వర్గ సంఘర్షణ ప్రారంభిస్తుంది.

నూయర్ ప్రజలు నిర్దిష్టమైన చట్టాన్ని కలిగి వుండరు. ఆస్తి నష్టానికి, వ్యభిచారానికి, శరీరంలో ఏ భాగమైనా నష్టంపొందడానికి, హత్యకు సంప్రదాయబద్ధమైన పరిహారపు ఏర్పాట్లు మాత్రమే ఈ ప్రజలలో కనిపిస్తాయి . ఏ వ్యక్తులలో గానీ, మండలులలోగానీ, న్యాయపరమైన కార్యనిర్వాహక వర్గపరమైన విధులు కనిపించవు. చిరుతపులి చర్మపు నాయకుడు మధ్యవర్తిగా తగాదాలను పరిష్కరిస్తాడు. ఈ ప్రజలు సంప్రదాయ బద్ధమైన పద్ధతుల ద్వారా తగాదాలను పరిష్కరించుకొంటారు. వర్గ సంఘర్షణలను, చిరుతపులి చర్మపు నాయకుడు పరిష్కరిస్తాడు. హత్య మినహా మిగతా తగాదాలలో అతని పాత్ర ప్రాముఖ్యత కలిగివుండదు. అతని విధులు రాజకీయమైనవి అయినప్పటికీ అతనికి ఏ విధమైన రాజకీయాధికారం వుండదు. తెగలోని ప్రజలు అతడిని పవిత్రమైన వ్యక్తిగా మాత్రమే భావిస్తారు . హత్య జరిగినప్పుడు దానిలోని మంచి చెడులను అతను నిర్ణయించడు. అతడు మధ్యవర్తిగా మాత్రమే పనిచేస్తాడు. అయితే తన నిర్ణయాలను అమలుచేసే అధికారం కలిగి వుండడు.

న్యూయార్ ప్రజలలో ప్రభుత్వ శాఖలు, చట్టబద్ధమైన సంస్థలు, అభివృద్ధి చెందిన నాయకత్వం లేకపోయినా క్రమబద్ధమైన రాజకీయ జీవితం కనిపిస్తుంది. వారి రాజకీయవ్యవస్థ బంధుత్వ సంబంధాలతో సన్నిహిత సంబంధం కల్గివుంటుంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

వంశంపై ఆధారపడిన రాజకీయవ్యవస్థ కలిగివున్న తెగలేవి ?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

### 21.3.4 వయస్సుపై ఆధారపడిన రాజకీయవ్యవస్థ

ఈ రకమైన రాజకీయవ్యవస్థ ఆఫ్రికా, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, ఓషానియాలలోని గిరిజన సమాజాలలో కనిపిస్తుంది. సమాన వయస్సుకు చెందిన శ్రేణి ప్రజలు వయస్సు ఆధారంగా ఒక సమూహంగా ఏర్పడతారు. ఒకే వయస్సుకు చెందిన ప్రజలు వివిధ గ్రామాలకు చెందినప్పటికీ ఒక సమూహంగా వుంటారు. ప్రతి తెగలో వయస్సు ఆధారంగా రెండు మూడు సమూహాలు ఏర్పడవచ్చును. ప్రతి సమూహానికి నిర్దిష్టమైన రాజకీయ విధులు వుంటాయి. ఈ రకమైన రాజకీయ వ్యవస్థకు తూర్పు ఆఫ్రికాకు చెందిన కిప్సిగీలు మంచి ఉదాహరణ. ఈ తెగలో పురుషులు రెండు రకాల వయస్సుకు చెందిన సమూహాలుగా విభజింపబడుతారు. వీరులు, తెగ పెద్దలు ఈ రెండు సమూహాలలో ప్రజలు సభ్యులుగా వుంటారు. వీరులు దేశాన్ని రక్షించడం, అధిక సంతానోత్పత్తి ద్వారా, ఇతర తెగలకు చెందిన పశువులను వశం చేసుకోవడం ద్వారా తెగ సంపదను పెంపొందించడం అనే బాధ్యతలు కల్గివుంటారు. వయస్సు మళ్లిన తర్వాత వీరులు పెద్దల సమూహంలో చేరుతారు. తగాదాలను పరిష్కరించడానికి మండలికి అధ్యక్షత వహించడం మొదలైన విధులను నిర్వహిస్తారు.

### 21.3.5 సంఘాలపై ఆధారపడిన రాజకీయవ్యవస్థ

ఒకేరకమైన ప్రయోజనాలు గల రహస్య సంఘాలు, గిరిజన సోదరత్వాలు, సైనిక క్లబ్బులు కూడా గిరిజన సమాజాలలో రాజకీయవ్యవస్థకు ప్రాతిపదికలు కావచ్చును.

నాయకుల ఆత్మలనే దేవతలుగా భావిస్తారు. యుద్ధం, కరువుకాటకాలు వంటి ప్రమాదాలు ఏర్పడ్డప్పుడు నాయకుడు మరణించిన నాయకుల ఆత్మల సహాయాన్ని కోరుతాడు. ఉపనాయకులు, గ్రామపెద్దలు నాయకుని అనుమతితో వర్షాలు కురుపించమని తమ పూర్వీకులను కోరుతారు.

"హేహే" తెగలో దాదాపు 30 మంది ఉపనాయకులు ఉంటారు. వీరిలో శ్రేణులు వుండవు. గ్రామపెద్ద కూడా ఉపనాయకులవలెనే బాధ్యతలు నిర్వహిస్తాడు. అదనంగా అతనికి భూమిపై అధికారం వుంటుంది. గ్రామంలో వివాహ సంబంధమైన, కుటుంబసంబంధమైన తగాదాలను, దొంగతనం, వ్యభిచారం మొదలైన నేరాలను గ్రామపెద్ద పరిష్కరిస్తాడు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

రాజ్యం అంటే ఏమిటి ?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

రాజ్యాలకు, ప్రముఖ నాయకుల రాజకీయ వ్యవస్థలకున్న తేడాలేమిటి ?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 21.5 రాజకీయవ్యవస్థలో రకాలు–విధులు

జట్టు వ్యవస్థ, గిరిజన వ్యవస్థ నాయకవ్యవస్థ, రాజ్యవ్యవస్థ నుండి మనం తెలుసుకొనే ముఖ్య విషయం రాజకీయవ్యవస్థలు అతిసాధారణ స్థాయినుండి సంక్లిష్ట స్థాయికి అభివృద్ధి చెందుతాయని, స్థానిక అధికారం గల వ్యవస్థల నుండి విస్తృత ప్రాంతాలకు విస్తరించి వుంటాయని. అంతేగాక ఈ వివిధ వ్యవస్థలలో తాత్కాలిక మైన, పూర్తి అధికారాలు లేని రాజకీయ నాయకుల నుండి శాశ్వత పదవులు కలిగిన, ప్రత్యేక రాజకీయాధికారాలు కలిగిన నాయకుల వరకు మనకు కనిపిస్తారు.

జట్టువ్యవస్థ గల సమాజాలలో వేటగాళ్ళు, ఆహారం ప్రోగుచేసే ప్రజలు వుంటారు. జనసమ్మర్దం తక్కువగా వుంటుంది. ఈ ప్రజలలో సామాజిక తేడాలుండవు. వీరికి ప్రత్యేకమైన రాజకీయ అధికారులు వుండరు. ఈ ప్రజలు వస్తువులను ఇచ్చి పుచ్చుకొనే ఆర్థిక వ్యవస్థ కలిగివుంటారు.

గిరిజన వ్యవస్థ కలిగిన సమాజాలలో పోడు వ్యవసాయం చేసేవారు, పశువుల కాపరులు వుంటారు. వీరు తక్కువ జనసమ్మర్దం కలిగి చిన్న సమూహాలుగా నివసిస్తూ సాంఘిక సమానత్వాన్ని పాటిస్తుంటారు. వీరు కూడా వస్తువులను ఇచ్చి పుచ్చుకోవడం చేస్తుంటారు. వీరికి ప్రత్యేక అధికారాలు కలిగిన రాజకీయ అధికారాలు వుంటారు.



BRAOU

ప్రముఖ నాయకులు గల సమాజాలలో సాంద్రవ్యవసాయం చేసేవారు పశువులు కాపరులు వుంటారు. ఇక్కడ జనసమ్మర్దం సామాన్యంగా వుండి, ఈ ప్రజలు పెద్ద సమూహాలలో నివసిస్తుంటారు. ప్రజలలో వివిధ శ్రేణులుంటాయి. కొన్ని ప్రత్యేక అధికారాలు కలిగిన రాజకీయ అధికారులు వుంటారు.

రాజ్యాలు కలిగిన సమాజాలలో సాంద్రవ్యవసాయదారులు, పశువుల కాపరులు వుంటారు. ఈ ప్రజలలో జనసమ్మర్దం అధికంగా వుంటుంది. వీరు నగరాలను పట్టణాలను కలిగివుంటారు. వర్గం,కులం ఈ ప్రజలలో కనిపిస్తాయి. మార్కెట్‌లో వస్తువుల అమ్మకాలు, కొనుగోలు జరుగుతాయి. వీరు ప్రత్యేకాధికారాలు కలిగిన అనేక మంది రాజకీయ అధికారులను కలిగివుంటారు.

**విధులు**

అన్నిరకాల రాజకీయ వ్యవస్థలు నిర్వహించే విధులు ఈ క్రింది విధంగా వుంటాయి.

1. ప్రజలలో సమాజానికి అంగీకృతమైన ప్రవర్తనా నియమావళిని రూపొందించి అమలుచేయడం.
2. అధికారాన్ని, ప్రభుత్వశక్తిని వివిధ అధికార్లకు కేటాయించడం.
3. తగాదాలు పరిష్కరించడం.
4. ప్రవర్తనా నియమావళిని అవసరమైనట్లుగా మార్పుచేయడం.
5. వస్తువుల ఉత్పత్తిని, పంపిణీని నిర్వహించడం
6. వేట, నీటిసరఫరాకోసం బావులు, చెరువులు మొదలైనవి త్రవ్వించడం, బాగుచేయడం, రోడ్లు, దేవాలయాలు నిర్మించిడం మొదలైన ప్రజాహిత కార్యాలను నిర్వహించడం.
7. మతసంబంధమైన కర్మకాండను నిర్వహించడం.
8. మార్కెట్లను, వాణిజ్యానికి అవసరమైన ఇతర సౌకర్యాలను ఏర్పాటుచేయడం.
9. తమ భూభాగాన్ని శత్రువులనుంచి కాపాడడం, శత్రువులపై యుద్ధంచేయడం.

## 21.6 సారాంశం

గిరిజన సమాజాలలో జట్టు, రాజ్యరహిత సమాజం, రాజ్యం అనే మూడు ప్రాథమిక రాజకీయ వ్యవస్థలను మేయర్ ఫోర్టెస్, ఇవాన్స్ ప్రిచర్డ్ గుర్తించారు. 1950 సంవత్సరం నుండి జరిగిన పరిశోధనలవల్ల గిరిజన సమాజాలలో రెండు రకాల ప్రాథమిక రాజకీయవ్యవస్థలు వున్నట్లు తెలుస్తున్నది. అవి కేంద్రీకృతంకానీ రాజకీయవ్యవస్థలు, కేంద్రీకృతమైన వ్యవస్థలు. జట్టువ్యవస్థ, గిరిజన వ్యవస్థాపన కేంద్రీకృతంకాని రాజకీయ వ్యవస్థలు. సంచారజీవనం గల గిరిజనులలో ఆహారాన్ని పోగుచేసి, వేటాడే ప్రజలలో జట్టు వ్యవస్థాపన వుంటుంది. గిరిజన వ్యవస్థ కలిగిన సమాజాలలో పోడు వ్యవసాయం చేసేవారు, పశువులకాపరులు వుంటారు.

## 21.7 నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు వ్రాయుము.

1. మౌలికమైన రాజకీయ వ్యవస్థల రకాలను వివరింపుము.
2. జట్టువ్యవస్థ పనిచేసే తీరును వివరింపుము. ఉదాహరణ లిమ్ము.
3. గిరిజన వ్యవస్థ అనగానేమి ? కొన్ని ఉదాహరణలతో వివరింపుము.

4. గిరిజన రాజకీయ వ్యవస్థలో ప్రముఖ నాయకుని (Big-man)పాత్రను వివరింపుము.
5. ప్రముఖ నాయకుని ఆధ్వర్యంలోని రాజకీయ వ్యవస్థ (Chiefdom) ఏవిధంగా పనిచేస్తుందో తెల్పుము.
6. రాజ్యం కేంద్రీకృత రాజకీయ వ్యవస్థగా పనిచేసే తీరును వర్ణింపుము.
7. గిరిజన సమాజాలలో రాజకీయ వ్యవస్థలో రకాలను వివరింపుము.

II. క్రింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు వ్రాయుము.

1. కేంద్రీకృతం కాని రాజకీయ వ్యవస్థల లక్షణాలేవి ?
2. జట్టు వ్యవస్థ అనగా నేమి ?
3. గిరిజన వ్యవస్థ అనగా నేమి ?
4. ప్రముఖనాయకుని ఆధ్వర్యంలో రాజకీయ వ్యవస్థ ముఖ్య లక్షణాలేవి?
5. రాజ్యాం ప్రధాన లక్షణాలేవి ?
6. వయస్సుపై ఆధారపడిన రాజకీయ వ్యవస్థ (Age-grade) కిప్సీగీ ప్రజలలో ఏవిధంగా పనిచేస్తుందో వివరింపుము.
7. చెయెన్ వీరుల క్లబ్బుల రాజకీయ విధులను వివరింపుము.
8. కాపాకు ప్రజల రాజకీయ వ్యవస్థను వివరింపుము.
9. లువాపూలా ప్రజల రాజకీయ వ్యవస్థను వివరింపుము.

BRAOU

# భాగం - 22 : గిరిజన చట్టం–న్యాయం

విషయక్రమం


22.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
22.1 పరిచయం
22.2 చట్టం నిర్వచనం
22.2.1 చట్టం–సంప్రదాయం
22.2.2 చట్టం–సామాజిక నియంత్రణ
22.3 గిరిజన చట్టాల మూలం, స్వభావం
22.3.1 గిరిజన చట్టం ముఖ్య లక్షణాలు
22.3.2 గిరిజన, ఆధునిక చట్టాలకు మధ్య తేడాలు
22.4 ఓగియో, ఇఫుగావో జాతులలో న్యాయం, చట్టం
22.4.1 ఓగియో జాతిలో న్యాయం, చట్టం
22.4.2 ఇఫుగావో ప్రజలలో న్యాయం, చట్టం
22.5 సారాంశం
22.6 నమూనా ప్రశ్నలు


## 22.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

గిరిజన చట్టం–న్యాయాన్ని పరిచయం చేయడం ఈ భాగం ముఖ్య ఉద్దేశ్యం.

ఈ భాగాన్ని చదివిన తర్వాత మీరు

1. చట్టాన్ని నిర్వచించి, గిరిజన సమాజాలలో చట్టం, సంప్రదాయం ఒకటే అని వివరించగలరు.
2. గిరిజన చట్టం స్వభావాన్ని వివరించగలరు.
3. గిరిజన జాతి చట్టానికి, ఆధునిక చట్టానికి మధ్య తేడాలను వివరించగలరు.
4. రెండు ఉదాహరణల సహాయంతో చట్టం, న్యాయం అమలును వివరించగలరు.

BRAOU

## 22.1 పరిచయం

క్రిందటి భాగంలో మనం రాజ్యాంగ వ్యవస్థ, దాని వివిధ రకాలను, విధులను గురించి తెలుసుకున్నాము. ఈభాగంలో గిరిజన చట్టం న్యాయం గురించి తెలుసుకుందాము.

## 22.2 చట్టం నిర్వచనం

చట్టాన్ని ఒక సామాజిక ప్రమాణంగా నిర్వచించవచ్చు. అనుమతించిన హద్దులను దాటి దీనిని ఉల్లంఘిస్తే, సమాజంచే గుర్తింపు పొందిన వ్యక్తిగాని, సమూహం గాని నేరస్థులను నిర్ణయించి, వారిపై శిక్షలను విధిస్తారు. కాని గిరిజన సమాజాలలో ఎక్కువ భాగంలో చట్టబద్ధమైన సంస్థలు లేనందువల్ల గిరిజనచట్టం నిర్వచనాన్ని గూర్చి ఏకాభిప్రాయం లేదు. రాడ్‌క్లిఫ్‌బ్రౌన్ ఉద్దేశ్యంలో "కొన్ని సామాన్య సమాజాలలో చట్టం లేదు. కాని

శిక్షలతో కూడిన సంప్రదాయాలు కొన్ని వున్నాయి." దీనికి భిన్నంగా, గిరిజన సమాజాలలో వ్యక్తుల ప్రాణాలను, ఆస్తులను కాపాడడానికి, ఆగమ్యగమనాన్ని (Incest) నిషేధించ డానికి, వ్యభిచారం, యితర లైంగిక నేరాలకు శిక్షించడానికి, అత్యాశను నిరుత్సాహ పరచడానికి ప్రమాణబద్ధమైన నిబంధనలు ఉన్నాయి. ఇటువంటి నిబంధనలు ఆధునిక సమాజాలలో కూడా కనిపిస్తాయి. వీటిని ఉల్లంఘించిన వారికి ప్రాణభయం, శారీరక హాని, సమాజం నుండి వెలి, అదృశ్య శక్తులచే విధింపబడుతాయనే భీతి వుంటుంది.

చట్టం అమలులో వున్నదని చెప్పడానికి చట్టబద్ధమైన సంస్థలు వుండనవసరం లేదని హబ్ హౌస్, విల్సన్ భావించారు. మానవ ప్రవృత్తులను అదుపులో వుంచడానికి, మానవులు కొన్ని కట్టుబాట్లకు లోనై వుండడానికి కొన్ని నియమ నిబంధనలను చట్టం ఏర్పరస్తుందని మాలినోవిస్కీ వివరించాడు. మరొక విధంగా చెప్పాలంటే సంప్రదాయబద్ధ ప్రవర్తనకు విరుద్ధంగా మానవులు దౌర్జన్య పద్ధతులను అనుసరించి నప్పుడు చట్టం ఉపయోగించడం జరుగుతుంది.

### 22.2.1 చట్టం, సంప్రదాయం

చట్టాన్ని ముఖ్యంగా గిరిజన ప్రజల చట్టాన్ని, మానవుల ప్రవర్తనను క్రమబద్ధం చేసే సంప్రదాయ నిబంధనలనుండి వేరుచేయజాలం.

ఐతే చట్టం అనేది సంప్రదాయంలో భాగం అనుకోవడం కూడా సరికాదు. రెండు సంప్రదాయాలను పరిశీలిద్దాం. మధ్యాహ్న సమయంలో భోజనంచేయడం ఒకటి. మంత్రతంత్రాలను చేస్తున్నారని నేరారోపణ చేయబడ్డ వ్యక్తికి మరణశిక్ష విధించడం రెండవది. మొదటిదానిని అందరు అలవాటుగా అనుసరిస్తారు. రెండవదాని విషయంలో సంఘ వ్యతిరేకమైన చర్యలు యిమిడి ఉండడంవల్ల, నేరస్తునిపై సమాజం అతి కఠినమైన శిక్షను విధిస్తుంది. దీనిని బట్టి చట్టానికి, సంప్రదాయానికి తేడా తెలుస్తున్నది. భోజనం సమాయానికి చేయకపోతే ఎవరూ పట్టించుకోరు. కాని స్వార్థపూరితమైన సంఘవ్యతిరేక చర్యలకు పూనుకుంటే చట్టరీత్యా కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుంది.

సాధారణంగా ప్రతి సమాజంలో మానవుల సరియైన ప్రవర్తనను నిర్వచించే కొన్ని నిర్దిష్ట నిబంధనలు ఉంటాయి. ఈ నిబంధనలకు సంబంధించి కొన్ని విధి నిషేదాలు ఉంటాయి. అది మానవ ప్రవర్తనను సంప్రదాయబద్ధం చేస్తాయి.

నాగరికప్రపంచంలో చట్టం సాధారణంగా కొన్ని నేరాలను అణచివేయడానికి ఉద్దేశింప బడుతుంది. వీటిలో హత్య, దొంగతనం, ఇద్దరు భార్యలు కలిగిఉండడం, నిందాలేఖనం (Libel) అక్రమమైన చోట్ల వాహనాలు నిలపడం మొదలైన నేరాలు చేరివుంటాయి. అనాగరిక సమాజాలలో కూడా దొంగతనం, వ్యభిచారం, అగమ్యగమనం, హత్య వంటి నేరాలు జరుగుతూనే ఉంటాయి. అందువల్ల అన్ని రకాల సమాజాలలో మానవ ప్రవర్తనను క్రమబద్ధం చేయడానికి నియమ నిబంధనలు కనిపిస్తాయి. వీటికి లోబడి నడుచుకోవడం సులభం, లాభదాయకం గనుక ప్రజలందరు వాటికి అనుగుణంగా ప్రవర్తిస్తారు. పేరాస,భయం, ద్వేషం, అసూయ, లైంగిక వాంఛ వంటి కొన్ని ఉద్రేకాలను అణచివేయడానికి కొన్ని నిబంధనలు ఉంటాయి. మానవ ప్రవృత్తులు సామాజిక నిషేదాలను అధిగమించే స్వభావం కలిగిఉంటాయి. అటువంటి సమయాలలో సమాజం యీ ప్రవృత్తులను అదుపు చేయడానికి లేక వాటిని సామాజిక ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తుంది.

కొన్ని చిన్న సమాజాలు సంప్రదాయాలే గాని, చట్టాలను కలిగి ఉండవని రాడ్‌క్లిఫ్‌బ్రౌను తెలియ జేసాడు. నూయర్ (Nuer) తెగలో తగాదాల పరిష్కారం, నష్ట పరిహారం మొదలైన చెల్లింపు విషయాలకు సంబంధించి చట్టాలున్నాయని ఇవాన్స్-ప్రిచర్డ్ తెలియజేశాడు. కాని ఒక నూయర్ మరొకనిచే గాయపర్చబడితే, దానికి ప్రతీకారమే పరిష్కారం.



B R A O U

ప్రతి సమాజంలో కొన్ని నియమ నిబంధనలు ఉంటాయి. కొందరు వీటిని చట్టాలంటారు. మరికొందరు సంప్రదాయాలంటారు. ఇవన్నీ మనుషులు ఒక ప్రత్యేక పద్ధతిలో ప్రవర్తించేటట్లు చేస్తాయి. కొందరు వీటిని సంప్రదాయబద్ధమైన చట్టాలంటారు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

చట్టాన్ని నిర్వచించండి.

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

### 22.2.2 చట్టం, సామాజిక నియంత్రణ

మనిషిలో దౌర్జన్యపూరిత, వినాశకర ప్రవృత్తులను అణచి, సమాజంలో శాంతిభద్రతలను కాపాడడం చట్టం ప్రముఖంగా నిర్వర్తించే విధి. చిన్న నేరాలను అదుపుచేయడం, తగాదాలను పరిష్కరించడం, పరిపాలనా విధానాలను క్రమబద్ధం చేయడం చట్టం పరిధిలోకి వస్తాయి. కాని చట్టం సమాజం మనుగడకు అత్యావశ్యకమని అందరూ గుర్తించారు. ప్రభుత్వం శాంతిభద్రతలను కాపాడే బాధ్యత కలిగి ఉంటుంది. కాబట్టి చట్టం ప్రభుత్వంలో ఒక భాగంగా ఉంటుంది. చట్టం ప్రజల ప్రవర్తనా నియమావళిని నిర్దేశిస్తుంది. గనుక అది సామాజిక నియంత్రణ రంగానికి చెందివుంటుంది.

రాడ్‌క్లిఫ్ బ్రౌన్ ప్రకారం చట్టం రాజకీయంగా ఏర్పడ్డ సమాజానికి చెందిన శక్తిని లేక బలాన్ని క్రమబద్ధంగా ఉపయోగిస్తూ సామాజిక నియంత్రణను సాధిస్తుంది. అతని ఉద్దేశ్యంలో అన్ని సమాజాలు ఒకే రకమైన ప్రాథమిక నిబంధనలు కలిగి ఉంటాయి. అవి వ్యక్తుల ప్రాణాన్ని, కుటుంబ హక్కులను పరిరక్షిస్తాయి. న్యాయ స్థానాలు లేని సమాజాలలో కూడా చట్టానికి చెందిన నిబంధనలు ఉంటాయని గ్లక్‌మన్ పేర్కొన్నాడు. అటువంటి సమాజాలను అతడు చట్టరహితమైనవి రాడ్ క్లిఫ్ బ్రౌన్ జూరల్ సమాజాలని అభివర్ణించారు.

## 22.3 గిరిజన చట్టం పుట్టుక, స్వభావం

అనేక జాతులలో చట్టం ప్రణాళికాబద్ధంగా కాక, స్వతస్సిద్ధంగా పెరిగింది. ఒక వ్యక్తి ఒక ప్రత్యేక తరహా ప్రవర్తన రూపొందించినప్పుడు అది అతని విలక్షణత అవుతుంది. మరికొందరు దానిని అనుకరిస్తే, అది ఒక ఫాషన్‌గా మారుతుంది. తరువాతి తరం వారు కూడా దానిని అనుకరిస్తే, అది ఒక సంప్రదాయంగా రూపొందుతుంది. సంప్రదాయం చట్టంగా ఎప్పుడు మారుతుంది ? ఒక సంప్రదాయం యొక్క ఉల్లంఘణ సంభవించినప్పుడు, ఆ విషయంలో సామాజికమైన చర్యలు తీసుకోబడితే, ఆ సంప్రదాయం చట్టంగా రూపొందుతుందని హబెల్, లోయి అభిప్రాయపడ్డారు. అనగా చట్టం ఆచారాలు, సంప్రదాయాల ద్వారా క్రమంగా స్వతస్సిద్ధంగా ఏర్పడుతుందని చెప్పవచ్చు. నాగరిక సమాజాలలో వలె గిరిజన సమజాలలో శాసనాలు కనబడవు. వాటిలో సంప్రదాయబద్ధ చట్టాలే వుంటాయి. గిరిజన సమాజంలో చట్టం అంటే అక్కడి మొత్తం సంప్రదాయాలే అని హార్ట్‌లాండ్ అభిప్రాయం. చట్టాలు అమలులోకి వస్తే అవి ఏ శాసనసభ చేసినవో కాక మొత్తం సమాజం ఆమోదించినవని చెప్పాలి.

## 23.1 పరిచయం

క్రితం భాగంలో మనం గిరిజనులలోని రాజకీయ వ్యవస్థను గురించి తెలుసుకున్నాము. ఇప్పుడు మనము సమాజములోని అతి ముఖ్యమైన సామాజిక వ్యవస్థను గురించి తెలుసుకుందాము. మతం యొక్క నిర్వచనాలను, రూపాలను విధులను గురించి ఈ భాగంలో తెలుసుకుందాము.

## 23.2 నిర్వచనం

మతాన్ని చాలా మంది మానవ శాస్త్రవేత్తలు చాలా రకాలుగా నిర్వచించారు. వీటిలో తొలి నిర్వచనాలనీ, ఆధునిక నిర్వచనాలనీ రెండు రకాలైన నిర్వచనాలున్నాయి. అయితే విశ్వవ్యాపితమైన నిర్వచనాన్ని రూపొందిచడం కష్టమైన విషయం అని రుజువయింది. ఈ నిర్వచనాలలో కొన్ని భేదాలున్నప్పటికీ, మతంలో ఉండే అంశాల్ని వివరించడంలో ఈ అన్ని నిర్వచనాలూ ఒక ఒప్పందానికి వచ్చాయి. మతం అనేది ఒక విధమైన మానవ ప్రవర్తన అనే విషయాన్ని ఈ నిర్వచాలన్నీ పేర్కొన్నాయి. మతంలో మానవాతీత శక్తులకు సంబంధించిన విశ్వాసాలూ, సంస్కారాలూ అనే అంశాలుంటాయనీ, మతం అనేది మానవ సంస్కృతిలోని అంతర్భాగమనీ అన్ని నిర్వచనాలూ ఒప్పుకున్నాయి.

## 23.3 మతంలోని అంశాలు

BRAOU

### 23.3.1 విశ్వాసాలు (Beliefs)

మత విశ్వాసాలు అనేక రకాలుగా ఉంటాయి. సర్వాత్మ వాద విశ్వాసాలూ, జీవాత్మ వాద విశ్వాసాలూ, జీవాత్మ వాద విశ్వాసాలూ, ప్రకృతి ఆరాధన విశ్వాసాలూ, ఆధ్యాత్మిక విశ్వాసాలూ, టోటెమిక్ విశ్వాసాలూ అనే అనేక రూపాలలో మత విశ్వాసాలుంటాయి.

I. సర్వాత్మ వాద విశ్వాసం (Animstic Belief) ప్రకారం జీవులంకేకాక అ జీవులంకు కూడా ప్రాణం, ఆత్మ, వ్యక్తిత్వం అనేవి ఉంటాయి. ఈ ప్రకృతి అతీత శక్తులు ఆత్మలూ, దయ్యాలూ, దేవుళ్లూ అయి ఉంటాయి. ఈ అంశాలన్నీ మానవుల వలెనే ప్రవర్తిస్తాయని ప్రజలు నమ్ముతారు. వీటికి జ్ఞానం, కోర్కెలు, మానవులకు ఉండే భావోద్రేకాలూ కూడా ఉంటాయని ప్రజలు నమ్ముతారు. ఈ భూతాలు (Spirits) లేక ఆత్మలు చెట్లలోనూ, రాళ్లలోనూ, జంతువులలోనూ ఆవరించి ఉంటాయని ప్రజలు నమ్ముతారు. మానవులలో ఉండే ఆత్మ నిద్రసమయంలో తాత్కాలికంగానూ, మరణించినపుడు శాశ్వతంగానూ శరీరాన్ని విడిచి వెళ్ళిపోతాయని కూడా ప్రజలు నమ్ముతూ ఉంటారు. చనిపోయిన వారి ఆత్మలు దయ్యాలు (Ghosts) గా మారతాయని కూడా భావించడం జరుగుతుంది.

II. సర్వాత్మవాదం ప్రకారం అతీతమైన ఒక మానవాతీత శక్తి ఉంటుందనే ఉద్దేశం కూడా ఆయా సమాజాలలో ఉంటుంది. ఇటువంటి శక్తి మలినీషియన్లూ, పాలినీషియన్లూ మాన (Mana ) అని పిలుస్తారు. ఈ శక్తి ప్రపంచమంతా నిండి ఉంటుందనీ, అంతేకాకుండా ఈ శక్తి మనుషులలోనూ, స్థలాలలోనూ, జంతువులలోనూ, అనేక అజీవ పదార్థాలలోనూ కూడా ఉంటుందని భావిస్తారు. మలినీషియన్లు మాన అనేది మనుషులలో ఏదో రకంగా వచ్చి చేరుతుందని భావిస్తారు. అయితే పాలినీషియన్ల ఉద్దేశం ప్రకారం మాన అనేది తలిదండ్రుల నుండి సంక్రమిస్తుంది. మలినీషియన్ల ఉద్దేశంలో మనిషి సాధించే విజయంలో మాన అనేది కీలక పాత్రను నిర్వహిస్తుంది. పాలినీషియన్ల ఉద్దేశంలో మాన అనేది ఇటు మనిషి విజయానికి తోడ్పడడమేగాక, మనిషికి హానిని కూడా కలిగిస్తుంది.

III. ప్రకృతి ఆరాధన విశ్వాసం ప్రకారం ప్రకృతిలోని సూర్యుడూ, ఉరుములూ-మెరుపులూ, చెట్లూ, రాళ్ళు, పర్వతాలూ, నదులూ, మొదలైన అంశాలలో అనేక అంతర్గత శక్తులుంటాయనీ అందువల్ల వీటిని ప్రేమించడం, గౌరవించడం, ఆరాధించడం అనే వాటిని తప్పక ప్రజలు ఆచరించాలనే విశ్వాసాలు కూడా ఉంటాయి.

IV. టోటెమ్‌వాద విశ్వాసాన్ని గురించి తెలుసుకుందాం. టోటెమ్ వాదాన్ని నమ్మేవారు ఒక మొక్క కానీ, లేక ఒక జంతువుకానీ ఒక సమూహం యొక్క పితృదేవతగా కానీ లేక ఆ సమూహానికి చాలా దగ్గర సంబంధంగల అంశంగా కానీ భావించడం జరుగుతుంది. అందువల్ల ఆ టోటెమ్‌ను తప్పని సరిగా ప్రేమించడం, గౌరవించడం ఆరాధించడం అనే వాటిని ఆచరించవలసిఉంటుంది.

V. జీవాత్మ వాదం, సర్వాత్మవాదం, ప్రకృతి ఆరాధన అనేవి మానవాతీత అంశాలకూ, మానవాతీత శక్తులకూ సంబంధించి ఉంటాయి. అయితే ఆధ్యాత్మిక విశ్వాసాలు (Theostic Beliefs) అనేవి దేవుళ్లకు సంబంధించి ఉంటాయి. ఆధ్యాత్మిక విశ్వాసాల్ని రెండు వర్గాలుగా వర్గీకరించవచ్చు. అవి ఏమిటంటే (1) ఏక దేవతారాధన (2) బహు దేవతారాధన. బహు దేవతారాధన (Polytheisim) లో అనేక మంది దేవుళ్లను విశ్వసించడం జరుగుతుంది. అంటే బహుదేవతారాధన ఉన్న సమాజాలలోని ప్రజలు ఒకటికన్నా ఎక్కువ మంది దేవుళ్లున్నారని విశ్వసిస్తారు. ఇటువంటి సమాజాలలో అనేక మంది దేవుళ్లపైనా, పితృ దేవతలపైనా, మానవేతర శక్తులపైనా ప్రజలకు నమ్మకం ఉంటుంది. మరి కొన్ని సమాజాలలో ఒకే దేవుని నమ్మడం జరుగుతుంది. ఆ దేవుడే సర్వసృష్టికి కారకుడనీ, ఆతడే ఈ విశ్వం యావత్తునూ నడుపుతూ ఉంటాడనీ భావిస్తారు. ఇలా ఒకే దేవుని విశ్వసించే పద్ధతిని "ఏక దేవతారాధన" (Monotheism) అని పిలుస్తారు.

### 23.3.2 సంస్కారాలు (Rituals)

విశ్వాసాలకూ, సంస్కారాకూ చాలా దగ్గర సంబంధం ఉంటుంది. మతపరమైన సంకేతాలను వ్యక్తంచేసే చర్యలనే సంస్కారాలని చెప్పవచ్చు. మత పరమైన సంకేతాలు (Symbols) శబ్దపరంగానూ, శబ్దేతర పరంగానూ ఉంటాయి. దేవుళ్ళ యొక్క, శక్తుల యొక్క పేర్లూ, కొన్ని పదాలూ, దేవుని స్తుతించే పాటలూ మొదలగు శబ్దపరమైన (Verbal) సంకేతాలలో కొన్ని దివ్యశక్తులుంటాయని ప్రజలు భావిస్తూ ఉంటారు. మత సంకేతాలు శబ్దేతరంగా లేక భౌతిక వస్తురూపంలో కూడా ఉంటాయి. వేషాలూ, విగ్రహాలూ చిత్ర లేఖనలు, ఆభరణాలూ, శరీర అలంకరణలూ లేక ప్రకృతి పరమైన వస్తువులూ మొదలగు వాటిని ఈ శబ్దేతర లేక అశబ్ద (Non-Verbal) మత సంకేతాలు అని పిలుస్తారు.

I. మత సంస్కారాలు అనేక రకాలుగా ఉంటాయి. వాటిని గురించి కొంత తెలుసుకుందాం. ఒక వ్యక్తి ఒక అంతస్థుకు మారే సమయంలో నిర్వహించే సంస్కారాలూ; వ్యక్తులు తమ లాభం కోసం చేసే సంస్కారాలు; స్వస్థత చేకూర్చడం కోసం, మరియూ భవిష్యత్తునూ, భవిష్యత్తులో పొందగల అదృష్టాన్ని తెలియచేసే మంత్రగాళ్ళు చేసే సంస్కారాలూ మొదలైన వాటిని మత పరమైన సంస్కారాలకు ఉదాహరణలుగా చెప్పవచ్చు.

II. మానవాతీతమూ, అలౌకికమూ అయిన అనేక శక్తుల్ని వశపరచుకోడానికి లేక అదుపులో పెట్టడానికి అనేక ఆచారాల్ని పాటిస్తూ ఉండడం జరుగుతుంది. ఇలా ఆచరించే ఈ పద్ధతులు ఆయా సమాజాలలోని ప్రజల యొక్క అలవాట్లనే చెప్పాలి. ప్రార్థనలూ, బయటా ఆయావస్తువుల్ని లోబరుచుకునే ప్రయత్నాలూ. పురాణగాధల్ని చెప్పడం, వ్యక్తి యొక్క శారీరకపరమైన స్థితిగతులలో మార్పును తీసుకు వచ్చి అతనికి పూనకం వంటి శారీరక పరవశాల్ని తీసుకురావడం, సంగీతం నాట్యం, నాటకం మొదలైన వాటిని అనుసరించడం ద్వారా మానవాతీత అలౌకిక శక్తుల్ని ప్రసన్నంచేసుకోవడం లేక వాటిని అదుపు చేయడం జరుగుతూ ఉంటుందని మతాన్ని నమ్మేవారు భావిస్తూ ఉంటారు.

BRAOU

III. మతపరమైన విధుల్ని నిర్వహించడానికి ప్రత్యేకమైన వ్యక్తులుంటారు. వీరిని మత సంస్కార నిర్వాహకులు అని పిలుస్తారు. ఈ సంస్కార కర్తలు దేవుళ్ళకూ లేక అలౌకిక శక్తులకూ మానవులకూ నడుమ మధ్యవర్తులుగా పనిచేస్తారు. ఈ మత సంస్కారాల్ని కొన్ని సమాజాలలో సాధారణమైన వ్యక్తులే నిర్వహిస్తూ ఉంటారు. అయితే మరికొన్ని సమాజాలలో వీరు ప్రత్యేక నైపుణ్యంకలవారై ఉంటారు. మరికొన్ని సమాజాలలో ప్రత్యేక నైపుణ్యంగల వ్యక్తులు వ్యక్తులకూ, స్థానిక సమూహాలకూ, రాజకీయ సముదాయాలకూ నడుమ మధ్య వర్తులుగా పనిచేస్తూ ఉంటారు. ఈ ప్రత్యేక నిపుణులు మనుష్యులకూ, మానవాతీత శక్తులకూ సంబంధించిన కార్యకలాపాల్ని నిర్వహిస్తూ ఉంటారు.

మతపరమైన కార్యక్రమాల్ని నిర్వహించే వారిని రెండు రకాలుగా చెప్పవచ్చు. (1) ఆటవిక మాంత్రికుడు (Shaman) (2) పురోహితుడు (Priest). ఇద్దరూ వారి వారి వృత్తులలో నైపుణ్యాన్ని కలిగి ఉంటారు. ఇందులో ఆటవిక మంత్రగాడు పరిమితకాలం (Part-Time) ఈ వృత్తిని అవలంబించగా, పురోహితుడు పూర్తికాలం (Full Time) అదే వృత్తిలో కొనసాగుతూ ఉంటాడు.

(a) ఆటవిక మాంత్రికుడు వ్యక్తులకూ, మానవాతీత శక్తులకూ నడుమ మధ్యవర్తిగా పనిచేయడానికి కొంత సమయాన్ని కేటాయిస్తూ ఉంటాడు. ఇతడు తరచు తన కార్యకలాపాల్ని ఒంటరిగానే చేస్తూ ఉంటాడు. ఎందువల్లనంటే ఇతడు తన శక్తి యుక్తుల్ని ఒక వ్యక్తిగానే ఉపయోగిస్తాడు కానీ, ఒక సమూహానికి ప్రతినిధిగా మాత్రం కాదు. ఇటువంటి వారిని నాటు వైద్యుడూ మరియూ భూతవైద్యుడు అని కూడా పిలుస్తారు. ఆటవిక మాంత్రికుడు మానవాతీత శక్తుల నుండి ప్రతి పక్షంగా కొన్ని శక్తుల్ని సంపాయించుకుంటాడు. ఇతడు ధ్యానంలో ఉండగా ఇతనికి కొన్ని శక్తులు వశమవుతూ ఉంటాయి. ఆటవిక మంత్రగాళ్ళలో ఆడవాళ్ళూ, మగవాళ్ళూ కూడా ఉంటారు. దైవ ప్రేరణ ద్వారా కారణాల్ని కని పెట్టి, ఇంద్రజాలం (Magic) ద్వారా వీళ్ళు చికిత్స చేస్తూ ఉంటారు. ఒక మనిషికి అనారోగ్యం ఏర్పడ్డానికి అతనికి ఏదో ఒక దుష్టశక్తి ఆవహించిందని భావించి ఆ శక్తిని మనిషి శరీరం నుండి బయటకు పంపే పద్ధతిని అనుసరించడం ద్వారా వీళ్ళు చికిత్స చేస్తూ ఉంటారు. మనిషికి రోగాలు రావడానికి కారణం ప్రకృతి సిద్ధమైనదో, లేక మానవాతీత శక్తుల వల్ల ఏర్పడుతుందో ప్రజలకు తెలియక పోవడంవల్ల ఈ ఆటవిక మాంత్రికులు అన్ని రకాలైన రోగాలకూ నాటువైద్యం చేస్తూ ఉంటారు. వాతావరణాన్ని అదుపులో పెట్టడం వేటాడే జంతువులు ఎక్కడ లభ్యమవుతాయో తెల్పడం మొదలైన వాటిలో కూడా ఆటవిక మంత్రగాళ్ళు నైపుణ్యం కలిగి ఉంటారు.

(b) పురోహితుడు సమాజంలో సంస్కారాల్ని నిర్వహిస్తూ ఉంటాడు. ఇతడు ఒక సమూహం యొక్క ఆమోదం పొంది, ఆ సమూహానికి ప్రతినిధిగా ఉంటాడు. ఇతనికి సమాజం యొక్క అండ దండలు పూర్తిగా ఉంటాయి. ఇతడు ఒక మత వ్యవస్థకు చెంది ఉంటాడు. పురోహితుని వృత్తిని చేపట్టడానికి పూర్వం కొన్ని సంవత్సరాలపాటు ప్రత్యేకమైన శిక్షణను ఇతడు పొంది ఉంటాడు. సాంస్కృతికంగా వికాసంచెందిన పెద్ద సమాజాలన్నింటిలోనూ పురోహితులుంటారు. ఇటువంటి సమాజాలలో మతారాధన పద్ధతి క్రమబద్ధంగా ఉండడం, అనేక దైవిక సిద్ధాంతాలు రూపొంది ఉండడం, ప్రామాణికమైన సంస్కారాలు ఉండడం జరుగుతుంది. పెద్దగా సాంస్కృతిక వికాసం చెందని చిన్నచిన్న సమాజాలలో ఆటవిక మాంత్రికులూ తెగనాయకుడూ కుటుంబ పెద్ద మొదలైన వారే పురోహితుడు నిర్వహించే కార్యక్రమాల్ని నిర్వహించడం సాధారణంగా జరుగుతుంది. సాంస్కృతికంగా వికాసం చెందిన పెద్ద సమాజాలలో పురోహితుడు దైవసంబంధమైన విషయాలకు 'భాష్యం చెప్పే వ్యక్తి' (Interpreter) గా కూడా ఉంటాడు. దేవుళ్ళు సంతృప్తి చెందితే దైనందిన కార్యకలాపాలలో మానవులకు వారు సహాయాన్ని అందిస్తూ ఉంటారు. అందువల్ల పురోహితులు మానవాతీత దివ్యశక్తుల్ని ప్రార్థనలూ, బలులు మొదలగు వాటి ద్వారా సంతృప్తి పరిచి వాటి కృపకు మానవుల్ని పాత్రులుగా చేయడం జరుగుతుంది.

## మీఅవగాహనను పరీక్షించుకోండి

మతాన్ని నిర్వచించండి.

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

మతంలోని అంశాలేమిటి ?

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

## 23.4 మతం – దాని పుట్టు పూర్వోత్తరాలు

### 23.4.1 సర్వాత్మ వాదం (Animism)

సర్వాత్మ వాదం లేక ఆత్మ (Soul) ను నమ్మడం అనేదే అన్ని మతాలకూ మూలం లేక పునాది అని E.B టైలర్ పేర్కొన్నాడు. వీటిని గురించి కొంత వివరంగా తెలుసుకుందాం.

I. అతి ప్రాచీన కాలంలోని మానవులు తమ స్వప్నాలలోనూ, లేక వారు తదితర విధంగా పరవశం చెందినప్పటి సందర్భాలలో కానీ జరిగే సంఘటన గురించి వారు చేసే ఆలోచన కొన్ని నమ్మకాలు వారిలో ఏర్పడ్డానికి దారి తీశాయి. ఈ నమ్మకాల ప్రకారం మానవుని శరీరంలో రెండు ఆత్మలు ఉంటాయని వారు భావించేవారు. ఒక ఆత్మను "శారీరక పరమైన ఆత్మ" (Body Soul) అనీ, రెండవ ఆత్మను "స్వేచ్ఛగా సంచరించే ఆత్మ" (Free Soul) అనీ పిలుస్తూ ఉంటారు. శారీరక పరమైన ఆత్మ పగటి పూట పనిచేస్తూ ఉంటుందనీ, స్వేచ్ఛగా సంచరించే ఆత్మ నిద్రించే సమయంలో పనిచేస్తుందనీ ఈ ప్రాచీన మానవులు భావిస్తూ ఉండేవారు. ఆత్మ శరీరాన్ని పూర్తిగా వదలి పెట్టడం వల్ల మరణం సంభవిస్తుంది. శరీరం నుండి ఆత్మ విడిపోవడాన్నే మరణంగా భావించబడేది. ఈ విధంగా చూస్తే సర్వాత్మ వాదం అనేది మతం యొక్క మొదటి రూపం అని చెప్పాలి.

### 23.4.2 జీవాత్మ వాదం (Animatism)

R.R మారెట్ ఉద్దేశంలో జీవాత్మవాదం అతి ప్రాచీనమైన మత విధానం లేక మత రూపం. మారెట్ దృష్టిలో అతి ప్రాచీన కాలంలోని మానవులు ఒక అతీత శక్తిని విశ్వసించేవారు. ఈ అతీతశక్తి ప్రపంచంలో సర్వాధికారాల్ని కలిగి ఉంటుంది. ఈ అతీతశక్తి మానవులపై తన ప్రభావాన్ని ఎంతగానో చూపుతు ఉంటుంది. అయితే ఈ అతీతశక్తిని కొన్ని కొన్ని పరిస్థితులలో అదుపు చేయవచ్చని మారెట్ భావించాడు. జీవాత్మ వాదం సర్వాత్మ వాదం కన్నా ముందే పుట్టిందని మారెట్ పేర్కొన్నాడు.



BRAOU

మం[తతం[తాలను ఆరాధించడంపై ఆధారపడి ఉంటుంది. ఇటువంటి మత వ్యవస్థాపన ఆహార సం[గాహక సమూజాలలో ఉంటుంది. సాముదాయిక మతం అనేది వ్యక్తిపరమూ, మాం[తిక పరమూ, సాముదాయిక పరమూ అయిన ఆరాధనలపై ఆధారపడి నిర్వహింపబడుతూ ఉంటుంది. ఆహారాన్ని ఉత్పత్తి చేసే సమాజాలు ఇటువంటి మతాన్ని కలిగి ఉంటాయి. ఒలింపియన్ మత నిర్వహణ అనేది వ్యక్తిగత, మాం[తిక, సాముదాయిక, పురోహిత ఆరాధనలపై-ఆధారపడి ఉంటుంది. ఇటువంటి మతం పెద్ద పెద్ద సమాజాలలో ఉంటుంది. ఏక దేవతారాధన అనేది వ్యక్తిగతమూ, మాం[తికపరమూ, సాముదాయిక పరమూ, పురోహిత పరమైన అంశాల్ని ఆరాధించడంపై ఆధారపడి నిర్వహింపబడుతూ ఉన్నప్పటికీ ఇది ముఖ్యంగా దేవున్ని విశ్వసించడంపై ఆధారపడి ఉంటుంది. ఇటువంటి మతం జటిలమూ, వర్గబద్ధమూ అయిన సమాజాలలో ఉండడం జరుగుతుంది.

## 23.6 మత విధులు (Function of Relegion)

### 23.6.1 వివరణ

మతం యొక్క [ప్రధానవిధి వివరించడం. మతం వ్యక్తిగత జీవితానికి సంబంధించినటువంటి, సామూహిక జీవనానికి సంబంధించినటువంటి అనేక విషయాలను వివరంగా చెపుతుంది. మరణించిన తరువాత కూడా ఆత్మ జీవించడం, ఈ విశ్వం (Universe) యొక్క పుట్టుకా, అది నిరంతరం కొనసాగడం మొదలైన అనేక విషయాల్ని గురించి మతం అనేక వివరణల్ని ఇస్తుంది. అసలు ఈ విశ్వంలోని అనేక అంశాలు ఎలా పుట్టాయి, మనుషులు ఎల్లప్పుడు జీవించి ఉండకుండా ఎందుకు మరణిస్తారు, [పజలు రోగాలతో తదితర సమస్యలతో ఎందుకు బాధపడుతూ ఉంటారు మొదలైన అనేక విషయాలకు సరైన సమాధానం దొరకక మానవులు సతమతమవుతూ ఉంటారు. ఆదిమ సమాజం వారికి ఇటువంటి [పశ్నలకు ఇచ్చే సమాధానాల్ని మతం చెబుతూ ఉంటుంది. ఆదిమ సమాజాలలో ఇటువంటి [పశ్నలకు ఇచ్చే సమాధానాలు శా[స్త్ర బద్ధమైనవి కావు. ఇవి మానవాతీత, అలౌకికపరమైన (Supernatural) అంశాలపై ఆధారపడి ఉంటాయి. దీనికి కొన్ని ఉదాహరణల్ని తీసుకుందాం. ఒక ఏరు నీరు లేక ఎండిపోయిందనుకుందాం. ఆ ఏటిలో నివసించే భూతానికి కావలసిన కోర్కెల్ని తీర్చకపోవడం వల్ల ఏటి నుంచి ఆ భూతం (Spririt) అదృశ్యం అయిపోవడం వల్ల ఏరు ఎండిపోయిందని ఆదిమ తెగల వారు భావిస్తారు. భూకంపాలు రావడానికి కారణం [పజలు దేవతల్ని తగిన విధంగా సంతృప్తి పరచకపోవడమే. ఇదే విధంగా మనం ఇంకా ఎన్నో ఉదాహరణల్ని చెప్పుకుపోవచ్చు. ఇటువంటి విషయాలన్నీ [పపంచ వ్యాప్తంగా పవి[త కథలు (Sacred Stories) గా భావింపబడే పురాణగాథ (Myth)లలో మనకు గోచరిస్తూ ఉంటాయి.

BRAOU

### 23.6.2 భయాన్ని తొలగించడం

మానవుడు ఎల్లప్పుడూ అనేక రకాలైన బాధలకు లోనవుతూ ఉంటాడు. అనారోగ్యం, మరణం, ఆకలి, చలి శరీరబాధ మొదలైన అనేక రకాలైన బాధల్ని మానవులు సర్వకాల సర్వావస్థలలోనూ ఎదుర్కోవలసి వస్తుంది. మానవులు తమకు సంబంధించనటువంటి తాము [పేమించే వారికి సంబంధించినటువంటి అనేక బాధల్ని గురించి మానసికంగా ఎంతో ఆందోళన చెందుతూ ఉంటారు. ఈ మానసిక బాధలు మానసిక అసౌకర్యానికీ, ఆతృత (Anxiety)కీ, భయానికీ దారి తీస్తాయి. ఇటువంటి విషయాలు జరగడానికి గల కారణాన్ని దైవత్వ విషయం (Divination) వివరించడం, [పార్థన, ఆరాధన మొదలైన అంశాల ద్వారా ఈ బాధల్ని తొలగించడం జరుగుతూ ఉంటుంది. ఈ విధంగా ఏర్పడే బాధల్నీ, ఊహింపరాని పరిస్థితుల్నీ ఎదుర్కొనేందుకు మత విశ్వాసాలూ, మతాచరాలూ మనుషులలోని భయాన్ని తొలగించడంలో కీలక పా[తను నిర్వహిస్తూ ఉంటాయి. మత పరమైన విశ్వాసాల్ని కలిగి ఉండడం, మత పరమైన ఆ సంస్కారాల్ని ఆచరించడం వల్ల మానసిక పరమైన కలతలూ, ఆందోళనలూ మొదలగు వాటిని రూపు మాపడంతో మానవులు విజయాన్ని సాధించగలుగుతారు.

### 23.6.3 ఆచారాల్ని స్థిరపరచడం

మానవ సమాజాలలో కొన్ని ఆచారాలూ, కొన్ని విలువలూ ఉంటాయి. అయితే ఆ విలువలూ, ఆచారాలూ స్థిరపడితే సమాజం సవ్యంగా కొనసాగుతుంది. సమాజంలో ఉన్న వివిధ రకాలైన ఆచారాలలో కొన్నింటిని అనుసరించాలి. మరి కొన్నింటిని నిషేధించాలి. ఇలా కొన్ని ఆచారాల్ని అనుసరించడానికీ, మరికొన్ని ఆచారాల్ని నిషేధించడానికీ మతం కీలకపాత్ర వహిస్తుంది. అటువంటి ఆచారాల్ని స్థిర పరచడంలోనూ, వాటిని సమర్థించడం లోనూ మత విశ్వాసాలు ప్రధాన పాత్రను నిర్వహిస్తూ ఉంటాయి.

### 23.6.4 సామాజిక సమైక్యత

సమాజంలో సమైక్యత (Integration) ను సాధించడం కూడా ప్రధానమైన మత విధే. మతం అనేది ఒక సమాజ సభ్యులలో తామందరం ఒకటేననే భావాన్ని తమలో పరస్పర సహకారం ఉండాలనే ఉద్దేశాన్నీ కలుగచేస్తుంది. ముఖ్యంగా ఆదిమ సమాజాల విషయాన్ని తీసుకుంటే వారిలో సమైక్యతా, తామందరం ఒకే వర్గానికి చెందిన వారమనే భావం ఎక్కువగా ఉంటుంది. వారిలో సమైక్య భావం చాలా ఎక్కువగా ఉండడానికి కొన్ని ప్రధానమైన కారణాలున్నాయి. అవి ఏమిటంటే ఆదిమ తెగలోని వారందరూ ఒకే రకమైన మత విశ్వాసాల్ని కల్గి ఉండడం, ఒకే రకమైన మతాచారాల్నీ, మత సంస్కారాల్నీ ఆచరించడం అనేవే ప్రధాన కారణాలు. అయితే నాగరిక సమాజాలలో మత పరమైన సమైక్యత చాలా తక్కువగా ఉంటుంది. ఎందువల్ల నంటే నాగరిక సమాజాలలో అనేక రకాలైన మతాలుంటాయి. ఆయా మతాల లక్ష్యాలూ, ఆదర్శాలూ, మతాచార పద్ధతులూ, వేరువేరుగా ఉండడం వల్ల ఆయా మత సమూహాల మధ్యన సమైక్యత లేకపోగా అనేక ఘర్షణలకు దారి తీయడం జరుగుతుంది.

### 23.6.5 సాంస్కృతిక సమైక్యత

సాంస్కృతిక సమైక్యతను సాధించడం కూడా మత విధులలో ప్రధానమైనదే. అనేక పరస్పరాశ్రయ (Interdependent) మైన ఆచారాల సముదాయమే సంస్కృతి. ఒక సంస్కృతిలో ఉండే మత విషయాలు అనేక ఆచారాల్ని పరోక్షంగా సమైక్యపరుస్తూ ఉంటాయి. సామాజిక సమైక్యతకూ దీనికి కొంత భేదం ఉంది. సమాజంలోని వ్యక్తులను సమైక్య పరచడాన్ని సామాజిక సమైక్యత అంటారు. అయితే సాంస్కృతిక సమైక్యతలో ఆచారాల్ని సమైక్య పరచడం జరుగుతుంది. ఆదిమ సమాజాలన్నింటిలోనూ మతం సాంస్కృతిక పరమైన సమగ్రతను సాధిస్తుంది. ఆదిమ సమాజం యొక్క సంస్కృతిలోని అన్ని అంశాలలోనూ మతం చొచ్చుకుని పోతుంది. అయితే అభివృద్ధి చెందిన సమాజాలలోని ప్రజల దైనందిన జీవనంలో సంస్కృతి నిర్వహించే పాత్ర పరిమితంగా మాత్రమే ఉంటుంది. సామాజిక వ్యవస్థాపనలోని ప్రాథమిక సమస్యల్ని పరిష్కరించడంలో మతం ఒక సాధనంలా పని చేస్తుందని రైమండ్ ఫిర్త్ (Raymond Firth) అనే బ్రిటిష్ మానవ శాస్త్రవేత్త పేర్కొన్నాడు. అనిశ్చయత (Uncertainity)నూ, వ్యాకులతనూ తగ్గించడంలోనూ మానవుల మధ్యన ఉండే సంబంధాన్ని పటిష్ట పరచడంలోనూ, మానవ ప్రయత్నాలకు అర్థాన్ని వివరించడంలోనూ, నైతిక బాధ్యతలను తగిన విధంగా సమర్థించడంలోనూ మతం ఒక సాధనంగా పనిచేస్తుందని రైమండ్ ఫిర్త్ భావించాడు. ఏదో ఒక రూపంలో మత పరిష్కారాలు లేకుండా ఏ సమాజం తన ఉనికిని కొనసాగించలేదని రైమండ్ ఫిర్త్ ముగించాడు.

## 23.7 సారాంశం

మతం అనేది ఒక విధమైన మానవ ప్రవర్తన అనే విషయాన్ని ఈ నిర్వచనాలన్నీ పేర్కొన్నాయి. మతంలో మానవాతీత శక్తులకు సంబంధించిన విశ్వాసాలూ, సంస్కారాలూ అనే అంశాలుంటాయనీ, మతం అనేది మానవ సంస్కృతిలోని అంతర్భాగమనీ అన్ని నిర్వచనాలు ఒప్పుకున్నాయి. మత విశ్వాసాలు అనేక రకాలుగా ఉంటాయి. సర్వాత్మ వాద విశ్వాసాలు, జీవాత్మవాద విశ్వాసాలు, ప్రకృతి ఆరాధన విశ్వాసాలు,

BRAOU

వివిధ మానవ శాస్త్ర వేత్తల సిద్ధాంతాల్ని, మతం యొక్క విధుల్ని గురించి తెలుసుకున్నాము. ఈ భాగంలో ఇంద్రజాలాన్ని గురించి తెలుసుకుందాము.

## 24.2 ఇంద్రజాల నిర్వచనం

ఇంద్రజాలంను అనేకమంది మానవ శాస్త్ర వేత్తలు అనేక రకాలుగా నిర్వచించారు. వీరి నిర్వచనాల్ని తొలి నిర్వచనాలనీ, ఆధునిక నిర్వచనాలనీ రెండు రకాలుగా పేర్కొనడం జరిగింది. ఫ్రేజర్, మాలినోస్కీల నిర్వచనాలలో ముఖ్యమైనవి అనేక ఆధునిక నిర్వచనాలు ఇంద్రజాలం (Magic) అనేది ఒక విశ్వాసం అనీ, దీని ద్వారా మానవాతీత అలౌకిక శక్తుల్ని అదుపు చేయవచ్చుననీ పేర్కొన్నాయి. తొలి నిర్వచనాలు చేసిన ఫ్రేజర్, మాలినోస్కీల అభిప్రాయాలు కూడా ఖచ్చితంగా ఇదే రకంగా ఉన్నాయి. మరికొన్ని ఆధునిక నిర్వచనాల ప్రకారం మానవాతీత అలౌకిక శక్తుల్నీ, వాటి అధికారాల్నీ మాత్రమే గాక మానవాతీత అలౌకిక జీవుల్ని (Supernatural Beings) కూడా అదుపు చేసే విశ్వాసాల్నీ, ఆచరణల్నీ కలిగి ఉండేదానిగా ఇంద్రజాలాన్ని నిర్వచించారు. ఈ అభిప్రాయం ఫ్రేజర్, మాలినోస్కీల అభిప్రాయానికి భిన్నంగా ఉంది.

## 24.3 ఇంద్రజాలంలోని అంశాలు

**ఇంద్రజాలంలోని మూడు అంశాలు**

రైమండ్ ఫిర్త్ (Raymond Firth) అభిప్రాయం ప్రకారం ఇంద్రజాలంలో మూడు అంశాలుంటాయి. అవి ఏమిటంటే (1) ఇంద్రజాల వృత్తిపరుడు (2) సాధించవలసిన లక్ష్యం (3) ఇంద్రజాల సూత్రం.

### 24.3.1 ఇంద్రజాల వృత్తిపరుడు

ఇంద్రజాల వృత్తిపరుడు సాధారణమైన వ్యక్తి అయి ఉండవచ్చు, లేక ప్రత్యేక నైపుణ్యాన్ని కలిగిన ఆటవిక మాంత్రికుడు కానీ, లేక ఇంద్రజాలకుడు కానీ, లేక పురోహితుడు కానీ అయి ఉంటాడని రైమండ్ ఫిర్త్ పేర్కొన్నాడు. సాధారణంగా అనుసరించే పద్ధతుల ద్వారా ఒక పనిని సాధించ లేకపోయినపుడు ఆ పనిని అలౌకిక శక్తుల ద్వారా సాధించగలమని భావించినపుడు ఒక వ్యక్తి తనకు తాను కానీ, లేక నైపుణ్యం కల ఆటవిక మాంత్రికునీ లేక ఇంద్రజాలం చేసేవాడినీ, లేక పురోహితుని కానీ నియమించడం ద్వారా ఇంద్రజాలాన్ని చేయడం జరుగుతుంది.

### 24.3.2 ఇంద్రజాల లక్ష్యం

చాలా విషయాలలో కొన్ని లక్ష్యాల్ని సాధించడానికి ఆదిమ తెగల వారు ఇంద్రజాలాన్ని అనుసరిస్తూ ఉంటారు. రక్షణపరమైన లక్ష్యంగల ఇంద్రజాలం ద్వారా ఒక వ్యక్తికి హాని జరుగకుండా కాపాడడం కానీ లేక జబ్బుతో ఉన్న వ్యక్తికి చికిత్స చేయడం కానీ జరుగుతుంది. రెండవది ఉత్పాదక పరమైన లక్ష్యాన్ని కల్గిన ఇంద్రజాలం. వేటాడడంలోనూ, అధికంగా పంటల్ని పండించడంలోనూ, తగిన వర్షాల కొరకూ చివరకూ ప్రేమ విషయంలోనూ విజయాన్ని సాధించడానికి చేసే ఇంద్రజాలం ఉత్పాదక పరమైనది మూడవ రకమైన లక్ష్యం నాశనం చేయడానికై ఉద్దేశింపబడుతుంది. తమ శత్రువులనూ, విరోధులనూ అంతమొందించాలని చేసే ఇంద్రజాలం వినాశ పరమైన లక్ష్యాన్ని కలిగి ఉంటుంది.

### 24.3.3 ఇంద్రజాల సూత్రాలు

ఇంద్రజాల సూత్రాలలో మూడు అంశాలుంటాయని రైమండ్ ఫిర్త్ పేర్కొన్నాడు. అవి ఏమిటంటే (1) ఉపయోగించే వస్తువులు – వీటిని పరికరాలూ లేక మందులు (Medicines) అని పిలుస్తారు. (2) చేసే



BRAOU

పనులూ లేక చర్యలు - వీటిని సంస్కారాలని పిలుస్తారు (3) మాటల రూపంలో ఉండేవి - వీటిని మంత్రాలు (Spells) అని పిలుస్తారు.

ఇంద్రజాలంలో వాడే మందులు అనేక రకాలుగా ఉంటాయి. ఇవి అరుదుగా, ఉంటాయి. వీటిని సంపాదించడమనేది కష్టతరమైన విషయం ఇంద్రజాలంలో అనుసరించే చర్యలూ లేక సంస్కారాలనేవి చాలా సూక్ష్మంగా ఉండవచ్చు, లేక క్లిష్టం (Complex)గా కూడా ఉండవచ్చు. ఇంద్రజాలంలో ఒకే సంస్కారం కానీ, వరుస క్రమంలో పాటించే అనేక సంస్కారాలు కానీ ఉండవచ్చు. ఈ సంస్కారాలు స్వల్ప కాలంలో ముగిసేవి కావచ్చు లేక సుదీర్ఘ కాలం పాటు కొనసాగేవి అయి ఉండవచ్చు. ఇంద్రజాలంలో ఉపయోగించే మంత్రం కొన్ని పదాల్నీ మరియూ సంపూర్ణ వాక్యాల్నీ కలిగి ఉంటుంది. ఇవి స్థిరంగానూ, ఒకే రీతిగానూ ఉంటాయి.

ఇంద్రజాలం యొక్క మహత్తర శక్తి యావత్తూ మంత్రంలోనే ఉంటుందని మాలినోస్కీ పేర్కొన్నాడు. మంత్రం అనేది ఒక ప్రత్యేకమైన భాషలో ఉండడం వల్ల ఇది ఒక రహస్యమైన అర్థాన్ని కలిగి ఉంటుంది. మామూలు ప్రజలు మంత్రంలో ఉన్న విషయాన్ని అర్థం చేసుకోలేరు.

ఏ ఇంద్రజాల సూత్రంలోనైనా మందులూ, సంస్కారాలూ, మంత్రాలూ దాదాపు అన్ని సమయాలలోను ఉంటాయి. అయితే వీటిలో ఏవి ఎక్కువగా ఉంటాయి, ఏవి తక్కువగా ఉంటాయి అనే విషయం ఇంద్రజాల సూత్రాల్ని బట్టీ, ఆయా సమాజాల్ని బట్టి మారుతూ ఉంటాయి. ఆఫ్రికా ఖండంలోని అనేక సమాజాలలోని ఇంద్ర జాలంలో మందులు ప్రధాన పాత్ర వహిస్తాయి. అయితే మలేషియా, మైక్రోనేసియా, పాలినేసియాలలోని అనేక సమాజాలలో ఆచరించే ఇంద్రజాలంలో మంత్రం ప్రధాన పాత్ర వహిస్తూ ఉంటుంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

1. ఇంద్రజాలాన్ని నిర్వచించండి.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

2. ఇంద్రజాలంలోని అంశాలేమిటి?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 24.4 ఇంద్రజాల రూపాలు

### 24.4.1 ఫ్రెజర్ వర్గీకరణ

సర్ జేమ్స్ జార్జి ఫ్రెజర్ (Sir James George Frazer) ఇంద్రజాలంలో అనుసరించే నియమాల్ని ఆధారం చేసుకుని ఇంద్రజాలాల్ని ప్రధానమైన రెండు రూపాలుగా వర్గీకరించాడు. ఇంద్రజాల సూత్రం రెండు సిద్ధాంతాలపై ఆధారపడి ఉంటుందని ఫ్రెజర్ పేర్కొన్నాడు.

BRAOU

(I) ఒక వస్తువుకు సంభవించిన విషయం, అదే వస్తువును పోలియున్న ప్రతి రూపానికి కూడా సంభవిస్తుంది. ఒక దాని ఫలితం (Effect) దాని కారణం (Cause)ను పోలి ఉంటుంది. దీనిని "సాదృశ్య సిద్ధాంతం" (Law of Similarity) అని పిలుస్తారు.

(II) ఒకసారి సంబంధం ఉంటే ఆ సంబంధం ఎప్పుడూ కొనసాగుతుంది అంటే వస్తువులు కానీ లేక శరీర భాగాలు కానీ కలిసి ఉన్నప్పుడు కలిగిన సంబంధాన్నే అవి భౌతికంగా వేరుపడి దూరంగా ఉన్నప్పుడు కూడా కలిగి ఉంటాయి. దీనిని "సాంక్రమిక సిద్ధాంతం" (Law of Contagion) అని పిలుస్తారు.

ఈ రెండు సిద్ధాంతాల్ని ఆధారం చేసుకుని ఇంద్రజాలాన్ని ఫ్రేజర్ రెండు రకాలుగా వర్గీకరించాడు. సాదృశ్య సిద్ధాంతంపై ఆధారపడి ఉన్న ఇంద్రజాలాన్ని అనుకరణ ఇంద్రజాలమనీ; సాంక్రమిక సిద్ధాంతంపైన ఆధారపడిన ఇంద్రజాలాన్ని సాంక్రమిక ఇంద్రజాలమనీ ఫ్రేజర్ పేర్కొన్నాడు.

అనుకరణ ఇంద్రజాలం అనేది సర్వసాధారణంగా అందరికీ తెలుసున్నదే. శత్రువుల్ని నాశనం చేయడానికి, లేక వారిని గాయపరచడానికి వారిని పోలిన బొమ్మల్ని తయారు చేసి వాటిని నాశనం చేయడం, గాయపరచడం వంటి ఇంద్రజాలం పద్ధతుల్ని మానవులు అనేక యుగాలుగా అనుసరిస్తున్నారని ఫ్రేజర్ పేర్కొన్నాడు. ఒక మనిషి ప్రతిబింబానికి కానీ, లేక అతనిని పోలే బొమ్మకు కానీ గాయం చేస్తే ఆ మనిషికి గాయం ఏర్పడుతుందని; ఒక మనిషి ప్రతిబింబాన్ని లేక అతనిని పోలిన బొమ్మను కానీ నాశనం చేస్తే ఆ మనిషి చనిపోతాడనే నమ్మకం పైన అనుకరణ ఇంద్రజాలం ఆధారపడి ఉంటుంది.

ఇక సాంక్రమిక ఇంద్రజాలం గురించి తెలుసుకుందాం. ఒక మనిషి శరీరంతో ఒకప్పుడు సంబంధం గల అంశాలు అవి ఆ మనిషి నుండి వేరుపడి దూరంగా ఉన్నప్పటికీ ఆ సంబంధం కొనసాగుతూనే ఉంటుందన్న నమ్మకంపైన సాంక్రమిక ఇంద్రజాలం ఆధారపడి ఉంటుంది. మనిషి గోళ్లు, రోమాలు మొదలైనవి అతని నుండి వేరు పడి దూరంగా ఉన్నా అవి అతనితో గల సంబంధాన్ని కోల్పోవడం జరగదనే నమ్మకం ఈ ఇంద్రజాలానికి సంబంధించినదే.

అనుకరణ ఇంద్రజాలాన్ని అనుసరిస్తున్న భారత దేశంలోని ఆదిమ తెగలు అనుసరించే కొన్ని పద్ధతుల్ని ఉదాహరణలుగా పరిశీలిద్దాం. ఛోటా నాగపూర్‌లోని ఒరాన్ (Oroaon) తెగవాళ్లు వర్షం కావాలనుకున్నప్పుడు కొండ శిఖరంపైకి వెళ్ళి అక్కడ ఒక కోడిని కానీ లేక ఒక పందిని కానీ బలి ఇచ్చి అక్కడి నుంచి పెద్ద పెద్ద రాళ్లను కిందకు దొర్లిస్తారు. ఈ రాళ్ళు కిందకు పడే సమయంలో పెద్ద శబ్దాన్ని చేస్తాయి. ఉరుముల శబ్దాన్ని చేస్తూ వర్షాన్ని కురిపిస్తాయి. ఈ రాళ్ళను కిందకు దొర్లించడం అనేది ఉరుముల శబ్దాన్ని పోలి ఉంటుందని తరువాత కొంత కాలానికి వర్షం వస్తుందనీ భావించి ఇటువంటి ఆచారాల్ని పాటించడం జరుగుతోంది. ఛోటా నాగపూర్‌లోని "హో" అనే ఆదిమ తెగల వాళ్ళు మేఘాల్ని "పొగ" (Smoke)తో పోలుస్తారు. వర్షం కురవాలంటే మేఘాలుండాలి కదా! అందువల్ల వీళ్లు వర్షం కావాలనుకున్నప్పుడు మేఘాల్ని పోలే పొగరావడం కోసం పెద్ద పెద్ద మంటల్ని పెడతారు.

సాంక్రమిక ఇంద్రజాలాన్ని భారత దేశంలోని అనేక తెగల వారే కాకుండా, ప్రపంచమంతటిలోనూ ఉన్న తెగల వారు అనుసరిస్తూ ఉంటారు. అనేక ఆదిమ తెగలకు చెందినవారు ఒకరి దుస్తుల్ని మరొకరు ధరించడం జరగదు. వారలా చేసేది ఆరోగ్య సూత్రాల్ని అనుసరించడం కోసం కాదు. ఇది ఇంద్రజాలంపైన ఉండే నమ్మకాన్ని బట్టి మాత్రమే వారు ఒకరి దుస్తుల్ని మరొకరు ధరించరు. ఎవరైతే తొలిసారిగా ఆ దుస్తుల్ని ధరిస్తారో వారి శరీరంలోని ఒక భాగంగా ఆ దుస్తుల్ని చూడడం జరుగుతుంది. ఒక వ్యక్తి తీసివేసిన గోళ్ళు, రోమాలు, శరీరం నుంచి వెలువడిన ఏ పదార్థమైనా కూడా బయటికి వచ్చినప్పటికీ ఆ వ్యక్తికి చెందినవిగానే భావించడం జరుగుతుంది. ఒకప్పుడు శరీరంలో భాగంగా ఉండేవన్నీ, ఎల్లప్పుడూ ఆ శరీరం యొక్క భాగాలుగానే భావిస్తూ ఉంటారు. అంటే ఒకసారి సంబంధం ఉంటే ఆ సంబంధం ఎప్పుడే కొనసాగుతుందనే సూత్రంపైన సాంక్రమిక ఇంద్రజాలం ఆధారపడి ఉంటుంది. ఈ సూత్రం ఒక వ్యక్తి

రోమాలకూ, దుస్తులకూ, గోళ్ళకూ, మలమూత్రాలకు, అతడు వాడిన వస్తువులకు కూడా అన్వయిస్తుంది. అందువల్లనే చాలా ఆదిమ సమాజాలలో ఒక వ్యక్తి మరణించిన తరువాత అతనికి సబంధించిన వస్తువుల్ని ఎవరూ ఉపయోగించరు. అతని శవంతోపాటు ఆ వస్తువుల్ని కూడా తగల పెట్టడమో లేక పాతి పెట్టడమో చేస్తారు.

### 24.4.2 ఫిర్త్ ఇంద్రజాల వర్గీకరణ

ఇంద్రజాలం యొక్క లక్ష్యాల్ని బట్టి, అవి నిర్వహించే విధుల్ని బట్టి ఇంద్రజాలాన్ని రైమండ్ ఫిర్త్ మూడు రకాలుగా వర్గీకరించాడు. అవి ఏమిటంటే (1) ఉత్పాదక ఇంద్రజాలం (Productive Magic) (2) రక్షిత ఇంద్రజాలం (Protective Magic) (3) వినాశకర ఇంద్రజాలం (Destructive Magic). వీటిని గురించి తెలుసుకుందాం. ఉత్పాదక ఇంద్రజాలం అనేదానిని వేట, సారవంతం చేయడం, వర్షం కురిపించడం, భద్రత, పంటల్ని అధికంగానూ విజయవంతంగానూ పండించడం, చేపల్ని అధికంగా పట్టడం, ప్రేమ ఫలప్రదం కావడం, వ్యాపారం, వస్తు మార్పిడీ మొదలైనవి విజయవంతంగా జరగడం మొదలైన వాటి కోసం జరుపుతారు. ఇటువంటి ఉత్పాదక ఇంద్రజాలాన్ని ఆయా వ్యక్తులు తమ కోసం జరుపుకోవడం కానీ, లేక ప్రత్యేక నైపుణ్యతను కలిగిన ఇంద్రజాలికుని నియమించడం కానీ జరుగుతుంది. ఈ ఇంద్రజాలానికి సమాజ ఆమోదం ఉంటుంది. ఆర్థిక, సామాజిక కార్యకలాపాల్ని ఉత్తేజ పరచడానికి ఇటువంటి ఇంద్రజాలాన్ని నిర్వహిస్తూ ఉంటారు.

ఆస్తిని కాపాడుకోవడం, అప్పుల్ని వసూలు చేయడంలో సహకారం, దురదృష్టాన్ని నివారించడం, రోగాల్ని నివారించడం, ప్రయాణంలో రక్షణ మొదలగు వాటి కోసం మరియూ ఎదురయ్యే దురదృష్టాన్నీ, రోగాల్నీ, ప్రయాణంలో ఎదురయ్యే ఇబ్బందుల్ని తిప్పికొట్టడానికి రక్షిత ఇంద్రజాలాన్ని నిర్వహిస్తూ ఉంటారు. ఇటువంటి ఇంద్రజాలాన్ని ఆయా వ్యక్తులు తమ కోసం తామే జరుపుకోవడం కానీ, లేక నైపుణ్యం గల ఇంద్రజాలికుని నియమించడం కానీ జరుగుతుంది. రక్షిత ఇంద్రజాలానికి సమాజ ఆమోదం ఉంటుంది. రక్షిత ఇంద్రజాలం సామాజిక నియంత్రణా ఏజెన్సీగా కూడా పని చేస్తుంది.

ఇతరుల ఆస్తిపాస్తుల్ని నాశనం చేయడం, ఇతరులకు రోగాల్ని కలిగించడం, ఇతరులకు చావును కల్పించడం, గాలి వానల్ని పుట్టించడం, వేటలో జంతువులు లభ్యం కాకుండా చేయడం, పంటలు పండకుండా చేయడం మొదలైన హానికరమైన, అపాయకరమైన చర్యల కోసం చేసే ఇంద్రజాలాన్ని వినాశకర ఇంద్రజాలం అని పిలుస్తారు. మొక్కలను గానీ, వ్యక్తులను గానీ, సమూహాలను గానీ లేక గ్రామాలను గానీ నాశనం చేయడం కోసం ఇటువంటి ఇంద్రజాలాన్ని ప్రయోగిస్తు ఉంటారు. ఈ వినాశకర ఇంద్రజాలం రెండు రకాలుగా ఉంటుంది. అది ఏమిటంటే (1) చేతబడులు (Sorcery) (2) మంత్రవిద్య (Witchcraft). ఇక్కడ మనం తెలుసుకోవలసిన విషయం ఒకటుంది. అదేమిటంటే "చేతబడి" అనే దానిని మన రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో చిల్లంగిలనీ, బాణామతి అనీ, ప్రయోగం అనీ పిలుస్తూ ఉంటారు. మానవాతీత, అలౌకిక శక్తుల్ని వశపరుచుకుని ఒక వ్యక్తికి కానీ, సమూహానికి కానీ హాని కల్గించడం లేక నాశనం చేయడం కోసం బాహాటంగా చేసే ప్రయత్నాన్నే చేతబడి అని పిలుస్తారు. మంత్ర విద్య అనేది ఒక వ్యక్తిలో అంతర్గతంగా ఉంటుంది. ఆ వ్యక్తి అచేతన స్థితి (Unconcious Stage) ద్వారా ఎదుటివారికి హానిని కల్పించడం జరుగుతుంది. మంత్రగాళ్లకు దుష్టబుద్ధులూ, ఎదుటి వారికి హానిని కల్పించడం జరుగుతుంది. అయితే మంత్ర విద్య అనేది ఊహా పరమైనది. చేతబడులకు కొన్ని సందర్భాలలో సమాజ ఆమోదం ఉండడం, మరి కొన్ని సందర్భాల్లో సమాజ ఆమోదం లేకపోవడం జరుగుతుంది. మంత్రవిద్యకు సమాజ ఆమోదం ఉండదు. ఇది అవినీతికరమైనదిగా భావించబడుతోంది.

### 24.4.3 ఇతరుల వర్గీకరణలు

అనేకమంది మానవ శాస్త్రవేత్తలు ఇంద్రజాలం యొక్క లక్ష్యాన్ని బట్టి ఇంద్రజాలాన్ని రెండు రకాలుగా వర్గీకరించారు. అవి ఏమిటంటే (1) ఉపయోగకర ఇంద్రజాలం (White Magic) (2) హానికర ఇంద్రజాలం (Black Magic). హానికర ఇంద్రజాలాన్ని కొందరు మహేంద్రజాలం అని కూడా పిలుస్తారు.



BRAOU

స్పష్టంగా కనిపించే క్లిష్టతరమైన అంశాలను సులభతరం చేయడానికి స్పష్టంగా కనిపించే కల్లోల పరిస్థితి నుండి క్రమబద్ధమైన పరిస్థితిని కలుగజేయడానికి మతం, విజ్ఞానశాస్త్రాలు రెండూ తీవ్రమైన కృషి చేస్తాయి.

### 25.3.2 ఇంద్రజాలం – విజ్ఞాన శాస్త్రం పోలిక

టైలర్, ఫ్రేజర్, మాలినోస్కీలు ఇంద్రజాలానికి విజ్ఞాన శాస్త్రానికూ గల పోలికల్ని కూడా వివరించారు. వాటిని ఈ క్రింది పట్టికలో పరిశీలిద్దాం.

| ఇంద్రజాలం | విజ్ఞానశాస్త్రం |
|---|---|
| 1. కొన్ని కారణాలు కొన్ని ఫలితాల్ని సృష్టిస్తాయని ఇంద్రజాలం భావిస్తుంది. | 1. కొన్ని కారణాలు కొన్ని ఫలితాల్ని సృష్టిస్తాయని విజ్ఞానశాస్త్రం కూడా విశ్వసిస్తుంది. |
| 2. ఇంద్రజాలం కొన్ని సూత్రాలపై ఆధార పడి పనిచేస్తుంది. ఫలితాల్ని సాధించడానికి ఇంద్రజాలికుడు ఏ విధంగా కార్యరంగంలోకి దూకాలో ఈ సూత్రాలు తెలియజేస్తాయి. | 2. విజ్ఞానశాస్త్రం కూడా కొన్ని సూత్రాలపై ఆధారపడి ఉంటుంది. కావలసిన ఫలితాల్ని సాధించడానికి కార్య రంగంలో ఏ విధంగా ప్రవర్తించాలో విజ్ఞాన శాస్త్ర వేత్తకు ఈ సూత్రాలు మార్గదర్శకంగా ఉంటాయి. |
| 3. ఇంద్రజాలం సాధించవలసిన లక్ష్యాల వైపు పయనిస్తుంది. | 3. విజ్ఞానశాస్త్రానికి కూడా సాధించవలసిన లక్ష్యాలుంటాయి. |
| 4. ఆశించిన ఫలితాల్ని సాధించడంలో తమకు గల సామర్థ్యంపై మానవులకుండే గట్టి నమ్మకాల్ని ఇంద్రజాలం వెల్లడి చేస్తుంది. | 4. ఆశించిన ఫలితాల్ని సాధించడంలో తమకు గల సామర్థ్యంపై మానవులకుండే దృఢ విశ్వాసాన్ని విజ్ఞాన శాస్త్రం వెల్లడిస్తుంది. |

### 25.3.3 ఇంద్రజాలం, మతాల పోలికలు

టైలర్, ఫ్రేజర్, మలినోస్కీ తదితర మానవ శాస్త్రవేత్తలు ఇంద్రజాలానికీ, మతానికీ గల పోలికల్ని గురించి కూడా తెలియచేశారు. వాటిని ఈ క్రింది పట్టికలో పేర్కొనడం జరిగింది.

| ఇంద్రజాలం | మతం |
|---|---|
| 1. ఇంద్రజాలం అప్రయోగాత్మక (Non Empirical) విషయాలకు సంబంధించి ఉంటుంది. ఇది ప్రయోగాలకూ తర్కానికీ అతీతంగా ఉంటుంది. ఇంద్రజాలంలో కంటికి కనుపించనీ కొలతలకు అతీతమైన అంశాలుంటాయి. ఇంద్రజాలాన్ని ప్రయోగాత్మకమైన చర్యల ద్వారా నిర్ధారణ చేయలేము. | 1. మతం కూడా అప్రయోగాత్మక విషయాలకు సంబంధించినదే. ఇది కూడా ప్రయోగాలకూ, తర్కానికీ అతీతమైనదే. మతంలో కూడా కంటికి కనుపించనీ, కొలత కట్టజాలని అంశాలుంటాయి. మతాన్ని కూడా ప్రయోగాలు చేసి నిర్ధారణ చేయడం అసాధ్యం. |
| 2. ఆదిమ తెగల వారు ఇంద్రజాలానికీ మతానికీ గల భేదాన్ని చెప్పలేరు. వాళ్ళు మానవాతీత అలౌకిక శక్తినే యదార్థమైనదిగా భావిస్తారు. | 2. ఆదిమ తెగల వారు మతానికీ, ఇంద్రజాలానికీ ఉన్న భేదాన్ని గమనించలేరు. వాళ్ళు మానవాతీత, అలౌకిక శక్తినే వాస్తవంగా గుర్తిస్తారు. |

BRAOU

| ఇంద్రజాలం | మతం |
|---|---|
| 3. ఇంద్రజాలం అంతటా వ్యాపించి ఉంటుదనీ, ఇది సంకేతాత్మకం (Symbolic) గా ఉంటుందనీ, సామాన్యమైన అన్ని విషయాలలోనూ, అన్ని వస్తువులలోనూ ఇంద్రజాల శక్తులు ఉంటాయనీ భావిస్తారు. | 3. మతం కూడా అంతటా వ్యాపించి ఉంటుందనీ, ఇది కూడా సంకేతాత్మకమైనదనీ సామన్యమైన అన్ని విషయాలలోనూ అన్ని వస్తువులలోనూ మత శక్తులు ఉంటాయనీ భావిస్తారు. |
| 4. ఇంద్రజాలంలో ఆచరించవలసిన అనేక సంస్కారాలుంటాయి. ఈ సంస్కారాలు అనేక విషయ నిబంధనల్ని కలిగి ఉండడంతో బాటు సాంప్రదాయ విద్యను కూడా కలిగి ఉంటాయి. | 4. మతంలో కూడా ఆచరించవలసిన అనేక సంస్కారాలుంటాయి. ఈ సంస్కారాలు కూడా అనేక నియమ నిబంధనల్ని దానితో పాటు సాంప్రదాయ విద్యను కూడా కలిగి ఉంటాయి. |
| 5. మానసిక ఆందోళన చెందే సమయంలో ఇంద్రజాలం అవసరం ఏర్పడడం, ఇంద్రజాలం కొన్ని విధుల్ని నెరవేర్చడం జరుగుతుంది. | 5. మానసిక ఆందోళనలు ఏర్పడినప్పుడు మతం యొక్క అవసరం ఏర్పడం, మతం కొన్ని విధుల్ని నెరవేర్చడం జరుగుతుంది. |
| 6. ఇంద్రజాలం అనేక నిషేధాల్ని పాటించ వలసిన అనేక నియమాల్ని కలిగి ఉంటుంది. | 6. మతం కూడా అనేక నిషేధాల్ని పాటించ వలసిన నియమాల్ని కలిగి ఉంటుంది. |

ఆదిమ తెగల వారు ఇంద్రజాలానికి మతానికి గల భేదాల్ని తెలుసుకోవాలనే ఉద్దేశాన్ని కలిగి ఉండరు. వారి దృష్టిలో దాదాపు ఈ రెండూ ఒకటిగానే గోచరిస్తాయి. వారు సాధించాలనుకున్న లక్ష్యాల్ని సాధించడానికి ఈ రెండింటినీ కలిపి తమ గమ్యాన్ని చేరుకోవడానికి ప్రయత్నాలు చేస్తూ ఉంటారు.

చాలా సమాజాలలో ఇంద్రజాలం అనేది మతంలోని ఒక అంతర్భాగంగా భావించబడుతుందని హెర్స్కొవిట్స్ (Herskovits) పేర్కొన్నాడు. ఉదాహరణకి ఆఫ్రికాలోని డహోమియన్ల (Dehomeans) దృష్టిలో ఇంద్రజాలం, మతాల యొక్క స్వభావం ఒకే రీతిగా ఉంటుంది. దీనిని బట్టి మనకు తెలిసేదేమంటే ఇంద్రజాలానికి, మతానికి ఉండే భేదం ప్రజల మానసిక దృష్టిలోనే ఉంటుంది.

రైమండ్ ఫిర్త్ ఉద్దేశంలో ఇంద్రజాల కార్యకలాపాలు, మత కార్యకలాపాలూ ఒక దానితో ఒకటి కలిసిపోతూ ఉంటాయి. అయితే జాగ్రత్తగా పరిశీలన చేయడం, నిశితంగా పరిశీలించడం జరిగితే ఆదిమ తెగంలో ఉన్న మతానికి, ఇంద్రజాలానికి గల భేదాల్ని తెలుసుకోగలుగుతాం.

**25.3.5 మతానికీ, విజ్ఞాన శాస్త్రానికీ గల భేదాలు**

టైలర్, ఫ్రేజర్, మలినోస్కి మొదలైన అనేక మంది మానవ శాస్త్రవేత్తలు మతానికీ, విజ్ఞాన శాస్త్రానికీ గల భేదాల్ని పేర్కొన్నారు. వాటిని ఈ క్రింది పట్టికలో తెలుసుకుందాం.

| మతం | విజ్ఞాన శాస్త్రం |
|---|---|
| 1. మతం అనేది పరిధీకృత (Closed) మైన ఆలోచనను కలిగి ఉంటుంది. మతం పరిధీకృతమైన విశ్వాసాలు కలిగిన వ్యవస్థ. మత విశ్వాసాలు పవిత్రమైనవి. వాటిని ప్రశ్నించ కూడదు. అందువల్లనే మత విశ్వాసాలు | 1. విజ్ఞాన శాస్త్రం అనేది సార్వత్రిక (Open) మైన ఆలోచనను కలిగి ఉంటుంది. విజ్ఞాన శాస్త్ర విషయాలకు సరైన వివరణ ఇవ్వడం జరుగుతుంది. విజ్ఞాన శాస్త్రంలో ప్రత్యామ్నాయ (Alternative) సిద్ధాంతాల్ని రూపొందించే అవకాశాలు ఎక్కువగా |



BRAOU

| మతం | విజ్ఞాన శాస్త్రం |
|---|---|
| ప్రయోగాత్మక పరిశీలన (Emperical Testing)కు పనికి రావు. | ఉంటాయి. పాత వివరణలు సక్రమ మైనవిగా లేకపోతే కొత్త వివరణల్ని రూపొందించడం అనేది విజ్ఞాన శాస్త్ర ఆదర్శం. |
| 2. మతం మానవాతీత, అలౌకిక శక్తులకు సంబంధించి ఉంటుంది. అయితే ఆదిమ సమాజాలలో ఈ మానవాతీత, అలౌకిక శక్తుల్ని ప్రకృతిలోని అంతర్భాగాలుగానే చూస్తారు. ఈ అలౌకిక శక్తులు మానవ జీవితంలోని అన్ని విషయాలలోనూ ప్రవేశిస్తాయని నమ్ముతారు. | 2. విజ్ఞానశాస్త్రం ప్రకృతికి సంబంధించి ఉంటుంది. ప్రకృతి సిద్ధమైన అంశాలకూ మానవాతీతా అలౌకిక శక్తులకూ ఉండే భేదమే విజ్ఞాన శాస్త్రానికీ మతానికీ ఉంటుంది. |

ఆదిమ సమాజాలలో మానవాతీత అలౌకిక అంశాలకూ, ప్రకృతి పరమైన అంశాలకూ, విజ్ఞాన శాస్త్రానికీ, మతానికీ గల భేదాల్ని పెద్దగా చూడగలగడం జరగదు. ఆదిమ తెగలవారు మానవాతీత అలౌకిక అంశాల్నీ, ప్రకృతి సిద్ధమైన అంశాల్నీ కలగలుపు చేస్తూ ఉంటారు. వారి జీవితంలోని అన్ని విషయాలలోనూ మానవాతీత, అలౌకిక శక్తులకు సంబంధం ఉంటుంది. వారి బంధువర్గంలో ఇటు సజీవంగా ఉన్న వాళ్ళు అటు చనిపోయిన వాళ్లు కూడా ఉంటారు. అధికారం, నాయకత్వం అనేవి దైవాంశాల వల్ల ఉద్భవిస్తాయని అనుకుంటారు. ప్రవర్తనా నియమావళికి దైవాంశాల అనుమతిని పొంది ఉంటాయనీ, ప్రవర్తనా నియమావళిని అతిక్రమించి ప్రవర్తించే వారిని దేవతలు శిక్షిస్తారనీ భావిస్తారు. దైనందిన జీవితంలో ఎంత చిన్న విషయంలోనైనా విజయాన్ని సాధించడానికి మానవాతీత, అలౌకిక శక్తుల తోడ్పాటు అవసరమని కూడా భావిస్తారు. ప్రకృతి వైకల్యాలూ, రోగాలూ దురదృష్టకరమైన సంఘటనలూ మొదలైనవన్నీ సంభవించడానికి మానవాతీత అలౌకిక అంశాలూ; మానవుడే ప్రకృతి, భూత, వర్తమాన, భవిష్యత్తు కాలాలూ మొదలైన వాటన్నిటి ఒక ఐక్య సంఘటనగా భావించడం అనేది విజ్ఞాన శాస్త్రబద్ధమైన ఆలోచనా విధానాన్ని అతిక్రమించడమే. దీని వల్లనే అనేక ఆదిమ తెగల వారి మతాల్ని అర్థం చేసుకోవడం కష్టమవుతుంది.

### 25.3.6 ఇంద్రజాలం, విజ్ఞాన శాస్త్రాల భేదాలు

టైలర్, ఫ్రేజర్ మొదలైన వాళ్ళు ఆదిమ తెగల వారు ఇంద్రజాలానికీ, విజ్ఞాన శాస్త్రానికీ గల భేదాన్ని చెప్పలేరు. ఆదిమ తెగల వారికి ఇంద్రజాలానికీ, విజ్ఞాన శాస్త్రానికీ గల సిద్ధాంతపరమైన భేదం తెలియదని మేరెట్ (Marrett) పేర్కొన్నాడు. అయితే ఆదిమ తెగల వారు వారి ఇంద్రజాలానికీ, వారికి గల విజ్ఞాన శాస్త్రానికీ (సాంకేతిక పరిజ్ఞానానికీ) గల భేదాన్ని తెలుసుకోగలరని మలినోస్కీ భావించాడు. టైలర్, ఫ్రేజర్, మేరెట్, మలినోస్కీ వంటి అనేకమంది మానవశాస్త్రవేత్తలు ఇంద్రజాలానికీ విజ్ఞానశాస్త్రానికీ గల భేదాల్ని గురించి పేర్కొన్నారు. ఆ భేదాల్ని ఈ క్రింది పట్టికలో మనం పరిశీలిద్దాం.

| ఇంద్రజాలం | విజ్ఞాన శాస్త్రం |
|---|---|
| 1. ఇంద్రజాలం అహేతువు (Unreason)కు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇది మిథ్యా శాస్త్రం (Pseudoscience) | 1. విజ్ఞానశాస్త్రం హేతువు (Reason)కు ప్రాతినిధ్యం వహిస్తుంది. |

| ఇంద్రజాలం | విజ్ఞాన శాస్త్రం |
|---|---|
| 2. ఇంద్రజాలం అనేది విశ్వాసంపైనా, భావోద్రేకం (Emotion)పైనా ఆధారపడి ఉంటుంది. | 2. విజ్ఞాన శాస్త్రం అనుభవాలపైనా, హేతువు పైనా ఆధారపడి ఉంటుంది. |
| 3. ఇంద్రజాలం మానవాతీత, అలౌకికాంశాలు వరుస క్రమంపైన ఆధారపడి ఉంటుంది. | 3. విజ్ఞానశాస్త్రం ప్రకృతి సహజమైన అంశాల వరుస క్రమంపై ఆధారపడి ఉంటుంది. |
| 4. ఇంద్రజాలం మానవాతీత, అలౌకిక కార్యకారణ సంబంధాల వల్ల ఉద్భవించే సంఘటనలతో కూడుకుని ఉంటుంది. | 4. విజ్ఞానశాస్త్రం ప్రకృతి సహజమైన కార్య కారణ సంబంధాల వల్ల ఉద్భవించే సంఘటనలపై ఆధారపడి ఉంటుంది. |
| 5. ఇంద్రజాలం భావాల యొక్క అవాస్తవమైన సంబంధాలపై ఆధారపడి ఉంటుంది. | 5. విజ్ఞాన శాస్త్రం భావాల యొక్క వాస్తవ సంబంధాలపై ఆధారపడి ఉంటుంది. |
| 6. ఇంద్రజాలం మంచినీ, చెడునూ కూడా కలుగజేసే లక్ష్యాల్ని కలిగి ఉంటుంది. | 6. విజ్ఞానశాస్త్రం అందరికీ మంచిని కలుగ చేయాలనే లక్ష్యాన్ని కలిగి ఉంటుంది. |
| 7. ఇంద్రజాలాన్ని ప్రయోగం ద్వారా నిర్ధారణ చేయలేము. | 7. విజ్ఞానశాస్త్రాన్ని ప్రయోగం ద్వారా నిర్ధారించ గలుగుతాం. |
| 8. ఇంద్రజాలం మంచి ఫలితాలు రానప్పుడు, చేసిన సంస్కారాలలో ఏదో దోషం ఉందనికానీ, లేక ఇతరులు ఈ ఇంద్ర జాలానికి వ్యతిరేకంగా మరొక ఇంద్ర జాలాన్ని చేసి ఉండవచ్చునని కానీ సమర్థించుకోవడం జరుగుతుంది. | 8. విజ్ఞాన శాస్త్రంలో సత్ఫలితాలు సాధించక పోతే, తగిన పరిజ్ఞానం లేకపోవడం వల్ల ఇది సంభవించిందనీ ఈ తప్పిదాల్ని మరికొన్ని పరిశోధనలు జరిపి సవరించు కోవాలని భావించడం జరుగుతుంది. |
| 9. ఇంద్రజాలం సాంప్రదాయం (Tradition) నుండి ఉద్భవించింది. | 9. విజ్ఞానశాస్త్రం అనుభవాల నుండి ఉద్భవించింది. |

BRAOU

### 25.3.7 ఇంద్రజాలం, మతాలకు గల భేదాలు

మానవశాస్త్రంలో ఇంద్రజాలానికీ, మతానికీ గల భేదాల్ని స్పష్టంగా తెలియజేయడం జరిగింది. ఇ.బి.టైలర్ ఇంద్రజాలాన్ని "మిథ్యా శాస్త్రం"గా వర్ణించాడు. మతాన్ని హేతుబద్ధ తరహాకు చెందిన తత్వశాస్త్రం (Philosophy)గా భావించాడు. ఫ్రేజర్ కూడా ఇంద్రజాలానికీ, మతానికీ గల భేదాన్నీ సూచించాడు. ఇంద్రజాలం నేర్పుతో ఉపయోగించుకొనే అంశమనీ, మతం ప్రార్థనల ద్వారానూ, వేడుకొనుట ద్వారానూ ఫలితాల్ని కోరే విషయమనీ ఫ్రేజర్ పేర్కొన్నాడు.

దూర్‌ఖైమ్ ఉద్దేశంలో ఇంద్రజాలం మత నిరోధకమైనది (Anti - Religious) అని అభిప్రాయపడ్డాడు. ఇంద్రజాలం పూర్తిగా వ్యక్తిగతమైన విషయమనీ దీని ద్వారా శాశ్వతమైన సాంఘిక సంబంధాల్ని నెలకొల్పడం జరగదనీ ఇతడు పేర్కొన్నాడు. మతం సాముదాయిక ప్రాతినిధ్యాన్ని వహించే దేవాలయం (Church) లేక ఒక మతాన్ని విశ్వసించే సహచరుల సముదాయాన్ని కలిగి ఉంటుందని దూర్‌ఖైమ్ పేర్కొన్నాడు. మలినోస్కీ కూడా ఇంద్రజాలానికీ, మతానికీ గల భేదాల్ని పేర్కొన్నాడు. ఇంద్రజాలం ఒక లక్ష్యాన్ని నెరవేర్చే సాధనం అనీ అయితే మతం అనేది ఆ లక్ష్యాన్ని తనలోనే కలిగి ఉంటుందనీ ఇతడు భావించాడు. ఇంద్రజాలంలో ఉండే విశ్వాసం చాలా సూక్ష్మమైనదనీ, ఇంద్రజాల లక్ష్యం నిశ్చితమైనదనీ, మత విశ్వాసం క్లిష్టమైనదనీ, ఇది అనేక మంది దేవతల్ని కలిగి ఉండటం జరుగుతుందనీ మలినోస్కీ భావించాడు. ఏదేనా విషయాలలో

# భాగం 26 : భారతదేశంలో గిరిజన తెగల వ్యాప్తి

విషయక్రమం

26.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
26.1 పరిచయం
26.2 భారతదేశంలో గిరిజన తెగలను గుర్తించడం
26.2.1 స్వతంత్రం రావడానికి పూర్వం గిరిజనుల గురించిన వివరణ
26.2.2 స్వతంత్రం వచ్చిన తరువాత గిరిజనుల గురించిన వివరణ
26.3 భారతదేశ తెగల సంఖ్య జనాభా
26.3.1 భారతదేశంలో స్వతంత్రం రావడానికి పూర్వం స్వతంత్రం వచ్చిన తరువాత తెగల యొక్క సంఖ్య
26.3.2 స్వతంత్రం రావడానికి పూర్వం స్వతంత్రం వచ్చిన తరువాత భారతదేశ తెగల జనసంఖ్య
26.4 భారతదేశంలోని తెగల భౌగోళిక విస్తరణ
26.4.1 వివిధ ప్రాంతాలలో తెగల విస్తరణ
26.4.2 వివిధ తెగల ప్రాంతాలలో తెగల జనాభా విస్తరణ
26.5 సారాంశం
26.6 నమూనా ప్రశ్నలు

## 26.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

భారతదేశంలో గిరిజన తెగల వ్యాప్తిని గురించి చర్చించడం ఈ భాగం ముఖ్య ఉద్దేశం.

ఈ భాగం చదివిన తరువాత మీరు :

1. భారతదేశంలో యే ఆధారం చేసుకొని గిరిజనులను గుర్తించడం జరిగిందో వివరించగలరు.
2. భారతదేశంలో ఉన్న గిరిజన తెగల సంఖ్య, జనాభా సంఖ్యను వివరించగలరు.
3. భారతదేశంలోని తెగల భౌగోళికపరమైన విస్తరణను వివరించగలరు.

## 26.1 పరిచయం

ఇప్పటి వరకు మనం గిరిజన సమాజంలోని వివిధ సామాజిక వ్యవస్థలను గురించి తెలుసుకున్నాము. ఈ భాగంలో గిరిజన తెగలను యెట్లా గుర్తిస్తారో, భారతదేశంలో వారి సంఖ్య, విస్తరణను గురించి తెలుసుకుందాము.

## 26.2 భారతదేశంలో తెగల గుర్తింపూ, వివరణ

### 26.2.1 స్వతంత్రం రావడానికి పూర్వం గిరిజనుల గురించిన వివరణ

మన దేశానికి స్వతంత్రం రావడానికి ముందు కాలంలోని జనాభా లెక్కలు సేకరించే అధికారులు భారతదేశంలో తెగల్ని వేరు వేరు పేర్లతోనూ, వివిధ రకాలైన శీర్షికల కింద గుర్తించి, వివరించడం జరిగింది. 1981 జనాభా లెక్కల ప్రకారం "గిరిజన తెగల మతపద్ధతి కలిగి ఉన్న ప్రజల్ని" తెగల వారుగా పరిగణించారు. 1911వ సంవత్సరంలో జనాభా లెక్కలు రూపొందిన అధికారులు, మన దేశంలో తెగల వారిని "సర్వాత్మవాదులు"



BRAOU

(Animists) అనే పేరు కింద గుర్తించారు. 1921వ సంవత్సరంలోని జనాభా లెక్కలలో తెగల వారి "గిరిజన, ఆటవిక తెగలు" అని పేర్కొన్నారు. 1931వ సంవత్సరపు జనాభా లెక్కలలో "ఆదిమ తెగలవారు" (Primitive Tribes) అనీ, 1941వ సంవత్సరపు జనాభా లెక్కలలో "తెగలు" అనీ పేర్కొనడం జరిగింది. ఈ విధంగా చూస్తే 1891, 1901, 1911 సంవత్సరాలలోని జనాభా లెక్కలలో సర్వాత్మవాదం, మతం అనే వాటిని ఆధారం చేసుకుని తెగలను గుర్తించడం జరిగింది. అయితే 1921, 1931 సంవత్సరాలలో సుదూర ప్రదేశాలలో నివసించడం, అతి ప్రాచీనత అనే అంశాల్ని ఆధారం చేసుకుని తెగల్ని గుర్తించడం జరిగింది. ఇక 1941వ సంవత్సరంలో తయారు చేసిన జనాభా లెక్కలలో అతి ప్రాచీనత, సుదూర నివాసం, మతం అనే మూడు ప్రమాణాల్ని ఆధారం చేసుకుని తెగల్ని గుర్తించడం జరిగింది.

#### 26.2.2 స్వతంత్రం వచ్చిన తరువాత తెగల గుర్తింపు

మనకు స్వతంత్ర్యం వచ్చిన తరువాత భారత ప్రభుత్వం తెగలను అభివృద్ధి చేయడానికి ఎంతో కృషి చేయడం, భారత రాజ్యాంగంలో తెగల ప్రజలకు ప్రత్యేక రక్షణలు కల్పించడం జరిగింది. 1950వ సంవత్సరంలో రాష్ట్రపతిచే జారీ చేయబడ్డ ఉత్తరువు ప్రకారం ఒక తెగల జాబితాను రూపొందించడం జరిగింది. ఈ జాబితాలో ఉన్న తెగల వారిని "షెడ్యూల్డు తెగలు" అని పిలవడం మొదలయింది. 1951వ సంవత్సరపు జనాభా లెక్కలలో ఈ జాబితాలో పేర్కొన్న తెగలను ఆధారం చేసుకుని తెగలను గుర్తించడం జరిగింది. ఈ సమాచారం తెగల యొక్క సంఖ్యను మాత్రమే తెలియజేస్తుంది. 1961, 1971, 1981 సంవత్సరాలలోని జనాభా లెక్కలలో తెగలను పై ప్రాతిపదిక పైననే గుర్తించడం జరిగింది. దీనిని బట్టి "భారత రాజ్యాంగంలో షెడ్యూల్డు తెగల పట్టికలో ఉన్న సమూహానికి చెందిన వారిని తెగ అని నిర్వచించవచ్చు."

### మీ అవగాహనను పరీక్షించుకోండి

1. తెగను నిర్వచించండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

2. 1941వ సంవత్సరంలో తెగలను గుర్తించడానికి ఆధారం చేసుకున్న ప్రమాణాలేవి?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 26.3 భారతదేశ తెగల సంఖ్య, జనాభా

#### 26.3.1 భారతదేశంలో స్వతంత్రానికి పూర్వం, తర్వాత తెగల సంఖ్య

1891, 1901, 1911 జనాభా లెక్కలలో తెగల యొక్క సంఖ్యను గురించిన సరైన సమాచారం లభ్యం కాలేదనే చెప్పాలి. అయితే 1921 సంవత్సరపు జనాభా లెక్కలలో మన దేశంలో సుమారు 400

BRAOU

తెగలున్నట్లు పేర్కొనడం జరిగింది. అయితే 1931 జనాభా లెక్కలలో మన దేశంలోని తెగల సంఖ్య
350కి లోపునే ఉన్నట్లు పేర్కొనడం జరిగింది. 1941 సంవత్సరపు జనాభా లెక్కలలో మన దేశంలో
తెగల సంఖ్య 400కి దాటినట్లు ఉన్నది. ఈ జనాభా లెక్కలు మనదేశంలోని తెగల సంఖ్యను ఉజ్జాయింపుగానే
చెప్పాయి. ఈ సంఖ్య కూడా పాకిస్తాన్, భారతదేశం విడిపోకుండా ఉన్న అవిభక్త భారత దేశానికి చెందినట్టిది.

మనకు స్వతంత్ర్యం వచ్చిన తరువాత భారతదేశంలోని తెగల సంఖ్యను 1950వ సంవత్సరంలో జారీ
చేయబడ్డ రాష్ట్రపతి ఉత్తరువులో పేర్కొనడం జరిగింది. ఈ ఉత్తరువులోని జాబితా ప్రకారం స్వతంత్ర
భారతదేశంలో 212 షెడ్యూల్డు తెగలున్నాయి. ఈ జాబితాను 1956, 1962, 1967, 1968, 1970,
1973లలో సవరించడం జరిగింది. ఈ సవరణల వల్ల 1950వ సంవత్సరంలో రూపొందించిన జాబితాలో
ఇచ్చిన తెగల సంఖ్య కన్నా 1971వ సంవత్సరానికి ఈ తెగల సంఖ్య రెట్టింపయ్యింది. 1967వ సంవత్సరంలో
"ఆంత్రో పోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా" అనే సంస్థ రూపొందించిన జాబితాలో తెగల సంఖ్య 314కు
చేరింది. 1971వ సంవత్సరంలో రాయ్ బర్మన్ అనే మానవ శాస్త్రవేత్త మనదేశంలో 427 తెగలున్నాయని
అంచనా వేశాడు. "ఆంత్రో పోలాజికల్ సర్వే" వారు తమ జాబితాలో కొన్ని ఉపతెగల్ని పేర్కొనలేదు;
రాయ్‌బర్మన్ ఉపతెగల్ని విడిగా పేర్కొన్నాడు. ఈ కారణాల వల్ల వారివారి అంచానాలలో తేడాలు
కనిపిస్తున్నాయి. అయితే వీరెవరూ మన దేశంలోని తెగల సంఖ్యను ఖచ్చితంగా చెప్పలేకపోయారు. ఈనాడు
మనదేశంలోని తెగల సంఖ్య427కు కొంత తక్కువగానూ, 400కు కొంత ఎక్కువగాను ఉంటుంది.

## 26.3.2 స్వతంత్రానికి ముందు, తరువాత మనదేశంలోని తెగల జనసంఖ్య

మనకు స్వతంత్రం రావడానికి ముదు కాలంలో తెగల యొక్క నిర్వచనాలలో అనేక మార్పులు
ఏర్పడ్డం, నియమిత కాలాలలో తెగల జాబితాలను, సవిరస్తూ వాటి సంఖ్యను పెంచడం మొదలైన కారణాల
వల్ల మనదేశంలో 'తెగలకు చెందిన జనాభా' సంఖ్య కూడా మార్పుల్ని చెందుతూ వస్తోంది.

1891వ సంవత్సరపు జనాభా లెక్కలలో మనదేశంలో తెగలకు చెందిన ప్రజల జనాభా సంఖ్య 16
మిలియన్లుగా పేర్కొనడం జరిగింది. 1921వ సంవత్సరపు జనాభా లెక్కలలో తెగలకు చెందిన ప్రజల
జనాభా సంఖ్య 16 మిలియనులకు పైబడి ఉన్నట్లు పేర్కొనటం జరిగింది. 1931వ సంవత్సరపు జనాభా
లెక్కల్ని రూపొందించిన అధికారుల తెగలకు చెందిన ప్రజల సంఖ్యను గురించి ఖచ్చితమైన అంచనా వేయడానికి
కృషి సల్పి మనదేశంలో 22.4 మిలియనుల ప్రజలు తెగలకు చెందిన వారుగా అంచనా వేయడం జరిగింది.
1941వ సంవత్సరంలోని జనాభా లెక్కల ప్రకారం మనదేశంలో తెగలకు చెందిన ప్రజల సంఖ్య 24.70
మిలియన్లు. అయితే మనకు స్వతంత్రం వచ్చిన తరువాత భారతదేశం నుండి పాకిస్తాన్ విడిపోయింది. దానివల్ల
మనదేశంలో తెగలకు చెందిన ప్రజల సంఖ్య కూడా తగ్గుతుంది కదా! దానిమూలంగా 1951వ సంవత్సరపు
జనాభా లెక్కల ప్రకారం మన దేశంలో ఉన్న తెగలకు చెందిన ప్రజల యొక్క సంఖ్య 19.40 మిలియన్లుగా
పేర్కొనడం జరిగింది. ఈ జనాభా సంఖ్య రాను రాను పెరుగుతూ వస్తోంది. 1971వ సంవత్సరంలోని
జనాభా లెక్కల ప్రకారం మనదేశంలో 38.02 మిలియన్ల తెగలకు చెందిన ప్రజలున్నారు. వీరు మనదేశ
జనాభాలో 6.94 శాతానికి చెంది ఉన్నారు. "ఈనాడు మన దేశంలో సుమారు 427 తెగలున్నాయి. ఈ
తెగల యొక్క జనాభా సుమారు 45 మిలియన్లు ఉంటుంది."

## భారతీయ తెగల భౌగోళిక విస్తరణ

మనదేశంలో తెగలు వివిధ ప్రాంతాలలో విస్తరించి ఉన్నాయి. ఈ తెగలు వివిధ మండలాలలోను,
వివిధ ప్రాంతాలలోనూ, వివిధ భౌగోళిక ప్రదేశాలలోనూ విస్తరించిన పద్ధతిని గురించి అనేక మంది మానవ
శాస్త్రవేత్తలు వివరించారు. వారి వివరణలను గురించి కొంత వరకు మనం తెలుసుకుందాం.

గుహ అనే మానవ శాస్త్రవేత్త మనదేశంలోని తెగల భౌగోళిక విస్తరణ గురించి అధ్యయనం చేసిన
మొదటి మానవ శాస్త్రవేత్త. గుహ మనదేశంలోని 'తెగల మండలాన్ని' (Tribal zones) మూడు రకాలుగా



BRAOU

వర్గీకరించాడు. అవి ఏమిటంటే (1) ఉత్తర మరియు ఈశాన్య మండలం, (2) కేంద్ర లేక మధ్య మండలం (3) దక్షిణ మండలం.

i. ఉత్తర మరియు ఈశాన్య మండలం :- తూర్పు కాశ్మీరు, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లోని ఉత్తర భాగం. శిక్కిం, డార్జిలింగ్, పశ్చిమ బెంగాల్‌లోని కొన్ని జిల్లాలు, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరామ్, త్రిపుర, మేఘాలయ ఈ మండలంలో ఉన్నాయి. ఈ మండలంలో అకా, డఫ్లా, వివిధ నాగా తెగలు, కుకీ, గారో, ఖాసి భోటియా, ఖాసా మొదలైన తెగలు ఈ మండలంలో నివసిస్తూ ఉన్నాయి.

ii. కేంద్రీయ లేక మధ్య మండలం :- ఈ మండలం మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, బీహార్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్‌లలో ఈ మండలం ఉంటుంది. ఈ మండలంలో గదబా, ఖరియా, సంతాల్, బిల్లు, గోండు మొదలగు తెగల వారు నివసిస్తూ ఉంటారు.

iii. దక్షిణ మండలం :- ఈ మండలం ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాలలో ఉంది. చెంచులు, కొండ రెడ్లు, తోడాలు, ఇరులా, కురుంబా, కాడార్ మొదలగు తెగల వారు ఈ ప్రాంతాల్లో నివసిస్తున్నారు.

మంజాదార్, మదన్ అనే మానవ శాస్త్రవేత్తలు కూడా గుహ పేర్కొన్న విధంగానే మన దేశంలోని తెగల భౌగోళిక విస్తరణ గురించి పేర్కొన్నారు. అయితే దూబే అనే పండితుడు మన దేశాన్ని (1) ఉత్తర, ఆగ్నేయ మండలం (2) మధ్య మండలం (3) దక్షిణ మండలం (4) పశ్చిమ మండలం అనే నాల్గు రకాలైన భౌగోళిక మండలాల్ని వర్గీకరించాడు. ఈ వర్గీకరణ గురించి కొంత తెలుసుకుందాం.

ఉత్తర మరియు ఈశాన్య మండలం అనే దూబే వర్గీకరణ గుహ వర్గీకరణను పోలి ఉంటుంది. అదే విధంగా దూబే ప్రతిపాదించిన దక్షిణ మండలం కూడా గుహ ప్రతిపాదన వలెనే ఉంటుంది. అయితే దూబే ప్రతిపాదించిన మధ్య మండలం, పశ్చిమ మండలం అనేవి కొంత భేదాల్ని కలిగి ఉన్నాయి. దూబే మధ్యమండలం నుండి రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర అనే రాష్ట్రాలను వేరుపరచాడు. ఈ రాష్ట్రాలన్నీ గుహ ప్రతిపాదించిన కేంద్ర లేక మధ్య మండలంలో ఉన్నాయి. ఈ రాష్ట్రాల్ని దూబే తాను ప్రతిపాదించిన పశ్చిమ మండలంలో చేర్చడం జరిగింది.

### 26.4.2 వివిధ తెగల ప్రాంతాలలో తెగలకు సంబంధించిన జనాభా విస్తరణ

ఇప్పుడు మనం ఏయే ప్రాంతాలలో తెగలకు చెందిన జనాభా ఎక్కువగా నివసిస్తున్నారని తెలుసుకుందాం. 1971వ సంవత్సరంలోని జనాభా లెక్కల్ని పరిశీలిస్తే మనదేశంలోని ఏయే రాష్ట్రాలలో ఎంతమంది తెగల ప్రజానీకం నివసిస్తున్నారో మనకు అర్థమవుతుంది. మన దేశంలో తెగలకు సంబంధించిన ప్రజలు మధ్యప్రదేశ్, ఒరిస్సా, బీహార్, గుజరాత్, రాజస్తాన్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్, అస్సాంలలో ఎక్కువగా నివసిస్తున్నారు. ఇక రెండవ స్థానాన్ని ఆక్రమిస్తున్న ప్రదేశాలలో మేఘాలయా, నాగాలాండ్, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మిజోరం, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, లక్షద్వీపాలు, అండమాన్ నికోబార్, గోవాలలో కూడా తెగల వారు ఎక్కువగా నివసిస్తున్నారు. మనదేశం మొత్తంలో ఉన్న తెగల ప్రజానీకంలో సుమారు 55 శాతం మంది బీహారు, మధ్యప్రదేశ్, ఒరిస్సా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలోనే నివసిస్తున్నారు.

### మన దేశంలో గిరిజన ప్రాంత వర్గీకరణ

చాలా రాష్ట్రాలలో తెగలకు చెందిన ప్రజలు కొన్ని ప్రత్యేకమైన ప్రాంతాలలో విస్తృతంగా నివసించడం జరుగుతోంది. ఈ ప్రదేశాలు కొండలతోను, అడవులతోను కూడుకుని ఉంటాయి. వివిధ రాష్ట్రాలలోనూ, ఈ గిరిజన తెగలకు చెందిన వారు 70 జిల్లాలో విస్తృతంగా నివసిస్తున్నారు. ఇలా తెగలు విస్తృతంగా

నివసించే ప్రాంతాల్ని గిరిజన వాస ప్రాంతాలు (Tribal Belts) అని పిలుస్తారు. ఈ గిరిజన వాస ప్రాంతాల్ని 9 రకాలుగా వర్గీకరించడం జరిగింది. వాటిని గురించి తెలుసుకుందాం.

(i) పశ్చిమ గిరిజన ప్రాంతం

(ii) ఉత్తర ప్రాంత మరియు వాయువ్య గిరిజన ప్రాంతం

(iii) కేంద్ర గిరిజన ప్రాంతం

(iv) తూర్పు మరియు ఈశాన్య గిరిజన ప్రాంతం

(v) ఈశాన్య గిరిజన ప్రాంతం

(vi) దక్షిణ గిరిజన ప్రాంతం

(vii) నైరుతి గిరిజన ప్రాంతం

(viii) తూర్పు దీవుల గిరిజన ప్రాంతం

(ix) పశ్చిమ దీవుల గిరిజన ప్రాంతం

మనదేశంలోని పశ్చిమ గిరిజన ప్రాంతం గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోని 17 జిల్లాలో విస్తరించి ఉంది. ఈ గిరిజన ప్రాంతంలో 8.5 మిలియన్ల గిరిజన తెగల ప్రజలు నివసిస్తున్నారు. భిల్లు, దుబ్ల, గోండు, కొర్కు, కొలి, కట్కారీ, పర్ధిపథ్, వర్లీ అనే తెగలు పశ్చిమ గిరిజన ప్రాంతంలో నివసించే ముఖ్య తెగలు.

ఉత్తర గిరిజన ప్రాంతం హిమాచల్ ప్రదేశ్‌లో ఉంది. ఇక్కడ జద్, గద్దీ, స్వంగ్లా అనే తెగలు ఇక్కడ నివసిస్తున్నాయి. ఉత్తర గిరిజన ప్రాంతంలో ఒక మిలియను ప్రజలు ఈ తెగలకు చెంది ఉన్నారు.

మనదేశంలో కేంద్ర గిరిజన ప్రాంతం అనేదే మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలోని కొండ ప్రాంతాలలో విస్తరించి ఉన్నది. ఈ ప్రాంతంలో భిల్, గోండ్ బైగా పార్ధీ, సహారియా, కొర్కు అనేవి ముఖ్యమైన తెగలు. ఈ తెగలకు చెందిన 5 మిలియన్ల ప్రజలు కేంద్ర గిరిజన ప్రాంతంలో నివసిస్తున్నారు.

తూర్పు మరియు గిరిజన ఆదివాస ప్రాంతం బీహారు, మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలో విస్తరించి ఉంది. అసుర్, బైగా, భూమ్జి, గోండ్, హో, ముండ, ఒరౌన్, బిర్హార్ అనేవి ఇక్కడ నివసించే ముఖ్య తెగలు. ఇక్కడ నివసించే తెగల జనసంఖ్య 10 మిలియన్లకు దాటి ఉంటుంది.

ఈశాన్య గిరిజన ప్రాంతం దట్టమైన అడవులతోనూ, పర్వతాలతోనూ, లోతైన మైదాన ప్రాంతాలతోను కూడుకొని ఉంది. అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మేఘాలయ మిజోరంలలో ఈశాన్య గిరిజన ప్రాంతం విస్తరించి ఉంది. ఈశాన్య గిరిజన ప్రాంతంలో 4 మిలియన్ల గిరిజన తెగల ప్రజలు నివసిస్తున్నారు. అకాస్, డఫ్లా, కుకీ, నాగా తెగలు మొదలైన గిరిజన తెగల వారు ఇక్కడ నివసిస్తున్నారు.

దక్షిణ గిరిజన ప్రాంతం అనేది మహారాష్ట్రలోని రెండు జిల్లాల్లోను, మధ్యప్రదేశ్‌లోని రెండు జిల్లాల్లోనూ, ఒరిస్సాలోని కొంత ప్రాంతంలోనూ, ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో విస్తరించి ఉంది. బైగా, మురియా, బగతా, కొటియా, కొండ రెడ్డి, కోయ మొదలగు తెగలు ఇక్కడ నివసిస్తున్నాయి. ఈ తెగల జనసంఖ్య 2.5 మిలియన్లు ఉంటుంది.

నైరుతి గిరిజన ప్రాంతం తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో ఉంది ఇక్కడ సుమారు 0.4 మిలియన్లు గిరిజన తెగల వారు నివసిస్తున్నారు.

పశ్చిమ దీవుల గిరిజన ప్రాంతం అనేది లక్షదీవులు అని పిలువబడే దీవులలో పశ్చిమ ద్వీప గిరిజన ప్రాంతం ఉంది. ఇక్కడ మూడు రకాలైన గిరిజన తెగలకు చెందిన వారు నివసిస్తున్నారు. వారి జనసంఖ్య 30 వేలుంటుంది.



BRAOU

తూర్పు ద్వీప గిరిజన ప్రాంతం అండమాను, నికోబారు దీవులలో ఉంది. ఇక్కడ 12కు మించిన గిరిజన తెగల వారు నివసిస్తున్నారు. వారి జనసంఖ్య 20 వేలుంటుంది.

మనదేశంలోని గిరిజన తెగలు నివసించే ఈ ఎనిమిది ప్రాంతాలలోనూ వారి వారి జీవన విధానాలు భిన్నంగా ఉంటాయి. అంటే ఒక్కొక్క ప్రాంతపు గిరిజన తెగల వారు ఒక్కొక్కరకమైన జీవనాన్ని, జీవన పద్ధతుల్ని కల్గి ఉంటారు. వారి వారి శరీరక లక్షణాలూ భాషా, జీవనస్థాయిలూ, మత తతంగాలూ - విశ్వాసాలూ, సామాజిక జీవన విధానాలూ, ఒక్కొక్క రకంగా ఉంటాయి. వాటిని గురించి తెలుసుకుందాం. పశ్చిమ ప్రాంతంలో ఉండే గిరిజన తెగల వారు ప్రోటో - ఆస్ట్రలాయిడ్ (Proto - Austroloid) జాతికి చెంది ఉంటారు. వీరు ఇండో - యూరోపియన్ (Indo - European) భాషా కుటుంబానికి చెందిన భాషను మాట్లాడతారు. ఆహార సేకరణ, పశు పోషణ, కూలీనాలీ చేసుకోవడం వీరి ఆర్థిక విధానం. వీరి మతం హిందూ మతాన్ని పోలి ఉంటుంది. ఉత్తర ప్రాంత గిరిజన తెగల వారు మంగోలు జాతికి చెంది ఉంటారు. వీరు టిబెటో - బర్మన్ (Tibeto - Burman) భాషకు చెందిన భాషలోనూ, ఇండో - యూరోపియన్ భాషకు చెందిన భాషలోనూ, మాట్లాడతారు. వీరు హిందువులే. వీరు బహు భర్తృత్వం (Polyandry)ను అనుసరిస్తారు. వ్యవసాయం, పశుపోషణ వీరి జీవనాధారం. కేంద్ర ప్రాంతంలో నివసించే గిరిజన తెగల వారు, తూర్పు ప్రాంతాలలో, నివసించే గిరిజన తెగల వారు ప్రోటో ఆస్ట్రలాయిడ్ జాతికి చెంది ఉంటారు. వీరు ముండా (Munda) భాషలోనూ ద్రవిడియన్ భాషకు చెందిన భాషలోనూ, ఇండో యూరోపియన్ భాషలోనూ మాట్లాడతారు. ఆహార సేకరణ, పశుపోషణ, మారక వ్యవసాయం (Shifting Cultivation), గనులలోనూ, పరిశ్రమలలోనూ పనిచేయడం మొదలగు వాటి ద్వారా జీవనోపాధి జరుపుకుంటారు. ఈశాన్య ప్రాంతంలో నివసించే తెగల వారు మంగోలు జాతికి చెంది ఉంటారు. వీరు సాధారణంగా టిబెటో - చైనీస్ (Tibeto - Chinese) భాషను ఉపయోగిస్తారు. వీరు మారక వ్యవసాయాన్ని చేస్తూ ఉంటారు. బౌద్ధమతం, క్రైస్తవ మతం, కొంత వరకూ హిందూ మతం అనేవి ఇక్కడ గిరిజన తెగల వారు అనుసరించే మతాలు.

దక్షిణ ప్రాంతంలో నివసించే గిరిజన తెగల వారు ప్రోటో - ఆస్ట్రలాయిడ్ జాతి లక్షణాల్ని కలిగి ఉంటారు. వీరు ద్రావిడ భాషలోనూ, ముండా భాషలోనూ మాట్లాడతారు. ఆహార సేకరణ, మారక వ్యవసాయం, స్థిర వ్యవసాయం, పశుపోషణ అనేవి ఇక్కడి గిరిజన తెగల ఆర్థిక విధానం. వీరి మతం హిందూ మతంలోని అనేక లక్షణాల్ని కలిగి ఉంటుంది.

నైరుతి ప్రాంతలోని నివసించే గిరిజన తెగల వారి జీవితం దక్షిణ ప్రాంతంలో నివసించే గిరిజన తెగల వారి జీవితాన్ని పోలి ఉంటుంది. అయితే ఇక్కడి ప్రజలు ద్రావిడ భాషను మాత్రమే మాట్లాడుతారు. ఇక్కడ నివసించే తోడా తెగల వారు నార్డిక్ (Nordic) జాతి లక్షణాల్ని కలిగి ఉంటారు.

పశ్చిమ ద్వీప ప్రాంతంలో నివసించే గిరిజన తెగల వారు ద్రావిడ, ఉర్దూ భాషలలో మాట్లాడతారు. వీరి మతం ఇస్లాం మతం. చేపలు పట్టడం, తోటల పెంపకం వీరి ముఖ్య వృత్తి. తూర్పు ద్వీప ప్రాంతంలో నివసించే గిరిజన తెగల వారు ఆస్ట్రో - ఆసియాటిక్ (Austro - Asiatic) భాషకు చెందిన భాషను మాట్లాడతారు. చేపలు పట్టడం, ఆహార సేకరణ అనేవి వీరి జీవనాధారాలు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

ఇప్పుడు ఏయే ప్రాంతాలలో తెగల జనాభా ఎక్కువగా నివసిస్తున్నదో రాయండి.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

రకాలుగా వర్గీకరించవచ్చు. శారీరక పరమైన పోలికల్ని బట్టి లేక జాతిపరమైన లక్షణాల్ని (Racial Features) బట్టి కూడా మనదేశంలోని తెగలను వివిధ రకాలుగా వర్గీకరించవచ్చు.

మన దేశంలోని గిరిజన తెగల యొక్క జాతి (Race) పరమైన వర్గీకరణ 1901వ సంవత్సరంలో జరిగింది. 1891వ సంవత్సరంలో మనదేశ జనాభా లెక్కల్ని నిర్వహించిన సర్ హెర్బర్ట్ హోప్ రిస్లే (Sir Herbert Hope Risley) 1901వ సంవత్సరంలో మొట్టమొదట శాస్త్రబద్ధంగా మనదేశంలోని గిరిజన తెగలను జాతిపరంగా వర్గీకరించాడు. సర్ విలియం క్రూక్ (Sir William Crooke) రిస్లే వర్గీకరణను అంగీకరించక తాను వేరొక జాతి పరమైన వర్గీకరణను చేశాడు. తరువాత రుగ్గరీ (Ruggeri) భారత దేశంలోని జాతులను వర్గీకరించాడు. అటు తరువాత హేడన్ (Haddon), గుహ (Guha), హట్టన్ (J.H.Hutton), మజుందార్, సర్కార్ (S.S.Sarkar) మొదలైన అనేక మంది పండితులు భారతదేశంలోని ప్రజల్ని జాతిపరమైన వర్గీకరణ చేయడానికి అవిరళ కృషి చేశారు. వీరందరి ప్రయత్నాలు మనదేశంలోని గిరిజన తెగల వారినే కాకుండా, మిగిలిన ప్రజానీకాన్నంతటినీ జాతి పరమైన వర్గీకరణ చేయడానికి తోడ్పడ్డాయి. అయితే ప్రస్తుత పాఠంలో మనం భారతీయ గిరిజన తెగల జాతిపరమైన వర్గీకరణను మాత్రమే వివరించడం జరిగింది.

### 27.2.1 రిస్లే వర్గీకరణ

సర్ హెర్బర్ట్ హోప్ రిస్లే చేసిన భారతదేశ గిరిజన తెగల జాతిపరమైన వర్గీకరణ ప్రకారం మనదేశంలోని తెగలు ముఖ్యంగా రెండు ప్రధానమైన జాతి వర్గాలు ఉంటాయి. అవి ఏమిటంటే 1. ద్రావిడ జాతి వర్గం 2. మంగోలు జాతి వర్గం.

ద్రావిడ జాతి వర్గానికి చెందిన ప్రజలకు ఉండే శారీరక పరమైన లక్షణాల్ని తెలుసుకుందాం. పొడవైన తల, వెడల్పైన ముక్కు, అణిగిపోయిన నాసికాగ్రం, నల్లటి కళ్ళు, నల్లటి రంగు శరీరం, పొట్టితనం, తలపై దట్టమైన ఉంగరాల జుట్టు మొదలైనవి ద్రావిడ జాతి వర్గ ప్రజల శరీర లక్షణాలుగా ఉంటాయి. ఈ జాతికి చెందిన గిరిజన తెగల వారు దక్షిణ భారత దేశం అంతటా ఉంటారు. అంతేకాకుండా మధ్యప్రదేశ్‌లోని దక్షిణ భాగంలోనూ, బీహారులోని ఛోటా నాగపూర్‌లోనూ, ఈ తెగలకు చెందిన వారు నివసిస్తున్నారు. దక్షిణ భారత దేశంలోని పెనియన్లు (Peniyans) ఛోటా నాగపూర్‌లోని సంతాలులూ (Santals) స్వచ్ఛమైన ద్రావిడ జాతి లక్షణాల్ని కలిగి ఉంటారు. ద్రావిడ తెగలకు చెందిన వారే భారతదేశంలో అతి ప్రాచీనమైన తెగలనీ, అయితే కాలక్రమేణా ఆర్యులూ, స్కైథియన్లు, (Scythians), మంగోలులతో మిశ్రమం చెందడం వల్ల ద్రావిడ తెగలలో మార్పులేర్పడ్డాయనీ రిస్లే భావించాడు.

రిస్లే ప్రతిపాదించిన మంగోలు జాతి వర్గాల యొక్క శారీరక లక్షణాల్ని పరిశీలిద్దాం. విశాలమైన శిరస్సూ, చదునుగా ఉండే ముఖం, చక్కటి ముక్కు, కొందరిలో వెడల్పు ముక్కు, ఎపికేంతిక్ ముడత గల కళ్ళు, పొట్టితనం, శరీరం మీద రోమాలు తక్కువగా ఉండడం, పసుపు పచ్చ శరీరచ్ఛాయ అనే శారీరక లక్షణాలు మంగోలు జాతి ప్రజలలో కనిపిస్తాయి. హిమాలయ ప్రాంతం, అస్సాం, అరుణాచల్‌ప్రదేశ్, మేఘాలయా, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురాలలో మంగోలు జాతికి చెందిన ప్రజలు నివసిస్తున్నారు.

రిస్లే వర్గీకరణ అనేక విమర్శలకు లోనయింది. సర్ విలియమ్ క్రూక్ రిస్లే వర్గీకరణను ఖండించాడు. నీగ్రిటో రకానికి చెందిన ద్రావిడులు మనదేశంలో అతి ప్రాచీన కాలం నుంచీ నివసిస్తున్నారనీ విలియమ్ క్రూక్ పేర్కొన్నాడు. అంతే కాకుండా మన దేశంలోని కొన్ని ప్రాంతాలలో కొలారియన్స్ (Kolarians) అనే వారు కూడా అతి ప్రాచీన కాలం నుండీ నివసిస్తున్నారనీ ఇతడు పేర్కొన్నాడు. పంజాబ్‌లో నాగ జాతులవారు నివసిస్తున్నారు. ద్రవిడయన్లు, కొలారియన్లతో కలవడం వల్ల దస్యులు (Dasyus) అనే కొత్త జాతి ఏర్పడింది. దస్యులు బెంగాలులో నివసించారు. ఆర్యులు పంజాబులోని నాగాలతోనూ, బెంగాలులోని దస్యులతోనూ తారసిల్లారు. కొన్ని తెగలు ద్రవిడయన్ మరియు నీగ్రిటోలకు సంబంధించినవై ఉండగా,

BRAOU

మరికొన్ని తెగలు నాగా జాతులకు సంబంధించి ఉన్నాయి. ఈ విధంగా వియలం క్రూక్ రూపొందించిన జాతి వర్గీకరణ అనేది రిస్లే వర్గీకరణను ఏ విధంగానూ మెరుగు పరచలేకపోయింది.

రిస్లే వర్గీకరణను ఇంకా అనేకమంది ఖండించారు. ఈ విమర్శకుల ఉద్దేశం ప్రకారం దక్షిణ భారతదేశంలోని గిరిజన తెగల వారందరూ ద్రావిడ జాతికి చెందినవారు కాదు. అంతే కాకుండా గిరిజన తెగలలోనే కాకుండా భారత దేశంలో నివసించే మిగిలిన ప్రజానీకంలో కూడా ద్రావిడ జాతి లక్షణాలు గోచరిస్తున్నాయి. అందువల్ల ద్రావిడ జాతి లక్షణాలు కలిగిన గిరిజన తెగల వారే భారత దేశంలో మొదటి నుండి నివసిస్తున్న ప్రజలని నిరూపించడం ఏమంత సులభమైన విషయం కాదు.

రిస్లే ప్రతిపాదించిన ద్రావిడ జాతి వర్గం రెండు రకాలైన వర్గాలతో కూడుకుని ఉన్నదని డేనికర్ పేర్కొన్నాడు. ఇందులో ఒక వర్గం ప్రజలు పొడవైన శిరస్సునూ, పొడుగూ, పొట్టి కాకుండా మధ్య రకంగా ఉండే శరీరాన్ని, చిన్న ముక్కునూ కలిగి ఉంటారు. డేనికర్ పేర్కొన్న రెండవ రకపు ద్రావిడ జాతిలో పొడవైన శిరస్సునూ, పొట్టి శరీరాన్ని, విశాలమైన ముక్కునూ కలిగి ఉంటారు. ఈ రెండు రకాలైన ద్రావిడ వర్గాలూ వారి సంస్కృతులూ, పుట్టుకా, జాతిపరమైన లక్షణాలు మొదలైన విషయాలలో ఎంతో తేడాను కలిగి ఉంటాయి. మనదేశంలోని అనేకమైన గిరిజన తెగలు ఈ రెండవ రకమైన ద్రావిడ వర్గానికి సంబంధించినవే. ఈ వర్గం వారిని కొందరు తొలి ద్రావిడులు (Pre Dravidians) అనీ అంటారు. అంటే వీరు ద్రావిడుల కన్నా కూడా చాల పూర్వకాలం నుండి మన దేశంలో నివసిస్తున్నారు. ఈ రకమైన ద్రావిడుల్ని చందా (Chanda) పురాణేతిహాసంలో పేర్కొనబడ్డ నిషాధులుగా భావించాడు. డేనికర్, చందాల అభిప్రాయం ప్రకారం మన దేశంలోని గిరిజన తెగల వారు తొలి ద్రావిడ జాతికి చెందిన వారనీ, వారి సంస్కృతీ, పుట్టుకా అనేవి ద్రావిడుల సంస్కృతీ, పుట్టుకలకన్నా చాలా పూర్వ కాలానికి చెందినవనీ వీరు వాదించారు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

ద్రావిడ జాతి వర్గానికి చెందిన ప్రజలకు ఉండే శారీరకపరమైన లక్షణాలేమిటి?

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

### 27.2.2 రుగ్గరి వర్గీకరణ

రుగ్గరీ భారతదేశంలోని ప్రజలనందరినీ ఆరు రకాలుగా వర్గీకరించాడు. ఈ ఆరు రకాలలోని మూడు రకాలు మన దేశంలో నివసిస్తున్న గిరిజన తెగల ప్రజలకు సంబంధించిన ఉన్నాయి. ఈ గిరిజన తెగలకు చెందిన జాతి పరమైన వర్గీకరణ ప్రకారం మూడు రకాలైన జాతులున్నాయి. అవి ఏమిటంటే (1) నీగ్రిటోలు (Negritos) (2) తొలి ద్రావిడ జాతులూ (Pre - Dravidan or vaddic Peoples) (3) ఎత్తుగా ఉండి పొడవైన తల కల్గిన వారు (Long Dolichocephals). వీరిని గురించి తెలుసుకుందాం. నీగ్రిటోల జాతి లక్షణాల్ని తెలుసుకుందాం. పొట్టితనం, ఎత్తైన శిరస్సూ పొడవైన నుదురూ, చిన్న విశాల ముఖాలూ, ముందుకు చొచ్చుకుని వచ్చే దళసరి పెదాలూ, నాసికాగ్రాలు అణిగిఉండే వెడల్పయిన ముక్కు, ముఖం మీదా, శరీరం మీదా తక్కువగా వెంట్రుకలుండడం మొదలైనవి నీగ్రిటోల శారీరకం లక్షణాలలో ముఖ్యమైనవి. అండమాను దీవులలోని గిరిజన తెగలూ, దక్షిణ భారత దేశంలోని ఇరుల (Irula), కాడారు (Kadar) అనే గిరిజన తెగల ప్రజలు నీగ్రిటో జాతికి చెంది ఉన్నారు. నీగ్రిటోలకూ, నీగ్రోలూ,(Negros) నీగ్రోయిడ్ (Negroid)లకూ చాలా తేడా

BRAOU

ఉన్నది. నీగ్రోలు అంటే ఆఫ్రికాలో నివసించే నీగ్రోల శరీరక లక్షణాల్ని మాత్రమే కల్గి ఉన్న వారని అర్థం. నీగ్రోయిడ్‌లు అంటే నీగ్రోల శరీరక లక్షణాల్ని పోలి ఉన్న వారని అర్థం. గుహ ఉద్దేశంలో నీగ్రోటో జాతి వారు మన దేశంలోని అతి ప్రాచీనమైన ప్రజలు.

తొలి ద్రావిడ జాతులూ, లేక ఆస్ట్రలాయిడ్ వెడ్డా జాతి ప్రజల శరీర లక్షణాలను పరిశీలిద్దాం. పొట్టి శరీరం, పొడవైన తలా, చాక్లెట్ రంగును పోలిన శరీరపు రంగూ, అణిగి ఉన్న నాసికాగ్రం, వెడల్పుగానూ తప్పడగానూ ఉన్న ముక్కూ మందంగా ఉండే మధ్య రకం పెదవులూ, నల్లటి నొక్కులా లేక ఉంగరాల జుట్టూ, ముఖం మీద, శరీరం మీదా తక్కువ వెంట్రుకలుండడం, నల్లనైన గోధుమరంగు కళ్ళూ అనేవి ఆస్ట్రలాయిడ్ వెడ్డా జాతి ప్రజల శారీరక లక్షణాలు. మధ్య భారత దేశంలోని తెగలు, దక్షిణ భారతదేశంలోని అనేక తెగలూ వెడ్డా జాతి తెగలకు చెంది ఉంటారు. భిల్, చెంచు, సంతాల్, ముండా, ఒరాను మొదలైన తెగల ప్రజలు తొలి ద్రావిడ జాతి వర్గానికి లేక ఆస్ట్రలాయిడ్ వెడ్డా జాతి వర్గానికి చెంది ఉంటారు. గుహ ఉద్దేశం ప్రకారం ఈ జాతి ఇండో – ద్రావిడ (Indo - dravidian) మిశ్రమ లక్షణాల్ని కల్గి ఉంటుంది. గుహ అభిప్రాయం ప్రకారం మన దేశంలోని అతి ప్రాచీనమైన జాతులలో ఈ జాతి రెండవది. ఎత్తుగా ఉండి పొడవైన తల కల్గిన జాతి యొక్క శారీరక లక్షణాల్ని పరిశీలిద్దాం. ఎత్తుగా ఉండే శరీరం, పొడవైన తల, తలపై ఒత్తు జుట్టూ, పల్చటి నుంచి మధ్యరకం వరకూ ఉండే పెదాలూ, చక్కని అంగ లక్షణాలు ఈ జాతి వారికుంటాయి. తమిళనాడులోని నీలగిరి కొండలలో ఉండే ఒక్క తోడా తెగల వారే ఈ జాతికి ప్రాతినిధ్యం వహిస్తారు. వారి చక్కటి అంగ లక్షణాలు మన దేశంలో ఉన్న ఏ ఇతర గిరిజన తెగల వారికి ఉండవు.

### 27.2.3 హేడన్ వర్గీకరణ

ఆల్‌ఫ్రెడ్ కార్ట్‌హేడన్ (Alfred Cort Haddon) భారతదేశ ప్రజల్ని మూడు రకాలుగా విభజించాడు. (1) హిమాలయ ప్రాంతం (2) ఉత్తర మైదానం ప్రాంతం లేక హిందూస్థాన్ ప్రాంతం (ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉంది) (3) దక్కను ప్రాంతం. ఈ మూడు ప్రాంతాలలోని ప్రజల్ని తిరిగి వివిధ రకాలైన జాతి వర్గాలుగా విభజించాడు. హేడన్ వర్గీకరణ ప్రకారం భారతదేశ ప్రజలు రెండు ప్రాంతాలకూ, మూడు జాతులకు చెంది ఉంటారు. అవి ఏమిటంటే

1. దక్కను ప్రాంతంలోని నీగ్రిటో జాతి
2. దక్కను ప్రాంతంలోని తొలి ద్రావిడ జాతి
3. హిమాలయ ప్రాంతాలలోని మంగోలాయిడ్ జాతి.

నీగ్రిటోల శారీరక లక్షణాల్ని పరిశీలిద్దాం. మధ్య తరహా శిరస్సూ, చదునైన ముక్కూ, ముందరికి వచ్చే నుదురు, నల్లటి శరీరచ్ఛాయ, నల్లటి వెంట్రుకలూ, గోధుమ రంగు కనులూ, ముందుకు చొచ్చుకుని వచ్చే దళసరి పెదాలూ మొదలైన శారీరక లక్షణాల్ని నీగ్రిటో జాతి ప్రజలు కలిగి ఉంటారు. కేరళ లోని కాడారు, తమిళనాడులోని నీలగిరి కొండలలో నివసించే ఉరలి మొదలగు దక్కను ప్రాంత తెగలు భారతదేశంలోని నీగ్రిటో జాతులకు ఉదాహరణగా చెప్పవచ్చు.

తొలి ద్రావిడ జాతి తెగల లక్షణాల్ని పరిశీలిద్దాం. పొడవైన తలా, చదునైన ముక్కూ, శరీరం పొట్టిగా ఉండడం, గోధుమరంగు నుండి నల్లరంగు వరకూ ఉండే శరీరచ్ఛాయా ఈ జాతి యొక్క శరీర లక్షణాలు. దక్కను ప్రాంతంలో నివసించే అనేక గిరిజన తెగలు ఈ జాతికి చెందినవే. భిల్లు, గోండు, సంతాల్ మొదలగు తెగలవారు ఈ జాతికి చెంది ఉన్నారు.

మంగోలాయిడ్ తెగల శారీరక లక్షణాల్ని పరిశీలిద్దాం. వెడల్పైన తలా, చదునైన ముక్కూ, దగ్గర నుంచి చక్కని ముక్కును కూడా కలిగి ఉండడం, శరీరంపైన తక్కువ వెంట్రుకలూ, పసుపు రంగు శరీరచ్ఛాయా అనేవి మంగోలాయిడ్ జాతి ప్రజల శారీరక లక్షణాలు. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ,



BRAOU

నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలలో ఉండే గిరిజన తెగల వారు మంగోలాయిడ్ జాతి లక్షణాల్ని కలిగి ఉంటారు. మన దేశంలోని అతి ప్రాచీన కాలం నుండీ నివసిస్తున్నా వారు తొలి ద్రావిడ తెగల వారని హేడన్ భావించాడు. ద్రావిడ జాతి వారు కూడా మన దేశంలో ప్రాచీన కాలం నుండి పశ్చిమ బెంగాల్‌లోని గంగామైదానంలో నివసించారని హేడన్ భావించాడు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

ఆస్ట్రలాయిడ్ వెడ్డా జాతి ప్రజల శరీర లక్షణాలేమిటి ?

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

### 27.2.4 హట్టన్ వర్గీకరణ

జె.హెచ్.హట్టన్ మన దేశంలోని గిరిజన తెగల వారిని మూడు రకాలైన జాతి వర్గాలుగా వర్గీకరించాడు. అవి ఏమిటంటే (1) నీగ్రిటో (2) ప్రోటో-ఆస్ట్రలాయిడ్ (Proto - Australoid) (3) మంగోలాయిడ్.

భారత దేశంలో అతి ప్రాచీన కాలంలో నివసించిన ప్రజలు నీగ్రిటో జాతికి చెందినవారనీ, ఈనాడు మన దేశంలో వారి లక్షణాలు గోచరించడం లేదనీ హట్టన్ భావించాడు. నీగ్రిటో జాతి తరువాత మన దేశంలో ప్రోటో ఆస్ట్రలాయిడ్ జాతికి చెందిన తెగల ప్రజలు నివసించడం మొదలు పెట్టారు. ఈనాడు మన దేశంలో ఉన్న అసంఖ్యాకులైన గిరిజన తెగల ప్రజలు ఈ జాతికి చెందినవారే. మంగోలాయిడ్ జాతి ప్రజలు మన దేశంలోని ఉత్తర భాగంలోనూ, ఈశాన్య ప్రాంతంలోనూ ఎక్కువగా నివసిస్తున్నారు. మంగోలాయిడ్ జాతికి చెందిన ప్రజలు అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలలో ఎక్కువగా నివసిస్తున్నారు.

### 27.2.5 గుహా వర్గీకరణ

గుహ ఎక్కువ ఆమోద యోగ్యమైన జాతి వర్గీకరణను చేశాడు. ఇతడు 1931వ సంవత్సరం జనాభా లెక్కల సేకరణ సందర్భంలో ఈ జాతి వర్గీకరణను రూపొందించాడు. గుహ ఆరు ప్రధాన జాతుల్నీ, తొమ్మిది ఉపజాతుల్నీ గుర్తించాడు. వాటిని పరిశీలిద్దాం.

(I) నీగ్రిటో

(II) ప్రోటో - ఆస్ట్రలాయిడ్

(III) మంగోలాయిడ్

(A) పేలియో మంగోలాయిడ్

వీరు తిరిగి పొడవైన శిరస్సు గలవారూ, వెడల్పైన శిరస్సు గల వారని రెండు ఉప వర్గాలుగా ఉంటారు.

(B) టిబెటో - మంగోలాయిడ్

(IV) మెడిటెరేనియన్ (Mediterranean)

BRAOU

మెడిటెరేనియన్ తిరిగి మూడు ఉపజాతులుగా విభజింపబడింది. అవి ఏమిటంటే (1) పేలియో మెడిటెరేనియన్ (2) మెడిటేరేనియన్ (3) ఓరియంటల్ రకం.

(V) వెస్ట్రన్ బ్రాఖేసెఫాల్ (Western Brachycephals)

వెస్ట్రన్ బ్రాఖేసెఫాల్ అనే జాతిని తిరిగి మూడు రకాలుగా గుహ వర్గీకరించాడు. అవి ఏమిటంటే (1) అల్పి నాయిడ్‌లు (Alpinoids) (2) డైనారిక్‌లు (Dinarics) (3) ఆర్మినాయిడ్‌లు (Armenoids)

(VI) నార్డిక్‌లు

గుహ అభిప్రాయంలో మన దేశంలోని ప్రజలు మూడు రకాలైన జాతి వర్గాలకు చెంది ఉన్నారు. ఆ జాతి వర్గాలేమిటంటే (1) నీగ్రిటో (2) ప్రోటో ఆస్ట్రలాయిడ్ (3) మంగోలాయిడ్. ఈ జాతి వర్గాల గురించి తెలుసుకుందాం. నీగ్రిటోల శరీర లక్షణాల్ని పరిశీలిద్దాం. వీరు పొట్టిగానూ, నల్లగానూ ఉంటారు. తల వెంట్రుకలు పొట్టిగా కానీ లేక పొడవుగా కాని ఉండి చుట్టలు తిరిగినట్లు ఉంటాయి. తల పొడవు కానీ, మధ్య రకం కానీ లేక వెడల్పు కానీ అయి ఉంటుంది. ముందుకు చొచ్చుకుని వచ్చే పెదాలు ఉంటాయి. ఇవి నీగ్రిటో జాతి వర్గపు లక్షణాలు. దక్షిణ భారతదేశంలోని కాడారు, ఇరుల మొదలగు తెగల వారూ, బీహారు లోని రాజమహల్ కొండలలో నివసించే గిరిజన తెగల వారు ఈ నీగ్రిటో జాతికి చెందిన వారే. భారత దేశంలో అతి ప్రాచీన కాలం నుండి నివసిస్తున్న మొదటి జాతి నీగ్రిటో జాతి. మన దేశంలోని నీగ్రిటోలు ఆఫ్రికా, మలినీసియా, ఆస్ట్రేలియా మొదలగు ప్రదేశాలలో నివసించే నీగ్రోయిడ్‌లకు చెందినవారే. అయితే మన దేశంలోని నీగ్రిటోలు, ఆఫ్రికా నీగ్రోయిడ్ ప్రజల కన్నా మలినీసియా నీగ్రోయిడ్ ప్రజల్ని ఎక్కువగా పోలి ఉంటారు.

ఇక ప్రోటో ఆస్ట్రలాయిడ్ జాతి లక్షణాల్ని పరిశీలిద్దాం. ప్రోటో ఆస్ట్రలాయిడ్ జాతి ప్రజలు పొట్టిగా ఉంటారు. వీరు ముదురు గోధుమ దగ్గర నుండి దాదాపు నలుపు వరకూ శరీరచ్ఛాయ కలిగి ఉంటారు. తల వెంట్రుకలు, అలలు అలలుగా కానీ, ఉంగరాలుగా కానీ ఉంటాయి. పొడవైన తల, వెడల్పైన ముక్కు, ముక్కు మొదలు కొంచెం అణిగి ఉండడం మొదలైనవి ఈ జాతి ప్రజల శరీర లక్షణాలు. మన దేశంలోని మధ్య ప్రాంతంలోనూ, పశ్చిమ ప్రాంతంలోనూ, దక్షిణ ప్రాంతంలోనూ నివసించే దాదాపు అన్ని గిరిజన ప్రజలూ ఈ జాతి లక్షణాల్ని కలిగి ఉంటారు. బీహారులోని ఛోటానాగపూర్ ప్రాంతంలో నివసించే ఒరాను, సంతాలు, ముండా మొదలైన గిరిజన తెగలవారూ; దక్షిణ భారత దేశంలో నివసించే చెంచు, కురుంబ, యెరువ, బడగ మొదలైన గిరిజన తెగలవారూ; మధ్య, పశ్చిమ ప్రాంతాలలో నివసించే బిల్లు, కోల్ మొదలైన గిరిజన తెగల వారందరూ ప్రోటో - ఆస్ట్రలాయిడ్ జాతికి చెందిన వారే. మన దేశంలో అతి ప్రాచీన కాలం నుండీ నివసిస్తున్న జాతులలో ప్రోటో -ఆస్ట్రలాయిడ్ జాతి వారు రెండవ వారని గుహ పేర్కొన్నాడు. వీరు ఆస్ట్రేలియాలోని గిరిజన జాతుల వారినీ, సిలోన్‌లోని వెడ్డా జాతుల వారినీ పోలి ఉంటారు. అందుకే వీరిని ప్రోటో - ఆస్ట్రలాయిడ్‌లని పిలుస్తారు. తొలి చారిత్రక యుగం (Pre - Historic Age) లోనూ, చారిత్రక యుగంలోనూ ఈశాన్య ప్రాంతం నుండి మన దేశానికి మంగోలాయిడ్‌లు ప్రవేశించారు. గుహ మంగోలాయిడ్ ప్రజల్ని (1) పేలియో మంగోలాయిడ్‌లు (2) టిబెటో మంగోలాయిడ్‌లు అని రెండు ప్రధాన వర్గాలు విభజించాడు. పేలియో మంగోలాయిడ్‌లు తిరిగి రెండు రకాలుగా వర్గీకరించబడ్డారు. అవి ఏమిటంటే (1) పొడవైన తల కలిగిన పేలియో మంగోలాయిడ్‌లు (2) వెడల్పైన తల కలిగిన పేలియో మంగోలాయిడులు. పొడవైన తల కలిగిన పేలియో మంగోలాయిడ్‌ల శారీరక లక్షణాల్ని పరిశీలిద్దాం. పొడవు నుంచి మధ్య రకం వరకూ ఉండే మధ్యరకం ముక్కు, పొట్టిదీ చదునైనదీయయిన ముఖం. సన్నని చీలిక వంటి రెప్పలుండే కళ్లు, స్వల్పమైన ఎపికాంతిక్ ముడత, ముందుకు చొచ్చుకుని వచ్చే చెక్కిళ్ల ఎముకలూ, శరీరంపైనా, ముఖంపైనా పలుచని వెంట్రుకలూ లేత గోధుమరంగు శరీరచ్ఛాయా అనేవి పొడవైన తల కలిగిన పేలియో మంగోలాయిడ్ లక్షణాలు, హిమాలయ పర్వత ప్రాంతాలలోనూ అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్,



BRAOU

మణిపూర్, మిజోరం, మేఘాలయా, త్రిపుర మొదలైన ప్రదేశాలలో నివసిస్తున్న గిరిజన తెగలవారు ఈ ఉపజాతి వర్గం కిందకు వస్తారు. వెడల్పు తల కలిగిన పేలియో మంగోలాయిడ్ ఉపజాతుల వారికుండే లక్షణాల్ని పరిశీలిద్దాం. వెడల్పుతల, మధ్య రకం ముక్కు, పొట్టిదీ చదునైనదీయయిన ముఖం. ఏటవాలు కళ్ళూ, ఎక్కువగా ఉండే ఎపికేంతిక్ ముడుత ప్రముఖంగా ఉండే దవుడ ఎముకలూ శరీరంపైనా, ముఖంపైనా బాగా తక్కువగా ఉండే వెంట్రుకలూ, నిటారుగా ఉండే శిరోజాలు, ముదురుగా ఉండే పసుపు పచ్చని శరీరఛ్ఛాయా మొదలైనవి ఈ మంగోలాయిడ్ ఉపజాతికి ఉండే లక్షణాలు. కలింపాంగ్‌లోని లెప్చా తెగ వారు ఈ ఉపజాతికి చెంది ఉంటారు.

టిబెటో - మంగోలాయిడ్ ఉపజాతి లక్షణాల్ని పరిశీలిద్దాం. వీరికి పొడవైన తల ఉంటుంది. పొడవు చదునైన ముఖం, పొడవు దగ్గర్నుంచి మధ్యరకంగా ఉండే ముక్కు, పొడవైన శరీరం, ఏటవాలు కళ్ళూ, ఎక్కువగా ఉండే ఎపికాంతిక్ ముడుతా, ప్రముఖంగా కనిపించే దవుడ ఎముకలూ, శరీరం మీదా ముఖం మీదా వెంట్రుకలు లేకపోవడం అనేవి ఈ ఉపజాతి యొక్క ముఖ్యలక్షణాలు. సిక్కింలోని టిబెట్టేయులు ఈ ఉపజాతికి చెందిన వారు.

## 27.3 భారతదేశ గిరిజనుల భాషాపరమైన వర్గీకరణ

### 27.3.1 గ్రియోర్‌సన్ వర్గీకరణ

1903, 1922 సంవత్సరాల మధ్య కాలంలో జి.ఎ.గ్రియోర్‌సన్ భారతదేశంలో భాషాపరమైన సర్వే చేశాడు. ఈ సందర్భంలో మన దేశంలోని గిరిజన తెగల యొక్క, మిగతా ప్రజల యొక్క భాషాపరమైన వివరణను తెలియజేస్తూ వారు వాడే భాషను ఆధారంగా తీసుకుని భారతదేశ ప్రజల్ని నాలుగు రకాలైన భాషాపరమైన కుటుంబాలుగా పేర్కొన్నాడు. అవి ఏమిటంటే (1) ఆర్యన్ లేక ఇండో - యూరోపియన్ కుటుంబం (2) ద్రవిడియన్ కుటుంబం (3) ముండారీ కుటుంబం (4) టిబెటో-చైనీస్ కుటుంబం.

గ్రియోర్‌సన్ అభిప్రాయం ప్రకారం మన దేశంలో సుమారు 170 భాషలూ మరియు సుమారు 500 మాండలికాలు ఉన్నాయి. వీటన్నిటిలో 15 భాషలు ప్రముఖస్థానాన్ని వహిస్తాయి. మన దేశంలోని భాషలలో 15 భాషలు ఆర్య భాషా కుటుంబానికి, 14 ద్రావిడ భాషా కుటుంబానికీ, సుమారు 100 టిబెటో చైనీస్ కుటుంబానికి మిగిలిన 55 భాషలూ ముండారీ భాషా కుటుంబానికి, తదితర భాషలకూ చెంది ఉన్నాయి. భారతదేశంలోని గిరిజన తెగల ప్రజలు ద్రవిడియన్, ఆస్ట్రో-ఆసియాటిక్ (Austro - Asiatic) మరియూ టిబెటో - చైనీస్ భాషా కుటుంబాలకు చెందిన వారని గ్రియోర్‌సన్ అంటారు. ముండారీ భాషలు అతి ప్రాచీనమైన భాష అనీ, ఈ భాషల్ని మాట్లాడే గిరిజన తెగల వారు మన దేశంలోని అతి ప్రాచీనమైన తెగలకు ప్రాతినిధ్యం వహిస్తారనీ గ్రియోర్‌సన్ భావించాడు. ముండారీ భాషను మాట్లాడే గిరిజన తెగల ప్రజలు మధ్య భారతదేశంలోని కొండలలోనూ అడవులలోనూ నివసిస్తున్నారు. ముండా, సంతాల్, హో, ఖరియా, భుమిజ్, కొర్కు మొదలైన మధ్య భారతదేశంలో నివసించే తెగలూ, మేఘాలయలోని ఖాసీతెగా అండమాన్ నికోబార్‌లలో నివసించే నికోబారీస్ తెగలూ ముండారీ భాషా కుటుంబానికి చెందిన తెగలు.

ముండారీ భాషల కన్నా టిబెటో-చైనీస్ భాషలు చాలా నవీనమైనవి. టిబెటో-చైనీస్ భాషా కుటుంబాలకు చెందిన 100 భాషలు చిన్న చిన్న సంభాషణల్ని కలిగి ఉంటాయి. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మిజోరాం, మణిపూర్, త్రిపురలలోని కొండలలోనూ, పర్వత ప్రాంతాలలోనూ నివసించే గిరిజన తెగల వారు ఈ భాషలో మాట్లాడతారు. మణిపురి, లుషై (Lushai) గారో (Garo) అనేవి టిబెటో చైనీస్ కుటుంబంలో ఉండే ముఖ్యమైన భాషలు.

ద్రావిడ భాషల్ని వాడే గిరిజన తెగల వారు దక్షిణ భారతదేశంలోనూ, మధ్య భారతదేశంలోనూ

BRAOU

నివసిస్తున్నారు. గోండు, ఖోన్, తోడా, ఒరయన్ మొదలైన తెగల వారు ద్రావిడ భాషా కుటుంబానికి చెంది ఉన్నారు.

గ్రియోర్సన్ యొక్క గిరిజన తెగల భాషా పరమైన వర్గీకరణ చాలా విషయాలలో స్పష్టంగా లేదు. అయినప్పటికీ మన దేశంలోని వివిధ ప్రదేశాలలో తెగల వంపిణీ, వారి భాషా భిన్నత్వం మొదలైన విషయాల్ని గ్రియోర్సన్ వర్గీకరణ ద్వారా అవగాహన చేసుకోగలుగుతాం.

### 27.3.2 ఛటర్జీ వర్గీకరణ

1945వ సంవత్సరంలో ఎస్.కె. ఛటర్జీ రూపొందించిన భారత దేశ గిరిజన తెగల భాషాపరమైన వర్గీకరణ ఎక్కువగా అంగీకారయోగ్యంగా ఉంది. ఛటర్జీ ఉద్దేశంలో 179 భాషలూ, 544 మాండలీకాలూ ఉన్నాయి. వీటిలో 15 భాషలు ప్రధానమైనవి. మన దేశంలోని భాషలలో 11 ఇండో - ఆర్యన్, 4 ద్రావిడియన్, 48 ఆస్ట్రో - ఆసియాటిక్, 116 టిబెటో - చైనీస్ భాషలకు చెంది ఉన్నాయి. మన దేశ ప్రజలలో 73 శాతం ప్రజలు ఇండో ఆర్యన్ భాషలలోనూ, 20 శాతం ప్రజలు ద్రావిడ భాషలలోనూ, 1.3 శాతం ప్రజలు ఆస్ట్రో - ఆసియాటిక్ భాషలలోనూ, 1.7 శాతం ప్రజలు టిబెటో - చైనీస్ భాషలలోనూ మాట్లాడతారు. ఇక గిరిజన తెగల విషయాని కొద్దాం. మన దేశంలో పశ్చిమ భాగంలోనూ, ఈశాన్య భాగంలోనూ ఉండే కొద్దిపాటి గిరిజన తెగల వారు ఇండో - ఆర్యను భాషలలోను, మధ్య భారత దేశంలోనూ దక్షిణ భారతదేశంలోనూ ఉన్న అనేక గిరిజన తెగలకు చెందిన ప్రజలు ద్రావిడ భాషలలోనూ, మధ్య భారతంలోనూ, ఈశాన్య ప్రాంతంలో ఉండే అనేక తెగలు ఆస్ట్రో - ఆసియాటిక్ భాషలలోను, హిమాలయ ఉపప్రాంతాలలోని తెగల వారు టిబెటో - చైనీస్ భాషలోను మాట్లాడతారు.

ఎస్.కె. ఛటర్జీ వర్గీకరణ ప్రకారం మన దేశంలోని వివిధ రకాలైన గిరిజన సమూహాలు ఏ విధంగా ప్రత్యేకమైన వివిధ భాషా వర్గాలుగా ఏర్పడ్డాయో మనకు అర్థమవుతుంది. మన దేశంలోని గిరిజన తెగల వారి భాషలు ప్రధానమైన నాల్గు భాషా కుటుంబాలకూ చెంది ఉన్నాయి. అయితే వీటిలో ఆస్ట్రిక్, టిబెటో - చైనీస్ భాషా కుటుంబాలకు సంబంధించిన భాషలనే ఎక్కువ మంది గిరిజన తెగల వారు మాట్లాడుతున్నారు. మనదేశంలో ఉన్న 45 మిలియనుల గిరిజన తెగల ప్రజలలో 47 శాతం మంది గిరిజన తెగల భాషలలో మాట్లాడతారు. మిగిలిన గిరిజన తెగల వారు తమ ఇరుగు పొరుగున నివసించే సాధారణ ప్రజల భాషనే తమ మాతృభాషగా ఉపయోగించుకుంటారు. 16 శాతం గిరిజన తెగల వారు తమ భాషలతోపాటు కనీసం వేరొక భాషలోనో లేక కొన్ని భాషలలోనో మాట్లాడుతూ ఉంటారు.

BRAOU

ఆస్ట్రో - ఆసియాటిక్ భాష యొక్క పుట్టుకను గురించి భిన్నాభిప్రాయాలున్నాయి. ఫాదర్ డబ్ల్యు ష్మిడ్ (Father W Schmidt) ముండా భాషకు ఆస్ట్రో - ఆసియాటిక్ అని పేరు పెట్టాడు. హీనెగెల్డెన్ (Heine Geldren) మంగోలాయిడ్ జాతి ప్రజలు ఈశాన్య ప్రాంతం నుండి మన దేశానికి వచ్చారనీ, వారి భాషలు కాలక్రమేణా మధ్య భారత దేశంలో వ్యాపించాయనీ పేర్కొన్నాడు. హిమాలయ పశ్చిమ దిశ నుండి మన దేశానికి వచ్చి కొలారియన్లు (Kolarians), హిమాలయ తూర్పు దిశ నుండి వచ్చిన మొన్ - ఖ్మర్ (Mon - Khmer) భాషల్ని తీసుకు వచ్చారని హట్టన్ భావించాడు. టిబెటో - బర్మీస్ భాషలు మన దేశానికి ఉత్తర ప్రాంతం నుండి ప్రవేశించి హిమాలయ ప్రాంతమంతా వ్యాపించాయి.

## 27.4. సారాంశం

భాషాపరంగానూ, మతపరంగానూ, గిరిజన తెగల జీవన విధానాల్నిబట్టీ, వారి యొక్క సామాజిక వ్యవస్థాపనను బట్టి మన దేశంలోని గిరిజన తెగలను ఎన్నో రకాలుగా వర్గీకరించవచ్చు. శారీరకపరమైన పోలికల్ని బట్టి లేక జాతి పరమైన లక్షణాల్ని బట్టి కూడా మన దేశంలోని గిరిజన తెగలను వర్గీకరించవచ్చు.

1901లో సర్ హెర్బర్ట్ హోప్ రిస్లే భారత దేశ గిరిజనులను జాతి పరంగా వర్గీకరించాడు. రిస్లే ప్రకారము మన దేశంలో గిరిజన తెగలను ముఖ్యంగా రెండు ప్రధానమైన జాతి వర్గాలుగా ఉంటాయి. ద్రావిడ జాతి వర్గం, మంగోలుల జాతి వర్గం. రుగ్గరీ ప్రకారం భారత దేశంలోని ప్రజలనందరిని మూడు రకాలుగా వర్గీకరించాడు. – నీగ్రిటోలూ, తొలి ద్రావిడ జాతులూ, ఎత్తుగా ఉండి పొడవైన తలకల్గిన వారు. హేడన్ భారత దేశ ప్రజల్ని మూడు రకాలుగా విభజించాడు. అవి హిమాలయ ప్రాంతం, ఉత్తర మైదాన ప్రాంతం లేక హిందుస్థాన్ ప్రాంతం (ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉంది), దక్కను ప్రాంతం. హట్టన్ ప్రకారం నీగ్రిటో, ప్రోటో - ఆస్ట్రలాయిడ్, మంగోలాయిడ్ అనేవి మూడు రకాలైన జాతి వర్గాలు.

## 27.5 పదకోశం

| | |
|---|---|
| బ్రాకీసెఫాలిక్ (Brachycephalic) | గుండ్రని లేక పొట్టిగా ఉండే తల. తల పొడవు కన్నా వెడల్పు ఎక్కువగా ఉంటుంది. |
| డొలికోసెఫాలిక్ (Dolicocephalic) | పొడవైన తల, తల వెడల్పు కన్నా పొడవు ఎక్కువగా ఉంటుంది. |
| ఎపికాంథిక్ ముడత (Epkanthic fold) | కంటిపైరెప్ప యొక్క ముడత. ఈ ముడత తరుచు మంగోలాయిండ్ ప్రజలలో ఉంటుంది. |
| శిరచ్ఛేదన (Head - Hunting) | కొన్ని ఆదిమ తెగలలో ఉండే మనిషి తలను నరికి వేసే ఆచారం. నాగాలాండు, అరుణాచల్ ప్రదేశ్‌లలో ఈ ఆచారం ఉండేది. |
| మంగోలాయిడ్ (Mongoloid) | చైనా, జపాన్, అమెరికన్, ఇండియన్లు, పసిఫిక్ మహా సముద్రం చుట్టూ ఉండే ప్రజల జాతి వర్గీకరణ. |
| నీగ్రిటో (Negrito) | అండమాన్ ద్వీపంలోనూ, మలయా ద్వీపకల్పంలో నివసించే (సెమాన్‌గ్) పొట్టిగా ఉండే నీగ్రోయిడ్ ప్రజలు. |
| నీగ్రోయిడ్ (Negroid) | ఆఫ్రికాలోనూ, మలేసీషియాలోనూ నివసించే నల్లటి శరీరచ్ఛాయ గల గల ప్రజల జాతి వర్గీకరణ. |

## 27.6 నమూనా ప్రశ్నలు

I. **ఈ క్రింది వాటికి 30 పంక్తులలో జవాబులు రాయండి.**

1. భారతజాతి ప్రజల్ని రిస్లే జాతి పరమైన వర్గీకరణను ఎలా చేశాడో వివరించండి.
2. భారత దేశ గిరిజన తెగల్ని రుగ్గరీ ఏ విధంగా జాతిపరమైన వర్గీకరణను చేశాడో పేర్కొనండి.
3. భారతదేశ గిరిజన తెగల్ని హేడన్ ఏ విధంగా జాతిపరమైన వర్గీకరణను చేశాడో విశదపరచండి.
4. గుహ మన దేశంలోని గిరిజన తెగలను ఏ విధంగా జాతిపరమైన వర్గీకరణను చేశాడో వివరించండి.
5. మాట్లాడే భాషను ఆధారం చేసుకుని భారతదేశంలోని గిరిజన తెగలను ఏ విధంగా వర్గీకరించారో పేర్కొనండి.

II. ఈ క్రింది వాటికి 15 పంక్తులలో సమాధానాలు రాయండి.

1. హట్టన్ జాతిపరమైన వర్గీకరణను వివరించండి.
2. మన దేశంలోని కొన్ని గిరిజన తెగల కుండే మంగోలాయిడ్ లక్షణాల్ని తెలియచేయండి.
3. తొలి ద్రావిడ తెగలు అంటే ఎవరు?
4. గుహ దృష్టిలో భారతదేశంలోని ప్రోటో - ఆస్ట్రలాయిడ్ తెగల వారెవరు?
5. గుహ ఉద్దేశంలో టిబెటో - మంగోలాయిడ్ లకూ, పేలియో మంగోలాయిడ్ లకూ ఉన్న భేదాలేమిటి?
6. మన దేశంలో ద్రావిడ భాషల్ని మాట్లాడే గిరిజన తెగలు ఏవి?

BRAOU

# భాగం – 28 : గిరిజన తెగలు – సామాజిక, ఆర్థికపరమైన వర్గీకరణ

విషయక్రమం


28.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

28.1 పరిచయం

28.2 భారతీయ గిరిజన తెగల సామాజిక వర్గీకరణ

- 28.2.1 దాస్ వర్గీకరణ
- 28.2.2 దూబే వర్గీకరణ
- 28.2.3 విద్యార్థి – రాయ్‌ల వర్గీకరణ

28.3 భారతీయ గిరిజన తెగల ఆర్థిక పరమైన వర్గీకరణ

- 28.3.1 మజుందార్ వర్గీకరణ
- 28.3.2 లిటల్స్ వర్గీకరణ
- 28.3.3 దాస్ వర్గీకరణ
- 28.3.4 దూబే వర్గీకరణ
- 28.3.5 మజుందార్, మదన్‌ల వర్గీకరణ
- 28.3.6 బోస్ వర్గీకరణ
- 28.3.7 విద్యార్థి, రాయ్ వర్గీకరణ

28.4 సారాంశం

28.5 పదకోశం

28.6 నమూనా ప్రశ్నలు


BRAOU

## 28.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

భారతదేశంలోని గిరిజనుల సామాజిక, ఆర్థికపరమైన వర్గీకరణ గురించి తెలుసుకుందాం. ఈ భాగం చదివిన తరువాత మీరు

1. గిరిజన తెగల నిర్మితినీ, వ్యవస్థాపనను బట్టి వివిధ రకాలుగా ఎలా విభజించారో వివరించగలరు.
2. జీవనోపాధికి గిరిజన తెగల వారు అనుసరించే పద్ధతుల్ని ఆధారం చేసుకుని భారతీయ గిరిజన తెగల్ని వివిధ రకాలుగా ఎలా వర్గీకరించగలమో వివరించగలరు.
3. గిరిజన తెగల వారు తమ జీవనోపాధిని ఎలా కొనసాగిస్తారు, చుట్టు ప్రక్కల ఉంటే సముదాయాలతో ఏ విధంగా సంబంధాల్ని కలిగి ఉంటారు, ఆర్థికంగా వారు అసంఖ్యాకమైన పద్ధతుల్ని అనుసరిస్తున్న తమ విశిష్టతను ఎలా నిలబెట్టుకుంటారు అనే అంశాల్ని వివరించగలరు.

## 28.1 పరిచయం

మన దేశంలో గిరిజన తెగలను వివిధ రకాలైన జాతులుగా వర్గీకరించటం, వారు వాడే భాషల్ని బట్టి ఆయా తెగలు ఏ విధంగా వివిధ రకాలైన భాషా కుటుంబాలకు చెందినవో వర్గీకరించడం గురించి ఇంతకు ముందు చదివిన భాగంలో తెలుసుకున్నాము. ఈ భాగంలో సామాజిక, ఆర్థిక పరమైన వర్గీకరణను గురించి తెలుసుకుందాం.

## 28.2 వివిధ రకాలైన సామాజిక వర్గీకరణలు

ఆయా గిరిజన సమాజాల సామాజిక వ్యవస్థాపనను ఆధారం చేసుకుని వర్గీకరించడాన్నే సామాజిక వర్గీకరణ అని పిలుస్తారు. సామాజిక వ్యవస్థాపనలో సమాజంలోని వివిధ రకాలైన సాంఘిక విభాగాల్ని, వివిధ స్థానాలలో వివిధ విధులతో ఏర్పాటు చేయడం జరుగుతుంది. కుటుంబాలూ, గ్రామాలూ, వంశాలూ, గోత్రాలూ, గోత్ర కుటుంబాలూ, ఉపతెగలూ, ద్విశాఖలూ మొదలైన సమూహాల్ని గిరిజన తెగలలోని వివిధ సాంఘిక విభాగాలుగా చెప్పవచ్చు. అయితే ప్రతి గిరిజన సమాజంలోనూ ఈ సమూహాలన్నీ ఉండక పోవచ్చు. కొన్ని గిరిజన తెగలలో కుటుంబాలూ, గ్రామాలూ, వంశాలూ, గోత్రాలూ మాత్రమే ఉంటాయి. మరికొన్ని గిరిజన తెగలు కుటంబాల్ని, గ్రామాల్ని, వంశాల్ని, గోత్రాల్ని, గోత్రకూటముల్ని, ద్విశాఖల్ని కలిగి ఉంటాయి. అయితే మరికొన్ని గిరిజన తెగలు, కుటుంబాల్ని, వంశాల్ని, ద్విశాఖల్ని మాత్రమే కలిగి ఉండటం జరుగుతుంది.

భారతదేశ గిరిజన తెగల్ని సామాజిక వర్గీకరణ చేసిన మొదటి మానవ శాస్త్రవేత్త టి.సి.దాస్. తదుపరి యస్.సి.దూబే, ఎల్. పి. విద్యార్థి, బి.కె.రాయ్ అనే పండితులు కూడా భారతీయ గిరిజన తెగల్ని సామాజిక పరమైన వర్గీకరణ చేసిన వారిలో ముఖ్యులు.

### 28.2.1 దాస్ వర్గీకరణ

టి.కె.దాస్ భారతీయ గిరిజన తెగల్ని ఏడు రకాలుగా వర్గీకరించాడు. ఇతడి వర్గీకరణ ఒక సమాజంలో ఉన్న వివిధ రకాలైన సామాజిక విభాగాల మధ్యగల భేదాలపైనా, ఆయా సామాజిక విభాగాల అంతర్ సంబంధాల పైనా ఆధారపడి ఉంటుంది. ఒక తెగలో ఉండే వంశానుక్రమ సమూహాలు ఆ తెగ యొక్క సామాజిక విభాగాలు, లేక సామాజిక అంతర్భాగాలు. ఈ సమూహాల మధ్యగల సంబంధాలు వివాహ నియమాలపై ఆధారపడి ఉంటాయి.

వివిధ రకాలైన నియమాల ద్వారా వివాహాల్ని క్రమబద్ధం చేయడం ఈ సమూహాల ప్రధాన విధి. ఈ సమూహాలు అనధిగణన వివాహ లేక అంతర్వివాహ లేక బహిర్వివాహ నియమాల్ని కలిగి ఉంటాయి. అనధిగణన వివాహం అంటే ఒక వ్యక్తి తన సమూహంలోని వారిని మాత్రమే వివాహం ఆడాలని కానీ, లేక పరాయి సమూహంలోని వారినే వివాహం ఆడాలని కానీ ఎటువంటి సాంస్కృతిక పరమైన ప్రత్యేక అర్హత కానీ, నియమాన్ని కానీ కలిగి ఉండడం జరగదు. తన సమూహంలోని వ్యక్తినే వివాహం చేసుకోవాలనే నియమాన్ని అంతర్వివాహం అనీ, ఇతర సమూహానికి చెందిన వారినే వివాహమాడాలనే నియమాన్ని బహిర్వివాహం అనీ పిలుస్తారు. దాస్ "శిష్ట వివాహం" అనే పదాన్ని రూపొందించాడు. ఒక నిర్ణీతమైన సమూహానికి చెందిన వ్యక్తినే వివాహమాడే నియమాన్ని "శిష్ట వివాహం" అని పిలుస్తారు. తోడా తెగ అనేది ఒక అంతర్వివాహ సమూహం. ఈ తోడా తెగ తిరిగి రెండు అంతర్వివాహ ద్విశాఖలుగా విభజింపబడుతుంది. వీటిలో ఒక దానిని తైవాలియాల్ అనీ రెండవ దానిని తార్తారోల్ అని పిలుస్తారు.

### 28.2.2 దూబే వర్గీకరణ

భారతదేశంలోని ఆయా గిరిజన తెగల సామాజిక రూపకల్పనను ఆధారంగా చేసుకొని భారతీయ గిరిజన తెగల్ని అనేక రకాలుగా వర్గీకరించవచ్చునని యస్.సి. దూబే పేర్కొన్నాడు. 1. వంశానుక్రమ సమూహాలు, 2. భౌగోళిక సమూహాలు 3. ఈ సమూహాల లోపలా, ఈ సమూహాల మధ్యన గల సంబంధాలూ అనే మూడు అంశాల్ని ఆధారంగా చేసుకుని దూబే భారతీయ గిరిజన తెగల సామాజిక వర్గీకరణను చేసాడు.

ఒక తెగ యొక్క సామాజిక రూపకల్పనలో వ్యక్తి అతి చిన్న సామాజిక విభాగంగా ఉంటాడు. అనేక మంది ఇటువంటి వ్యక్తులు కలిసి ఒక కుటుంబంగా రూపొందడం జరుగుతుంది. ఈ చిన్న చిన్న కుటుంబాలూ, ఇంకా వివిధ దశలలో అనేక అంశాలూ చేరి ఒక అతి పెద్ద సమూహంగా ఏర్పడుతుంది. ఆ పెద్ద సమూహమే

B R A O U

గిరిజన తెగ. అది ఎలా ఏర్పడుతుందో తెలుసుకుందాం. ఒక గిరిజన తెగ యొక్క సామాజిక రూపకల్పన యాపత్తూ ఈ విధంగా జరుగుతుంది. కొంత మంది వ్యక్తులు కలిసి ఒక కుటుంబంగా ఏర్పడతారు. కొన్ని కుటుంబాలు కలిసి ఒక వంశంగానూ, కొన్ని వంశాలు కలిసి ఒక ఉపగోత్రంగానూ, లేక ఒక ఉపస్థానిక సమూహంగానూ, కొన్ని ఉపగోత్రాలు కలిసి ఒక గోత్రంగానూ లేక గ్రామంగానూ, లేక స్థానిక సమూహంగానూ, కొన్ని గోత్రాలు కలిసి ఒక గోత్ర కూటమిగానూ లేక భౌగోళిక సమూహంగానూ, కొన్ని గోత్ర కూటములు కలిసి ద్వైశాఖలుగానూ ద్వైశాఖలు కలిసి ఒక ఉప తెగగానూ, అనేక ఉపతెగలు కలిసి ఒక గిరిజన తెగగానూ రూపొందుతుంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

గిరిజన తెగల సామాజిక వర్గీకరణ అంటే అర్థం ఏమిటి?

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

### 28.2.3 విద్యార్థి, రాయ్‌ల వర్గీకరణ

యల్.పి. విద్యార్థీ, బి.కె.రాయ్‌లు దాస్, దూబేలు గిరిజన తెగల వర్గీకరణలో తీసుకున్న ప్రమాణాల్ని రెండింటినీ మిశ్రపరిచి భారతదేశంలో వివిధ ప్రాంతాలలో ఉన్న గిరిజన తెగలను అనేక రకాలుగా వర్గీకరించారు. వాటిని గురించి తెలుసుకుందాం.

**1. హిమాలయ ప్రాంతాలు**

హిమాలయ ప్రాంతం తిరిగి మూడు ఉప భాగాలుగా వర్గీకరించబడింది. ఆ మూడు ఉపభాగాలలో ఉండ గిరిజన తెగల వర్గీకరణను తెలుసుకుందాం.

(i) ఈశాన్య హిమాలయ ప్రాంతంలోని అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, మణిపూర్, మిజోరాం, నాగాలాండ్, త్రిపుర మొదలైన ప్రాంతాలలోని గిరిజన తెగలలో ఈ క్రింది సామాజిక వర్గీకరణ ఉంటుంది.

(a) తెగ – గోత్రం – ఉపగోత్రం – కుటుంబం – వ్యక్తి (జైన్‌టియా లేక పొరస్)
(b) తెగ – తరగతులు – గోత్రం – కుటుంబం – వ్యక్తి (ఖాసీ)
(c) తెగ – ఉపసమూహం – గోత్రం – కుటుంబం – వ్యక్తి (త్రిపురీలు)
(d) తెగ – ఉపతెగ – గోత్రం – ఉపగోత్రం – కుటుంబం – వ్యక్తి (మికిర్‌లు)
(e) తెగ – ఉపతెగ – గోత్రాలు – (అంతర్వివాహపరమూ, మరియూ బహిర్వివాహ పరమూ) కుటుంబం – వ్యక్తి (మిజోలు)
(f) తెగ – ఉపతెగ – గోత్రం – ఉపగోత్రం – వంశం – కుటుంబం – వ్యక్తి (గారో)
(g) బాడో సమూహం – తెగ – గోత్రం (ఆడా – మగా తేడాల్ని బట్టి) కుటుంబం – వ్యక్తి (కఛరీలు)
(h) ఒక తెగల సమూహం – తెగ – ఉపతెగ – గోత్రకూటమి – గోత్రం – కుటుంబం – వ్యక్తి (బుషాయ్)

BRAOU

(i) ఒక తెగల సమూహం – తెగ – ఉపతెగ – గోత్రం – ఉపగోత్రం – కుటుంబం – వ్యక్తి (రభా)

(j) ఒక తెగల సమూహం – తెగ – ఉపతెగ – గోత్రకూటమి – గోత్రం – కుటుంబం – వ్యక్తి (నాగా)

(k) కుకీ తెగల సమూహం – తెగ – భౌగోళిక సమూహం – గోత్రం – తరగతి ఉపగోత్రం – వంశం – కుటుంబం – వ్యక్తి (లఖెర్)

(l) నాగా తెగల సమూహం – తెగ – ద్విశాఖ – గోత్రకూటమి – గోత్రం – ఉపగోత్రం – కుటుంబం – వ్యక్తి (రెంగ్మాస్)

(ii) మధ్య హిమాలయ ప్రాంతంలో ఉండే ఉత్తరప్రదేశ్‌లోని గిరిజన తెగలలోని వర్గీకరణ ఈ క్రింది విధంగా ఉంటుంది.

(a) తెగ – ద్విశాఖ – గోత్రం – కుటుంబం – వ్యక్తి (థరూలు)

(b) తెగ – భౌగోళిక సమూహం – తరగతి – స్థానిక సమూహం – వంశం – ఉపవంశం – కుటుంబం – వ్యక్తి (ఖాసాలు)

(iii) వాయువ్య హిమాలయ ప్రాంతంలోని హిమాచల్ ప్రదేశ్‌లోని గిరిజన తెగల సామాజిక వర్గీకరణ ఈ క్రింది విధంగా ఉంటుంది.

(a) తెగ – తరగతి – గోత్రం – కుటుంబం – వ్యక్తి (పంగ్వాలులు – గద్దీలు)

(b) తెగ – గ్రామం – గోత్రం – కుటుంబం – వ్యక్తి (గుజ్జారులు)

(c) తెగ – భౌగోళిక సమూహం – తరగతి – కుటుంబం – వ్యక్తి (లహోలిలు మరియు స్వంగాలులు)

2. మధ్య భారతదేశంలో ఉండే బీహార్, పశ్చిమబెంగాల్, ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లలోని గిరిజన తెగల సామాజిక వర్గీకరణ ఈ క్రింది విధంగా ఉంటుంది.

(a) తెగ – గోత్రం – ఉపగోత్రం – కుటుంబం – వ్యక్తి (సంతాలు)

(b) తెగ – తరగతి – గోత్రం – వంశం – కుటుంబం – వ్యక్తి (ముండా)

(c) తెగ – భౌగోళిక లేక వృత్తిపరమైన సమూహం – గోత్రం – కుటుంబం – వ్యక్తి (ప్రధానులు)

(d) తెగ – భౌగోళిక సమూహం – తరగతి – గోత్రం – కుటుంబం – వ్యక్తి (హల్బాలు)

(e) తెగ – భౌగోళిక సమూహం – గోత్రం – ఉపగోత్రం – కుటుంబం – వ్యక్తి (కమర్)

(f) తెగ – భౌగోళిక సమూహం – గోత్రం – వంశం – కుటుంబం – వ్యక్తి (కోల్)

(g) తెగ – భౌగోళిక సమూహం – వంశ సమూహం – వంశం – ఉపవంశం – కుటుంబం – వ్యక్తి (పహారియా)

(h) తెగ – ద్విశాఖ – గోత్రం – కుటుంబం – వ్యక్తి (భొట్టాడ)

(i) తెగ – ద్విశాఖ – భౌగోళిక సమూహం – గోత్రం – కుటుంబం – వ్యక్తి (కొర్కు)

(j) తెగ – ఉపతెగ – గోత్రం – కుటుంబం – వ్యక్తి (ఖరియా, బైగా)

(k) తెగ – ఉపతెగ – గోత్రం – ఉపగోత్రం – కుటుంబం – వ్యక్తి (కొర్వా, ఖోండ్)

(l) తెగ – ఉపతెగ – తరగతి – గోత్రం – వంశం – కుటుంబం – వ్యక్తి (భూమిజ్)

(m) తెగ – ఉపతెగ – భౌగోళిక లేక వృత్తి పరమైన సమూహం – గోత్రం – వంశం – కుటుంబం – వ్యక్తి (భొయ)

(n) తెగ – ఉపతెగ – ద్విశాఖ – భౌగోళిక సమూహం – గోత్రం – కుటుంబం – వ్యక్తి (జౌన్గ)

(o) గోత్రం – ఉపగోత్రం – ద్విశాఖ – స్థానిక సమూహం – గ్రామ సమూహం – వంశం – కుటుంబం – వ్యక్తి (సయోరా)



BRAOU

(p) తెగల సమూహం - తెగ - భౌగోళిక సమూహం - వంశం - కుటుంబం - వ్యక్తి (మలెర్)

(q) తెగల సమూహం - తెగ - ద్విశాఖ - భౌగోళిక సమూహం - గోత్రం - కుటుంబం - వ్యక్తి (భొండా)

(r) తెగల సమూహం - తెగ - ఉపతెగ - గోత్రం - ఉపగోత్రం - వంశం - కుటుంబం - వ్యక్తి (గదబ)

(s) తెగల సమూహం - తెగ - ద్విశాఖ - గోత్ర కూటమి - గోత్రం - గ్రామసమూహం - వంశం - కుటుంబం - వ్యక్తి (గోండ్)

3. పశ్చిమ భారతదేశంలో ఉండే రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్, గోవా, దాద్రా, నాగర్ హవేలీలలోని తెగల సామాజిక వర్గీకరణ ఈ క్రింది విధంగా ఉంటుంది.

(a) తెగ - గోత్రం - కుటుంబం - వ్యక్తి (కోలి)

(b) తెగ - ద్విశాఖ - గోత్రం - కుటుంబం - వ్యక్తి (ఠాకూర్)

(c) తెగ - ఉపతెగ - గోత్రం - కుటుంబం - వ్యక్తి (పరిధీలు)

(d) తెగల సమూహం - తెగ - భౌగోళిక సమూహం - గోత్రం - ఉపగోత్రం - వంశం - కుటుంబం - వ్యక్తి (భిల్)

4. దక్షిణ భారతదేశంలో ఉండే ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళ, తమిళనాడులలో ఉండే గిరిజన తెగల సామాజిక వర్గీకరణను ఈ క్రింద తెలుసుకుందాం.

(a) తెగ - స్థానిక సమూహం - కుటుంబం - వ్యక్తి (కదారు)

(b) తెగ - గోత్రం - వంశం - కుటుంబం - వ్యక్తి (ఇరుళ)

(c) తెగ - ద్విశాఖ - సామాజిక సమూహం - గోత్రం - ఉపగోత్రం - కుటుంబం - వ్యక్తి (తోడా)

(d) తెగ - ఉపతెగ - గోత్రం - ఇంటిపేరు - కుటుంబం - వ్యక్తి (కోయా)

ఈశాన్య హిమాలయ ప్రాంతంలోని సామాజిక వర్గీకరణలో పటిష్టమైన ఐక్యత లేకుండానే అనేక తెగలు సంయోగం చెంది ఉన్నాయి. పశ్చిమ ప్రాంతాలలో అనేక తెగలూ, ఉపతెగలూ, ఒక్కొక్క గిరిజన తెగలోనూ చేరి ఉండడం జరుగుతుంది. వాయువ్య హిమాలయ ప్రాంతంలోనూ, మధ్య హిమాలయ ప్రాంతాలలో సామాజిక తరగతులు ఎక్కువగా గోచరిస్తాయి. సామాజిక తరగతికి సంబంధించిన అంశాలూ, స్థిరీకరణకు సంబంధించిన అంశాలూ మధ్య భారతదేశంలోనూ, పశ్చిమ భారత దేశంలోనూ, ఉన్న గిరిజన తెగలలో సర్వ సాధారణంగా ఉండే అంశాలని చెప్పాలి. భారతీయ గిరిజన తెగలలో ద్వంద్వ వ్యవస్థాపన గోచరిస్తుంది. అయితే అది ఒక నిబంధన మాత్రం కాదు. ఏదో కొద్దిచోట్ల తప్ప మన దేశంలోని అన్ని తెగలలోను గోత్రాలు విశ్వవ్యాపితమై ఉన్నాయి. వంశం సమూహాలు మధ్య భారతదేశంలోని తెగలలో సర్వ సాధారణంగా ఉంటాయి.

BRAOU

## 28.3 భారతీయ గిరిజన తెగల ఆర్థిక వర్గీకరణ

మన దేశంలోని గిరిజన తెగలు వివిధ రకాలైన ఆర్థిక స్థాయిలలో ఉన్నాయి. అన్ని గిరిజన సమాజాలూ జీవనోపాధికి ఏదో ఒక పద్ధతినే అవలంబించడం లేదు. మన దేశంలోని గిరిజన తెగలన్నీ మిశ్రమ ఆర్థిక వ్యవస్థను కలిగి ఉన్నాయి. ఈ కారణాల వల్ల మన దేశంలోని ఏ ఒక్క గిరిజన తెగా ఒకే రకమైన ఆర్థిక వ్యవస్థను కలిగి ఉంటుందని చెప్పడం కష్టం. ఏది ఏమయినప్పటికీ చాలా మంది మానవ శాస్త్ర వేత్తలు గిరిజన తెగల వారు జీవనోపాధికి అనుసరించే ప్రధాన పద్ధతుల్ని ఆధారం చేసుకుని గిరిజన తెగల్ని ఆర్థిక

పరంగా వర్గీకరించడం జరిగింది. ఈ ఆర్థిక పరమైన వర్గీకరణను చేసిన కొందరు ముఖ్యమైన శాస్త్రవేత్తల వర్గీకరణను గురించి తెలుసుకుందాం.

### 28.3.1 మజుందార్ వర్గీకరణ

1. వేటగాళ్ళు, ఆహార సంగ్రహదారులు
2. మారక వ్యవసాయదారులు
3. వ్యవసాయదారులు

### 28.3.2 లిటిల్స్ వర్గీకరణ

1. ఆహార సంగ్రహదారులు
2. మారక వ్యవసాయదారులు
3. వర్తకంపై ఆధారపడే గిరిజనులు
4. పశుపోషణపై ఆధారపడేవారు.

### 28.3.3 దాస్ వర్గీకరణ

1. ఆహార సంగ్రహదారులు
2. కొండ సేద్యం చేసేవారు
3. నాగలి వ్యవసాయదారులు
4. హిందూ సమాజ వ్యవస్థలో కలసిన (assimilate) గిరిజనులు

### 28.3.4 దూబే వర్గీకరణ

దూబే ప్రకారం భారతీయ గిరిజనులకు రెండు వర్గాలుగా విభజించవచ్చు. అవి

1. ముఖ్యమైన జీవనాధారం.
   - a ఆహార సంగ్రహదారులు
   - b స్థిరపడని వ్యవసాయదారులు
   - c స్థిరపడిన వ్యవసాయదారులు
2. కొంచెం (semi) ముఖ్యమైన జీవనోపాధి
   - a పశువుల కాపరులు
   - b చేతిపనులపై ఆధారపడే గిరిజనులు
   - c నేరాలపై ఆధారపడే గిరిజనులు

### 28.3.5 మజుందార్, మదన్‌ల వర్గీకరణ

మనదేశంలోని గిరిజన తెగల్ని ఆర్థిక పరంగా ఆరు రకాలుగా వర్గీకరించారు. అవి ఏమిటంటే (1) ఆహార సంగ్రాహకులూ, (2) వ్యవసాయ దారులూ (3) మారక - గొడ్డలి వ్యవసాయదారులూ (Shifting - Axe - Cultivators) (4) చేతిపనులవారూ, (5) పశుపోషకులూ, (6) పారిశ్రామిక కార్మికులు.

(i) మన దేశంలోని కొన్ని గిరిజన తెగలవారు మాత్రమే ఆహార సంగ్రామక దశలో ఉన్నారు. చెంచూ, కాడారు, యానాది మొదలైన కొన్ని తెగల వారు ఆహారాన్ని సేకరించడం ద్వారా తమ జీవనోపాధిని కొనసాగిస్తూ ఉంటారు.

(ii) మన దేశంలోని అనేక మంది గిరిజన తెగల వారు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. ముండ, సంతాల్, గొండ్ మొదలైన అనేక తెగల వారు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు.



BRAOU

(iii) మారక - గొడ్డలి - వ్యవసాయంపై ఆధారపడి జీవించే గిరిజన తెగల సంఖ్య కూడా మన దేశంలో ఎక్కువ గానే ఉంది. ఒకే స్థలంలో వ్యవసాయం చేయడం వల్ల నేల నిస్సారంగా తయారవుతుంది. అందువల్ల ఇటువంటి వ్యవసాయంపైన ఆధారపడి జీవించే గిరిజన తెగల వారు తరచుగా ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి వెడతారు. మారక వ్యవసాయ పద్ధతిని అనుసరించే గిరిజన తెగల వారు గొడ్డలితో చెట్లనూ, పొదలనూ నరికి వేసి వాటిని తగులబెట్టి అటు తరువాత ఆ ప్రదేశంలో వ్యవసాయం చేస్తారు. మారక వ్యవసాయం చేసే వారు పూర్తిగా వర్షం పైనే ఆధారపడి ఉంటారు. అయితే ఇటువంటి వ్యవసాయం అవలంబించే ప్రదేశాలలో అడవుల నిర్మూలన ఎక్కువగా జరుగుతుంది.

(iv) మన దేశంలోని గిరిజన తెగల వారిలో చేతి పనులు చేసి జీవించే వారి సంఖ్య తక్కువే. బుట్టల్ని తయారు చేయడం, నేత, కుండల్ని తయారు చేయడం, ఇనుమును కరగ పెట్టడం, తాళ్ళు పేనడం మొదలైన కొన్ని చేతి పనులు చేయడంలో కొద్దిపాటి నైపుణ్యాన్ని కలిగి ఉంటారు. ఈ చేతి పనుల ద్వారా వీరు తమ జీవితాల్ని గడుపుకుంటారు. అయితే దీని వల్ల వారు కొన్ని అవసరాల్ని మాత్రమే నెరవేర్చుకోగలుగుతారు.

(v) మన దేశంలో పశుపోషణపై ఆధారపడి జీవించే గిరిజన తెగల సంఖ్య చాలా తక్కువే. నీలగిరి కొండలలో నివసించే తోడా తెగవారూ, డార్జిలింగ్‌లోని భోటియా తెగవారూ పశపోషక ఆర్థిక వ్యవస్థపైన ఆధారపడి ఉంటారు. తోడాల ఆర్థిక వ్యవస్థాపన యావత్తూ వారి బర్రెల మందలపై ఆధారపడి ఉంటుంది. తోడాలు పాలపైనా, పాల ఉత్పత్తులపైనా పూర్తిగా ఆధారపడి ఉంటారు. ఈ పాలనూ, పాల ఉత్పత్తుల్నీ సమీపంలో ఉండే మార్కెట్లలో విక్రయిస్తూ తమ జీవితాన్ని కొనసాగిస్తారు.

(vi) మన దేశంలోని చాలా మంది గిరిజన తెగల వారు ఈనాడు పారిశ్రామిక రంగంలో కార్మికులుగా పనిచేసి జీవిస్తున్నారు. పరిశ్రమలు గిరిజన తెగల వారిని రెండు రకాలుగా ప్రభావితం చేసాయి. 1. గిరిజన తెగల వారు పరిశ్రమలు అభివృద్ధి చెందిన ప్రాంతాలకు వలస పోవడం, 2. గిరిజన తెగల వారు నివసిస్తున్న ప్రాంతాలలో పరిశ్రమల్ని నెలకొల్పడం జరుగుతుంది. అస్సాం, డార్జిలింగ్‌లలో ఉన్న తేయాకు తోటలలో పనిచేసే కార్మికులు ఎక్కువగా గిరిజన తెగలకు చెందినవారే. మధ్య ప్రదేశ్‌లోని మాంగనీసు పరిశ్రమలలో పనిచేసే కార్మికులలో గిరిజన తెగల వారు 50 శాతానికి మించి ఉన్నారు. టాటా కంపెనీ వారి ఇనుమూ, ఉక్కు పరిశ్రమలలో 17,000 మంది గిరిజన తెగల వారు కార్మికులుగా పనిచేస్తున్నారు.

### 28.3.6 బోస్ వర్గీకరణ

యన్.కె.బోస్ మనదేశంలోని గిరిజన తెగలను ఆర్థిక పరమైన మూడు వర్గాలుగా వర్గీకరించాడు. అవి ఏమిటంటే 1. వేటగాళ్ళూ, చేపలు పట్టే వాళ్ళూ, ఆహార సంగ్రాహకులు 2. మారక వ్యవసాయదారులూ 3. కృషీ వలులూ, చేతి పనివారు.

(i) వేటగాళ్ళూ, చేపలు పట్టేవాళ్ళూ, ఆహార సంగ్రాహకులు ప్రకృతిలో లభ్యమయ్యే జంతువుల్నీ, కంద మూలాల్నీ సేకరిస్తూ ఉంటారు. అంతేకాని వ్యవసాయ రంగంలో వలె వీరు ఆహారాన్ని ఉత్పత్తి చేయరు. అండమాను ద్వీపాలలోని కొన్ని గిరిజన తెగల వారిని ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. వాళ్లు అడవుల నుంచి కందమూలాల్నీ సేకరించడం, నీటి నుండి చేపల్ని పట్టడం, అడవులలో మాంసం కోసం పందుల్ని వేటాడడం చేస్తూ జీవిస్తూ ఉంటారు.

(ii) మారక వ్యవసాయం అనేది చాలా చిన్న తరహా వ్యవసాయం. త్రిపుర, మణిపూర్, నాగాలాండ్, ఆంధ్రప్రదేశ్ మొదలగు ప్రాంతాలలో ఉండే గిరిజన తెగల వారు మారక వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తారు. మారక వ్యవసాయాన్ని ఆయా ప్రాంతాలలో వివిధ రకాలుగా పిలుస్తారు. మన ఆంధ్రప్రదేశ్‌లోని మారక వ్యవసాయాన్ని పోడు అని పిలుస్తారు. మారక వ్యవసాయం చేసేవారు దిమ్మరులు కాదు. ప్రతీ కుటుంబం ప్రతీ సంవత్సరం కొత్త కొత్త ప్రదేశాన్ని కలుపుకుని అందులో వ్యవసాయం చేస్తూ ఉంటారు. అయితే చాలా సంవత్సరాల బట్టి వ్యవసాయం చేస్తున్న స్థలాన్ని తిరిగి సారవంతం కావడం కోసం కొంత కాలంపాటు



BRAOU

రాజకీయంగా బలపడలేదు. అవి క్రమంగా బలహీనపడడమో, ప్రభుత్వం వాటిని సులభంగా అణచివేయటమో
జరిగింది.

జరిగిన దానిని గ్రహించి గిరిజనులకు ఉపశమనం కలిగించడానికి, వ్యాపారులు, వడ్డీవ్యాపారస్తుల దోపిడీ
నుండి వారిని రక్షించడానికి ప్రభుత్వం కొన్ని చర్యలు ప్రవేశపెట్టింది. ఐతే రైతులు, వడ్డీ వ్యాపారస్తుల వల్ల
గిరిజనులకు అసలేమీ ప్రయోజనం కలగలేదనుకోకూడదు. రైతులు గిరిజన ప్రాంతాలలో మెరుగైన వ్యవసాయ
పద్ధతులను ప్రవేశపెట్టారు. వర్తకులు వడ్డీ వ్యాపారస్తులు గిరిజనులకు పరపతి సౌకర్యం కలిగించారు. కాని
యీ సహాయానికి బదులుగా గిరిజనులు చెల్లించవలసిన మూల్యం చాలా భారంతో కూడింది.

ఈ సమయంలోనే హిమాలయ పర్వతాల సానువులు తేయాకు పంటకు బాగా అనువైనవని కొన్ని
బ్రిటీష్ కంపెనీలు కనుగొన్నాయి. అదే విధంగా దక్షిణ భారతదేశంలో కొండ చరియలపై కాఫీ పండించవచ్చునని
తెలుసు కున్నారు. కాని ఇందుకోసం పెద్ద సంఖ్యలో కూలీలు కావాలి. గిరిజనుల జనాభా పెరుగుతూ
ఉండటం, వారికి తగినంత భూమి లభించకపోవడం బ్రిటీష్‌వారు గమనించి, గిరిజనులను కార్మికులుగా
చేర్చుకునేందుకు డిపోలను తెరిచారు. బీహార్, ఒరిస్సా, మధ్యప్రదేశ్ ప్రాంతాలలో అధిక సంఖ్యలో సంతాల్,
ఒరాన్, ముండా, ఖరియా జాతుల గిరిజనులను అస్సాం, ఉత్తర బెంగాల్‌లోని తేయాకు తోటల్లో కూలీలుగా
చేర్చుకున్నారు. బీహార్, ఒరిస్సా, మధ్య ప్రదేశ్‌లో ఖనిజ సంపద ఉన్న గిరిజన ప్రాంతాలలో కొన్ని
పరిశ్రమలను కూడా నెలకొల్పారు. వీటి ఫలితంగా పూర్వంకంటే భిన్నమైన సంపర్క పరిస్థితులేర్పడ్డాయి.
మధ్య భారత ప్రాంతంలో గిరిజన ప్రాంతాలలో లక్షలాది గిరిజనులు గిరిజనేతరుల మధ్య అవిచ్ఛిన్న పరస్పర
చర్యలు సంభవించాయి.

స్వాతంత్ర్యం తర్వాత గిరిజన, గిరిజనేతరుల మధ్య సంపర్క పరిస్థితులలో గమనింపదగిన మార్పు
కలిగింది. గిరిజన ప్రాంతాలలో పారిశ్రామిక ప్రగతి శీఘ్ర గతిన సాగింది. గిరిజనుల వయోజన ఓటు ద్వారా
నూతన రాజకీయ హక్కులు పొందారు. ఈ రెండు పరిణామాల వల్ల గిరిజనులు, గిరిజనేతరుల మధ్య
సంబంధాలు మార్పు చెందాయి. ప్రభుత్వాధికారులు, మత ప్రచారకులు గిరిజన సంస్కృతులలో గణనీయమైన
మార్పులు ప్రవేశపెట్టారు. తమ మధ్య నివశిస్తున్న ఈ గిరిజనేతరుల జీవన పద్ధతులను గిరిజనులు అనుకరించ
మొదలు పెట్టారు. ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకున్న బొమ్మలు, వస్త్రాలు, అల్యూమినియం, ఇత్తడి,
కంచు పాత్రలు, వివిధ రకాల ఔషధాలు అమ్మే వ్యక్తులు మారుమూల గిరిజన ప్రాంతాలలో తిరుగుతూ, వారి
సంస్కృతిపై కొంత ప్రభావం చూపారు. రవాణా సౌకర్యాల అభివృద్ధితో బాహ్య సాంస్కృతిక లక్షణాలు
గిరిజన సమాజాలలో ప్రవేశించాయి. గిరిజన ప్రాంతాలలోనూ, వాటి పరిసరాలలోనూ ఉన్న ఖనిజ సంపదచే
ఆకర్షితులై, ఆ ప్రాంతాలకు తరలి పోయిన బయటి వారు అనేక విధాలుగా గిరిజన సంస్కృతిని ప్రభావితం
చేశారు. వంశ పారంపర్యంగా వస్తున్న భూములను పోగొట్టుకున్న గిరిజనులు, జీవన భృతికై చాలీ చాలని
జీతాలతో తేయాకు తోటలలో కూలీలుగా చేరవలసి వచ్చింది. ఐనప్పటికి వారు తాత ముత్తాతల కాలం
నుండీ వస్తున్న తమ సంస్కృతిని పూర్తిగా వదులుకోలేదు. గిరిజనులు తమ అసంతృప్తిని తిరుగుబాట్లు,
ఆందోళనలు, పునరుజ్జీవన ఉద్యమాల రూపంలో బస్తర్, ఛోటా నాగపూర్, ఆంధ్ర ప్రదేశ్, కేరళ, పశ్చిమ
బెంగాల్ ప్రాంతాలలో వ్యక్తీకరించారు. ఈ ఉద్యమాలలో నాగ, మిజో, గోండ్ తెగల ప్రజలు పాల్గొన్నారు.

ఈనాటి గిరిజనులు, గిరిజనేతరులతో నిరంతర సబంధాలను కలిగి, తమ పొరుగున నివశించేవారి
లక్షణాలను నేర్చుకుని, వారి దుస్తులను అనుకరిస్తూ భౌతిక సంపదకు ప్రాధాన్యతనిచ్చే ఆర్థిక వ్యవస్థను
పెంపొందించుకున్నారు. గత ముప్పది సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో
స్థాపించబడ్డ బొగ్గు, ఉక్కు పరిశ్రమలలోనూ, జలవిద్యుత్ ప్రాజెక్టులలోనూ వేలాదిమంది గిరిజనులు, అసంఖ్యాక
గిరిజనేతరులతో పాటు కూలీలుగా సాంకేతిక నిపుణులుగా పనిచేస్తున్నారు. గిరిజన ప్రాంతాలలో కొత్తగా
రవాణా, వార్తా సౌకర్యాలు ప్రవేశ పెట్టడం వల్ల, నూతన పరిశ్రమలు, జల విద్యుత్ ప్రాజెక్టులు, అభివృద్ధి
కార్యక్రమాలు ప్రారంభించడం వల్ల, ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, సమాజ సేవకులు, మత ప్రచారకులు,



BRAOU

అటవీ కాంట్రాక్టర్లు, వర్తకులు, వడ్డీ వ్యాపారస్తులు, రైతులు గిరిజన ప్రాంతాలలో ఉండటం వల్ల గిరిజన, గిరిజనేతర సంపర్కాలు కొత్త రూపును పొందాయి. వర్తకులు, వడ్డీ వ్యాపారస్తులు మొదలైన గిరిజనేతరులు తమను దోపిడీకి గురి చేయడం గిరిజనులలో అలజడిని కలిగించింది. దీని ఫలితంగా రూపొందిన నక్సలైటు ఉద్యమం పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్, పంజాబు, బీహార్, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలోనూ, దేశంలోని ఇతర ప్రాంతాలలోనూ అశాంతిని సృష్టించింది. గిరిజనులు తమ నివాసిత ప్రాంతాల నుండి వర్తకులను, వడ్డీ వ్యాపారులను తరిమి వేయాలని బద్ధకంకణులైనారు. కొన్ని ఇతర పరిస్థితులు కూడ గిరిజనులలో అలజడిని కలిగించి, జాతీయ సమగ్రతకు కొంత అవరోధం కలిగించాయి.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

సంస్కృతి పరిస్థితి అనగానేమి?

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

### 21.2.2 సంస్కృతీ సంపర్క పరిస్థితుల రకాలు

వైదిక యుగంలో గిరిజనులు, గిరిజనేతరులతో శాంతియుత సంబంధాలు కలిగి ఉండేవారు. ఇతిహాస యుగంలో వారు హిందూ సంస్కృతికి ప్రతినిధులైన ఆర్యులకు దూరంగా నివసించసాగారు. అయితే అదే సమయంలో గిరిజనుల ఆచార సంప్రదాయాలు ఆర్యుల సంస్కృతి వల్ల కొంత ప్రభావితమయ్యాయి. హిందూ యుగంలో గిరిజనులు, గిరజనేతరులతో నిరంతర సంబంధాలను కలిగి ఉన్నారు. దీనికి భిన్నంగా ముస్లిం యుగంలో యీ సబంధాలు పరిమితమయ్యాయి. బ్రిటిష్‌వారి పరిపాలనా కాలంలో గిరిజనేతరులు అసంఖ్యాకంగా గిరిజన ప్రాంతాలలో ప్రవేశించడం, వారు గిరిజనులను దోపిడీకి గురి చేయడం, దాని ఫలితంగా సంఘర్షణలు, అలజడి సంభవించడం జరిగాయి. నేటికీ యీ పరిస్థితులు కొనసాగుతున్నాయి.

BRAOU

పైన పేర్కొన విషయాలను బట్టి సంస్కృతీ సంపర్క పరిస్థితులు, అధికారం, పరస్పర గౌరవం, శతృత్వం, నియంత్రణ, ప్రాథమిక – గౌణ సంపర్కాలు వంటి విషయాలపై ఆధారపడి మారుతూ ఉంటాయని చెప్పవచ్చు. వీటిని ఈ క్రింది రకాలుగా విభజించవచ్చు. సమాన లేక అసమాన ప్రాబల్య స్థితి, పరస్పర గౌరవ పరిస్థితి, దోపిడీ పరిస్థితి, శతృత్వ స్థితి, నియంత్రణ పరిస్థితి, ప్రాథమిక పరిస్థితి, మధ్యస్థ లేక సంపూర్ణ గౌణ పరిస్థితి.

1. సమాన ప్రాబల్య స్థితిలో సమానుల మధ్య పరస్పర చర్యలు సంభవిస్తాయి. వైదిక యుగ ప్రారంభంలో గిరిజన, గిరిజనేతరుల మధ్య యీ పరిస్థితి ఉన్నట్లు తెలుస్తున్నది. వైదిక యుగం చివరి కాలంలోనూ, ఇతిహాస యుగంలోనూ, ఈ సమాన ప్రాబల్య స్థితి నెంకొని, గిరిజనేతరులు ప్రాబల్యం పొందారు.

2. పరస్పర గౌరవ స్థితిలో యిరు పక్షాలు ఎదుటి పక్షం సంస్కృతిని గౌరవిస్తాయి. రెండు పక్షాలలో ఒకటి పెద్దదై, ఎక్కువ సాంఘిక శక్తి, అధిక విజ్ఞానం కలిగి ఉంటే, యీ శక్తులను దుర్వినియోగపర్చకుండా, రెండవ పక్షం అది కోరుకున్న రీతిలో అభివృద్ధి చెందడానికి తోడ్పడుతుంది. ఇటువంటి సంబంధాన్ని హిందూ, ముస్లిం పాలకులలోనూ, బ్రిటిష్ వలస పాలన కాలంలోనూ ప్రభుత్వ విధానాలకు ఆదర్శంగా పెట్టుకున్నప్పటికీ, ఆచరణలో అది వాస్తవం కాలేదు.

3. దోపిడి పరిస్థితిలో గిరిజనేతరులు గిరిజనులను దోపిడీకి గురి చేస్తారు. ఈ పరిస్థితిలో భయం, శతృత్వం ప్రధాన లక్షణాలుగా కనిపిస్తాయి. ఇటువంటి పరిస్థితి గత రెండు శతాబ్దాలలోనూ యీ శతాబ్దంలో కూడా నెలకొని ఉన్నది.

4. శతృత్వ స్థితిలో దౌర్జన్యం, వివక్షత, నిరాకరణ ప్రధాన లక్షణాలుగా ఉంటాయి. గత రెండు శతాబ్దాలలో గిరిజనుల, గిరిజనేతరులలో యీ లక్షణాలు ప్రదర్శితమయ్యాయి.

5. ప్రాథమిక సంస్కృతీ సంపర్క పరిస్థితిలో ఒక తెగకు చెందిన వ్యక్తులు మరొక తెగకు వలస పోయినప్పుడు ఆ తెగకు చెందిన సంస్కృతికి తమను సర్దుబాటు చేసుకోవలసిన పరిస్థితిని ఎదుర్కోవలసి వస్తుంది. అస్సాంలో ఒకే పరిశ్రమలో పనిచేస్తున్న వివిధ తెగల ప్రజలు ఇటువంటి పరిస్థితినే ఎదుర్కొనవలసి వచ్చింది.

## 29.3 సంస్కృతీ సంపర్క ప్రక్రియ

### 29.3.1 వివిధ యుగాలలో సంస్కృతీ సంపర్క ప్రక్రియ

సంస్కృతీ సంపర్కం ఒక పరిస్థితిగానే కాక ఒక ప్రక్రియగా కూడా పరిగణించాలి. పరిస్థితిగా పరిశీలించినపుడు గిరిజన, గిరిజనేతర సంస్కృతుల మధ్య నిరంతర పరస్పర చర్యలకు దారి తీసే స్థితిగతులను, ప్రక్రియగా పరిశీలించినపుడు ఆ రెండు సంస్కృతులలో నిరంతర పరస్పర చర్యల వల్ల కలిగిన మార్పులను పరిగణనలోకి తీసుకుంటాం. సంస్కృతీ సంపర్క ప్రక్రియలో అనేక ఉపక్రియలు చేరి ఉంటాయి. ఒక సమూహం నుండి మరొక దానికి సంస్కృతీ లక్షణాలు విస్తరించటం, కొత్తగా ఏర్పడిన సమస్యల పరిష్కారానికి నూతన సంస్కృతీ లక్షణాలను రూపొందించడం, నూతన సంస్కృతీ లక్షణాలు ఏర్పడడంతో పాతవి అదృశ్యం కావడం మొదలైన రూపాలలో యీ ఉపక్రియలు ఉంటాయి.

వైదిక, ఇతిహాస, పురాణ యుగాలలో గిరజనేతరులతో గిరజనుల సంపర్కం అతి నెమ్మదిగా ఏర్పడి, గిరిజనేతరుల కొన్ని సాంస్కృతిక లక్షణాలను గిరిజనులు స్వీకరించడం జరిగింది. హిందూ, ముస్లిం రాజుల కాలంలో కూడా గిరిజనేతర సమూహాలతో గిరిజనుల సంపర్కం సాధారణంగా నెమ్మదిగా, అనేక తరాలకు విస్తరించి జరిగింది. బ్రిటిష్ పాలనా కాలంలో యీ సంపర్కం వేగంగా జరిగింది. గిరిజనేతర సమాజ వ్యవస్థలో పూర్తిగా మిళితం కాకుండా, అధిక సంఖ్యలో నివసించిన గిరిజనులు తమ భాషను, సామాజిక, మత వ్యవస్థలను పరిరక్షించుకోగలిగారు. ఇటీవలి కాలంలో అనేక తెగలు పారిశ్రామిక ఉత్పత్తి విధానంతో సంపర్కం పెంచుకున్నారు.

### 29.3.2 వివిధ యుగాలలో సాంస్కృతిక సంపర్క ప్రక్రియలలో రకాలు

గిరిజన, గిరిజనేతరుల మధ్య పరస్పర చర్యలను గూర్చి పైన తెలిపిన సంక్షిప్త చరిత్ర వల్ల సంస్కృతీ సంపర్క ప్రక్రియలోని వివిధ ఉపప్రక్రియలు యీ క్రింది విధంగా ఉన్నాయని తెలుస్తున్నది. విసరణం, సృష్టి, ఉద్వాసన, స్థానికత (Nativism), సంస్కృతీ సంఘర్షణ, సామాజిక నిర్మూలన, స్థిరీకృత బహుళత్వం, సహజీవనం, సాధారణ ఎంపిక, సమ్మిళితం.

1. సంస్కృతీ సంపర్క ప్రక్రియలో గిరిజనులు, గిరిజనేతరుల మధ్య ఒకరి నుండి మరొకరికి సంస్కృతీ, లక్షణాలు విసరణం కావడం తరుచుగా జరుగుతుంది. అతి పురాతనకాలం నుండి కళాకృతులు, భావాలు, అనేక ఇతర విషయాలు గిరిజనేతరుల నుండి గిరిజనులకు సంక్రమించాయి. గిరిజనుల నుండి గిరిజనేతరులకు సంక్రమించిన సాంస్కృతిక విషయాలు తక్కువే.

2. సంస్కృతీ సంపర్క ప్రక్రియలో నూతన సంస్కృతీ లక్షణాల సృష్టికి సానుకూలత ఉంటుంది.

ఇతిహాస యుగంలోనూ, ఆ తర్వాతి కాలాలలోనూ గిరిజనేతరులతో సంపర్కంలోకి వచ్చిన గిరిజనులు కొన్ని సమస్యలను ఎదుర్కొన్నారు. అందువల్ల ఆ గిరిజనులు గిరిజనేతరుల ప్రవర్తనకు, సంప్రదాయాలకు తమను తగిన విధంగా సర్దుబాటు చేసుకొనడానికి, అక్కడ లభిస్తున్న వనరులను కొత్త పద్ధతులలో వినియోగించుకొనడానికి, వివిధ ప్రదేశాలలో, సమయాలల్లో పొరుగు వారితో సంబంధాలు నెలకొల్పుకోనేందుకు కొత్త సంస్కృతీ లక్షణాలను సృష్టించుకోవలసి వచ్చింది.

3. ఏదైనా సాంస్కృతిక లక్షణం అదృశ్యమైనప్పుడు ఉద్వాసన జరిగిదంటారు. గిరిజనేతరులతో సంపర్కం పొందిన అనేక తెగలు తమ మాతృభాషలను పోగొట్టుకున్నాయి. అనేక నూతన సంప్రదాయాలను పాతవాటి స్థానంలో పొందాయి. తమ ఇంద్రజాల మత ఆచరణలను వదలివేసి హిందూ మత ఆచరణలను పాటించడం ప్రారంభించాయి.

4. గిరిజన, గిరిజనేతరుల మధ్య సంపర్కం సంస్కృతీ సంఘర్షణలకు కూడా దారి తీసింది పరస్పర విరుద్ధమైన విలువలు గుర్తింపులు, విధేయతలు ఏర్పడ్డాయి. నూతన సంస్కృతీ లక్షణాలను నేర్చుకొనడం, గిరిజనేతరులచే గిరిజనుల పట్ల వివక్షణ మొదలైన సమస్యలు ఏర్పడ్డమే కాక, గిరిజనులలో కొత్త అవసరాలు రూపొందాయి. గిరిజన ప్రాంతాలలో పరిశ్రమలు, పట్టణ నాగరికత ఏర్పడిన చోట్ల గిరిజన, గిరిజనేతర సంస్కృతుల మధ్య సంఘర్షణ కలిగింది. అంతేగాక క్రైస్తవ మత ప్రచారకులు బోధించిన విలువలు, అధికార, అనధికార సంస్థలు ప్రవేశపెట్టిన సాంకేతిక, ఆర్థిక ఆలోచనలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసేవారు లభింపజేసిన మెరుగైన పనిముట్లు, పని విధానాలు – ఇవన్నీ గిరిజన సమూహాలలో అంతకుముందు ఉన్న వాటికి విరుద్ధంగా ఉన్నాయి. ఈ విధమైన సంస్కృతీ సంఘర్షణ నేటికీ కొనసాగుతున్నది.

5. వివిధ తెగలు హిందూ కుల సమూహాలతో సంపర్కం పొందినప్పుడు సమ్మిళితం (Assimilation) సంభవించింది. ఈ ప్రక్రియలో రెండు, అంతకన్న ఎక్కువ సంస్కృతుల మధ్య పరస్పర చర్య వల్ల ఒక నూతన జీవన విధానం రూపొందుతుంది. ఒక సంస్కృతి ప్రజలు మరొక సంస్కృతిని తమలో అంతర్భాగం చేసుకొంటారు. ఆంధ్రప్రదేశ్, మధ్య భారత్‌లోని గోండులలోనూ, పశ్చిమ బెంగాల్‌లోని సంథాలులలోనూ యీ ప్రక్రియ జరిగింది. ఈ గిరిజనులు హిందూ సంస్కృతిని అతి ఎక్కువగా అంగీకరించి దానిని తమ జీవన విధానంలో ప్రముఖంగా చేసుకొని, యిప్పుడు దాదాపు హిందువులలాగానే జీవిస్తున్నారు.

BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి

సంస్కృతీ సంపర్క ప్రక్రియ అనగానేమి?

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

## 29.4 గిరిజనుల సమస్యలు

గిరిజనుల సమస్యలను రెండు రకాలుగా విభజించవచ్చు: మౌలికంగా గిరిజనుల జీవితంలో అంతర్భాగమైన సమస్యలు, సంస్కృతీ సంపర్క ప్రక్రియ, పరిస్థితుల వల్ల కలిగిన సమస్యలు.

### 29.4.1 గిరిజన జీవితంలో అంతర్భాగమైన సమస్యలు

గిరిజనుల సమస్యలలో అనేకం వారి జీవితంలో అంతర్భాగాలై, వారు వాటిని ఎదుర్కొనే శక్తి కలిగి ఉంటారు. వారి సంస్కృతిలోని కొన్ని ఆచారాలు, సంప్రదాయాలు యీ సమస్యలు ఏర్పడడానికి కారణమై, అవి కొనసాగడానికి దోహదం చేస్తున్నాయి. గిరిజనులు భారతదేశంలో అతి పురాతన నివాసులు. వారి గ్రామాలు, గృహాలు, అడవులు, కొండలు, మైదానాలలో దేశం నలుమూలలా విస్తరించి ఉన్నాయి. వివిధ తెగల జనాభాలో చాలా అంతరాలు ఉన్నాయి. అండమానులలోని గిరిజనులు 19, షాంపెన్‌లు 71, బంగేలు 129, తోడాలు 714 మంది మాత్రమే ఉండగా, భిల్లులు, గోండులు, సంధాలులు 40 లక్షలకు పైబడి ఉన్నారు. గిరిజనులు అనేక జాతులకు చెంది అనేక రకాలైన భాషలను కలిగి ఉన్నారు. వారి ఆర్థిక వ్యవస్థలో కూడా చాలా భేదాలు ఉన్నాయి. వారిలో ఆహారం పోగుచేసేవారు, జంతువులను వలతో పట్టుకొచ్చేవారు, వేటగాళ్ల చేతివృత్తులవారు, పోడు వ్యవసాయదారులు, స్థిరనివాసం గల కర్షకులు, రకరకాలైన శ్రామికులు ఉన్నారు. వారి సాంఘిక వ్యవస్థ కూడా అతి సాధారణమైన త్రిప్పుట జీవనం గల తెగల నుండి స్థిర నివాసం ఏర్పరచుకొన్న పెద్ద తెగల వరకు వివిధ రకాలుగా ఉంది. గిరిజనులలో అధిక సంఖ్యాకులు తాము హిందువులమని చెప్పుకుంటారు. ఇతరులు కొందరు క్రైస్తవ మతాన్ని, కొన్ని ప్రదేశాలలో కొందరు బౌద్ధ మతాన్ని, ఇస్లామును అనుసరిస్తున్నారు.

ఈ విధంగా గిరిజనులలో కనబడుతున్న రకరకాలైన ఆర్థిక, సాంఘిక, మత సంబంధమైన, భాషా పరమైన తేడాలు, ఆచార సంప్రదాయాలు గిరిజనులకు కొన్ని సమస్యలను కలిగించాయి. ఈశాన్య ప్రాంతం, మధ్య ప్రాంతంలోని 26 లక్షలకు మించిన గిరిజనులు పోడు వ్యవసాయంపై ఆధారపడుతున్నారు. దీనికి అస్సాం, త్రిపుర రాష్ట్రాలలో 'ఝుం' అని, బస్తర్‌లో 'దెప్ప' అని, హిమాలయ ప్రాంతంలో 'ఖిల్' అని, పశ్చిమ కనుమలలో 'కుమరి' అని, మధ్యప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలలో 'బేవార్' 'దహియా', 'పొండా' అని, ఉత్తర ఒరిస్సాలో 'హిమా', 'దహి', 'కోమన్' లేక 'బ్రింగ' అని దక్షిణ ఒరిస్సాలో 'గండియా' లేక 'దొంగర్చా'అని, ఆంధ్రప్రదేశ్‌లో 'పోడు'అని, తమిళనాడులోని నీలగిరి కొండలలో, కేరళలోని వైనాడు ప్రాంతంలో 'పునాకు'అని వేర్వేరు పేర్లున్నాయి. ఈ రకమైన వ్యవసాయంలో చెట్లను, పొదలను కొట్టివేసి వర్షాకాలనికి ముందు వాటిని తగల బెడతారు. ఆ విధంగా ఖాళీ అయిన అరణ్య ప్రదేశంలో పంటలను పండిస్తారు. రెండు, మూడు సంవత్సరాల కొకసారి సాగుచేసే భూమిని మారుస్తారు. గిరిజనులు వ్యవసాయంలో తగిన జ్ఞానం లేనందువల్ల, కొన్ని రకాలైన మూఢనమ్మకాల వల్ల పోడు వ్యవసాయాన్ని అనుసరిస్తున్నారు. ఇది ఆర్థికంగా కష్టదాయకమే కాక అడవుల వినాశనానికి, భూసారం కోల్పోవడానికి దారి తీస్తుంది.

గిరిజనులలో నర బలులు, నరమాంస భోజనం మొదలైన మరికొన్ని అలవాట్లు కూడా వారికి సమస్యలను కలిగిస్తున్నాయి. నరబలి శంకుస్థాపనల రక్షణ కోసం, పంటలు బాగా పండడం కోసం జరుపుతూ ఉంటారు. శంకుస్థాపన సమయంలో నరబలి వల్ల అక్కడ కట్టిన భవనం, లేక వంతెన, లేక బావి బలి ఇవ్వబడిన వ్యక్తి రక్షింపబడుతుందని గిరిజనుల నమ్మకం. వంతెన వద్ద నరబలి ఇవ్వడానికి ఒక విచిత్ర కారణాన్ని ...రు. వంతెన కట్టక ముందు నది దాటుతూ మనుష్యులు మరణించేవారు. వంతెన కట్టడం వల్ల ...ష్యులు సురక్షితంగా నదిని దాటడం, ఆ విధంగా నదీ దేవతకు ఆహారం లభింపక పోవడం జరుతుందని, న...లులు ఇవ్వడం ...ల్ల నదీ దేవత శాంతించి ప్రజలకు నష్టం కల్గించదని గిరిజనుల నమ్మకం. ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్‌లో గోండులు, చోటానాగాపూర్‌లో 'ఓరాన్లు' మంచి పంటలు పండేందుకు పొలాలలో నరబలి ఇస్తుండేవారు. ఖోండ్‌లు మైదాన ప్రాంతాలలో గూఢచారుల ద్వారా మనుష్యులను ఎత్తుకపోయి నరబలికి ఉపయోగించేవారు. ఇంతేకాక గోత్రాలైన స్త్రీలను, వివాహం కాని స్త్రీ, పురుషులకు జన్మించిన పిల్లలను నరబలులకు ఉపయోగించేవారు. నరబలికి ఉపయోగించే వ్యక్తులను 'మెరియాట' అంటారు. "తరిపెన్ను" అనే భూదేవతకు బలినిచ్చే వ్యక్తులను బలి సమయానికి ముందు కొన్ని సంవత్సరాలుగా పోషిస్తారు. బలి తర్వాత ఆ వ్యక్తి శరీరాన్ని రెండు భాగాలు చేసి మంచి పంటలు ఆశిస్తూ భూదేవతకు నైవేద్యంగా భూమిలో



BRAOU

గిరిజనేతరులతో సంపర్కం వలన గిరిజనులలో అవినీతి ప్రవేశపెట్టబడింది. గిరిజన సమాజాల్లో బ్రహ్మచారుల గృహాలు అనేవి యుండేవి. వాటిలో గిరిజన యువతీ యువకులు అరమరికలు లేని స్వేచ్ఛా జీవితం గడుపుతుండేవారు. అనేక ప్రదేశాల్లో గిరిజనేతరులు ...
పెట్టుకోవడానికి ...

పాతి పెట్టేవారు. రెండవ భాగాన్ని గ్రామంలోని ప్రముఖులకు సమానంగా పంచేవారు. బలి ఇవ్వబడిన వ్యక్తి మాంసం, ఎముకలు భూమికి మంత్రజాలంతో కూడిన ఎరువుగా భావించేవారు. ఈ దుష్ట ఆచారాన్ని 1850 ప్రాంతంలో అణచివేయడం జరిగింది.

బీహార్‌లోని అన్ని తెగలలో మంత్రగత్తెలు, మాంత్రగాళ్ళు, మయాజాలం మొదలైన వాటిలో గట్టి నమ్మక మున్నది. మంత్రగత్తెలు, మంత్రగాళ్లు గ్రామంలోని ప్రజలకు ప్రమాదకరమని భావించి వారిని చంపివేసేవారు. ఈ హత్యలకు బాధ్యులైన వారి పేర్లను రహస్యంగా ఉంచేవారు. నిరక్షరాస్యత, అజ్ఞానం, మూఢాచారాలు గిరిజనులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు, ముఖ్యంగా, వారి జనాభా తరుగుదల, ఆర్థిక వ్యవస్థ, విద్య, వైద్యం, పరిసరాలు మొదలైనవి వాటి సమస్యలకు కారణమయ్యాయి.

### 29.4.2 సంస్కృతి సంపర్కం వల్ల ఏర్పడిన సమస్యలు

గిరిజనులు, గిరిజనేతరుల సంస్కృతిలో సంపర్కం పొందడం వల్ల కూడా కొన్ని సమస్యలు కలిగాయి. ఇవి ముఖ్యంగా పరిసరాలు, ఆర్థిక, సాంఘిక, రాజకీయ, మత, విద్య, మానసిక సంబంధమైనవి.

### 29.4.2 a) పరిసరాల సమస్యలు

భారతదేశంలోని అనేక గిరిజన ప్రాంతాలలోని గిరిజనులు, గిరిజనేతరులతో సంపర్కం పెట్టుకున్న తర్వాత శక్తివంతమైన ఆయుధాలు, వ్యవసాయంలో నూతన పద్ధతులు, అనేక రకాల పంటలు పండించడం మొదలైనవి ఆ ప్రాంతాలలో ప్రవేశపెట్టబడినాయి. నూతన కళాకృతులు, కొత్త అలవాట్లు, భౌగోళిక పరిసరాలను కొంత వరకు మార్చాయి. తుపాకుల వంటి శక్తివంతమైన ఆయుధాల వల్ల అడవులలో, ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో అనేక రకాల జంతుజాలం, ఆహారానికి ఉపయోగపడే అధిక సంఖ్యాక జంతువులు అంతరించి పోయాయి.

గిరిజనులు కలిగి ఉన్న భూములను గిరిజనేతరులు స్వాధీనం చేసుకోవడం వల్ల గిరిజనులు పోడు వ్యవసాయ పద్ధతిని అధికారికంగా అనుసరించడం తద్వారా గిరిజన ప్రాంతాలలో అడవుల నాశనం, భూసార నష్టం జరిగాయి. గిరిజనేతరులు ప్రవేశపెట్టిన వ్యవసాయ పద్ధతుల వల్ల ఛోటా నాగపూర్, బస్తర్ వంటి ప్రాంతాలలో భూమి సారాన్ని అతిగా కోల్పోయింది. వీటన్నిటి ఫలితాంగా గిరిజనులు వేటాడే జంతువుల కొరత సేద్యానికి భూమి కొరత మొదలైన సమస్యలను ఎదుర్కోనాల్సి వచ్చింది.

### 29.4.2 b) జనాభా సంబంధమైన సమస్యలు

గిరిజనులు, గిరిజనేతరులతో ఏర్పరచుకున్న సంపర్కం వల్ల గిరిజన జనాభా క్రమంగా తగ్గిపోనారంభించింది. ఉదాహరణకు అండమాన్ ఆటవిక ప్రజల సంఖ్య 1881లో కొన్ని వందలు ఉండగా, 1961 నాటికి 19కి పడి పోయింది. కేరళలో 'మలారియన్లు' 1921లో 2,853 నుండి 1931లో 128కి తగ్గిపోయారు. తమిళనాడులో తోడా జాతి ప్రజలు 1881లో 2,689 నుండి ఇప్పుడు 800కి తగ్గిపోయినారు. బీహార్‌లో అసూర్ జాతి ప్రజలు 1911లో 3,099 నుండి 1931లో 639కి, ఆంధ్రప్రదేశ్‌లో 'కొరవ' జాతి ప్రజలు 1921లో 1,204 నుండి 1931లో 1,121కి తగ్గిపోయారు. అండమాన్ ఆటవికుల వలె కొన్ని తెగల ప్రజలు పూర్తిగా అంతరించిపోయే ప్రమాదం ఉంది.

జనాభా సంబంధమైన ఈ సమస్యలు 3 రకాలుగా ఉనాయి. 1.గిరిజనుల ఆహారపు అలవాట్లు, కొత్తగా ప్రవేశించిన వ్యాధులు వారి జనన మరణ రేట్లలో మార్పులు తెచ్చి అనేక తెగలలో జనాభా తరుగుదలకు దారి తీశాయి. 2) కూలీలుగా చేర్చుకునే సమయంలో స్త్రీలు, పురుషులు వేరు చేయబడటము వలన కూడా గిరిజన జనాభా తగ్గింది. 3) అండమాన్ దీవులలో సాధు స్వభావులైన ఆటవిక జాతులు తగ్గిపోవడం, మరికొన్ని తెగలు బయటివారిపై శత్రుత్వం ప్రదర్శించడం కనిపిస్తున్నది. అండమాన్ దీవులలోని 4 తెగలలో గ్రేట్ అండమానీస్, "ఓంగే" తెగలు గిరజనేతరులతో దీర్ఘకాలము సంపర్కము కలిగియుండడము వలన వారి జనాభా తగ్గిపోయింది.

భారత రాష్ట్రపతి ప్రారంభంలో ఉత్తర్వు ద్వారా పేర్కొన్న తెగలనీ, భారత పార్లమెంటు చట్టరీత్యా యీ జాబితాకు మార్పులు, చేర్పులు చేయ వచ్చుననీ తెలుసుకోవాలి.

రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల ద్వారా గిరిజనుల అభివృద్ధి, సమాకలన కోసం అనుసరించే విధానం ప్రముఖ లక్షణాలను కూడా రాజ్యాంగ నిర్మాతలు వివరించారు. అవి :

1. గిరిజనుల సర్వతోముఖాభివృద్ధి పట్ల ప్రభుత్వం ప్రత్యేక బాధ్యత;
2. గిరిజన ప్రజలకు విద్యా సౌకర్యాలు కలిగించడం, వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చడం వారిని అన్యాయాలనుండి, అన్నిరకాల దోపిడీనుండి రక్షించడం,
3. ఉద్యోగాలలో వారికి రిజర్వేషన్లు;
4. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభల్లో కొన్నిస్థానాల ప్రత్యేక కేటాయింపు;
5. గిరిజనులకు కల్పించిన రక్షణలకు సంబంధించిన అన్ని విషయాలను పరిశీలించేందుకు ఒక ప్రత్యేక అధికారి నియామకం;
6. గిరిజనులు అధికసంఖ్యలో నివశిస్తున్న ప్రదేశాలను, షెడ్యూల్ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలుగా నిర్దేశించడం.

దేశంలోని అన్ని రాష్ట్రాలు గిరిజనాభివృద్ధికి చేపట్టే పథకాలన్నిటికి నిధులను కేటాయించే ఏర్పాటు జరిగింది. పైవిధానానికి అనుగుణంగా గిరిజనులకు అనేక రక్షణలు, రిజర్వేషన్లు, భారత రాజ్యాంగంలో పొందుపర్చారు. వీటిలో కొన్నిటి కాలపరిమితి పది సంవత్సరాలే. ఆ తర్వాత వీటి అవసరం వుండదని భావించారు. ఐతే, ముందు జాగ్రత్త చర్యగా ఒక ఏర్పాటు చేసారు. దీని ప్రకారం, పదిసంవత్సరాల తర్వాత భారత రాష్ట్రపతి ఒక కమీషన్ ఏర్పాటుచేసి, షెడ్యూల్ ప్రాంతాల నిర్వహణ, రాష్ట్రాలలో షెడ్యూల్ తెగలసంక్షేమం విషయాలలో సాధించిన ప్రగతిని సమీక్షించాలి.

BRAOU

రాజ్యాంగం అమలులోకి వచ్చిన పదిసంవత్సరాల తర్వాత రాష్ట్రపతి యు.యన్. ధేబర్ అధ్యక్షతన షెడ్యూల్ ప్రాంతాలు, షెడ్యూల్ తెగల కమీషన్‌ను నియమించారు. ఈ కమీషన్ షెడ్యూల్ తెగల అభివృద్ధిని, మిగతా ప్రజలతో వారి సమాకలనాన్ని పరిశీలించిన పిదప గిరిజనుల ప్రత్యేక రక్షణలను 1970 జనవరి 26 వరకు పొడిగించాలని సిఫార్సు చేసింది. ఆ తర్వాత మరి రెండుసార్లు, మొదట 1980 జనవరి 26 వరకు, తిరిగి 1990 జనవరి 26 వరకు వీటిని పొడిగించారు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

గిరిజనుల అభివృద్ధి, సమాకలన కోసం అనుసరించే విధానం ప్రముఖ లక్షణాలేమిటి ?

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................



2. గిరిజనుల ఎడ బ్రిటిష్ పాలకులు అనుసరించిన విధానం వివరించుము.
3. 1874 భారత ప్రభుత్వ చట్టం యొక్క ప్రాముఖ్యాన్ని వివరించుము.

# 31.4 రాజ్యాంగ రక్షణలు

### 31.4.1 రక్షణలలో రకాలు

గిరిజనులకు ఉద్దేశించిన రాజ్యాంగ రక్షణలను మూడు రకాలుగా విభజింప వచ్చును: గిరిజనులను రక్షించడానికి ఉద్దేశించినవి, రాజకీయ రక్షణలు, అభివృద్ధికి సంబంధించినవి.

మొదటిరకం రక్షణలు గిరిజనుల విద్య, ఉపాధి, ఆర్థికవ్యవస్థ, సాంఘిక అన్యాయాలు, బలవంతపు చాకిరి, గిరిజన ప్రాంతాలు పరిపాలనకు సంబంధించినవి.

రాజకీయ రక్షణలు గిరిజనులకు పార్లమెంటు, రాష్ట్రాల విధానసభలలో స్థానాల ప్రత్యేక కేటాయింపు, గిరిజనులు గణనీయమైన సంఖ్యలో వున్న రాష్ట్రాలలో గిరిజన సంక్షేమానికి ప్రత్యేకంగా మంత్రుల నియామకం, నాగాలాండ్, అస్సాం, మణిపూర్ రాష్ట్రాల విషయంలో ప్రత్యేక నిబంధనలు చేరి వున్నాయి.

అభివృద్ధికి సంబంధించిన రక్షణలలో గిరిజనుల విద్య, ఆర్థిక విషయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడానికి, వారికి ఉచిత న్యాయ సహాయం అందించడానికి, గిరిజనుల సంక్షేమానికి, షెడ్యూల్ ప్రాంతాల పరిపాలనకు రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వం గ్రాంట్లు మంజూరు చేయడానికి ఏర్పాట్లు చేసారు.

గిరిజనుల సంక్షేమానికి, అభివృద్ధికి సంబంధించిన ఈ రక్షణలన్నీ ప్రత్యేకమైన నిబంధనల ద్వారా రాజ్యాంగంలో పొందుపర్చారు. ఈ నిబంధనలను గురించి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

### 31.4.2 గిరిజనులను రక్షించేందుకు ఉద్దేశించిన రక్షణలు

1. 15, 15 (4), 29 నిబంధనలు విద్యా సంబంధమైన రక్షణలను తెలియజేస్తాయి.

15 వ నిబంధన ప్రాథమిక హక్కుల విభాగంలో వున్నది. దీని ప్రకారం మతం, జాతి, కులం, లింగభేదం, జన్మస్థలం కారణంగా ఏ ఒక్కరి పట్ల వివక్షణ చూపడం జరగదు. ఏ పౌరుడు కూడా పై కారణాల వల్లగాని, వాటిలో ఏ ఒక్కదాని వల్లగాని (1) దుకాణాలు, రెస్టారెంట్లు, హోటళ్ళు, యితర వినోద స్థలాల ప్రవేశం విషయంలోగాని (2) బావులు, చెరువులు, స్నానఘట్టాలు, రోడ్లు, ప్రజల ఉపయోగార్థం నిర్వహింపబడుతుంటే, వాటిని వుపయోగించుకొనే విషయంలోగాని ఎటువంటి అసౌకర్యానికి లేక నిషేధానికి లేక షరతులకు గురికాకూడదు.

గిరిజనుల, పట్ల గతంలో మతం, జాతి, జన్మస్థలం కారణంగా వివక్షణ చూపబడినందున యీ నిబందనకు గిరిజనుల సంక్షేమం సందర్భంగా ప్రాధాన్యత కలుగుతున్నది.

15వ నిబంధనలోని 4వ క్లాజు ప్రకారం సామాజికంగా, విద్యావిషయకంగా వెనుకబడిన తరగతుల పౌరులకు లేక షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేయవచ్చు.

29వ నిబంధన ప్రకారం భారతదేశంలోగాని, దేశంలోని ఏదైనా ఒక ప్రాంతంలోని ప్రజలలో ఏ వర్గమైనా ప్రత్యేక భాషా లేక లిపి లేక సంస్కృతి కలిగి ఉంటే వాటిని పరిరక్షించుకునే హక్కును ఆ వర్గం పౌరులు కలిగి ఉంటారు. ఈ నిబంధన అల్పసంఖ్యాక ప్రజల సాంస్కృతిక, విద్యా హక్కులను రక్షిస్తుంది. గిరిజనులు భారతదేశంలో ప్రధానమైన సాంస్కృతిక అల్ప సంఖ్యాక వర్గం కాబట్టి, వారి విషయంలో యీ నిబంధన ప్రాధాన్యత కలిగి ఉన్నది.

(2) 16, 16 (4), 320 (4), 335 నిబంధనలు ఉపాధి విషయంలో రక్షణలకు సంబంధించినవి.

16వ నిబంధన ఉపాధి విషయంలో లేక ప్రభుత్వ ఆధీనంలోని ఏ ఉద్యోగానికైనా నియామకం విషయంలో పౌరులందరికీ సమాన అవకాశాలను కల్పిస్తుంది. ఉపాధి విషయంలో లేక ప్రభుత్వ ఆధీనంలోని ఉద్యోగాల నియామకం విషయంలో ఏ పౌరుని పట్లా, మతం, జాతి, కులం, లింగభేదం, వారసత్వం, జన్మస్థలం, నివాసస్థలం

B R A O U

కారణంగా గాని లేక వీటిలో దేని కారణం వల్ల గాని విచక్షణ చూపరాదని కూడా యీ నిబంధన నిర్దేశిస్తున్నది. గిరిజనులతో సహా, పౌరులందరికీ ప్రభుత్వోద్యోగాలలో సమాన అవకాశాలను యీ నిబంధన కలిగిస్తున్నది.

16వ నిబంధన 4వ క్లాజు ప్రకారం ప్రభుత్వ సర్వీసులలో తగినంత ప్రాతినిధ్యం లేని ఏ వెనుకబడిన వర్గ పౌరుల కొరకైనా ప్రభుత్వం ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు కలిగించవచ్చు. ఈ రక్షణలు వర్తించే వెనుకబడిన తరగతుల ప్రజలలో షెడ్యూల్డ్ కులాల, తెగలప్రజలు ముఖ్యస్థానం కలిగిఉన్నారు.

320 నిబంధన 4వ క్లాజు ఇతర విషయాలతో పాటు, షెడ్యూల్డు కులాలు, తెగల ఉద్యోగ నియామకాల రక్షణల అమలు విషయంలో కేంద్ర సర్వీస్ కమీషన్‌ను గాని, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్లను గాని సంప్రదించనవసరం లేదని తెలియజేస్తున్నది.

335 నిబంధన కేంద్రప్రభుత్వంలోగాని, రాష్ట్ర ప్రభుత్వంలోగాని ఉద్యోగాల నియామకంలో, పరిపాలనా సామర్థ్యాన్ని కాపాడుకొంటూనే, షెడ్యూల్డ్ కులాల, తెగల హక్కులను పరిగణనలోకి తీసుకోవాలని నిర్దేశిస్తున్నది. ప్రభుత్వ సర్వీసులలో ఉద్యోగాలను భర్తీ చేసే సమయంలో షెడ్యూల్డ్ కులాలు, తెగల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతారని యీ నిబంధన హామీ ఇస్తున్నది.

(3) 17, 25 నిబంధనలు సాంఘిక రక్షణలకు సంబంధించినవి.

17వ నిబంధన అంటరానితనాన్ని, ఏ రూపంలోనైనా దాని అమలును నిషేధిస్తూ, ఇందుకు సంబంధించిన చర్యలన్నిటినీ చట్టరీత్యా నేరాలుగా ప్రకటిస్తున్నది.

25వ నిబంధన మత స్వాతంత్ర్యాన్ని పౌరులకు హామీ ఇస్తున్నది. ఐనప్పటికీ హిందూ మత సంస్థలను హిందువులలోని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా ఎటువంటి చట్టమైనా చేయడానికి, లేక అమలులో ఉన్న చట్టాలను వర్తింప చేయడానికి ప్రభుత్వానికి అధికారమున్నదని యీ నిబంధన స్పష్టం చేస్తున్నది.

(4) 19వ నిబంధన ఆర్థిక రక్షణలకు సంబంధించినది. ఈ నిబంధన భారత పౌరుల కొన్ని హక్కులను రక్షిస్తున్నది. దీనిలోని 1వ క్లాజు పౌరులందరికి వాక్‌స్వాతంత్ర్యం, భావ ప్రకటన, నివాసం, ఆస్తులను సంపాదించడం, అమ్మడం, వృత్తి, సభా, హక్కులను కలిగిస్తున్నది. ఈ నిబంధన 5వ క్లాజ్ ప్రకారం ప్రజా బాహుళ్య ప్రయోజనాల కోసం గాని షెడ్యూల్డ్ తెగల ప్రయోజనాల రక్షణ కోసం గాని 1వ క్లాజు కల్పిస్తున్న హక్కులపై, హేతుబద్ధమైన విధి నిషేధాలు విధించే అధికారం ప్రభుత్వానికున్నదని స్పష్టమౌతున్నది. షెడ్యూల్డ్ ప్రాంతాలలోని గిరిజనుల భూములు గిరిజనేతరుల వశంలోకి పోకుండా చేయడానికి, ఆ ప్రాంతాలలో వడ్డీ వ్యాపారస్తుల కార్యకలాపాలను అదుపు చేయడానికి యీ నిబంధన వీలు కల్పిస్తున్నది.

(5) 23వ నిబంధన బలవంతపు చాకిరీని నిషేధిస్తున్నది. దీనిప్రకారం మానవులను అమ్మడం, కొనడం, బలవంతపు చాకిరి నిషేధించారు. ఈ నిబంధన అతిక్రమణ చట్టరీత్యా శిక్షార్హం. అయితే, ప్రజాసౌకర్యం దృష్ట్యా ప్రభుత్వం ప్రజలను నిర్బంధ సేవకు గురిచేయవచ్చు. కాని దీనిలో మతం, జాతి, కులం లేక వర్గం కారణంగా విచక్షణ చూపకూడదు. ఈ విధంగా యీ నిబంధన గిరిజనేతరులచే గిరిజనులపై అమలు చేయబడిన నిర్బంధ చాకిరీని నిషేధిస్తున్నది.

(6) 46వ నిబంధన సామాజిక అన్యాయం, అన్ని రకాల దోపిడీల నుండి రక్షణ కలిగిస్తున్నది. ప్రభుత్వం బలహీనవర్గాల ప్రజల విద్యా సంబంధమైన, ఆర్థిక సంబంధమైన అవసరాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలనీ, ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు, తెగల ప్రజలను సామాజిక అన్యాయం నుండి, అన్ని రకాల దోపిడీల నుండి రక్షించాలనీ యీ నిబంధన నిర్దేశిస్తున్నది.

(7) 244, 339వ నిబంధనలు షెడ్యూల్డు, గిరిజన ప్రాంతాల పరిపాలనకు సంబంధించినవి.

244వ నిబంధన ప్రకారం 5వ షెడ్యూల్‌లోని నియమాలు అస్సాం మినహా యితర రాష్ట్రాలలోని షెడ్యూల్డ్ ప్రాంతాలు, తెగల పరిపాలన, అదుపుకు వర్తిస్తాయి. 6వ షెడ్యూల్డ్‌లోని నియమాలు అస్సాంలోని గిరిజన ప్రాంతాల పరిపాలనలకు వర్తిస్తాయి. షెడ్యూల్డ్ ప్రాంతాలు కలిగిన రాష్ట్ర గవర్నర్ ఆ ప్రాంతాల పరిపాలనపై రాష్ట్రపతికి వార్షిక నివేదిక సమర్పించాలి. ఇటువంటి ప్రతి రాష్ట్రంలో గిరిజన సలహామండలి ఉంటుంది. రాష్ట్రపతి ఉత్తర్వు చేస్తే గిరిజన ప్రజలు మాత్రమే కలిగి, షెడ్యూల్ ప్రాంతాలు లేని రాష్ట్రాలలో కూడా ఇటువంటి గిరిజన సలహా మండలులను ఏర్పాటు చేస్తారు. పార్లమెంటుగాని, రాష్ట్ర విధానసభ గాని చేసిన ఏ చట్టాన్నైనా ఆ రాష్ట్రంలోని ఒక షెడ్యూల్డ్ ప్రాంతంలోగాని, దాని కొంత భాగంలోగాని, నిర్దేశించిన మార్పులు లేక మినహాయింపులతో వర్తింపజేయాలనిగాని, వర్తింపచేయకూడదని గాని ఆ రాష్ట్ర గవర్నర్ బహిరంగ ప్రకటన ద్వారా నిర్దేశింపవచ్చు. ఇటువంటి ఉత్తర్వును పూర్వకాలం నుండి అమలు చేయవచ్చును. ఒక షెడ్యూల్డ్ ప్రాంతంలో శాంతి పరిరక్షణకు, సమర్థ పరిపాలనకు ఉద్దేశించి గవర్నర్ నియమనిబంధనలను జారీ చేయవచ్చు. ఇటువంటి నియమ నిబంధనల ద్వారా

1. ఆ ప్రాంతంలో షెడ్యూల్డ్ తెగల ప్రజల భూములను బదలాయింపును నిషేధించడం, పరిమితం చేయడం జరగవచ్చు;

2. ఆ ప్రాంతంలో షెడ్యూల్ తెగల ప్రజలకు భూముల కేటాయింపు క్రమబద్ధం చేయవచ్చు;

3. ఆ ప్రాంతంలో షెడ్యూల్ తెగల ప్రజలకు రుణాలనిచ్చే వడ్డీ వ్యాపారస్తుల వ్యాపారాన్ని క్రమబద్ధం చేయవచ్చు.

ఈ నియమనిబంధనలను చేసే సమయంలో ఆ ప్రాంతంలో అమలులో ఉన్న ఏ శాసనాన్నైనా, పార్లమెంటు లేక రాష్ట్ర విధానసభ చేసిన చట్టాన్నైనా గవర్నర్ రద్దు చేయడం లేక సవరించడం చేయవచ్చు. ఇటువంటి నియమ నిబంధనలు రాష్ట్రపతి అనుమతి పొందిన తర్వాతనే అమలు జరుగుతాయి. ఈ నియమ నిబంధనలను చేసే ముందు గవర్నర్ గిరిజన సలహామండలిని సంప్రదించాలి.

BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి

గిరిజనులను రక్షించేందుకు ఉద్దేశించిన రక్షణలు ఏయే విషయాలలో రక్షణలకు సంబంధించినవి ?

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

## 31.5 షెడ్యూల్డ్, గిరిజన ప్రాంతాల పరిపాలన

### షెడ్యూల్డ్ ప్రాంతాల పరిపాలన

షెడ్యూల్డ్ ప్రాంతాలు ఏడు రాష్ట్రాలలో మాత్రమే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, బీహారు, గుజరాత్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా, రాజస్థాన్, ఈ రాష్ట్రాల గవర్నర్లు షెడ్యూల్డ్ ప్రాంతాల పరిపాలనపై రాష్ట్రపతికి వార్షిక నివేదికలు సమర్పిస్తారు. షెడ్యూల్డ్ ప్రాంతం కలిగిన జిల్లాల కలెక్టర్లు గవర్నర్‌కు 'ఏజెంట్లు'గా వ్యవహరిస్తారు. అందువల్లనే షెడ్యూల్డ్ ప్రాంతాలకు ఏజెన్సీ ప్రాంతాలని పేరు కలిగింది. జిల్లా కలెక్టరు

'ఏజంటు' హోదాలో గవర్నర్‌కు వార్షిక నివేదిక సమర్పిస్తాడు. గవర్నర్ రాష్ట్రంలోని అన్ని షెడ్యూల్డ్ లేక ఏజన్సీ ప్రాంతాల పరిపాలనను గురించిన వార్షిక నివేదికను రాష్ట్రపతికి నివేదిస్తాడు.

**గిరిజన ప్రాంతాల పరిపాలన**

రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్ 244 (2), 275 (1) నిబంధనలకు లోబడి అస్సాం, మేఘాలయ, త్రిపుర రాష్ట్రాలలోనూ, మిజోరాం, మణిపూర్ పర్వత ప్రాంతాలలోనూ ఉన్న గిరిజన ప్రాంతాల పరిపాలన నిర్వహింప బడుతుంది. ఈ నిబంధనల ప్రకారం యీ గిరిజన ప్రాంతాలను స్వయం ప్రతిపత్తిగల జిల్లాలుగా విభజించారు. అటువంటి ఎనిమిది జిల్లాలు, అస్సాంలో ఉత్తరకచార్ కొండలు, మికిర్ కొండల జిల్లా, మేఘాలయాలో ఖాసీ కొండలు' జిల్లా, జయంతియా కొండల జిల్లా, గారో కొండల జిల్లా, మిజోరాంలో చక్మా, లాఖేర్, పావి జిల్లాలు. ఇదే విధంగా త్రిపుర, మణిపూర్‌లలో గిరిజన కొండ ప్రాంతాలలో కూడా స్వయం ప్రతిపత్తి గల జిల్లాలున్నాయి.

స్వయం ప్రతిపత్తి గల ప్రతి జిల్లాలో 30 సభ్యులు గల జిల్లా కౌన్సిల్ ఉన్నది. ఈ సభ్యులలో నలుగురికి మించకుండా నామినేటు చేయబడిన సభ్యులు, మిగతావారు వయోజన ఓటింగు ప్రకారం ఎన్నుకోబడిన వారు ఉంటారు. జిల్లా కౌన్సిళ్ళకు కొన్ని కార్యానిర్వాహక, శాసన, న్యాయ అధికారాలు ఉన్నాయి.

## 31.6 గిరిజన సంక్షేమం – సలహా సంస్థలు

### 31.6.1 అంతరంగిక వ్యవహారాల శాఖ

షెడ్యూల్డ్ కులాల, తెగల అభివృద్ధికి చెందిన కార్యక్రమాల విధానం, రూపకల్పన, సమన్వయం కేంద్ర అంతరంగిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ అజమాయిషీలో నిర్వహిస్తారు. కేంద్ర ప్రభుత్వంలోని ప్రతి మంత్రిత్వ శాఖ తన రంగంలో ఈ కార్యక్రమాల అమలు బాధ్యత కలిగి ఉంటుంది. కేంద్ర అంతరంగిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ కార్యక్రమాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలతోనూ, ఇతర కేంద్ర మంత్రిత్వ శాఖలతోనూ సంబంధాలను కలిగి ఉంటుంది.

### 31.6.2 షెడ్యూల్డ్ కులాలు, తెగల కమీషన్

షెడ్యూల్డ్ కులాల, తెగల కొరకు ఒక కమీషన్‌ను 1978లో ఏర్పాటు చేశారు. దీనిలో అధ్యక్షుడు, నలుగురు సభ్యులు ఉంటారు. ఈ సభ్యులలో ఒకరు రాజ్యాంగం 338 నిబంధన ప్రకారం నియమించబడిన ప్రత్యేక అధికారి. అతడిని షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగల కమీషనర్ అంటారు. రాజ్యాంగ రక్షణలు, ప్రభుత్వ సర్వీసులకు రిజర్వేషన్లకు చెందిన అన్ని విషయాలను, అంటరానితనం, దాని వల్ల కలిగే దుష్పరిణామాలు అంతం చేసే ఉద్దేశ్యంతో 1955 సంవత్సరానికి చెందిన పౌరహక్కుల రక్షణ చట్టం అమలు జరుగుతున్న తీరును గూర్చి, షెడ్యూల్ కులాలు, తెగల ప్రజలపై జరిగే అత్యాచారాలకు దారి తీసే సామాజిక, ఆర్థిక పరిస్థితులను గూర్చి ఈ కమీషన్ అధ్యయనం చేసి, అవసరమైన సూచనలను చేస్తుంది.

### 31.6.3 పార్లమెంటు కమిటీలు

1968 ఆగస్టు 30వ తేదీన లోక్‌సభ ఆమోదించిన తీర్మానం ప్రకారం ఏర్పడిన షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ కమిటీ రాజ్యాంగ రక్షణలు, ప్రత్యేక నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయడంలో అతి ప్రధాన పాత్ర వహిస్తున్నది. ఈ మొదటి పార్లమెంటు కమిటీలో లోక్‌సభకు చెందిన 20 సభ్యులు, రాజ్యసభకు చెందిన 10 సభ్యులు ఉంటారు. దీని పదవీకాలం 2 సంవత్సరాలు.

షెడ్యూల్డ్ కులాల, తెగల సంక్షేమం కోసం రెండవ పార్లమెంటు కమిటీని 1971లోనూ, మూడవ దానిని 1973 లోనూ ఏర్పాటు చేసారు. తర్వాత యీ కమిటీని పార్లమెంటు 'స్టాండింగ్ కమిటీ'గా మార్చారు. సభ్యుల పదవీకాలం 1 సంవత్సరం.

**Dr. B.R.AMBEDKAR OPEN UNIVERSITY**

Faculty of Social Sciences

Second Year (3 YDC) Exam

**Model Question Paper**

**Sociology- Course II**

సామాజిక మానవ శాస్త్రం

Time: 3 hours

Max Marks : 100

Min Marks : 35

## Section A

ఈ క్రింది ఎనిమిది ప్రశ్నలలో ఏ నాల్గింటికైనను 30 పంక్తులలో జవాబు రాయండి. 4 × 15 = 60

1. సామాజిక మానవశాస్త్రం పరిధిని చర్చించుము.
2. మానవశాస్త్రం వివిధ దృక్పథాల సారాంశాన్ని వివరించండి.
3. సాంస్కృతిక ప్రక్రియలను గురించి వివరించండి.
4. గోత్రం అంటే ఏమిటి? వాటి రకాలను, లక్షణములను వివరింపుము.
5. బయటి సంస్కృతి సంపర్కము వలన గిరిజనులకు కలిగిన ఇబ్బందులను వివరింపుము.
6. ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన తెగల జనాభాను గురించి తెలుపుము.
7. సంస్కృతి అనే పదాన్ని నిర్వచించుము. సంస్కృతి అనే మాటకు మానవ శాస్త్ర అర్థాలను తెలుపుము.
8. గిరిజన సమాజాలలోని వివిధ రకాలైన వినిమయ పద్ధతుల్ని వర్ణించుము.

## Section B

క్రింది పదింటిలో ఏదేని 5 ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబులు రాయండి. 5 × 8 = 40

1. సమాజశాస్త్ర పద్ధతులకూ, సామాజిక-సాంస్కృతిక శాస్త్ర పద్ధతులకూ మధ్య ఉన్న తారతమ్యాలను తెల్పుము.
2. సంఘటిత గిరిజన తెగల అభివృద్ధి ప్రాజెక్టుల లక్ష్యాలేమిటి ?
3. ఒకే నిర్ణాయక లక్షణం (ప్రమాణం) మీద ఆధారపడిన కుటుంబాల వర్గీకరణలను వర్ణించుము.
4. గిరిజనులకు సంబంధించి భారతరాజ్యాంగ నిర్దేశిక సూత్రం యొక్క స్థూల లక్షణాలేమిటి ?
5. కేంద్రీకృతంకాని రాజకీయ వ్యవస్థల లక్షణాలేమిటి.
6. జీవిత సహవర్తి ఎంపికలో నిషిద్ధపరము, సాంప్రదాయపరము, అధిగణన పరము అయిన నియమాలను వివరించుము.
7. మానవ శాస్త్ర సంపూర్ణ దృక్పథం గురించి చర్చించుము.
8. షెడ్యూల్డ్ ప్రాంతాల పరిపాలనను వర్ణించుము.
9. బ్రాకీసెఫాలీ, డొలికోసెఫాలీ అంటే ఏమిటి ?
10. మానవ సమూహాల్ని వర్గీకరించడంలో శారీరకపరమైన ఏ లక్షణాల్ని ఉపయోగిస్తారు ?

B R A O U

# డా॥ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

## బి.ఏ./బి.కాం./బి.యస్సి. రెండవ సంవత్సరం

## కోర్సు - II : సామాజిక మానవశాస్త్రం

## అభ్యాసం : 3

సూచనలు

1. మీరు పుస్తకాలలో నుండి ఉన్నది ఉన్నట్లుగా రాయకూడదు.
2. సాధ్యమైనంత వరకు జవాబులను మీ స్వంత వాక్యాలలో రాయాలి.
3. ఒక వేళ ఏ గ్రంథం నుండైనా చూసి రాయవలసి వస్తే అందుకు సంబంధించిన ఆధారాలను పేర్కొనండి.
4. అభ్యాసాలు రాయడానికి మీ స్వంత కాగితాలను (అరఠావు) ఉపయోగించండి.
5. మీరు వ్రాసే జవాబుపై పరీక్షకులు సూచనలివ్వడానికి తగినంత మార్జిన్‌ను(స్థలాన్ని) వదలండి.
6. ఈ అభ్యాసాన్ని పూర్తిగా రాయడానికి రెండు గంటల కంటే ఎక్కువ సమయం తీసుకోరాదు.

**I** క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబులు రాయండి.

1. ఇంద్రజాలానికి, మతానికి మధ్యగల తేడాలేమిటి?
2. ఆదిమ చట్టానికి, ఆధునిక చట్టానికి మధ్యగల తేడాలేమిటి.
3. భారతదేశ గిరిజన తెగల ఉపాధి కొరకు రాజ్యాంగపరమైన లక్షణలేమిటి ?

**II** క్రింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయండి.

1. మానవ సమూహాల్ని వర్గీకరించడంలో శారీరక పరమైన ఏ లక్షణాల్ని ఉపయోగిస్తారు ?
2. సంఘటిత గిరిజన తెగల అభివృద్ధి ప్రాజెక్టుల లక్ష్యాలేమిటి?
3. వివిధ రకాలైన మత సంస్కారాలేవి ?

B R A O U

| | | |
|---|---|---|
| 20. | Srinivas, M.N (Ed) | Method in Social Anthropology :Selected Essays of A.R. Radcliffe Brown |
| 21. | Swartz, M.J and Jordan, D.K | Anthropology : Perspective on Humanity |
| 22. | Alland Jr,A | To Be Human : An Introduction to Anthropology |
| 23. | Barnouw, V | Anthropology : A General Introduction. |
| 24. | Haddon, A.C | A History of Anthropology |
| 25. | Hodgen, M.T | Early Anthropology in the Sixteenth and Seventeenth Centuries. |
| 26. | Honigmann, J.J | The Development of Anthropological Ideas |
| 27. | Hunter, D.E. and Whitten, P | The Study of Anthropology |
| 28. | Leach, E.R | Social Anthropology |
| 29. | Leaf, M.J | Frontiers of Anthropology : An Introduction to Anthropological Thinking |
| 30. | Malefijit, Annemarie De Waal | Images of Man |
| 31. | Penniman, T.K | A Hundred Years of Anthropology |
| 32. | Pi-Sunyer, O and Salzmann, Z | Humanity and Culture : An Introduction to Anthropology |


BRAOU

# Books Consulted and Suggested Readings


| | | |
|---|---|---|
| 1. | Beattie, John H.M. | Other Cultures: Aims, Methods and Scope of Social Anthropology |
| 2. | Evans-Pritchard, E.E | Essays in Social Anthropology |
| 3. | Firth, R | "British Social Anthropology", **American Anthropologist (1951)** |
| 4. | Frazer, J | The Scope of Social Anthropology |
| 5. | Hoebel, E.A. | Man in the Primitive World |
| 6. | Hoebel, E.A and Frost, E.L | Cultural and Social Anthropology |
| 7. | Hoebel, E.A and Weaver,T | Anthropology and the Human Experience |
| 8. | Kluckhohn, C | Mirror for Man : Anthropology and Modern Life |
| 9. | Kottak, C.P | Cultural Anthropology |
| 10. | Lowie, R.H | History of Ethnological Theory |
| 11. | Malinowski, B | "Social Athropology", in **Encyclopaedia Britannica.** |
| 12. | Mead, M | Teaching of Anthropology, **American Anthropology Association** |
| 13. | Murdock, G.P | "British Social Anthropology", **American Anthropologist. (1951)** |
| | | "Sociology and Anthropology" in John Gillen (Ed) **For a Science of Social Man** |
| 14. | Nadel, S.F | Foundations of Social Anthropology, Volume-I |
| 15. | Nanda,S | Cultural Anthropology |
| 16. | Olien M.D | The Human Myth : An Introduction to Anthropology |
| 17. | Pierre de Bie | "The Teaching of Sociology, Social Psychology and Social Anthropology" in the University Teaching of Social Sciences: Sociology, Social Psychology and Anthropology, Paris : UNESCO |
| 18. | Piddington, R | An Introduction to Social Anthropology, Volume-I London : Oliver and Boyd |
| 19. | Sarana, G | Introducing Anthropology, Calcutta : Indian Anthropological Society |


BRAOU

2. Furer Haimendorf. C. — The Reddis of Bison Hills, A study in accultration 2 Vol. Macmillan Co. London. 1995.

3. Rabindranath Pratap, D. — Tribes of Andhra Pradesh

4. Ravindranath Pratap - — Andhra Pradesh Adima Jakshulu (in Telugu) 1980

5. Dube, S.C. — The tribal problem in India 1990.

6. Reddy, N. S. — The offward of the tribal 1971

7. Roy Burman, B.K.- — Perspectives for administration and development of the Scheduled tribes 1975

## 33.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. ఈ క్రింది ప్రశ్నలకు 30 పంక్తులలో సమాధానాలు రాయండి.**

1. గిరిజన తెగల సంక్షేమానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చేపట్టిన విధానం, ప్రణాళికలను గురించి రాయండి.
2. ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన తెగల అభివృద్ధికోసం ప్రణాళికా కార్యక్రమం ఎప్పుడు ప్రారంభమైంది? ఈ ప్రణాళికా సమూజాభివృద్ధి బ్లాకుల రూపకల్పనకు ఎలా దారి తీసిందో వివరించండి.
3. ఆంధ్రప్రదేశ్‌లో ఏజెన్సీ ప్రాంతాలలో ప్రారంభించిన ప్రత్యేక బహుళార్ధ సాధక గిరిజన తెగల బ్లాకుల గురించి రాయండి.
4. గిరిజన తెగల అభివృద్ధి ఏజెన్సీ అవలంబించిన ప్రధాన ఆర్థిక ప్రణాళిక ఏమిటి?
5. సంఘటిత గిరిజన తెగల అభివృద్ధి ప్రాజెక్టు ముఖ్య లక్షణాలను పేర్కొనండి.
6. ఆంధ్రప్రదేశ్‌లో ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన తెగలకు కుటీర పరిశ్రమ రంగంలో గిరిజన తెగల అభివృద్ధి కార్యక్రమం ఆచరణలో చేసే సహాయం గురించి తెలపండి.

**II. క్రింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు వ్రాయండి.**

1. సంఘ అభివృద్ధి బ్లాకుల ప్రధాన లక్షణాలను తెలపండి.
2. ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీ ప్రాంతాలలో ఎన్నిక చేయబడ్డ స్థలాలలో ప్రారంభించబడిన ప్రత్యేక బహుళార్ధ సాధక గిరిజన తెగల బ్లాకులు అభివృద్ధి కార్యక్రమాల్లో ఏ అంశాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడినాయో వివరించండి.
3. ఆంధ్రప్రదేశ్‌తో సహా ఎన్నిక చేయబడిన కొన్ని రాష్ట్రాలలో నెలకొల్పబడిన గిరిజన తెగల అభివృద్ధి ఏజెన్సీ ప్రాజెక్టుల లక్ష్యాలేమిటి?
4. సంఘటిత గిరిజన తెగల అభివృద్ధి ప్రాజెక్టుల లక్ష్యాలేమిటి?
5. సంఘటిత గిరిజన తెగల అభివృద్ధి ప్రాజెక్టులు తమ లక్ష్యాలను ఎలా సాధిస్తాయి?

BRAOU

గిరిజన తెగల సంక్షేమం కోసం ప్రత్యేకిస్తాయి. ఆ విధంగానే దేశీయ వ్యవహారాల మంత్రివర్గం గిరిజన తెగల సంక్షేమం కోసం కొంత ఆర్థిక సహకారాన్ని అందిస్తుంది.

### 33.4.2 గిరిజన తెగల సంక్షేమ నిర్దేశాలయం

గిరిజన తెగల సంక్షేమ మంత్రివర్గం, తన కార్యక్రమాలనన్నిటినీ గిరిజన తెగల సంక్షేమ నిర్దేశాలయం ద్వారా జరిపిస్తుంది. ఈ నిర్దేశాలయానికి ఒక డైరెక్టరు నేతృత్వం వహిస్తాడు. గిరిజన తెగల సంక్షేమం డైరెక్టరు పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్‌లో వివిధ జిల్లాలకు చెందిన వివిధ గిరిజన తెగల సంక్షేమ అధికారులు ఉంటారు.

గిరిజను తెగల సంక్షేమ డైరెక్టరు గిరిజన తెగల అభివృద్ధి బ్లాకులు, సమాజాభివృద్ధి బ్లాకులు, సంఘటిత గిరిజన తెగల అభివృద్ధి ప్రాజెక్టులు మొదలైన వాటి ద్వారా వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలును పర్యవేక్షించి శ్రద్ధ కనబరుస్తాడు. జిల్లా గిరిజన తెగల సంక్షేమ అధికారులు గిరిజన తెగల సంక్షేమ డైరెక్టరుకు సహకారం అందిస్తారు. జిల్లా స్థాయిలోని గిరిజన తెగల సంక్షేమ కార్యక్రమాలను వారు గమనిస్తారు. వివిధ బ్లాకులు చేపట్టే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షిస్తుంటారు. జిల్లా గిరిజన తెగల సంక్షేమ అధికారుల ద్వారా, గిరిజన తెగల సంక్షేమ నిర్దేశాలయం, గిరిజన తెగల సంక్షేమ మంత్రి వర్గం వివిధ హాస్టళ్లలో ఉండే గిరిజన విద్యార్థులకు ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్ స్కాలర్ షిప్పులను అందజేస్తుంటాయి.

### 33.4.3 కమిటీ, సలహా మండలి, పరిశోధనా సంస్థ

భారత కేంద్ర ప్రభుత్వంలో పార్లమెంటరీ కమిటి తరహాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర శాసన కమిటిని రూపొందించింది.

రాష్ట్ర శాసన కమిటీ అటుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజ్యాంగం 5వ షెడ్యూల్‌లోని ఉపపాదన ప్రకారం రాష్ట్ర సలహా మండలిని కూడా ఏర్పాటు చేసింది. ఈ మండలి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న షెడ్యూల్డ్, గిరిజన తెగల సంక్షేమం, అభివృద్ధి కోసం సలహాలను ఇస్తుంది.

గిరిజన తెగల సమస్యలను, గిరిజన తెగల జనాభా సంఖ్యనూ దృష్టిలో ఉంచుకుని వాటి ప్రాముఖ్యతను గుర్తిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాదులో 1963లో గిరిజన తెగల సాంస్కృతిక పరిశోధన, శిక్షణా సంస్థను ప్రారంభించింది. ఈ సంస్థలో రెండు ప్రధాన భాగాలున్నాయి. ఒకటి శిక్షణా విభాగం, రెండవది పరిశోధనా విభాగం.

BRAOU

## 33.5 సారాంశం

భారత దేశం గిరిజన తెగల పట్ల అనుసరిస్తున్న విధానం వంటిదే ఆంధ్రప్రదేశ్ గిరిజనుల పట్ల అనుసరిస్తున్న విధానం. ఆంధ్రప్రదేశ్‌తో సహా భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలోనూ 1950 నుంచే గిరిజన తెగల అభివృద్ధి కోసం ప్రణాళికా సన్నాహాలు ప్రారంభమైనాయి. శ్రీకాకుళం, ఆదిలాబాదు, విశాఖపట్టణం మొదలైన ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక బహుళార్థక సాధక సమాజాభివృద్ధి బ్లాకులను ప్రవేశపెట్టారు. 5వ పంచవర్ష ప్రణాళికను రూపొందిస్తున్న సమయంలో గిరిజన తెగల అభివృద్ధికోసం ఒక కొత్త వ్యూహం పన్నడం జరిగింది. ఈ వ్యూహాన్నే సంఘటిత గిరిజన తెగల అభివృద్ధి దృక్పథం అన్నారు.

## 33.6 చదవదగిన గ్రంథాలు

1. Furer - Haimendorf C. Von : The Chenchus : Jungle folk of Deccan, MC Millan, London 1943.

ఈనాటికి కూడా ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న గిరిజన తెగలకు తగినంత ఋణసౌకర్యాలను యీ కార్పొరేషన్ కల్పించలేక పోతుంది.

కుటీర పరిశ్రమలు, పెద్ద తరహా పరిశ్రమల రంగంలోనూ గిరిజన తెగలకు చాలా కొద్ది ప్రయోజనాలే సమకూరినాయి. మొదటి మూడు పంచవర్ష ప్రణాళికల్లో గిరిజన తెగల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగాలుగా యీ కుటీర పరిశ్రమలు గ్రామపరిశ్రమలు ఉన్నాయి. ప్రదర్శన-శిక్షణా సంస్థలైన వడ్రంగి పనికేంద్రాలూ, వెదురు అల్లకం కేంద్రాలూ, తాళ్ల తయారీ కేంద్రాలు, పళ్లరసాల కేంద్రాలు మొదలైనవి చాలా గిరిజన తెగల అభివృద్ధి బ్లాకుల సమాజాభివృద్ధి బ్లాకుల కేంద్రాలలో ప్రారంభించబడ్డాయి. అనేక కారణాల వల్ల వీటిని ప్రారంభించిన పది సంవత్సరాలలో ఏ ఒక్కటి కూడా విజయవంతంగా కొనసాగలేకపోయాయి.

ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన తెగల్లో విద్యారంగంలో నిరక్షరాస్యతను చాలా వరకు నిర్మూలించాల్సిన అవసరం ఉంది. ఇంకా 5 శాతం అక్షరాస్యులు కూడా వారిలో లేరు గిరిజనేతరులతో సమానంగా గిరిజనులు అభివృద్ధి చెందాలంటే యింతవరకు చేసింది చాలాఉన్నా ఆ రంగంలో చేయవలసింది ఇంకా ఎంతో ఉంది. ప్రాథమిక విద్య నుంచి, విశ్వవిద్యాలయ విద్య వరకు ప్రత్యేక సదుపాయాలు గిరిజనులు కలిగిఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న గిరిజనుల్లో ప్రాథమిక విద్య ఏమంత సంతృప్తికరంగా లేదు. పనితరహాలు, ఆర్థిక స్థితిగతులు, తల్లిదండ్రులు పన్లోకి వెళ్ళినప్పుడు కుర్రవాళ్లు శిశు సంరక్షణ చేయాల్సి రావటం, గిరిజన బాలురను పాఠశాలలకు హాజరు కానివ్వకుండా అడ్డుపడుతున్న ప్రధానమైన అంశాలు. మైదానప్రాంతాల నుంచి వచ్చే ఉపాధ్యాయులు ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేయటమే ఒక శిక్షగా భావించటం వల్ల తమ పని పట్ల శ్రద్ధాసక్తులు చూపించరు. ఏజెన్సీ ప్రాంతాలన్నింటిలోనూ కొంతమంది ఉపాధ్యాయుల నేతృత్వంలో నడపబడే ఆశ్రమపాఠశాలలు లేదా రెసిడెన్షియల్ పాఠశాలలూ ఉన్నాయి. ఏక ఉపాధ్యాయ పాఠశాలల కన్నా యీ పాఠశాలలు సత్ఫలితాల నివ్వగలవని రుజువైంది. గిరిజన తెగల్లో ఉన్నత పాఠశాల విద్య ప్రాథమిక విద్య కన్నా తక్కువ అభివృద్ధి చూపుతోంది. ఏజెన్సీ ప్రాంతాల్లో మాధ్యమిక పాఠశాలల, ఉన్నత పాఠశాలల సంఖ్య చాలా తక్కువ. కళాశాల, విశ్వవిద్యాలయ విద్యను చూస్తే ఉన్నత పాఠశాల విద్యాభివృద్ధి కన్న తక్కువస్థాయిలోనే ఉంది. గిరిజన విద్యా కార్యక్రమాలలో భాగాలుగా ప్రాథమిక విద్య, మాధ్యమిక పాఠశాల విద్య, ఆశ్రమ విద్యాలయాలు, పోస్ట్ - మెట్రిక్ విద్య, విదేశాల్లో విద్యకు స్కాలర్ షిప్పులు, వృత్తిపరమైన సాంకేతిక విద్య, ట్యూషన్ సౌకర్యంతో పారిశ్రామిక శిక్షణ మొదలైనవెన్నో ఉన్నా ఫలితాలు సంతృప్తికరంగా లేవు.

## 33.4 సంక్షేమ, సలహా ఏజెన్సీలు

### 33.4.1 గిరిజన తెగల సంక్షేమ మంత్రివర్గం

కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డు తెగల సంక్షేమం కోసం నిరంతరం కృషిచేస్తూ ఉన్నాయి. రాజ్యాంగంలోని 164 నిబంధన ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో గిరిజన తెగల సంక్షేమ మంత్రివర్గం అని పిలువబడే ప్రత్యేక మంత్రివర్గం గిరిజన తెగల సంక్షేమాన్ని పర్యవేక్షించేందుకు ఏర్పాటయి ఉంది.

భారత ప్రభుత్వ దేశీయ వ్యవహారాల మంత్రివర్గం మొత్తం విధానానికి; సమాజాభివృద్ధి బ్లాకులు, గిరిజన తెగల అభివృద్ధి బ్లాకులు, సంఘటిత గిరిజన తెగల అభివృద్ధి ప్రాజెక్టులు మొదలైన వాటి ద్వారా చేసే అభివృద్ధి కార్యక్రమాల పథకాలకు సహకారాలకు కలిపి కీలక మంత్రివర్గం. ప్రతి కేంద్రమంత్రివర్గం, లేదా కార్యాలయం తదనుబంధ రంగాలకు సంబంధించి అంటే వ్యవసాయం, నీటిపారుదల, విద్య, సామాజిక సంక్షేమం, వార్తా ప్రసార విధానం, పరిశ్రమలు, గృహాలు, అడవులు, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం మొదలైన రంగాలకు అనుబంధించి కీలకంగా ఉంటాయి. ఈ మంత్రివర్గాలు ప్రతి పంచవర్ష ప్రణాళిక లోనూ కొంత నిధులను



BRAOU

నిర్దేశింపబడి ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ మైదాన ప్రాంతాల్లో నివసించే గిరిజన తెగల జీవితావసరాలను సమాజాభివృద్ధి బ్లాకులు తీరుస్తూ ఉంటాయి. గత 35 ఏళ్లలో వివిధ బ్లాకులు, ప్రాజెక్టులు గిరిజనతెగల అభివృద్ధికి సంబంధించి సాధించిన విజయాలు రాష్ట్ర ప్రభుత్వం, గిరిజనులు ఆశించినంత మేరకు లేవు.

గిరిజన తెగలకు సంబంధించి వ్యవసాయం తదనుబంధ రంగాలలో ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా లేవు. కొన్ని గిరిజన తెగల ప్రాంతాలలో కాఫీ ఉత్పత్తి కొంత మేరకు సంతృప్తి కరంగా ఉంది. పోడు వ్యవసాయాన్ని ఇంకా నిషేధించవలసి ఉంది. కొన్ని గిరిజన తెగల అభివృద్ధి బ్లాకులలో ఇనుప నాగలులను విశాఖపట్టణం, శ్రీకాకుళం ఏజెన్సీ ప్రాంతాలలో ప్రవేశపెట్టడం జరిగినా, అవి వాడకపోవటం వల్ల తుప్పు పట్టిన దశలో ఉన్నాయి. అదే విధంగా కొన్ని ప్రాంతాలలో ఎద్దుల బండ్లను ప్రవేశపెట్టినా అక్కడి గిరిజన తెగలు వాటిని అంగీకరించి ఉపయోగించటం లేదు. విశాఖపట్నం జిల్లాలో ఉన్న అరకు ప్రాంతంలో గిరిజన తెగల అభివృద్ధి బ్లాకులు చిన్న ఎడ్లబండ్లను కొన్ని గిరిజన గ్రామాల్లో ప్రవేశపెట్టాయి. సమతలం కాని ప్రదేశానికి, చిన్న సైజ్ పశువులకి ఆ ఎడ్లబండ్లు అనువుగా ఉంటాయని భావించి ప్రవేశపెట్టారు.

చిన్న తరహా నీటి పారుదల కార్యక్రమాలలో కొన్ని విజయాలు సాధించినా వైఫల్యాలే ఎక్కువ ఉన్నాయి. అన్ని ఏజెన్సీ ప్రాంతాలలోనూ ఊటలు, వాగులు, ప్రవాహాలు, నీటి పారుదలకు సంబంధించిన ఆధారాలుగా కనిపిస్తాయి. కాని చాలా గ్రామాలలో చిన్న తరహా నీటిపారుదలలు రైతుల అవసరాలను తీర్చటంలో కాని, వ్యవసాయిక భూములకు తగిన నీటి సరఫరా చేయడంలో కానీ, వ్యవసాయిక భూములకు తగిన నీటి సరఫరా చేయడంలో కానీ విఫలమవుతున్నాయి.

భూమి, భూపరాయీ కరణాలకి సంబంధించి గిరిజన తెగల వారి నుంచి వడ్డీ వ్యాపారులకు జరిగే చట్టబద్ధం కాని భూమి బదిలీల సమస్య తీవ్రంగానే ఉంది. 1970, 1975 మధ్య ఎన్నో చట్టపరమైన చర్యలు తీసుకున్నా ఈ సమస్య అలాగే కొనసాగుతూ ఉంది.

అటవి రంగానికి సంబంధించి గిరిజన తెగలకు ఒక పెద్ద అటవీ సహకారసంస్థ సహాయపడుతోంది. 1952 అటవీ నిబంధన గిరిజన తెగలకు కొన్ని మినహాయింపులు సదుపాయాలు కలగజేస్తోంది. అవి : వ్యవసాయం కోసం అడవిని ఉపయోగించటం, పచ్చిక బీళ్లపై తమ పశువులను గొర్రెలను మేపుకొనే వసతి, కలప, వెదురు, రాళ్లు, మట్టి ఉపయోగించే వసతి మొదలైనవి. వంట చెరకు సేకరించటం, చేపలు పట్టడం, వేటాడడం, పోడు వ్యవసాయం చేయటం, ఇంటి ఉపయోగానికి, ఆ ప్రాంతంలో అమ్మకానికి, ఆ ప్రాంతంలో అమ్మకానికి, అడవికి సంబంధించిన వాటిని సేకరించటం మొదలైన వాటన్నిటికీ వీలు కల్పిస్తుంది. అటవీ నిబంధనలు గిరిజనులకు అడవిని ఉపయోగించేందుకు వీలుగా కొన్ని హక్కులను సంక్రమింపజేసినా గిరిజనేతరులు వారిని ఆ హక్కులు అనుభవించ నివ్వకుండా చేస్తున్నట్లు కనిపిస్తుంది. ఉదాహరణకు విశాఖపట్నం జిల్లా చింతపల్లి తాలూకా సీలేరు సమీపంలో ఉన్న మర్రిగూడెం వద్ద ఇసుక దొరుకుతుంది. గిరిజనులు వారికి అవసరమైనంత వివిధ పనులకు ఆ యిసుకను ఉపయోగించుకునేవారు. ఎగువ సీలేరు హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రభుత్వం కూడా అందరితో పాటు యీ యిసుకను ఉపయోగించుకుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయింతర్వాత గిరిజనేతర వర్గాలు కొన్ని ఆ యిసుక మీద ఆధిపత్యాన్ని చాలాయిస్తూ గిరిజనతెగలు వాటిని ఉపయోగించనివ్వకుండా అడ్డుపడ్డాయి. వారి హక్కులను అపహరించడమూ జరిగింది.

సహకార సంస్థల రంగంలో కొన్ని విజయం సాధించినట్లు చెప్పుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ గిరిజన తెగల సహకార ఆర్థిక – అభివృద్ధి కార్పొరేషన్‌ను నాలుగు లక్ష్యాలతో ప్రారంభించింది. 1. దళారుల నుంచి గిరిజన తెగలను రక్షించటం, 2. ఋణసౌకర్యాలను కలగజేయటం, 3. వారి దైనందిన అవసరాలను తీర్చటం, 4. వారి వ్యవసాయపరమైన అటవి సంబంధమైన ఉత్పత్తికి మార్కెట్టును కల్పించడం. 1970 ప్రాంతాల్లో యీ కార్పొరేషన్ పనితీరు కొన్ని కారణాల వల్ల సంతృప్తికరంగా లేదు.



BRAOU

3. ఉప-ప్రణాళికలు అనేవి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, ఆర్థిక సంస్థలు, తదితర సంస్థలైన ఖాదీ, గ్రామ పరిశ్రమలు, కమీషన్లు, స్వచ్ఛంద సంస్థలు మొదలైన వాటి ప్రయత్నాల్ని కృషిని ప్రతిబింబిస్తాయి.

4. ఈ ఉపప్రణాళికా ప్రాంతాలు మళ్ళీ స్వయంభరణ ప్రాజెక్టు ప్రాంతాలుగా విభజింపబడతాయి. అలాంటప్పుడు పరిపాలనా సరిహద్దులు, స్థలాకృతి, ఆర్థికాభివృద్ధిస్థాయి, జాతినిర్మాణం, ప్రకృతి వనరులు, అభివృద్ధికి కావలసిన శక్తిసామర్థ్యాలు మొదలైనవన్నీ కూడా పరిశీలనకు తీసుకోబడుతాయి. ఇలాంటి స్వయంభరణ ప్రాంతంలోనే సంఘటిత గిరిజన తెగల అభివృద్ధి ప్రాజెక్టు నెలకొల్పబడి ఉంటుంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

గిరిజన అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టుల ముఖ్యలక్షణాలేమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

### 33.3.5 ఆచరణ, విజయాలు

కేంద్రప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనాభివృద్ధి కోసం మొదటి ఆరవ పంచవర్ష ప్రణాళికా కాలాల మధ్య కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టాయి. గిరిజన తెగల అభివృద్ధి అనే లక్ష్యంతో సమాజాభివృద్ధి బ్లాకులు, గిరిజన తెగల అభివృద్ధి బ్లాకులు సంఘటిత గిరిజన తెగల అభివృద్ధి ప్రాజెక్టులు పనిచేశాయి.

మొదటి ప్రణాళికలో సమాజాభివృద్ధి బ్లాకులు ఆర్థిక, విద్య అభివృద్ధి, రహదారుల వార్తా ప్రసారసాధనాల అభివృద్ధి, వైద్య ప్రజారోగ్య సదుపాయాలు మొదలైన వాటిని దృష్టిలో ఉంచుకొని పనిచేశాయి. రెండవ ప్రణాళికలో ఆర్థికాభివృద్ధి పట్ల ఎక్కువ శ్రద్ధ చూపడం జరిగింది. వ్యవసాయం, కుటీర పరిశ్రమలు, అటవి సహకార సంస్థలు, ప్రత్యేక బహుళార్థ సాధక గిరిజన తెగల బ్లాకులు మొదలైన వాటిపై కృషి సాగింది. అభివృద్ధి కార్యక్రమంలో గిరిజన తెగల అభివృద్ధి బ్లాకులను ప్రారంభించటం మూడం ప్రణాళిక కాలంలో జరిగింది. నాలుగవ ప్రణాళికలో వార్తా ప్రసారాలు, నీటి పారుదల, అటవీ విజ్ఞానం, పరిశ్రమలు, వృత్తి సంబంధ విద్య, ఉన్నత పాఠశాల విద్య మొదలైన కార్యక్రమాలన్నీ విస్తృత ప్రాంతాలలో అమలు చేయబడినాయి. ప్రాంతీయ పరమైన అభివృద్ధి దృక్పథం మీద యెక్కువ శ్రద్ధ చూపెట్టడం జరిగింది.

అయిదవ ప్రణాళికలో గిరిజన తెగల అభివృద్ధి కోసం ఒక కొత్త వ్యూహాన్ని రూపొందించారు. ఈ వ్యూహం ప్రకారం 50 లేదా 80 అంతకన్నా ఎక్కువ శాతం గిరిజన తెగల జనాభా ఉన్నప్పుడు వాటికి గిరిజన తెగల ఉప-ప్రణాళికలు తయారు చేయబడుతాయి. తత్ఫలితంగా సంఘటిత గిరిజన తెగల అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించబడుతాయి. ఈ ప్రాజక్టుల స్థూల లక్ష్యాలు ఇవి : గిరిజన తెగల అభివృద్ధి స్థాయి, గిరిజనేతరుల అభివృద్ధి స్థాయి మధ్య ఉన్న దూరాన్ని తగ్గించటమూ, గిరిజన ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచటమూ మొదలైనవి. 5వ ప్రణాళికలోని గిరిజనతెగల అభివృద్ధి వ్యూహమే ఆరవ ప్రణాళిలోనూ అనుసరించబడింది. ఉద్దేశింపబడిన సంఖ్యలో గిరిజన కుటుంబాలు దారిద్ర రేఖ నుంచి దాటి పరిసర గిరిజనేతర కుటుంబాల అభివృద్ధి స్థాయికి చేరేటట్లు చేయటానికి కావలసిన విధంగా గిరిజన తెగల అభివృద్ధి కార్యక్రమాలు

BRAOU

(1974-79) చేపట్టడం జరిగింది. నాలుగు రాష్ట్రాలలో వివిధ జిల్లాలో నెలకొల్పబడిన గిరిజన తెగల అభివృద్ధి ఏజెన్సీలు ఉన్న ప్రాంతాల పేర్లు దిగువ ఇవ్వబడినాయి.

| | |
|---|---|
| ఆంధ్రప్రదేశ్ | శ్రీకాకుళం |
| బీహార్ | శింగ్‌భుమ్ |
| మధ్యప్రదేశ్ | బస్తర్ (దంతెవాడ) |
| | బస్తర్ (కొంటి) |
| ఒరిస్సా | గంజాం |
| | కోరాపుట్ |
| | కియోన్‌జార్ |
| | ఫూల్‌బాని |

### 33.3.4 సంఘటిత గిరిజ తెగల అభివృద్ధి ప్రాజక్టులు

5వ పంచవర్ష ప్రణాళికను రూపొందిస్తున్న సమయంలో గిరిజన తెగల అభివృద్ధి కోసం ఒక కొత్త వ్యూహం పన్నడం జరిగింది. ఈ వ్యూహాన్నే సంఘటిత గిరిజన తెగల అభివృద్ధి దృక్పథం అన్నారు. గిరిజన తెగల అభివృద్ధికి సంబంధించిన ఉద్దేశింపబడిన ప్రాజెక్టులను సంఘటిత గిరిజన తెగల అభివృద్ధి ప్రాజెక్టులు అన్నారు. ఈ ప్రాజక్టుల ముఖ్య లక్షణాలు ఇవి :

(i) ప్రాంతీయ అభివృద్ధి, గిరిజన తెగల అభివృద్ధి సంఘటిత అభివృద్ధి కార్యక్రమంలో సరిగ్గా సమన్వయింపబడాలి.

(ii) అభివృద్ధి కార్యక్రమంలో ముఖ్యమైనవి సాధారణ రంగం (general sector) ద్వారా కల్పింపబడుతాయి.

(iii) ఈ వ్యూహం గిరిజనతెగల అభివృద్ధి సమస్యను మూడు భాగాలుగా పరిశీలిస్తుంది. (A) 50 శాతం కన్నా ఎక్కువ గిరిజన తెగల కేంద్రీకరించబడిన ప్రాంతాలు. (B) గిరిజన తెగలు చెదురుమదురుగా ఉన్న ప్రాంతాలు (C) ఆర్థికాభివృద్ధిలో ప్రాచీన వ్యవసాయిక స్థాయిలో ఉన్న పురాతన గిరిజన తెగల సమూహాలు.

(iv) ఈ ప్రయోజనం కోసం రాష్ట్ర, కేంద్ర ప్రదేశాలు మూడు రకాలుగా వర్గీకరించటం జరిగింది. అవి:

1. 50 శాతం కన్నా ఎక్కువ గిరిజన తెగల జనాభా కలిగిన రాష్ట్ర, కేంద్ర ప్రదేశాలు. (అరుణాచల్ ప్రదేశ్, దాద్రా, నాగర్‌హవేలి, మేఘాలయ, నాగాలాండ్)

2. గిరిజన తెగల అధిక జనాభా ఉన్న రాష్ట్ర, కేంద్ర ప్రాంతాలు. (ఆంధ్ర ప్రదేశ్, అస్సామ్, బీహార్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, ఒరిస్సా, రాజస్థాన్, సిక్కిం, త్రిపుర)

3. గిరిజన తెగలు చెదురుమదురుగా ఉన్న రాష్ట్ర, కేంద్ర ప్రాంతాలు. (కేరళ, కర్నాటక, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, అండమాన్, నికోబార్ దీవులు, గోవా, డమన్, డయ్యూ)

(v) రాష్ట్ర, కేంద్ర ప్రాంతాలు అక్కడే నివసించే గిరిజనుల అభివృద్ధి కోసం ప్రణాళికలను రూపొందిస్తాయి.

1. 50 శాతం కన్నా ఎక్కువ గిరిజన జనాభా ఉన్న కేంద్ర ప్రాంతాలైన అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, లక్షద్వీపం, దాద్ర, నాగర్ హవేలి మైదలైనవి గిరిజన తెగల ఉప-ప్రణాళిక దృక్పథంలో లేవు. నిజానికి రాష్ట్ర ప్రణాళికలన్నీ గిరిజన తెగల అభివృద్ధి కోసం ఉన్నవే.

2. పెద్దమొత్తంలో గిరిజన సంఖ్య కలిగిన చెదురుమదురుగా గిరిజనులను కలిగిఉన్న రాష్ట్ర, కేంద్ర ప్రాంతాలు ఉపప్రణాళికలను తయారు చేయాల్సి ఉంటుంది.

BRAOU

కొత్త వ్యూహాన్ని రూపొందించింది. అందువల్ల రెండవ పంచవర్ష ప్రణాళికాకాలంలో 43 ప్రత్యేక బహుళార్థసాధక గిరిజన తెగల బ్లాకులు కొన్ని షెడ్యూల్డ్ ప్రాంతాలలో, ఏజెన్సీ ప్రాంతాలలో మార్గదర్శక ప్రాతిపదికగా ప్రారంభించబడ్డాయి. సమాజాభివృద్ధి బ్లాకుల తరహాలోనే యీ ప్రత్యేక బహుళార్థసాధక గిరిజన తెగల బ్లాకులు కూడా రూపొందించ బడ్డాయి. ఇవి షెడ్యూల్డు ప్రాంతాల్లో, ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే గిరిజన తెగల ప్రజల ఆర్థిక, సామాజిక ప్రమాణాలలో త్వరితగతిని అభివృద్ధిని సాధించేందుకు ఉద్దేశించబడ్డాయి.

ఒక్కొక్క బ్లాకుకు 5 సంవత్సరాలకు గాను 27 లక్షల రూపాయలు భారీ కేటాయింపులో కొన్ని ప్రత్యేక బహుళార్థ సాధక గిరిజన తెగల బ్లాకులు శ్రీకాకుళం, ఆదిలాబాద్ మొదలైన ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రారంభించబడ్డాయి. నీటి పారుదలకు, భూసార రక్షణకు, వార్తా ప్రసార సాధనాలు మొదలైన వాటికి పెద్ద మొత్తాలు లభ్యమయ్యేట్లు చేయబడింది. భారత దేశంలోని వివిధ రాష్ట్రాలలో గిరిజన ప్రాంతాల్లో ప్రారంభించబడిన ప్రత్యేక బహుళార్థసాధక గిరిజన తెగల బ్లాకులకు సంబంధించిన ఆర్థిక సదుపాయాలు కూడా ఇదే తరహాలో చేయబడ్డాయి.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

సమాజ అభివృద్ధి బ్లాకులు శ్రద్ధ చూపే రంగాలేవి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

### 33.3.3 గిరిజన తెగల అభివృద్ధి ఏజెన్సీలు

ఏ ప్రాంతంలోనైనా గిరిజన తెగల అభివృద్ధి బ్లాకులను ప్రారంభించాలంటే ఆ ప్రాంతంలో గిరిజనుల సంఖ్య ఆ ప్రాంత ప్రజల సంఖ్యలో 2/3 వంతు తప్పక ఉండాలి. కాని చాలా గిరిజన తెగల ప్రాంతాలు ఈ లక్షణాన్ని కలిగి లేవు. తత్ఫలితంగా చాలా పెద్ద గిరిజన తెగల ప్రాంతాల్లోనూ గిరిజన తెగల అభివృద్ధి బ్లాకులను ప్రారంభించే వీలు లేక పోయింది. తరువాత దశలో 50%కు మించి గిరిజన తెగల జనాభా ఉన్న గిరిజన తెగల ప్రాంతాల్లోనూ గిరిజన తెగల అభివృద్ధి బ్లాకులు ఏర్పరచాలని నిర్ణయం తీసుకోవటం జరిగింది. ఈ నిర్ణయం నాలుగవ పంచవర్ష ప్రణాళికా కాలంలో (1969-74) అమలు పరచబడింది. గిరిజన తెగల అభివృద్ధి బ్లాకుల కార్యక్రమాలన్నీ ఏకీకృతం చేయబడ్డాయి. గిరిజనతెగల అభివృద్ధి బ్లాకుల పనితీరు తెన్నుల మీద పరిశీలనను సమీక్షకు నియమించిన కొన్ని కమిటీలున్నాయి. అందులో ముఖ్యంగా షిలూ ఆ (shilu Ao) నేతృత్వంలో ఉన్న కమిటీ దీర్ఘకాలిక అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించి అమలుపరచేందుకు గిరిజన తెగల అభివృద్ధి బ్లాకుల సామర్థ్యం చాలదని అభిప్రాయపడింది. కాబట్టి గిరిజనతెగల ప్రాంతాల అభివృద్ధికి కొత్త వ్యూహాన్ని రూపొందించాలనే నిర్ణయానికి రావటం జరిగింది.

కొత్త వ్యూహం ప్రకారం నాలుగవ పంచవర్ష ప్రణాళిక మధ్య కాలంలో (1969-74) ఎన్నిక చేసిన కొన్ని గిరిజన తెగల ప్రాంతాల అభివృద్ధి కోసం ఒక ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాన్ని రూపొందించటం జరిగింది. తత్ఫలితంగా 1971-72 సంవత్సరంలో భారత ప్రభుత్వం చేత ఆమోదింపబడిన ఆరు గిరిజన తెగల అభివృద్ధి ఏజెన్సీలు నాలుగు రాష్ట్రాలలోని 6 జిల్లాలలో షెడ్యూల్డు లేదా ఏజెన్సీ ప్రాంతాల్లో నెలకొల్పబడ్డాయి. అటువంటివే రెండు గిరిజన తెగల అభివృద్ధి ఏజెన్సీ 5వ పంచవర్ష ప్రణాళిక కాలంలో

## 33.3 గిరిజన తెగల అభివృద్ధి ప్రణాళిక

### 33.3.1 సమాజాభివృద్ధి బ్లాకులు

ఆంధ్రప్రదేశ్‌లో భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలతోపాటు 1950 నుంచే గిరిజన తెగల అభివృద్ధి కోసం ప్రణాళికా సన్నాహాలు ప్రారంభమైనాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో (1951 - 56) సమాజాభివృద్ధి బ్లాకులను (సంఘ అభివృద్ధి ప్రాజెక్టులు) ప్రజల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రవేశపెట్టింది. ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న సంఘ అభివృద్ధి బ్లాకులు ఆ ప్రాంతాల్లో ఉన్న గిరిజన తెగల ప్రజలను మాత్రమే కలిగి ఉంటాయి. కానీ మైదాన ప్రాంతాల్లో ఉన్న సమాజాభివృద్ధి బ్లాకులు గిరిజన, గిరిజనేతర ప్రజలను కూడా కలిగి ఉంటాయి.

భారతదేశంలో అన్ని రాష్ట్రాల్లాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా సమాజ అభివృద్ధి బ్లాకులు పల్లెప్రాంతాల, గిరిజన ప్రాంతాలపై అక్కడి సమస్యలపై, అధిక ప్రామాణ్యం గల, సార్వత్రిక, బహువిధాత్మక కార్యక్రమాల ద్వారా శ్రద్ధను చూపెడుతున్నాయి. వాటి ముఖ్య లక్షణాలు కొన్ని :

(i) ప్రజలు తమంతతామే చొరవతీసుకుని పాల్గొనే ఆవశ్యకతను, భూమికను కల్పించే అభివృద్ధి ప్రణాళికను రూపొందించటం. వివిధ గ్రామసంఘాలలో నివసించేవారు, తమ ప్రాంతీయ అవసరాలని బాగా గుర్తించ గలిగి ఉంటారు. వారికి ఆ అవసరాలను నెరవేర్చే కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం ఇచ్చినప్పుడు సత్వరమైన సత్ఫలితాలను సాధించగలుగుతారు.

(ii) గ్రామ సంఘాల్లో లభించే భౌతిక వనరుల, మానవ వనరుల సమీకరణ వల్ల, వినియోగం వల్ల సత్ఫలితాలను సాధించవచ్చు.

(iii) సమగ్రమైన సంఘటితమైన ప్రణాళికలపైనే గ్రామసంఘాల అభివృద్ధి ఆధారపడి ఉండాలి. అంటే గ్రామ సంఘాలకు సంబంధించిన ఆర్థిక, సామాజిక, రాజకీయ మానసిక అభివృద్ధి కోసం కార్యక్రమాలన్నీ ఏక కాలంలో జరగాలి.

(iv) కొంతమంది వ్యక్తులు లేదా వ్యక్తుల సమూహాలు కాకుండా మొత్తం గ్రామసంఘం అభివృద్ధి పథంలో వెలుగు చూసే అవకాశాల కల్పనకు ఆలోచించటం.

(v) గ్రామసంఘాల అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనటం చాలామందికు చొరవ గలిగిన వారికే మాత్రమే పరిమితం కాకుండా అక్కడి ప్రజలందరూ తమకు తాము క్రియాత్మకమైన కార్యక్రమాలలో పాలుపంచుకోవాలి.

(vi) ప్రభుత్వం సాంకేతిక విజ్ఞానాన్ని సమకూర్చడం మాత్రమే కాకుండా అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనే ప్రజలను వ్యవస్థీకరించి ప్రోత్సహించాలి.

(vii) గ్రామసంఘాల మేధాస్థాయి క్రమగుణంగా శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాలి.

గ్రామసంఘాలకు సమాజాభివృద్ధి బ్లాకుల ద్వారా ధనసహాయం, మరి ఇతర విధాలైన సహాయాలు కూడా అందించబడుతున్నాయి. ఆర్థిక, విద్యాభివృద్ధి, రహదారులు, వార్తాప్రసార సాధనాలు, వైద్య ప్రజారోగ్య సదుపాయాలు మొదలైనవాటిని సమాజ అభివృద్ధి బ్లాకులు రూపొందించుతుని ఆచరణలో ప్రయత్నిస్తాయి. ఆ విధంగా సమాజాభివృద్ధి బ్లాకులు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న గిరిజన తెగల, గిరిజనేతరుల ఆర్థిక, సామాజిక ప్రమాణాలను త్వరితంగా అభివృద్ధి పరిచేందుకు వీలుగా రూపొందించబడ్డాయి.

### 33.3.2 ప్రత్యేక బహుళార్థసాధక గిరిజన తెగల బ్లాకులు

మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రారంభించబడ్డ సమాజ అభివృద్ధి బ్లాకులు ఆంధ్రప్రదేశ్‌లో (ఆ మాటకు వస్తే భారతదేశంలో వివిధ రాష్ట్రాలలో గిరిజన) తెగల సామాజిక - ఆర్థిక అభివృద్ధికి ఎలాంటి



B R A O U

[illegible] గురించి తెలుసుకున్నాము. ఈ భాగంలో [illegible] గిరిజన తెగల సంక్షేమం కోసం అనుసరిస్తున్న విధానం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక మంత్రివర్గం, డైరక్టరు [illegible] కార్యాలయం, ట్రైకార్, సహకార మండలి, పరిశోధనా, శిక్షణా సంస్థ, గిరిజన సంఘ అభివృద్ధి బ్లాకులు, గిరిజన సమగ్రాభివృద్ధి ప్రాజెక్టులు మొదలైన వాటి సహాయంతో గిరిజన తెగల సంక్షేమం కోసం చేపడుతున్న తీరును గురించి తెలుసుకుందాం.

## 33.2 గిరిజనుల సంక్షేమం కోసం రాష్ట్ర కార్యక్రమం, విధానం

### రాష్ట్ర విధానం

భారతదేశం గిరిజన తెగల పట్ల అనుసరిస్తున్న విధానం వంటిదే ఆంధ్రప్రదేశ్ గిరిజనుల పట్ల అనుసరిస్తున్న విధానం కూడాను. భారత రాజ్యాంగం ప్రజల్లో వెనుకబడిన కొన్ని వర్గాలకు ఒక ప్రత్యేక విధిని ప్రభుత్వం పట్ల నిర్దేశించింది. నిబంధన 46లో దీని విధానం గురించిన ఆదేశం ఇలా ఉంది. "బలహీన వర్గాలకు చెందిన ప్రజల ఆర్థిక, విద్య అవకాశాలను రాజ్యం అభివృద్ధి చేయాలి. వారిలో ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల అవసరాలను గమనించాలి. వీరందరికి సామాజిక అన్యాయం నుండి అన్ని విధాలయిన దోపిడీ నుండి రక్షణ కల్పించాలి." రాష్ట్రంలో షెడ్యూల్డ్ తెగల సంక్షేమానికి లేదా షెడ్యూల్డ్ ప్రాంతంలో పాలను తక్కిన అన్ని ప్రాంతంలోని రాష్ట్ర పాలనా స్థాయికి తీసుకురావటానికి కేంద్రం ఆమోదంతో తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాల వ్యయాన్ని భరించేందుకు కేంద్రం నుండి గ్రాంట్లు సమకూర్చే సాకర్యాన్ని 275 నిబంధన కల్పిస్తోంది.

ఆంధ్రప్రదేశ్‌తో సహా చాలా రాష్ట్రాలలో షెడ్యూల్డ్ ప్రాంతాలు (కొంత ప్రత్యేకతలున్న ప్రాంతాలు, ప్రత్యేకత ప్రాంతాలు, ఏజెన్సీ ప్రాంతాలు) రాష్ట్రంలో ఒక భాగంగానే పరిపాలించబడుతున్నాయి. [illegible] షెడ్యూలు ప్రకారం గవర్నరు, కేంద్రం లేదా రాష్ట్ర న్యాయం అమలును నిషేధం చేసే అధికారం కలిగి ఉన్నారు. లేదా షెడ్యూల్డ్ ప్రాంతాల పట్ల ఉన్న న్యాయ చట్టాల అమలుకు కొన్ని సవరణలు సూచించవచ్చు. లేదా ఈ షెడ్యూలు ప్రాంతంలో శాంతియుత ప్రభుత్వానికి కొన్ని నిబంధనలను తయారు చేయవచ్చు.

### రాష్ట్ర కార్యక్రమం

భారతదేశంలో తక్కిన రాష్ట్రాలలాగే ఆంధ్రప్రదేశ్‌లోనూ షెడ్యూల్డ్ ప్రాంతాల అభివృద్ధి సమస్య ప్రధానంగా ఆ ప్రాంతం వెనుకబడినతనం, గిరిజనుల తీరుతెన్ను, తక్కిన ప్రజలకుసంబంధించి గిరిజనుల అభివృద్ధి ఏకీకరణ పద్ధతుల భావన మొదలైన వాటిలో ముడిపడి ఉంది. షెడ్యూల్డ్ తెగల సంక్షేమం కోసం, రాష్ట్ర స్థాయికి షెడ్యూల్డ్ ప్రాంతాల పరిపాలనను కూడా పెంపొందించటం కోసం 275వ నిబంధనలో రాజ్యాంగం ఒక సౌకర్యాన్ని కల్పిస్తోంది. భారత ప్రభుత్వ సంచితనిధి నుంచి రాష్ట్రాలకు ఆ అభివృద్ధి కార్యక్రమాల అమలుకు సహాయక గ్రాంటులు ఇవ్వటమే ఆ నిబంధన కల్పిస్తున్న సౌకర్యం. దానికి తోడుగా ఈ నిబంధన గిరిజన తెగల అభివృద్ధికి ఒక ప్రత్యేక బాధ్యతను రాష్ట్రానికి విధిస్తోంది. భారతదేశంలో షెడ్యూల్డ్ తెగలున్న ప్రతి రాష్ట్రానికి ప్రత్యేక నిధులు ప్రతి పంచవర్ష ప్రణాళికల్లోనూ కేటాయించబడ్డాయి. సాధారణ అభివృద్ధి సమూహాయాలనుంచి అదనపు సహాయం కల్పించటమనేదే ఈ ఏర్పాటు ఉద్దేశం. ఆంధ్రప్రదేశ్‌తో సహా అన్ని రాష్ట్రాలలోనూ గిరిజన ప్రజలు, షెడ్యూల్డ్ ప్రాంతాలు అదనపు ఫలితాన్ని ఈ ఏర్పాటువల్ల పొందుతాయి.

BRAOU

# భాగం – 33 : ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన సంక్షేమం

విషయక్రమం

33.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
33.1 పరిచయం
33.2 గిరిజనుల సంక్షేమం కోసం రాష్ట్ర విధానం, కార్యక్రమం
33.3 గిరిజన తెగల అభివృద్ధికి ప్రణాళిక
33.3.1 సమాజాభివృద్ధి బ్లాకులు
33.3.2 ప్రత్యేక బహుళార్థసాధక గిరిజన తెగల బ్లాకులు
33.3.3 గిరిజన తెగల అభివృద్ధి ఏజన్సీలు
33.3.4 సంఘటిత గిరిజన తెగల అభివృద్ధి ప్రాజెక్టులు
33.3.5 కార్యక్రమ ఆచరణ, విజయాలు
33.4 సంక్షేమ, సలహా ఏజెన్సీలు
33.4.1 గిరిజన తెగల సంక్షేమ మంత్రివర్గం
33.4.2 గిరిజన తెగల సంక్షేమ డైరెక్టరేట్ కార్యాలయం
33.4.3 కమిటీ, సలహామండలి, పరిశోధనా సంస్థ
33.5 సారాంశం
33.6 చదవదగిన పుస్తకములు
33.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

## 33.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గిరిజన తెగల సంక్షేమం కోసం అనుసరిస్తున్న విధానాన్ని పరిచయం చేయడం ఈ భాగం ముఖ్య లక్ష్యం.

ఈ భాగం చదివిన తరువాత-మీరు :

1. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గిరిజన తెగల సంక్షేమం కోసం అనుసరిస్తున్న విధానం భారత ప్రభుత్వం అనుసరించే విధానానికి ఎంత పోలిక ఉందో వివరించగలరు.
2. ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన సంక్షేమం మీద శ్రద్ధను కల్పించటం, గడిచిన ఆరు పంచవర్ష ప్రణాళికలలో ఎన్నో మార్పులకు లోనైన గిరిజనాభివృద్ధి వ్యూహాన్ని వివరించగలరు.
3. గిరిజన తెగల సంక్షేమం అభివృద్ధిలో లోటుపాట్లను సాధించిన విజయాలను వివరించగలరు.
4. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ప్రత్యేక మంత్రివర్గం, డైరెక్టరు కార్యాలయం, కమిటీ, సలహా మండలి, పరిశోధనా, శిక్షణా సంస్థ, గిరిజన సంఘ అభివృద్ధి బ్లాకులు, గిరిజన సమాజాభివృద్ధి ప్రాజెక్టులు మొదలైనవి వాటి సహాయంతో గిరిజన తెగల సంక్షేమం కోసం పనిచేస్తున్న తీరును వివరించగలరు.

## 33.1 పరిచయం

ఇంతకు ముందు చదివిన భాగాలలో మనకు గిరిజన తెగల భౌగోళిక వ్యాప్తిని, విభిన్న భాషల దృష్ట్యా వివిధ వ్యవస్థలు, సామాజిక వ్యవస్థల తయారీ దృష్ట్యా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న గిరిజన తెగల సామాజిక, ఆర్థిక



BRAOU

## 32.6 సారాంశం

1981 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్డ్ తెగల సంఖ్య 3.18 మిలియన్లు. ఆంధ్రప్రదేశ్‌లో 31 రకాల గిరిజన తెగలు నివసిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన తెగలు మైదాన ప్రాంతాల్లోనూ, కొన్ని ప్రత్యేకించిన ప్రాంతాలుగా పరిగణించబడే ఏజెన్సీ ప్రాంతాలలోనూ నివసిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానంగా ఆస్ట్రిక భాషా కుటుంబం, ద్రవిడ భాషా కుటుంబం, ఇండో యూరోపియన్ భాషా కుటుంబాలకి చెందిన గిరిజన తెగల భాషలు కనిపిస్తాయి. ఆహార సేకరణ, సామాన్య, ఉన్నత వ్యవసాయం, పశుపోషణ ప్రధానమైన ఆర్థికవ్యవస్థలు. భారతదేశంలో వివిధ రాష్ట్రాల్లో వివిధ గిరిజన ప్రాంతాల్లోలాగే ఆంధ్ర ప్రదేశ్‌లోనూ ఉన్న గిరిజన ప్రాంతాల్లో గిరిజనేతరులు గిరిజన తెగలను వివిధ రకాలుగా దోపిడీ చేయటం కనిపిస్తుంది.

## 32.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది ప్రశ్నలకు 40 పంక్తులలో సమాధానాలు రాయండి.

1. ఆంధ్రప్రదేశ్‌లో నివసించే వివిధ గిరిజన తెగల పేర్లను తెలపండి.
2. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న గిరిజన తెగల జనాభా గురించిన సమాచారం ఇవ్వండి.
3. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే గిరిజన తెగల్ని గుర్తించండి.
4. ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన తెగల చారిత్రక నేపథ్యాన్ని వివరించండి.
5. ఆహార సేకరణ, వేట ఆర్థిక వ్యవస్థ ప్రధాన లక్షణాలను తెలపండి.
6. ఆంధ్రప్రదేశ్‌లోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే గిరిజన తెగల సామాన్య ఆర్థిక వ్యవస్థను గురించి రాయండి.
7. ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన తెగల ఉన్నత వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ ముఖ్య లక్షణాలను వర్ణించండి.

II. ఈ క్రింది ప్రశ్నలకు 15 పంక్తులలో సమాధానాలు రాయండి.

1. ఆంధ్రప్రదేశ్‌లోని ఏజెన్సీ ప్రాంతాల్లో, మైదాన ప్రాంతాల్లో నివసించే కొన్ని గిరిజన తెగల పేర్లు తెల్పండి.
2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అల్ప సంఖ్యాకులైన గిరిజన తెగల్ని అధిక సంఖ్యాకులైన గిరిజన తెగల్ని పేర్కొనండి.
3. పాలకులు, సన్యాసులు, తదితరులు గిరిజన తెగల్ని హిందూ పరిధిలోకి తీసుకువచ్చేందుకు చేసిన ప్రయత్నాలను వివరించండి.
4. ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు గిరిజన తెగల్లోని సామాజిక వ్యవస్థల్లో సామాన్య రకాలని వంశక్రమ రకాలని వివరించండి.
5. ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన తెగల్లో ఉపతెగ గురించి రాయండి.
6. ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని గిరిజన తెగల్లో రక్తసంబంధ వర్గ వ్యవస్థను పరిశీలించండి.

BRAOU

పైన పేర్కొన్న యీ అన్ని తెగల్లోనూ యుక్తవయస్కులు అయిన స్త్రీ పురుషులు వివాహం ద్వారా ఒకటైనప్పుడు కొత్తకుటుంబం ఏర్పడుతుంది. ఆ వివాహం కుదర్చటం, లేదా లేవదీసుకుపోవటం, మార్పుకోవటం, సేవలద్వారానో, నిర్బంధం ద్వారానో వివాహం జరగవచ్చు. అయితే, యీ తెగల్లో కొండదొర తెగలో యుక్తవయస్కుల మధ్య వివాహాలేగాక బాల్యవివాహాలు కూడా సామాన్యంగా కనిపించటం గమనార్హం.

సామాజిక వ్యవస్థలో తెగ అనేది ఒకపెద్దవిభాగం. అది కింద పేర్కొన్న లక్షణాలు కలిగిన ప్రజాసమూహం.

(i) అది ప్రాదేశికమైన సమూహం. అది సంప్రదాయికమైన ప్రాదేశికత్వాన్ని కలిగివుంటుంది. ప్రజలు ఆప్రాంతాన్ని తమ స్వంత నివాసంగా దీనిని పేర్కొంటారు. ప్రతితెగ ఒక నిర్దిష్ట ప్రాంతానికి సంబంధించి వుంటుంది.

(ii) సాధారణమైన ఒకపేరును కలిగివుంటుంది. వివిధతెగలు వాటి వాటికి సంబంధించి స్వంతపేర్లను కలిగి వుంటాయి. అవి వాటి జాతిని తెలిపేవికాని, ప్రదేశ్యభావాన్ని తెలిపేవికాని అయివుంటాయి.

(iii) ఆ తెగ అందరికిసమాన్యమైన భాషను మాట్లాడటంకాని లేదా ఆభాష మాండలికం మాట్లాడటంగాని చేస్తుంది. ఆ భాష వారిదే కావొచ్చు. పరిసర భాషకూడా కావొచ్చు.

(iv) అది అంతర్వివాహ పద్ధతి కలిగివుంటుంది (endogamous). ఆ తెగలోనే పెళ్లిచేసుకుంటారు. కొన్ని ప్రత్యేకమైన సందర్భాల్లో మినహాయింపులుగా పేర్కొనదగ్గ వివాహ తులుకూడా వుండొచ్చు.

(v)వీటిని స్వంత రాజకీయ వ్యవస్థ వుంటుంది. వారి నాయకుల వల్ల ఆతెగవారికి అచంచల విశ్వాసముంటుంది.

(vi) వీటికి ప్రత్యేకంగా ఆర్థికవ్యవస్థ కూడా వుంటుంది. అది కొంతవరకు స్వయంపోషకత్వం కలిగి వుంటుంది.

అయితే ఆంధ్రప్రదేశ్ లోని గిరిజన తెగ సామాజిక వ్యవస్థ ఏమిటి ? తెగంకి సంబంధించిన కుటుంబాలు చిన్నగ్రామాల్లో నివసిస్తుంటాయి. చెంచులు వాళ్ల గ్రామాన్ని 'గూడెం' అనిపిలుస్తారు. సుగాలీలు తండా అని పిలుస్తారు. తక్కిన తెగలు కూడా వారివారి పేరొక పేర్లనిచ్చి పెట్టుకుంటారు. ఒకగ్రామంలో నివసించే కుటుంబాలు అంతా ఆ గ్రామంపట్ల ఆత్మీయతా భావాన్ని కలిగివుంటారు. తెగలోవున్న మరో సామాజిక విభాగం వంశక్రమం లేదా ఒకే యింటిపేరు కలిగిన సమూహం. ఇలాంటి సామాజిక విభాగాన్ని ఒకవర్గంగా, ఆవర్గాలు మళ్ళీ రక్తసంబంధం కలిగిన వర్గంగానో, ఆమళ్ళీ గిరిజన ఉపతెగగానో, రెండులేదా అంతకన్న ఎక్కువ గిరిజన ఉపతెగలు ఒక గిరిజనతెగగానో యేర్పడటం జరుగుతుంది. అంటే ఒక గిరిజన తెగ అస్తిత్వానికి పునాది వివిధ సామాజిక విభాగాల కలయికే. ఈ విభాగాలు కింది విధంగా వుంటాయి. (i) గిరిజనతెగ (ii) గిరిజన ఉపతెగ (iii) గిరిజన ఉపతెగలో వర్గాలు (iv) ఉప భాగాలు (v) రక్త సంబంధ వర్గం (vi) వర్గం (గోత్రం) (vii) ఉపవర్గం (గోత్రం) (viii) స్థానిక సమూహం (ix) ఒకేయింటి పేరు కలిగిన సమూహం (x) వంశక్రమం (ix) కుటుంబం. పై పేర్లున్న అన్ని సామాజిక విభాగాలూ తప్పనిసరిగా ప్రతి గిరిజనతెగలోనూ ఉండక్కర్లేదు. ఆంధ్రప్రదేశ్ లో వున్న వివిధగిరిజన తెగల సామాజిక స్వరూపం పై పేర్లున్న వివిధ సామాజిక విభాగాల విభిన్నమైన మేళవింపుతో కూడుకుని ఉండటం గమనార్హం.

---

### మీ అవగాహనను పరీక్షించుకోండి

---

ఆంధ్రప్రదేశ్ లోని గిరిజన తెగ సామాజిక వ్యవస్థ ఏమిటి ?

.....................................................................................................................................................

.....................................................................................................................................................

BRAOU

ఫుటేవని పరిశోధనను బట్టి గిరిజన తెగల సరాసరి సంవత్సర ఆదాయం చాలా [illegible] తెలుస్తోంది. ఆదిలాబాద్‌లో ఉన్న ఒక వ్యవసాయిక గోండ్ కుటుంబ ఆదాయం రూ. [illegible], [illegible] కుటుంబం ఖర్చు రూ. 349-61 పైగా, నల్లమల కొండల్లో ఆహారసేకరణ మీద ఆధారపడే చెంచు కుటుంబ ఆదాయం 198-00, కాని ఆ కుటుంబం సంవత్సర ఖర్చు 267-00, పోడు వ్యవసాయంపైన ఆధారపడ్డ కొండరెడ్డి కుటుంబం సరాసరి సంవత్సర ఆదాయం 170-67, కాని ఆ కుటుంబ ఖర్చు 292-00 [illegible] వుంటుంది. వ్యాపారంపైన ఆధారపడ్డ వాల్మీకి కుటుంబం ఆదాయం 292-00, ఆ కుటుంబం ఖర్చు 301-00 వారి ఆదాయం దృష్ట్యా గిరిజన తెగలు వివిధ స్థాయిల్లో ఋణగ్రస్తులవుతున్నారు. సరాసరి ప్రతి వాల్మీకి కుటుంబం 594-89 ఋణాన్ని, గోండ్ కుటుంబం 225-52 చెంచు కుటుంబం [illegible], కొండరెడ్డి కుటుంబం 292-00 వరకు ఋణాలు కలిగివున్నాయి.

భారతదేశంలో వివిధరాష్ట్రాల్లో వివిధ గిరిజన ప్రాంతాల్లోలాగే ఆంధ్రప్రదేశ్ లోనూవున్న గిరిజన ప్రాంతాల్లో గిరిజనేతరులు గిరిజనతెగలను వివిధరకాలుగా దోపిడీ చేయటం కనిపిస్తుంది. వ్యాపారం, డబ్బు [illegible] అటుకట్టుబ్యటం, అదేవిధ సంబంధించిన శ్రమ, వెట్టిచాకిరి విధంగా భూములను [illegible] ఎన్నో అంశాల్లో యిది కనిపిస్తుంది. ఈ సమస్యలటుంచి పోడు వ్యవసాయం సమస్యలు భూమి [illegible] కూడా వారు ఎదుర్కొంటారు.

### [illegible] సామాజిక వ్యవస్థ

సామాజిక వ్యవస్థ విధాగాలు ఒక తెగనుంచి మరో తెగకు మారుతుంటాయి. కొండరెడ్లలాంటి కొన్ని గిరిజనతెగల సామాజిక వ్యవస్థ చాలాసామాన్యంగా వుంటుంది. కొండరెడ్డి తెగలో ప్రాథమిక సామాజిక [illegible] కుటుంబ విభాగం అయినప్పటికీ కనపడి ప్రధాన భాగం ఒక్కొంటిపేరున్న సమూహంగా చెప్పుకోవచ్చు. భిల్, కోయ, కొటియ, సాలి, గోండ్ మొదలైన తెగల సామాజిక వ్యవస్థ వ్యవహారం చాలా [illegible] ఉండగానూ, సంక్లిష్టమైందిగానూ వుంటుంది. అన్ని కార్యకలాపాల్లోనూ వ్యయంపోషకంగా స్వతంత్రంగా [illegible] అంతర్వివాహ పద్ధతి కలిగిన గిరిజన ఉపతెగలు ఎన్నో తెగల్లో కన్పిస్తాయి. ప్రతి గిరిజన ఉపతెగ [illegible] [illegible] కలిగిన సమూహంగానూ, అది మళ్ళీ [illegible] కుటుంబాలుగానూ విభజింపబడి వుంటుంది. తక్కిన గిరిజన తెగల్లో సామాజికవ్యవస్థ/అటు సామాన్యంగానూ, యిటు సంక్లిష్టంగానూ వుండక నాటిమధ్య స్థితిలో వుంటుంది.

కొండరెడ్డి, [illegible], కమ్మర, కులియ, మన్నెదొర, నాయక్ పోడ, రెడ్డిదొర, మొదలైన తెగల సామాజిక వ్యవస్థ స్వరూపం చాలా సామాన్యంగా వుంటుంది. ప్రతిభావంతమైన సామాజిక జీవానికి అవసరమైన కార్యకలాపాలను నిర్వర్తించే మూడు లేక నాలుగు వివిధ సమూహాలు ఆ సామాజిక వ్యవస్థలో కనిపిస్తాయి. వ్యత్యాసంగా భిల్, కోయ, గదబ, కొటియ, గోండ్ తెగల సామాజిక వ్యవస్థ సంక్లిష్టంగా కన్పిస్తుంది. ప్రతిభావంతమైన సామాజిక జీవనాన్ని నిర్వహించే కార్యకలాపాల్లో పాల్గొనే సమూహాలు వివిధ రకాలుగా 5 నుంచి 8 వరకు వుంటాయి. వాటి మధ్య సంబంధాలు కూడా చాలా సంక్లిష్టంగా వుంటాయి. తక్కిన గిరిజన తెగల సామాజిక వ్యవస్థ సామాన్యంగానూ గాకుండ సంక్లిష్టంగానూ గాకుండ వీటి మధ్య స్థితిలో వుంటుంది.

వివిధ తెగలో తప్ప తక్కినతెగలు పిత్ర్వంశీయం, పితృస్థానికం, పితృ అధికారం, [illegible] మొదలైనవి కలిగిన కుటుంబాలతో వుంటాయి. ఎరుకలతెగల కుటుంబంలో పితృవంశీయత వుంటుంది. [illegible] అనేది సాధారణం అయినా, పత్నిస్థానిక కుటుంబంకూడా వాటిలో వుండటం గమనార్హమైన విషయం. [illegible] స్థానికనివాసం, [illegible] అధికారం తీసుస్తాయిలో వుండటమూ గమనార్హం. అన్ని తెగల్లోనూ [illegible] 92 శాతం ఏకవివాహ కుటుంబ పద్ధతిలోనూ, న్యూక్లియర్ పద్ధతి (nuclear system)లో [illegible] 7 [illegible]. ఈ విధంగా ప్రతి తెగలోనూ [illegible] [illegible] పద్ధతిలోనూ [illegible] [illegible] భార్యల్ని కలిగి [illegible] [illegible].

అవసరాలను తీర్చుకోవటానికి అడవుల నుంచి సేకరించిన వాటిని కొన్నిటిని వారు ఇవ్వాల్సి ఉంటుంది.
ఖోండ్, కోండ్, కొండదొర, కొండరెడ్డి మొదలు అనుసరించే సామాన్యమైన వ్యావసాయిక ఆర్థిక వ్యవస్థలో
ఉత్పత్తి అయ్యే ఆహారం వారి అవసరాలను మాత్రం సంతృప్తి పరిచేదిగా మాత్రమే ఉంటుంది తప్ప మిగులు
అనేది అసాధ్యం. ఈ ఆర్థిక వ్యవస్థలో నేలను పెళ్ళగించి చేసే సాగు (hoe cultivation) దాని అనుబంధాలైన
పోడు వ్యవసాయం, కొండ చరియ సాగు (terrace cultivation) మొదలైనవి చేరుతాయి.

సామాన్య ఆర్థిక వ్యవస్థ అనేది ఎప్పుడూ మిశ్రమ ఆర్థిక వ్యవస్థగానే ఉంటుంది. నేలను పెళ్ళగించి చేసే
సాగు పద్ధతిని కలిగి ఉన్న పోడు వ్యవసాయం, కొండచరియసాగు ఆర్థిక వ్యవస్థలో ఒక భాగం. వ్యవసాయం
వృత్తులు చేస్తారు. వారి కుటుంబాల కోసం ఆ ఉత్పత్తినంతా వ్యయం చేస్తుంటారు. కానీ సామూహిక
క్రమంలో పాల్గొన్నప్పుడు అంటే వేట, చేపలు పట్టడం, ఆహార సేకరణ లాంటి కార్యక్రమాల్లో ఫలితాన్ని
పాల్గొన్న సమూహమంతా పంచుకుంటుంది. వేటాడ్డానికి, చేపలు పట్టడానికి, ఆహారాన్ని సేకరించటానికి
పనికి వచ్చే ప్రదేశాలు మొత్తం ప్రాంతీయమైన సమూహం అధీనంలో ఉంటుంది. మరోపక్క నేలను పెళ్ళగించి
చేసే సాగు కింద ఉన్న భూమి వ్యక్తికి చెంది ఉంటుంది లేదా దీర్ఘకాలిక కౌలుకి తీసుకున్నా ఉంటారు.
ఉత్పత్తిలో కొద్ది మిగులు మారకానికి గాని, లేదా అమ్మకానికి గాని వినియోగింపబడుతుంది. మిగులు సమయం
కూడా సాంకేతిక నైపుణ్యాన్ని మెరుగు పరచుకోవటంలో వెచ్చింపబడుతోంది.

భగత, కోయ, కొటియ, గదబ, గోండ్, మన్నెదొర, మాలి, మూకదొర, నాయిక్ పోడ్, పోరజ,
వాల్మీకి మొదలైన గిరిజన తెగల్లో అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు ఉన్నాయి. అభివృద్ధి చెందిన వ్యవసాయంలో
దున్నే పద్ధతి ఉంటుంది. గిరిజన తెగల ప్రజలు వ్యవసాయ పనులను వారే చేసుకుంటారు. లేదా కిరాయి
కూలీలను పెట్టించుకుంటారు. ప్రజలకు చాలా కొద్ది మిగులు ఉత్పత్తి ఉంటుంది. ఏటేటా సంతల్లో
వినిమయం కాని, అమ్మకం గాని వాళ్ళు చేసుకుంటారు. అభివృద్ధి చెందిన వ్యవసాయకులైన గిరిజన తెగలలో
గోండుల తెగ నిర్దిష్టమైన వర్గ వ్యత్యాసాన్ని కలిగి ఉన్నత స్థాయి, హీన స్థాయి భేదాలు స్పష్టంగా గుర్తించ
గలిగేటట్లు ఉంది. పాలక కుటుంబాలతో సంబంధాలు కలిగినవారు రాజ్‌గోండ్లు అని ప్రత్యేకమైన వర్గంగా
తయారు కావటం, తక్కిన వారు దుర్వాగోండ్లుగా ఏర్పడటం జరిగింది.

సామాన్య ఉన్నత వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తున్న గిరిజన తెగలు పరిమితమైన పశుపోషణ
కలిగి ఉన్నారు. పశుపోషణ ప్రధానమైన ఆర్థిక వ్యవస్థ జీవనోపాధిగా కలిగి ఉన్న తెగలు రెండున్నాయి. అవి
1. గోండ్లు, 2. మగాలీలు. గోండ్లు పశుగణాన్ని వృద్ధి చేస్తారు. అంతేకాకుండా గిరిజన వ్యావసాయికులకు
కూడా పశువులను ఇవ్వటం ద్వారా సహాయం చేస్తుంటారు. మగాలీలు పశుగణాన్ని వృద్ధి చేసుకుంటారు.
కాని వ్యావసాయికులకు సహాయం చేయరు. గత రెండు తరాల నుంచి దాదాపు 80 శాతం గోండులు,
మగాలీలు దున్నే పద్ధతి వ్యవసాయాన్ని అనుసరిస్తున్నారు. వారి ఆర్థిక స్థితిగతులు ఉన్న, వ్యావసాయ ఆర్థిక
వ్యవస్థపై ఆధారపడిన గిరిజన తెగల ఆర్థిక స్థితిగతులకు ఇంచుమించు సమానంగా ఉన్నాయి.

ఏజెన్సీ ప్రాంతంలోని ఎక్కువ శాతం గిరిజన తెగల ఆర్థిక వ్యవస్థ వ్యవసాయం, అడవులు, కూలి
పనులు మీద ఆధారపడింది. వారంతా నైపుణ్యం లేని శ్రామికుల క్రిందే లెక్క. ఏజెన్సీ ప్రాంతంలో పంట
ఉత్పత్తి చాలా తగ్గు స్థాయిలో ఉంటుంది. అందుకు కారణాలు చిన్న చిన్న భూములను కలిగి ఉండడం,
సారవంతం కాని నేల, వ్యవసాయంలో పాతపద్ధతులు మొదలైనవి చెప్పుకోవచ్చు. ఆదాయం తక్కువగా
ఉండటం వలన దానికి పూరకంగా గిరిజన తెగలు తినే వేర్లు, దుంపలు, పళ్ళు, తేనె మొదలైనవి సేకరిస్తుంటారు.
వారు పశుపోషణ, కోళ్ళ పెంపకం లాంటి వాటిలో పాల్గొంటుంటారు. మైదాన ప్రాంతాల్లో నివసించే గిరిజన
తెగల ఆర్థిక వ్యవస్థ వ్యవసాయం, చేతిపనులు, మొదలైన వాటిచుట్టే తిరుగుతుంటుంది. వారు నైపుణ్యం లేని
శ్రామికులుగానే ఉంటారు. వారి వ్యవసాయ పద్ధతులు కూడా పరిసర వ్యవసాయ పద్ధతులను పోలి ఉంటాయి.
ఆహార సేకరణ చేయటం ద్వారా వారు వారి ఆదాయంలో లోటును పూరించుకుంటారు. వారు కూడా
పశుపోషణ, పందుల పెంపకం, కోళ్ళ పెంపకం లాంటి వాటిలో పాల్గొంటారు.



BRAOU

2. ఆంధ్రప్రదేశ్‌లో అతి తక్కువ స్థాయి అక్షరాస్యత ఉన్న గిరిజన తెగలేవి?

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

### 32.5.2 గిరిజన ఆర్థిక వ్యవస్థలు

ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన తెగలు క్రింది విధాలైన ఆర్థిక వ్యవస్థలను కలిగి ఉన్నాయి.

(i) ఆహార సేకరణ ఆర్థిక వ్యవస్థ (చెంచు, యానాది)

(ii) సామాన్య వ్యవసాయిక ఆర్థిక వ్యవస్థ (కొండరెడ్డి, కొండ దొర, కొలాం, ఖోండ్, సవర)

(iii) ఉన్నత వ్యవసాయిక ఆర్థిక వ్యవస్థ (బగత, భిల్, కోయ, కోటియ, గదబ, గోండ్, మన్నెదొర, మాలి, ముఖదొర, నాయక్‌పోడ్, పొరజ, వాల్మీకి)

(iv) పశుపోషణ ఆర్థిక వ్యవస్థ (గౌడ్, మగాథ)

(v) హస్తకళాకారుల సాంకేతిక నైపుణ్యం మీద ఆధారపడ్డ ఆర్థిక వ్యవస్థ (కమ్మర, కులియ, తోటి, ప్రధాన్, ఎరుకల)

ఆహార సేకరణ, వేట, చేపలు పట్టడం చెంచు, యానాదుల ఆర్థిక వ్యవస్థ ప్రధాన లక్షణాలు. 80 శాతం చెంచులు అడవి పళ్ళు, వేళ్ళు, దుంపలు, ఆకులు, మొక్కలు, మూలికలు, పుట్టగొడుగులు, తేనె మొదలైనవాటిని అడవుల్లో సేకరిస్తుంటారు. దాదాపు 60 శాతం యానాది తెగవారు పళ్ళు, దుంపలు, ఆకులు వంటి కూరగాయల రకాలు అడవి ప్రాంతాల నుండి, మైదాన ప్రాంతాల నుండి సేకరిస్తారు. మంచినీళ్ల గుంటల్లో చేపలను పట్టుకుంటారు. పొలాల్లో ఎలుకలను పట్టుకుంటారు. అడవుల నుంచి గాని, మైదాన ప్రాంతాలనుంచి గాని ఆహార సేకరణ నిమిత్తం యానాదులు, చెంచులు ఒక త్రవ్వే కోలను, చిన్న గడ్డపారలాంటి సాధనాన్ని వాడుతారు. చెంచులు తేనెను సేకరించేందుకు ప్రత్యేకమైన వంపులాంటి దాన్ని వాడుతారు. వేటాడేందుకు చెంచులు విల్లమ్ములను ఉపయోగిస్తారు. యానాదులు రకరకాల ఎలుకల్ని వలలు, బోయలు ద్వారా పట్టుకుంటారు. చెంచు, యానాది వాళ్ళు చేపలను వల ద్వారా, గాలాల ద్వారా, కొన్ని సమయాల్లో ఒట్టి చేతులతోను పట్టుకుంటారు. ఆహార సేకరణ వ్యక్తుల ద్వారానూ, ఒక సంస్థలాగా ఏర్పడ్డ వ్యక్తుల సమూహం ద్వారానూ జరుగుతుంది. వ్యక్తులు తాము స్వతంత్రంగా సేకరించుకున్నవి వాళ్ళ దగ్గరే ఉంచుకుంటారు. తరచు ఈ ఆహార సేకరణ కార్యకలాపాలు ప్రజాస్వామ్య పద్ధతుల్లో నడిపించబడతాయి. చెంచు తెగలో మగవారు వేటకు, తేనె సేకరణకు వెళ్తారు. ఆడవారు తరచు ఆహార సేకరణకు గుంపు సమూహాలుగా ఏర్పడి వెళ్తుంటారు. యానాదుల్లో, చెంచుల్లో చేపల వేట, నదుల్లో, ప్రవాహాల్లో మగవారు చేస్తారు. ఆడవారు కాలువల్లో, చెరువుల్లో, గుంటల్లో ఆడామగ పిల్లలూ కలిసి చేపలు పడతారు. చెంచుల ఆహార సేకరణ కార్యక్రమాలు ఋతువుల ననుసరించి ఉంటాయి. వనరులు సమృద్ధిగా దొరికే ప్రదేశాలను బట్టి కూడా ఉంటుంది. యానాదుల, చెంచుల జీవనం దైనందిన శారీరక శ్రమ మీద ఆధారపడింది. కాబట్టి వారి వద్ద వారి అవసరాలకి మించి మిగులు ఆహారం అంటూ ఉండదు. మారకానికి గానీ, వ్యాపారానికి గానీ, వారి వద్ద ఆహార ధాన్యాలు మిగులుగా ఉండవు. కొత్తగా వస్తున్న సామాజిక-ఆర్థిక మార్పుల వలన చెంచులు, యానాదులు తాము సంపాదించుకుంటున్న అతి తక్కువ ఆహారంలోనే కొంత భాగాన్ని సమీప గ్రామాల్లో, పట్టణాల్లో మార్కెట్లో మారకానికి లేదా అమ్మకానికి తీసుకువెళ్ళడం జరుగుతోంది. ఉప్పు, వస్త్రాలు మొదలైన

BRAOU

హిందూ పరిపాలకులు, సన్యాసులు, ఋషులు, బుద్ధ సద్గ్రంథయాయులు, గిరిజన తెగల వాళ్ళూ, గిరిజన తెగల గిరిజనేతరుల మధ్య పరస్పర చర్యలకు ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ గిరిజన తెగలన్నీ ప్రత్యేక భేదభావం పాటించలేదు. సవర గిరిజన తెగలు, గిరిజనేతరుల నుండి తమ జాతి, సాంస్కృతిక ప్రత్యేకతల్ని నిలుపుకోవటమే కాకుండా; ప్రతి గిరిజన తెగ సామాజికమైన ఆచార వ్యవహారాల్లో విభిన్నంగా ప్రత్యేకతల్ని నిలుపుకోవటం గమనించదగ్గ విషయం.

## 32.5 సామాజిక - ఆర్థిక లక్షణాలు

### 32.5.1 గిరిజన తెగల భాషలు

ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానంగా ఆస్ట్రిక భాషా కుటుంబం, ద్రవిడ భాషా కుటుంబం, ఇండో యూరోపియన్ భాషా కుటుంబాలకి చెందిన గిరిజన తెగల భాషలు కనిపిస్తాయి. వీటిలో రెండు గిరిజన తెగల భాషలు ఆస్ట్రిక్ భాషా కుటుంబానికి చెంది ఉన్నాయి. 19 గిరిజన తెగల భాషలు ద్రావిడ భాషా కుటుంబానికి చెంది ఉన్నాయి. ఇండో యూరోపియన్ భాషా కుటుంబానికి చెందినవే మరి రెండు గిరిజన తెగల భాషలు ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న గిరిజన తెగల భాషల్లో చాలా వైవిధ్యమూ, ప్రత్యేకతలూ ఉన్నాయి. గదబ లాంటి గిరిజన తెగల్లో భాషకు సంబంధించి ఉపతెగలు కొన్ని ప్రత్యేకతలను చూపేవి కూడా ఉన్నాయి. చాలా తెగల వారు ద్విభాషీయులుగాను, బహుభాషీయులుగాను ఉంటారు. ఎందుకంటే వారు తమ మాతృభాషనే కాకుండా పరిసరాల్లో నివసించే వారి భాషను కూడా నేర్చుకుని మాట్లాడుతుంటారు. గోండు, సవర భాషలు ఆ పరిసర ప్రాంతాల్లో నివసించే మరికొన్ని తెగలు కూడా మాట్లాడటం చేత ఆ భాషలకు ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రాంతీయ భాషా ప్రతిపత్తి కూడా చేకూరింది. తూర్పు గోదావరి జిల్లాలో రంప చోడవరంలో నివసించే కోయ తెగ వారు వారి మాతృభాషను మరిచిపోయి పరిసర ప్రజలు మాట్లాడే తెలుగునే మాట్లాడటం గమనార్హం. అరధ, బగత, చెంచు, గోండు, కొండరెడ్డి, మన్నెదొర, మూకదొర, రెడ్డిదొర, యానాది, వాల్మీకి మొదలైన తెగల వాళ్ళు తెలుగు తప్ప తమ తమ మాతృభాషలను మాట్లాడటం లేదు. ఆ విధంగానే కమ్మర, కోటియా, కులియా, మాలి, మొదలైన తెగల వాళ్ళు తమ తమ మాతృభాషలను పూర్తిగా మరిచిపోయారు. వాళ్ళు ఒరియానే మాట్లాడుతున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన తెగల అక్షరాస్యతా స్థాయిల్లో తేడాలున్నాయి. అంధ, కమ్మర, కోండ్, కొండదొర, కోలమ్, కోటియా, కులియ, గదబ, గౌడు, తోటి, మన్నెదొర, మాలి, మూకదొర మొదలైన తెగల్లో వందమందికి ఒకరు చొప్పున అక్షరాస్యులున్నారు. చెంచు తెగలో సుమారు 1.5 శాతం అక్షరాస్యులున్నారు. కొండరెడ్డి తెగలో 2 శాతం అక్షరాస్యులున్నారు. కోయ, గోండ్ తెగల్లో సుమారు 3 శాతం అక్షరాస్యులున్నారు. ప్రధాన్ తెగలో 5 శాతం, బగత తెగలో 6 శాతం, సవరల్లో 7 శాతం అక్షరాస్యులున్నారు. వాల్మీకి తెగలో సుమారు 11 శాతం అక్షరాస్యులున్నారు. ఈ విధంగా ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన తెగల్లో అక్షరాస్యుల శాతం చాలా క్షీణప్రమాణంలో ఉంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

1. ఆంధ్రప్రదేశ్‌లో ద్రావిడ భాషా కుటుంబానికి చెందిన భాషల్ని మాట్లాడే గిరిజన తెగలేవి?

BRAOU

## 32.4 ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన తెగల చరిత్ర

సంస్కృతంలో ఉన్న చాలా పవిత్ర పుస్తకాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న వివిధ గిరిజన తెగల గురించి తెలుపుతున్నాయి. ఋగ్వేదంలో భాగమైన ఐతరేయ బ్రాహ్మణంలో భారత దేశంలోని ఆంధ్ర గిరిజన తెగల గురించిన ప్రస్తావన ఉంది. ఆదిలాబాద్ జిల్లాలోని అంధ గిరిజన తెగ ప్రాచీన గిరిజన తెగ అయిన ఆంధ్ర నుంచి ఉత్పన్నమైందని ప్రస్తుతం నమ్ముతున్నారు.

రామాయణంలో పేర్కొనబడిన జనస్థాన, కిష్కింధలు గిరిజన తెగల ప్రాంతాలు. వాటిని ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తర, పశ్చిమ ప్రాంతాలుగా విశ్వసిస్తున్నారు. రామాయణంలో కొండలతో, అడవులతో నిండిన గిరిజన తెగల నివాస ప్రాంతాన్ని దండకారణ్యంగా ప్రస్తావించటం జరిగింది. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తర ప్రాంతాలు ఈ దండకారణ్యమే కావచ్చని నమ్ముతున్నారు. రామాయణం, మహాభారతంలో తరచుగా పేర్కొనబడిన గిరిజన తెగల నుంచే శ్రీకాకుళం జిల్లాలోని సవరలనే గిరిజన తెగ ఉత్పన్నమైనట్లు తెలుస్తున్నది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాల్లో ఉన్న ఏజెన్సీ ప్రాంతాలలో వాల్మీకి తెగవారు కిరాతకుడిగా ఉండి, తర్వాత మారి రామాయణం రచించిన వాల్మీకి తమ తెగకు మూలపురుషుడని చెబుతారు. ఎరుకల తెగకు సంబంధించిన ప్రచార గాథలు - తన గురువైన ద్రోణాచార్యునికి గురుదక్షిణగా కుడిచేతి బొటనవేలిని అర్పించిన ఏకలవ్యుడే ఎరుకల తెగకు మూలపురుషుడని తెలుపుతాయి. మహాభారత కాలం నాటి పాలకులు హిందూ నాగరికత పరిధిలోకి గిరిజన తెగలను కూడా తీసుకు రావటానికి ప్రయత్నాలు చేసినట్లు తెలుస్తుంది.

పరిపాలకులు, సన్యాసులు, ఋషులు కొన్ని శతాబ్దాలుగా చేస్తూవచ్చిన ప్రయత్నాల వల్ల గిరిజన తెగలు గిరిజనేతరుల మధ్య సంబంధాలు కొనసాగుతూ వచ్చాయి. తత్ఫలితంగా గిరిజన తెగలు గిరిజనేతరుల సాంస్కృతిక అంశాలను గ్రహించటం జరిగింది. చెంచులు, సవరలు, గోండులు, కొండరెడ్లు, బగతలు, మూకదొరలు మొదలైనవారు గిరిజనేతరుల హిందూ తత్వం నుంచి ఎన్నో అంశాలను [illegible] జరిగింది. వీళ్లలో కొంతమంది గోండ్లు, కొండరెడ్లు, కొండదొరలు, మూకదొరలు మొదలైనవారు జనవర్గాలపై పరిపాలకులుగా తయారయ్యారు. ఆ విధంగా గోండులు రాజగోండులని, కొండరెడ్లు రాజరెడ్లని పేర్కొనటం జరిగింది. బగతలు, కొండదొరలు, మూకదొరలు, క్షత్రియ చిహ్నమైన రాజా అనే పదాన్ని తమ పేర్ల ముందు చేర్చుకోవటం జరిగింది.

రాజగోండ్లు పాలకాలం వరకు మహారాష్ట్రలోని చాంద్ జిల్లా, మధ్యప్రదేశ్‌లోని మండ్ల, చింద్వారా జిల్లాలు, ఆంధ్రప్రదేశ్‌లోని ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల వరకు వ్యాపించిన ప్రాంతాన్ని పరిపాలించారు. మరాఠులు వారిని సింహాసనం నుంచి తొలగించే వరకూ మొగల్ పరిపాలనా కాలంలో వారు స్వతంత్ర పరిపాలకులుగా ఉన్నారు. వారు పంట పొలాల కోసం చెరువులు త్రవ్వించారు. వ్యవసాయాన్ని ప్రోత్సహించారు. గిరిజన తెగల, గిరిజనేతరుల మధ్య పరస్పర సహకారాన్ని వృద్ధి చేశారు.

సవరలు కూడా చాలా శతాబ్దాలు పరిపాలకులుగానే ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా మొత్తం విస్తరించిన ప్రాంతమంతా వారి పరిపాలనలో ఉండేది.

మూకదొరలు, కొండదొరలు చాలా పెద్ద ప్రాంతాన్ని అంటే చాలా గిరిజన తెగల ఎస్టేట్లయిన కురుపాం, చినమేరంగి, అంధ, పాచిపెంట (శ్రీకాకుళం జిల్లా) మొదలైన ప్రదేశాలను పరిపాలించారు. తెలుగు, ఒరియా భాషల్లో సంస్కృతిని వారు ఆదరించి పోషించారు.

కొండరెడ్లు, రాజరెడ్లుగా ప్రస్తుతం పశ్చిమ గోదావరి జిల్లాలో ఉన్న కొవ్వూరు, పోలవరం, చింతలపూడి మొదలైన ప్రాంతాన్ని పరిపాలిస్తూ ఉండేవారు. వారి పరిపాలన తర్వాత ఇప్పటికీ కూడా ఈ [illegible] ! వారు వారి ప్రాంతంలో గిరిజన తెగలు, గిరిజనేతరుల మధ్య

BRAOU

..........................................................................................................................................

..........................................................................................................................................

ఆంధ్రప్రదేశ్‌లో ఒక లక్షకు ఎక్కువ జనాభా కల్గిన తెగలేవి?

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

## 32.3 ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన తెగల వ్యాప్తి

ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన తెగలు మైదానప్రాంతాల్లోనూ, కొన్ని ప్రత్యేకించిన ప్రాంతాలుగా పరిగణింపబడే ఏజెన్సీ ప్రాంతాలలోనూ నివసిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాలు కొండలతో అడవులతో నిండిన ప్రదేశాలు. మైదానాలు సమతల ప్రదేశాలు భౌగోళికంగా యీ ఏజెన్సీ ప్రాంతాలని పునరావాస ప్రదేశాలుగా పేర్కొనవచ్చు. ఇవి చారిత్రకంగా హిందూ సంస్కృతి పరిరక్షకుల బారి నుంచి తప్పించుకున్న గిరిజన తెగల ఉదంతాన్ని గుర్తుకు తెస్తాయి.

గిరిజన తెగల్ని వారి నివాస ప్రాంతాల్ని బట్టి రెండు వర్గాలుగా విభజించవచ్చు. 1. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నవారు 2. మైదాన ప్రాంతాల్లో ఉన్నవారు. ఏజెన్సీ ప్రాంతం అడవులతో, కొండలతో నిండిన-శ్రీకాకుళం, విజయ నగరం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఖమ్మం, వరంగల్, అదిలాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలకు విస్తరించి ఉంది. ఈ ప్రాంతం 11,595 చ.మై. విస్తీర్ణం కలిగి ఉంది. సుమారు 8,00,000 గిరిజనులు నివసిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజన తెగలు: అంధ, బగత, భిల్, చెంచు, గదబ, గోండ్, గౌడ్, కమ్మర, ఖోండ్, కోలమ్, కొండదొర, కొండరెడ్డి, కోటియా, కోయ, కులియా, మాలి, మన్నెదొర, మూకదొర, నాయక్ పోడ్, పోరజ, ప్రధాన్, రెడ్డిదొర, సవర, తోటి, వాల్మీకి మొదలైనవారు. మైదాన ప్రాంతాల్లో నివసిస్తున్న వారు కట్టునాయకన్, రోన, నక్కల, యానాది, యెరుకల మొదలైనవారు.

ఏజెన్సీ ప్రాంతాలు అత్యధిక కాలం గిరిజనులకు నివాస స్థానాలే అయినా గిరిజనేతర జనాభా కూడా అక్కడ చోటు చేసుకుని ఉంది. గడచిన వంద సంవత్సరాలలో కొంత మంది గిరిజనేతరులు గిరిజన తెగల మధ్య స్థిరపడి పోవటం జరిగింది. తద్విరుద్ధంగా కొన్ని గిరిజన తెగలు మైదాన ప్రాంతంల్లో ఉన్న గిరిజనేతర నివాసాల మధ్య చోటు చేసుకుని ఉండటం గమనార్హమైన విషయం.

BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి

ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజన తెగలేవి?

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

| వరుస సంఖ్య | తెగ పేరు | జిల్లా | 1971 [illegible] లెక్కల ప్రకారం [illegible] జనాభా |
|---|---|---|---|
| 16. | మాలి | విశాఖపట్నం, విజయనగరం | 1,878 |
| 17. | మన్నెదొర | శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం | 9,372 |
| 18. | ముఖదొర | శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం | 13,235 |
| 19. | నాయిక్ పోడ్ | ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి | 3,212 |
| 20. | నాయక్ | విశాఖపట్టణం, పశ్చిమ గోదావరి, ఖమ్మం | 3,871 |
| 21. | ప్రధాన్ | ఆదిలాబాద్ | 11,407 |
| 22. | పోరజ | శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం | 12,357 |
| 23. | రెడ్డిదొర | విశాఖపట్టణం | 5,254 |
| 24. | రోనా | తూర్పుగోదావరి | 12 |
| 25. | సవర | శ్రీకాకుళం | 81,227 |
| 26. | సుగాలి | శ్రీకాకుళం, విశాఖపట్నం మినహాయించి అన్ని జిల్లాలు | 1,32,464 |
| 27. | తోటి | ఆదిలాబాద్ | 1,785 |
| 28. | వాల్మీకి | తూర్పుగోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం | 28,967 |
| 29. | యానాది | అన్ని జిల్లాలు | 2,39,403 |
| 30. | యెరుకల | అన్ని జిల్లాలు | 1,62,560 |
| | | మొత్తం సంఖ్య | 16,57,650 |

**మీ అవగాహనను పరీక్షించుకోండి**

ఆంధ్రప్రదేశ్ లో 1000 కన్నా తక్కువ జనాభా కలిగిన గిరిజన తెగలేవి?

..............................................................................................................

..............................................................................................................

12, కులియా తెగవారు 188, కట్టు నాయకన్ తెగవారు 289, బిల్ తెగలవారు 560 సంఖ్యలో ఉన్నారు. కోయ 2 లక్షలు, యానాది 2 లక్షలకు పైగా ఉన్నారు. క్రింద ఇవ్వబడిన పట్టిక 1971లో ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన తెగల జనాభాను తెలియజేస్తుంది.

1971 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో షెడ్యూల్డ్ తెగల నివాస ప్రాంతాలు, జనాభా క్రింది పట్టికలో ఇవ్వబడ్డాయి.

| వరస సంఖ్య | తెగ పేరు | జిల్లా | 1971 సం॥ జనాభా లెక్కల ప్రకారం గిరిజన జనాభా |
|---|---|---|---|
| 1. | అంధ్ | ఆదిలాబాద్ | 2,405 |
| 2. | బగత | శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం | 71,657 |
| 3. | బిల్ | ఆదిలాబాద్, మహబూబ్ నగర్ హైదరాబాద్ | 560 |
| 4. | చెంచు | మహబూబ్ నగర్, కర్నూల్, ప్రకాశం | 24,178 |
| 5. | గదబ | శ్రీకాకుళం, విజయనగరం | 25,108 |
| 6. | గోండ్ | ఆదిలాబాద్ | 1,54,277 |
| 7. | కమ్మర | శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి | 35,679 |
| 8. | కట్టునాయకన్ | గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, చిత్తూరు, కడప | 289 |
| 9. | కోలమ్ | ఆదిలాబాద్ | 26,498 |
| 10. | కొండ దొర | శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి | 1,38,678 |
| 11. | కొండ రెడ్డి | తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఖమ్మం | 45,883 |
| 12. | కోంధ్ | శ్రీకాకుళం, విశాఖపట్టణం | 1,08,685 |
| 13. | కొటియ | శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం | 17,888 |
| 14. | కోయ | తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఖమ్మం, వరంగల్ | 3,85,226 |
| 15. | కులియ | విశాఖపట్నం | 188 |

BRAOU